శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

వ్యవస్థాపకులు : "బాలకవినిధి" డి. శేషాచార్యులు

ఎడిటర్, ప్రింటర్ & పబ్లిషర్
శ్రీ డి. విఖనసాచార్యులు
కార్యదర్శి, శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ, తిరుమల

సంపుటి : 1 ఏప్రిల్ 1996 సంచిక :



శ్రీ విఖనస ఆశ్రమ భవనము, తిరుమల

ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాల అర్చక మహాసభ

22-4-96 సోమవారం మధ్యాహ్నం 1 గంటకు కాకినాడ దేవాలయం వీధిలో గల శ్రీ పైండా రాంబహద్దూర్ కళ్యాణ మండపమునందు శ్రీ పూజ్యం సుబ్రహ్మణ్య శర్మగారి అధ్యక్షతన అర్చక మహాసభ జరిగినది. సభకు హాజరైన అర్చకులలో, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలనుంచి వచ్చిన అర్చకులు కూడా పాల్గొని, కాకినాడ డిప్యూటీ కమీషనరుగారి పరిధిలో మా మూడు జిల్లాలు కూడా కలసి వున్నవి కనుక, ఈ సమావేశమును మూడు జిల్లాలకు బదులుగా ఆరు జిల్లాల అర్చక మహాసభగా పరిగణించవలెనని కోరినారు. అందుకు అధ్యక్షులవారు అంగీకరించి, ఆయా జిల్లాల అర్చక సంఘ నాయకులను కూడా వేదిక మీదకు ఆహ్వానించినారు. సభకు ఆరు జిల్లాల నుంచి సుమారు వెయ్యి మంది అర్చకులు హాజరైనారు. సభలో తూ॥ గో॥ జిల్లా అర్చక సంఘ గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెద్దింటి శీతారామ భార్గవగారు, కార్యదర్శి, శ్రీ కె. వి. యస్. ఆర్. యన్. ఆచార్యగారు, శ్రీ అల్లవరపు సూర్యనారాయణ శాస్త్రిగారు, శ్రీ సుదర్శనం శేషాచార్యులుగారు, శ్రీ మొవ్వ సుబ్బారావుగారు, శ్రీ వేదాంతం రామకృష్ణమాచార్యులుగారు, శ్రీ కొత్తలంక సూర్యనారాయణగారు, శ్రీ కేతేటి ఆదిశేషుగారు, శ్రీ కొండూరి శీతారామాచార్యులుగారు తదితరులు నేటి పరిస్థితుల గురించియు, తదుపరి కార్యాచరణ గురించియు ప్రసంగించినారు. మూడు గంటలకు హైదరాబాదు నుంచి వచ్చిన చీఫ్ కమీషనరుగారిని అర్చక సంఘ నాయకులు కలసి ఒక మెమొరాండం సమర్పించి వచ్చినారు.

తదుపరి జరిగిన సమావేశములో వివిధ జిల్లాల అర్చకులు తమ బాధలను విశదపరచుచూ, సుప్రీంకోర్టు నుంచి తీర్పు వచ్చి నెల రోజులు దాటినప్పటికి రాష్ట్ర సంఘ నాయకులు స్తబ్ధతగా వున్నందున నిరసన వ్యక్తపరచుచూ- మన సమస్యలు మనమే పరిష్కరించుకొనుట మంచిదని అందుకుగాను ఆరు జిల్లాల

(మిగతా పైటిల్ 3వ పేజీలో)

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

వ్యవస్థాపకులు : "బాలకళానిధి" డా. శేషాచార్యులు

సంచిక - 1 ఏప్రిల్ - 96 సంపుటి - 2

సంపాదకీయము

"శ్రేయాంసి బహు విఘ్నాని" అన్న సూక్తి యీనాడు మన అర్చక వర్గానికి అక్షరశః అన్వర్థమైంది. ధర్మా ధర్మ సంఘర్షణలో ముందుగ అధర్మం నెగ్గటం అనవాయితీ. ఆత్మవిశ్వాసంతో వివేకులందఱు కార్యసాధనకు నడుంబిగించాల్సిన తరుణం ఆసన్నమైంది. స్వధర్మానుష్ఠానాన్ని మఱువవద్దు. నియమిత కార్య నిర్వహణం నుండి విముఖులు కావద్దు.

భారతదేశ ఉన్నత న్యాయస్థానం మిరాశీదార్ల హక్కుల రద్దు రాజ్యాంగ బద్ధమే అంటూ తీర్పును చెప్పింది. ఈ తీర్పువల్ల టి.టి.డి దేవస్థానంతో పాటు అనుబంధంగా ఉన్న అన్ని ఆలయాలలోని మిరాశీదార్ల హక్కులు వంశపారంపర్య హక్కు రద్దు కాగలవు. ఈ అభిప్రాయాన్నే పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి.

సుప్రింకోర్టు తీర్పును చూచిన ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ కమీషనర్ గారు ది. 6-4-96న దేవాలయాలలోని అర్చకస్వాములను వేధింపులకు గురిచేసే తీరులో ఉత్తర్వులు జారీచేశారు. వారి ఉత్తర్వుల ద్వారా భక్తులు సమర్పించే కానుకలను తీసికొనే హక్కును కోల్పోతున్నాము. ఇప్పటివరకు అర్చకులకు అమలు జరుగుచున్న వాటా అమలు రద్దవుతుంది. వివిధ పూజలకు సంబంధించి వసూలు చేసే టిక్కట్లలోని వాటాలు మనం కోల్పోతున్నాం. ధర్మకర్తల మండలిని రద్దు పరచిన ఉన్నత న్యాయస్థానం, మిరాశీదార్ల హక్కులను, రద్దుపరచింది. అర్చకుల ఆర్థిక వనరులకు గండికొట్టింది. ఇప్పుడే మనం సంయమనం గల జాగ్రత్తను వహించాలి. ధర్మకర్తల మిరాశీదార్ల వంశపారంపర్యపు హక్కును రద్దుచేసిన ఉన్నత న్యాయస్థానం తన తీర్పుతో మిన్నకుండలేదని అందరు గమనించాలి. దీనితోపాటుగ అర్చకుల మౌళిక సమస్యలను కూడ కోర్టు స్పృశించింది. అర్చకుల సంక్షేమానికి తీసికొనవలసిన చర్యలను గూర్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కొన్ని మార్గదర్శక సూత్రాలను నిర్దేశించింది. మన ప్రభుత్వం ఉన్నత న్యాయస్థానం వారి సూచనలను శిరసావహించి చేపట్టవలసివుంది. మనం అంతా సంఘటితమై ప్రభుత్వం జారీ చేస్తున్న ఉత్తర్వులు అమలు కాకుండా పోరాడాలి. జాగ్రత్తగ విషయాలను అవగాహన చేసికోవాలి. మీ ఆరాధ్యదైవాన్ని మనసారా ధ్యానించండి. అదే మనకు శ్రీరామరక్ష !

శ్రీః

శ్రీ విఖనస మహాగురవే నమః

కృతజ్ఞతలు

శ్రీ వైఖానస పత్రిక మరల మన ముందుకు వచ్చినది. చాల సంతోషము. శాఖీయుల ఆదరాభిమానములకిదియొక ప్రతీక. ఎందరెందరో మహానుభావులు మన వైఖానస సోదరుల మనోభావాలను గుర్తించియు మన ఆశయములను అభిప్రాయములను అభ్యుదయమును పలువురకు తెలియజేయవలెనను సత్సంకల్పముతో నాడు పెద్దలు చేసిన ఆలోచన ఫలాలలో కార్యరూపము దాల్చినది.

ది. 1-7-1916న శ్రీమాన్ పండిత బిక్కవోలు నారాయణాచార్యులుగారి అధ్వర్యమున బిక్కవోలులో సభ జరిగినది. మరునాడు పెద్దలందరు కలసి పిఠాపురంలో పరీక్షకు తర్పీదు పొందుచున్న శ్రీమాన్ పండిత వేదాంతం జగన్నాధాచార్యుల వద్ద కేగి విషయము తెల్పిరి. వారి అధ్యక్షతన పండితులందరు ది. (2-7-1916) సమావేశమై స్వసూత్ర, స్వమత, సిద్ధాంతములను శాఖీయులకు తెలియజెప్పుటకు పలుప్రాంతములలో జరుగుచున్న సభావిశేషములను పదిమందికి ఆకళింపజేయుటకు, ఆర్ష, ధర్మగ్రంథస్థ విషయములను సమాజమున ప్రచారముచేయుటకు "శ్రీవైఖానసపత్రిక"ను అలనాడు ప్రారంభించవలెనని నిర్ణయించిరి. తమిళనాడు రాష్ట్రంలోని ఈగావారిపాలెం వాస్తవ్యులు బాలకళానిధి బిరుదాంకితులు శ్రీమాన్ డి. శేషాచార్యులు వారి సంపాదకత్వమున పత్రిక ప్రారంభింపబడి జగజ్జేగీయమానముగ వెలుగొందినది. కాగితము ధర ఆకాశమునంటుట చేతను, యుద్ధ కారణముగను పత్రిక నిలిచిపోయినది. శ్రీమాన్ బాలకళానిధి డి. శేషాచార్య రంగాచార్య సోదరులు జాతికి అందించిన చిరస్మరణీయ సేవలకు మా హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు.

పిదప తూర్పు గోదావరిజిల్లా శ్రీవైఖానస సంఘంవారు శ్రీమాన్ పెద్దిటి అప్పలాచార్యులు, శ్రీమాన్ అంగర వేంకటాచార్యులవారి సంపాదకత్వమున 1976నుండి 1987 వరకు ఒక దశాబ్దికాలం "శ్రీవైఖానస పత్రిక"ను వెలువరించిరి. వారి కృషి అమేయమైనది. పత్రిక నిర్వహణంలో పాలుపంచుకున్న అందరికీ మా వందన శత సహస్రాలు.

మరల పత్రిక మీ ముందుకు వచ్చింది. మన వైఖానస సోదరులందరు పత్రిక నిర్వహణకు యధాశక్తి కృషి చేయగలరని, సర్వదా సర్వధా తమ సహాయసహకారాలను అందించాలని అభ్యర్థిస్తున్నాము. ఈ పత్రికా నిర్వహణమహాయజ్ఞంలో ఎందరెందరో మహానుభావులు పనిచేస్తున్నారు. వారందరికి మా వందన మందారాలు.

సంపాదకుడు & ప్రచురణకర్త

వసంతరుతుచర్య

డాక్టర్ దీవి కోదండరామాచార్యులు
అసిస్టెంట్ ప్రొఫెసర్
గవర్నమెంట్ ఆయుర్వేద కళాశాల, విజయవాడ

ప్రజలు పలు విధములైన శారీరక, మానసిక వ్యాధులచే పీడింపబడుచు పురుషార్థములగు ధర్మ-అర్థ-కామ-మోక్షములను సాధించలేక పోవుటను గమనించి. ధన్వంతరి, పునర్వసు మొదలగు మహాఋషులు ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు వివిధ వేదములలోని వైద్య నిషయములను క్రోడీకరించి అధర్వణ వేదమునకు ఉపవేదముగా ఆయుర్వేదమును వ్యాప్తి చేసిరి.

ఆయుర్వేదముయొక్క ముఖ్య ఉద్దేశ్యము స్వస్థుల స్వాస్థ్యమును రక్షించుట, రోగుల రోగములను శమింపచేయుట. అందున స్వాస్థ్య రక్షణకే ఆయుర్వేదము అధిక ప్రాధాన్యత నిచ్చినది. స్వాస్థ్య రక్షణకు ఆచరించవలసిన వానిలో ఋతు చర్య ఒకటి.

ఋతువు అనగా కాల విభాగము. రెండు మాసముల కాలము ఋతువు. సూర్యుడు, గ్రహములు, పంచ భూతములు తమయొక్క ప్రతాప, పరిత్యాగ, స్వీకరణాదులచే ఋతు ధర్మములు ఏర్పడుచుండును. మానవ శరీర మందు జరుగు సమస్త జీవన క్రియలను సమన్వయపరచు శక్తి రూప ద్రవ్యములగు త్రిదోషములు (వాత-పిత్త-కఫము) పంచభూతముల చేతనే ఏర్పడుట వలన ఋతు ధర్మానుసారము వర్ష ఋతువునందు వాతము, శరద్ ఋతువు నందు పిత్తము, వసంత ఋతువు నందు కఫము సహజముగ ప్రకోపావస్థను చెందును.

"క్రమాద పామపిమణౌ పంకో అపశ్యం భవత్య తః
ఉత్తిష్ఠేత యధా కాలం మలానాం శోధనం ప్రతి"

ఏ విధముగ స్వభావ నిర్మలములై, కాగు మొదలగు పాత్రలో నున్న నీటి యందు, నిర్మలమైన మణులయందు కాల పరిపాకమువలన మలినము లేర్పడునో అదే విధముగా ఋతు ధర్మానుసారము దోషములు వికృతి చెందును. అట్లు వికృతి చెందిన దోషములను యుక్తకాలమున శోధించినచో దోషములు సమస్థితికి చేరి మానవులు ఆరోగ్యవంతులుగా నుందురు.

"రోగస్తు దోష వైషమ్యం దోష సామ్య మరోగతా"

దోషముల వికృతి, అవస్థ రోగ లక్షణము, దోషముల సమావస్థ ఆరోగ్య లక్షణము.

వికృతి చెందిన దోషములను యుక్త కాలమున శోధించకున్న దోషములకు కలిగిన వికృత భావము క్రమముగా బలవత్తరమై అనేక దీర్ఘ రోగములను కలిగించును.

శోధనకు యుక్తకాలము ఈ క్రింది పట్టికలో చూపబడినది.

దోషము	శోధనకు యుక్తకాలము	శోధన విధి
1. వికృత వాతమును	శ్రావణ మాసమందు	వస్తి కర్మద్వారా
2. వికృత పిత్తమును	కార్తీక మాసమందు	విరేచన కర్మద్వారా
3. వికృత కఫమును	చైత్ర మాసమందు	వమన కర్మద్వారా

స్వస్థులైనవారు కూడా పైన పేర్కొనబడిన విధముగా సంవత్సరములో మూడు పర్యాయములు శరీరమును శోధన కర్మలచే శోధించుకున్న సహజముగా రోగములు రాకుండా నిరోధించుకొనవచ్చును. (వస్తి, వమన, కర్మలు చేసుకొనుటకు సందర్భ పడకున్న కనీసము పైన పేర్కొనబడిన మూడు కాలములలో కనీసము విరేచన కర్మ చేసుకున్నను ఆరోగ్యము నిలకడగా నుండును.) మరియు ఆయా ఋతు ధర్మముల ప్రభావము వలన మనకు కలుగు బాధలనుండి ఉపశమనము కలుగుటకు ఆచరించు నియమములు ఋతుచర్య అనబడును.

వసంత ఋతు చర్య : చైత్రము, వైశాఖము అను రెండు మాసముల కాల విభాగము వసంత ఋతువు అనబడును. ఈ ఋతువునందు దక్షిణ వైపు నుండి మలయ మారుతములు వీచుచు, తరులు చిగురులు తొడిగి, కోకిల కూతలతో ఎండ తీక్షణమగును. ఆ ఎండ వేడిమికి శరీరమందలి కఫము ద్రవించి, అగ్నిని చెరచుటచే అనేక వ్యాధులు, బాధలు కలుగును. ఈ ఋతువులలో కలుగు బాధలను అడిగమించుటకు ఈ క్రింది నియమములు పాటించవలెను.

వసంత ఋతువునందు ఆచరించతగినవి : వమన కర్మ (కఫమును వెడల కక్కుట), వ్యాయామము చేయుట, నలుగుపెట్టి స్నానము చేయుట, అణు తైలము మొదలగు ఔషధములచే నస్యకర్మ, ఔషధయుక్త తైలములచే పుక్కిలి పట్టుట (ఆయిల్ పుల్లింగు) విశాలమైన మైదాన ప్రాంతములందు (ఎగ్జిబిషన్ లాటి), సుందరమైన ఉద్యానవనములందు సాయం సమయములందు సంచరించుట, ఆప్తులైన, ప్రియమైన చెలికాండ్రతో సంభాషించుచు మనస్సును ఆనందపరచుకొనుట, చందనము, అగరు మొదలగు వానిచే చేయబడిన పరిమళ యుక్తమైన సబ్బులు, పౌడర్లు, పన్నీరు మొదలగు వానిని వాడుట, చెరకు, ద్రాక్ష రసములు, తేనెను సేవించుట మంచిది. గోధుమ, యవ ధాన్యములు, నిప్పుపై కాల్చిన పేట మాంసము మంచిది.

కొంత, తుంగముస్తలు వేసి కాచిన నీటిని త్రాగుట మిక్కిలి ఉపయోగము.

తగనివి : క్రొవ్వు పదార్థములు, ఆలస్యముగా జీర్ణమగు బరువు పదార్థములు, చలవచేయు పదార్థములు తినకూడదు. మిక్కిలి తీపి, పులుపు రసముగల పదార్థములు వాడరాదు. పగటినిద్ర పనికిరాదు.

శ్రీ వైఖానస దివ్యసిద్ధాంత వివర్ధినీసభ (రిజిష్టర్డ్)

తిరుమల

ది 27-10-1993 న జరిగిన సర్వసభ్య సమావేశములో ఎన్నికైన కార్యవర్గము

శ్రీమాన్	అర్చకం రామస్వామి దీక్షితులు	తిరుపతి	అధ్యక్షులు
"	తమిరిశ రామాచార్యులు	తెనాలి	ఉపాధ్యక్షులు
"	పెద్దింటి సీతారామ భార్గవ	కోరుకొండ	"
"	దీవి వినసాచార్యులు	తిరుపతి	కార్యదర్శి
"	వేదాంతం రామకృష్ణమాచార్యులు	విజయవాడ	సహాయకార్యదర్శి
"	బృందావనం పార్థసారధి	తిరుపతి	"
"	ఎ.యస్. నారాయణ దీక్షితులు	"	కోశాధికారి
"	యం.కె. శ్రీనివాస భట్టాచార్యులు	"	కార్యవర్గ సభ్యులు
"	డి. రాఘవ దీక్షితులు	"	"
"	డి. శ్రీనివాస దీక్షితులు	తిరుమల	"
"	యన్. వి. రామాచార్యులు	బెంగుళూరు	"
"	బి. ధన్వంతరి ఆచార్య	మచిలీపట్నం	"
"	కె.వి.యస్.ఆర్.యన్. ఆచార్యులు	రాజమండ్రి	"
"	యన్. శ్రీనివాసాచార్యులు	సంగం జాగర్లమూడి	"
"	యన్. భావనారాయణ మూర్తి	బొన్నూరు	"
"	ఎ. రంగాచార్యులు	విజయవాడ	"
"	బి.వి. కృష్ణమాచార్యులు	హుజూర్ నగర్	"
"	వి. పార్థసారధి భట్టాచార్యులు	తెనాలి	"
"	యన్. వి. సీతారామాచార్యులు	బాపట్ల	"
"	డి. కోదండ రామాచార్యులు	వణుకూరు	"
"	జి. ప్రభాకరాచార్యులు	తిరుమల	"
"	బి. శ్రీనివాసాచార్యులు	గూడపల్లి	"
"	ఎ. టి. శ్రీనివాస దీక్షితులు	తిరుపతి	"
"	డి. రామమూర్తి	గుంటూరు	"
"	ఎ. వేణుగోపాల దీక్షితులు	తిరుపతి	"

గౌరవ సభ్యులు

శ్రీమాన్	డి. కృష్ణస్వామి అయ్యంగార్	నల్లూరు	గౌరవ సభ్యులు
"	వి. నరసింహాచార్యులు	కాకినాడ	"
"	డి సీతారామాంజనేయులు	పెదపులివర్రు	"
"	జి. శ్రీనివాస మూర్తి	ఒంగోలు	"
"	ఆర్. భరతాచార్యులు	హైదరాబాద్	"
"	యన్. శ్రీనివాసాచార్యులు	పామూరు	"
"	యస్. వి. రామశర్మ	అమలాపురం	"
"	వి. దేశికాచార్యులు	అప్పికట్ల	"

"శ్రీ శ్రీనివాస గురవే మహతే నమోస్తు"

పరాశరం వేంకటరమణాచార్యులు M. A.

అది బ్రాహ్మీముహూర్తము.

కళ్యాణ నిర్మల గుణాకర దివ్యకీర్తే
శ్రీవేంకటాచలపతే తవసుప్రభాతమ్॥ – అంటూ

కోనేటిరాయుడి కోవెలలో మేలుకొలుపులు సాగుతున్నాయి. లలాటమున తిలకము, గళమున తులసిమాల, పచ్చని దీక్షావస్త్రములు ధరించిన వామనమూర్తి లాంటి వటువు నడచి వస్తున్నాడు. "స్వామిని అర్చించు" అన్న తండ్రి ఆజ్ఞను అనుసరించి నిర్మల హృదయంతో కదలివచ్చాడు. భక్తితో దేవదేవుని పూజించాడు. నివేదన సమయమాసన్నమైనది. స్వామికి నివేదన సమర్పించాడు. పరమాత్మ దానిని ముట్ట లేదు. బాలుడు విలపించసాగాడు. భక్తవత్సలుడైన భగవానుడు ప్రత్యక్షమై బాలుని ఓదార్చి నివేదితాన్నమును స్వీకరించాడు. భక్తితో వేంకటాచలనాథుని ప్రసన్నం చేసుకున్న ఆ బాలుడే వైఖానసులకు ప్రాతఃస్మరణీయుడైన శ్రీనివాస మఖి. శ్రీవైఖానస వేదాంత దేశికులుగా సర్వతంత్ర స్వతంత్రులుగా, కవికుల తిలకులుగా వారు ప్రసిద్ధులు. వీరు శ్రీరుక్మిణీ-గోవిందాచార్య దంపతుల పుణ్య దాంపత్య ఫలము. కౌశిక గోత్ర సంజాతులు. కలియుగమున 4030 సంవత్సరములు గడచిన పిమ్మట, సర్వజిన్నామ సంవత్సరము, వైశాఖ శుక్ల పంచమినాడు ఈ గురూత్తముడు ప్రభవించాడు. ఈ మహనీయుడు లక్ష్మీవిశిష్టాద్వైత భాష్యమను నొక కారీరక మీమాంసా భాష్యమును రచించినాడు. "విశిష్టాద్వైతము" శ్రీమద్రామానుజుల దివ్య సిద్ధాంతము. విశిష్టాద్వైతమను పదము ప్రయుక్తమగుటచేత శ్రీనివాసమఖి శ్రీమద్రామానుజులకు అనంతర కాలమువాడని నిశ్చయముగా చెప్పవచ్చును. లభిస్తున్న ఆధారములననుసరించి 1059 నుండి శ్రీనివాసమఖి జీవితకాలముగా నిర్ణయించ వచ్చును.

"శ్రీ వేంకటేశ పాదాబ్జ సపర్యా రతాత్మనా" అన్నట్లు వేంకటాచలపతి పదసమారాధన చేస్తూ "ప్రపత్తి పూర్వక భగవదారాధనమే సులభమోక్షోపాయమని" చాటిన మహనీయుడు శ్రీనివాసమఖి.

సర్వతంత్ర స్వతంత్రులైన ఆచార్యులవారి మేధోజనితములైన ఎన్నో గ్రంథ రాజములు వారి ప్రతిభకు ప్రత్యక్ష సాక్ష్యములుగా విలసిల్లుతున్నాయి.

1. శ్రీవైఖానస సూత్ర తాత్పర్య చింతామణి
2) దశవిధ హేతు నిరూపణమను బృహదుపోద్ఘాతము.
3) పారమాత్మికోపనిషద్భాష్యము.
4) శ్రీలక్ష్మీ విశిష్టాద్వైత భాష్యము.
5) తిథి నిర్ణయ కారికా.
6) శ్రీవైఖానస మహిమ మంజరి.
7) ఉత్తమ బ్రహ్మవిద్య.

వైశాఖ శుద్ధ పంచమి "శ్రీ ఆచార్యుల వారి జయంతి" ని పురస్కరించుకొని వారిని ఒకసారి స్మరించుకుందాము.

శ్రీ వేంకటేశ కరుణామృత సేకలబ్ధి
వేదాంత దేశిక పదాయ బుధోత్తమాయ।
వైఖానసాన్వయపయోబ్ధి సుధాకరాయ
శ్రీశ్రీనివాస గురవే మహతే నమోఽస్తు ॥

'శ్రీ వైఖానస పత్రిక'లో "వైఖాననము-వానప్రస్థము" అన్న వ్యాసంగము చాలా బాగున్నది. ముఖ్యముగా వైఖానస శ్రేష్టత్వ నిరూపణము చాలా ప్రశంసనీయము. వాన ప్రస్థాశ్రమ స్వీకారములో కూడా వివిధ పద్ధతులు ఆహార స్వీకార నియమావళితో సహా వైఖానసుల విశిష్టతను చక్కగా విపులీకరించినారు. మండపాక శ్రీమాన్ కేశవస్వామిగారు వైఖానసుల ఆలయార్చన కేవలము ఉదర పోషణార్థము కాదనీ అందు గ్రామాభ్యుదయ వాంఛ అంతర్లీనముగా వున్నదనీ సోదాహరణముగావివరించినారు. ఇకనుంచి 'శ్రీవైఖానస పత్రిక' భక్తి, ముక్తి, విజ్ఞాన దాయకముగా వెలువడగలదనీ మీ వ్యాసముల ద్వారా కొత్త ఆశలు చిగురింప చేసినారు.

ప్రతీ నెలా శ్రీవైఖానస పత్రిక ద్వారా వేదాంత వసంత జల్లులు కురిపించగలరని ఆశించుచూ —

శుభాకాంక్షలతో
రంగాప్రసాద్
హరేరాంనగర్ -కోరుకొండ

శుభమస్తు

శ్రీరస్తు

వైఖానస యూత్ ఫోరం

Regd. No. 25/93

ఆంధ్రప్రదేశ్

విజయవాడ

సామూహిక ఉపనయనములు

ఆర్యా!

స్వస్తిశ్రీ చాంద్రమాన ధాత్రీశామ సంవత్సర వైశాఖ బహుళ ఏ ఆదివారం అనూరాధా నక్షత్రయుక్త మిథున లగ్నమందు అనగా ది 5-5-1996 తేదీ ఉదయం గం. 9-57 నిలకు గుంటూరుజిల్లా మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీ నృసింహస్వామి సన్నిధిలో శ్రీ వైఖానస సూత్ర విధి ననుసరించి సామూహిక ఉపనయనములు జరుప నిశ్చయించినాము. గాన సంఖ్యయు లీ నవకాశమును సద్వినియోగపరచుకొనగోరుచున్నాము.

ఆసక్తిగలవారు వటువు పేరు, తండ్రి పేరు, పూర్తి చిరునామాతో పాటు రూ. 425/- నిరాక్షముగా ది 27-4-96 తేదీ లోగా క్రింది అడ్రసుకు పంపవలెను. ఉపనయనమున కవసరమైన వైదిక సామాగ్రి, దీక్ష వస్త్రములు, రాగిపోగులు, వటువుతో సహా (6) అయిగురికి భోజన ఏర్పాట్లు ఫోరం వారు చేయుదురు. అదన ముగా బంధువుల నాహ్వానించగోరువారు ముందుగా తెలియబరుస్తూ ఒక్కొక్కరికీ రు. 25/- చొప్పున చెల్లించి టోకెన్ తీసుకోవలెను. ఈ కార్యక్రమములో పాల్గొను గృహస్తులు వటువుతో సహా 4-5-96 రాత్రికే మంగళగిరి శ్రీ గౌతమ వైఖానస ఆశ్రమమునకు చేరుకోవలసినదిగా ప్రార్థన.

ఈ విషయము తోటి వైఖానసులకు తెలియజేయవలసినదిగా మనవి.

ఇట్లు

డా॥ దీవి శ్రీనివాసకృష్ణ

అధ్యక్షులు

వైఖానస యూత్ ఫోరం-ఆంధ్రప్రదేశ్

విజయవాడ

9-4-96

ఉత్తర ప్రత్యుత్తరములకు :

ఎ. చక్రధరాచార్యులు

ప్రధాన కార్యదర్శి

1-4/6-18, కామకోటినగర్

విజయవాడ-520 012

ఆగమశాస్త్ర పరిరక్షణం ఎలా ?

డాక్టర్ ఎ. యోగానంద నరసింహాచార్య

ఈ ప్రపంచం దేని మీద ఆధారపడి జీవిస్తోంది ? అని ప్రశ్నించుకొనినపుడు "విశ్వాసం" అని సమాధానం వస్తోంది. "విశ్వాసం" సత్పురుషుని మీద, సత్పురుషుడు ధర్మాచరణం మీద, "ధర్మాచరణం" శ్రుతి స్మృతుల మీద, శ్రుతి స్మృతులు వేదము మీద ఆధారపడి జీవిస్తున్నాయి.

వేదము విశ్వరూపుడైన భగవానుని, ప్రకృతిని, సమస్త విజ్ఞాన విషయములను వ్యక్తీకరిస్తోంది. విజ్ఞాన సర్వస్వాన్ని వేరీతులలో తెలియచెప్పే వేదసారమే పరమాత్మ స్వరూపం. అందుకే వేదం భగవానుని, (చరాచర ప్రపంచాధినేతను) "అణోరణీయాన్ మహతో మహీయాన్" అని వర్ణించింది. లోకంలోని చిన్న వస్తువులలో చిన్నవాడు, పెద్ద వస్తువులలో పెద్దవాడునని దీని భావం. అంటే పరమాత్మ "సర్వాంతర్యామి"యని అర్థం. అట్టి పరమాత్మ స్వరూపుని మనం అర్చనా రూపంలో ఆరాధిస్తున్నాం. అర్చనా విధానానికి మూలాధారం ఆగమం. ఆగమాలలో శ్రేష్ఠమైనది శ్రీ వైఖానసం. శ్రీ వైఖానసాగమ అనుయాయులం మనం. మన పురాకృత సుకృత ఏశేషం వల్ల మనం మానవజన్మను పొందాము. మానవులలోను ఉత్తమోత్తమ సంస్కారమైన భగవదారాధన చేసే అదృష్టం మన శాఖీయులకు లభించింది. అది మనకు భగవద్దత్తమైన కృపావిశేషం. అట్టి భాగధేయానికి పాత్రులమైన మనం ఎంతో గర్వించవలసివుంది. భగవానునికి-భక్తునకు అనుసంధానంగ నిలవ వలసిన మనం నేడు మన ఆగమ శాస్త్రాదులను పూర్తిగ విస్మరిస్తున్నాము. సమకాలీన సమాజ పరిణామాలను దృష్టిలో వుంచుకొని మనం వివిధ వృత్తులను చేపట్టినా, విద్యా బుద్ధులను నేర్చినా, మన కులధర్మమైన అర్చకత్వమును చేయక పోయినా దానిని విస్మరించరాదు. ఏమి తెలియక దానిని విమర్శించరాదు.

ఆగమాదులు-అర్చనలు మన జీవనసౌధానికి పట్టుగొమ్మలు. మనం పాశ్చాత్య నాగరికతా సమాజంలో ఉద్యోగం చేసినంత మాత్రాన మనం మన ఆచార వ్యవహారాలను పూర్తిగ వదిలివేయవలసిన అవసరం లేదు. కాని నేటి మన వైఖానస శాఖీయులలో యీ ప్రవృత్తి నానాటికి మితి మీరిపోతోంది. తుదకు తమ గోత్ర మేమిటో కూడా తెలియని దుర్దశ నేటి యువతలో విలయతాండవం చేస్తోంది.

ఆగమ సంప్రదాయాలను పరి రక్షించుకోవలసిన తరుణం అనన్నమైంది. దానికి మనం తీసికోవలసిన చర్యలు జాగ్రత్తలు గూర్చి ముచ్చటించుకోవడం మంచిది.

మన కల్ప సూత్రాలు అష్టాదశ శారీరక సంస్కారాలను విలక్షణ రీతిలో ప్రతిపాదించాయి. వాటి ఆచరణం ద్వారా దేహికి ఎన్నెన్నో యోగ్యతలు, ప్రయోజనాలు చేకూరతాయని మనం ముందుగ గ్రహించాలి. ముఖ్యంగా మన గృహిణులు యీ విషయంలో కొంత అవగాహనకు రావాలి. కర్మాభిలాషను పెంపొందించు కోవాలి. తద్వారా తమ యింట్లలోని బిడ్డలకు సమంత్రకముగ సక్రమముగ సంస్కారాలను చేయించే ప్రయత్నం చేయాలి. తద్వారా ఆగమ పండితులను గౌరవించాలి. వారు సూచించిన రీతిలో సంస్కారాలను చేయించుకొని ఆశించిన ప్రయోజనాన్ని పొందవచ్చు.

ఈనాటి ఆగమపండితులలో అధికశాతం మందికి సంస్కృత భాషా పరిచయం కొరవడుతోంది. ఆగమ కలాపం తెలిసినా, పై కారణంగా క్రతు నిర్వహణంలో వారు మిక్కిలి సమర్థులు కాలేకపోవుచున్నారు. వారు నిర్వహిస్తున్న క్రతువునందలి వైజ్ఞానిక దృక్పథాన్ని గాని, సంస్కార ప్రయోజనాన్ని గాని స్పష్టంగా యజమానులైన కర్మాభిలాషులకు విపులంగా చెప్పలేక పోవుచున్నారు. ఈ లోపాన్ని ముందుగ సవరించుకోవాల్సివుంది ప్రస్తుతం మన ఆగమ ప్రక్రియ వివిధాగమాలలోని పద్ధతులతో సమ్మిశితమైవుంది అట్టి దుర్దశనుండి ముందుగ మన ఆగమాన్ని రక్షించుకోవాలంటే విధిగ మన ఆగమ పండితులు సంస్కృత భాషను అభ్యసించి తీరాలి. ఆగమ ప్రక్రియలలోని ఖండవాక్యాలను జీర్ణంగా గ్రహించాలి. ఆగమ పండితులు తమ శిష్యులకు సంస్కృత భాషను విధిగనేర్పాలి.

మనకు అద్వితీయమైన వైఖానస సారస్వతం వుంది. అది అంతా సంస్కృత భాషలోనే వుంది. కావున మనం సంస్కృతాన్ని నేర్చుకోవటం ఒక మార్గం. లేదా ఆ సంస్కృతంలోని విషయాలను తెలుగువంటి ప్రాంతీయ భాషలలోనికి సమర్థులైన వారి ద్వారా తర్జుమా చేయించి అభిరుచి కలవారందరికి అందించటం మన సంఘ ముఖ్య కర్తవ్యం. మనం ప్రస్తుతం నిర్వహించుచున్న "శ్రీ వైఖానస పత్రిక" వంటి పత్రికల ద్వారా మన సమాజానికి కావలసిన సమాచారాన్ని అందించటం వంటి కార్యక్రమాలను చేపట్టాలి. మన ఆగమ గ్రంథాలలోని విషయాలను వాటి ఆంతర్యాలను అందరికి అందుబాటులో వుండు రీతిగ, గ్రంథాలయాలను ఏర్పాటు చేయటం మంచిది. వీడియో సౌకర్యం వినియోగించుకొని ప్రతిష్టాది క్రతువుల విధానమును వీడియోలో నిబంధించి యువతకు చూపాలి. పై పద్ధతుల ద్వారా ఆగమశాస్త్ర పరిరక్షణ చాల సులభమౌతుంది.

అభినందన మందారాలు

రాజకీయ ప్రాగల్భ్యంతో
మోజుపడే మానవాళికి
గతవైభవం గురుతులేక
ఘన సంస్కృతి కానజాలక
కరుడు గట్టిన హేతువాదంతో
కరుణ మరిచిన ఈజనతకు
పాశ్చాత్య నాగరికతా మోజులో
పయనించే వైఖానసయువతకు
కమనీయ నీతి కథల నందిస్తూ
ఆర్ష ధర్మ ప్రబోధాలతో
అర్చనారంగ విశేషాలను
సంధ్యా వందన వివరాలను
వైఖానస సూత్రరహస్యాలతో
విబువైన వేదాంత సందేశాలు
వెలలేని వైజ్ఞానిక సమన్వయాలు
మేళవించిన వ్యాసాలు ప్రకటిస్తూ
పదిలమైన సంస్కారాల ఆచరణలు
ప్రముఖుల జీవిత చరితలలో
బండవారిన మనసులకు
నిండుగ ఆచార ధర్మాల నందిస్తూ
పెద్దల దివ్య బోధనలతో
ప్రతి ఒక్కరికి చైతన్యం కలిగిస్తూ
ఒకనాడు సాగుచూ ఆగిన జనవేదిక !
ఈనాడు ప్రారంభించే వైఖానస పత్రిక ! !
స్పందింపజేయాలి ! ప్రతి హృదయం !
సద్వాలకు కలిగించాలి ! ఆనందమయం ! !
ముందు ముందు సాధించాలి ఐక్యతాతత్వం
విందు గూర్చాలి ఎదల నూతనత్వం !
అందించాలి ! అందరికి అనుభవసత్యాలు !
అందుకోండి ! అభినందన మందారాలు !

నవ వసంత శుభాకాంక్షలతో
—దీవి హనుమాచార్యులు
—దీవి రంగాచార్యులు

శ్రీ వైఖానస ప్రాశస్త్యము

డా॥ పరాంకుశం కేశవాచార్యులు
పొండూరు

శ్లో॥ శ్రౌతస్మార్తాత్మికం కర్మ నిఖిలంయేన సూత్రితమ్ ।
తస్మై నమస్త పేదార్థవిదే వికనసే నమః॥

పూర్వము శ్రీ మహావిష్ణువు అర్చావతారముగ అవతరించబోవు సమయ ములో తన అర్చనా విధానమును ఎఱుక పరచి ప్రజలను తరింపజేయు నిమిత్తము వారికి వివరముగ బోధించుటకు తన యంశతో, తనతో సమానమైన శక్తివంతుడూ అయిన ఒక మహాముని౦ద్రుని సృష్టింపుమని, తన పుత్రుడునూ, సృష్టికర్తయూ నగు బ్రహ్మదేవుని కానతిచ్చెను. అట్టి కార్యములకు వలయు ప్రజ్ఞా విశేషము తనకు లేదని బ్రహ్మ వెనుకాడుచుండ శ్రీ మహావిష్ణువే విరించి అంతర్భూతుడై ఒక దివ్యపురుషుని సృజించెను.

శ్లో॥ స్వాయంభువ మనోఃకాలే
యుగాదౌ శుక్లవత్సరే
శ్రవణే శ్రావణే శుక్ల పూర్ణిమా
సోమవాసరే
సింహలగ్నేన సంయుక్తే
వికనాః ప్రాపనైమిశమ్ ॥

స్వాయంభువ మనువు కాలమందు మొదటి యుగమున శుక్లవత్సర శ్రావణ శుద్ధ పూర్ణిమ సోమవారంనాడు శ్రవణా నక్షత్రముసందు సింహ లగ్నములో శ్రీ వికనసమని (ఆచార్యులువారు) నైమిశారణ్యమున ప్రవేశించెను.

శ్లో॥ శంఖారి వరదాభయ ధృత చతుర్బాహుం రమానందనం
హస్తాబ్జా హరిమానసోద్భవమహం పద్మోద్భవస్యాగ్రజం।
విద్యుద్దండ కమండలాది భరితం గర్భస్థ చక్రాంకణం
వందే సృగ్ధరిణాజినం వికనసం యోగ ప్రభావల్లభం॥
మయా చక్రాంకణం ప్రాప్య మంత్ర ద్వయ మవాప్నుయాత్
ద్వయంచ మూలమంత్రంచ వికనామునినా సహ
నారాయణం సకమలం సకలామరేంద్రం

వైఖానసం మమగురుమ్ నిగమాగమేంద్రమ్
భృగ్వత్రికాశ్యప మరీచి ముఖాన్ మునీశాన్
సర్వానహం కులగురూన్ ప్రణమామి మూర్ధ్నా॥

వేద వేదాంగముల సారము మూర్తీభవించెనో యన శంఖ, చక్ర, గదా, వనమాలా, పద్మములు, కిరీటము, తిరుమణి శ్రీచూర్ణముతో ద్వాదశోర్ధ్వ పుండ్ర ములు ధరించియూ, పద్మాక్షులసీ మాలికలు, దండకమండల జటాచ్ఛటలునూ కలిగి శుద్ధసత్త్వమయుడూ సూర్య సమ తేజుడూ, పారమాత్మీయ జప యజ్ఞ పరాయణుడునూ సర్వలోకేశ్వరార్చితుడై రెండవ శ్రీ మహావిష్ణువోయన్నట్లు ఒప్పు చుండెను. ఈ మహనీయుడే శ్రీ మహావిష్ణువు మానసపుత్రుడు శ్రీ వికసన మహర్షి. ఈయనకు భృగు, అత్రి, కశ్యప, మరీచి అను మహర్షులు నలుగురు శిష్యులైరి. అట్టి కుల గురువులకు శిరసు వంచి నమస్కరించుచున్నాను.

శ్లో॥ "అహమేవగురుస్తేషాం గర్భవైష్ణవ జన్మనామ్"

సీమంత సంస్కారము వలన గర్భ వైష్ణవులైన (సృష్ట్యాది నుండియూ) వైఖానసులు శ్రీనివాస స్మృతి యనెడి ధర్మశాస్త్రమునందు చెప్పబడి నట్లు వేరే గురుపీఠాశ్రయణము లేక తామే స్వయమాచార్యులై విశిష్టాద్వైతము ననుసరించుచూ మానవాళికి అష్టాదశ సూత్ర సంస్కారములు వ్రాసి ప్రబోధించి నట్లు తెలియుచున్నది.

శ్లో॥ వేదే వైఖానసే సూత్రే యోధర్మః పరికీర్తితః।
సర్వే స్వధర్మానుష్ఠేయాః నాఽత్రకార్యాఽ విచారణః॥

వేదమునందు వైఖానస సూత్రమునందు ఏ ధర్మము చెప్పబడినదో ఆ ధర్మము అందరిచేతనూ విచారణ రహితముగా అనుష్ఠించి ఆచరింపదగినదని భారతములోని శాంతి పర్వమునందు చెప్పబడినది.

శ్లో॥ "శాస్త్రం వైఖాన సం ప్రోక్తం" అన్నట్లు —

వేద ధర్మముల నాధారము చేసుకొని వికసన మహర్షి వ్రాసిన సూత్రమే వైఖానస సూత్రం అని "పద్మ పురాణం"లో చెప్పబడియున్నది. ఈ సూత్రావ లంబకులే వైఖానసులు. వికసనుల వైభవము శ్రుతి స్మృతుల యందు, శ్రీ రామా యణ, మహా భారతములయందు గలదు. ఈ గ్రంథములందలి ప్రస్తావనల ననుస రించి అనాది నుండియూ వైఖానసులున్నట్లు స్పష్టమగుచున్నది.

శ్లో॥ ఆశ్రమేవా పనేపివా పుత్రదారా సమన్వితః ।
అష్టాక్షరంపరోనిత్యం సవైఖానసవుచ్యతే॥

ఆశ్రమమందున్ననూ, వనమందున్ననూ, దారాపుత్ర సమన్వితుడై యున్ననూ, అష్టాక్షరిమహామన్త్రాన్ని వుపాసించువాడు వైఖానసుడు అని "కపింజల సంహిత" పంచమోధ్యాయమున వ్రాయబడియున్నది.

"శ్రీమద్రామాయణములో" శ్రీరామచంద్రుడు విఖనస మహర్షి చెప్పిన పద్ధతిగనే వానప్రస్థాశ్రమ స్వీకారము చేసినట్లు తెలియుచున్నది. సీతాన్వేషణకై సుగ్రీవుడు వానరుల నుత్తరదిశకు పంపునపుడు వారితో, విఖనసవాలఖిల్యాది మహర్షులకు నమస్కరింపుమని చెప్పినట్లు స్పష్టముగయున్నది.

శ్రీ మహాకవి కాళిదాసు వ్రాసిన అభిజ్ఞాన శాకుంతలము నందు గూడా వైఖానసులున్నట్లు వ్రాయబడియున్నది.

శ్రీ విఖనసముని (మహర్షి) బ్రహ్మచర్యాది చతురాశ్రమములను వాని ధర్మములనూ స్వయముగా సూత్రీకరించియున్నారు.

భగవంతుడు పరవ్యూహ, విభవ అంతర్యామి, అర్చావతార వైభవరూపి యైన శ్రీ మహా విష్ణువు తననెల్లపుడూ ఆరాధించు పద్ధతులను, వేదోక్త (శ్రౌతస్మార్తాది) విధులను బోధింపుమనియూ యజుశ్శాఖానుసారముగ నొకసూత్ర మును రచించుమనియూ అదియే "శ్రీ వైఖానస సూత్రముగా" ప్రపంచ వ్యాప్తమగుననియూ అది జగద్విఖ్యాతము కాగలదనియూ శిష్యులైన భృగు అత్రి, కాశ్యప, మరీచి మహా ఋషులు యీసూత్రము ననుసరించి స్మృతికర్తలయ్యెదరనియూ విఖనస మహర్షి కానతిచ్చెను. ముఖ్యముగా భగవదారాధనాక్రమమును చెప్పుచూ, కర్షణాది ప్రతిష్టాంతము అర్చనోత్సవాది ప్రాయశ్చిత్తాన్తము వరకుగల ప్రయోగ విధులన్నిటినీ వుపదేశించి శిష్యపరంపరానుగత వంశీయులైన శ్రీ వైఖానసుల ద్వారా, సాకార అర్చన విధానిని ప్రపంచమునకు వెదజల్లెను. నేటికినీ వైఖానస శాఖీయులు, ఆంధ్ర ద్రావిడ కర్నాటక దేశములయందు పేర్వడసిన విష్ణ్వాలయము లందు అర్చకులైయున్నారు. చోళరాజులు విష్ణు పూజానిమిత్తము వైఖానసులను తమ దేశమునకు రప్పించుకున్నట్లు శాస్త్రాధారములనుబట్టి తెలియుచున్నది. ఈ శాఖీయులు ఏ దేశమునందున్ననూ ఏ ప్రాంతమునందున్ననూ మతము, ఆచార వ్యవహారములు నొక్కటిగనే యుండి, పంక్తిభోజనములు గలిగి, సంబంధ బాంధవ్యములు కలిగియున్నారు.

క్రీస్తు పూర్వము 2వ శతాబ్దిలో వైఖానసులున్నట్లు. వైఖానస మతము పశ్చిమ భారతదేశములో వ్యాప్తమైయున్నట్లు ఈ విషయం "నానాఘట్" శాసనములో గలదు మైనాక పర్వతముల కావలివైపున వైఖానస సరస్సున్నట్లు నిదర్శనములున్నవి. వైఖానసులు స్వసూత్రము ననుసరించియే శ్రౌతస్మార్తాది కర్మలు నిష్ఠగా నిర్వర్తించుకొందురు.

నేటికినీ సుప్రసిద్ధ విష్ణ్వాలయములైన తిరుపతి తిరుమల, మధుర, శ్రీవైకుంఠం, వానమామలై, తిరుపతి, మహాబలిపురం తిరువళిక్కేణి మద్రాసు, అంతర్వేది, చోళంగిపురం, పేదాద్రి, తోతాద్రి మొదలగు దివ్యక్షేత్రములలో వైఖానసులు అర్చకులై శ్రీవారిని సేవించుచూ ప్రజలకు సత్త్వగుణ ప్రాధాన్యతనూ భక్తిభావములను దయాసత్యశౌచములను వివరించుచూ శాంతిశమ దమాది గుణములు కలిగియుండునట్లున్నూ రామకృష్ణా ద్యవతారములయొక్క పుణ్య చరిత్ర, పురాణ ఇతిహాసములను ప్రవచించుచూ నీతిని బోధించుచూ భారత రామాయణ భాగవత, భగవద్గీత మొదలగు గ్రంథముల మూల సారాంశముద్వారా ఆస్తికభావాలను, భక్తిని ప్రజలలో తగ్గకుండా పెంపొందించుచూ, పల్లెలు మొదలు పట్టణాలవరకూ వ్యాపించి దేశ దేశాలలో రాజాస్థానములలో యుంటూ రాజుల ప్రాపకము+అభిమానము పొంది రాజ్యాంగయుత ధర్మాధర్మములను ప్రబోధించుచూ ప్రజాహిత కార్యములు చేయుచూ, రాజ, మంత్రి, పురోహిత, దండనాయకాది సామాన్య ప్రజలలో మూర్ధన్యమును పోగొట్టి సాత్త్విక లక్షణములను కట్టుబాట్లను సదాచార సంపత్తినీ, భక్తిభావముల నెరపుచూ సంఘీభావముతో ప్రజలను శారీరక మానసిక ఆరోగ్యములు చక్కబరచుచూ నేటికీ ఆస్తికభావాన్ని పెంపొందించుచున్న విషయం అందరికీ విదితమే.

1943 మే 19వ తేదీన ఆంధ్ర వారపత్రికలో వైఖానసులు-వైష్ణవులు అనెడి వ్యాసమునందు శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు రామానుజీయ వైష్ణవ మతముకంటే వైఖానసము చాలా ప్రాచీనమైనదనియూ ఎంత ప్రాచీనమో ఎవ్వరికీ తెలియదనియూ వ్రాసియుండిరి. శిష్య పరంపరంగా తన వంశీయుల (శ్రీ వైఖానసులు) ద్వారా సాకార అర్చా విభూతిని క్షేత్రోచిత బీజ న్యాయమున మల్లెపూవు పరిమళము వెదజల్లినట్లు విస్తరింపజేయుచూ శ్రీ మహా విష్ణువునారాధించి అర్చించుచూ తాము తరించుచూ "లోకా స్సమస్తాస్సుఖినో భవన్తు సర్వేజనాస్సుఖినోభవన్తు" అను వేదోక్తి ద్వారా మన దేశములోనే

కాక అమెరికా, మారిషస్, వెస్టిండీస్, ఆస్ట్రేలియా మొదలగు ఇతర దేశములలో గూడా హిందూ మత ప్రాశస్త్యాన్ని సాకార అర్చావతార వైభవాన్ని విస్తరింపజేస్తూ తాము తరిస్తూ ఇతరులను తరింపజేయువారిలో వైఖానసులు ప్రప్రథములు అని చెప్పుట నిర్వివాదాంశము. కట్టు, బొట్టు, బొట్టు అనువానిని నిర్వ చించి ఆచరించి నిరూపించిరి. పరానుగ్రహ కాంక్షతో స్వార్థరహితంగా లోకానికి మార్గదర్శకులైరి. శ్రీ పెరంబుదూరులోని శ్రీమద్రామానుజులవారి దేవాలయమున అర్చకులు వైఖానసులు. శ్రీరామానుజులవారికి ముందు కాలముననే శ్రీ వైఖానసు లున్నట్లు తెలియుచున్నది. శ్రీ వికసనులవారు విశిష్టాద్వైతమును సప్రమాణముగా నిర్వచించిరి. శ్రీ వికసన మునీంద్రులు నిర్వచించిన విశిష్టాద్వైతానుసారముగనే అనేకమంది త్రిదండ సన్యాసమును స్వీకరించిరి (శ్రీరామానుజులువారితో సహా).

సన్యాసాశ్రమములో 3 రకముల ఆశ్రమ స్వీకారం కలదు.

1) ఏకదండ ధారణము : బ్రహ్మవస్తువొక్కటియని అది ఒక్కటియే జగత్తునకు కారణమనెడి చిహ్నమునకు ఏకదండ ధారణము అనియూ

2) ప్రకృతి పురుషులనెడి తత్త్వములు రెండూ జగత్తునకు కారణములనెడి నిర్ణయమును ద్విదండ ధారణమనియూ సూచించుచున్నది. ద్వైత మతానుసారముగ సన్యాసము నాశ్రయించిన వారెల్లరూ ద్విదండ సన్యాసము పరమ ధర్మముగ భావింతురు.

3) ఇక చిత్+అచిత్+ఈశ్వరుడు అనెడు తత్త్వత్రయము పరబ్రహ్మ యందవిభాగములనియూ వాస్తవమునకు మూడు భాగములున్నైత మొకే యొక తత్త్వమును వెల్లడించుననియూ చిదచిదీశ్వర రూపమే జగత్కారణమనియూ త్రిదండ ధారణమునందు ధ్యోతకమగుచున్నది. విశిష్టాద్వైతానుసారముగ సన్యసించిన మహనీయులు ఈ త్రిదండ ధారణము, పరమ కర్తవ్యమని విశ్వసించుచున్నారు. మూడు వెదురు కట్టలను కలిపికట్టిన దండమును కాషాయవస్త్రముతో నలంకరించి దండధారణ స్థానమున శాస్త్ర విధిననుసరించి ధరించుటయే త్రిదండ ధారణము అని యందురు. దీనినే త్రిదండ సన్యాసము అని యందురు. ఈ త్రిదండ సన్యాస స్వీకారరీతి తదితర ఏ శాస్త్ర సూత్రముల యందెచ్చట గూడా ప్రస్తా వించబడియుండలేదు.

భగవద్రామానుజులవారు తమ సూత్రమందీ త్రిదండ సన్యాస విధి లేక పోవుట వలననే శ్రీ మద్దివ్య వైఖానసము నుండి పృథక్కరణముగా స్వీకరించి శరసా

పహించి యనుష్ఠించినట్లు "కామోదకి" అను గ్రంథమున స్పష్టముగ చెప్పబడి యున్నది.

స్వయమాచార్యులై జన్మగర్భవైష్ణవులై యున్న వైఖానసులు రామానుజీయ వైష్ణవ పద్ధతులను అంగీకరించసందుననే అనాదిగా వైఖానసులే అర్చకులుగా గల శ్రీరంగనాథ దేవాలయం (శ్రీరంగం)లో వైఖానసులను తొలగించి పాంచరాత్ర విధానము నమలు పరిచిరని "శ్రీ కోయిల్ ఒళగు" శ్రీ రంగక్షేత్ర మహాత్మ్యము అను గ్రంథములో గలదు. శ్రీరామానుజులకు పూర్వం శ్రీరంగము మొదలైన మహాక్షేత్రములందు విష్ణువు నారాధించువారు శ్రీవైఖానసులేయని బ్రహ్మాండాది పురాణములలో స్పష్టముగా చెప్పబడి యున్నది.

శ్రీమద్రామానుజులు తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామి సన్నిధి యందునూ వైఖానస విధానమును మార్చి తన విధానమేర్పాటు చేయవలయునని ప్రయత్నము చేసియూ తన ప్రయత్నము సాఫల్యమొందకుండుటచే విరమించెను.

శ్రీ వైఖానసముని శ్రేష్ఠ పూజీతాయ నమోనమః అను వేంకటేశ్వర అష్టోత్తర శతనామమే చెప్పుచున్నది. వైఖానస సిద్ధాన్తము నందు నారాయణుడు పర బ్రహ్మ నారాయణునుండి అభివ్యక్తమైన వ్యూహములు ఐదు. శ్రీ విష్ణు, పురుష సత్య, అచ్యుత, అనిరుద్ధ అనెడి పేర్లతో పిలువబడుచున్నవి. మన వికనస ఋషి పరంపరలో వేదాన్త దేశికులచే శారీరక సూత్రమునకు శ్రీల్మ విశిష్టాద్వైత భాష్యమును "వైఖానస మహిమమంజరి" అను ప్రసిద్ధ గ్రంథములు చేయబడినవి. వీరికి "వేదాన్త దేశికుల"ను నామము సాక్షాత్తు భగవంతునిచే నీయబడి పిలువబడినది. వేదాన్త తత్త్వార్థములు వీరిచే తెలుపబడినవి. పారమాత్మకోపనిషద్భాష్యము వేదాన్త దేశికులచే చేయబడినది. వైఖానసులకు శ్రీమన్నారాయణ పదప్రాప్త్యుపాయభూత ములగు రహస్య మంత్రార్థములు తెలుపబడినవి.

"ఆంధ్రవాచస్పత్యము" మొదలగు నిఘంటువుల ప్రకారము వైఖానస బ్రాహ్మణులనగా ద్రావిడులలో నొక తెగయనియూ వీరు ఏకాయన యజుశ్శాఖీయులు, వైఖానస సూత్రానుష్ఠాతలు, వైదికులు, భట్టాచార్యులు, అయ్యంగారు, అను బిరుదులు కలవారైరి. గర్భ చక్రాంకణవరులు అష్టాదశ సంస్కారములు, శ్రీ వికనస మహర్షిచే వ్రాయబడినవి. అందలి శీమంత సంస్కారమే గర్భ చక్రాం

కణము. ఆత్మాదియజనమున "శ్రీ శాస్త్రోక్త" "పదార్థ" యజనమున శ్రీమన్నా రాయణుని తప్ప ఇతర దైవముల నారాధింపని ఏకాంతవైష్ణవులు. తదాదిగా ఆర్ష ధర్మాన్ని ఋషి (గురు) పరంపరగా కాపాడుచూ, నిత్య నైమిత్తిక కామ్యకర్మాను ష్ఠాన పరులై శ్రీవారి పాద సేవా భాగ్యము గలిగి తరించుచున్నారు.

శ్లో॥ కల్పసూత్ర కర్తారం, ఆగమశాస్త్ర ప్రబోధకం
నారాయణాంశావిర్భూతం వందే శ్రీవిఖనోమునిమ్॥

"శ్రుతిః" శ్లో॥ ధీనుర్యహాణాం. అది ఒఖస్సురాణాం
బ్రహ్మఋభూణాం విఖనోమునీనాం ॥

"వ్యాసం" శ్లో॥ మూలైరేకే ఫలైరేకె పుష్పైరేకే,
ధృధవృత్తాః వర్తయంతి యథాన్యాయం
వైఖానసమతేస్థితాః ॥

"బ్రహ్మాకైవత్రైః" శ్లో॥ యథా మునీనాం విఖనా అధిభూత ఉదాహృతః
సూత్రాణాంతత్ప్రణీతంతు తధా శ్రేష్ఠతమం స్మృతం ॥

"వృద్ధమనుః" శ్లో॥ వేదాస్త వేదివిర్వి ప్రైః తద్వైఖానస సూత్రిభిః ॥
యాజద్భిర్జ పురుషం విష్ణుమ్ ॥

"బోధాయనః" శ్లో॥ వానప్రస్థః వైఖానసశాస్త్ర సముదాచారః ॥

"యాజ్ఞవల్క్యః" శ్లో॥ వైఖానసోవైదికేషు బ్రహ్మనిర్దిష్ట మాచరేత్ ॥
తం బ్రాహ్మణం దృష్ట్వైవ సర్వపాపం వ్యపోహ్యతి ॥

ఇవి కొన్ని ఉదాహరణలు : వైఖానస కల్ప సూత్రానుకరణి, వానప్రస్థ ధర్మాచరణులయిని మానవులు తత్సూత్రోక్తరీతిగా, శిఖా, యజ్ఞోపవీత, త్రిదండ, ఊర్ధ్వపుండ్ర ధారణయుక్తమయిన సన్యాసాశ్రమ స్వీకరణము చేసిన జ్ఞానులగు యతీంద్రులందరూ శ్రీ వైఖానసులన దగియున్నారు. కనుకనే శ్రీ విఖనసదేశి కేంద్రు లనుగ్రహపాత్రులు, తత్సూత్రధర్మ పరాయణులు, శ్రీమన్నారాయణ పద పద్మారాధకులు పరమ ప్రసన్నులగు, వైఖానసమహోదయులందరికీ శతాధిక వందనములు. శ్రీలక్ష్మీనారాయణ చరణాబ్జములకు కోటి నీరాజనములు. ఇంకనూ మానవులకు ఇహపరసుఖదాయకమైన సౌలభ్యమైన అర్చావతారమును తదారాధ నమును భృగ్వత్రి కశ్యప, మరీచీ మొదలగు మునిశ్రేష్ఠులైన శిష్యులకు, ప్రతిష్ఠ అర్చన ఉత్సవ ప్రాయశ్చిత్త విధులతో కూడియున్న శ్రీవైఖానసాగమమును లోక కళ్యాణార్థమయి ఉపదేశించిన శ్రీ వైఖానసాగమ ప్రవక్తలు అయిన

శ్రీ విఖనసమునీందులు శ్రీ వైఖానసాగమమున శ్రీవైఖానస కల్పసూత్ర మున, శ్రీ వేదవ్యాస మహర్షి వేద విభజన చేయక పూర్వము యజుర్వేద మను పెరుతో ఏక రాశిగా నున్న వేదము నుండి మంత్రములను ప్రయో గములకు చెప్పియున్నందున ఈ ఆగమశాస్త్ర కల్పసూత్రములు పరమవై దికులయి చతుర్వేదమంత్రములతో కూడియున్నవి. అట్టి పరమాచార్యులు శ్రీమన్నారా యణాంశావిర్భూతులయిన శ్రీవిఖనస గురువరేణ్యులపదపద్మములకు శతధా సహస్రధా సర్వదా, అనేకధా. అనంత సుమాంజలులు. "వైఖానసో వానప్రస్థః" అనిశాస్త్ర వచనమునానుసరించి శ్రీవైఖానసులు శ్రీవైఖానస కల్ప సూత్రములో చెప్పబడిన ముతు సంగమాది పదునెనిమిది సంస్కారములచేత సంస్కృతులైన పరమ పవిత్ర విప్రోత్తములు, ఆగర్భ వైష్ణవులు, సాత్త్విక గుణ సంపన్నులు, యోగనిష్ఠాగరిష్ఠులు. కేవలము వాన ప్రస్థాశ్రమ ధర్మకర్మిష్ఠులు శ్రీమన్నారాయణ పరాయణులు లోక కళ్యాణార్థము, అర్చనోత్సవ ప్రాయశ్చిత్తాది వైఖానస కర్మలు, గృహ, దేవాలయార్చనలు చేయుచూ అనంతరము నిత్యోపాసనాది హోమమున దేవతలకూ, నిత్య అన్న బలులతో పశుపక్ష్యాదులకు క్రిమికీటకాదులకు తీర్థప్రసాద వినియోగమున మానవులకు, శేషతీర్థము పరిహరించుటవలన తరులతాదులకు, నిర్మాల్య మొసగుట వలన జల చరాదులకు, జీవనమును, జీవన్ముక్తిని కలుగజేయు వారు. భక్తులకు భగవంతునికి అనుసంధాన కర్తలై వారి అభీష్ట సిద్ధులు తీరులాగున భగవత్ప్రతినిధులై "అర్చకస్య హరిస్సాక్షాత్ చరరూపీ నసంశయః" అను వాక్యానికి ప్రతిరూపులై భగత్స్వరూపులై శ్రీవారి అర్చన నిర్వర్తించుచున్న వారు కనుక లోకహితంకరులు; సాలోక్య సారూప్య, సామీప్య సాయుజ్యము లనెడి పరమ పదములను నిరూపించగలవారు మహా ఋష్యాదులలో అనేకమంది యోగము ధ్యానము, తపము, యజ్ఞయాగాదులచేయుచూ మోక్ష సామ్రాజ్యమయిన శ్రీవైకుంఠ మును చేరగా శ్రీవైఖానసులు అనాదినుండియూ, అర్చావతార ఆరాధనా పాదసేవ ధ్యాన, అనుష్ఠానములతో సాయుజ్యమును చేరుచుండిరి. అట్టివారి కోవలోనివారే వైయాకరణ పంచాన, ఆగమవాచస్పతి, తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన విద్వాంసులు శ్రీవైఖానస కులశ్రేష్ఠులూ అయిన శ్రీమాన్ పార్థసారథి భట్టాచార్యుల వారు. ఈ కాలానికి ఆర్షధర్మాన్ని కాపాడి మన సాంప్రదాయాన్ని నిలబెట్టి, నాటి మన రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ వారిద్వారా, ప్రశంసలందుకొన్నవారై మనం దరికీ మార్గదర్శకులై ధృవమండలంలో విరాజిల్లుచుండిరి. వారి అడుగుజాడలలో నడిచి మన సాంప్రదాయాన్ని కాపాడుట మన కర్తవ్యం.

"సర్వేజనాః సుఖినోభవన్తు"

ఇట్లు

భగవద్భాగవత సేవకుడు

డా॥ పి. కేశవాచార్యులు DAMS

"శ్రీ:"

"తిరుమల క్షేత్ర మహిమ"

మాయాపి పరమానందం త్యక్త్వా వైకుంఠముత్తమమ్।
స్వామి పుష్కరిణీ తీరే రమయా సహ మోదతే॥

శ్రీమద్వైకుంఠమునుండి భువికి దిగివచ్చిన శ్రీహరి కొలువుంటున్న దివ్య దేశమే తిరుమల. శేషాచల గరుడాచల వృషభాచల నారాయణాచల అంజనాచలాదిగాగల సప్తగిరుల మాల తిరుమల. పరాశక్షేత్రమని, వేంకటాచలమని, ఏడుకొండలని ప్రసిద్ధి పొందినది. ఈ సప్తగిరులసమూహము వైకుంఠవాసుని ఆంతరంగిక కైంకర్యపరుడైన ఆదిశేషుని దివ్యావతారము. స్వామిపుష్కరిణి, పాపనాశన, ఆకాశగంగ, కపిలతీర్థ, కుసుమతీర్థ, సువర్ణముఖీ త్యాదిపావన సలిల సేవితము. మునిగణసేవితము. సకలదేవతల నివాసము. సకల సంపదల రూపము.

ఈ భూలోకవైకుంఠము భూమిపై 13°-40';79°-20' అక్షాంశ రేఖాంశల మీద సముద్రమట్టానికి సుమారు 3600 అడుగుల ఎత్తున ఉన్నది. ఎత్తైన ఈ శిఖర శ్రేణి మానవుల సుప్తమానసాలను చైతన్యపరిచి సమున్నతమైన ఆధ్యాత్మిక పథములలో నడిపిస్తున్నది.

తిరుమలగిరిపై గల శ్రీవారి కోవెలకు యుగయుగాల చరిత్ర ఉన్నది. ఈ కలియుగంలో ఎందరో చక్రవర్తులు, సామంతులు, మరెందరో భక్తశిఖామణులు, త్యాగధనులు సకలసంపత్సమృద్ధిగా స్వామివారి ఆలయాల్ని అభివృద్ధి పరిచారు.

జగన్మంగళకరుడైన షోడశ కలానిధుని నిలయము స్వామిపుష్కరిణి, పరాశక్తిస్వామి ఆలయం, అర్చకుల గృహ సముదాయాలతో కలసి 16 ఎకరాలలో అమరియున్నది. స్వామివారిఆలయం మూడు ప్రాకారాలు కలది. మొదటిది మహాప్రదక్షిణం, దానినే ముక్కోటిప్రదక్షిణం అనికూడా అంటారు. రెండవది విమాన ప్రదక్షిణం. మూడవది సంపెంగ ప్రదక్షిణం. దేవాలయం చుట్టూవున్న పుర వీధులను మహాప్రదక్షిణమార్గ మంటారు. ఈ మార్గంలోనే తిరుమలేశునికి తిరువీధి ఉత్సవాలుజరుగుతాయి. ఆలయంలోకి ప్రవేశించే ప్రధాన ద్వారాన్ని "ముఖద్వారమని, మహాద్వారమని, సింహద్వారమని, పడికావలి, పెరియతిరువాశల్" అని అంటారు.

శ్రీవారి గర్భాలయంనుంచి మూడవదైన ఈ ప్రాకార ద్వారమునకు ఇరుప్రక్కల శంఖనిధి, పద్మనిధి అనే పంచలోహ ద్వారపాలుర మూర్తులున్నవి.

"తృతీయావరణే ద్వాదశదక్షిణే శంఖనిధిం వరంధనదం మౌక్తికోద్భవమితి, వామే పద్మనిధిం వరం రక్తాభం భూతనాయకమితి."

(విమానార్చన కల్పం 20వ పటలం)

రెండవదైన విమానప్రదక్షిణంలో ప్రవేశించగానే ప్రతిమామంటపం, (కృష్ణరాయల మండపం) అద్దాలమండపం, అచ్యుతరాయ మండపం, ప్రసాదం బావి, పూలబావి, ధ్వజస్తంభం మొదలైనవి నెలకొన్నాయి. మూడవ ప్రదక్షిణంలో స్వామివారి పాకశాల, భూతీర్థమున్నబావి, వరకామణి, నరసింహస్వామి ఉడయవర్ల సన్నిధులు పరిమళపుఅర, స్వామి పూజాద్రవ్యవస్తువులుంచే గదులు మొదలైనవి ఉన్నాయి. ఆ ప్రక్కనే శఠారిన్యమూల క్షేత్రపాలుడైన రుద్రుడున్నాడు.

"ఆనందనిలయం"

భావింప సకల సంపద రూపమదిగో...!

అంటూ అన్నమయ్య కీర్తించినది ఈ దివ్య విమానమునే. వేంకటేశ్వరునికి నెలవైన ఆ బంగారు భవనమునకు ఆనంద నిలయమని పేరు. "ఆనందోబ్రహ్మేతి వ్యజానాత్" అన్నట్లు పరబ్రహ్మ ఆనంద స్వరూపుడు. ఆ పరతత్త్వమే స్వయం వ్యక్తమై వెలసిన దివ్యమందిరమది. దీనికి నలువైపులా పరివేష్టితమైన ప్రాకార గోపుర ద్వారమంటప ధ్వజస్తంభ పాకశాలాదులు అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ కోశాల వంటివి. వాటిని దాటి, హేమ విమాన నిలయుడు, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, అసంఖ్యేయ కళ్యాణ గుణాకరుడగు శ్రీనివాసుని జగన్మోహనమైన దివ్యమంగళ విగ్రహరూప సందర్శనము చేయుట— అంతా ఆనందమే. "సదాపశ్యన్తిసూరయః" అనిన విధంగా నిత్యసూరులు ఎల్ల వేళలా అటువంటి దివ్యానుభూతినే పొందుతూ ఉంటారు. తిరుమలేశుని కోవెలకు ఆనంద నిలయమను పేరు అన్వర్థము.

ఈ కలియుగ వైకుంఠానికి తరతరాలుగా ఎన్నో వన్నెచిన్నెలు కూర్చబడినాయి. ఆంధ్రభోజుడు, 'విజయనగర సామ్రాజ్య చక్రవర్తి' శ్రీకృష్ణదేవరాయలు క్రీ.శ. 1513 నుండి 1521 వరకు ఏడుమార్లు తిరుమలేశుని సందర్శించాడు. నవరత్న కిరీటాలు, సువర్ణ మకర తోరణం, వెండిపళ్ళాలు, బంగారు గిన్నెలు, తళ్ళపాక మొదలైన గ్రామాలు భక్తితో స్వామికి సమర్పించాడు. 30 వేల వరహాలతో కనకాభిషేకం చేశాడు. సుందర మంటపాలు నిర్మింపచేశాడు. తాను చక్రవర్తియైనా ఈ జగదేక సార్వభౌముని ముంగిట భృత్యుని భంగిమలో ఇద్దరు దేవేరులతో సహా తమ విగ్రహాలను స్వయంగా ప్రతిష్ఠించుకున్నాడు.

ఆశ్రిత కల్పభూజమైన శ్రీనివాసుని నిత్యం సేవిస్తూ ఎందరో భక్తులు తమ జన్మను సార్థకం చేసుకొంటున్నారు.

"అర్చావతారము"

పరంధాముడైన నారాయణుడు క్రీడా వినోదియై శ్రీదేవితో కూడి వేంకటాచలం చేరాడని పురాణ ప్రమాణం. కటి వరద హస్తములతో, వక్షమునందు మహాలక్ష్మితో సాలగ్రామ శిలలో స్వయంవ్యక్తమైన అర్చావతారమే శ్రీ వేంకటేశ్వర స్వామి.

భక్తానుకంపయా దేవో యస్మిన్నావిర్భ వేత్స్వయమ్।
తత్స్వయం వ్యక్త ముద్దిష్టం సర్వలోక శుభప్రదమ్॥
స్వయం వ్యక్తస్థలే దేవో యోజనాయుత పుణ్యదః।

(అర్చనానవనీతమ్)

దయాసముద్రుడైన భగవానుడు తనంతటతానే ఎక్కడ ప్రకటితమౌతాడో దానిని స్వయంవ్యక్త స్థలమంటారు. ఆ అర్చామూర్తి మహిమ పదివేల యోజనాల వరకూ ప్రసరిస్తూ సర్వలోక కళ్యాణ కారణమౌతుంది.

శ్రీ చక్రపీఠంపై బాలాత్రిపురసుందరి వేంచేసి యుంటుంది. అట్లాగే సప్తగిరులనే శ్రీ పీఠంపైనున్న మూర్తిని ఉత్తరాదివారు "బాలాజీ" అని పిలుస్తారు. దాక్షిణాత్యులు "తిరువేంగడముడైయాన్" అని ఆరాధిస్తారు. సర్వభూతాత్మకుడు కనుక హరుడని అర్చిస్తారు. కార్తికేయుడని కొలుస్తారు.

"విద్వన్మణి" వెలుగు జిలుగులు

పండిత దీవి వేంకట రామాచార్యులు
గుంటూరు

బుధులు మెచ్చిన కర్తవ్యపథము వెంట
పథము నడపిన పార్థసారథులు వారు !
ఆగమార్థ వియద్గంగ అవని వెలయ
మధుర కృషి నల్పు నవభగీరథులు వారు !

బ్రతుకు శ్రీ వేంకటేశ్వరాంకిత మొనర్చి
గణుతిగన్న భట్టాచార్యమణులు వారు !
చిత్త "మానంద నిలయమ్ము" చేసికొన్న
పావనులు వారు ! ధన్యజీవనులు వారు !

అని కవులచే ఘనంగా కీర్తించబడిన ఉత్తమశ్లోకులు, శ్రీ వైఖానసాగమ విశిష్టతను దశదిశల, చాటిన ఘనులు, పండిత మండల మూర్ధన్యులు, శ్రీనివాస చరణ కమల సేవలో బ్రతుకును పండించుకున్న ధన్యులు కీ॥ శే॥ శ్రీమాన్ రాంపి చర్ల పార్థసారథి భట్టా చార్యులవారు. 'ఆ విద్వన్మణి' కి నూరేళ్లు నిండినా ఆ వెలుగులు మంజుల కీర్తి మంజూషలో భద్రములై శ్రీ వైఖానసజాతికి భవ్యమార్గాన్ని చూపుతున్నవి. ఆ నిత్య నూతన కాంతి రేఖలు భావితరాల మహోదయానికి వేగు చుక్కలై వెలుగొందుతున్నవి.

పట్టుదలకు, ప్రజ్ఞకు దర్పణంగా తన జీవితాన్ని తీర్చుకొని-భారతరాష్ట్రపతి పురస్కృతి నందుకొని-సప్తాచల శిఖరసీమలపై శ్రీనివాస చరణ సన్నిధిలో పూజా పుష్పమై ఒదిగి శ్రీ వైఖానసాశ్రమ నందనోద్యానంలో ఆగమ రసాల సాల కిస లయ రసజ్ఞకోకిల రాజమై కలకంఠమెత్తి-త్యాగపల్లవి నందుకొని ఆర్షధర్మ గీతాలా పన మొనర్చిన మహోజ్జ్వల చరిత్రుడు-ఆ విశ్వవిఖ్యాత విద్వన్మణి. ఆ అనఘుని జీవిత కథా వీధిలో విహరించిన చాలు యువతకు గొప్ప స్ఫూర్తి కలుగుతుంది.

ఉదయరేఖ :

కృష్ణా మండలంలో బందరు తాలూకాకు చెందిన "ఆకులమన్నాడు" గ్రామం భౌతిక స్వరూప ప్రమాణంలో ఎన్నదగినది కాకపోయినను, యావదాంధ్రములో భగవదర్చనాత్మక బృహచ్ఛాస్త్ర సాహిత్య ధామముగా నిలచింది. ఆ గ్రామంలో

తరతరాలుగా శ్రీమద్వైఖానస దివ్య శాస్త్రానుసారముగ శ్రీ కోదండరామస్వామికి నిత్యార్చనాకైంకర్యములను నెరపుతున్న ధన్య జీవనులు "కొంపినర్ల భట్టర్" వంశీయులు. వారిది భార్గవ గోత్రము.

అట్టి ధన్యజీవనుల కోవలో శాస్త్ర కారదానుగ్రహమును పరిపూర్ణముగ పొందగలిగిన భాగ్యశాలి శ్రీమాన్ కోదండ రామాచార్యులవారు. వారి ధర్మపత్ని రాజ్యలక్ష్మమ్మ. ఆ పవిత్రదంపతులకు రెండవ బిడ్డగా మన్మథనామ సంవత్సర భాద్ర పద బహుళచవితి భానువారమునాడు (8-9-1895) అశ్వినీ నక్షత్రయుక్త తులాలగ్న ముస పార్థసారథి కృష్ణమాచార్యుల వారు ఉదయించిరి.

శ్రీనివాసాచార్యులు, పార్థసారథి కృష్ణమాచార్యులు, వాసుదేవాచార్యులు, వేంకట కృష్ణమాచార్యులు, సీతమ్మ, లక్ష్మమ్మ- అనువారలు శ్రీకోదండ రామాచార్య-రాజ్యలక్ష్మీదంపతుల తపఃఫలము.

విద్యాభ్యాసం :

బాల పార్థసారథికి అయిదవ ఏట అక్షరాభ్యాసము గావించిరి. అక్షరాభ్యాస మైనది మొదలుగా ఇంటిలో తండ్రి వద్ద నేర్చిన విద్యతో బయలుదేరి ఆకులమన్నా డుకు సమీపంలో గల గూడూరు (కృష్ణాజిల్లా) చేరిన బాల పార్థ సారథి అక్కడ ప్రాథమిక పాఠశాలలో చేరెను. విద్యార్థి జనకల్పద్రుమముగా ఆనాడు పేరెన్నిక గన్న శ్రీమాన్ గంజాం కోనప్పాచార్యుల వారి ఇంట ఉంటూ వారి వాత్సల్యంతో ప్రాథమిక విద్యను పూర్తి చేశారు.

1905లో పార్థసారథి విద్యాభ్యాసం బందరు నోబుల్ హైస్కూల్‌లో ప్రారంభమైనది. ఆ తరుణంలోనే శ్రీ శిష్ట్లా నృసింహశాస్త్రిగారి వద్ద, శ్రీ కోరాడ రామనరసింహశాస్త్రిగారి వద్దను శుశ్రూష చేస్తూ సంస్కృత భాషా సాహిత్యాలను శ్రద్ధగా అధ్యయనం చేశారు. ఆ వయస్సు నుండియే పార్థసారథికి అలవడిన బహు గ్రంథావలోకనం తద్వారా సమకూరిన సంస్కృత-ఆంధ్ర-ఆంగ్ల భాషా పరిజ్ఞానం వ్యాసరచనకు చక్కగా ఉపకరించింది. పార్థసారథిలో అంతర్గర్భితముగ ప్రజ్వలిత మౌతున్న వైదుష్యం క్రమ వికాస మందుకొని భవిష్యత్తులో రచనా వ్యాసంగం ద్వారా పరిమళించింది.

వివాహము :

హైస్కూల్‌లో విద్యను అభ్యసిస్తున్న తరుణంలోనే పార్థసారథి వైవాహిక జీవితంలోనికి అడుగు పెట్టవలసి వచ్చింది. అపనిగడ్డ వాస్తవ్యులు శ్రీమాన్ దీవి

లక్ష్మణాచార్యులు తిరుమలమ్మ దంపతుల ప్రియపుత్రిక సౌభాగ్యవతి మంగమ్మ పార్థసారథి ధర్మపత్ని అయినది. 1910 లో వివాహమైన తర్వాత కొన్ని నెలలకే తండ్రి పరమపదించిన కారణముగా వారి విద్యాభ్యాసమాగిపోయినది. కొన్నినెలలు గడవక ముందే పార్థసారథి–బహుముఖ విద్యాకేంద్రమైన తిరుపతికి బయలుదేరి నాడు. ఆయన జీవితమున అది ఒక క్రొత్త మలుపు.

విద్వద్రేఖలు

తిరుపతికి చేరిన పార్థసారథి నిఖిలశాస్త్రములకు నిలయమైన శ్రీ వేంకటేశ్వర వేద సంస్కృత మహా పాఠశాలలో సరస్వతీదేవి ఒడిని చేరినట్లు అడుగిడినాడు. మహామహులైన శాస్త్ర విద్వాంసుల వద్ద శుశ్రూష చేసి వైదుష్యాన్ని సంపాదించినాడు. చక్రవర్తి భట్టా చార్యులుగారి వద్ద, సేతు మాధవాచార్యులుగారి వద్దను తన అభిమాన విద్య అయిన వ్యాకరణశాస్త్రంలో ప్రజ్ఞా పాటవాలను సంపాదించినాడు. ఆనాటికే పాఠశాలలో విద్యార్థిగా ప్రవేశించిన చందోలు వాస్తవ్యులు శ్రీమాన్ వేదాంతం జగన్నాథాచార్యులు గారు తర్కశాస్త్రాన్ని అభ్యసిస్తున్నారు. పార్థసారథుల వారికి జగన్నాథాచార్యులుగారితో అనుబంధం ఏర్పడింది.

పార్థసారథులు నాడు క్రమంగా సాహిత్యం, పూర్వ-ఉత్తరమీమాంసా శాస్త్రములు, వ్యాకరణం మొదలైనవానిని అధ్యయన మొనర్చుచు-సమన్వయించుకొనుచు-శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్రాంశములందు ధ్యేయబుద్ధితో బహుముఖ పరిశ్రమ గావించినారు.

ప్రోత్సాహపరంపర

1919 లో తిరుపతిలో తన విద్యాభ్యాసాన్ని పూర్తిగావించుకొని స్వగ్రామానికి బయలుదేరిన పార్థసారథుల వారిని గురువులందరు ఆశీర్వదించి ప్రోత్సహించిరి. "వైయాకరణ పంచానన" అను బిరుదాన్ని విద్వత్సభలో ప్రకటించిరి. తరువాతి కాలంలో వారికెన్నో సత్కారాలు జరిగినవి. బిరుదములు పరించినవి. నూజివీడు సంస్థాన మహాప్రభువులు పండిత సమావేశంలో భట్టాచార్యుల వారి ప్రజ్ఞాపాటవాలకు ముగ్ధులై "విద్వత్కవి సార్వభౌమ" అను బిరుదమిచ్చి ఉయ్యూరు సంస్థాన విద్వత్పీఠమును అలంకరింప జేసిరి.

కావ్యరచన

పార్థసారథుల వారి లేఖని కావ్యతరంగిణులను సృజించింది. "మదనానంద భాణః" "ఆర్తిస్తవః," "శిఖరిణీస్తవః," మొదలైన పద్య కావ్యాలను, "మదవతీ" అనే గద్య కావ్యాన్ని సంస్కృత భాషలో రచించారు. "మదనానంద భాణః" అనే గ్రంథాన్ని శ్రీ వేంకటాద్రి అప్పారావు దొరగారు ప్రచురించారు.

స్వశాఖీయుల సేవలో.....

"సంఘే శక్తిః కలౌ యుగే" అన్నట్లు ఈనాడు సంఘటితశక్తి సర్వార్థసాధకమైనట్టిది. సమైక్య భావన సంఘశక్తికి కారణమైనది. ఈ సత్యమెరిగిన భట్టాచార్యులవారు స్వశాఖీయుల్ని సంఘటిత మొనర్చవలెనని దృఢంగా సంకల్పించి ఉద్యమించారు. ఆ సంకల్పఫలములే "శ్రీవైఖానస పత్రిక" "శ్రీవైఖానస గ్రంథమాల" "శ్రీవైఖానస దివ్యసిద్ధాన్త వివర్ధినీ సభ "లపునరుద్ధరణ, "శ్రీ వైఖానసాశ్రమ" నిర్మాణమునూ.

భట్టాచార్యుల వారి సూచనలతో శ్రీవైఖానస భగవచ్ఛాస్త్ర గ్రంథమాలా పక్షమున "దశవిధహేతు నిరూపణమ్", "మరీచి సంహిత", "ఆనంద సంహిత", "నీతి రామాయణమ్", "శ్రీ భగవదర్చాప్రకరణమ్" అనే గ్రంథములు క్రమంగా వెలుగులోనికి వచ్చినవి.

శ్రీవైఖానస సంఘీయుల అభ్యుదయమునకు-విజ్ఞాన ప్రగతికి-వికాససూత్ర వ్యాప్తికిని తోడ్పడగల పవిత్రాశయములను ప్రతిపాదించుచు నిబంధనావళిని రచించి ఒక ప్రణాళికను కూర్చి "శ్రీవైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ"ను పునరుద్ధరించి 19-5-1941 న భట్టాచార్యులవారు రిజిష్టరు చేయించిరి.

భట్టాచార్యుల వారి దివ్య కృషిలో మేలుబంతిగ నిలిచింది శ్రీవైఖానసాశ్రమ నిర్మాణ మహోద్యమం. తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవైఖానసులకు వసతి సౌకర్యంగల ఒక చక్కని ఆశ్రమం నిర్మింప వలయునని భట్టాచార్యుల వారు కన్న కల శ్రీనివాసానుగ్రహం వలన ఫలించి శ్రీవైఖానసాశ్రమంగా రూపుదిద్దుకున్నది.దానికై వారు పడిన శ్రమ వర్ణనాతీతము.

విశ్వవిఖ్యాతి

భారతీయుల ఆగమశాస్త్ర రహస్యములపై ప్రధానంగా శ్రీ వైఖానసాగమ శాస్త్ర గ్రంథములపై, ధర్మశాస్త్రములపైనను విదేశీయులకు ఆదరమును కలిగించు

టలో, వారి వారి భాషలలో అనువాదము చేయించుటలోను భట్టాచార్యుల వారిచ్చిన ద్రోహదము చరిత్రయందు నూతన- అధ్యాయమునకు ద్వారము తెరచినది.

భట్టాచార్యులవారి సాహచర్యంలో విజ్ఞానపు వంటల్ని పండించిన విదేశీయ విద్వాంసులలో కొందరు :

1. డా॥ W కెలాండ్ (యూట్రెచ్ విశ్వవిద్యాలయము-హాలెండు)
   వీరి గ్రంథాలలో ప్రముఖమైనది-
   Sacred books of Vaikhanasas (విమర్శన వ్యాసం)

2. డా॥ T. గాడ్రియన్ (యూట్రెచ్ విశ్వవిద్యాలయం)
   "కాశ్యప జ్ఞానకాండ"ను ఆంగ్లంలోనికి తర్జుమా చేశారు.

3. డా॥ రిచర్డ్ గై వెల్బాన్ (అమెరికా)
   "మరీచి విమానార్చనాకల్పము"ను ఆంగ్ల భాషలోనికి అనువదించిరి.

ఇంకెందరో.... ఎందరెందరో ...

విజయదీప్తి :

విస్తృతంగా వ్యాప్తినంది విబుధ లోకాన విశేష ఖ్యాతిని, విశ్వ విఖ్యాతిని పొందిన శ్రీ భట్టాచార్యులవారి వైదుష్యాన్ని గుర్తించి భారత ప్రభుత్వము 1964లో సమున్నతము, మహోజ్వలమునైన గౌరవమును అందించి ఆదరించినది. ఆనాటి భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ మహాశయుడు శ్రీ ఆచార్యులవారికి రాష్ట్రపతి అవార్డును, యోగ్యతా పత్రాన్ని, ద్రవ్యాన్ని సమర్పించి సత్కరించిరి.

ఇంకను భారతదేశంలోని ఎందరో పీఠాధిపతులు, యతులు, భట్టాచార్యుల వారి సేవలను కొనియాడి సత్కరించిరి. ఆర్ష సంస్కృతికి వారొనర్చిన సేవలను యావద్భారతదేశమే కాక, యావత్ప్రపంచము ప్రశంసించినది.

చిరకాల స్ఫూర్తి

భట్టాచార్యులవారు 1943 లో తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో శ్రీ వైఖానసశాస్త్ర పీఠాధిపత్యము వహించి శ్రీ వైఖానస సూత్ర మహత్వాన్ని బోధిస్తూ విద్యార్థుల్ని సుశిక్షితుల్ని గావించి వారి ద్వారా సూత్ర మహిమను ప్రచారము గావించిరి. దక్షిణభారత అర్చక సభకు స్థాపకులుగ ఉండి అర్చకుల సమస్యల్ని పరిష్కరించుటకు ఆ సభను ఒక ఉద్యమ వేదికగా రూపుదిద్దిరి.

తిరుమలలో శ్రీవారి మకరతోరణ సంప్రోక్షణ- బాలాలయ సంప్రోక్షణ- బంగారు పూతగల కవచమును అమర్చు సందర్భంలో విమాన బాలాలయ సంప్రోక్షణములు మున్నగు కార్యక్రమములు 1957వ సంవత్సరమున శ్రీ భట్టాచార్యుల వారి ఆధ్వర్యములో వందలాది ఋత్విక్కులచే జయప్రదముగా అత్యంత వైభవోపేతముగ మహోజ్వలంగా నిర్వహింపబడినని. అది తిరుమల దేవాలయ చరిత్రలో సువర్ణ ఘట్టము.

తిరుమల-తిరుపతి దేవస్థానాధికారులు భట్టాచార్యులవారికోరకు ప్రత్యేకించి "ఆగమాచార్య" అను స్థానాన్ని కల్పించి వారి అమూల్య సేవల్ని లోక కల్యాణానికి వినియోగించారు. శ్రీ వేంకటేశ్వర దయా విలాసంగా సంభవించిన "ఆగమాచార్య" పదవిలో శ్రీ భట్టాచార్యులవారు చిరకాలము రత్నమై వెలిగి ధన్యత గాంచిరి.

పట్టుదలకు, ప్రజ్ఞకు దర్పణంగా, శ్రీ వైఖానస సూత్ర వైభవాన్ని విశ్వమంతా చాటి కీర్తి ధ్వజముగా నిలిచి, వివిధ సమస్యలతో సతమతమగు అర్చక స్వాముల వ్యవహారములతో, గోష్ఠులతో, కావ్య రచనలతో, గ్రంథ ప్రచురణలతో, పత్రికా నిర్వహణతో, సభలతో, సమావేశాలతో, సంస్కృతులతో పెనవైచుకొని పెరిగి- శ్రీ వైఖానస జాతి యావత్తు గర్వించదగిన శక్తిగా, ప్రతిష్ఠాపకాకగా వెలిగి శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారథి భట్టాచార్యులవారు 28-3-1978న కీర్తిశేషులైనారు. భావితరాలవారికి చిరకాల స్ఫూర్తిని మిగిల్చినారు. ఆ మహనీయునికిదే నివాళి.

South Indian Vaikhanasa Archaka Sammelan

MADRAS 600 005

To
The Editor,
'The Hindu',
Mount Road, Madras-600 002.

Respected Sir,

As Secretary of above named Association I request your goodself to please publish the following matter under the editorial column.

The Supreme Court Judgement appeared in THE HINDU dt. 23-3-96 regarding the abolition of MIRASI in all Temples in Andhra Pradesh came as bolt from the Blue to all Archaka Mirasi holders.

The T. T. D. should look back to 19th century when these Mirasi holders walked barefooted up the Hill to do Poojaa under severe climatic conditions uninterruptedly. The T. T. D. also published a monthly bulletin some years back with religious articles, Sthalapuranam and names of Kalyana Utsava Ubhayadars and also rules to be observed by pilgrims during their stay in Tirumala. At that time the income of Mirasi holders were very very meagre & inadequate. After laying out Road facility during Sri Anna Rao, Executive Officer period & relaxation of all the sanctity rules, the flow of pilgrims to Hill temple increased hundred fold, no need to mention about Arjithams & Hundi collections. The Mirasi holders got only their share as per extent rules. The T. T. D. had enjoyed hundred crores of rupees and the emoluments to Mirasi Archakas is nothing when compared to Hill Temple income. The Mirasi holders co-operated with the T. T. D. authorities in increasing the Dharsan Hours thus paving way for more revenues to T. T. D. The result the God was allowed only 15 minutes closure in a day. The T. T. D. authorities were bent upon minting money in the name of Lord Venkateswara throwing away all Godliness, duty and devotion. The Mirasi Archakas on several occasions appraised this to T. T. D. authorities but in vain. The Mirasi Archakas were more worried about their services to the deity rather than income. They were not at fault in getting their legitimate share for the services rendered when the T. T. D. enjoyed several crores of rupees as Arjithams. Further, Mirasi Archakas for several decades are responsible for protecting the valuable Jewels of the Deity and we fear this will be not in true spirit under the present system. I request T. T. D. authorities/Andhra Pradesh Government to rethink and restore Mirasi system in all temples as was in the past.

Thanking you,

Yours,
RANGASWAMY BHATTACHARIAR,
Secretary.

విమానార్చనకల్పం

(ఈ వ్యాసము 1991 జూలై, ఆరాధన 40, 41, 42 పేజీలలో ప్రచురింపబడినది.)

గర్భాలయ విమానము భగవంతుని శిరస్సువంటిది గనుక విమానము పైకి ఎవరికైనను ఎక్కుట నిషేధమై యున్నది. విమానముపై ఏదేని కారణాంతరములచే ఎక్కవలసినప్పుడు బాలాలయము జరుపవలెను. బాలాలయములో గర్భాలయములోని శ్రీ స్వామివారి శక్తిని ముందు ఆవాహన చేసుకుని తదుపరి విమానముపైకి పోయి విమాన దేవతలను ఆవాహన చేసెదరు.

అటు తర్వాత సంప్రోక్షణ యందు మొదటి విమానముపై దేవతలను ఆవాహన చేసి అటుపిమ్మటనే స్వామివారికి ప్రాణ ప్రతిష్ఠ చేసెదరు. విమాన మనునది ప్రదర్శనకై నిర్మించినదికాదు. దానికి సంబంధించిన దేవతలు ఆవాహన మొదలైన అన్ని విషయములను, ఆగమశాస్త్రములలో సవిస్తరముగా వివరించబడియున్నది. దీనికి ప్రమాణములను జతపరచుచున్నాను.

1) వికనస సూత్రకారులలో ప్రముఖులైన శ్రీ మరీచి మహర్షి, భగవదారాధన, ప్రతిష్ఠా విధానములను, ప్రాయశ్చిత్త విధానములను తెలుపుచూ, ప్రకీర్ణాధికార, వాసాధికారముల యందు దేవాలయ స్వరూపమును, జీవ, దేహ, రూపముతో రూపకల్పన చేసిరి.

శ్లో॥ శిఖరం శిర ఇత్యాహుః గర్భ దేహంగఉచ్యతే। మంటపం ముఖీ త్యాహుః
ప్రాకారం జాను జంఘయోః। గోపురం పాదమిత్యాహుః। ధ్వజాగేవనముచ్యతే॥

అనుశ్లోకము ననుసరించి, విమాన పవిత్రతను వ్యక్తీకరించుచూ, విమానము లేనిదే అది మొండెమేనని తెలుపుచూ. తదంగములుగాని ఉపాంగములు గాని హీనమైననూ, ఆ విమాన శక్తిని స్వామివారి ముందు చేర్చవలసినదిగా స్పష్టము చేసి యున్నారు.

శ్రీ విమానార్చన కల్పము నందలి (నప్తతము) 70వపటలమునందు :

బాలాలయ ఆవశ్యకతను వివరించుచూ విమానము (గర్భాలయ శిఖర ప్రాకారము) పడినసూ, జీర్ణమైననూ, అంగములు భిన్నమైననూ, పిడుగుపాటు తిన్ననూ, తుఫాను మొదలైన గాలి తాకుడులకు ఒరిగిననూ, వర్ణవిహీనమైననూ, గర్భాలయస్థలము భ్రంశమైననూ, స్వామివారి స్థానపీఠము చలనమైననూ, రజ

స్వలాదిస్త్రీలు స్పృశించినను, అతి శీఘ్రముగా బాలాయ నిర్మాణము చేసి స్వామివారి శక్తులను, అచ్చట కుంభమునను, దర్పణమునను స్వామివారి ఆకృతి గల పటము నను దారు బింబమునను చేర్చవలయునని చెప్పియున్నారు.

(70వ పటలము 427, 428 పేజీలు మరీచి విమానార్చన కల్పము)

ఇంకను, అదే మహర్షి తన అభిప్రాయమును, నిర్దిష్టముగా చెప్పుచూ విమానమున అంగహీనమైనను ఉపాంగ హీనమైనను, విమానముపైపార్శ్వముల యందు, మూలలయందు శిల్పకారులు చిత్రించిన దేవతాప్రతిమల చేతులు, కాళ్ళు, ముఖాది అవయవములు (అంగములు) వేళ్ళు, నాశికల కొనలు, నేత్రముల అంచులు, మకుటాది భాగములు (ఉపాంగములు) చెట్లు, పుట్టలు, తేనెతుట్టెలు, పెట్టినట్లయిన, తక్షణమే ఆ విమానమునందుంచబడిన దేవతల శక్తిని స్వామివారి పాదస్థానమునకు చేర్చవలసినదిగా తన అభిప్రాయమును స్పష్టము చేసియున్నారు.

వికనస సూత్రకారులు నలుగురిలో, భృగువు ఆద్యుడు. ఆయన తన సంహితలలో ఒకటి అయిన "ఖిలాధికారము" నందు తరుణాలయ నిర్మాణమును గూర్చి, ఋషులు అడుగగా చెప్పుచూ యిట్లు పలికెను.

అతఃపరం ప్రవక్ష్యామి ద్వితీయం తరుణాలయం
అంగహీనేతథాబింబే వర్ణేచ స్ఫు టితేతథా॥ 2
జీర్ణ విమానే పతితే కవకాదిసముద్భవే
యష్టిహీనే సుధాహీనే మందిరేజల సంప్లవే॥ 3
అష్టబంధ విహీనేతు క్రిమికీటాది సంభవే
శిలేష్టకాదా ఙర్ణేచ అభిషేకాంబు సంకటే॥ 4
శ్రీవైఖానస భగవచ్ఛాస్త్రే భృగు ప్రోక్తం- అధ్యాయః 38
నపీకుర్యాత్ ప్రయత్నేన నచేద్దోషో భవిష్యతి
అచిరా దేవ సంకల్ప్య నపీకరణ మాచరేత్॥ 5

తెలుగు తాత్పర్యము

అంగహీనమైనబింబము ఉండరాదనుచూ, విమానము జీర్ణమైననూ, పడిపోయిననూ, పర్ణహీనమైననూ, సుధాలేపనము (సున్నముపేయుట) చేసిననూ, ప్రవాహము వచ్చి ఆలయము జలమున చేబుచున్ననూ, అష్టబంధహీనమైననూ,

శిలలుగాని, విమానముపైనున్న యిటుకలు కొలగి జారినను, వెంటనే బాలాలయ మున ఆలయ సంకరణము జరుపుటకై విమానశక్తిని కలశమునందు చేర్చి, బాలా లయమున ఉంచవలసినదిగా, తదుపరియే జీర్ణోద్ధరణ ప్రతిష్టను చెప్పియున్నారు. ఈ మహర్షి అభిప్రాయము ననుసరించి విమానమున జీర్ణమైన ఒక యిటుక కూడా జారుటకు అంగీకరింపక ఆ శక్తిని స్వామివారి యందు చేర్చుమని చెప్పుటలో విమానమునకు యిచ్చిన పవిత్రత ఎంత విశిష్టమైనదో తేట తెల్లమగుచున్నది.

(భృగుసంహిత 38వ అధ్యాయము 473వ పేజి.)

అట్టిమహర్షుల అభిప్రాయమును నేటి సమాజమున సరిగా గ్రహించక పోవుటయే, విమానముపై లైట్లు వేయుట యితర ఆకర్షణీయములైన అలంకరణములు చేయుట ఇది. మనకు ఆనందముగా నున్నదేగాని, మహర్షి అభిప్రాయ ప్రకారము, విమానమునందున్న శక్తిని న్యూనత పరచుటయే మనము చేయుచున్న పని.

త్రయో విశోధ్యాయః

సంకరణమ్

అతఃపరం ప్రవక్ష్యామి సంకరణ ముత్తమమ్
ప్రాసాద గోపురాదీ నాం మంటపానాం తపోధనాః॥
వర్ణనాసే సుధాసోపే, భిత్తిభేదే తథైవచ
శ్లేష్టకాది పతనే శీఘ్రం కర్మేద మాచరేత్॥
ఆలయాభి ముఖేకృత్వా కుండ మౌపాసనస్యచ
వ్యక్షిదీనాం చతుర్థాంతు మంత్రాన్ హుత్వాతు మూర్తి భిః
దేవతానాం గల స్థానే స్థాపితానాం విశేషతః
పాదవర్గ గతా నాంచ హుత్వా మంత్రాన్ అనుక్రమాత్॥
తత్ బింబాంతర్గత శక్తిం దృప బేరే విశేష్యచ
ప్రాకార ఆశ్రయ పీఠేషు తత్ దిజ్ఞ యథాక్రమం॥
వ్యక్షిదీంశ్చ సమాహూయ దశకృత్వస్తు వైష్ణవం
చతుర్వేదాది మంత్రాంశ్చ హుత్వాచ అగ్నిం విసృజ్యచ॥
శ్లేష్టకా ప్రక్షేపాత్ వైష్ణవం కృత్వా యథానిధి
సుధావర్ణాన్ లేపాదీన్ పూర్వవత్ పరికల్ప్యచ॥

పంచగవ్యే సమభ్యుక్ష్య వాస్తుహోమ మనుహూయతామ్
లబ్ధ్వా వైష్ణవం హుత్వా సూక్తే వైష్ణవ పౌరుషే॥
వ్యాహృతీ రంగ హోమంచ పారమాత్మిక సంయుతం
ఏం కారాంతీశ్చ జుహూయాత్ అష్టాశీ త్యాహుతిం తదా
సహస్రాహుతి పర్యంతం యజేత్ తద్దోష శాంతయే
విమాన స్థాపన ప్రోక్త ప్రకారేణ యథావిధి॥
సంస్థాప్య తత్ తత్ బింబాదీన్ న్యసేదీన్ చతురస్రధా
పర్వాణిచ అన్యకర్మాణి కారయే దితి శాసనమ్॥

శ్రీవైఖానస భగవచ్ఛాస్త్రే క్రియాధికారే

"అన్యథా యది కుర్వీత రాజా రాష్ట్రం వినాశయతి
తస్మాస్సర్వ ప్రయత్నేన యథావిది సమాచరేత్॥
క్రియాధికారమునై, (271, 274పేజీలు) 23వ అధ్యాయము-తాత్పర్యము :

ఆ మహర్షి తన క్రియాధికార సంహితలో విమాన పవిత్రతను, ఆలయ నవీకరణ విధానమును చెప్పుచూ, ప్రాసాద, గోపుర, మంటపములు, పర్ణహీనమైనగాని, సుధాలేపన, వర్ణము తగ్గినగాని, శిల్పశాస్త్ర ప్రకారము కొలతలతో నిర్మింప బడిన ఆలయ గోడల, పార్శ్వముల మూలలు, జీర్ణమై యిటుకలు రాలినను, ఆలయ నవీకరణార్థము, బాలాలయము, నిర్మించవలసినదిగా చెప్పియున్నారు.

అట్లు పలుమారులు, పలు సంహితులలో చెప్పుటచే విమానపాలకుల, వాహకుల, గోపురముల, జీర్ణమును సహించలేకపోయినాడని చెప్పవచ్చును.

తపస్సంపన్నులైన వారి అభిప్రాయములను తుడిచివేసి మానవ మాత్రులమైన మనము ఎంత భగవదపచారము చేయుచున్నామో తెలుసుకొనజాలకున్నాము.

బాలాలయము చేయకయే, విమానశిఖరము పై ఎక్కి చేయు అపచారములైన పౌరపాట్లు రాజ, రాష్ట్ర గ్రామ యజమానులనే అస్థిమితులను చేయునని శాస్త్రము చెప్పుచున్నది. వైఖానసము-కారణాగమమ్ పేజి - 266 తృతీయ సంపుటం.

12 వ శ్లోకం - మందిరే గర్భగేహేతు పరివారాల యేపివా
ప్రాకారే గోపురే చైవ వల్మీకేతు సముద్భవే॥

భగవదర్చా ప్రకరణ పీఠిక యందలి విమాన ప్రాశస్త్య విషయము పేజీలు 9, 10 పేజీలు యిందు వెంట జతపరచడమైనది.

తాత్పర్యము

శ్రీ వికనస సూత్ర భాష్యకారులలో నొకరైన శ్రీమన్నృసింహవాజపేయి, తన భగవదర్చా ప్రకరణ భాష్యము నందు దేవాలయ తత్వమును వివరించుచూ యిట్లు పలికెను.

"ఆలయేప్రధానం స్థానం గర్భగృహం తత్రబింబానా మవస్థానం తదుపరి విమానం" అని స్వామివారి గర్భగృహము ప్రధాన మనియు, అందుండు మూర్తి ద్వితీయ మనియు తదుపరి ప్రాధాన్యత విమానమనియు, 3 భాగములుగా, చెప్పి, ఈ మూటికి అనగా గర్భగృహమునకు, బింబమునకు, విమానమునకు ప్రత్యేక పవిత్రతను చెప్పిరి. అంతియేగాక భగవదర్చా ప్రకరణ పీఠిక యందలి, గర్భగృహ, బింబ, విమానాదుల అవస్థానమును తెలుపుచూ పాశ్చాత్య జర్మన్ దేశీయుడైన, హావెల్ మహాశయులు కూడా ఆగమ విషయములన్నింటిని పరిశీలించి పై వాక్యములనే సమర్థించి పలికెను. అందుచే ఆలయమున ప్రవేశించు అర్చకుడు గర్భగేహ అంతరాళ సహితమగు ఆలయమును ప్రదక్షిణము చేసి ఆలయమందలి మూర్తిని ధ్యానించుచూ, విమానమును చూచి", విమానం ప్రపద్యే, విష్ణుమయం ప్రపద్యే, దేవావాసంప్రపద్యే, వైకుంఠోద్భవం ప్రపద్యే" అని ప్రపత్తిని చేసి లోనికి ప్రవేశించ వలసినదిగా నుడివినారు. మరీచ్యాది మహర్షులందరూ, వారి, వారి అర్చనా సాంప్రదాయముల యందును చెప్పియున్నారు. స్వామివారిని సందర్శించు భక్తులు, శోకమోహరహితులై విమానమును దర్శించి పునర్జన్మ లేకుండుటకై ప్రార్థించెదరు. శ్రీ వైఖానస సూత్రకారులేగాక అన్య సూత్రకారులు కూడా వారి వారి ఆగమములందు యిదే విషయము నిర్దిష్టముగా చెప్పిరి. దీనికి ఆర్షోక్తిగా "'శ్రీ శైల శిఖరం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే" అని శాస్త్ర సూక్తియు కలదు.

అట్టి విమానమును, భక్తుల గాని, యితరులుగాని, అజ్ఞానము చేతనో మూఢత్వము చేతనో, నాస్తికత్వముతోనో, ఎక్కడ, నపీకరణాదికృత్యములు చేయుదురేమోయని "విమానారోహణాదీనాం నిషిద్ధత్వేన" అను ఋషివాక్యమును అనుసరించి యిప్పటికిని చుట్టు అలవు నిర్మాణము చేయుటయు, చెక్కలచే నిచ్చెనవలె చేసియిప్పటికిని, పాదస్పర్శ విమానమునకు లేండగ జాగ్రత్త పడుచునే యున్నారు.

నాటి ఋషివాక్యములకు నేటి మానవాభిప్రాయములకు వైరుధ్యమన్నట్లు, అధికారుల ఆగమశాస్త్ర పరిజ్ఞాన రహితముచే శాస్త్రకారుల అభిప్రాయము మనము పూర్తిగా తెలుసుకొనలేక పోవుటచేతనో, అజ్ఞానము చేతనో, అలసత్వము చేతనో స్వామివారి ఆలయ విమానముపైకి ఎక్కుట అనునది ఒక దోషమైతే, దానిని పగులగొట్టి, దానిపై స్తంభములు నాటి, విద్యుద్దీపములు వేసి, మైకుహారన్లు శిఖరమునకు తగిలించి అత్యధిక అపచారములు చేసి, వారికి, వారి బిడ్డలకు, ధనముకంటే, అధిక పాపమును సంపాదించి యిచ్చుచున్నారు.

యిట్టి హేతువులవల్లనేకదా! ఆయా గ్రామములలో ఏ యింటను సుఖశాంతులు లేక ఐశ్వర్యముండియూ, వ్యాధులు-అధికారముండియు, నిర్వీర్యత్వము, ప్రతివారి యందు ఏదో ఒక లోటు అసంతృప్తి ప్రబలుచున్నది. యిప్పటికే గ్రామ, పట్టణ, నగర, రాష్ట్రములందు కావలసినంత అసంతృప్తి అధికార, నిష్ప్రయోజనము, బలవంతులు ధర్మమును విస్మరించి బలహీనులను వేధించుట, అకాలమరణములు, ప్రకృతి బీభత్సములు నిత్యము మనము చూచుచునేయున్నాము.

శ్రీ వైఖానసస్మార్త సూత్రములో శ్రీ నృసింహవాజపేయ భాష్య పీఠికలో (శ్రీ వైఖానసభగవదర్చా ప్రకరణ) శ్రీ వైఖానస సూత్రకారులేకాక కొందరు పాశ్చాత్య దేశీయులైన పండితుల (ఆంగ్ల) అభిప్రాయము "వాచాపీఠిక"ను యిందు వెంట జతపరచుచున్నాను.

ప్రార్థన

కనక మనము విస్మరించిన సాంప్రదాయ గ్రంథముల వైశిష్ట్యమును కాపాడుతూ మరియు యిటువంటి భగవదపచార కార్యములు ఇకమీదట జరుగకుండునట్లుగాను, ఆలయమునకు గల సాంప్రదాయములను, కట్టుబాట్లను, స్పృశింపక పాలనాపరమైన విషయములలో మాత్రమే అధికారులు జోక్యము చేసుకొనునట్లుగా, ఉత్తర్వులు నివ్వవలసినదిగా ప్రార్థించుచున్నాను.

ఇట్లు
ఉదయగిరి వెంకట శేషాచార్యులు
(శ్రీ వైఖానస ఆగమ పరీక్షాధికారి, దేవాదాయశాఖ
పురిణి Po, నెల్లూరుజిల్లా, అల్లూరుమండలం).

మిరాశీ హక్కుల రద్దు రాజ్యాంగబద్ధమే!

సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ-మార్చి-19 తిరుమల తిరుపతి దేవస్థానాలలో వంశపారం పర్య మిరాశీ హక్కులను రద్దు చేయడం రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు డివిజన్ బెంచి, మంగళవారం తీర్పు చెప్పింది. రాష్ట్రీ వ్యాప్తంగా వున్న అన్ని దేవాలయాలతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానాలలో కూడా మిరాశీ హక్కుల్ని రద్దు చేస్తూ 1987 లో రాష్ట్రీ ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకువచ్చింది. రాష్ట్రీ వ్యాప్తంగా వున్న మిరాశీదార్లు దీన్ని హైకోర్టులో సవాల్ చేశారు. హైకోర్టు వారి అభ్యర్థనలను డిస్మిస్ చేయగా తిరుమల తిరుపతి మిరాశీదార్లు మాత్రం రాష్ట్రీ ప్రభుత్వాన్ని, టి. టి. డి. ని ప్రతివాదులుగా చేర్చి సుప్రీం కోర్టులో రిట్ పిటీషను దాఖలు చేశారు. అప్పట్లో కోర్టు దీనిపై స్టేయిచ్చినది. అయితే కేసు పరిష్కార మయ్యేవరకు మిరాశీ వాటాలో కొంత భాగమే చెల్లించేలా ఇందుకుగానూ మిరాశీ దార్లు టి. టి. డి. కి. 25 లక్షల రూపాయలు ప్రతి ఏటా బ్యాంకు గ్యారంటీచూపేలా టి. టి. డి. కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకొంది.

శ్రీ D.V.L.N. మూర్తి E.O. గా ఉన్నప్పుడు బ్యాంకు గ్యారంటీకి కాలం చెల్లిపోయినా మిరాశీదారులు ఆ మొత్తాన్ని డిపాజిట్ చేయలేదు. ఆ తరువాత తమకు పాక్షిక వాటాబదులు పూర్తివాటాను చెల్లించేలా ఉత్తర్వు నివ్వాలని మిరాశీదారులు హైకోర్టులో ఇటీవల రిట్ పిటిషన్ దాఖలు చేయగా కోర్టువారి అప్పీలును సమర్థిస్తూ మిరాశీలను పూర్తి వాటా చెల్లించాలని ఆదేశించింది. దీనిపై E. O. శ్రీ రమేష్ కుమార్ సుప్రీంకోర్టులో స్టే తెచ్చాడు. అనంతరం సాగినవిచారణలో వాదప్రతివాదనలు విన్న డివిజన్ బెంచి మిరాశీ హక్కులను రద్దు చేస్తూ రాష్ట్రీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ బద్ధమేనని తన తీర్పులో పేర్కొంది. సుమారు రెండు దశాబ్దాలుగా నానుతూ వచ్చిన ఈ వివాదంపై ఎట్టకేలకు తీర్పు వెలువడటంతో టి.టి.డి.కి అనుబంధంగావున్న అన్ని ఆలయాలలో మిరాశీ హక్కు రద్దులు అవుతాయి.

సభలు - సమావేశాలు

ది 24-3-96 ఆదివారం నాడు విజయవాడ పూర్ణానందం పేటలోని శ్రీ సీతా రామదాసాంజనేయ స్వామివార్ల ఆలయములో కృష్ణాజిల్లా అర్చక పరిషత్ కార్యవర్గ సమావేశము జరిగింది. సభకు డా॥ ఘంటశాల సుబ్బారావుగారు అధ్యక్షతవహించిరి. 19-3-96 సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు మీద అర్చకులందరూ స్పందించి అవకాశ మున్నచో అప్పీలు చేయవలసినదిగా రాష్ట్ర సంఘాన్ని కోరుతూ తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించుటకు తీర్మానించిరి.

♦ ♦ ♦

ది 25-3-96 న తెనాలిలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయములో శ్రీసోమ రాజుపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారి అధ్యక్షతన రాష్ట్ర అర్చక కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగినది. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి తీసుకోవలసిన కార్యాచరణ మును గురించి సమీక్షించిది.

♦ ♦ ♦

ది 5.4-96 న రాజమండ్రిలో తూర్పు గోదావరి జిల్లా అర్చక సంఘ సమావేశమైనది. రాష్ట్రసంఘాధ్యక్ష, కార్యదర్శులు కూడా సభకు హాజరైనారు. డా॥ పెద్దింటి సీతారామ భార్గవగారు సభకు అధ్యక్షత వహించినారు. కార్యదర్శి శ్రీ సీతారామంగారు ఉపన్యసించిరి. కోర్టు తీర్పు వెలువడిన నాటినుంచి కొన్ని దేవాలయ ములలో అర్చకులకువచ్చు కానుకలు, పూజల తాలూకు సొమ్ము, ఇతరవరుమానము లను, దేవాదాయశాఖ సిబ్బంది బలవంతముగా నిలుపు చేయుచున్న వద్ధతులను ఆపి వేసి అర్చకుల కనీస జీవనభృతికి ఆటంకమును కలిగించవలదని కోరుతూ తీర్మా నించిన మెమొరాండమును రాజమండ్రిలోని దేవాదాయశాఖ అసిస్టెంటు కమీషనరు గారికి సమర్పించిరి.

♦ ♦ ♦

ది 9-4-96 మంగళవారం రోజున కాకినాడలోని గీతా మందిరములో డా॥ సి. సీతారామ భార్గవగారి అధ్యక్షతన అర్చక సంఘ సమావేశము జరిగినది. కార్యదర్శి శ్రీ K శీతారామంగారు, శ్రీ అల్లవరపు సూర్యనారాయణశాస్త్రిగారు, శ్రీ కొమ్మనాపల్లి సుబ్రహ్మణ్య శివాచారిగారు, శ్రీ వేటూరి రామకృష్ణమాచార్యులగారు ఇంకా పలువురు వక్తలు ఇకముందు తీసుకోవలసిన చర్యల గురించి మాట్లాడిన

తరువాత కాకినాడలోని D. C. గారిని కలసి వారికి ఒకమెమొరాండంను సమర్పించిరి.

ది 14-4-96 న గుంటూరులో అర్చక సంక్షేమ సమితివారి అధ్వర్యంలో అర్చక సమావేశము జరిగినది. అందులో రాష్ట్ర అర్చక సంఘాల నాయకులు ప్రసంగించిరి. కోర్టు తీర్పుతో ఉత్పన్నమైన అదికారుల చర్యలను గర్హిస్తూ, ముందు జరుపవలసిన కార్యాచరణ గురించి చర్చించి తగు నిర్ణయములు తీసుకొనుట జరిగినది.

అభినందన

17-3-96 నాటి సంరంభాలు యింకా మా స్మృతి పథంలో మెదుల్తూ వున్నాయి. ఆ బృహత్కార్యాన్ని "సభూతో నభవిష్యతి"గా Systmatic గా మీరు నడిపించిన విధం శతధా, బహుధా ప్రశంశనీయం. కార్యక్రమం 2వ భాగం అసాంతం దర్శించకుండా నా Return Journey Reservation వున్న కారణంగా వెళ్ళిరావటం జరిగింది.

ఉత్సవాలలో తమకి సహకరించిన మన కుల స్వాములకు మా హార్థిక శుభాకాంక్షలు.

యస్. పురుషోత్తమాచార్యులు
హుస్నాబాద్

శ్రీధాతృ వత్సర యుగాది శుభాకాంక్షాః

రాజాఽస్తు దేశహిత పౌర గుణాప్త మార్గః
నేతాఽస్తు భారత గుణజ్ఞ వివేకబుద్ధిః।
కర్తాఽస్తు ధార్మిక జనార్హ హితోక్తి ధర్మః
ధాతాఽస్తు నఖిల సుఖార్థ జనేష్టపూర్ణః ॥

ఏవమే
భవదీయః
ప॥ వేం॥ నరసింహాచార్యః
జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

గుంటూరు
20-3-96

నీ రా జి న ం

దీవి రంగనాధాచార్యులు

వెలుదుర్తి

అపర వికనస మునీంద్రులైన శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారధి భట్టాచార్యులవారి శత జయంతి విజయవాడలో 17-3-96 న పదకొండు పందలమంది వైఖానస ప్రముఖుల సమావేశంలో మహావైభవంగా జరిగింది.

ఉదయం ఉత్సవ సంఘ అధ్యక్షులైన బృందావనం ధన్వంతరి ఆచార్యుల వారి ఉపన్యాసము ఒక హైలైటు. వారి మాటలు స్పష్టంగా, క్లుప్తంగా,అర్థవంతంగా, విశ్లేషణతో కూడినవిగా కీర్తిశేషులైన ఆచార్యులవారి యందు గల భక్త్యభిమానము లను చక్కగా ఉండి అందరినీ ఆకట్టుకున్నది. తరువాత అగ్నిహోత్రం యోగానంద నరశింహాచార్యులుగారు చారిత్రక సత్యమంటూ చెప్పినది ఒకమాటే ఆయనా స్వర్ణాభరణమునకు మాణిక్యాన్ని వదలినట్లయింది. మన పార్థసారధిగారు, జిడ్డు కృష్ణమూర్తి వగైరాలు పుట్టిన పక్షములోనే జన్మించారు. ఆ జాతకులందరూ అఖండ ప్రఖ్యాతిని సంపాదించినవారే అని.

రొంపిచర్ల వారు బహుభాషా కోవిదులు. ఆంగ్లభాష పరిచయం ఉన్నది. గీర్వాణ భాషలో ఉద్దండ పండితులు. తిరుమలలో ధర్మ సందేహములు కలిగినప్పుడు ఆచార్యులవారు శాస్త్రాధారమును చూపితీర్పుచెప్పేవారు. అయినా అందులో వారి యుక్తి, లౌక్యము కలిసే వుండేది. వైఖానస సంఘమునకు వారు పెట్టని కోటయై అంకిత భావంతో ఊపిరి ఉన్నంత వరకు శ్రమించి సేవ చేశారు.

అసలు ఈ శతజయంతి సభ విజయవాడలో జరపాలని యే విశాల హృదయునికి యే త్యాగమూర్తికి తొలుత కలిగిందోగాని వారికి నా ప్రణామం. కీర్తిశేషులైన ఆచార్యుల వారికి నా జోహార్లు.

అందరూపరచినఒకసత్యాన్ని మీముందుంచటానికి అనుమతి కోరుతున్నాను. మనము గృహములో ఎందరు నాయకులు, మతకర్తల ఫోటోలనో అలంకారముగా

వేసుకుంటాము. వాటిలో విపేకానందస్వామి ఫోటో వుంటేమాత్రం మిగతావి వెల వెలా పోతవి అంతటి స్ఫురద్రూపి ఆయన. అట్లాగే మన పార్థసారథి భట్టాచార్యులుగారు సభలో ఆశీనులు అయినారనుకోండి. మొదటి ఆకర్షణ వారిదే. శారీరక సౌందర్యమునకు జ్ఞాన సౌందర్యము తోడైనప్పుడు అట్టి తేజస్సు వెలువడుతుందేమో ! వారు యువకులుగా వున్నప్పుడు చూచిన వారందరికి ఈ సత్యం బోధపడుతుంది. తొలిగా 1938 లో నేను మద్రాసులో చదివేటప్పుడు పార్థసారథి కోవెలలో పురాణం చెబుతూ వుండేవారు వారి ప్రథమ దర్శనం అప్పుడే.

17-3-96 తేదీన సాయంకాలము వైఖానస యూత్ ఫోరంవారి కార్యక్రమం జరిగింది. అందు పలువురు అత్యుత్తమ శ్రేణిని సంపాదించిన విద్యార్థులకు, విద్యా, వైద్య, కళా రంగాలలో ప్రముఖులకు సన్మానం యథోచితంగా జరిపారు. ఈ యూత్ ఫోరంవారు నిర్వహించిన రెండు మూడు కార్యక్రమాలు తిలకించే భాగ్యం నాకు కలిగింది. ఇంత సమర్థవంతంగా ఈ యూత్ ఎలా చేయగలుగుతున్నారు ? ఇందుకు సూత్రధారులు ఎవరు ? నాకు తోచిన సమాధానమిది. వీరికి సంస్కృతి అందించిన శీలం ఉన్నది. సంస్కారము, సాహిత్యము తెచ్చిన పుష్టి ఉన్నది. అనుష్ఠానము అనుగ్రహించిన ఆత్మ విశ్వాసము ఉన్నది. సమర్థత యెందుకురాదు ? ఇక నరనారాయణుల వలె వి. రామకృష్ణమాచార్యులు, పి. శేతారావం భార్గవ ఉన్నారు కార్యక్రమమును నడపటానికి. ఇందుకు దీటుగా భక్తితో సేవచేసి రక్తి కట్టించటానికి వణుకూరు కోదండ రామాచార్యులు దీవి శ్రీనివాసమూర్తి వీరికి తలలో నాలుకవలె సర్వశక్తులు వొడ్డి జయప్రదము చేయటానికి మన చక్రధరాచార్యులు ఉన్నారు. అయితే అందరూ ఐక్యతే ఐశ్వర్యము అని శ్రమించిన యే కార్యము జయప్రదముకాదు. అందువల్ల ఎందరో మహానుభావులు పై వారి మనో బాహుబలాలను పెంచినవారు వుండవచ్చు. కాని నాకు పంచయమున్న కొద్దిమందిని మాత్రమే ఉదహరించగలుగుచున్నాను. అందుకు క్షమించండి. ఒకటిమాత్రం సత్యం. ఈ వైఖానస యూత్‌ఫోరమ్ ముందంజవేసి, ఈ రెండు కార్యక్రమములను విజయవాడలో చేయకుంటే నా వంటి వృద్ధులకు అందరు వైఖానస ప్రముఖులను దర్శించుకునే భాగ్యము కలిగేది కాదు. ఈ కార్యకర్తలు ధన్యజీవులు. వారు కలకాలము ప్రసన్నమైన ఆత్మేంద్రియ మనస్సులతో ఆరోగ్య ఐశ్వర్యమును అనుభవించెదరు గాక. *

నాయకులతో ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయుట మంచిదని తీర్మానించినారు. అడ్‌హాక్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా శ్రీ పెద్దింటి సీతారామ భార్గవగారు, అధ్యక్షులుగా శ్రీ అల్లవరపు సూర్యనారాయణ శాస్త్రిగారు, ఉపాధ్యక్షులుగా 1. శ్రీ సుదర్శనం శేషాచార్యులు, 2. కుందుర్తి సత్యనారాయణమూర్తిగారు, 3. శ్రీ కేతేటి ఆదినేపుగారు, 4. శ్రీ కొండూరు సీతారామాచార్యులు, కార్యదర్శి శ్రీ కె వి. ఎన్. ఆర్. ఎన్. ఆచార్యగారు, సహ కార్యదర్శులు శ్రీ 1. మొవ్వ సుబ్బారావుగారు, 2. శ్రీ వేదాంతం రామకృష్ణమాచార్యులు, 3. శ్రీ కొత్తలంక సూర్యనారాయణ మూర్తిగారు, 4. శ్రీ పూజ్యం సుబ్రహ్మణ్యశర్మగారుగా తీర్మానించినారు.

ఈ అడ్‌హాక్ కమిటీ వెంటనే కార్యాచరణకు పూనుకోవలెనని తీర్మానించిరి.

తక్షణ కర్తవ్యముగా, రాష్ట్ర ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ కార్యదర్శి, దేవాదాయశాఖ చీఫ్ కమీషనరు గార్లకు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, అర్చకులకు జీతములను వెంటనే ఏర్పాటు చేయాలని, అర్చకుల సంక్షేమమునకు తగిన నిర్ణయములను వెంటనే తీసుకోవాలని కోరుతూ ప్రతి అర్చకుడు కార్డులమీద వ్రాసి వెంటనే పంపించాలని తీర్మానించిరి.

మే నెల రెండవ వారంలో హైదరాబాద్ వెళ్ళి, అర్చక పరీక్షల గురించియు, అర్చక సంక్షేమముల గురించియు అడ్‌హాక్ కమిటీ నాయకులు అధికారులతో సంప్రదింపులు జరుపవలెనని తీర్మానించిరి.

కార్యదర్శి ఆచార్యగారి వందన సమర్పణతో సభ ముగిసినది.

పోషకులు

శ్రీమాన్ గోవర్ధనం వెంకట నాధాచార్యులు, ద్వారకా తిరుమల

జీవిత చందాదారులు

(గత సంచిక తరువాయి)

శ్రీమాన్ బృందావనం దేవికాచార్యులు, విశాఖపట్నం

శ్రీమాన్ ఖండవల్లి కేశవాచార్యులు, సామర్లకోట

శ్రీమాన్ శ్రీనివాసుల వెంకటాచార్యులు, అగ్రహారగోపవరం

శ్రీమాన్ డాక్టర్ దీవి వెంకట సూర్యనారాయణాచార్యులు, వరంగల్

శ్రీమాన్ రాంపిచర్ల భరతాచార్యులు, హైదరాబాద్

శ్రీమాన్ తూమాటి జయనరసింహాచార్యులు, జగ్గయ్యపేట

BOOK - POST

To

.....

.....

.....

.....

Edited, Printed & Published by D. Vikhanasacharyulu,
Secretary, Sri Vaikhanasa Divya Sidhanta Vivardhini Sabha,
Tirumala. Printed at Vani Press, Vijayawada-520 002

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

వ్యవస్థాపకులు : "కాంకణానిధి" దీవి శేషాచార్యులు

ఎడిటర్, ప్రింటర్ & పబ్లిషర్
దీవి విఖనసాచార్యులు
కార్యదర్శి, వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధిని సభ, తిరుమల

సంపుటి 1 మే 1996 సంచిక : 3



శ్రీ విఖనస్సార్షమము, తిరుమలలో ప్రతిష్ఠితులైన
శ్రీ విఖనో మునీంద్రులు

శ్రీ వైఖానస పత్రిక చందా వివరము

మహారాజ పోషకులు	:	రు. 5000/-
రాజ పోషకులు	:	రు. 2,500/-
పోషకులు	:	రు. 1116/-
జీవిత చందా	:	రు. 500/-
సంవత్సర చందా	:	రు. 60/-
విడిపత్రిక	:	రు. 5/-

ప్రకటన రేట్లు

పత్రిక సైజు - 1/8 డెమ్మి సైజు

కైటిల్ 2, 3 పేజీలు, పేజీ 1కి - రు. 750/-

కైటిల్ 4వ పేజీ రు. 1000/-

లోపలి పేజీలు

పూర్తి పేజీ రు. 400/-

అరపేజీ రు. 250/-

రాజపోషకులు

1. శ్రీమాన్ వింజరపు శ్రీనివాస్, ఏలూరు
2. శ్రీమాన్ డా॥ పెద్దింటి శీతారామ భార్గవ, తల్లీ పిల్లల వైద్యశాల, కోరుకొండ
3. శ్రీమాన్ అగ్నిహోత్రం రంగాచార్యులు, వాణీప్రెస్, విజయవాడ-2
4. శ్రీమాన్ డా॥ దీవి కోదండయమాచార్యులు, వణుకూరు
5. శ్రీమాన్ డా॥ వేదాంతం రామకృష్ణమాచార్యులు, వైద్య సేవా సదనం, విజయవాడ - 3
6. శ్రీమాన్ కె.వి.యన్.ఆర్.ఎన్. ఆచార్యులు, శ్రీ సాయిదుర్గా ఫ్యాషన్ జ్యూయలర్స్, రాజమండ్రి

పోషకులు

శ్రీమాన్ గోవర్ధనం వెంకట నాధాచార్యులు, ద్వారకాతిరుమల

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

వ్యవస్థాపకులు : బొలకలూనిది దీవి శేషాచార్యులు

సంచిక : 1 మే 1996 సంపుటి 3

సంపాదకీయము

అలనాటి మన దేవాలయ వ్యవస్థ చాల అపురూపమైనది. ప్రభువులు, దాతలు, అర్చకులు, సమాజము నాటి వ్యవస్థకు ఊతకోలలు. వదాన్యులైన దాతల అభిమతం మేరకు దేవాలయాలకు అందివచ్చినంత భూమిని ఏర్పాటు చేశారు. ఆ భూవసతిలోని ఫలసాయాన్ని అనుభవిస్తూ ఆలయ నిర్వహణాన్ని సజావుగా సాగిస్తూ వచ్చారు. భజంత్రీలు, పాచకులు, పరిచారకులు, అందరూ వారి వారి భూములిల్ల అమ్మి సొమ్ము చేసికొని సుఖంగా జీవిస్తూ దేవుణ్ణి యేనాడో వదిలి వేశారు.

అమాయకులైన అర్చకులు మాత్రం నేటికి పాపభీతితో తమ భూములు కౌలుదారుల కబంధ హస్తాలలో చిక్కుకున్నా, ఫలసాయం సకాలంలో అందక పోయినా, కిమ్మనకుండా భగవత్కైంకర్యం నేటికి చేస్తూనే వున్నారు.

ఈనాటి దేవాదాయ ధర్మాదాయ వ్యవస్థ చిత్రాతిచిత్రంగా చట్టాల మధ్య చిక్కి శల్యమైంది. దేవాలయానికి ఆధారభూతుడైన అర్చకుని జీతం మాత్రం కేవలం మూడువందలే. కాని కార్యనిర్వహణాధికారి జీతం మాత్రం నాల్గువేలు మించింది. నేడు అర్చకుని జీతం కన్నా పరిచారకుల కిచ్చే భృతి చాల ఎక్కువగా వుంది. ఈనాటి దేవాదాయశాఖ ముఖచిత్రం ఇది.

భారత అత్యున్నత న్యాయస్థానం ధర్మకర్తల హక్కులను కాలరాచింది. వంశ పారంపర్య అర్చకత్వ హక్కును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేయటం రాజ్యాంగ రీత్యా చట్టబద్ధమేనని తీర్పు యిచ్చింది. దేవాలయ ప్రధానార్చకులకు నెలకు 300 రూపాయలు వేతనంగా ప్రభుత్వం నిర్ణయించింది. కాని మన దేశం

లోని ఉద్యోగికి నేడు 500 రూపాయలను కనీస వేతనంగా నిర్ణయించిన ప్రభుత్వం అర్చకుల యెడ ఎందులకింత కఠిన వైఖరి అవలంబించనున్నదో అంతుపట్టటంలేదు. న్యాయస్థానం తీర్పుకోర్యా అర్చకులకు వేతనం నిర్ణయించాలనుకుంటున్న ప్రభుత్వం వారికి యితర ఉద్యోగులవలె జూనియర్ అసిస్టెంట్ స్కేలుకు తక్కువగాని సైం స్కేలును నిర్ణయించడం సమంజసంగా వుంటుంది. దేవాలయాల నిర్వహణకు కావలసిన నిత్య సామగ్రిని ప్రభుత్వమే అందించాలి. సైంస్కేలు కోరుతున్న అర్చకులకు గత పదేళ్ళుగ మూతపడిన అర్చక అర్హత పరీక్షలను తక్షణం నిర్వహించటానికి తగిన సన్నాహాలను ప్రభుత్వం చేపట్టవలసివుంది. దేవాలయ వ్యవస్థను సమూలంగా సంస్కరించాలనుకొనే ప్రభుత్వం దానిని అధ్యయనం చేయటానికి ఒక సంఘాన్ని నియమించి వ్యవస్థ రూపురేఖలు చెడిపోకుండా, ఆస్తి కత్వానికి ఆసరా ఇవ్వాల్సిన తరుణం ఆసన్నమైందని గమనించాలి.

విష్వక్సేనారాధనమ్

శ్రీమాన్ టి. ఆళహ సింగరాచార్యులుగారు

(శ్రీమాన్ టి. ఆళహ సింగరాచార్యులుగారు 1922, ఆగస్టు మాసములో "శ్రీవైఖానస పత్రిక" వర్ష వర్ధనోత్సవ సంచికలో ప్రకటించిన వ్యాసమును పాఠకుల సౌకర్యార్థము నేటి సంచికలో పునర్ముద్రణ గావించుచున్నాము.)

—సంపాదకులు

శ్లో॥ విష్వక్సేన మహేషనిర్జర మహా సేనాధి నాథం చతు
ర్బాహుం శంఖ సుదర్శనేచ దధతం శక్తించ దణ్డం కరైః
శ్యామం రత్నకిరీట కుండల ధరం పీతామ్బరాల ఙ్కృతం
వన్దే సూత్రవతీ జయా సహచరం వైవస్వదాశాముఖమ్॥

ఇట్టి విలక్షణ స్వరూపాదులచే విరాజిల్లు నారాయణాంశసంభూతులగు శ్రీమద్విష్వక్సేనులను సర్వకర్మల యొక్క ఆదియందును పుష్టి కొరకును విఘ్న నాశనము కొరకును సపరివారంగను విష్వక్సేను నారాధించవలెను.

ఆరంభే కర్మణాంపుష్ట్యై విఘ్నానాం ప్రశమాయచ
కుర్యాత్సపరి వారస్య విష్వక్సేనస్య పూజనమ్॥

ఇట్లాచరించ వలసినదిగా శ్రీమద్వికనో మునీంద్రులు "గణానామితి గణ ముఖ్యం ప్రణమ్య" అని సూత్రమందు వివరించుట 'ఆదౌ పూజ్యో గణాధిపః' అని స్మృతికర్తలు వాకొనుటచే మన పూర్వులాదిగ నేటివరకు అవిచ్ఛిన్నముగా ప్రతి కర్మలకును ఆదియందు వైష్ణవులచే విష్వక్సేన పూజయనియు, శైవులచే గణాధిపతి పూజయనియు నాచరింపబడుచున్నవి. అట్లాచరించుటచే సర్వ కర్మలును నిర్విఘ్నముగ నెరవేర గలవనియు విష్వక్సేనుని పదము గూడ లభింపగలదనియు

యో య జేత విధానేన నిర్మలం తస్య కర్మచ
విష్వక్సేన పదంచాస్య గతిరిత్యాహ మాభవః।

అని భృగు మహర్షి యజ్ఞాధికారమున వచించిరి. విఘ్న నాశనము కొరకు విష్వక్సేనుని యారాధించు విధము సమూర్తము. అట్టి సమూర్తము మూడు భేదములు.

ఆత్రేయే సమూర్తార్చనాధికారీ త్రిచత్వారింశోధ్యాయే:
"సమూర్తా త్రివిధా జ్ఞేయా బింబే కూర్చే జలేష్వధ
కూర్చేన బింబవద్ధ్యాత్వా తత్తద్భేర విధానతః
ఉత్తమం బేర పూజాచ మధ్యమం కూర్చ పూజనమ్
అధమం జలపూజేతి ప్రాహపూర్వం పితామహః॥

ఇత్యాదిః : శుకపించాబర ధరం విష్ణుం ప్రణవ రూపిణం
ఏవం ధ్యాత్వాతు కూర్చేవై పద్మ మధ్యస్థ మర్చయేత్

ఉత్తమ మధ్యమాధమ భేదములచే నారాధనమును చెప్పి పద్మ మధ్యస్థిత కూర్చయం దారాధన మాచరించ వలెనని అత్రి మహర్షి విశదీకరించిరి.

శ్రీవైఖానస సూత్రే తృతీయ ప్రశ్నే విష్ణు బలి ప్రకరణే:
అగ్నే పూర్వస్యాం దర్భాసనేషు కేశవం నారాయణ మతి
తత్రైవ చతుర్థ ప్రశ్నేగ్రహయజ్ఞ ప్రకరణే

క్రమేణ పీఠామ్య కల్ప్య. తేషు కూర్చనిధాయం సాధయిత్వార్చయేత్.
నారాయణ భట్ట పాకయాజినా కృత సూత్రవ్యాఖ్యానే ఆశ్వయుజీ ప్రకరణి
తణ్డులకృత స్థణ్డిలోపర్యాస్తృత వస్త్రనిహిత కూర్చే ప్రత్యఙ్ముఖం
దేవంభావాది.

శ్రీనివాస దీక్షితియే విష్ణుబలి ప్రకరణే
అగ్నేఃపూర్వస్యాం స్థణ్డిలె ధర్భాసనే కేశవాదీనావాహ్య. అనియుపక్ర
మించి హృదయార్క బింబాద్వా ధ్యాత్వాహవ్యసురూపిణమ్ పీఠేవాస్థణ్డిలే వాపి
కుశకూర్చే సమర్చయేత్.

ఇతి మణ్డలేచ జతేచైవ కూర్చేవా ధార్చ యన్నక్రమాత్, సమానాహ్యార్చ
యిత్వాతు పూజనాన్తే విసర్జయేత్
సుందర రాజీయే చైత్ర్య ప్రకరణే
అగ్నేరపరస్యాం దర్భేషుదేవః శ్రీపతిం విష్ణ్వాది పంచమూర్తిభిః
ప్రాఙ్ముఖ మావాహ్య, (తత్రైవ గ్రహయజ్ఞ ప్రకరణే)
తత్పీఠ మానతః కూర్చం ధర్భైఃపూర్వోక్త సంఖ్యయా
పీఠ ప్రక్షేపణార్థాయ ద్వాదశాంగులమేవవా ఇత్యాది.

కూర్చ ప్రక్షిప్య తత్పీఠే పశ్చిమాభిముఖం రవిం అని వచించిరి. తెనాలి
గోపనార్యకృత శ్రీవైఖానస సూత్రానుక్రమణికాయాం ప్రవాసాగమనే "ఆలయా
భావే కూర్చేవా గుహమావాహ్య భ్యర్చ్యం"

(తత్రైవ ఉపనయన ప్రకరణే)

సోపశ్యగ్నేర్దక్షిణ తస్థణ్డిలో పరికూర్చే విష్ణ్వాశ మావాహ్యభ్యర్చ్య ఫలోప
హారాదికం నైవేద్య.

ఈలాగున సూత్ర, సూత్రభాష్య, ప్రయోగవృత్యాది గ్రంథములయందు
దేవతాహ్వానము కూర్చయందు చేయవలసినదిగా స్పష్టముగ గనుపించు చుండెను.
గాన విష్వక్సేనారాధనము కూర్చయందే ఆచరించవలెను.

ఇతర దేవతలకు అర్చనార్థము కూర్చజెప్పిరేమోగాని విష్వక్సేను నారా
ధించుటకు కూర్చజెప్పలేదందురా ! భృగ్వత్రి కశ్యపమరీచ్యాది మునిపుంగవులచే

భగచ్ఛాస్త్రమున విపులముగ జర్చించబడి యున్నది. అందు వాసాధికారే సప్త మాధ్యాయే అంకురార్పణ ప్రకరణేః

ఆలయాత్పముఖేచైవ ఉత్తరేవా యథార్హకం, అని ప్రారంభించి
షడ్ద్రోణం ప్రీహి మాదాయ తదూర్ధ్వే చాస్తరే ద్భుదః
తన్మధ్యే బ్రహ్మణఃపీఠం త్రిపేది సహితం క్రమాత్
షడంగులోన్నతం వాపి యథా లాభోన్నతస్తువా' అని
బ్రహ్మాద్యంకురార్పణ దేవతలకు ఉక్తరీతి పీఠకల్పనాదికములను వచించి,
ఊర్ధ్వే కూర్చాన్వినిక్షిప్య ధ్యాత్వోపరి సమాహితఃఃః

భగవచ్ఛాస్త్రమున వివరించిన యీవిష్వక్సేనారాధనమునకును, శరీర సంస్కారకర్మలకు ఆదియందాచరించు విష్వక్సేనారాధనమునకును సంబంధము లేదందురా ?

శ్రీవైఖానస సూత్రానుర్మణికాయాం పఞ్చ పఞ్చ శత్తంఙ్గేః

మయాక్రియమాణస్య కర్మణఃనిర్వఘ్నేన పరిసమాప్త్యర్థం విష్వక్సేన పూజాం కరిష్య - ఇతిసంకల్ప్య. ధాన్యాన్యాస్తీర్య, ఉపర్యష్టదళపద్మం లిఖిత్వా, "పవిత్రంవై దార్భాఃకుశాగ్రైర్వై సమావాహ్యేతి న్యాయాత్. త్రిఖిశ్చతుర్భిర్వ వైఖ్వాగ్రధితం కూర్చన్నిధాయ, తస్మిన్విష్వక్సేన మావాహ్య, గణానామిత్యేక మన్త్రేణ అగ్నేయోయస్మాత్త్వేషామధీశ ఇతి మన్త్రాభ్యాం ద్వాభ్యాంవా ప్రణామ ప్రార్థన స్నాన ప్లోత వస్త్రాద్యలంకార గంధపుష్పధూప దీపార్ఘ్య నివేదన పానీయ తాంబూల ప్రదానాద్యైక్షత్రయోదశోపచారై స్సూత్రవతీ జయాసహితం కేవల జయా సహితం కేవల సూత్రవతీ సహితం దేవీభ్యాం రహితం వార్చయేత్ ఇతి.

ఆహ్నికామృతగ్రన్థే : ఆగ్నేయాం ధాన్య పద్మాసనోపరి కూర్చం నిక్షిప్య తస్మిన్నావాహయేత్, విష్వక్సేనం చతుర్బాహుం శంఖ చక్ర సమన్వితం, సింహాసనే సమాసీనం పీతవాసోన్వితవర్ణకం॥

సూత్రానుక్రమణికాది గ్రంథములయందు నైతము కూర్చయందే విష్వక్సేను నర్చించవలసినదిగా విధింపబడియున్నది.

ఓ వైఖానస సుధీజనులారా ! మనచే చేయబడు సర్వకర్మల యొక్క ఆదియందును ఆచరించబడు విష్వక్సేనారాధనమును కూర్చయందే జేయవలయునని మన పూర్వాచార్యులచే రచించబడిన ప్రమాణ గ్రంథముల యందు గానుపించు చుండెడిని. అందుకొన్నిటిని మాత్రమిందు బొందుపరచి గ్రంథ విస్తరమగునను భయమున నన్నిటిని వ్రాయజాలనైతిని. గాన క్షమింప వేడెద. ఈ వ్యాసమును జూచు శ్రీ వైఖానస సుధీజనులలో కొందరి మనమున కీనుకబొడమినను బుధజనుల సంతోషము కొరకును, సదాచార తత్పరులకు మార్గదర్శకముగ నుండునని యీ వ్యాసమును ప్రకటించితిని. అజ్ఞుడనగు నాచే వ్రాయబడిన యీ వ్యాసమున ననేక లోపములుండవచ్చును. క్షీరంబుల గ్రోలి నీరంబుల విడనాడు రాయంచమాడ్కి సుధీ జను లిందలిసారమును గ్రహింతురు గాక.

In the High Court of Judicature Andhra Pradesh : : At Hyderabad (Special Original Jurisdiction)

Tuesday the Seventh day of May,
One thousand nine hundred and ninety six
Present

The Honourable Mr. Justice N.Y. Hanumanthappa
Writ Petition No. 9874 of 1996

Between :

Andhra Pradesh Archaka Congress, rep. by its
State Organising Secretary Sri Tamirise Ramacharyulu
Reg. Office Jain Temple Street, Tenali

and ...petitioner

1. Commissioner for Endowments, Tilak Road, Hyderabad.
2. Deputy Commissioner for Endowments, Tilak Road, Hyderabad.

...Respondents

Petition under Articles 226 of the constitution of India praying that in the circumstances stated in the affidavit filed herein the High Court will be pleased to issue any writ, order, or direction, preferably a writ in the nature of certiorari calling for the records relating to circular No. J5/15234/96 dated 31.3.96 of the first respondent and the consequential circular R.C.No. B3/3509/96 dated 16-4-96 and quashing the same.

The petition coming on for orders, we to admission upon perusing the petition and the affidavit filed therein and upon hearing the arguments of Mr. R Srinivas, Advocate for the petitioner, The Court made the following order :

"Post for admission after summer vacation.

In the meanwhile stay of dispossession of land, if the petitioner is still in possession, for a period of eight weeks."

Sd/- S. Subbalakshmi
Vacation Officer
for Vacation Officer

/true copy/

To

1. The Commissioner for Endowments, Tilak Road, Hyderabad.
2. The Dy. Commissioner for Endowments, Tilak Road, Hyd.
3. One C. C. to Mr. R. Srinivas, Advocate
4. One spare

శ్రీ విఖనసాశ్రమము, తిరుమల - వార్తలు

ఈ సంవత్సరం వేసవి కాలములో తిరుమలలోని పావనాశనం డామ్‌లో నీరు తగినంతగా లభ్యమవనందున T.T.D. వారు, తీవ్ర నీటి యెద్దడిని ఎదుర్కొన వలసి వచ్చినది. దానికి తగినట్లుగా, తిరుమలలో వాతావరణం చల్లగా నుండుట వలన, వేసవి శలవుల కారణంగాను, కొండమీద యాత్రికుల రద్దీ రోజుకు- 50 వేల నుంచి 60 వేలవరకు వుంటున్నది. యాత్రికుల రద్దీని తట్టుకొనే విధంగా అధికారులు సత్రములకు, కాటేజీలకు నీటి సరఫరా చేయలేకపోవుచున్నారు. అదే విధముగా మన విఖనస ఆశ్రమములో కూడ నీటి ఎద్దడి ఏర్పడినది.

తిరుమలలో శ్రీ స్వామివారి కళ్యాణ కట్టలో యాత్రికులు తలనీలాలు సమర్పించవలసియుండగా, కొన్ని పైర్పేటు స్థలములలోను, సత్రములలోను యాత్రికులు తలనీలాలు, మొక్కులు సమర్పించుచున్నారు. దీనిని అరికట్టుటకు దేవస్థానంవారు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని పైర్పేటు సత్రములలో తలనీలాలు తీసిన మంగలి వారిని చట్టప్రకారం దండించుచున్నారు. కనుక యాత్రికులు ఈ విషయమును గ్రహించి అందరు కళ్యాణకట్టకు వెళ్ళి అక్కడ మాత్రమే తమ తలనీలాలను సమర్పించవలెను. వైఖానస సోదరులీ విషయములను గమనింప ప్రార్థన.

వార్తలు - విశేషములు

ఆంధ్రప్రదేశ్ అర్చక కాంగ్రెస్‌వారి రాష్ట్ర కార్యవర్గపు అత్యవసర సమావేశము ది 4-5-96 న హైదరాబాదులో శ్రీ వెంకటేశ్వర లాడ్జియందు జరిగినది. శ్రీ సోమరాజుపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశములో దేవాదాయ శాఖ కమిషనరు వారి కార్యాలయము నుంచి J 5/15234/96, B 3/3509/96 నెంబర్లు గల సర్క్యులర్స్ ద్వారా దేవాదాయ శాఖ తలపెట్టిన చర్యలను ఖండిస్తూ, వీటికి తగిన న్యాయశాస్త్రపరమైన చర్యలను తీసుకొనుటకు తీర్మానించడమైనది.

శ్రీ వైఖానసపత్రిక సంపాదకమండలి సభ్యులైన శ్రీమాన్ అగ్నిహోత్రం రంగాచార్యులుగారి పుత్రిక చి॥ సౌ॥ రాధ, జగ్గయ్యపేట వాస్తవ్యులైన శ్రీమాన్ వాడపల్లి వెంకట సుబ్బాచార్యులుగారి కుమారుడు చి॥ సీతారామశేషులకు ది4-5-96 రాత్రి గం॥ 2.35 ని॥లకు శీతా నగరంలోని శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయములో వివాహము అత్యంత వైభవముగా జరిగినది

ది. 5-5-96 న వైఖానస యూత్ ఫోరం - విజయవాడ తలపెట్టిన సామూహిక ఉపనయనముల కార్యక్రమము, మంగళగిరిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయములో జరిగినది. వివిధ జిల్లాలనుంచి, ఎనిమిదిమంది పటువులు ఉపనయన కార్యక్రమములో పాల్గొని ఉపనయనము జరిపించుకొనిరి. శ్రీమాన్ పరాశరం శ్రీనివాసాచార్యులుగారు ప్రధాన ఆచార్యులుగా వ్యవహరించి అందరికీ సక్రమముగా ఉపనయనములు జరిపించిరి.

ది 7-5-96న దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనరుగారు, డిప్యూటి కమీషనరుగార్లను ప్రతివాదులుగా జేర్చి, వారిచే జారీ చేయబడిన J 5/15234/96, ది 31-3-96 మరియు B 3/3509/96 ది 16-4-96 గల సర్క్యులర్‌లను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ అర్చక కాంగ్రెస్‌వారు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టునందు ఒక రిట్ పిటీషన్ దాఖలు చేయగా, న్యాయమూర్తి శ్రీ యస్. వై. హనుమంతప్పగారు, స్టే మంజూరు చేసినారు.

ఆంధ్రప్రదేశ్ అర్చక కాంగ్రెస్- తెనాలివారు అత్యవసర కార్యవర్గ సమావేశమును ది. 19-5-96 ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు ఒంగోలులోని శ్రీకోదండరామస్వామి ఆలయ ఆవరణలో (ట్రంకురోడ్-కొచ్చిన్ హోటల్‌వద్ద, గుర్రంవారి వీధి) ఏర్పాటు చేసినారు. ఇందులో గత కార్యక్రమ సమీక్ష, హైకోర్టులో స్టే యిచ్చిన వివరములు, సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా భవిష్యత్ కార్యక్రమ నిర్ణయములు చర్చించబడును. కావున కార్యవర్గ సభ్యులందరు పాల్గొనవలసినదిగా కార్యదర్శిగారు కోరుచున్నారు.

పన్నగశాయికి పంచరత్నమాల

—శ్రీమతి బృందావనం రంగనాయకి, హుజూర్‌నగర్

1. శ్రీనారాయణ నామ మంత్రమును, నావ నొసంగితి వీవెగాదెఱ
సంసారాంబుధి దాటవచ్చునెడి, ధర్మముదెల్వితివీవెగాదె హా
యెంత దయార్ద్ర హృదయుడవు; ఎన్నగలేనుర కన్నతండ్రి ఓ
పన్నగశాయి ఆర్తజన బాంధవ, దర్శనమీయరా హరీ !

2. నీదు సహస్రనామములు, నిత్యము కీర్తన చేయచుండ నా
మనసును నీవయి నిల్పవు, మధుసూదన మాధవ నాదు పాపమా
సాధన జేసెదన్ మిగుల, సంతసమంది తరింపజేయవే
పన్నగశాయి ఆర్తజన బాంధవ దర్శనమీయరా హరీ !

3. కరిమొర నాలకించగనె గరుడుని జీరపు శంఖచక్రముల్
డాయవు చిత్రమాయెనహ, శ్రీపయి చేలము పీడకుండనే
పరువిడు భక్తవత్సలత, నెంతని పొగడుదునేమి వ్రాయుదున్
పన్నగశాయి ఆర్తజనబాంధవ దర్శన మీయరా హరీ !

4. తనువు నశాశ్వతంబగుట తరిగిన ఆయువు తిరిగి రాదనే
భావన నాకు కల్గె హరి నిను చేరగ ఈ శరీరమున్
శిథిలముగాకమున్నె హరిచింతన జేసెద ఆనతీయవే
పన్నగశాయి ఆర్తజన బాంధవ దర్శన మీయరా హరీ !

5. కంటిని పాల సంద్రమును, పొడగంటిని శేషుని శయ్యపై హరిన్
కంటిని శంఖచక్రములు కంటిని శ్రీ సతిపొత్తు పాదముల్
కంటిని పద్మనాభు నెడబాయకనుండుమటంచు వేడితిన్
పన్నగశాయి ఆర్తజన బాంధవ దర్శనమాయెనేటికిన్.

శ్రీమన్నారాయణ పాద పద్మములకు అంకితం.

అష్టోత్తర శతకుండాత్మక సుదర్శన పౌండరీక మహాయజ్ఞయుక్త శ్రీభూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి శ్రీవిఖనసాచార్యస్వామివార్ల అభినవ ప్రతిష్ఠా మహోత్సవ

ఆహ్వానము

ప్రియ భాగవత బంధువులారా !

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సీతాపూర్ జిల్లాలో గల నైమిశారణ్య క్షేత్రములో స్వస్తిశ్రీ చాంద్రమాన ధాతృనామ సం॥ర. జేష్ఠ శుద్ధ నవమి నుంచి జ్యేష్ఠశుద్ధ ఏకాదశి పర్యంతం ది. 27-5-1996 నుండి 29-5-96 వరకు త్రయాహ్నిక దీక్షతో అష్టోత్తర శతకుండాత్మక సుదర్శన పౌండరీక మహా యజ్ఞము, శ్రీభూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీవిఖనసాచార్య స్వామివార్ల అభినవ ప్రతిష్ఠా మహోత్సవము ది 29-5-96 ఉదయం గం 8-07 ని॥లకు జరుపుటకు భగవదాజ్ఞయైనది. కావున వైఖానసులు, భగవద్భక్తులు విరివిగా విచ్చేసి భగవత్కార్యము దర్శించి, సేవించి, తరించ ప్రార్థన.

ఋజోహరం యస్యరజః పవిత్రం
తేజోమయం తత్తమసః పరస్తాత్
తే పుస్తపో యత్ర మహర్షయోపి
తన్నైమిశం మంగళమాతనోతు॥

ఎచటి భూమిలోని ప్రతియణువు వ్యాధులను హరించగలదో, ఏ భూమి అజ్ఞానమనెడి చీకటులను పారద్రోలు వెలుగుల వెల్లువో ఎచట శౌనకాది మహర్షులు తపమాపరించిరో, ఆ పావనన్నైమిశారణ్యము, మనకందరకు మంగళములు చేకూర్చునుగాక.

శ్రీపాదరేణువు
శ్రీ వైఖాననసమాజః
విజయవాడ - 3

శ్రీరామనామ మహిమ

"అశ్వని"

సప్తకోటి మహామంత్రముల కంటే శ్రీరామనామ మంత్రఫలము అధికమని వేదములు, శాస్త్రములు, పురాణములు, ఇతిహాసములు తెలుపుచున్నవి.

శ్రీరామనామము భక్తి, ముక్తి, ముక్తిదాయకమైనది. రామనామమునకు అర్థము నామరూపములకు అతీతమైనదిగా చెప్పబడినది. రూపానుష్ఠానం కంటె నామానుష్ఠానం గొప్పదనియు, రామ అన్నచో సాక్షాత్తు పరబ్రహ్మమే తానైనట్లు అగుచున్నాదనియు, రామనామ జపము సగుణారాధన కంటె అనేకరెట్లు ఉన్నతమైనదని శ్రీరామ తారకోపనిషత్తు నందు చెప్పబడినది.

దశరథ మహారాజు తన కుమారునికి ఏ పేరు పెట్టిన బాగుండునని వశిష్ఠుల వారిని కోరగా శ్రీరామావతార తత్త్వమెరిగిన వశిష్ఠ మహర్షి విశేషముగా రామ తత్త్వమును గూర్చి ఆలోచించి నారాయణ అష్టాక్షరీ మహామంత్రములోని జీవభూత

మైన "రా" అను అక్షరమును, శివ పంచాక్షరీ మహామంత్రములోని "మ" అను అక్షరములకు, శక్తిబీజమైన "శ్రీ"ని కలిపి "శ్రీరామ" యని నామకరణం చేయుట చేత శ్రీరాముడు శివకేశవులు, శక్తిస్వరూపిణుల సమష్టి రూపముగా తలచవచ్చును. ఈ శ్రీరామ తారకమంత్రము సర్వాత్మకమైన, సర్వవ్యాపకమైన, ఆ పరబ్రహ్మ స్వరూపమే యగుచున్నది. శ్రీరామ నామస్మరణ భవతరణమునకు మార్గమని శ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరులవారు చెప్పిరి. సాక్షాత్తూ పరమశివుడే "శ్రీరామ రామ రామేతి, రమే రామే మనోరమే, సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే" అని చెప్పెను. "రా" అను అక్షరమును ఉచ్చరించగనే జీవుడుగా చెప్పబడుచున్న ఈ మానవుని ఉపాధిని ఆశ్రయించి వున్న సమస్త పాపములు బైటకు పోవును. "మ" అను అక్షరమును ఉచ్చరించగనే బైటకు పోయిన పాపములు మరల మనలో ప్రవేశించుటకు వీలుకలుగకుండగా ద్వారములు మూసివేయబడి ముక్తిని కలిగించును. కనుకనే ఇంతటి మహిమగల రామతారక నామమును సర్వకాల సర్వావస్థలయందును త్రికరణశుద్ధిగా జపించిన హనుమంతుడు చిరంజీవుడైనాడు. రామునితో యుద్ధము కూడా చేసి రామబాణము కంటే రామనామమే శక్తివంతమైనదని నిరూపించినాడు హనుమంతుడు. "యత్ర యత్ర రఘునాథ కీర్తనమ్, తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్" ఎచ్చటెచ్చట శ్రీరామకీర్తన జరుగుతుంటుందో అక్కడ నేను అంజలి ఘటించి, తలవంచి వుంటానని చెప్పాడు ఆంజనేయుడు. ఒక బోయవాడు నారద మహర్షిచేత ఉపదేశింపబడిన రామనామ తారకమును తల్లక్రిందులుగా జపించి, శ్రీ వాల్మీకి మహర్షిగా తీర్చిదిద్దబడినాడు. శ్రీరామనామ మహిమను విని, శ్రీరాముని దర్శించాలని భక్తురాలైన శబరి రామ నామామృతాన్ని తనివితీరా గ్రోలి, చివరకు రాముని దర్శించి, తన పేరును చిరస్థాయిగా శబరినదిగా చేసుకొనినది. గుహుడు కూడా రామనామాన్ని జపించి రామునికి అత్యంత ప్రీతిపాత్రుడైనాడు.

మాయామానుషరూపధారియైన విష్ణుస్వరూపమే శ్రీరాముడు. ధర్మాన్ని తాను ఆచరించి చూపించిన సకల కళాభిరాముడు. మునీశ్వరులను సైతము మోహింపచేయబడిన సుందర రూపలావణ్య సుగుణాభిరాముడు శ్రీరాముడు. "కలౌ స్మరణాన్ముక్తం" కలియుగములో నామస్మరణ గొప్పది. అందులో "హరేరామ-హరేరామ రామ రామ హరే హరే! శ్రీరామ జయరామ జయ జయ రామ; శ్రీరామ రక్ష సర్వజగద్రక్ష" - నామములు సర్వే సర్వత్ర అన్ని కాలాలలోను, అన్ని అవస్థలలోను స్మరించిన తరింపచేయగలవి.

శ్రీరామ జయః

ఆలయార్చకుల-గత చరిత్ర

శ్రీమాన్ పెద్దింటి కేశవస్వామి - మండపాక

పూర్వకాలంలో ఆధ్యాత్మిక చింతన గల మన భారతభూమిలో ముఖ్యంగా మన ఆంధ్రదేశంలో విశిష్టమైన ఆలయార్చనా ఫలితాన్ని గ్రహించిన మహనీయులు విజయనగరపాలకులు శ్రీకృష్ణదేవరాయాదులు, పల్నాటిరాజులు, బొబ్బిలిరాజావారు, శ్రీవాసిరెడ్డి వెంకటాద్రినాయుడుగారు, శ్రీ నూజివీడు ధర్మఅప్పారావు బహద్దూరు జమీందారుగారు మరింక ఎందరో దాతలు, ప్రభువులు, భక్తులు, మరెందరో మహాశయులు, పారమార్థిక దృష్టితో, ఆలయోద్ధరణలు నూతన ఆలయ నిర్మాణములు; ఆయా ఆగమశాస్త్ర ప్రకారము నిర్మించి, ప్రతిష్టించి, వానికి శాశ్వత అర్చనాదికములు, ఉత్సవములు, కళ్యాణోత్సవాదికముల నిర్వహణ బాధ్యతను గుర్తించుకుని, స్థిరమైన భూవసతిని, ఆ యా కైంకర్య నిర్వాహకులకు సుమారు 68 మాన్యములు వరకూ దాన పట్టాలు వ్రాసి తమ జన్మ సార్థకతను గావించుకున్నారు. ఆ యా ఆలయాలకు అవసరాన్ని బట్టి మాన్యాలు దత్తం చేసినారు. వీందులో ముఖ్యమైనవి ఆలయ అర్చనకు ప్రధాన పురుషులగు అర్చకస్వాములకు, ఆచార్యవరులకు, పాచక పరిచారకులకు, వాయిద్యకారకులకు, కాగడాదారులకు (రజకులకు) స్వామివార్ని ఊరేగింపు నిమిత్తం వాహనమోతదారులకు, పౌరాణికులకు, నృత్యగీత, వాద్యకారకులకు, నిర్వాహకులకు, పెత్తందారులకు దానపట్టాలు యిచ్చారు. అందులో

"స్వదత్తాద్విగుణం పుణ్యం పరదత్తాను పాలనమ్.

పరదత్తాపహారేణ స్వదత్తం నిష్ఫలంభవేత్" అనే శ్లోకాన్ని కొందరు వ్రాస్తూ యుండేవారు. ఎవరయితే తాను భగవద్దత్తం చేసిన యీ దేవమాన్యాన్ని సంరక్షిస్తారో వారికి ఆలయం నూతనంగా నిర్మించినదాతలకన్నా రెట్టింపు ఫలితాన్ని స్తుందని, మరెవరయితే పరమార్థం కొరకు యీయబడిన మాన్యాలనుఅపహరిస్తారో అన్యాక్రాంతం చేస్తారోవారుగాని, వారి పిత్రాదులుగాని, గావించిన పరమార్థం కూడా నశిస్తుందని అంతరార్థము.

ఆ ఆధ్యాత్మిక దృష్టితో సమస్త కైంకర్యపరులు, సేవాకార్యవర్గానికి సమర్పించబడిన లక్షలాది ఎకరాల భూవసతి, అర్చకస్వాముల అధీనంలో గల భూవసతి, ధర్మాదాయశాఖ పరిపాలకుల నిర్వహణలోగల భూవసతి మొత్తం లక్షలాది ఎకరాలలో ఒక లక్ష ఎకరాల పైవరకే పరిమితంగా వుండునని తెలియవస్తోంది.

జమీందారుల రద్దు సందర్భంలో 5½ దశాబ్దాల పూర్వంలో వారు ఆ యా సర్వీసుదారులందరకూ శాశ్వతపట్టాలు యివ్వబడినవి. అప్పట్లో అర్చక స్వాములు పట్టాలు యిచ్చినచో, తాము కాకపోయినా, తమ అనుయాయులు, అన్యాక్రాంతం చేసినచో స్వామివారికిలా అర్చనాది కైంకర్యములు జరుగవని, తమకు పూర్వం మాదిరిగానే, సర్వీసు చేస్తూన్నంత కాలం అనుభవించేలా ఉంచాలని కోరినమీదటే, అర్చకుల చేతిలోని మాన్యములు మాత్రమే మిగిలియున్నాయి. పట్టాలు పొందిన మిగిలిన 67 మాన్యాలు అన్యాక్రాంతమయిపోయి దేవాలయాలలో జరుగు సేవాకైంకర్యాదారులు వరుమాసం యిస్తేనే గావిస్తున్నారు. యిది అందరికీ తెలిసిన విషయమే కదా !

5½ దశాబ్దముల క్రితం భగవదంకితముగా నిలబాటు చేసిన అర్చకస్వాములు వద్ద మిగిలిన భూములుపై 5, 6 దశాబ్దముల పూర్వమునుంచి గావించిన చట్టాలు ప్రకారం స్వాధీనం గావించుకుని దేవాదాయ, ధర్మదాయశాఖవారు పరిపాలన గావిస్తున్నారు.

యీ శాశ్వతమైన దైవదత్తమయిన భూవసతిని కౌలుదారు కొద్ది సంవత్సరములు సేద్యం చేస్తుండగా వారికి హక్కు కల్పిస్తున్న ప్రభుత్వంవారు న్యాయస్థానమువారు, యీ పురాతన చరిత్రలు అవగాహన గావించుకుని లోకాంతికి దోహదం గావించువారగుదారని విశ్వసిస్తున్నాను.

2. అర్చక స్వాముల భవిష్యత్ కార్యనిర్వాహణాదక్షులగు కమిటీవారికి వినయ పూర్వక విజ్ఞాపనము.

పై కారణముల చేత రాజకీయ దృష్టితోగాక ఆధ్యాత్మిక దృష్టితో పరిశీలించాలని ముందుగా మనవి.

నూతన సంవత్సరాది కానుకగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఆదేశించిన సూత్రములలో మిరాశీదారుల దృష్టిలో వుంచుకుని, లక్షలాది అర్చక కుటుంబము లను బికారులుగా పీడిపాలు చేయరాదని మనవి.

మన ఆంధ్రదేశములో వున్న దేవాలయాదులలో, 10, 12 ఆలయాలకు భక్త కోటి ద్వారా వస్తూన్న కోట్లు, లక్షలాది ఆదాయాన్ని దృష్టిలో వుంచుకొని యీ తీర్పు అమలు జరుపకూడదని మరో మనవి.

వంశపారంపర్యహక్కు వుండడము మూలంగానే, అర్చకులు ఒక్కరయినా ఇద్దరయినా, ముగ్గురయినా, వారి కుటుంబసభ్యులు స్త్రీ పురుష, బాలుడు సేవా నిర్వహణలో పాల్గొని పరమాత్ముని సేవకు దోహదపడుచున్నారు. ఇలాగున ప్రతీ దేవాలయానికి ఆ అర్చక కుటుంబీకులు, పాచక, పరిచారికాది సేవాకైంకర్యాదులు నిర్వహిస్తున్నాయి. యీ వంశపారంపర్యా వస్తోన్న సేవాకైంకర్యం యీ హక్కు పోవడం వల్ల ఆ అర్చనా నిర్వాహకుడు ఒక్కరే సర్వీసుకు బాధ్యులగుతారు.

ఆ రాష్ట్రంలోని, ఆ గ్రామంలోని ప్రజల క్షేమ, స్థైర్య, వీర్య, విజయ, అభయ, ఆయురారోగ్యాది అభివృద్ధి నిమిత్తం, వ్యాధి, చోర, అగ్నిభయ, దుర్భిక్ష అతిపుష్టి, అనావృష్టి రాజబాధాది, సర్వోపద్రవ నివృత్తికొరకు గావించు యీ అర్చక సేవను పరమార్థ దృష్టితో పునరాలోచన గావించాలని, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పునరాలోచించి, పీఠాధిపతుల, ధర్మశాస్త్రవేత్తల ఆగమ శాస్త్రజ్ఞుల సలహాలను తీసుకుని, దేశాభ్యుదయ కారకమైన యీ సమస్యను లోకక్షేమం కొరకు సద్వినియోగమగునట్లుగా, పునఃపునః పరిశీలించి పారమార్థిక నిర్ణయం తీసుకుంటారని మనవి.

అర్చక లోకంలో ఏర్పడిన నిస్పృహలను, నిరాశలను, తొలగించి నిత్యమూ లోకక్షేమం కోరు అర్చక లోకాన్ని ఈ క్లిష్ట సమయంలో ఆదుకుని, వారిలోని లోటుపాట్లు, కార్యనిర్వాహకులలోని లోటుపాట్లు సవ్యదారి చేయు ఆలోచనలు సుదీర్ఘంగా చర్చించి, మన ఆర్ష సంస్కృతికి మూలస్తంభాలైన ఈ అర్చక వ్యవస్థలో ప్రభంజనంలా వ్యాపించిన నిరాశా నిస్పృహలకు దోహదం చేయక, లోక కళ్యాణ కారకులుగా తీర్చిదిద్దే బాధ్యత మన ప్రభుత్వం వారిపైనా, మన న్యాయవ్యవస్థపైనా, భగవత్ కరుణా కటాక్ష వీక్షణములు ప్రసరించి "నావిష్ణుర్విష్ణు మర్చయేత్-నారుద్రోరుద్ర మర్చయేత్" అనే స్థాయికి అర్చక బృందాన్ని నిలబెట్టే స్థాయిని కలుగజేయాలని నా ఆరాధ్య దైవము శ్రీ కేశవస్వామి వార్ని, మా అభీష్టదాయిని శ్రీ ఎల్లారమ్మవార్ని ప్రార్థిస్తూ యీ వినయపూర్వక విజ్ఞప్తిని మనం చేసుకుంటున్న భగవత్ భాగవత కైంకర్యాభిలాషి.

—ధర్మోరక్షతి రక్షితః—

శ్రీ వైఖానస యూత్ ఫోరం

ఆంధ్రప్రదేశ్, భాగ్యనగర్ శాఖ, హైదరాబాద్. (రిజిష్టర్డ్ 25/93)

మన భారతీయ సంస్కృతి ప్రపంచ చరిత్రలో ఒక అత్యున్నత స్థానాన్ని ఆక్రమించింది. అట్టి విశిష్ట సంస్కృతిలో వైఖానస సంస్కృతికి వారసులమై విశ్వ మానవ కళ్యాణంకోసం ప్రతి క్షణం తపించే జాతి మనది. అట్టి వైఖానస ఆగమ సాహితీ సంస్కృతి సంప్రదాయాలలో ఎందరో మానీయులు ఉద్భవించి, మూడు తరాల సంక్షేమం కోసం మూడు పుత్తులు చేపట్టి మన జీవన సరళిని, భవిష్యత్ గమ్యాన్ని నిర్దేశించారు. ఈ సమాజంలో వారు అనేక పథకాలను చేపట్టి నేడు మనకు మార్గదర్శకులైనారు.

కాని తరాలు మారుతున్నాయి. యుగాలు క్షణాలుగా దొర్లిపోయాయి. సమాజంలో అనేక మార్పులు సంభవించాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా మన జీవన సరళిలో కూడా అనేక మార్పులు సంభవించాయి. నేడు యువత పాత్ర సమాజానికి ఎంతైనా అవసరం అయ్యింది. గత 5 సంగలుగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సంస్థలు ఆవిర్భవించి సమాజానికి తమ వంతు కృషి చేస్తున్నాయి. అటువంటి సంస్థలన్నింటినీ కలిపి, రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సంస్థ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో "శ్రీ వైఖానస యూత్ ఫోరం, ఆంధ్రప్రదేశ్" అనే సంస్థ విజయవాడలో ప్రారంభమై, అన్ని ప్రధాన నగరాలలో శాఖలనేర్పాటు చేసుకుని నేడు మన భాగ్య నగరములో ప్రవేశించింది.

ది 22-4-96 వ తేదీ సోమవారం బి.హెచ్.ఇ.ఎల్. సమీపాన గల చందానగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దివ్య సన్నిధిలో వైఖానస యువత సమావేశమై, సమాజంలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలనే సదాశయంతో శ్రీఅగ్నిహోత్రం నర్సింహాచార్యులు వారి సహాయ సహకారాలతోను, శ్రీ గోవర్ధనం శ్రీనివాసాచార్యులుగారి అధ్యక్షతన "శ్రీ వైఖానస యూత్ ఫోరం, ఆంధ్రప్రదేశ్" భాగ్యనగర్ శాఖను ఏర్పాటు చేసినారు. ఇందుకుగాను ఒక నూతన కార్యవర్గాన్ని, ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొనుట జరిగినది.

వైఖానస ప్రోక్త ఆగమ సాహితీ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ ప్రధాన ధ్యేయంగాను, యువతలో ఉన్న నిర్వీర్యం, నిస్తేజం, నిస్సహాయతలను తొలగించి, వారి ప్రతిభా పాటవాలను సమాజానికి ఉపయోగించుకొనుట, సమస్యల ప్రాతిపదికగా సమావేశాలు నిర్వహించి, పరిష్కార మార్గాలు అన్వేషించుట, మన సంఘటిత శక్తిని ప్రదర్శించుట, హైదరాబాద్ నగరంలో ఉన్న వైఖానస కుటుంబాలను ఇతర ప్రాంతాలలో ఉన్న వైఖానసులకు అనుసంధించుట మొదలగు అనేక లక్ష్యాలను ప్రధానంగా తీసుకుని "Service and Social Justice" అనే నినాదంతో నేడు మన భాగ్యనగర వాసుల ఆశీర్వాద, ఆశీర్వచనాల కోసం మీ

ముందుకు వస్తోంది. పెద్దల ఆశీర్వాద బలంతో, మహిళల ప్రోత్సాహంతో రేపటి చిన్నారుల భవిష్యత్ కోసం యువతీయువకులు ప్రారంభించిన ఓ మహోద్యమం ఈ యజ్ఞ క్షేత్రం. ఈ యువ సమైక్యతా రథాన్ని మన నగరంలో నడిపించేందుకు మీ సహాయ సహకారాలు అభ్యర్థిస్తున్నాము.

సదా మీ సేవలో

అధ్యక్షులు
పి. శేషాచార్యులు
ఇం. నెం : 1-8/2/282, సూర్యనగర్
చిక్కడపల్లి, హైదరాబాద్

ప్రధాన కార్యదర్శి
పెద్దింటి రాంబాబు
ఇం. నెం. 1-9-290/11, విద్యానగర్,
హైదరాబాద్-500 044.

నూతన కార్యవర్గము

శ్రీ గోవర్ధనం శ్రీనివాసాచార్యులు, Advocate, A.P. High Court
గౌరవాధ్యక్షులు
శ్రీ అగ్నిహోత్రం నర్సింహాచార్యులు, Foremen B.H.E.L.
ప్రధాన సలహాదారు
శ్రీ పి. శేషాచార్యులు MA, PGDCA (C.I.S.) అధ్యక్షులు
శ్రీ దీవి రఘునాధ దీక్షితులు, B.Com, ఉపాధ్యక్షులు
శ్రీ పెద్దింటి రాంబాబు, MA. (LLB) PGDCA, DCHE
ప్రధాన కార్యదర్శి
శ్రీ సుదర్శనం సత్యసాయి, శ్రీ వైఖానసాగమప్రవర, సంయుక్త కార్యదర్శి
శ్రీ ఆర్. బి. శేషసాయి రామాచార్యులు, B.Com, (ICWA), PGDCA
కోశాధికారి
శ్రీ డా॥ పి. రఘు, M.D (Ay) కన్వీనర్

కార్యవర్గ సభ్యులు

శ్రీ ఎన్. వి. మోహనరంగాచార్యులు, వైఖానసాగమ సలహాదారు, Endowments
శ్రీ కె. జనార్థనాచార్యులు, B.Com., (A.C.S)
శ్రీ ఎ. లక్ష్మీనర్సింహాచార్యులు, B.A
శ్రీ సి.హెచ్. భాస్కరాచార్యులు BSc., (Comp) DMLT
శ్రీ డి. వేణుమాధవన్, B.Sc
శ్రీ బి. అనంతరామ్, B.Com, PGDCA (ICWA)
కుమారి అగ్నిహోత్రం గీతాకుమారి Advocate
శ్రీ పి. సత్యనారాయణ, B.Com, (ACS)

పంచ మహాయజ్ఞములు

వి. గీతాకృష్ణ, విజయవాడ

మానవ జీవితము ధన్యతను పొందవలెనంచె తప్పక యజ్ఞములను చేసి తీర వలసినదే ! జీవిత కర్తవ్యములలో యజ్ఞములను చేయుట విధిగా నెంచవలెను. యజ్ఞములను ఆచరించుటకు భక్తి, శ్రద్ధ, ఆసక్తి ఉండాలి. యజ్ఞములవలన ఆత్మ శుద్ధి కలిగి దాని ద్వారా జ్ఞానము కలుగును. ప్రతివారికి అందుబాటులో యున్న పంచ మహా యజ్ఞముల గురించి తెలుసుకొని ఆచరించుట మానవుని విధి. అవి 1. దేవ యజ్ఞము, 2. ఋషి యజ్ఞము, 3. పితృ యజ్ఞము, 4. అతిథి యజ్ఞము, 5. భూత యజ్ఞము.

1. దేవయజ్ఞము : ప్రతిరోజు దేవతా పూజ చేయుటను దేవ యజ్ఞ మందురు. మనకు మానవ జన్మ లభింప చేసిన భగవంతుని పూజించని వారిని "రిక్త వ్యర్థ సంసారులని" పోతనాచార్యుడు పేర్కొనినారు. ప్రతిరోజు నిద్రలేచి కాలకృత్యములు తీర్చుకొని స్నానాదులై వారి వారి సాంప్రదాయాను సారముగా, వారి ఇష్ట దైవమును త్రికరణశుద్ధిగా పూజించవలెను. ఇందుకుగాను ప్రతి ఇంటి లోను దేవతారాధనకు ఒక గదిని కేటాయించి, అందు తమ ఇష్ట దైవములయొక్క ప్రతిమలను గాని, చిత్ర పటములనుగాని అలంకరించుకొనవలెను. ఇందుకు గృహిణి ముందుగా నడుముకట్టి, గృహస్తుని ప్రోత్సహించవలెను. దంపతు లిరువురు కలసిగాని, విడి విడిగాగాని దైవారాధన సక్రమముగా చేయవలెను. ఇక్కడ ఆడంబరముకంటె భక్తియే ప్రధానమైనది. సుగంధము లీను ధూప దీపములతోను, పుష్పములతోను అలంకరించిన పూజా గృహములో కూర్చొని భగవంతుని ధ్యానించినచో ఎంతటి వ్యాకుల చిత్తమైనా శాంతిని పొందుతుంది. ఎటువంటి జటిల సమస్య అయినా క్షణంలో విడిపోతుంది. ఇది అనుభవముతో తెలుసుకోవలసినదే కాని చెప్పుటకు వీలుకానిది. ఇదియే దేవ యజ్ఞము.

2. ఋషి యజ్ఞము : దీనినే స్వాధ్యాయ యజ్ఞమందురు. ప్రతి రోజు శుచిర్భూతుడవై, దేవ యజ్ఞము చేసిన తరువాత నియమిత కాలంలో పవిత్రమైన గ్రంథ పఠనమును చేయవలెను. ఇందుకు వేదములను పారాయణ చేయవచ్చును; ఉపనిషత్తులను చదువ వచ్చును, భగవద్గీతను పారాయణం చేయవచ్చును. రామా

యణము, భాగవతము, భారతము వంటి పవిత్ర గ్రంథములను, పురాణములను పారాయణ చేయవచ్చును. ఈ విధముగా సద్గ్రంథ పారాయణ వలన మానవునికి, సచ్ఛీలత, సదాచారము కలుగును. మానసిక వికాసము కలిగి మనస్సునకు ఆహ్లాదము లభించును.

సర్వశాస్త్ర సారమగు గీతా శాస్త్రమును ప్రతి రోజు నియమిత కాలము పారాయణ చేయుచున్నచో ఎటువంటి మార్పులు, మన మనస్సులో కలుగునో అనుభవముమీద తెలుసుకోవచ్చును. గాంధీ మహాత్ముడు ఒకసారి ఈ విధముగా చెప్పెను "నా మనస్సు చికాకుగా నున్నప్పుడు - నా చుట్టును అంధకారము వ్యాపించినపుడు – దారి తెలియని అయోమయ స్థితిలో నేనున్న సమయమున-కష్టములు నన్ను చుట్టుకొన్నప్పుడు, నేను భగవద్గీతను తెరచి చదువుదును. అందులో ఏదో ఒక శ్లోకము నా కన్నుల యెదుట మెరుపు తీగవలె మెరయుచు నాకు జ్ఞానోదయము కలిగించును. నా చీకటి, నా సమస్య, నా కష్టము పటాపంచలై పోవును. నా నిరాశ ఆశగా మారును, నా దుఃఖము నశించి శాంతి కలుగును. భగవద్గీత నాకు మాత" అని చెప్పెను. ఇదియే ఋషి యజ్ఞము.

3. పితృ యజ్ఞము : మాతా పితరుల సేవయే పితృయజ్ఞము. లౌకికమైన ఈ ప్రపంచములో నీ ఆత్మకు భౌతిక దేహమును యిచ్చిన పుణ్యమూర్తులే నీ తల్లిదండ్రులు. మాతృదేవోభవ, పితృదేవోభవ అని వేదోక్తి. తల్లిదండ్రులను మించిన దైవములు లేరని మన శాస్త్రములు చెప్పుచున్నవి. తల్లి తండ్రులను గౌరవించడం, వారికి సేవ చేయడం, వారికి కావలసిన వసతులు, సదుపాయములు సమకూర్చడం, మీ ముఖ్య కర్తవ్యం. వారు జీవించి యున్నంతకాలం వారికి సేవచేసి వారు మరణించిన తరువాత శాస్త్ర విధిగా శ్రద్ధతో కర్మకాండలను పూర్తిచేసి, పిదప వార్షికముగా వారి తిథి రోజున వారికి శ్రాద్ధములను జరిపించుటయే పితృయజ్ఞము. తల్లిదండ్రులను సేవించక, వారిని అనేక ఈతి బాధలకు గురి చేసిన కౌశికుడు నరకమును పొందినాడు. తల్లిదండ్రులను సేవించి వారి సేవలో వుండగా, అతనికి దర్శనమిచ్చుటకు వచ్చిన భగవంతుని కూడా వేచియుండమని చెప్పిన పుండరీకుడు పుణ్య లోకములను పొందినాడు.

4. అతిథి యజ్ఞము : ఇంటి యజమాని అతిథులతో కూడి భోజనము చేయవలెనని ధర్మ శాస్త్రములు చెప్పుచున్నవి. అన్నార్తులుడ్డె భుజించు వేళకు

వచ్చిన వానికి భోజనము పెట్టుట అతిథి యజ్ఞమనబడును. ఈ యజ్ఞము ఇహ పర సుఖములను కలిగించును. "అభ్యాగతః స్వయం విష్ణుః, అతిథి దేవోభవ" అన్నారు కదా ! అతిథిగా వచ్చిన వానిలో విష్ణువుని చూచి అనగా విష్ణువుగా భావించి, వారిని ఆదరముతో ఆహ్వానించి సకల వైతోపచారములు చేసి వారి కడుపు నిండుగా భోజనము పెట్టి సంతృప్తి నొందించినచో అంతకు మించిన ఆనందము ఆ గృహస్థునికి దొరకదు. అన్నదానము అన్ని దానములకంటె గొప్పది. "దరిద్ర నారాయణులను సేవించండి" అని మహాత్మా గాంధీజీ బోధించెను కదా !

పురాణములలో చూస్తే రంతి దేవుడు తన సర్వస్వమును యాచకులకు ధార పోసి ప్రేమ పూర్వకముగా దారిద్ర్యమును స్వీకరించినాడు. ఆహార పానీయములు లేక కారడవులలో సతీ సుతులతో కాపురమున్నాడు. ఆయన హృదయము దీన జన సేవాపరాయణతలోనే లీనమయ్యెను. నలభై రోజులు ఆహారము దొరకలేదు. చివరకు ఒక రోజున కొంచెము ఆహారము దొరకగా అది ఆరగించు లోపునే ఒక అన్నార్తుడు రాగా దానిలో సగము అతనికి పెట్టినాడు. ఇంతలో మరొక ఆకలిగొన్న వ్యక్తి రాగా మిగిలిన భాగము అతనికి యిచ్చివేసినాడు. ఆహారము లేకపోతే ఏమిలే నీరైనా త్రాగుదామని భార్యా సుతులతో నీరు త్రాగబోవగా, దాహము, దాహము, నోరెండి పోవుచున్నదని దాహార్తుడైన ఒక చండాలుడు వచ్చి దాహము కోరగా ఆ దాహార్తునే పరమాత్మగా భావించి, నీకు అన్నము పెట్టలేకపోయినానని బాధపడుచు ప్రేమగా ఆ వున్న మంచినీటిని త్రాగమని యిచ్చినాడు. తన ఆకలి బాధకాని, దారాసుతుల ఆకలి దప్పులుగాని అతనికి అడ్డు రాలేదు. హృదయార్ద్రతతో అతిథి పూజ గావించిన రంతి దేవుని అతిథి యజ్ఞము నకు పరమేశ్వరుడు సాక్షాత్కరించి "రంతిదేవా నీ అతిథి మర్యాదలకు సంత సించితిని, నీవు చేసిన త్యాగము ప్రపంచమునకు ఆదర్శవంతమైనది. నీకు వర మిచ్చెదను కోరుకోమనగా" రంతిదేవుడు "నాకు రాజ్యము వద్దు, రాజ భోగములు వద్దు, పరలోక సుఖములు వద్దు, ఉత్తమమైన పునర్జన్మ వద్దు, అన్నార్తుల, దాహా ర్తుల ఆర్తిని పోగొట్టుము. అదియే నా కోరిక" అని కోరినాడు.

5. భూత యజ్ఞము : మానవుని ఆశ్రయించుకొని అనేకమైన జీవములు బ్రతుకుచున్నవి. వాటినే మనము పెంపుడు జంతువులని పిలిచెదము. ఆవులు, గేదెలు, మేకలు, కుక్కలు, కోళ్లు, పావురములు, చిలుకలు, నెమళ్ళు, కుందేళ్ళు, కోతులు మొదలగునవి. వీటిని దయతో చూచుటయే అనగా వాటికి వేళకు మంచి

నీరు, ఆహారము యిచ్చి వాటికి తగిన వసతిని కల్పించుటయే మానవుని పరమావధి, అదియే భూతయజ్ఞము. గృహలక్ష్మియైన గోవు ఏ ఇంటియందు కంట తడి పెట్టునో ఆ యింట లక్ష్మి నిలవదు. భూత యజ్ఞములో ప్రధానమైన అంశము మన ఇంటిలో నున్న పశు పక్ష్యాదులకు, ఆహారము, నీరు యిచ్చిన తరువాతనే మనము భుజించవలెను. మన ఇంటిలో పశు పక్ష్యాదులు లేనిచో మనము భుజించుటకు ముందుగా మనకు లభ్యమైన ఆహారములో కొంతభాగమును వీధిలోనున్న పశువులకు గాని, జంతువులకు కాని, పక్షులు మొదలైన వాటికి పెట్టిన తరువాత మనము భుజించవలెను. ఏమి లభ్యము కాని పక్షములో వాటి నిమిత్తమై నీ ఆహారములో ఒక ముద్దను కాని ఏ కాకికో పెట్టవలెను. ఈ విధముగా రెండు, మూడు రోజులు చేయబడినచో నాలుగవ నాటి నుండి అదే సమయమునకు ఆ పక్షులు వచ్చి మీఇంటి గోడమీద నీవు పెట్టే ఆహారము కొరకు ఎదురు చూచుచుంటవి.

హిందూ సాంప్రదాయము గోవును నిత్యము పూజించమంటుంది. గోవును కామధేనువుగా మనము తలచెదము. దాని నుంచి మనకు పాలు ఆహారముగా లభ్యమగుచున్నవి అవి శ్రేష్టమైనవి కూడా! దానితోనే మనము నెయ్యి తయారు చేసి దానిని హోమములలో పవిత్రమైన హవిస్సుగా ఉపయోగించుచున్నాము.

ఈ పైన చెప్పిన పంచ మహాయజ్ఞములను ప్రతి గృహస్తు విధిగా ఆచరించినచో ఆ గృహస్థు జీవితము సుఖమయమగును. అతని హృదయము శాంతముతోను, దయతోను, ఆర్ద్రతతోను నిండి సద్గతులను పొందగలదు. ఈ విధముగా అందరు ఆచరించినప్పుడు ఆ గ్రామము, దేశము సుభిక్షమై శాంతికాముకమౌతుంది అనుటలో సందేహములేదు. ఇదే ఆర్ష సంప్రదాయము.

ఓం తత్సత్

కళ్యాణమస్తు

వైఖానస కుటుంబములలో వివాహములు కావలసియున్న వధూవరుల వివరములను శ్రీ వైఖానస పత్రికలో కళ్యాణమస్తు శీర్షికన ప్రచురించ దలచినాము. అందుకుగాను మీరు తెలుపవలసిన వివరములు : వరుడు లేక వధువు పేరు, ఇంటి పేరు, గోత్రం, ఎత్తు, రంగు, చదువు, పుట్టినతేదీ, వృత్తి, చిరునామా ఇతర వివరములు వ్రాస్తూ మీకు ఎటువంటి వరుడు/వధువు కావలెనో తెలుపవలెను. మీరు తెలిపిన వివరములు శ్రీ వైఖానస పత్రికలో ప్రకటించినందుకు రుసుముగా ఒక్కొక్క ప్రకటనకు రు. 50/-లు మీ ప్రకటనతో బాటు పంపించవలెను.

సుందరకాండ

విషయ సేకరణ : శ్రీ కాలనాధభట్ల వీరభద్రశాస్త్రి,
విజయవాడ

శ్రీమద్రామాయణము ఆదికావ్యము- మిగిలిన కావ్యములవలెగాక, యీ కావ్యము పారాయణము చేయబడుచున్నది. ముఖ్యముగా సకలకార్య సిద్ధికి సుందరకాండ పారాయణ పలువురు చేయుట జగద్విదితము. రామాయణము ఆరు కాండలు. బాలకాండ, అయోధ్యకాండ, అరణ్యకాండ, కిష్కిందకాండ, సుందర కాండ మరియు యుద్ధకాండ ఇవిగాక యుత్తరకాండ కూడ కలదు.

వాల్మీకి మహాముని నదీతీరమునకు స్నానము వెళ్ళినప్పుడు, దారిలో ఒక బోయవాడు క్రౌంచ మిథునములోని ఒక పక్షిని శరాఘాతము చేత చంపగానే తోటి పక్షిచేయు ఆర్ద్రనాదమునకు చలించినప్పుడు, ఆ మహాముని శోకతప్త హృదయ స్పందనతో అప్రయత్నముగా పలికిన చంధోబద్ధశ్లోకమే యీ మహా కావ్యరచనకు నాంది అయినది.

రామాయణములో నాయకుడు శ్రీరామచంద్రుడు, విష్ణ్వంశ సంభూతుడైననూ పరిపూర్ణ మానవుడు. సామాన్య మానవుని వలెనే సుఖదుఃఖములు, కష్టములు అనుభవించినాడు. ఆయన ఇక్ష్వాకుల తిలకుడు. పితృవాక్య పరిపాలకుడు- నీలమేఘశ్యాముడు- సర్వజనప్రియుడు విశేష- ప్రతిభా సంపన్నుడు- లోకోత్తర సౌందర్య దీప్తుడు, ఏకపత్నీవ్రతుడు- ఆతనిది ఒకేబాణం- ఒకేభార్య ! ఆదర్శ మూర్తి- ఈ మహామహిమాన్విత సంపూర్ణ మానవత్వుని గాధ రామాయణ గాధ!

బాలకాండ నుండి కిష్కిందకాండ వరకూ నడచిన కథకు- యుద్ధకాండ లోని కథకు స్యుదరకాండ వారధి వంటిది

ఇది సుందరకాండ అని ఏల పిలువబడినది ??

సీతను జూచిన హనుమంతుడు శ్రీరాముని సుందర రూపమును వర్ణించాడు- ఇది ఏక కారణం.

అరణ్యంలో వంటరిగా వున్న సీతను రావణుడు ఎత్తుకువచ్చి లంకలో రాక్షస స్త్రీల కావలాలో వుంచి, తనని పెండ్లియాడుమని వేధించాడు. అబల- వంటరిది, భయంకర రాక్షసుల మధ్య భీతహరిణిలా వణికిపోతోంది. తన జాడ శ్రీరామునికి తెలిసేది ఎల్లాగా అని, తనని శ్రీరాముడు వచ్చి ఎప్పుడు రక్షిస్తాడా అని ఎదురు చూస్తున్నది. అటువంటి సమయంలో హనుమంతుడు వచ్చి, శ్రీరాముని గూర్చి చెప్పి ఆమెకు ధైర్యం కల్గించాడు. అప్పుడు ఆమె ఆనందం వర్ణనాతీతము.

అది మధురమైన అనుభూతి ! ఎడారిలో మంచినీరు దొరికినంత సంబరము- అందుకనే యిది సుందరకాండ.

ఒక విధంగా ఆలోచిస్తే అసలు యీ సుందరకాండకు నాయకుడు ఆంజనేయుడు- తన పరాక్రమం, బుద్ధి కుశలత, రాజనీతి పరిజ్ఞానం, దూతకార్యము, అరిభయంకరత్వము- మీదుమిక్కిలి తన విశ్వరూపాన్ని సీతాదేవికి చూపడం- హనుమంతుని ప్రమేయంలేని సర్గ ఏదీలేదు యీ సుందరకాండలో. అందుకనే యిది సుందరకాండ.

వాల్మీకి మహాముని రచనా చమత్కృతి యీ సుందరకాండలో ప్రతి శ్లోకంలోనూ కనపడుతుంది. అంత ఎందుకు ? దుష్టుడు- పాపాత్ముడు అనిపించుకొన్న రావణ బ్రహ్మని కూడా యీ సుందరకాండలో ఎంతో మంచివాడుగా అతని మాటలలో చిత్రీకరించబడింది.

20వ సర్గలో 6వ శ్లోకంనుండి సీతారావణ సంవాదంలో రావణుడు పల్కిన ప్రతిమాటలోనూ ద్వందార్థాలు పున్నాయి. ఒక విధంగా అతను కామకుడుగా కనపడితే- యింకో అర్థంలో అతను సీతాదేవి భక్తుడుగా ఆమె కటాక్షం కోసం, ఆమె శుశ్రూషలకోసం పరితపించే భక్తుడుగా అనిపిస్తాడు. 5 శ్లోకంనుండి యీ క్రింది విధంగా చెప్పవచ్చు. "నేను రాక్షసుడను. రాక్షసులకు బలాత్కారముగా పరస్త్రీలను ఎత్తుకొని వచ్చి క్రీడించుట స్వభావము. ఇది దోషముగాదు. ఇది మా కులధర్మము, అయినను నీవు యిష్టపడునంత వరకు నిన్ను తాకను అంతవరకు నా దేహము కామముతో నిండి యుండుగాక- నీపై కోరిక యినుమడించుగాక"

ఇదే మరో విధంగా "తల్లీ-నీవు విష్ణుపత్నివి. నీ యాజ్ఞ లేక నిన్నుతాకను నన్ను నీ భక్తునిగా జేకొని, నిన్ను పూజించుటకు శలవిమ్ము. నా మనస్సు పరిశుద్ధమై యున్నది. వైకల్యము చెందదు. నేను యిండగా నీకేల భయము వలదు. నాయందనుగ్రహింపుము, దుఃఖింపవలదు. నా శరీరములో పటుత్వమున్నప్పుడే నిన్ను పూజించుటకు శక్తి కల్గియుందును. వయసుమీరిన అశక్తుడనగుదును. గాన నిన్ను సేవించుటకు అనుజ్ఞనిమ్ము" (వాల్మీకివారి ప్రతినుండి సంగ్రహితము). ఈ విధముగా రావణుని జాతిస్వభావమునకునూ, పరోక్షముగా తాను వైకుంఠ ద్వార పాలకుడగు జయుడుగాన తనకు జన్మనిముక్తి కల్గించి కైవల్యము నొందుటకై తన యజమాని భార్యగా ఆమెను సేవించుచు త్వరగా వైకుంఠము చేరునట్లు చేయమనునట్లును- చమత్కారముతో యీ శ్లోకములు రచింపబడినవి.

సుందరకాండలో 68 సర్గలు గలవు-ప్రతి సర్గయు గాయత్రీమంత్ర నిక్షిప్తమని, వీటిని పారాయణ చేయుట వలన అరిష్ట నివారకమని, సకల శుభదాయకమని అనాది నుంచి వచ్చుచున్న సంప్రదాయం--సుందరకాండ పారాయణ వలన పోయిన వస్తువులు దొరుకుట, రోగవిముక్తి, దారిద్ర్య నివారణ, మానసికశాంతి, సకలకార్య సిద్ధి, సకలబాధానివారిణి, సర్వదోషపరిహారము అని పెక్కుడు అనుభవ పూర్వకంగా చెప్తున్నారు.

సుందరకాండ 68 సర్గలూ పారాయణ చేసి చివరి రోజున శ్రీరామ పట్టాభిషేక ఘట్ట పారాయణతో పరిసమాప్తి గావించాలి. ఈ పారాయణ చేసినన్ని రోజులు నియమ నిష్ఠలతో వుంటూ, ఏకభుక్తము చేయవలెను. వీలయినంతవరకు ప్రతిరోజూ పారాయణ అనంతరం పూజచేసి నివేదన చేయవలెను.

పారాయణ సమయంలో దేవుని మందిరం దగ్గర చిన్న గంధపు చెక్క వుంచి దానిమీద ఓ పూవు పుంచవలెను. ఎక్కడ రామాయణం చదవబడుతుందో, ఎక్కడ రామనామ సంకీర్తన జరుగుతుందో, అక్కడకి హనుమంతుడు అదృశ్య రూపంలో వచ్చి వింటాడని విశ్వాసము. గనుక గంధపు చెక్క ఆంజనేయునికి పీఠము.

యత్ర యత్ర రఘునాథ కీర్తనం
తత్ర తత్ర కృత మస్త కాంజలిం
భాష్పవారి పరిపూర్ణ లోచనం
శ్రీ మారుతిం నమత రాక్షసాంతకం

సుందరకాండ పారాయణ ఎవరి వీలును బట్టి వారు 40 రోజులుగాని, 20 రోజులు గాని, 16 రోజులుగాని, 9 రోజులుగాని చేయవచ్చును.

సప్త సప్త సర్గ పాదాలూ అనగా 68 రోజులలో ఏడుసార్లు సుందరకాండ మొత్తం పారాయణ చేయుట వలన విశేష ఫలితము పొందవచ్చును.

శ్రీరాముడు ఆశ్రితవత్సలుడు. శ్రీరామనామము అతిమధురము--శ్రీరాముని మించిన దైవము లేదు అనేది అసత్యం కాదు.

"..... .....రామమూర్తికిన్
రెండనపాట దైవమిక లేడనుచున్ గడిగట్టి భేరికా
డాండ డడాండ డాండనినదమ్ముల జాండము నిండమత్తపే
దండమునెక్కి సాగెదను దాశరధీకరుణా పయోనిధి !"

శ్రీరాముడు పరమదయాపరుడు--శాంతమూర్తి-ఈ మీదుమిక్కిలి మానవ జాతిలో పుట్టినించిన మహామనిషి.

ఓం ! శ్రీరామరక్ష --సర్వజగద్రక్ష

గ్రీష్మ ఋతుచర్య

డాక్టర్ దీవి కోదండరామాచార్యులు
అసిస్టెంట్ ప్రొఫెసర్
ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల
విజయవాడ.

జ్యేష్ఠ, ఆషాఢమాసములు గ్రీష్మ ఋతువుగా వ్యవహరింపబడును. ఈ ఋతువునందు సూర్యుడు పేడి కిరణములతో వెలుగొందుచుండును. అందువలన దిక్కులు, భూమి కారుచిచ్చు చేత వ్యాప్తమైయుండును. జలాశయములు, నదులు స్వల్ప జలముగలవిగా నగును. ఎండిన ఆకులు, పెరకులు కలిగి వృక్షములు, లతలు వసిలి వుండును. ఇట్టి ఆదాన కాలఋతు ధర్మముచే మానవులు కూడ ఎండ తీక్ష్ణతచే తపింపబడుచు జ్వరితునివలె నిర్బలులుగా నుందురు. ఈ ఋతువునందు నైఋతి దిక్కునుండి వచ్చు వాయువు కొంత ఉపశమనము కలిగించును. ఈ ఋతు ధర్మములు ఒకప్పుడు సమయోగముగను, ఒకప్పుడు అతియోగమును పొందుచుండును. గ్రీష్మ ఋతు ధర్మములు అతియోగము (తాపమానము బాగా పెరుగుట) పొందిన ఎడల ఒకప్పుడు మానవుల జీవితమే సందేహముగా మారునంతటి ఉపద్రవకారిగ నుండును. అట్లు ఉపద్రవకారిగా మారిన గ్రీష్మ తాపమును అధిగమించుటకు ప్రతివారు ఆహార, విహారములందు కొన్ని నియమములు పాటించవలెను.

గ్రీష్మఋతువునందు చేయదగినవి : కొత్త కుండలలో నీటిని నింపి వానిని త్రాగుచుండవలెను. (ఫ్రిజ్‌లు మొదలగునవి వాడవచ్చును, కాని కొత్త కుండలోని నీరే మంచిది.

ఎక్కువగా చక్కెర కలసి మధురమైన, మంచుగడ్డలచే చల్లనైన, రుచిగల శీతల పానీయములను సేవించుచుండవలెను. అన్నము కూడా ద్రవప్రాయముగా చేసుకొని, ఎక్కువ పులుపు, కారము లేక రుచిగనుండు శాకపాకాదులతో కలిపి భుజించుట మంచిది. పాలు, నెయ్యి తగినంత ప్రమాణములో వివిధ ఆహార రూపములలో సేవించవలెను. ఎండు ద్రాక్షపండ్లను నీటిలో కొంత సమయము నాననిచ్చి ఆ ద్రాక్షపండ్లను నీటిలో పిసికి ఆ సారమును తరచు త్రాగుచున్న దాహము కొంత శమించును. కొబ్బరినీరు మిక్కిలి హితకరము. తాపశమనమునకు చందనమును శరీరముపై పూసుకొనుట, చందనము నుండి తీయబడిన తైలము రెండు, మూడు చుక్కలు నీటిలో కలిపి త్రాగుట చేయవలెను. గ్రీష్మ ఋతువులో

లభించు పుచ్చకాయ, కర్బూజదోస, వననపండ్లు, మామిడిపండ్లు, అనాస మొదలగు పండ్ల రసములు సేవించుట మంచిది.

కిటికీలకు, ద్వారములకు పట్టిపేళ్ళ తడికలు నీటితో తడిపి ప్రేలాడతీయుట, సన్నని చిల్లులు గల గొట్టముల ద్వారా నీరు పడునట్లు అమర్చుకొనుట మొదలగు ఉపాయములచే ఇంటియందలి గాలి చల్లబడునట్లు చూచుకొనవలెను. అట్లు చల్లగా నుండు ప్రదేశమందు గ్రీష్మఋతువులో ప్రతివారు పగటిపూట కొంత తడవు నిదురించుట మంచిది. అవకాశము గలవారు పగటియందు ఉద్యానవనములలోను, చెట్ల నీడయందు గడుపుట వలన ఎండ బాధను అధిగమించవచ్చును. ఎండదెబ్బ తగలకుండుటకు నీరుల్లిపాయను ఉపయోగించుట మంచిది. పలుచని, బిక్కిలి తేలికయైన నూలువస్త్రములను వదులుగా ధరించుట బిక్కిలి ఆరోగ్యకరము. రాత్రి సమయము లందు ఆరుబైట భవనములపై పరుండుట చేయవలెను. సువాసనగల మల్లె, సన్నజాజి, విరజాజి మొదలగు పుష్పములు, పన్నీరుచేత పరచబడిన శయనమందు అతి స్వల్పమైన రతిసుఖము గలవారై నిదురించవలెను.

గ్రీష్మఋతువునందు సేవించకూడనివి : ఎండలో తిరుగరాదు. ఒకవేళ తిరగవలసి వచ్చిన శరీరానకు ఏదైన ఆచ్ఛాదనము వేసుకొనవలెను. కారము, ఉప్పు, పులుపు రసములు అధికముగ గల పదార్థములు, వేడిగా నుండు పదార్థములు భుజించరాదు. మద్యము సేవించరాదు వ్యాయామము చేయకూడదు. వ్యవాయము (రతి) కూడ వర్జించుట కాని, లేక 15 దినములకు ఒక పర్యాయము గాని ఆచరించవలెను.

గ్రీష్మ ఋతువులో మూత్రము అల్ప మాత్రలో, పీత వర్ణములో, మంటతో వెడలుచున్న బార్లీనీళ్ళపు జావను చక్కర (గ్లూకోజు) కలిపి సేవించిన మంచిది.

గ్రీష్మ ఋతువునందు వాతము వృద్ధి అగుటచే మలబద్ధకము ఏర్పడిన, తెగడ చూర్ణముగాని, అవి పత్తికర చూర్ణమును గాని 3 గ్రాములవరకు పంచదారలో కలిపి పరుండబోవునపుడు సేవించిన కాలవిరేచనమగును. అంతర్ దాహము కొంత శమించును. (అని పత్తికర చూర్ణము నిరపాయమైనది. ఎవరైనను సేవించ వచ్చును).

మెట్ట ప్రాంతమున సంచరించు మృగముల, పక్షుల మాంసము, ఎట్టి రాజనాల ధాన్యము ఈ ఋతువునందు తినుట మంచిది.

శ్రీ విఖనస తాంబూలం

శ్రీవైఖానస పత్రిక మనది. మనమందరము నడుంకట్టి పత్రికా పోషణ బాధ్యత వహించవలసి వున్నది. వైఖానస గృహస్థులమైన మనమందరము మన గృహములలో జరుగు శుభ కార్యములైన, పుట్టినరోజు, బారసాల, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, ఉపనయనము, వివాహము, శ్రీమంతము, గృహప్రవేశము మొదలగు కార్యములు జరిగించినప్పుకు శ్రీ విఖనసతాంబూలముగా రు. 25లు.కు తక్కువకాని మొత్తమును ప్రకటించి ఆ మొత్తమును, జరిగిన కార్యక్రమ వివరములను, శ్రీ వైఖానస పత్రికా కార్యాలయమునకు పంపించినచో ఆ పత్రికలో, ఆ విషయమును ప్రస్ఫుటముగా ప్రకటించెదము దీని వలన పత్రికకు పోషణ జరుగుతుంది. మీ ఇంట జరిగిన విషయములు అందరికి తెలుపుతుంది.

సొమ్ము, వివరములు పంపవలసిన చిరునామా
శ్రీ వైఖానస పత్రిక
వైద్యసేవా సదనము-గాంధీనగరం
విజయవాడ-520003

ఆగమ పండితులకు విజ్ఞప్తి

వైఖానస ఆగమశాస్త్ర సంపదను, సనాతన సాంప్రదాయాల ఆంకర్యాన్ని, వైఖానసకల్ప సూత్ర ఔచిత్యాన్ని నేటి యువతరానికి అందించ వలసినట్టిక బాధ్యతకు ఆగమ పండితులు నడుంకట్టి, కలంపట్టి శాస్త్ర నిబద్ధతకు కళంకంరాని పద్ధతిలో వ్యాసాలను వ్రాసి మాకు పంపించండి. మంచి వ్యాసాలను తప్పక ప్రకటిస్తాము. మీరు వ్యాసములు వ్రాసి పంపవలసిన చిరునామా.

శ్రీవైఖానస పత్రిక
వైద్యసేవాసదనము
గాంధీనగరం
విజయవాడ - 520003

ఆంధ్రప్రదేశ్ అర్చక కాంగ్రెస్-తెనాలి

ది. 19-5-96 ఆదివారం రోజున, ఒంగోలులో ఆంధ్రప్రదేశ్ అర్చక కాంగ్రెస్ అత్యవసర కార్యవర్గ సమావేశము జరిగినది. వివిధ జిల్లాల నుంచి పలువురు సభ్యులు వచ్చినారు. హైకోర్టులో స్టే తీసుకువచ్చినందులకు రాష్ట్ర సంఘమును అభినందించినారు. జూన్ నెలలో హైదరాబాదులో అర్చక మహా సభను జరిపి, దానికి రాష్ట్ర ముఖ్యమంత్రిని, దేవాదాయ శాఖామంత్రిని, ఇతర అధికారులను ఆహ్వానించి సభాముఖముగా అర్చకులు తమ సమస్యలను తెలియజేయుటకు తీర్మానించిరి. సుప్రింకోర్టు తీర్పులో పేర్కొనిన విధముగా అర్చకుల సంక్షేమము నకు అర్చక కాంగ్రెస్ నుంచి- ఒక ప్రతినిధిని తీసుకోవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుతూ తీర్మానించిరి.

BOOK POST

PRINTED MATTER

To

Sri. .....

.....

.....

.....

Edited, Printed & Published by D. Vikhanasacharyulu,
Secretary, Sri Vaikhanasa Divya Sidhanta Vivardhini Sabha,
Tirumala. Printed at Vani Press, Vijayawada-520 002

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

వ్యవస్థాపకులు : "బాలకలానిధి" దీవి శేషాచార్యులు

ఎడిటర్, ప్రింటర్ & పబ్లిషర్
దీవి విభునసాచార్యులు
కార్యదర్శి, వైఖానస దివ్య సిద్ధాంత బివర్ధినీ సభ, తిరుమల

సంపుటి : 1 జూన్ 1996 సంచిక - 4



నైమిశారణ్య క్షేత్రమున నూతనముగా నిర్మింపబడిన
శ్రీ, భూ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ విభునోమునీంద్రుల
ఆలయము

శ్రీ వైఖానస పత్రిక చందా వివరము

మహారాజ పోషకులు	:	రు. 5,000/-
రాజ పోషకులు	:	రు. 2,500/-
పోషకులు	:	రు. 1,116/-
జీవిత చందా	:	రు. 500/-
సంవత్సర చందా	:	రు. 60/-
విడిపత్రిక	:	రు. 5/-

ప్రకటన రేట్లు

పత్రిక సైజు - 1/8 డెమ్మి సైజు

సైటిల్ 2, 3 పేజీలు, పేజీ 1కి - రు. 750/-

సైటిల్ 4వ పేజీ రు. 1000/-

లోపలి పేజీలు

పూర్తి పేజీ రు. 400/-

అర పేజీ రు. 250/-

రాజపోషకులు

1. శ్రీమాన్ వింజరపు శ్రీనివాస్, ఏలూరు
2. శ్రీమాన్ డా॥ వెద్దింటి సీతారామ భార్గవ, తల్లి పిల్లల వైద్యశాల, కోరుకొండ
3. శ్రీమాన్ అగ్నిహోత్రం రంగాచార్యులు, వాణీప్రెస్, విజయవాడ-2
4. శ్రీమాన్ డా॥ దీవి కోదండరామాచార్యులు, వణుకూరు
5. శ్రీమాన్ డా॥ వేదాంతం రామకృష్ణమాచార్యులు, వైద్య సేవా సదనం, విజయవాడ-3
6. శ్రీమాన్ కె.వి.యస్.ఆర్.ఎస్. ఆచార్యులు, శ్రీ సాయిదుర్గా ఫ్యాషన్ జ్యూయలర్స్, రాజమండ్రి

పోషకులు

శ్రీమాన్ గోవర్ధనం వెంకట నాధాచార్యులు, ద్వారకాతిరుమల

జీవిత సభ్యులు

శ్రీమాన్ వాడపల్లి సింగరాచార్యులు, కాకినాడ

భారతదేశ ప్రధాని పదవీబాధ్యతలను చేపట్టిన

మాన్య శ్రీ దేవేగౌడగారికి

పరిపాలనాదక్షతను, ఆయురారోగ్యాలను పరిపూర్ణంగా ప్రసాదించాలని శ్రీ వేంకటేశ్వరస్వామిని వేడుకుంటూ, ప్రధానవర్యులకు శ్రీ వైఖానస పత్రిక హార్దికశుభాభినందనలను తెలుపుతోంది — సంపాదకుడు

22-5-1996 నాడు శ్రీ హెచ్. డి. దేవేగౌడ (ప్రస్తుత ప్రధానమంత్రి గారు) తిరుమలలోని శ్రీ వికనసాశ్రమమును సందర్శించిన ఫోటో



22-5-96 వ తేదిన శ్రీ దేవేగౌడగారు కుటుంబసమేతముగా
శ్రీ యన్. రమేష్‌కుమార్ గారు (టి.టి.డి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు)
శ్రీ వినయసాశమము సందర్శించిన ఫొటో

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

వ్యవస్థాపకులు : "బాలకవినిధి" దీవి శేషాచార్యులు

ఎడిటర్, ప్రింటర్ & పబ్లిషర్

దీవి విఖనసాచార్యులు

కార్యదర్శి, వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ, తిరుమల

సంపుటి : 1 జూన్ 1996 సంచిక - 4

వేదమన్త్రి ము

—ఆత్రేయ శ్రీనివాసః

రెడ్డిపాలెం

1) మన్త్రిః:- స్వస్తినో మిమీతా మశ్వినా భగ స్స్వస్తి దేవ్యతి రనర్వణః।
స్వస్తిపూషా అసురోదధాతు నస్స్వస్తి ద్యావాపృథివీ
సుచేతునా॥ ఋక్ ౪-౧-౩॥

మాధవాచార్య వ్యాఖ్యాః- నః। అస్మభ్యం। అశ్వినా. అశ్వినౌ, స్వస్తి, అవినాశం క్షేమం మిమీతాం కురుతాం, భగశ్చ స్వస్తి క్షేమం మిమీతాం। తథా దేవీ అదితిశ్చ స్వస్తి మిమీతాం। అనర్వణః అప్రద్యుద్గతః పూషా, అసురః శత్రూణాం నిరసితా ప్రాణానాం బలానాం దాతావా। నః స్వస్తి దధాతు। నః అస్మభ్యం ద్యావా పృథివీ ద్యావా పృథివ్యావపి, సుచేతునా శోభనేన ప్రజ్ఞానేన విశిష్టే సత్యే స్వస్తి మిమీతాం.

భావము - అశ్వినీ దేవతలు మనకు వినాశరహితమైన క్షేమమును కలిగించుగాక. అట్లే షడ్గుణైశ్వర్య సంపన్నుడైన విష్ణు భగవానుడు, దేవమాతయైన అదితియు, శత్రువుల నిరసించువాడుగాని లేక ప్రాణముల నిచ్చువాడుగాని అయి

నట్టి సూర్యుడు, మరియు భూమ్యాకాశములు రెండును మనలకు మంగళ ప్రదమైన ప్రజ్ఞను (బుద్ధిని) యిచ్చుదురుగాక !

(ఈ మంత్రములు ఋగ్వేదములోనివి. వీనికి "స్వస్తి సూక్తమ"ని పేరు. "సూక్తము" అనగా సు+ఉక్తము = సూక్తము. ఏ విషయమునుగాని, ఏ దేవతను గురించిగాని బాగుగా చెప్పబడినవానికి సూక్తములని పేరు.

ఉదా:- పురుష సూక్తము, శ్రీ సూక్తము, భూ, విష్ణు, వైష్ణవ సూక్తములు.

ఈ సూక్తమునందు "స్వస్తి" క్షేమములను, శుభములను, పుణ్యములను కాంక్షించుచూ సర్వ దేవతలను ప్రార్థించుట. శ్రీఖినో మహర్షి శారీరక దైవిక క్రియల యందు సర్వత్ర ఈ సూక్తమును పఠనీయముగా నిర్ణయించియున్నారు.

2) మన్త్రః :- స్వస్తి యేవాయుముప్రవామహైసోమః
స్వస్తి భువనస్యయస్పతిః ।
బృహస్పతిం సర్వగణం స్వస్తయే స్వస్తయ
ఆదిత్యాసో భవంతునః ॥

మా॥ వ్యా - స్వస్తయే కేమాయ వాయుః ఉపప్రవామహై, స్తుమఇత్యర్థః। సోమంచ ఉప్రవామహై, యశ్చసోమః, భువనస్యపతిః పాలకః, సర్వలోక జీవస్య సోమాయత్తత్వాత్, తథా సర్వగణం సర్వదేవగణోపేతం బృహస్పతిం, బృహతః కర్మణః మంత్రస్యపతిం పాలయితారం స్వస్తయే స్తుమః, ఆదిత్యాసః అదిత్యాః అదితేః పుత్రాః సర్వేదేవా అర్యమాదయః ద్వాదశవా నః అస్మాకం స్వస్తయే భవంతు.

భావము - మనము క్షేమము కోరిన వారమై వాయుదేవుని స్తుతించు చున్నాము. మరియు లోకములను పాలించుచు జీవనము కలిగించుచున్న సోముని కూడ స్తుతించుచున్నాము. సర్వ దేవగణములతో పరివృతుడైనట్టియు సర్వ మంత్ర ములకు పాలకుడైనట్టి బృహస్పతిని క్షేమము కొరకు ధ్యానించుచున్నాము. అదితి పుత్రులైన అర్యమాడు మొదలైన అందరు దేవతలుగాని లేక పన్నెండుమంది సూర్యులుగాని మనలకు క్షేమము కలిగించుదురు గాక.

3) మన్త్రః - విశ్వేదేవానో అద్యా స్వస్తయే వైశ్వానరో
వ సురగ్ని స్స్వస్తయే ।
దేవా అవన్తు భవస్స్వస్తయే స్వస్తినో
రుద్రః పాత్వం హసః ॥

మా॥ భా॥ విశ్వే సర్వే । దేవాః । నః అస్మాన్, అస్మిన్ యాగదినే। ఆస్వస్తయే సమన్తాత్క్షేమాయ । అవంతు । వైశ్వానరః విశ్వేషాం నరాణాం హితః వైశ్వానరః। వసుః వాసయితా అగ్నిః దేవః। అయమేవాగ్నిర్వైశ్వానర ఇతి శాక పూణిః నిరుక్తే ౯-౩౭ ఇతి యాస్కః సోఽపి స్వస్తయే అవతు। దేవాః బుధవోఽపి స్వస్తయే అవన్తు, రుద్రః దుఃఖాద్ధ్రాపయితా దేవోఽపి అంహసః పాపాత్ స్వస్తి పాతు నః అస్మాన్.

భావము :- సర్వ దేవతలు యీ యాగ దినమునందు సంపూర్ణమైన క్షేమమును చేకూర్చి మనలను రక్షించుదురు గాక. సమస్త ప్రాణులకు హితమును చేకూర్చునట్టి అగ్నిహోత్రుడు మంగళములను చేకూర్చుగాక. బుధవులను పేరగల దేవతలు కూడ క్షేమమునిచ్చి కాపాడుదురు గాక. దుఃఖములను పారద్రోలు రుద్రుడు కూడ మన పాపములను పారద్రోలి క్షేమముల చేకూర్చుగాక.

4) మన్త్రిమ ఃఃస్వస్తిమిత్రా వరుణా స్వస్తిపథ్యే రేవతి ।
స్వస్తిన ఇంద్రశ్చాగ్నిశ్చ స్వస్తినో అదితే కృధి ॥

మా॥ వ్యా:- హేమిత్రావరుణౌ అహోరాత్రాభిమాని దేవౌ స్వస్తి కురుతం। హే పథ్యే పంథాః । అంతరిక్ష మార్గః తత్ర మాతా మార్గాభిమానినీ దేవీ హేతా దృశి రేవతి। ధనవతి దేవి స్వస్తి కృధి। ఇంద్రశ్చాగ్నిశ్చ ప్రత్యేకం నః స్వస్తి కృధి. హే అదితే దేవినః స్వస్తి కృధి కరు ॥

భావము - దివారాత్రములకు అభిమానులగు మిత్ర, వరుణులారా మాకు క్షేమమును కలిగించుదురుగాక, అంతరిక్షాది ఋజు మార్గములకు అభిమానియైన ధనవతియైన రేవతియను మాత ! మాకు మంగళములను కలిగించుము. ఇంద్రుడు, అగ్నిదేవుడు, దేవమాతయైన అదితి మాకు క్షేమములను కలిగింతురుగాక !

5) మంత్రఃఃస్వస్తి పంథామనుచరేమ సూర్యా చంద్రమసావివ ।
పునర్దతాఘ్నతా జానతా సంగమేమహి॥

మా.వ్యా. పంథాం పంథానం। స్వస్తిక్షేమేణ। అనుచరేమ। సూర్యాచంద్రమసా ఇవ। తౌయథా నిరాలంబేమార్గే రాక్షసాదిభి రనుపద్రుతౌ సంచరతః తద్వత్. కించ, వయం ప్రవసంతః పునర్దదతా అభిమతం। అఘ్నతా చిరకాల విలంబ కోపేన అహింసతా। జానతా అవిస్మరతా మదీయః చిరకాలం గతః కోఽయమితి సందేహమకుర్వతా। మదీయోఽ యమితి బుధ్యమానేనేత్యర్థః ఉక్తలక్షణేన బంధుజనేన సంగమేమహి। సంగచ్ఛేమహి। యద్వాపూర్వార్ధం ప్రసహతోవాక్యం ఉత్తరార్ధం బంధూనాం వయం బంధవః దదతా। అభిమత ముపార్జతం యచ్ఛతా। అఘ్నతా ప్రవాసకోపేన అహింసతా జానతా సస్నేహ మధిగచ్ఛతా। ప్రవసతా సంగమేమహి।

భావము - సూర్య చంద్రులు ఆలంబనము (ఆధారము) లేని మార్గమందు రాక్షసాదులచేత కలిగెడి ఉపద్రవములను అడ్డుకొనుచు ఏట్లు నడచుకొనుచున్నారో అట్లే మా మార్గములను మేము అనుసరించగలము. మరియు కర్మలయందు మాచే చేయబడుచున్న ఆలస్యములను దయతో క్షమించి మమ్ములను మా బంధుజనులను క్షేమముగా యుండునట్లు చేయుము.

6) మంత్రః స్వస్త్యయనం తార్క్ష్యమరిష్టనేమిం మహద్భూతం వాయనం దేవతానాం।
అసురఘ్నమింద్ర సఖం సమత్సు బృహద్యశో నావ మివారుహేమ॥
—ఋక్పరిశిష్టం॥

మా॥ భా। స్వస్త్యయనం మంగళానాం నిలయం. అరిష్టనేమిం ఈతిబాధానివారకం। దేవతానాం మధ్యే వాయసం పక్షిరూపేణ వర్తమానం। మహద్భూతం శక్తి సంపన్నం। సమత్స్వయుద్ధేషు అసురఘ్నం రక్షో హంతారం, ఇంద్రసఖం ఇంద్ర సచివం। తార్క్ష్యం తృక్షస్య పుత్రం గరుడం। సంసార సాగర నిమగ్నావయం. బృహద్యశః మోక్షప్రాప్త్యర్థం। నావమివారుహేమస్తోత్రం కుర్మ ఇత్యర్థః।

భావము - సంసారసాగరమునందు మునిగియున్నమేము మోక్షమును కోరువారలమై, క్షేమములకు ఆలవాలమైనట్టిన్ని, సంసారసాగర ఉపద్రవములనుండి రక్షింప సమర్థుడైనట్టిన్ని దేవతలలో నుండియు పక్షిరూపమున సంచరించుచు, యుద్ధములయందు రాక్షసుల సంహరింపగలిగిన వాడున్ను, మిక్కిలి బలముగల వాడున్ను, ఇంద్రునకు సహాయకుడైన వాడున్ను, అయిన తృక్షమని కుమారుడైన గరుత్మంతుని స్తోత్రము చేయుచున్నాము.

7) మంత్రః - అంహోముచమాంగిర సంగయంచ స్వస్త్యాత్రేయం మనసాచ తార్క్ష్యం।
ప్రయతపాణి శ్శరణం ప్రపద్యే స్వస్తిసంబాధేష్వభయంనో అస్తు॥

మా. భా. అంహోముచం సమస్త దుఃఖ క్షయకరం, అంగిరసం అంగిరో ముని గోత్రోత్పన్నం। గయం పుణ్యక్షేత్ర సంచారిణం। స్వస్త్యాత్రేయం స్వస్త్యాత్రేయ నామకమృషిం, ప్రయతపాణిః బద్ధాంజలి స్సన్, శరణం ప్రపద్యేనః అస్మభ్యం సంబాధేషు సంకటావస్థాసు, అభయం భయరహితం। స్వస్తి అస్తు॥

భావము - సమస్తమైన పాపములనుండి కష్టములనుండి రక్షింప సమర్థుడైనట్టిన్ని, "అంగిరుడు" అను ముని కోవకు చెందినట్టిన్ని, ఎల్లపుడు గయాది పుణ్యక్షేత్రములయందు సంచరించునట్టిన్ని "స్వస్త్యాత్రేయుడు" అనుపేరు గల ఋషిని అంజలి ఘటించి శరణు వేడుచున్నాము. అందువలన మాకు ఎట్టికష్టములలోనైనను భయము లేకుండుగాక ! క్షేమములు (మంగళములు) కలుగునుగాక !

క్షేమంకరులైన దేవత లేయే పనులు చేయ సమర్థులో, ఏమేమి యీయగలరో వానిన్నిటిని కోరుచు, పాపముల పోగొట్టుచు, పుణ్యముల చేకూర్చుచు, మాకు మోక్షమును కూడ ప్రసాదింప వేడుచు, క్షేమములు మంగళములు చేకూరుగాక ! ఈ స్తోత్రము చేయుటయే యీ సూక్తము యొక్క ప్రాముఖ్యమైయున్నది.

స్వస్తి సర్వేషాం

శ్రీ లక్ష్మీనారసింహాయ నమః

అపరో విఖనాం

(మార్చి సంచిక తరువాయి భాగము)

(శ్రీమాన్ రొంపిచర్ల కోదండరామ పాకయాజి గారి నుద్దేశించి)

వీరు గ్రంథముల సేకరించుటలో చేసిన కృషి, పడిన కష్టములు వర్ణింప నలవి కాదు. లేఖనకు సిద్ధము చేయబడిన తాళపత్రములను, శిష్యులను వెంటనిడికొని మచిలీపట్నం నుండి రామేశ్వరం వరకు, అట్లే ఉత్తర దేశమునకు బహుశ్రమల కోర్చి ఎక్కువ దూరము కాలినడకనే పయనించి వైఖానస పండిత కుటుంబము లెక్కడనున్నవా అని వెతకుచు వారి నాశ్రయించి శిష్యసమేతముగ వారి ఇంట విడిది చేసెడివారు. ఆ గృహ యజమానులును, శ్రీ ఆచార్యులవారికి భోజన మజ్జనాది సపర్యలొసర్చి ఆదరణతో (అతిథి సత్కారములొనర్చి) వారి వద్దగల గ్రంథ

ముల చూపగా పీఠదగ్గర లేని వానిని శిష్యుఁతో వ్రాయించి మాతృకను యజమానులకు సమర్పించి ధన్యవాదములు చెప్పెడివారట.

ఈ ప్రకారం సంపాదించి సముద్ధరణ గావించిన గ్రంథ సంపదను "వైఖానస విద్యానిలయం" అను పేరున అకుటమన్నాడులో గ్రంథాలయంగా నిలిపిరి.

తదుపరి వీరు గృహ్యసూత్ర ధర్మనిర్ణయములను తప్పకుండగను, ధర్మ శాస్త్రాధికారములను విడువకుండగను, భాష్యకర్తల ననుసరించియు, అనుక్రమణికా రూపమున యుండునట్లుగా "కోడఁడరామ పాకయాజీయము" అను గ్రంథమును అయిదు ఖండాలుగా శిష్యులచే వ్రాయించిరి అందు (1) ఆహ్నిక ఖండము (ఇదియే ప్రస్తుతం "ప్రత్యహ కృత్యరత్నమను పేరిట వాడుకలో యున్నది) ఇందు ప్రతిరోజు మానవుడాచరింపవలసిన స్నానాద్యనుష్ఠానములు మొదలు సాయం కాల కృత్యములు నిద్రాపర్యంతములున్నవి. (2) సామాన్య ఖండ. ఇందు ప్రస్తుతం వాడుకలో యున్న ప్రథమానుక్రమణికలోని విషయములున్నవి. (3) శారీరక ఖండ. ఇందు అష్టాదశ సంస్కారములు వివరణ సహితముగా అనుక్రమణిక యున్నవి. (4) వర్ణాశ్రమాచార ఖండ ఇందు వర్ణక్రమమున వారు వారు గ్రహింప దగిన ఆశ్రమములు, స్వీకరించు విధానము (అనుక్రమణిక రూపమున) యత్యాశ్రమముల భేదములు, స్వీకరించు విధానము, వారి ధర్మములు, వారికి అంత్యేష్టిక్రియలు మొదలైనవి కలవు. (5) ఔర్ధ్వదైహిక ఖండ. ఇందు ప్రేతకర్మనుంచి పైతృక విధానమంతయుగలదు. ఈ ప్రకారముగా వారు నిర్ణయించిన "పంచ ఖండాత్మక పాకయాజీయ" మను గ్రంథము ఆనాడు ప్రసిద్ధికెక్కియుండి ఆ రోజులలో ద్రవ్య దోహదము లభింపని కారణమున తాళపత్రములలో మాత్రమే యుండి శిష్యులలో మాత్రమే పరిమితమైపోయినది. తదుపరి సూత్రానుక్రమణికలు అచ్చులోనికి వచ్చిన తరువాత దాని విషయం మరుగున పడినది. ఏనాటికైనను వానిని తెర బయటకు తేగల విద్వాంసు లుదయించగలరనియే నా విశ్వాసము.

వీరు శాస్త్ర, సూత్రముల ననుసరించి సదా అనుష్ఠానాదులు ఆచరించుటతో పాటు శిష్యులు వేద బ్రహ్మమహూర్తమున మేల్కొని యధోచిత కర్మల నాచరించుటయందు నిమగ్నులగునట్లు చేయుటయే వారి ప్రధాన ఆశయము. ఏలనన "శిష్యకృతం పాపం గురుమాహ్వోతి" అనువట్లు తనను ఆశ్రయించిన సచ్ఛాత్రులు బాగుపడుటతోపాటు ఆత్మరక్షణకు కూడ యిది ప్రతీక. బ్రహ్మచారులు తగిన బ్రహ్మచర్య వేషముల ధరించి యుండవలెననిడిదియే వారి ధ్యేయము.

పీరి ఆచరణ దగ్గరనుంచియే బ్రహ్మచారుల కాళౌచము లేదను శాస్త్రవిషయ మెల్లరకు విదితమై నేటికిన్ను ఆచరణ యందు స్థిరపడినది. అట్లే విష్వక్సేనారాధ నము కూర్చయందే చేయవలసిన శాస్త్రమును అమలుజరిపిన మహామనీషి. ఊర్ధ్వ పుండ్రధారణమున పసుపుపచ్చ శ్రీ చూర్ణమునే వాడవలయునని శాస్త్రములో ప్రబో ధించి తాను ఆచరించి తోటి వైఖానస సద్గుణులచే ఆచరింపచేసిరి. సీమంత విష్ణు బలి సంస్కారములు తప్పక ఆచరించి వైఖానసులకు పరమాత్మ యొసంగిన పరమ పవిత్రమైన "గర్భచక్రాంకనము"ను నిలబెట్టుకొని వైఖానసత్వమును కాపాడు నట్లు చేయుటయే వారి పరమ సిద్ధాన్తము. సంచార కాలములందు కూడ వారి పాక యజ్ఞ అనుష్ఠాన నిర్వహణతోపాటు శిష్యులతోకూడా సమమార్గమున అనుష్ఠానము చేయించుచు సంచార కార్యక్రమమును జయప్రద మొనర్చెడివారు.

బ్రహ్మచారులచే సమిదాధానమున్ను, గృహస్థులచే నిత్యాగ్నిహోత్రమున్ను విధిగ చేయించెడివారు. శాస్త్రపరిజ్ఞానములేనివారు ఆచరించు ఆచారములకు పూర్తిగ మార్పు తెచ్చుటయే ఆశ్చర్యకరము. ఉదాహరణ (1) విష్వక్సేనారాధను పసుపు ముద్ద యందు కాక కూర్చయందే ఆరాధింపచేయుట. (2) పుణ్యాహమునందొక్క కరకమునే ఉపయోగించుటయు. (3) హోమము నందు త్యాగము చెప్పనవసరం లేదని ఆచరింపచేయుట. (4) వైఖానసాగమమునందు చెప్పబడిన విష్ణుబలి సంస్కా రము విధిగా ఆచరింపచేయుట మొదలగునవి తార్కాణములు.

వారి ఆచరణలో అతి ముఖ్యమైనది. మన వైఖానసులలో ఆ తరమునందు తురీయాశ్రమము (సన్న్యాసాశ్రమము)ను స్వీకరించినవారెవరు గానరాలేదని విచార పడి, కార్యక్రమమారంభించి ఆశ్రమ స్వీకారము చేయించిరి. అట్టివారిలో I) వణు కూరు గ్రామవాసి దివి భూమాపంకులు గారనేవారిని (ప్రస్తుత లక్ష్మణాచార్యులు, శ్రీనివాసాచార్యుల గార్ల పితామహులు) వారి సమాధి నేటికి లక్ష్మణాచార్యులు గారింటి ముందున్నది. II ఇందుపల్లి గ్రామ వాస్తవ్యులు "దివి రామానుజా చార్యులు గారనే వారిని (పేరు పాకయాజిగారి పెద్ద కుమారుని మామగారు) ఆశ్రమవాసులుగా నిలిపిరి. ఈ యిరువురు మాత్రము మాకు తెలిసియున్నారు. ఇంకను చలరని చెప్పగా వినియున్నాము.

"అపరో విఖనాః" అనుటకు గల సామ్యములు

శ్రీ విఖనసాచార్యులుహారు	శ్రీ పాకాయాజిగారు
1) జన్మస్థానం - వైకుంఠము	1) గుంటూరు జిల్లా యందలి కృష్ణా నదీతీరమైన వల్లభాపురం.
2) అవతరణం- కర్మభూమియైన భరత ఖండాంతర్గత భరత వర్షమందలి భరత భూమిలో ప్రసిద్ధ తపోవన మైన "నైమిశారణ్యం" లోని గోమతినదీ తీరం నిమిశక్షేత్రం.	2) కృష్ణాజిల్లాయందలి సింధు (బంగాళా ఖాతం తూర్పు సముద్రం) తీర మందలి "ఆకులమన్నాడు" గ్రామం (పత్రపురీనామకం)
3) విఖనస బ్రహ్మచే అనేకులుపుత్రులు సృష్టింపబడి శిష్యులుగా గ్రహింప బడినారు. అందు నలుగురు మాత్రము ముఖ్యులై తంత్రకర్త లైరి. I	3) వీరికి వివిధ శాస్త్రములలో ఉద్దండ పండితులు అనుష్ఠాన పరులు, రామాయణాది అనేక గ్రంథ పారా యణ పేత్తలు అయిన నలుగురు కుమారులు గలరు.
4) వీరి పుత్రులు తంత్రకర్తలై వంశ కర్తలైరి. (మరీచ్యాదులునలుగురు)	4) వీరి పుత్రులు మంత్ర ప్రశ్నాష్టక, శ్రీ సూత్రాది గ్రంథముల ముఖ్య ముగా నధ్యయన మొనర్చి, గ్రంథో ద్ధరణము గావించిరి. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల భాషాధ్యయన మొనర్చి గ్రంథాను వాదములు నల్పిరి.
5) వీరు వైఖానస కులస్రష్ట	5) వీరు "వైఖానస కులపతి" బిరుదాంకితులు (అనగా విద్యార్థులకు భోజన వస్త్రాదికములు కల్పించి విద్యా దానము చేసిరి)
6) వైఖానస కులమునకే ఆచార ప్రబోధకులు. ఆచార్యులు.	6) సంఘమునకే కాక శ్రీ తిరుమల తిరుపతి శ్రీనివాసునికృతు ఆచార్యులు.

Note : I

పుత్రా విఖనసా సృష్టా వర్తన్తే బహవోఽధునా।
తేషాం విఖనసోముఖ్యమునేః వంచమహర్షయః॥
కాశ్యపోఽత్రిర్భృగురహం శిష్యాబోధాయనస్తదా॥
బోధాయనో గురుర్ద్రోహీ శాస్త్రప్యుత్క్రమణాదభూత్॥ (మరీచిః)

7) అభినవ, సంపూర్ణ లక్షణములతో గల శ్రీ సూత్ర (వైఖానససూత్ర) రచనాదక్ష్యులు.

8) శిష్యులచే గ్రంథ రచన చేయించిరి. సంహిత, అధికార, కాండ, అధికరణము లను పేర్లతో విరాజిల్లు చున్నవి.

7) శ్రీసూత్ర అనుష్ఠాతలై, వైఖానసు లందరి చేతను అనుష్ఠింపచేసి శిష్య కోటికి ప్రబోధము కావించిరి.

8) శిష్యులచే గ్రంథోద్ధరణ మరియు గ్రంథములను ఖండ ఖండాంతరముల వరకు విస్తరణ చేయించిరి.

ఇట్టి ఉపమానములు (సామ్యములు) ఎన్నియోగలవు. ఏది ఏమైనను శ్రీపాకయాజిగారు అపర విఖనసాచార్యుల వారనుటలో సందియమేమియులేదు.

"శ్లో॥ యదా యదా హి ధర్మస్య గ్లా నిర్భవతి భారత అభ్యుత్థాన మధర్మస్య తదాఽత్మానం సృజామ్యహం॥ అను గీతాచార్యుని వాక్యప్రకారము శ్రీ వైఖానస ధర్మములు, శ్రీశాస్త్రము మరుగున పడిన సమయమున శ్రీ విఖనోమహీంద్రులవారే తన సంపూర్ణ అంశతో కర్మభూమియైన మన భరత భూమిలో అందునను ఆంధ్ర దేశమందు శ్రీపాకయాజిగారుగా అవతరించిరి. అది క్రీ.శ. 1866 సం॥రం అయినది. పైన వ్రాయబడిన కార్యక్రమముల సంపూర్ణముగా నిర్వర్తించి, 26-4-1912 తేదీన శ్రీ విష్ణులోకమునుచేరి శ్రీవిఖనోముని చరణారవిందముల యందైక్యమును పొందిరి.

వీరి మనుగడ అర్ధ శతవత్సరముల కంటె తక్కువయైనను వారి శ్రీ శాస్త్ర సాహిత్య సేవ, శ్రీ శాస్త్ర విజ్ఞాన సముపార్జనము, శ్రీ శాస్త్రగ్రంథ సంరక్షణము, యీ మూడును అపూర్వములై భావితరముల వారికి తరతరాల ఆస్తిగా స్థిరపడినవి. అట్లే వారధ్యయన మొనర్చిన అపారమైన విద్యను, అందలి కర్మలను తుచ తప్పక వాచరించియు, శిష్యులచే ఆచరింపచేసియు, వారి విద్యను ధారబోసి మనకు మార్గదర్శకులైన మహామనీషి, అపరవిఖనోముని.

వీరు కవిత్వము కూడ వ్రాసెడివారు. వారి వద్ద అభ్యాసమొనర్చిన శిష్య లందరి పేర్లను శ్లోక రూపమున వ్రాసిరి. అదియు వారి శిష్యులు వారి చరిత్రను కోదండ రామాష్టకం అను పేరున 8 శ్లోకములలో వ్రాసిరి. అదియు తరువాత ప్రకటింపబడును.

వారి ధ్యానము యిట్లున్నది :

"శ్రీమద్భార్గవ గోత్రవార్ధి శశినం శ్రీ పత్రి పుర్వాం స్థితం।
శ్రీ కృష్ణార్య తనూభవం విఖనసోమూర్తి కలామా షం॥
సర్వేషామపి బోధయంతమఖిలం చా ఖేయ ధర్మం సదా।
వందేఽనుస్థిత పాకయజ్ఞమునిశం కోదండ రామాహ్వయం॥ (సశేషం)

వికనసోపనిషత్

ఈ "వికనసోపనిషత్" పూర్వ పాఠమునందుండి అనుశృతముగా నున్న దానిని వైఖానస సోదరులందరకు ప్రచారము నిమిత్తము యిందు ప్రకటించు చున్నాము. పాఠకులైన పండితులు సహృదయముతో యిందలి స్ఖాలిత్యములను తెలిపిన యడల సరిచేయగలమని విన్నపము చేయుచున్నాము.

(ఎడిటర్)

హరిః ఓం ! అథ వికనసోపనిషద కామయత। ప్రజాస్సృజేయేతి।

నారాయణా ద్బ్రహ్మాజాయతే। బ్రహ్మణా సృష్టిర్జాయతే। సృష్టేః పూర్వం వికనా జాయతే। బ్రహ్మణః సందేహో భవతి। బ్రహ్మణా శ్రీమన్నారాయణ స్తోత్రం క్రియతే। నారాయణో బ్రహ్మాణం ప్రతి ఉవాచ। మమపూజకం ఏకం సృష్టింతురు। పితామహ సంకల్ప మశక్తిర్భవతి। పరమ పురుషానుగ్రహో భవతి। చతుర్వేద ఖనన సుభవత్। విశేష జననా ద్వికనసనామా జాయతే। మదంశ సంభవో అయోనిజో భవతి। సాక్షాద్భవగదంశ సంభవో వేదఖననాజ్జాయతే। ఆత్మావై పుత్రనామాసీత్। మత్సమానోభవతి। సావిత్రీ అష్టాక్షరీ పాఠకోభవతి। వేదాధ్యయనపరో భవతి। తస్మాద్వైఖానస నామానుగ్రహో భవతి। మమార్చన హవిర్ని వేదనపరో భవతి। వాసవాద్యైః కృత యజ్ఞేషు హవిర్భోక్తా భవతి। న సర్వముఖ్యో భవతి। బ్రహ్మణా సృష్టి మిచ్ఛతే। వ్యాహృతి త్రయపూర్వక గాయత్రీ, సావిత్రీభవతి। ప్రథమం భూమిం సృజతే। అంతరిక్షం ద్వితీయం। తృతీయం స్వర్గ మిచ్ఛంతి। ఏతావై వ్యాహృతి త్రయం ఇమే లోకాః। లలాట సంభవో బ్రాహ్మణః శ్వేత వర్ణః। బాహు సంభవో క్షత్రియః రక్తవర్ణః। ఊరు సంభవో వైశ్యః పీతవర్ణః। పాద సంభవో శూద్రః కృష్ణవర్ణః। చాతుర్వర్ణ్యం జాయతే। చతుర్ద శమనవః సప్త ఋషయో జాయన్తే। ఏషా ప్రజాభవతి। సత్త్వ గుణాత్మకం విష్ణురూపం భవతి। రాజస గుణాత్మకం బ్రహ్మ స్వరూపం భవతి। తామస గుణాత్మకం రుద్ర స్వరూపం భవతి। ఉత్పత్తి స్థితి లయ కారణో భవతి। సూర్యాచంద్రమసౌ మన శ్చఋషశ్చ ప్రజతి। విరాట్పురుష స్సత్త్వ రజస్తమో గుణో జాయతే। పత్వాంశ సంభూతో వికనసః నిష్కల్మషః పాపరహితో జాయతే। తపస్సంపన్నో పరిశుద్ధాంతరాత్మా భవతి। అష్టా దశ సంస్కారో గర్భ శ్రేష్ఠతోభవతి। చతుర్విధ మోక్షాధికారో భవతి।

హిరణ్యగర్భోవాచ :- ఏషః సాక్షాత్పరమ పురుషః సృష్టి స్థిత్యంతకారణో భవతి. తవ పూజార్థం త్వయా సృష్టోభవతి. పుత్రమావో మదగ్రజో భవతి. త్వదంశ సంభూతో భవతి. విఖనస బ్రహ్మాప్రథమో భవతి. అహం సప్తమో భవాయ ఇతి.

శ్రీ భగవా నువాచ :- మయా నియుక్తః సృజనో భవతి. మత్సమారాధన కృద్భవతి. స్వయం భగవతా గర్భచక్రాంకన పరః, సావిత్రీ, అష్టాక్షర గ్రహీతా భవతి. యజుర్వేపి దానుసార వైఖానస సూత్ర రచనాధికారీ భవతి. సచ్ఛిద్రోర్ధ్వ పుండ్రధారీ భవతి. సుదర్శన పాంచజన్యో పాయసలాంఛనేన గర్భ చక్రధారయతో భవతి. సాక్షాత్ప్రథమ బ్రహ్మ స్వరూపో విఖనసోభవతి. సాక్షాచ్ఛ్రీమన్నారాయణ మనోద్భవో భవతి. అర్చావతారే మదర్భకోభవతి. తదర్చనాత్ అర్చకస్తు నాక్షిద్ధరి ర్భవేత్. ఏత త్సాక్షాచ్ఛ్రీమన్నారాయణ వాక్యోభవతి. య ఏవం వేద. ఏత త్సాక్షా ద్విఖనసోపనిషద్భవతి. య ఏవం వేద. ఇత్యుపనిషత్.

సహనావవతు. సహనౌ భునక్తు. స హవీర్యం కరవావహై.
తేజస్వినా వధీతమస్తు మా విద్విషావహై. ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః॥

శ్రీ లక్ష్మీ నారసింహాయ నమః

ఆనందానుభూతి

అగ్నిహోత్రం యోగానంద నరసింహాచార్యులు

ప్రపంచమంతయు ఆనందమయమే. "ఆనందో బ్రహ్మేతివ్యజానాత్. ఆనందా ధ్యేవఖల్విమాని భూతాని జాయన్తే. ఆనందేన జాతాని జీవన్తి. ఆనందం ప్రయన్త్యభి సంవిశన్తీతి." అని వేదవాక్యము. ఇది కుమారుడైన భృగువునకు తండ్రి యైన వరుణదేవుడు తపశ్శక్తి ద్వారా కలిగించిన అనుభూతి. అనగా ఆనందమే బ్రహ్మ పదార్థము. ఆనందము నుండియే సమస్త భూతములు జనించుచున్నవి. ఆనందము వలననే ఉత్పత్తి అయిన జీవజాలము బ్రతుకుచున్నది. ప్రళయ కాలము నందు ఆనందమునందే లయమగుచున్నవి అని అర్థము. గాన ఆనందమును మించిన మరో వస్తువు లేదని రూఢిగా తెలియుచున్నది. ఇట్టి ఆనందమును కనులార చూడ వలయునన్న దానికి స్వరూపము, రంగు, రుచి, వాసన మొదలగునవి ఏమియు లేనందున మన కగోచరము. అట్లైన దాని నెరుగుటెట్లన ! పాలు త్రాగు ఆవు

దూడను, స్తన్య పానముచేయు శిశువును చూచి వారనుభవింపుచున్న ఆనందమును మనము గ్రహించియు, గ్రామాంతరము నుండి వచ్చిన తల్లితండ్రులు తమ శిశువును కౌగలించుకొని అప్రయత్నముగ కనులవెంట వదలు ఆనంద బాష్పముల తిలకించియు, అట్లే తన కిచ్చవచ్చిన వస్తువును భుజించునపుడు ప్రతి వ్యక్తి పొందు నట్టి ఆనందముల అనుభూతిని గ్రహింపవలసినదే గాని, ఆనందమునకు కొలపాత్రలు వగైరాలు ఏమియు కానరావు. ఇదియే ఆనంద నిర్వచనము.

శ్రీమన్నారాయణుని లీలానుభూతి యందలి రహస్యమిదియే. ఎట్లన? చిన్న పిల్లలు యిసుకతో బొమ్మరిళ్ళు కట్టి అందు బొమ్మలకు పెండ్లిండ్లు వగైరాలు చేసి క్రీడలు సలిపి గృహోన్ముఖులు అగు సమయమున మరల వానిని చెడగొట్టి ఇండ్లు చేయుదురు. ఆ క్రీడా సమయమున వారెంతో ఆనందము ననుభవింతురు. అది వర్ణనాతీతము. అట్టి ఆనందమనుభవించిన ఆ పిచ్చుక గూడులను ఎందులకు చెరిపిరో మనమెరుంగము. ఊహాతీతము. ఆట్లే పరమాత్మ పదునాలుగు భువనములను, 84 లక్షల జీవ జాలమును తనలోనుంచి వెలుపల నిడి [సృజించి] వారు చేయు సుకృత దుష్కృతముల తిలకించుచు ఆనందము ననుభవించి మరల తనయందే కూర్మాంగ ములవలె (తాబేలు అవసరమైనపుడు నాలుగు కాళ్ళను, మెడను వెలుపలకు చాచి మరల లోపల దాచుకొనునట్లు) యిముడ్చుకొనును. ఇదియే ఆయన ఆనందమయ లీల. ఇట్టి సృష్టులయందు మనము ప్రస్తుతపు ఏడవ సృష్టియందున్నాము. మొదటి సృష్టియందలి సృష్టికర్త (బ్రహ్మ) మన మూలపురుషుడైన శ్రీ వికనస బ్రహ్మ యని గుర్తుంచుకొనుడు.

అయితే యిట్టి ఆనందము ఎచట అనుభూతి అయినది వివరించెదను. "జనని జన్మభూమిశ్చ స్వర్గాదపిగరీయసీ" అను నార్యోక్తి ప్రతి వ్యక్తికిని తెలియును. అనగా కన్న తల్లియు, తాను జన్మించిన ప్రదేశము (భూమి)ను స్వర్గమున కంటె గొప్పని అని భావము. స్వర్గమునందేవో సుఖములున్నవని చెప్పుకొనుచున్నాము కదా! అట్టి సుఖముల కంటె మించిన సుఖమును పొందునట్టి ప్రదేశములు రెండు. ఒకటి కన్న తల్లిగారి దగ్గరయుండి ఆమె ప్రేమపూర్వక పోషణయందు జీవించుట, రెండవది తాను జన్మించిన భూమియందు నివాసము. ఈ విషయము జన్మ స్థలమునందే నివసించియున్న వారికంటె గ్రామాంతర, దేశాంతర వాసులకు సులభముగా, విశదముగా తెలియును. గాన జన్మ భూమి సందర్శనమువలన స్వర్గ సుఖముల అనుభవముకంటె ఎక్కువ ఆనందము లభించుననుట రూఢియైన వాక్యము ఆనందమయ జీవనము జరుగును.

"యేషా మాసీ దాదివై ఖానసానాం। జన్మక్షేత్రం నైమిశారణ్య భూమిః।

అని పెద్దలనానుడి. ఆది వైష్ణవులైన శ్రీ వైఖానసులందరకు మొట్టమొదటి జన్మభూమి "నైమిశారణ్యము" అని రూఢిగా తెలియుచున్నది. అట్టి మన జన్మ భూమియందు "కలౌ వేంకట నాయకః" అనిస్మృతి. కలియుగమునందు ఆరాధ్య దైవమును, అర్చనా, దర్శనాదుల, చేతనే అఖండైశ్వర్య ఫలప్రదాతయు అగు శ్రీ వేంకటేశ్వరస్వామిని, ఆయన నర్చించుటకుగాను శ్రీమద్వికనోమునిని అర్చా రూపులుగా (శిలాబింబముల) ప్రతిష్ఠించిన సమయము ది. 29-5-1996 తేదీన క్రతు నిర్వహణకు, నైమిశారణ్య పుణ్యతపోభూమిని, ప్రతిష్ఠా కార్యక్రమమును తిలకించుటకు, అశేష వైఖానస సోదరులతో సుమారు రెండువేల కిలోమీటర్లు పయనించి వెళ్ళి అచటయుండి మన జన్మభూమి దర్శనము చేతను, దైవకార్య నిమగ్నత వలనను కలిగిన ఆనందమును అనుభవించుట తప్ప వాక్యములలో వర్ణింప నేరనైతిని. నైమిశం కేవలం జన్మభూమి మాత్రమే కాదు. "కృతేతు నైమిశాం క్షేత్రం త్రేతాయాం పుష్కరం తథా। ద్వాపరేతు కురుక్షేత్రం కలౌ గంగా ప్రకీర్తితా" అని పురాణ వచనము. అనగా కృతయుగమునందు నైమిశ క్షేత్రమును, త్రేతాయుగమునందు పుష్కర తీర్థమును, ద్వాపర యుగమునందు కురుక్షేత్రమును; కలియుగమునందు గంగానది తీర్థమును సేవించి తరింపవలసినదిగా పురాణములు శాసించినవి. కావుననే మన ఆదిపురుషుడు, సూత్ర కర్త, విష్ణు మానసపుత్రుడు, అర్చనా ప్రబోధకుడు అయిన శ్రీ మద్వికనోముని యిప్పటికి 197, 29, 49, 095 సం॥ల (క్రీ. శ. 1996 నాటికి) నూట తొంబది ఏడుకోట్ల, యిరువది తొమ్మిది లక్షల, నలుబది తొమ్మిదివేల తొంబది అయిదు సంవత్సరములకు పూర్వము అర్చా స్వరూపముతో భూలోకావతరణము చేయబోవు శ్రీమన్నారాయణుని అర్చించుటకు గాను తాను శిష్య సమేతముగా యీ నైమిశారణ్య మందుగల నిమిశ క్షేత్రమందు "గోమతీ" నదీ తీరమునకు అవతరణ మొనర్చెను. అది ప్రస్తుత సృష్టికి పూర్వము కృతయుగాదియందు శుక్లనామ సం॥ర శ్రావణ శుద్ధ పూర్ణిమా శ్రవణ నక్షత్రయుక్త సింహ లగ్నముతో కూడిన సోమవారము అయినది. అనగా కృతయుగారంభమైన రెండు సం॥ల నాలుగున్నర నెలల సమయము. శ్రీ వికనోమునీంద్రులు అచటనే సూత్ర రచన కావించి శిష్య ప్రబోధముచేసి, బదరికావనమునకు తానే గురువు తానే శిష్యుడునై అవతరించిన శ్రీమన్నారాయణుని (నర, నారాయణులు) స్వయముగా అర్చించియు తన శిష్యులచే పుణ్య స్థలములం గల విష్ణుదేవుని ఆరాధింపచేసియు

తిరిగి తాను వైకుంఠమునం గల ఆయన జన్మ భూమియైన విష్ణు హృదయముం జేరెను. I.

నైమిశం యిన్ని కారణముల చేత వాసి కెక్కినది. ఇది కర్మ భూమి కూడ. మహర్షులు అచట స్థిర నివాసము లేర్పరచుకుని సత్రయాగములతో పాటు మోక్ష ప్రదములైన హవిర్యజ్ఞ, సోమయజ్ఞములు, యింకను కామ్యములైన అశ్వమేధాదు లను ఆచరించిరి. మహర్షులచే హోమము చేయబడిన హోమకుండము యిప్పటికిని ఒకటి పురాతత్వశాఖవారిచే రక్షింపబడుచు నేటికి సురక్షితముగా యుండుట యిందు లకు తార్కాణము. ఇది అచటి వ్యాస గద్దెకు (వ్యాసమహర్షిచే పురాణ రచనము కావింపబడిన చోటు) ఉత్తరముగ కొద్ది దూరములో గలదు.

అసలు శ్రీమన్నారాయణుడు అర్చారూపము ధరింపవలసిన ఆవశ్యకత ఎట్టి దనిన "క్షిత్యామల్ప శరీరాణాం పతితానాం మనీషిణాం। చతుర్వర్గ ప్రదానాయ తతోఽర్చాతను మాశ్రితః" భూమి యందు అల్పాయుష్కులు, పతితులు, (ఏదైన పని చేయుదునని సంకల్పించి చేయలేనివాడు). అల్ప బుద్ధిగలవారు అయినటువంటి జీవులకు ధర్మార్థ కామ మోక్షములను, తన నారాధించి, అర్చించినంత మాత్రమననే దయతో నొసంగుట కొరకే శ్రీమన్నారాయణుడు అర్చా స్వరూపమును (విగ్రహ రూపమును) ధరింపవలసివచ్చినది. అందులకు అర్చకుని స్వరూపము ఎట్లు కావల యునో అట్టి ప్రథమ అర్చకుడైన శ్రీమద్విఖనోమునిని తన మనస్సు (హృదయము) నుండి ఉత్పన్నము గావించి తనకు అర్చన చేయించుకొనిరి.

ఆ విఖనసమునిచే సృజింపబడి శిష్యులుగా నిర్ణయించి సూత్రరచన చేసి వారికి ప్రబోధము గావించి వారిచే గ్రంథ రచనము చేయించిరి. వాడే వైఖానసులకు వంశ కర్తలై ప్రవర్తించిరి.

"శిష్యాహి భృగ్వత్రి మరీచిముఖ్యాః ఋశ్రూషయాయస్య సదాగమేషు ।
విశారదా వంశకరా బభూవుః తమద్యవందే విఖనోమునీంద్రం॥

విఖనసునిశిష్యులైన వారలే వైఖానసులకు వంశకర్తలైరి. అనగా గోత్రములకు ఆది పురుషులైరి

I. సంపూర్ణ చరిత్ర "శ్రీ వైఖానస సూత్ర వైశిష్ట్యము" అను గ్రంథమునందు పొందుపరచబడియున్నది.

ఆ శిష్యులలో ప్రముఖులైన నలుగురు శ్రీ విఖనసునిచే ఉపదేశింపబడిన ఒక కోటి ఏబది లక్షల శ్లోకములను, రాబోవు కాలమును అల్పబుద్ధి గల వారిని ఉద్దేశించి వారికి ధారణయందుండుటకు సూక్ష్మీకరించి నాలుగు లక్షల శ్లోకములుగా రచించి మన కొసగిరి. అట్లు సూక్ష్మీకరించిన విషయము నష్టమై పోయినదా ? అని సందేహ ముత్పన్నమగుచున్నది. మణులు మూగరాయిగా ఉత్పన్నమైనపుడు పెద్ద విగా యుండును. వానిని కోణములు వచ్చునట్లుగా తయారించినపుడే వాని యొక్క సహజమైన కాంతులు బయల్పడును. సూక్ష్మీకరింపబడిన పత్రాదులు ఎక్కువ ప్రకాశవంతమైనట్లే సూక్ష్మీకరింపబడిన శాస్త్రమున్ను ఇనుమడింపబడిన భావార్థము నొసంగుచున్నది.

విఖనసుని శిష్యుల వంశీయులైనట్టి ఆది వైష్ణవ వైఖానసులను పద్మ పురాణ మునం దిట్లు వివరించిరి. శ్లో॥ యేకంతలగ్న తులశీనశినా ఋమూలాః యేబాహుమూల పరి చిహ్నిత శంఖ చక్రాః। యేవాలలాట ఫలకేలస దూర్ధ్వపుండ్రాః । తే వైష్ణవా భువన మాశు పవిత్రయంతి॥

భా॥ ఎవరైతే గళమునందు తామరపూసల దండలు, తులసి మాలలు ధరించి యుందురో, ఎవరికి శ్రీమన్నారాయణుని చేత గర్భమునందే భుజములయందు శంఖ చక్రములు ధరింప చేయబడినవో (గర్భ చక్రాంకనం విష్ణు బలి సంస్కారమునందే చేయబడిన కారణమున పరిమాత్మ గర్భమునందే వీరికి చక్రాంకనం చేస్తూ యుంటారు) ఎవరు లలాటాది ప్రదేశములందు ద్వాదశ ఊర్ధ్వ పుండ్రములు ధరించి యుందురో అట్టి ఆది వైష్ణవ వైఖానసులు వారు నివశించు స్థలమును పవిత్రవంత ముగా చేయుదురు. అని పురాణ వాక్యము ఇట్టి వైఖానస మహాజనులతో, జన్మ స్థలమైన. పవిత్రవంతమైన, చక్రతీర్థ గోమతీనదీ యుక్తమైన, పురాణ ప్రసిద్ధమైన నైమిశారణ్యమునందు దైవకార్య నిమగ్నమైయుండి మైమరచి అనుభవించిన ఆనందము కంటె వేరొండు లేదు. కాని ఆ ఆనందమును మీకు వస్తు రూపములలో చూపలేక అక్షర రూపములో మాత్రమే చూపుచున్నందులకు క్షమింపవేడుచున్నాను. వైఖానసుడైన మనువు యిచటనే శతరూపా (అను) సతీసమేతుడై శ్రీ విఖనస బ్రహ్మ ఆదేశానుసారం సమష్టి సృష్టి ఆరంభించియున్నాడు.

కావున వైఖాననులమైన మనమందరము జన్మయందొక్కసారియైనను, నైమిశారణ్య పుణ్యభూమియందు కాలుమోపి ఆనందించి, తరింపవలసినదిగా నా ఆకాంక్ష. ఇందేవైన దోసగులు దొరలిన క్షమింతురని ఆశించుచున్నాను. ఇదియే నా ఆనందానుభూతి.

ఇతిశమ్

కలియుగ వైకుంఠం - నైమిశం

చక్రవర్తుల సుబ్బారావు
విజయవాడ

నైమిశారణ్యమున ఆలయ నిర్మాణాన్ని సంకల్పించిన ధీశాలి,
భాగవతోత్తముడు శ్రీశాస్త్ర పరిశోధనాపరమేశ్వరులు
పండిత పరాశరం వేంకటరామాచార్యులు

అది సుప్రభాత సమయం. సరిగా 4-28 నిమిషాలకు పచ్చని చెట్ల గుబురులలో నిర్భయంగా తిరిగే నెమళ్ళు నాట్య విన్యాసాలు చేస్తూ కేరింతలతో సందర్శకులకు స్వాగతం పలుకుతున్న సమయం. కోకిల కుహు కుహు రావాలు వినసొంపుగా వనమంతా ప్రతిధ్వనిస్తున్న వేళయది. గుంభనంగా, గంభీరంగా అందర్ని ఆహ్వానిస్తూ గోమతి నది ప్రశాంతంగా సాగిపోతున్న సమయమది. దూరంనుంచే చూపరులకు అచ్చెరువు కొలుపుతూ తన శిల్ప విన్యాసాన్ని చూడండంటూ మహోన్నతంగా నిలిచిన నారదానందాశ్రమ గోపురాలు అందరిని ఆకర్షిస్తున్న కాలమది. శ్రీమన్నారాయణుడు ద్వాపర యుగంలో అర్చావతార రూపుడై భూమిపై విహరిస్తూ నితో కాలుమోపిన చోటిది సమస్త వేదపురాణేతిహాసాలు ప్రభవించిన చోటది. సూత మహర్షి శౌనకాది మహర్షులందరకి ధర్మ సందేహ నివృత్తి చేసిన వనం.

ఋక మహర్షి తపోనిష్ఠా గరిష్ఠుడై ఆశ్రమము ఏర్పరచుకొన్న చోటు. శ్రీ లతా దేవి నివసించిన సుందర అరణ్యమది అదే నైమిశారణ్యం.

ఉత్తరభారతదేశంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నో నగరానికి సుమారు 110 కిలోమీటర్ల దూరంలో నైమిశారణ్యం విలసిల్లింది. కాన్పూరు నుండి సీతాపూర్‌కు పోవు రైలు మార్గంలో నైమిశారణ్యం రైల్వేస్టేషన్ ఉంది. లక్నో నుంచి సీతాపూర్‌కు సీతాపూర్ నుంచి నైమిశారణ్యానికి బస్సులో ప్రయాణించవచ్చు. సీతాపూర్ జిల్లా కేంద్రరాజధాని. నైమిశారణ్యం స్టేషనుకు ఒక అర ఫర్లాంగు దూరములో దేవపురి ధర్మసత్రం బహుసుందరంగా, సువిశాలంగా మంచి గదులతో యాత్రికులను ఆకర్షిస్తున్నది. ఇది మూడంతస్థుల మందిరంగా వుంది.

శ్రీ దోంగ్రే మహారాజ్ 1964లో నైమిశారణ్యంలో భాగవత సప్తాహం జరిపినపుడు విజయవాడ వాస్తవ్యులు, మహా వైయ్యాకరణి శ్రీమాన్ పరాశరం వేంకట రామాచార్యులుగారు పాల్గొనడం జరిగింది. నైమిశారణ్యం ముఖ్యంగా వైఖానస శాఖీయులైన వారికి చాల పరమ పవిత్రమైన ప్రదేశం. శ్రీ విఖనసాచార్యులవారు శ్రీమన్నారాయణ సమేతులై భూమిపై కాలుమోపిన ఆ ప్రదేశంలో ఆచార్యుల వారికి సంబంధించిన చిహ్నలేవీ కన్పించక పోవడం ఆయనకు మిక్కిలి వ్యధను కల్గించింది. వెంటనే వారికి వారే స్వయంగా మనసులో ఒక రూపకల్పన చేసికొని శ్రీ విఖనసాచార్యులవారి దేవాలయాన్ని, కలియుగ భగవానుడైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని నిర్మించాలని తలపోశారు. నాటి నుంచివారు ఎందరెందరినో కలుసుకున్నా తగిన ప్రోత్సాహం సంస్థీయులనుండి లభించలేదు. అయినా స్థిర చిత్తులైన వేంకటరామాచార్యులుగారు 1970లో రెండెకరముల స్థలమును నైమిశారణ్యములో కొన్నారు. కాని ఆ స్థలములో ఏ విధములైన నిర్మాణములు జరిపించుటకు పరిస్థితులు అనుకూలించలేదు. ఆచార్యుల వారు వారి కృషిని మానలేదు. శ్రీ దోంగ్రే మహారాజ్ వారి ప్రోత్సాహంతో శ్రీ నారదానంద ఆశ్రమం వారు మూడెకరాల భూమిని 1988లో శ్రీ వేంకటేశ్వర, శ్రీ విఖనసాచార్య స్వామివార్ల మందిర నిర్మాణాల నిమిత్తం వేంకటరామాచార్యుల గారికి దానంచేశారు. శ్రీ వెంకటరామాచార్యుల గారిలో ఉత్సాహం పురికలు వేసింది. ఈ దేవాలయ నిర్మాణ కార్యక్రమమంతా వైఖానసుల సహకారం వల్లనే జరగాలని భావించి శ్రీ వేదాంతం కేశవాచార్యులుగారి ద్వారా భూమి పూజచేసి శంఖుస్థాపన జరిపించారు.

వేంకటరామాచార్యులగారు ఆలయ నిర్మాణాది కార్యక్రమములు చేపట్టడానికి పర్యవేక్షించడానికి శ్రీ వైఖానస సమాజం విజయవాడ అను పేరుమీద ఒక సంస్థను రిజిష్టర్ చేశారు. ఆచార్యులవారు ఎన్నెన్నో కష్టనష్టాలనోర్చి కనిపించిన వైఖానసుని కల్లా నైమిశారణ్య ప్రాశస్త్యాన్ని ప్రణాళికను చెప్పి చూచినా సంఘీయుల నుండిసరైన ప్రోత్సాహం వారికి లభించలేదు. అహోరాత్రులు కష్టించి, దేశం నలు మూలలా తిరిగి వితరణశీలురకు నైమిశ ప్రాస్త్యాన్ని వివరించి వారిని మెప్పించి ధనసేకరణ ప్రారంభించారు.

ముఖ్యంగా పాండిత్య ప్రకర్షలతో ప్రముఖుల ఆనందపరచి, ఆశ్చర్య పరచి త్వరితగతిని పనిని పూర్తిచేయాలని సంకల్పించారు. కాని 1994 చివరికి శ్రీ వేంకటేశ్వరస్వామివారి విమానం మాత్రం పైకి లేచింది. 1995 ఫిబ్రవరిలో శ్రీమాన్ వేంకటరామాచార్యుల వారు ఆకస్మికంగా తనువు చాలించారు. ధీర మతులైన వారి కుమారులు శ్రీ పట్టాభి రామాచార్యులు తండ్రి ఆశయ సిద్ధికై నడుం కట్టి ఎన్నెన్నో వ్యయ ప్రయాసలను పడి ఎందరో మహానుభావులను కలిసి వారితో భూరివిలాలను యిప్పించి దేవాలయాలనిర్మాణ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగాకొనసాగించారు. శ్రీమాన్ పరాశరం వేంకటరామాచార్యులవారు సంకల్పించిన సత్సంకల్పం ఫలమయ్యే రోజు వచ్చింది. వారి కుమారులు శ్రీమాన్ పట్టాభిరామాచార్యులు, వేంకటరమణాచార్యులు, నారాయణాచార్యులు కృషిఫలంగా నైమిశారణ్యంలో శ్రీ బాలాజీ దేవాలయం రూపుదిద్దుకుంది.

ఆదొక విలక్షణ సన్నివేశం. ఉత్తర దేశంలో దాక్షిణాత్య శిల్ప సంపదతో అష్టాదశ పురాణ ప్రవచన పాఠశాల యందు దేవపురి ప్రాంగణంలో బాలాజీ దేవాలయం ఉదయ వేళల్లో ధగద్ధగాయమానంగా మెరుస్తోంది. శిఖర ప్రతిష్టా మహోత్సవానికి అన్ని హంగులు సమకూర్చుకుంటోంది. భక్తి సిద్ధాంతానికి పట్టు గొమ్మలా భాసించే ఉత్తర దేశంలో యజ్ఞ యాగాది కర్మ సిద్ధాన్తం వైఖానసాగమం ప్రకారం మున్ముందుకు పరుగులెత్తింది. వైఖనసాగమ సిద్ధాన్తరీత్యా శ్రీ భూ సమేత వేంకటేశ్వరస్వామి, శ్రీ విఖనసాచార్యుల వారి ప్రతిష్టలు, ధ్వజదండ ప్రతిష్ట, శిఖర ప్రతిష్టలు ఏర్పాటు చేయబడ్డాయి. దీనికి తోడుగా లోక కళ్యాణం కొరకు అష్టోత్తర శత (108) హోమ కుండములతో సుదర్శన పౌండరీక యజ్ఞాన్ని నిర్వహించాలని ఆగమపేత్తలు నిశ్చయించారు.

చకచకా ఆంధ్ర, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలోని వైఖానసాగమ పండితులను ఆహ్వానించారు. సుమారు రెండు వందలమంది ఋత్విక్కులు, పరిశీలకులు, పరిచారకులతో కార్యక్రమం రూపు దిద్దుకుంది. ప్రతిష్టా కార్యక్రమం త్రయాహ్నికంగా జరిగింది. ప్రతిష్టా కార్యక్రమానికి సంబంధించిన విగ్రహాదులన్నింటిని తిరుపతిలోని శిల్పాచార్యులచే చెక్కించటం జరిగింది. 43 అడుగుల ధ్వజ స్తంభం విజయవాడలో తన రూపు రేఖలను మార్చుకొని భగవత్సన్నిధిలో నిలబడటానికి సంసిద్ధమైంది. ఇలా ఏర్పాట్లన్నీ విజయవాడ కేంద్రంనుంచే సాగినాయి. 21-3-96నే చాలామంది ఆగమ పండితులు నైమిశారణ్యం చేరుకుని 108 హోమ కుండాల నిర్మాణాన్ని, ప్రతిష్టా హోమకుండాల నిర్మాణాన్ని చేశారు. శ్రీమాన్ అగ్నిహోత్రం వరదరాజ భట్టాచార్యులు ఎన్నెన్నో కష్ట నష్టాలను భరించి కుండాల నిర్మింపచేశారు.

ప్రతిష్టా కార్యక్రమాలకు కావలసిన అన్ని హంగులను, సమిధలను, సంభారాలను సమకూర్చారు. మిగిలిన ఋత్విక్కు పర్గమంతా 27 వ తేదీ ప్రాతఃకాలానికి నైమిశారణ్యం చేరుకుంది. ది 27-3-96 ఉదయం నైమిశారణ్యమంతా ఒక్కసారిగా వైఖానస జనారణ్యంలా మారిపోయింది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వైఖానస కులస్వాములందరు 'హిరణ్యశృంగం వరుణం ప్రపద్యే' యంటూ గోమతీ స్నానాలారంభించారు. శిఖలలో బద్ధ శిఖలతో ద్వాదశ ఊర్ధ్వ పుండ్రాలతో గళమున పద్మాక్ష తులసి మాలలతో కులస్వాములంతా భక్తి ప్రపత్తులతో ఆచార్య స్వామి వారిని స్మరిస్తూ స్వస్తి సూక్తాలతో బారులు తీరి నిలిచారు. దాక్షిణాత్య మంగళ వాద్యం నైమిశారణ్యంలో ఒక్కసారిగా మారు మ్రోగింది. నైమిశారణ్యమంతా సుస్వరమైన సంగీతంతో పులకించి పోయింది. దేవపురి నుండి స్వాములంతా బారు తీరి తిరువీధి ప్రదక్షిణం చేసుకుంటూ నూతనంగా నిర్మితమైన ఆలయ ప్రాంగణాన్ని చేరుకుంటున్నారు. స్థలదాత శ్రీశ్రీశ్రీ వివేకానంద సరస్వతి స్వామి ఆనందానికి అవధులు లేవు. వారు కూడ ఆచార్య స్వాములమందు నిలిచి నడిచారు. విశేషంగా చిత్రకూట క్షేత్ర ఉత్తరాహోబిల క్షేత్రాధీశులు శ్రీ 1008 సంకర్షణ రామానుజాచార్య, మార్కండేయాశ్రమ స్వామి శ్రీ 108 శ్రీరామ ప్రపన్నాచార్య స్వాములవార్లు మహదానందంతో దశ దిశలా మారు మ్రోగుతున్న దాక్షిణాత్య సంగీతాన్ని చెవులార వింటూ భక్తి పారవశ్యంతో ఆలయ ముఖ మండపంలోకి అడుగు పెట్టారు. సుగంధ ద్రవ్యాలు, యజ్ఞ సంభారాలు, మకర తోరణాలు, ఉత్సవ విగ్రహాలు, శుభ ద్రవ్యాలు, సువాసినులు ఋత్విక్ గణం అందరూ దేవాలయ ప్రాంగణానికి తరలివచ్చారు.

కృష్ణాజిల్లా రెడ్డిపాలెం వాస్తవ్యులు ఆగమ విద్యా పారంగత బిరుదాంకితులు శ్రీమాన్ అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులుగారి ఆచార్యత్వ పర్యవేక్షణలో ద్వారకా తిరుమల ఆగమ పాఠశాల ప్రాచార్యులు, శ్రీనివాసాచార్యుల వారి అంతేవాసి శ్రీమాన్ అగ్నిహోత్రం శ్రీనివాసచార్యులు ఉపాచార్యత్వమున వైదిక కలాప కార్యక్రమం ఆరంభింపబడింది. విశ్వక్సేనారాధన, పుణ్యాహం క్రతువులు చేయబడ్డాయి. శమీ గర్భ అశ్వత్థం నుండి (జమ్మిచెట్టులో పుట్టిన రావి చెట్టు కొమ్మ నుండి) అగ్నిని మథించి ఆ అగ్ని కణాన్ని ప్రజ్వలింపజేసి ప్రతిష్టా కార్యక్రమానికి అగ్ని ప్రతిష్టాపన చేశారు. సుదర్శన పౌండరీక యజ్ఞానికి వేరుగా పాంకుశం వాసుదేవాచార్యుల వారి బృందం అగ్ని మథనం చేసి అగ్ని ప్రతిష్టాపన కావించారు.

ఈ అగ్ని మథన కార్యక్రమం ముఖ్యంగా పీఠాధీశ్వరులందరిని ఎంత గానో అలరించింది, ఆశ్చర్యపరచింది. 27, 28, 29 తేదీలలో ఉదయ సాయం కాలాలలో సుదర్శన పౌండరీక యజ్ఞం ఆనందదాయకంగా నయనానందకరంగా సాగింది. 27, 28 తేదీలలో శిలా విగ్రహాలకు,ఉత్సవ మూర్తులకు వరుసగ ధాన్యాధి వాస, క్షీరాధివాస, జలాధివాస, శయ్యాధి వాసములు జరిగినవి.

ది 29-5-96 అనగా స్వస్తిశ్రీ చాంద్రమాన ధాతృనాను సంవత్సర జ్యేష్ఠ శుద్ధ ఏకాదశికి సరిగా ఉత్తరదేశ సంకల్పం ప్రకారం స్వస్తిశ్రీ బ్హార్ స్పత్యమాన విరోధి కృన్నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి ఉదయం 8 గంటల 17 నిలకు సుముహూర్త కాలం సమీపిస్తున్న తరుణంలో ఆలయంలో రత్నన్యాసం మంత్ర పూతంగా యంత్ర స్థాపనయుతంగా జరుగుతోంది. అప్పటివరకు 122°ల ఎం వేడిమియున్న కాలం ఒక్కసారిగా మేఘావృతమై ప్రకృతి పులకించి చల్ల గాలులు వీయసాగెను. శయ్యాధివాసం నుండి శ్రీస్వామి వారినిలేపి గర్భగుడిలో పీఠం మీద అలా స్వామిని నిలిపారో లేదో ఆకాశంనుండి ఒక్కసారిగా చిరుజల్లులు చిమ్మినాయి.

నిజంగా అందరికి యీ సన్నివేశం ఆనందాన్ని ఆశ్చర్యాన్ని కల్గించింది దేవతలు, ఋషులు, మహాత్ములు యీ ప్రతిష్టా కార్యక్రమమును దివినుండి తిలకిం పులకించి, ఆనంద పరవశులై వానజల్లులు కురిపించి ఆశీర్వదించిన సన్నివేశమం అది వర్ణనాతీతము. అందరికీ ఆనంద బాష్పాలు చకచకా రాలాయి యంత్ర ప్రతి ష్ఠ పూర్తయింది. సుదర్శన పౌండరీక యజ్ఞం ముగింపు దశలో పూర్ణాహుతి అత్యం రమణీయంగా నిర్వహింపబడుతోంది. హోమ ధూమం సుగంధాలను వెదజల్లుతోం

వైశ్వానర స్వామి ప్రతి యజ్ఞకుండం నుండి భక్తులందరిని ఆశీర్వదిస్తున్నట్లు, 108 జ్వాలలు ఒక్కమ్మడిగ కండ్లకు మిరుమిట్లు గొలిపాయి. స్వామివారికి ప్రధానాచార్యుడు మిగిలినవారికి ఉపాచార్యులు మనసార భక్తి ప్రపత్తులతో వైఖానసాగ సంప్రదాయ రీత్యా కళావాహనం జరుపుచున్నారు. అప్పటికి మధ్యాహ్నం 12 గం॥లు కావస్తోంది. అంతవరకు తన ప్రతాపాన్ని ప్రజల మీదకు చూపిస్తున్న సూర్య భగవానుడు కొద్దికాలం సద్దుమణిగి శ్రీ వేంకటేశునికి భయపడి మేఘమాలికల మధ్య దాక్కున్నాడు. వేడిగాలులు చల్లగాలులుగా క్షణంలో మారిపోయినాయి. స్వామివారు సర్వాలంకార సంభరితులై సర్వాభరణ భూషితులై భక్తజన సందోహానికి దర్శనమిచ్చే తరుణం క్షణంలో వచ్చిపడింది. అదే సమయంలో ఆకాశం నుంచి దేవతలు పుష్ప వర్షం కురిపించారా అన్నట్లు చిరుజల్లులు ఒక్కసారిగా కురిశాయి. భక్తజన సందోహ హృదయాలు ఆనందంతో పొంగి పొరలినాయి.

గోవింద నామస్మరణం ఆకాశాన్నంటింది. పీఠాధిపతుల హృదయాలు ఆనంద పారవశ్యంతో భక్తి సంభరితమైనాయి. శ్రీ స్వామివారికి మహర్నివేదనం, హారతిచ్చారు. ఉభయ దాతలుగా వచ్చిన వారందరిని వైఖానస సమాజం కార్యదర్శి శ్రీమాన్ అగ్నిహోత్రం నరసింహాచార్యులుగారు, అధ్యక్షులు శ్రీమాన్ అగ్నిహోత్రం రంగాచార్యులుగారు, కోశాధికారి శ్రీమాన్ పరాశరం పట్టాభి రామాచార్యులుగారు ఉచిత రీతిని స్వామివారి శేష వస్త్రాల్ని సమర్పించి సమ్మానించారు. దాతల ఆనందానికి అవధులు లేవన్పించింది. నైమిశారణ్యానికి ఎన్నో వేల మైళ్ళ దూరంలో వున్న తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామి సాక్షాత్తు నైమిశారణ్యంలో నిలిచి కన్నులపండుగగ భక్తులకు దర్శనమివ్వడమే వారానందానికి ప్రధాన కారణం. వైఖానస సమాజం పాలకవర్గ సభ్యులైన శ్రీమాన్ దీవి కోదండరామాచార్యులు గారు, శ్రీమాన్ వేదాంతం రామకృష్ణమాచార్యులగారి పర్యవేక్షణలో ఉత్తరదేశ వాసులకు, ఆచార్యులకు ఘనంగా తదియారాధన జరిగింది. శ్రీమాన్ కోదండ రామాచార్యులవారు అందరికి మామిడిపండ్లను కానుకగా యిచ్చారు.

మువ్వురు పీఠాధిపతులను ముచ్చటగా వైఖానస సమాజం యథాశక్తి సంభావించింది. శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ఆ రోజు సాయంత్రం వందమంది దంపతులు శాంతి కల్యాణం చేసి స్వామివారిని కనులారా దర్శించి సేవించుకొన్నారు. శాంతి కళ్యాణంలోను చిరుజల్లులు భక్తుల్ని ముంచెత్తినాయి. అత్యద్భుతంగా ఎండ మాడ్చేస్తూన్న 125° లను మించివున్నా, గోమతీనదీ స్నానం

అక్కడి గొట్టపు బావులలోని చల్లని నీరు అందరికీ పూరట కల్గించాయి. శాంతి కల్యాణానంతరం యధాశక్తి ఋత్విక్ స్వాములను వైఖానస సమాజంవారు సమ్మానించారు.

దేశం కాని దేశంలో, భాషకాని భాషతో నిప్పులు చెరిగే ఎండల్లో ఉత్తర దేశంలో దాక్షిణాత్య సంప్రదాయంతో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రతిష్టా మహోత్సవం కన్నుల పండుగలా జరిపించడానికి సహకరించిన ఎందరో మహానుభావులు వారందరికీ వందనాలు. ఎవరి నోట విన్నా ఒక్కటే మాట అదే నైమిశారణ్యం - కలియుగ వైకుంఠం.

ప్రతి భారతీయుడు విశేషించి ప్రతి వైఖానసుడు జీవితంలో ఒక్కసారైనా నైమిశారణ్యంను దర్శించి పులకించి తరించాలి. అప్పుడే మన వైఖానస జన్మం ధన్యమవుతుంది. జీవితం ధన్యాతి ధన్యమవుతుంది.

దేవాలయములు స్వరూపములు

"ఆగమిక ప్రవర" శ్రీమాన్ అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు
రెడ్డిపాలెం.

సహజముగా ఏ గ్రామము నందైనను ప్రవేశించు సమయమున దూరము నుండియే ఆకర్షించునవి రెండు. ప్రతి గ్రామమున యుండుట మనము చూచుచునే యున్నాము. అవి ఒకటి దేవాలయము, రెండవది కమలాలయము (తామరకొలను). శాస్త్రకర్తలైన మహర్షులు ఈ రెంటినిట్లు సామ్యపరచినారు.

శ్లో॥ జలం విమాన ధ్రువబేర కుండం
కూర్చంతునాళం కుసుమంతు కౌతుకం।
బల్యుత్సవ స్నాపన పత్రకాణి
దేవాలయోఽయం కమలా లయస్యాత్॥

విశేషణమాంతి పర్యంతే దేవాః అస్మిన్నితి విమానః, మాహానేవ ర్తనేచ, అనగా దీనియందు దేవతలు విశేషముగా నుందురు అని అర్థము. ముందుగా దూరము నకు కనుపించునది దేవాలయమనందు విమానము. కొలను యందు నీరు, దేవా

లయము నందు దేవతలుండుట సహజమేగదా ! కొలను యందు దేవతలెట్లు యుండిరి అను సందేహము కలుగవచ్చును. లక్ష్మీనివాసము, లక్ష్మీ నామము కూడ పద్మాలయా అని కదా ! లక్ష్మీ ఎచట నివసించునో అచట హరి నివాసమే యగును. గాన విమాన శబ్దము రెంటికి సిద్ధమే యగును. కమలములకు ఆధారము స్థిరముగా యుండునది నేలలోని దుంప. దేవాలయమందు స్థిరముగా యుండునది ధ్రువబేరము (శిలావిగ్రహము). దుంప నుంచి పుష్పమునకు ఆధార భూతమైనది నాళము. అనగా పుష్పమునకు క్రింద నుండు కాడ. దేవాలయంలో ధ్రువబేర పాదములనుండి కౌతుక బేరమును తాకుచూ వుండు కూర్చు నాళరూపమైనది. ప్రాతః కాలార్చన యందు 30 లేక 32 దర్భలచే తయారు చేయబడిన కూర్చను సమంత్రకముగా కౌతుక బేరాగ్రముగా నుంచవలయును. తిరిగి అస్తవేళార్చనమందు అదే కూర్చను ధ్రువబేరాగ్రముగా నుంచవలయును. దీనివలన తీగలయందు విద్యుత్ప్రవాహము ప్రసరించినట్లు కళలు ఒక బేరమునుండి అగ్రముగల బేరమును చేరును దీనికి సంబంధం కూర్చమనిపేరు. తామరలయందు అతి ముఖ్యముగా మనముపయోగించు నట్టిదియు ప్రజల నాకర్షించు నదియు పుష్పము. దేవాలయమునందు కౌతుక మూర్తి విగ్రహము పుష్పము వంటిది. ఇంక ఉత్సవ బేరము. స్నపన బేరము, బలి బేరము (బేరము అనగా విగ్రహమునకు పారిభాషిక పదము) అనునవి తామర ఆకులవంటివి. కమలాలయము నందలి నీరుచే దూరము నుంచి ఆకర్షింపబడినవాడు కమల పత్రపుష్పాదుల దర్శించి వాటి సౌరభముచే ఆహ్లాదపడినట్లుగా విమానదర్శనముచే దేవాలయపు ఉనికిని గుర్తించి ఆలయమును సమీపించినవాడు గర్భాలయప్రవేశము చేసి దైవ దర్శనం చేసుకుని ఆనందము ననుభవించును. ఇదియే మహర్షుల సామ్యము నందలి అంతరార్థము.

ఇక దేవుని స్వరూపమే ఆలయముగా నిర్ణయము కలదు అచ్చట్లన,

శ్లో॥ దేహో దేవాలయః ప్రోక్తో జీవో దేవస్సనాతనః

త్యజేదజ్ఞాన నిర్మాల్యం సోహం భావేన పూజయేత్" అనెడి సూక్తి ననుసరించి దేహము దేవాలయముగాను, దేహమందలి జీవుడే పురాతన పురుషుడగు పరబ్రహ్మ స్వరూపుడైన దేవుడు గాను తలంచుచు అట్టిదేవుడు పూజారంభమునందు (నిర్మాల్యం) పాత పుష్పముల రూపమైన అజ్ఞానమును తొలగించుకొని సోహం అనగా బ్రహ్మ నిష్ఠయనెడి కొత్త పుష్పములచే పూజించి బ్రహ్మత్వైక్యాను భవమును పొంది పునరావృత్తి రహితమైన శాశ్వత శ్రీవైకుంఠ లోకమును పొందవలయునని యే బ్రహ్మవేత్తల ఆశయము.

సోహం భావేన అనగా సః అహం ఆ పరమాత్మయే నేను అనే భావన కలిగి పూజింపవలయునని భావము. ఈ విషయమునే విష్ణ్వారాధకులు "నాఽ విష్ణుః విష్ణు మర్చయేత్" అనియు, శివారాధకులు "నాఽరుద్రో రుద్రమర్చయేత్" అనియు నిర్వచించిరి. విష్ణువు కానివాడు విష్ణు పూజను, రుద్రుడు కానివాడు రుద్ర పూజను చేయరాదని అర్థము. శాస్త్రములలో నున్నప్రకారం విష్ణునర్చించువాడు ముందుగా తాను విష్ణువుగాను, శివునర్చించువాడు ముందుగా తాను శివుడుగాను భావన గలిగి తద్రూప ధ్యానార్చనాదుల చేయవలయునని చెప్పిరి. మహాన్యాసము, మిగిలిన అన్ని న్యాస కర్మలను "యథాదేహే తథా బేరే న్యాస కర్మ సమాచరేత్" అని చెప్పి నందున దేహంగన్యాసము నిర్వర్తించి తానువిష్ణు రుద్రులతో సమానమైన వాడై అర్చ నార్హుడగు చున్నాడు. న్యాస కర్మ లాచరింపని వానికి అర్చనార్హత లేదని ధ్రువపడి నదిగాన న్యాసానంతరమే ప్రతి ఒక్కరు సః + అహం = సోహం భావముతో పూజింపవలయును.

ఈ కారణముననే దేవాలయ నిర్మాణ క్రమమునుంచి ప్రతిష్ఠాంతము విధి నిషేధముల నిర్వచించిన మరీచ్యాది మహర్షులు, శిల్ప శాస్త్రకారులు కూడ దేవాలయ నిర్మాణము తలపెట్టిన యజమాని యొక్క శరీర కొలతల ననుసరించియే దేవాలయ, విగ్రహముల కొలతలు నిర్ణయించవలసినదిగా శాస్త్రీదేశముల నిచ్చిరి. యజమాని హస్త ప్రమాణము ననుసరించి దేవాలయం పొడవు వెడల్పులు, ఎత్తు, వాని నిర్మాణ క్రమమును, విగ్రహములను యజమాని యొక్క అంగుళ ప్రమాణములతోను నిర్ణ యించిరి. ఉదా : 'విగ్రహం ధ్రువబేరం యజమాన సమం, తదష్టాంశం కృత్వా ఏక, ద్వి, త్రి, చతురంశాధికం, నేత్రాస్య బాహు స్తనాస్త మిత్యేవం నవధా భవతి. ఏతే ష్విష్ట మానం వినిశ్చిత్య పాదాద్యుష్ణీషా న్తం ధ్రువబేరం కారయేత్' అనియు 'మానాం గుళం మాత్రాంగుళం దేహలబ్ధాంగుళం' అనియు మరీచి మహర్షి ప్రమాణములు చెప్పియున్నారు.

ప్రతి వ్యక్తియు వారి వారి జేనలతో వారి వారి శరీరమును కొలుచుకొన్నచో ఎనిమిది జేనలు మాత్రమే యుండును. ఈ పరిమాణమును ఆధారముగా గొని శిల్పులు యీ ఎనిమిది జేనలను శిల్ప ప్రమాణములో దేవాలయము కొలతలకు తెచ్చి గొప్ప దేవాలయముగా పొడిగించి కట్టుదురు.

ఇక దేవాలయము నిలబడిన దేవుడుగా నిర్ణయించి కట్టుదురు. ఎట్లన నిలబడి నప్పుడు పాదములు నేలనాని యుండును. పాదముపైన చీలమండకుపైన మరల ఒక పల్లపు ప్రదేశము తరువాత మోకాలు మీదుగా పిరుదుల వరకు ఎత్తు పల్లములు లేక క్రమ ప్రదేశము పిరుదులకు పైన మొలకు నూలు మొలత్రాడు. ఈ భాగములు దేవాలయ విషయమందునేలపై అనునట్టి ప్రదేశమును పాదమందురు. దీనిపై గల ఎత్తు పల్లముల ప్రదేశములను త్రిపీఠములందురు. దానిపై గల దానిని స్తంభ పంక్తి యందురు. దేవాలయమునకు నిర్ణయించిన కొలతలు సమచతుర గణిత రూపములో (యిచట)యుండును. అందుపై గల మొలనూలులో చిరుగంటలు, గజ్జలు, మొవ్వలు వుండునట్లు యిచట చిలుకలుగాని గువ్వలుగాని ద్వారముపై భాగమున బాగుగా చుట్టును వేయుదురు. ఇచటకు అర్థశరీరము అయినది. వీట్లకు శిల్పశాస్త్రనామములు అధిష్ఠానము, పాదబంధము, పద్మబంధము, పుష్పబంధము, శ్రీ ప్రియాంబుజము, ప్రతిబంధము, ప్రతిక్రమము, కపోతబంధము, శ్రీబంధము అను పేరులతో వ్యవహరించిరి. పైఅర్థభాగము నందు గల భాగములలో కర్ణ కూటములు, ప్రస్తరములు, అనునవి శరీరమునందు కటిప్రదేశము మొదలు భుజముల వరకును గల ప్రదేశము. దానిపై గ్రీవా అనునది శరీరము నందు కంఠముగను, దానిపై గల విమానమును శిరస్సుగను, దానియందు ఎదురుగా నుండు స్థానమును నాసికగను పై శిఖరమును కిరీట భాగముగను నిర్ణయించి నిర్మాణమును గావించిరి. గాన నిలబడిన దేవుని స్వరూపమే దేవాలయ స్వరూపము.

(అట్లే దేవాలయ ప్రాంగణము మొత్తమును వెల్లకిలగా పరుండిన దేవునిగా నిర్ణయించిరి). అదెట్లన వెల్లకిలగా పరుండునపుడు పాదములు రెండును ఆకాశమును జూచుచు యెత్తుగా నిలబడి యుండును. అట్టి పాదములే ఎత్తైన గోపురముగా కట్టి చూపిరి. "పాదం గోపురముచ్యతే".[1] గోపుర శిఖరములే కలశములు అని అందురు. పాదముల యందలి ప్రేక్ష్యగా భావింపవలయును. పాదరూపమైన గోపురము దాటి లోపలకు ప్రవేశించగనే అచట బలిపీఠముండును. దీని దగ్గర మనలో గల దశ దుర్గుణములను అనగా కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సర,

దంభ, దర్ప, ఈర్ష్య, అసూయ అను పదింటిని బలియీయవలయును. అనగా త్యజింప వలయునని భావము. దానిని దాటగనే జీవధ్వజము కానవచ్చును. దీనిని ప్రజాపతి (PENIS)గా పోల్చిరి. ఆరోగ్యవంతుడైన యౌవనుడు వెల్లకిల పరుండినపుడు లింగోత్థాపనము (ERECTION) కలిగినప్పుడు నాసికతో సమాన మైన ఎత్తులో యుండును. గానధ్వజమును శిఖరమునకు సమానముగా యుండునట్లు ఏర్పరచిరి. ఈ స్థానమును ధ్వజముగా భావించుట కొందరకు ఏహ్యముగా తలంపు కలుగవచ్చును. సమష్టి సృష్టియందు సర్వ ప్రాణికోటికిని ప్రజాపతి అను యీ అవయవము ద్వారానే (ఉత్పన్న) జనన కారణమున దానికి ప్రజాపతి అని నామకరణము చేసి పవిత్రముగానే భావించిరి. కొంచము ముందుకు సాగిన నాభిస్థానము కలదు. ఇది శివాలయము లందు నంది స్థానము. విష్ణ్వాలయములందు గరుడ లేక హనుమదాలయము పుండును. తరువాత మంటపము. ఇది మెడ నుండి మొల నూలు వరకు గల ప్రదేశము. తరువాత అంతరాలయము. ఇది మొడ ప్రదేశము. తరువాత గర్భాలయము. ఇది శిరస్సు. ఇందలి వివరము శిరస్సుకుపై భాగమునకు మాడు (పుర్రె) అని పేరు. ఇది గుడివెనుక గోడ. గుడి మధ్య ప్రదేశము మనుజుని యందలి ఆజ్ఞా చక్రస్థానము. అదేస్థానమందు భగవద్బింబము విగ్రహము లేక లింగము యుండును. గడ్డము చివరకు ముఖాంతము గర్భాలయాంతము. తరువాత మంటపగర్భాలయ మధ్యప్రదేశము అంతరాలయము. గర్భాలయములో 3/4 (నాల్గింట మూడు వంతులు మాత్రమే) యుండును. అదియే మొఖ భాగము. ముఖ భాగమున కన్న చిన్నదిగా యుండును. ఎంతటి వ్యక్తికైనను ముఖము కేశాంతము నుంచి గడ్డము వరకు పుండు పరిమాణమున కంటె రెట్టింపు భుజముల మధ్య కొలత యుండును. అందువలన గర్భాలయమున కంటె మంటపం రెట్టింపు యుండును. ఇక చేతులు పేరుగా యున్నట్లుగనే గుడిప్రాకారము కొంచెము దూరములో సమానమైన విశాలములో యుండును. అనగా దక్షిణోత్తరముల భాగాలు సమానంగా యుండవలయును. హెచ్చుతగ్గులున్న చేతులు కుంటివైనట్లుగా భావింపబడును. ఇవియే శరీరదేవాలయ రహస్యార్థములు (దీని నెరింగిన మానవుడు దేవాలయములో నెట్లుభగవదారాధన చేయుదురో అట్లే మన శరీరమునందు గల

పరమాత్మను సహస్రారముసందు సదా సేవించుచు సమాధి నిష్ఠ నుండి మోక్షము నకు ప్రయత్నం చేయవలసి యున్నది. ఇది మహర్షుల, సిద్ధుల ఆశయమైయున్నది.

1) శిఖరం శీర్షమిత్యాహుః గర్భగేహం గళం తథా ।
మంటపం కుక్షిరిత్యాహుః ప్రాకారం జాను జంఘయోః ।
గోపురం పాద మిత్యాహుః ధ్వజో జీవస్య ఉచ్యతే ॥

2) సంచాల కానాం పరిపాలకానాం
జితేంద్రియాణాం తపోధనానాం
దేశస్య రాష్ట్రస్య కులస్య రాజ్ఞాం
కరోతు శాంతిం భగవాన్ రమేశః

ఇతి శమ్

వివాహము

మండపాక వాస్తవ్యులు డాక్టర్ శ్రీమాన్ పెద్దింటి కేశవస్వామిగారి ద్వితీయ పుత్రుడు. చి॥ పి. వి. సత్యనారాయణాచార్యులు M.A.కు వీరవరం వాస్తవ్యులు శ్రీమాన్ పెదపూడి కోదండ రామాచార్యులుగారి ద్వితీయ పుత్రిక చి॥ సౌ॥ శేష సాయి హరితను యిచ్చి ది 2-6-96 తేదీన వివాహము జరిగినది. ఈ సందర్భ ములో "శ్రీ వైఖానస పత్రిక" శ్రీ వికసన తాంబూలం రు. 25 లు. సమర్పించి నారు. నూతన వధూవరులకు శుభాశీస్సులు.

శ్రీ వైఖానస పత్రికకు సంబంధించిన చందాలుగాని, ఉత్తర ప్రత్యుత్త రములు గాని, వ్యాసములుగాని శ్రీ వైఖానస పత్రిక ఆఫీసు, విజయవాడకు చేయ వలసిందిగా కోరుచున్నాను.

D.V. CHARY
Secretary
SVDSV Sabha

మధురానుభూతి

ఇది మరువలేని మధురానుభూతి !
మధురమైనదీ మనోహర ప్రకృతి !!

నైమిశారణ్య యాత్రానుభవ విశేషం
విమల వైఖానసుల ఎదలలో సంతోషం
వేంకటేశ్వరస్వామి ప్రతిష్ఠామహోత్సవం
వెలలేని వేదమంత్రాల శ్రవణోత్సవం !

వేంకట రామాచార్య కృషితరంగం
వైఖానస సోదరుల అంతరంగం
పట్టాభి ప్రభృతుల సారధ్యరంగం
ఎట్టకేలకు ఆదిక్షేత్ర శుభారంభం !

నాటి ఆశ్రమాల అవశేషాలు
నేటి పవిత్రజలాల తీర్థాలు
ప్రకృతి రమణీయాలంకారాలు
సుకృతం ! ఈ ప్రతిష్ఠా కార్యక్రమాలు !

ఎందరో మహామహుల చేయూత
సుందరమైన ఈ ఆలయ నిర్మాణత
వేంకటరామాచార్య ఆశయక్రాంతి
అఖిల వైఖానసులకందించు శాంతి !

ప్రతి ఒక్కరు దర్శించాలీ క్షేత్రం
పవిత్ర జలాలతో కావాలి పునీతం
స్మరించాలి ! విఖనసాచార్య ఆగమభారతి !
ఆది పురుషుని కందించాలి దివ్యహారతి !!

డీవి రంగాచార్యులు (స్వర్ణ)

అర్చకుల తక్షణ కర్తవ్యం

D. V. CHARY, Tirupathi

19-3-1996 వ తేది ఒక మరపురానిరోజు. ఆ రోజుననే సుప్రీంకోర్టులో అర్చకుల కేసుపై తీర్పు చెప్పబడినది. అనువంశికముగా వచ్చుచున్న అర్చక మిరాసీలు రద్దుకాబడినవి. అర్చకులకు వున్న హక్కులు ప్రతిఫలములు, ఆదాయ ములు రద్దుకాబడినవి. వేలాదిమంది కుటుంబములవారు అయోమయ పరిస్థితిలోను, భయాందోళనలతోను వున్నారు. యికముందు ఏమి జరుగనున్నదీ తెలియుటలేదు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు రెండు కమిటీలను వేసి అర్చకుల జీతభత్యాలు, వారి సంక్షేమ కార్యక్రమాలపై స్కీములు తయారు చేసి కోర్టు వారికి పంపవలసియున్నది.

అర్చకులెవరైనను ఈ కమిటీలకు వారి సలహాలను పంపవచ్చును. ఈ సదవకాశమును ఉపయోగించుకొనక అశ్రద్ధ వహించరాదు. ప్రస్తుతము అర్చకుల శ్రేయస్సు కొఱకు కొన్ని సంఘములు తీవ్ర కృషి చేయుచున్నవి. అవి

1) ఆంధ్రప్రదేశ్ అర్చక కాంగ్రెసు, తెనాలి

2) అర్చక సేవా సమితి, తెనాలి

3) ధర్మరక్షణ సమితి, హైదరాబాదు

వీరుకాక విడివిడిగా తిరుపతి, తిరుచానూరు, శ్రీకాళహస్తి వగైరా దేవాలయ ముల అర్చకులు కొంత కృషిచేయుచున్నారు. తిరుపతి అర్చకులు ఏదో సాధిస్తారని మిగతావాళ్ళు ఎదురుచూడడం, చేతులు ముడుచుకుని కూర్చోవటం మంచిదికాదు. వారి సమస్య వేఱు. యితరుల సమస్యలు వేఱు. గనుక వారిపై బాధ్యత వుంచక, ప్రయత్నము చేయవలసియున్నది.

అర్చకులందఱూ పై మూడు సంఘాలవారికి సహకరించి వారికి పూర్తి మద్దతు నివ్వవలసియున్నది. ఈ మూడు సంఘాలవారు పరస్పరము చర్చించుకుని ఒక ప్రణాళికను ప్రభుత్వము వారికి యిచ్చిన బాగుండును. ముఖ్యముగా అర్చక

కాంగ్రెసు, అర్చక సేవా సమితి వారిద్దఱూ కలసి పనిచేసినచో చక్కని మార్గమును చూపగలరనే విశ్వాసము వున్నది. వేలాది కుటుంబాల యొక్క సమస్య యిది. ఈ తరుణము మించిపోయినచో అవకాశము చేయి జారినట్లే.

"కలౌ సంఘే శక్తిః" అన్న ఆర్యోక్తి మరువరాదు. ప్రభుత్వము వారితో సంప్రతింపులకు అర్చకులూ, వారి వారి చిన్న చిన్న సంఘములు, రాష్ట్రస్థాయిలో నున్న సంఘములు కలసి ఒకే పేదికపై కృషి చేయవలసిందిగా మనవి చేయుచున్నాను.

ఈ సమిష్టి కృషికి కలసిరాని అర్చకులనుగాని, సంఘాలవారిని గాని భావి తరాలవారు తప్పుపట్టవచ్చును. సమర్థులైన వారెందరో అర్చక సంఘాలను నిర్వహించుచున్నారు. వారిలో ఏవైనా భేద భావములున్నచో వాటిని విస్మరించి ప్రస్తుత సమస్య పరిష్కారమునకు అందరూ కలసి పనిచేయుట వారి వారి ధర్మముగా భావించవలయునని మనవి చేయుచున్నాను.

వర్షఋతుచర్య

డాక్టర్ దీవి కోదండరామాచార్యులు,
అసిస్టెంట్ ప్రొఫెసర్
ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల,
విజయవాడ

శ్రావణ, భాద్రపద మాసములు వర్షఋతువు. ఈ ఋతువునందు వాయువు పశ్చిమ దిశనుండి వీచును, పగిలిన ఇంద్రనీలమణివలె నల్లనైన మేఘసమూహముల చేత ఆకాశము వ్యాప్తమై యుండును. వర్షపునీటిచే నదులు, తటాకములు, నూతులు నిండి, భూమి అంతయు తడిసి చెమ్మతో కూడియుండును. ప్రకృతి, ఇంద్రగోప పురుగులు, ఇంద్రధనుస్సు, మెరుపుల యొక్క కాంతితో ప్రకాశించుచు మేఘములు, నెమళ్ళు, కప్పలచే చేయబడిన శబ్దములచే ఒప్పుచుండును.

ఈ వర్షఋతువులో గ్రీష్మ తాపముచే తపింపబడిన నేల వర్షపు నీటిచే తడవగనే భూమినుండి పచ్చ లవిరి, క్రొత్తనీటి యొక్క ప్రభావము, సూర్యుని వేడి

మందగించుట మొదలగు కారణములచే జఠరాగ్ని మందగించి భుజించిన ఆహారము అమ్లనిపాకము (పులిసినట్లు అగుట) చెందుటచే మూడు దోషములు వికృతిచెందును. మరియు ఈగలు, దోమలు మొదలు క్రిమి, కీటకాదుల సంఖ్య ఈ ఋతువులో మిక్కిలి వృద్ధిచెంది, వ్యాధికారక క్రిములచే ఆహారాదులను కలుషితము చేయు అవకాశము ఎక్కువగా ఉన్నందున ఈ వర్షఋతువునందు తగిన నియమములు పాటించుకున్న శీఘ్రమే ఆరోగ్యము చెడును.

వర్షఋతువు నందు ఆచరించదగినవి : వికృతి చెందిన దోషములను సమస్థితికి తెచ్చుటకు విరేచనాది శోధన కర్మలచే శరీరమును శుద్ధి చేసుకొనవలెను. ప్రధానముగ ఈ ఋతువునందు ఎక్కడెక్కడి మలినములు, సాలెగూళ్ళు మొదలగు విషలక్షణములు గల పదార్థాలు వర్షపునీటిచే నదులు, తటాకములలోనికి చేరుట, ప్రవాహపు వేగముచే కొట్టుకురాబడిన బురద మట్టిచే నీరంతయు మిక్కిలి కలకబారి కలుషితమై యుండును. కనుక వర్షఋతువునందు తప్పక ప్రతివారు నీటిని కాచినదబోసుకుని త్రాగవలెను. తేలికగా జీర్ణమగుటకు పాతబియ్యము, గోధుమలు, యవలు ఉపయోగించవలెను. వేడివేడిగానున్న పదార్థములను తినుచుండవలెను. ఈ ఋతువునందు ఆమ్ల, లవణరసములు తగినంత ఎక్కువ ప్రమాణమున వాడవచ్చును తేలికగా జీర్ణమగు పదార్థములు, వేపుళ్ళుగా తినుట మంచిది, మాంసరసము, పెసరకట్టు మొదలగు వానిలో నెయ్యి మొదలగు స్నేహ ద్రవ్యములను కలిపి తిననచ్చును. పిప్పలి, మోడి, శొంఠి, చిత్రమూలము మొదలగు అగ్నివర్ధక ద్రవ్యములచే చేయబడినవానిని తినుచుండవలెను. (వర్షఋతువులో వచ్చు కృష్ణాష్టమికి విష్ణాలయములలో మోడి మొదలగువానితో చేసిన కట్టి కాధము ప్రసాదముగా భక్తులకు పంచు సంప్రదాయము వర్షఋతు చర్యను ఒక చక్కని ఉదాహరణ). కాలినడకన కాక వాహనములపై ప్రయాణము చేయుట శ్రేష్ఠము. వేడినీటి స్నానము మంచిది. వెచ్చగా నుండు వివిధ రకములైన వస్త్రములను ధరించుచుండవలెను. అలవాటు గలవారు మేలిరకమైన మద్యమును సేవించవచ్చును. రాత్రి సమయములందు ఇంటి లోపల మంచములు, బల్లలు మొదలైన ఎత్తుగల శయ్యలందు పరుండవలెను ఇళ్ళయందు లవాలు, వేప ఈనెలు, సాంబ్రాణి మొదలగు ద్రవ్యములతో బాగుగా ధూపమువేసి దోమలు మొదలగు క్రిమి, కీటకాదులను దరిచేరకుండాచేసి నియంచవలెను.

వర్షఋతువునందు వర్జనీయములు : నదులు, తటాకములయందలి నీరు శుభ్రపరచక త్రాగరాదు. పగటి నిద్ర కూడదు. కాలినడక ఎక్కువగా చేయ కూడదు. వ్యాయామము ఎక్కువగా చేయరాదు. మిక్కిలి పల్చగానుండు ఆహార పదార్థములు ఎక్కువగా తినకూడదు.

ఉష్ణోదక గుణాలు : నీరు లభించే ప్రాంతాలను పట్టి కొన్ని ప్రాంతాల్లో నీరు బరువుగా (ఆలస్యంగా అరిగేవి) కొన్నిచోట్ల తేలికగా వుంటాయి. నీటి లక్ష ణాలను పట్టి వేడినీరు కాయు పద్ధతులు కూడా వేరుగా వుంటాయి. అవి :

1. క్షీణపాద : నాలుగు భాగాలు జలం – 3 భాగాలు మిగిలి 1 భాగం ఇగిరిపోవుట.

2. త్రిభాగ : 3 భాగాల జలం – 1 భాగం మిగిలి, 2 భాగాలు ఇగిరి పోవటం.

3. అర్ధ : నాలుగు భాగాల జలం – 2 భాగాలు మిగిలి, 2 భాగాలు ఇగిరిపోవటం.

4. కృధితం : 1, 2 సార్లు మరగించటం.

ఇలా కాచిన నీరు ఆకల్ని పుట్టిస్తుంది. త్వరగా అరిగేటట్లు చేస్తుంది పేగు లలో ఆమీబాను పెరగనీయదు. శరీరాన్ని తేలికపరుస్తుంది. మూత్రాశయాన్ని శుభ్ర పరుస్తుంది. కాచుకుతాగటంవలన నీరు కొత్తసేసినదను సమస్య ఉండదు.

గమనిక :

ఆయుర్వేదశాస్త్రాన్ని ఎక్కువగా ఆచరించే కేరళ రాష్ట్రంలో ప్రతివారు, హోటళ్ళలో కూడా వేడినీరు త్రాగటం గమనించదగ్గది. వేడినీటికి ఇంత ప్రాము ఖ్యత ఉండబట్టే ప్రస్తుతం అలోపతి వైద్యులు కూడా ప్రత్యేకమైన పద్ధతిద్వారా నీటిని మరగించి త్రాగమనటం విశేషం

ఉదయం కాచిన నీరు రాత్రి వరకు ఉపయోగించవచ్చు. కాని మరునటిరోజు వాడకూడదు.

కాగిన నీరు క్రమంగా చల్లారిన తరువాత త్రాగాలి కాని తొందరగా చల్లార టానికి ఎట్టి పరిస్థితిలో కూడా చన్నీళ్ళు కలపకూడదు.

శ్రీ వైఖానస సమాజం - విజయవాడ

వదాన్యులకు విజ్ఞప్తి

భగవద్భక్తులారా !

విజయవాడ, శ్రీ వైఖానస సమాజంవారు ఉత్తరప్రదేశ్‌లోని నైమిశారణ్యంలో మే 25, 1996 నుండి 30, 1996 వరకు రంగ రంగ వైభోగంగా 108 కుండాత్మక సుదర్శన పౌండరీకయుత శ్రీ, భూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ విఖనసాచార్య స్వామివార్ల అభినవ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వదాన్యుల సహాయ సహకారాలు పుష్కలంగా లభించాయి.

కాని ప్రతి వైఖానసుడు, ప్రతి భారతీయుడు జీవితంలో ఒక్కమారైనా నైమిశారణ్యం దర్శించి తరించాలి. ఇప్పటివరకు వితరణశీలురు, ఉదారుల వదాన్యత వల్ల నడిచింది ప్రతి వైఖానస కులతిలకుడు నడుం బిగించి దాని నిర్వహణ కార్యక్రమానికి చేయూత నందించాలి మనం ఆర్థికంగా, హార్దికంగా సహకరించవలసిన తరుణం ఆసన్నమైంది. మన శాఖీయులే గాక అభిమానులు, వదాన్యుల నుండి కూడ ఆర్థిక వసతులను సమీకరించవచ్చు.

నిత్యార్చన సేవకు రు. 3,000 (సంవత్సరములో దాత ఎంపిక చేసిన ఒకరోజు)

శ్రవణ నక్షత్రార్చన రు. 1,116 ,,

జిల్లాలలోని పెద్దలు, పిన్నలు ఒక్కసారి ఆలోచించండి. దేవాలయ నిర్వహణకు తమ వంతు సాయాన్ని అందించండి. అదే మన శాఖీయులను మేము మనసార అభ్యర్థిస్తున్నాము.

అగ్నిహోత్రం రంగాచార్యులు
అధ్యక్షులు

అగ్నిహోత్రం యోగానంద నరసింహాచార్యులు
కార్యదర్శి

పరాశరం పట్టాభిరామాచార్యులు
కోశాధికారి

విరాళములు నగదుగాగాని, డ్రాఫ్టు లేక చెక్కు ద్వారా ఈ దిగువ చిరునామాకు పంపవచ్చును.

శ్రీ వైఖానస సమాజం
లక్ష్మణరావు వీధి, దుర్గాపురం
విజయవాడ-520 003

ఆలయ అధికారుల ఉత్తర్వులపై "స్టే"

అనంతపూర్ జిల్లా కదిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయములోని అర్చకులు అనాదినుండి అనుభవించుచున్న ప్లేటుద్వారా వచ్చు కానుకలను మరియు కొబ్బరిచిప్పలను స్వీకరించకుండా ఆలయ అధికారులు నిలుపుదల చేయుచూ ఇచ్చిన ఉత్తర్వులపై అర్చకుడు అర్చకం వెంకట నరసింహాచార్యులు జిల్లా కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా ది 22-5-96న, న్యాయమూర్తి, ఆలయ అధికారుల ఉత్తర్వులను తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ "స్టే" మంజూరు చేసిరి.

డి. రామాచార్యులు
ఆర్గనైజింగ్ సెక్రటరి
A. P. అర్చక కాంగ్రెస్,
తెనాలి

BOOK POST

PRINTED MATTER

To

Sri .....

.....

.....

.....

Edited, Printed & Published by D. Vikhanasacharyulu, Secretary, Sri Vaikhanasa Divya Sidhanta Vivardhini Sabha, Tirumala. Printed at Vani Press, Vijayawada-520 002

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

వ్యవస్థాపకులు : కి॥శే॥ "బాలకవినిధి" దీవి శేషాచార్యులు

శ్రీ వైఖానస దివ్యసిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

సంపాదకులు : దీవి విభుసాచార్యులు

సంపుటి : 1 జులై 1996 సంచిక - 5



ఆహ్వానము

పండిత కి॥శే॥ పార్థసారథి భట్టాచార్యులుగారు

శ్రీ వైఖానస దివ్యసిద్ధాన్త వివర్ధినీసభ స్థాపకులు

వారి

శతజయంతి ఉత్సవసభ

తిరుమలలోని శ్రీ విభుసాశ్రమములో ది **11-8-96**

మధ్యాహ్నం **2-00** గం॥ల నుంచి జరుపబడును.

కావున వైఖానసులందరూ విచ్చేసి సభను

జయప్రదము చేయ ప్రార్థించుచున్నాము.

డి. విభుసాచార్యులు

కార్యదర్శి

సంపాదకులు :
దీవి విభనసాచార్యులు

ఉప సంపాదకులు :
V. రామకృష్ణమాచార్యులు
A. రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :
P. సీతారామ భార్గవ
A. Y. నరసింహాచార్యులు
D. కోదండరామాచార్యులు
D నరసింహ దీక్షిత్

చందా వివరము

మహారాజ పోషకులు	రు. 5000/-
రాజపోషకులు	రు. 2500/-
పోషకులు	రు. 1116/-
జీవిత చందా	రు. 500/-
సంవత్సర చందా	రు. 60/-
విడి పత్రిక	రు. 5/-

విషయసూచిక

విషయము	పుట
1. వేదమస్త్రీ	1
2. సంపాదకీయము	7
3. సర్క్యులర్	8
4. వరదగోపాల ఆవిర్భావము	9
5. నవవిధభక్తి	11
6. అర్చకులకు విజ్ఞప్తి	15
7. అర్చకత్వము-ప్రస్తుత పరిస్థితి	16
8. ఆంధ్రప్రదేశ్ అర్చక ప్రతినిధుల సమావేశం	18
9. ఉత్తమ విద్యార్థులకు బహుమతులు	21
10. శ్రీనివాస వందనం	22
11. అర్చకులకు నష్టపరిహారం ఇవ్వాలి	24
12. పాఠకాభిప్రాయవేదిక	26
13. శరదృతుచర్య	29
14. కేశవాది చతుర్వింశతిమూర్తి ధ్యానములు	33

చిరునామా :
శ్రీ వైఖానస పత్రిక
వైద్య సేవాసదన్, గాంధీనగర్
విజయవాడ-520 003

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

సంపుటి : 1 జులై 1996 సంచిక - 5

శ్రీలక్ష్మీనారసింహాయనమః

వేదమన్త్రః - నీరాజనమంత్రః

ఆత్రేయ శ్రీనివాసః, రెడ్డిపాలెం

(1) మంత్రమ్ = నర్య ప్రజాంమే గోపాయ । అమృతత్వాయజీవసే ।
జ్ఞాతాంజనిష్యమాణాంచ । అమృతే సత్యే ప్రతిష్ఠితాం. బ్రా. ౧-౭-౧

మా॥ వ్యాఖ్యా = గార్హపత్య ముపతిష్ఠతే । హేనర్య । మనుష్యేభ్యోహిత గార్హపత్య । మేమదీయాం। ప్రజాం। గోపాయ రక్ష, కిమర్థం, అమృతత్వాయ జీవసే అవమృత్యురహిత జీవనాయ । కీదృశం ప్రజాం । జ్ఞాతాం, జనిష్యమాణాంచ పూర్వముత్పన్నాం ఇతః పరముత్పత్స్యమానానాంచ తథా అమృతత్వ హేతౌ సత్యే ప్రతిష్ఠితాం సర్వదా సత్యవాదినీ మిత్యర్థః

అవతారికా : (నీరాజనమనగా ఆరతి.[1]) దేవాలయముల యందు తలుపులు తెరచిన వెంటనే, పూజానన్తరము, యింకను పలుతావులందు దేవునకు ఆవునేయి, కర్పూరం మొదలైన పవిత్ర మంగళకర ద్రవ్యములతో ఆరతి యిచ్చుట శాస్త్ర సమ్మతము. అట్టిదరి భృగు ప్రకీర్ణంలో "ప్రదక్షిణం త్రివారంతు దర్శయేద్ధ్రామయే ద్ధరిం । జయశబ్దైస్తథామంత్రైర్ద ద్యా న్నీరాజనంతతః । ----తద్దీపదర్శనాన్న వాఞ్ఛాం ఆయుశ్శ్రీ పుత్ర సంపదః, సంభవన్తి నసందేహో విష్ణోర్నీరాజనంహితత్" అని చెప్పియున్నారు. ఆ కారణమునను యీ మంత్రములయందు యింత భావ ముండుట పలనను అర్చనారంభమునుండి తిరస్కరిణి (తెర) వేసుకుని లోపల అర్చనల పలుపు అర్చకుడు "ఆరతి సమయమైనది భక్తులందరు రండు" అని పిలిచి, సభను, సభాసదులను ఉద్దేశించినట్టిన్ని, వారందరకు, నాకు, క్షేమారోగ్య ములు కలుగ జేయవలసినదనిన్ని అర్థము గల యీ మంత్రముల పఠించుచు ఆరతి

1. ఆరతి = ఇకారాన్త స్త్రీ లింగశబ్దము.

ఇచ్చును. విష్ణు నీరాజన దర్శనమున ప్రజలకు ఆయువు, ఐశ్వర్యము, సంతానము, ఆరోగ్యము కలుగునని భృగు మహర్షి చెప్పియున్నారు. ప్రజాపతి సంబంధమైన విశేషసృష్టియందు అగ్నిని అయిదు విధములుగా విభజించెను. "త్రిపంచధాగ్నీన్ వ్యక్రామత్, విరాట్త్రిష్టాప్ ప్రజాపతేః" అని వేదమందున్నది. ఆ అయిదు అగ్నిహోత్రములకే 1) గార్హపత్యము 2) అన్వాహార్యము 3) ఆహవనీయము 4) అవసథ్యము 5) సభ్యము అని పేర్లు. ఇప్పుడీ నీరాజనమంత్రము నందు ఆ అయిదు అగ్నిహోత్రములను ధ్యానించి వారి నుంచి సత్ఫలముల కోరుట ప్రధాన విషయము.

1) మంత్రభావము : ఓ! సర్వ అనుపేరుగలవాడ, ప్రజలకు హితము చేయువాడ, గార్హపత్యాగ్ని హోత్రుడ నా యొక్క సంతానమును, ప్రజలను యింతకు పూర్వము జనించిన వారిని, యికముందు జనించబోవువారినికూడ అపమృత్యు భయము లేకుండగ సుఖజీవనము చేయునట్లును, అమృతత్వము కలుగునట్లును, ఎల్లప్పుడు సత్యపరులుగా యుండునట్లును రక్షింపుము.

2) మం : అథర్వపితుం మే గోపాయ, రసమన్న మిహాయుషే ।
అదబ్ధాయోశీ తతనో । అవిషం నః పితుంకృణు ॥బ్రా ౧-౭-౧

మా॥ వ్యా॥ దక్షిణాగ్నిముపతిష్ఠతే। అథర్వ। పూర్వమథర్వాఖ్యేన మహర్షిణా మథితత్వాత్ తద్రూపత్వం। తథాచాన్యత్రామ్నాతం। అథర్వాత్వా ప్రథమోనిరమంథదగ్నే। ఇతి॥ సంహ-౧-3, తాదృశహే దక్షిణాగ్నే । మేపితుం మదీయ మన్నం గోపాయరక్ష। యః రసక్షీరాది యచ్ఛాన్నం ప్రీహియవాదికం తదుభయం ఇహ శరీరే ఆయుషః ఆయుషర్థం స్థాపయేతి శేషః। హే అదబ్ధాయో కేనాప్యహితాగమన నభూ త్వదీయమాగమనం కేన చిదపి నివారయితుం శక్యం। హే అశీతతనో ఉష్ణ శరీర। నః అస్మదీయం పితుః అన్నం అవిషం విషరహితంకురు.

భావము : అన్వాహార్యాగ్నిని ధ్యానించుచున్నాను. (పూర్వము అథర్వుడను మహర్షి కలడు. అతని చేత మథన చేయబడుట వలన అథర్వాగ్నియను నామాంతరము గలదు) ఈ కుండము వృత్తమునందలి దక్షిణ భాగము అయిన సగముగాన దీనికి దక్షిణాగ్నియని పేరు. యాగశాలయందు కూడ యిది దక్షిణ దిశయందే నిర్మింపబడును. దాని స్థానము దక్షిణ దిశ. ఓ అన్వాహార్యాగ్ని దేవ! నాచే భక్షింపబడు రస క్షీరాది ద్రవరూపాహారమును, యవ, గోధుమ, బియ్యము మొదలైన వానిచేత తయారు చేయబడిన ఘనరూపాహారమును రెండింటిని కూడ నా శరీర వృద్ధి రూపమైయుండి ఆయుర్దాయ పరిరక్షణ కొరకు ఉండునట్లుగా రక్షింపుము. ఉష్ణ

శరీరముగలవాడ ! ఎవఁచేతను అడ్డగింపబడని అగమనము గలవాడ ! నా ఆహార మును విషరహితమైన దానినిగా చేయుము.

3) మం : శగ్ధ్యగ్నే పహూన్మే గోపాయ, ద్విపాదోయేచతుష్పదః ।
అష్టాశపాశ్చయ ఇహాగ్నే, యేచైకశఫా అనుగాః ॥ప్రా ౧-౬-౧

మా॥వ్యా : ఆహవనీయమువతిష్ఠతే । హేగంన్య ఋత్విగ్భిః ప్రశంస్యమాన ఆగ్నీయ, మే మమ, పశూన్ గోపాయరక్ష, యేపశవః ద్విపాదః మనుష్య రూపాః యేఒపి చతుష్పదః గవాదిరూపాః, తేష్వపిచ, తుష్టాత్సు, అష్టాశఫాః గోమహిష్యాదయః, ఏకశఫాః అశ్వగామినశ్చ అశ్వాదయః యేసంతి తాన్పర్వాన్ ఇహలోకే హే అగ్నేగోపాయ ॥

భావము : ఆహవనీయాగ్నిహోత్రుని ధ్యానించుచున్నాను ఋత్విక్కులచే స్తోత్రము చేయబడు ఆహవనీయాగ్నిహోత్రుడా ! నా పశువులను రక్షింపుము. పశువులు ఎట్టివన రెండు పాదములుగల మనుష్యులను, నాలుగు పాదములుగల ఎద్దులను, ఆవులు గేదెలను, శీఘ్ర గమనముగల గుఱ్ఱములను, యీ లోకమునందు తృప్తిగా యుండునట్లుచేసి రక్షింపుము. అనగా పశుసంపదకు, సంతానములకు, కావలసిన ఆహారమొసగి క్షేమముగా నుండునట్లు చేయవలసినదిగా ప్రార్థించుట.

(4) మం :- సప్రథ సభాం మే గోపాయ, యేచ సభ్యాస్సభాసదః,
తానింద్రియావతః కురు, సర్వమాయురుపాసతామ్॥ ప్రా౧-౭-౧

మా॥ వ్యా : పథ్యమువతిష్ఠతే। ప్రథయాఖ్యాత్యా సహితః సప్రథః, తా దృశ, హే సభ్య, మే సభాం అధి దేవన స్థానం గోపాయరక్ష, యేచ సభ్యాః, సభా యోగ్యాః, సభాసదః సభాయాం ఉపవిష్టా స్సంతి, తాన్పర్వాన్, ఇంద్రియావతః కుచచక్షురాదీంద్రియపాటవయుక్తాన్ కురుతేచసభ్యః సర్వమాయుః శతసంవత్సర మాయురుపాసతాం సేవతాం॥

భావము : సభ్యాగ్నిహోత్రు నుపాసించుచున్నాను. ఓ సభ్యాగ్నిహోత్రుడ ! ఖ్యాతియను నామాంతరముగల ప్రథయను భార్యతో గూడినవాడ! నేనున్నటువంటి యీ సభను, సభలోయున్న యోగ్యులైన వారికి, సభయందు కూర్చున్నవారికి అంద రకు కర్మేంద్రియ జ్ఞానేంద్రియముల పదింటిని స్వాస్థ్యముగా యుండునట్లుగా రక్షిం పుము. ఎందులకనగా ఆదశేంద్రియ పాటవము వలన వారందరు కూడ నూరు సంవత్సరముల పరిమితమైన దీర్ఘాయుర్దాయమును పొంది సుఖముగా యుండగలరు.

4) మం :- ఓ హే బుధ్నియ మంత్రం మే గోపాయ। యమృషయస్త్రై విదా విదుః।

ఋచస్సామాని యజూగ్ం షి। సాహిశ్రీరమృతా సతామ్॥ బ్రా ౧-౭-౧

మా॥ భా॥ అథావ సత్థ్య ముపతిష్ఠతే। హే అహో। అహింసి తవ్య। బుధ్నియ బుధ్నే మూలే జగదాదౌ ఉత్పన్న అవసత్థ్య। మే ఽదీయం ఋగాది రూపం మంత్రం గోపాయ రక్ష। యం మంత్రం త్రయీవిదాఃఽ వేదత్రయాఽ భిజ్ఞాః ఋషయః। అతీంద్రియ ద్రష్టారః। విదుఃజానంతి। తం మంత్రం గోపాయేతి పూర్వత్రాన్వయః। వేదత్రయోక్తా మంత్ర విశేషాః ఋగాదయః గృహక్షేత్రాది పాలనం పరిత్యజ్య మంత్రపాలన ప్రార్థనే కారణముచ్యతే। సతాం సన్మార్గవర్తినాం ఋగాది రూపాఃసాఖలు అమృతా శ్రీఃధనాది రూపాయాశ్శ్రియః బహూవిద వినాశస్సంభావితః। ఋగాది రూపాయాస్తు పునః పునరభ్యాసేన అభివృద్ధిరేవ। నతూపక్షయః

భావము : అవసత్థ్య అగ్నిహోత్రమును ధ్యానించుచున్నాను. జగత్సృష్టి యందు మొదటగ ఉత్పన్నమైనటువంటిన్ని, ఎవరి చేతను హింసింపబడనటువంటి ఓ అవసత్థ్యాగ్నిహోత్రుడా! నా యొక్క మంత్రోచ్చారణను రక్షింపవలసినదిగా ప్రార్థించుచున్నాను. ఏ మంత్రములను, మూడు వేదములను బాగుగా తెలుసుకుని మంత్రద్రష్టలుగా పరిగణింపబడుచు ఇంద్రియాతీత జ్ఞానమును పొందినట్టి ఋషులు బాగుగా తెలుసుకునియున్నారో అట్టి మంత్రములను రక్షింపవలయును. ధనధాన్య గృహముల రక్షింపుమని కోరక కేవలము మంత్రముల రక్షింపుమని కోరుటకు కారణమున్నది. సన్మార్గప్రవర్తకులైన బుద్ధిమంతులకు మంత్రములే అమృతప్రాయమైన ఐశ్వర్యము. ధనరూపములైన ఐశ్వర్యములు అనేక రూపములుగా నాశనమును పొందవచ్చును. కాని మంత్రములు తిరిగి వానినే ఉచ్చరించుచుండుటచేత వృద్ధి నొందునే కాని నశింపవు. ఈ కారణమున గృహధ్యైశ్వర్యముల వదలి నాశరహితమైన మంత్ర గోపనమును కోరుట జరిగినది.

మంత్ర : [1]మానోహిగ్ంశిజ్జాతవేదోగామశ్వం పురుషం జగాత్ ।
అబిభ్రదగ్న ఆగహి శ్రియామాపరిపాతయ॥
నమ్రాజంచ విరాజంచాభిశ్రీర్యాచనోగృహే ।
లక్ష్మీ రాష్ట్రస్యయా ముఖేతయా, మానగ్ం సృజామసి॥

భావము : ఓ అగ్ని హోత్రుడా! నా యొక్క గో మహిష్యశ్వ సంతానమును గృహక్షేత్రాదికమును మనుష్యులను ఏ విధముగను బాధింపవలదు. నన్ను

I. ఈ మంత్రమునకు భాష్యము నాకు లభ్యము కాలేదు.

ఐశ్వర్యముతో వుండునట్లు చేయుము. మా ఇంటి యందు, రాష్ట్రమునందు లక్ష్మీదేవి మా కందరకు అభిముఖముగా నుండునట్లుగా సృష్టింపుము. మే మేదేని అపరాధమును చేసితిమేని హృదయమునందు పెట్టుకొనవలదు మా సమీపమునకు రమ్ము.

భగవానునికి లేక యితర దేవతలకు ఆరతి యిచ్చునపుడు అగ్ని ధ్యాన మంత్రముల చదువుచు అగ్నిని కోరికలు కోరుట ఏమిటని సందేహము కలుగుచున్నది- ఎట్లన ? "అగ్నిముఖావై దేవాః" అని శ్రుతి. దేవతలు అగ్ని ద్వారా మాత్రమే హవిస్సు గ్రహింతురు. అనగా అగ్ని యందు ఏ దేవతనుద్దేశించి హవిరాదులు హోమం చేయుదుమో ఆ దేవతకు యాహవిస్సు అందజేయు బాధ్యత అగ్ని హోత్రునకు కలదు. ఇది గాక "అగ్నిర్వై దేవానామవీమః" అను శ్రుతి ప్రకారం అగ్నిహోత్రుడు దేవతలందరిలో చిన్నవాడు. (కనిష్ఠుడు) అందువలన దేవతలతో ఎవరికి ఏ అవసరం వచ్చినను ఆయన ద్వారా ఆ పని నిర్వర్తించుకొనుట శ్రుతి నిర్ణయం. ఉదాహరణకు లోకమాతయైన శ్రీదేవిని ఆహ్వానించవలసి వచ్చినపుడు ఆమెను సరాసరి ఆహ్వానింపక, శ్రీ సూక్తం (యజుః)లో "హిరణ్య వర్ణాం..... జాతవేదో మమావహ", "తాం మ ఆవహ జాతవేదో", అని రెండుసార్లు ఆర్ద్రాం పుష్కరిణీం జాతవేదో మమా వహ" అని రెండు సార్లు యిట్లు అనేకసార్లు లక్ష్మీదేవి గుణవర్ధనం చేయుచు అట్టి విశేష గుణ సంయుతురాలైన శ్రీమాతను నా కొరకై ఆహ్వానింపవలసినదని అగ్నినే ధ్యానము చేయుట జరుగుచున్నది. కావున దేవతలనేదైనా కోరదలచినపుడెల్ల అగ్నిదేవుని పిలచి ఆయన ద్వారా మన కోరికలను ఆయా దేవతలకు విన్నవింపజేసి మనము సఫలురమగుచున్నామనుట తథ్యము. ఆ కారణముననే స్వామికి ఆనందముగా కర్పూర నీరాజనము యిచ్చు మంత్రములో కూడ పంచాగ్నుల ధ్యానించి వారి ద్వారా ఆ మంత్రములలోని కోరికలు తీర్పింపవలసినదిగా కోరుచున్నాము. అందువలననే యీ మంత్రమును మన ఋషులు నీరాజనమునకు ఎంపిక చేసిరి.

వై అవతారిక యందు వ్రాసిన భృగువాక్యము ప్రకారము "తద్దీప దర్శనాస్నాతాం ఆయుష్మీ పుత్ర సంపదః భవన్తి న సందేహః" భక్తులకు ఆ ఆరతి దర్శనము చేసుకొనుట వలన, ఆయుర్దాయము, ఐశ్వర్యము, సంతానము మొదలగునవి వృద్ధియగును అని ఫలశ్రుతి వ్రాసిరి. ఇది ఈ వైఖానస సంప్రదాయము. తెలియని అజ్ఞులు కొందరు ఆరతి భగవానునకు "దిష్టి" తీసిన దీపము. దానిని చూడరాదని చెప్పుచున్నట్లుగా వినికిడి. దానిని అజ్ఞానుల మాటగా త్రోసివేసి భక్తులందరు నీరాజనమును దర్శించియు, నీరాజన సమయమున ఆ మంత్రముల వినుచు స్వామిని సేవించియు తరింపవలసినదిగా ప్రార్థన.

స్వామికి గ్రామోత్సవము చేయు సందర్భములో కూడా ప్రకీర్ణాధికారము నందు "గ్రామం ప్రదక్షిణం కుర్యాత్ ..... దేవమాయానం భక్తాభాగవతా జనాః, స్వగృహ ప్రాంగణే చైవ... ... నీరాజనాది కుర్యుశ్చ బాలవృద్ధాతురాస్తదా" అని యున్నది. భగవానుని సేవించుటకు గాను దేవాలయమునకు రాలేనటువంటి బాలురు, వృద్ధులు, రోగగ్రస్తులు అయిన వారిని కూడ తరింపవలసిన బాధ్యత పరమాత్మ నైనా గలదు. ఏలనన విత్యార్చన యందు నైమిత్తి కోత్సవములందు కూడ అర్చకుడు "అస్మిన్ గ్రామే స్థితానాం సర్వేషాం" అని సంకల్పించి చేయు అర్చనాదుల ఫలమును అందరకు సమానముగా పంచవలసిన అవసరమున్నది గాన పరమాత్మ కూడా "ఊరు ఎరిగింపు" (ఊరేగింపు అనువాదుక పదము) అను నెపమున భక్తుల ముంగిలిలో నిలబడి వారికి దర్శనమిచ్చును అట్టి తరి వారికి దొరవలసిన ఫలములు వారి కొనంగును ఆ సమయమున కూడా ఈ మంత్రముల యందలి ఫలితములు వారికి కలుగుట కొరకే "నీరాజనాది దద్యుః" అని గట్టిగా చెప్పిరి. పరమాత్మ సర్వులకు సమానుడు గాన దయార్ద్ర హృదయముతో నుండి వారి వాకిలి దగ్గరకు ఈ ఆరతిని గొని వెళ్ళి, సత్ఫలితముల నొసంగుచున్నాడు. గాన గుడికి రాలేని భక్తులు, రాలేని భక్తులు, ఉత్సవ సమయములోనైనా వారి వారి వాకిళ్ళముందు శ్రీ స్వామికి కర్పూర నీరాజనము సమర్పించి ఆ జ్యోతి వెలుగులో దర్శనం చేసుకుని ఈ మంత్రములలో చెప్పబడినట్టి మంచి ఫలితములు పొంది తరింప గోరుచున్నాము.

మంగళం భగవాన్ విష్ణో మంగళం మధుసూదన।
మంగళం పుండరీకాక్ష మంగళం గరుడ ధ్వజ॥

"ఇతిశమ్"

బదరీయాత్ర

విజయవాడ వాస్తవ్యులు శ్రీమాన్ ఖండవల్లి నారాయణాచార్యులుగారు, వీరి ధర్మపత్ని శ్రీమతి పద్మావతి గార్లు, ది. 29-5-96న నైమిశారణ్యంలో జరిగిన శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ విఖనసాచార్యస్వామి వార్ల ప్రతిష్ఠాకార్య క్రమములో పాల్గొని, తదనంతరం, అయోధ్య, ప్రయాగ, గయ, కాశి, హరిద్వార్, ఋషీకేశ్, బదరీనాథ్, కురుక్షేత్రం, మధుర, బృందావనం, ఆగ్రా, ఢిల్లీ వగైరా యాత్రలు పూర్తి చేసుకొని క్షేమముగా విజయవాడ చేరి ది 24-6-96 న కాశీ సమారాధన చేసిన సందర్భముగా "శ్రీవైఖానస పత్రిక"కు శ్రీ విఖనస తాంబూలం సమర్పించినది. రు. 25లు.

సంపాదకీయం

దేవాలయములలో Custom and usage అనగా సాంప్రదాయము, వాడుక లను రక్షించి వాటిని గౌరవించుట అందరి యొక్క కర్తవ్యము. యిందులో భాగ స్వాములు అర్చకులు, యితర దేవాలయ సిబ్బంది, పరిపాలకులు, ప్రభుత్వము వారు మరియు ప్రజలు. ఎవరైనా Custom and usage కి భిన్నముగా వ్యవహరించి యితరులకు యిబ్బంది కలుగచేయుచున్నచో న్యాయ స్థానములు వాటిని కాపాడ గలవు. ఈ Custom and usage పాటించుటలో సంఘ విద్రోహక చర్యలు, జంతుబలి, అనీతి, అనభ్య ప్రవర్తన యుండరాదు.

దేవాదాయ, ధర్మాదాయ చట్టము నెం 30 of 1987లో ప్రభుత్వమువారు ఈ Custom and usage తప్పక పాటించగలమని చెప్పియున్నారు. అందులోని సెక్షనులు 12, 142 మరియూ ఇతర చోట్ల చూడుము Custom & usage కూడ ఒక చట్టముగానే భావించి గౌరవించవలయునని రాజ్యాంగములోని ఆర్టికల్ 13లో చెప్పబడినది.

ప్రజలు కూడ దీనిని తిరస్కరించుటలేదు. ఈ Custom and usage అనేవి సాంఘికపరమైనవి కొన్ని, మత పరమైనవి కొన్ని కలవు. మతపరమైన వాటిలో దేవాలయ వ్యవస్థ వున్నది. దేవాలయములలో వాటిని ఆచరించవలసిన బాధ్యత అర్చకులపై కలదు. ఆగమ శాస్త్రములలో వీటిని గురించి విపులీకరించబడి యున్నది.

దేవాలయములలో అర్చకత్వము చేయుచున్న అర్చకులు ఎంత మంది, ఎంత వరకు ఈ సాంప్రదాయము, వాడుక (Custom and usage) లను పాటించుచున్నారు? విద్యలో ప్రావీణ్యత అటుంచి బయటకు కన్పించు కట్టు, బొట్టు, జుట్టు పద్ధతులు పాటించవలయునా? అక్కర లేదా? అర్చకులుగా యున్నవారు ఈ Custom and usage పాటించనిచో శాస్త్ర విరోధము మాత్రమే గాక, ప్రజల వద్ద గౌరవము, సానుభూతి పొందలేరు. ప్రభుత్వమువారు Custom and usageని పాటించాలని కోరటంతో పాటు అర్చకులు కూడ దానిని గౌరవించాలని, ఆచరించాలని మనవి చేయుచున్నాను—

CIRCULAR

With pleasure I wish to inform that the Sabha is bringing out the publication of "Sri Vaikhanasa Patrika", a monthly magazine since March 1996 as per the decision of SVDSV Sabha. All the members are requested to participate in this project by enrolling as subscribers, life members, Poshakas, Maharaja Poshakas etc and also arranging for advertisements etc., in the said patrika :

The co-operation of all the Vaikhanasas is requested both financially and also for getting articles for publication. Please contact at the following address :

Sri Vaikhanasa Patrika
C/o Sri V. Ramakrishnamacharyulu
Vaidya Seva Sadan
Gandhinagar
Vijayawada-520 003

'మాడంబాకం'కు రాష్ట్రపతి సన్మానం

తిరుమల - తిరుపతి దేవస్థానాల ఆస్థాన పండితుడు మాడంబాకం శ్రీనివాస భట్టాచార్యులును రాష్ట్రపతి డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ మే 25 శనివారం సన్మానించారు. నాలుగు వేదాలకు సంబంధించిన సూక్తాలను 'వేద నాదామృతము' అనే పేరుతో శ్రీనివాస భట్టాచార్యుల ఆధ్వర్యంలో రికార్డు చేశారు. టి.టి.డి. కి చెందిన ఎస్. వి. రికార్డింగ్ ప్రాజెక్టు వారు ఎ.వి.ఎం. సంస్థ సహకారంతో ఈ క్యాసెట్లు రూపొందించారు. ఇలా వేదాల్లోని సూక్తాలను క్యాసెట్ల రూపంలో విడుదల చేయడం ఇదే మొదటిసారి. ఈ సూక్తాలు నాలుగు క్యాసెట్లలో రికార్డు చేశారు. ఈ క్యాసెట్లతోపాటు వేదాలకు సంబంధించిన సారాంశాన్ని ఓ పుస్తక రూపంలో విడుదల చేశారు. క్యాసెట్లు కొన్నవారికి ఆ పుస్తకాన్ని ఉచితంగా అందజేస్తారు. ఈ పుస్తకాన్ని ఎస్. కె. రామచంద్రరావు రచించారు. వేదాల సూక్తాలను రికార్డు చేయడంలో ప్రముఖపాత్ర వహించిన భట్టాచార్యులకు రాష్ట్రపతి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ. ఒ. రమేష్‌కుమార్, జె.ఐ.ఒ. బాల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మద్వైఖనస గురవేనమః
విమల కమల హారం విశ్రుతాచారపూరం
వినమితసురవారం క్లుప్తలోకోపకారం
వినుత జనవిదూరం విష్ణుచేతో విహారం
వికసన మునినూరిం వేదసారజ్ఞమీడే॥

శ్రీ వరదగోపాల ఆవిర్భావము

— గోపర్ణం పార్థసారథి
రిటైర్డ్ తెలుగుపండిట్

విశాల భారతదేశంలో వేలాది దేవాలయాలు జగత్ప్రసిద్ధి చెందియున్నాయి. వాటిలోనున్న స్వయంవ్యక్తములు కొన్ని దేవతా ప్రతిష్ఠయని ప్రసిద్ధి చెందినవి. కొన్ని ఋషి ప్రతిష్ఠగా పేరుగాంచినవి. కొన్ని మానవ ప్రతిష్ఠగా చెలసినవి.

పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరు (గోష్పదక్షేత్రము)లో వేంచేసియున్న వరద గోపాలస్వామి స్వయం వ్యక్తము మరియు ఋషి ప్రతిష్ఠ కలదని చెప్పబడుచున్నది

గౌతమ మహర్షి గోదావరినికొని తెచ్చిన తరువాత గోష్పదక్షేత్రమున గ్రామ నిర్మాణము చేయదలచి ముందుగా దేవతా ప్రతిష్ఠచేయ సంకల్పించిపరుండగా స్వప్నములో గోపాలస్వామి కనబడి "నేను గోదావరిలోనున్నాను" నమ్ముకేత అరటాకులో నిడికొని సంచరింప లయాకు ఎక్కడ విన్నచైన నదిపవిత్ర స్థలముగా భావించి నన్నట ప్రతిష్ఠింపుమని" ఆజ్ఞాపించి యంతర్ధాన మొందెను.

పరమానందముతో మహర్షి మేల్కాంచి శిష్యులతో గోదావరి ప్రవాహమున గాలింపగా స్వామియానతిచ్చిన ప్రకారముగాన్పింపగా.

శ్రీకర నవనీరుహాయుగళంబు
మురళినాళంబుతో ముద్దుగుల్క
పాటుధాగానత వదనమండల మొప్ప
భ్రూవిలాసంబులఁ బొల్పులిగుల
విమనసందోహైక మోహన దేహంబు
మేఘ వర్ణంబుతో మెరుగుమీర
నయమొప్పడాకాలనడ్డముగాపాచి
నిల్చినపదకాంతి నివ్వటిల్ల
బర్హనూడంబు మణీమయాభరణవయము
దివ్య వనమాలికనుదాల్చి తే జరిల్ల

రమ్య గుణజాలు భక్త సంత్రాణశీలు
భర్మనిభచేలు వరద గోపాలుగొల్తు॥

అని ప్రార్థించి స్వామి యానతి ప్రకారము జరటాకులో స్వామి నిడుకొని శిష్య గణముతో మహారణ్యముగా నున్న యా ప్రాంతమంతయు సంచరింప నేడున్న దేవాలయము వద్ద పత్రము భిన్నమైనది. వెంటనే దేవాలయము కట్టించి వైమికారణ్యమునకేగి తన గోత్రజులైన గోవర్ధన వంశీయులను ఆరాధనకై వైఖాన సార్చకులను రప్పించివారిచే వైఖానసాగమము ప్రకారము ప్రతిష్ట జరిపించెను.

పిమ్మట అ వైదిక విధానముగా పూజించుటకై గోపురాంచియను పేరుగల గ్రామ దేవతను ప్రతిష్టించెను. తరువాత గ్రామ నిర్మాణము చేసి "గోపూరని వాస కరణము చేసెను. దానితో ఈ గ్రామము గోపంచక్షేత్రమైనది.

1 గోదావరి 2 గోవుపాదాలక్షేత్రము 3 గోపాలస్వామి 4 గోపూరమ్మ 5 గోపూరం బ్రిటిషువారు ఈ గ్రామమును తాము లెక్కలలో నమోదు చేసికొనుటకు పుడీ గ్రామం పేరేమియన ఇంగ్లీషులో చెప్పిన అర్థమగునని (Cow) కౌ పూరని చెప్పిరి. అదియే రాను రాను కొవ్వూరుగా మారినది.

చోళ రాజుల కాలములో ఈ క్షేత్రమున శివాలయ ప్రతిష్టచేసి చోళేశ్వరుడని పేరిడిరి. వారే గోపాలస్వామికి చోళేశ్వరస్వామికి 40+40 ఎకరముల భూమిని సర్వకైంకర్యములకు నొసగిరి.

తురుష్కుల కాలంలో దేవాలయములను భిన్నము చేయుచువచ్చుచుండ గోపాలస్వామి అర్చకులు పౌరులు కలిసి గర్భాలయగుమ్మాని కడ్డముగా గోడకట్టి అంతరాలయమున ఒక రామవిగ్రహాన్ని నిలబెట్టి పూజింపగా ఇదియే అసలు వైవమని దానిని భిన్నముచేసి శిరస్సు కొనిపోయిరి. నేటికి ఆ మొండి విగ్రహము దేవాలయ ప్రాచీనతను చాటుచుప్రాంగణమున కలదు.

వరము లిచ్చు గోపాలుడుకాబట్టి వరదగోపాలుడని వఱదలోలభించుటచే వఱద గోపాలుడని ప్రసిద్ధినొందెను. ఈ పేర గోపాలుడిం కెక్కడ లేడు. ఈ స్వామికి వైశాఖశుద్ధ ఏకాదశికి వార్షిక కళ్యాణము నిత్య పూజాకైంకర్యములు వైఖానసాగమోక్త ప్రకారము జరుగుచుండును. గౌతమునిచేతనే ప్రతిష్టింపబడిన దాసాంజనేయుడును కలడు.

అర్చకులు పురజనులను ప్రోత్సహించి 19వ శతాబ్దారంభములో రామాలయము లక్ష్మీ అమ్మవారి ఆలయములు నిర్మింపజేసిరి.

తాత తండ్రులంత తమ దేవుడంచును
భక్తి భుక్తి ముక్తి బడసినారు
వారివలన వినిన వరదుని చరితంబు
తెలియజేసినాడ తేటపడగ॥

నవవిధ భక్తి

1. భక్తి రొమ్మిది విధాలు— అవి : 1) శ్రవణం, 2) కీర్తనం, 3) స్మరణం, 4) పాద సేవనం, 5) అర్చనం, 6) వందనం, 7) దాస్యం, 8) సఖ్యం, 9) ఆత్మనివేదనం. ఇతి భక్తిర్నవ విధా !

2. శ్రౌతం వైఖానసంప్రోక్తం, తాన్త్రికం పాఞ్చ రాత్రకమ్।
శ్రౌతం మహర్షిభిః ప్రోక్తం, వసిష్ఠాద్యైః పురాతనైః।
వైఖానసైశ్చ భృగ్వాద్యైః స్స్మనకాద్యైశ్చ యోగిభిః।
తత్తేవక్ష్యామి రాజేన్ద్రీ మహాప్రియతకరం హరేః॥

3. వైఖానసం పాఞ్చరాత్ర మితి విష్ణ్వాగమా వుభౌ
తత్ర వైఖానసం ముఖ్యతమ మిత్యుచ్యతే బుధైః
ఆగమానాన్తు సర్వేషాం వైఖానస ముత్తమమ్॥

4. ఆలయ యజమాని లక్షణం :

యజమాని (ప్రస్తుత దేవాలయాధికారి) ఎల్లప్పుడు ఆత్మమోక్షార్థియై యుండవలెను. ధనవంతుడుగను, సర్వస్వమును త్యాగము చేయగలవాడుగను, భక్తి కలిగి, ప్రసన్నాత్ముడై, ధీమంతుడుగను, శాస్త్రవిధిగా దేవాలయములో నిత్యపూజలను, ఉత్సవాదులు జరుగుటకు ధనమును సమకూర్చవలెను. ఆచార్యులు, అర్చకుడు వీరి క్షేమమును కోరువాడును, పరిచారకుల యందు ప్రసన్నచిత్తుడుగను, కింకరుల (నౌకరుల) యందు దయ గలవాడుగను, తీర్థప్రసాదములను నిత్యము సేవించువాడుగను, దైవ నిర్మాల్యమును భక్తితో ఆదరించువాడుగను వుండవలెను—

5. త్రయోదశోపచారాః

ఆసనం, పాద్యం, ఆచమనం, స్నానం, వస్త్రం, గన్ధం, ధూపం, దీపం అర్ఘ్యం, నైవేద్యం, పానీయం, తాంబూలం, ప్రణామం ఇవి షడ్విధమాయను త్రయోదశోపచారములు.

6. నవోపచారములు :

ఆసనం, పాద్యం, ఆచమనం, పుష్పం, గంధం, ధూపం, దీపం, నైవేద్యం, పానీయం.

7. భగవదారాధనములో దేహశుద్ధి, పాత్రశుద్ధి, భూశుద్ధి, భూతశుద్ధి, బింబశుద్ధి అను పంచశుద్ధులు చేయవలెను– పంచశుద్ధులు లేని పూజ మంచి ఫలితమును యివ్వదు.

8. ముఖ నియమం :

మూలవిరాట్, తూర్పు ముఖముగా నుంచే అర్చకుడు ఉత్తరముగాను, మూలవిరాట్ దక్షిణముగానుంచే అర్చకుడు తూర్పు ముఖముగాను, మూలవిరాట్ పశ్చిమ ముఖముగానుంచే అర్చకుడు దక్షిణ ముఖముగాను, మూలవిరాట్ ఉత్తర ముఖముగానుంచే అర్చకుడు పశ్చిమ ముఖముగాను వుండి అర్చన చేయవలెను. లేక మూలవిరాట్ ఏ దిక్కుగా నున్నను, మూలవిరాట్‌కు కుడిప్రక్కన వుండి అర్చన చేయవలెను.

9. దేవాలయంలో ఘంట మ్రోగించినందున ఢాకినీ పిశాచములు, అసురులు, బ్రహ్మ రాక్షసులు పారిపోవుదురు.

ఆవాహనం, స్నానం, ధూపం, దీపం, నైవేద్యం, శయనం. ఈ సమయములలో ఘంటానాదం చేయవలెను. అట్లు చేయనిచో ఆ యా క్రియలు నిష్ఫలములుగా నుండును.

10. చతురుపచారములు :

ఆసనం, పాద్యం, పుష్పం, ఆచమనం.

11. ఉపచారాభినయః :

అభిముఖ్యకరం విష్ణోరావాహన మితిస్మృతమ్
పీఠాన్తే పుష్పదానేనత్వాసనం పరికీర్తితమ్
సుఖేనచాసితం పుష్పం స్వాగతః పరికీర్తితమ్
ఇదంకరోమి తుభ్యం భోవచనం త్వనుమానకమ్
అర్ఘ్యం విన్యస్య హస్తేచ పాద్యం పాదాంబుజద్వయే।
పానాచమనం ప్రోక్తం గన్ధః కాయానులేపనం
పుష్పంతు మూర్ధ్ని విన్యస్య ధూపం నాసాపుటేన్యసేత్
దీపం నేత్రేతు సన్దర్శ్య భోజ్యం కరతలేన్యసేత్॥

12. పఞ్చోపచారాః :

ఆసనం, పాద్యం, ఆచమనం, అర్ఘ్యం, ముఖవాసనల్
(ఇది మన్త్రాసనములోనే ఉపయోగించవలెను.)

13. అలంకారాసనములో వ్యక్తార్ఘ్యమును, మన్త్రాసనములో స్పృశార్ఘ్యమును, స్నానాసనములో నివేదనార్ఘ్యమును యివ్వవలెను. అనగా అర్ఘ్యం మూడు విధములని తెలియుచున్నది.

14. ఉదయం పూజకు :

పంకజంచ పలాశంచ తులసీ వనమాలికా
నన్ద్యావర్తంచ మందారం, మాధవీ, చంపకం తథా
పున్నాగం, కైతకీంచాపి, ప్రాతఃకాలార్చనే దశ"

మధ్యాహ్నంనకు :

"శ్వేతాబ్జం, కరవీరంచ, పలాశం, తులసీతథా
ఉత్పలం బిల్వపత్రంచ రక్తోత్పల మథాపి వా
కోవిదారైన పత్రంచ తాపసారికురమేనచ
ప్రోక్తాన్యేతాని పుష్పాణి దశమాధ్యాహ్నం పూజనే"

సాయంకాలమునకు :

"రక్తాబ్జం కుముదంచైవ మల్లికా జాజిమాలతీ
మాధవీ కరవీరంచ హ్రీబేరం గజకర్ణికా
తథా దమనం చైవ సాయంకాలార్చనే దశ"

15. "తులసీ చైవ షాణ్మాసం కేతకీ దిన పంచకం
దినత్రయంచ జలజం కరవీరం దినేదినే"

16. ఏకాదశోపచారాః :

ఆసనం, స్వాగతం, అనుమానం, పాద్యం, ఆచమనం, పుష్పం, గంధం, ధూపం, దీపం, అర్ఘ్యం, ఆచమనం

17. అష్టోపచారాః

ఆసనం, పాద్యం, ఆచమనం, ధూపం, దీపం, అర్ఘ్యం, నివేదన, పానీయం

18. దీప లక్షణం :

"ద్వాత్రింశ ద్వర్తి సంయుక్తం షోడశ ద్వాదశాథవా
మధ్యే దీప సమాయుక్తం దీపలక్షణముచ్యతే
ఏకపర్తి త్రిపర్తిర్వా పంచ సప్త నవాధ వా
మధ్యమ అధమ దీపస్తు సప్తాంగుళ సముచ్ఛ్రయః

19. నీరాజన సేవాఫలం :
కోటయో బ్రహ్మహత్యానా మాగమ్యాగమ కోటయః
నశ్యన్తి సేవనాద్విష్ణోః కుమ్భదీపస్య రాజతః

20. తీర్థ మహిమ :
అవిద్యా మూలనాశాయ జన్మకర్మ నివృత్తయే
జ్ఞాన వైరాగ్య సిధ్యర్థం విష్ణోఃపాదోదకం శుభమ్"

21. పాదుకాధారణ ఫలం :
గరుడో వాహనాదీశః పాదుకా కారమాశ్రితః
పాదుకా ధారణాద్విష్ణోః వైకుంఠం లోకమాప్నుయాత్
అహల్యా శాపనిర్ముక్తా తత్ఫణా త్పాపభంజనమ్
భుక్తి ముక్తిఫలం తేషాం శ్రీపాద స్పర్శనాద్భవేత్
పాదుకాధారణం న్యాణాం సర్వసౌభాగ్యదాయకమ్
అభీష్ట ఫలసిద్ధిశ్చ పుత్రపౌత్ర ప్రవర్ధనమ్
పాదుకాం మూర్ధ్ని ధృత్వాతు సర్వపాపైః ప్రముచ్యతే

22. ప్రసాదమహిమ :
తతస్తు భగవద్యుక్తం ప్రాశ్నీయాన్నియత స్వయం॥

రచయితలకు మనవి

శ్రీ వైఖానస పత్రికకు పంపు రచనలలో ఈ దిగువ విషయములు పాటించ వలెను.

1. కులముల పైనను, మతముల పైనను విమర్శలు వ్రాయకూడదు.
2. మద్యపానము, జంతుహింసలను చేయవచ్చుననే అభిప్రాయములు వ్రాయ రాదు.
3. మనుష్యులలో సప్త వ్యసనములు, అవిసీతి లను ఖండించవలయుననే గాని సమర్థించరాదు.
4. యితర సూత్రములను గాని, యితర ఆగమములను గాని విమర్శించరాదు.
5. న్యాయస్థానములు, వాటి తీర్పులపై గౌరవ భావముంచవలయును.

ఈ ఆశయములు రచయితలు తప్పక పాటించవలసినదిగా కోరుచున్నాము.

D. V. చారి
సంపాదకుడు

అర్చకులకు విజ్ఞప్తి

ఆంధ్ర రాష్ట్రములో ఎన్నో దేవాలయములు కలవు. అందులో వైఖానస ఆగమము ప్రకారము పూజలు జరుగుచున్న ఆలయములు ప్రస్తుతాంశము. కొన్ని దేవాలయములు కుగ్రామములలో చాల బీద స్థితిలో గలవు. పట్టణములలో గల ఆలయములు, భక్తులు ఎక్కువగా వచ్చు ఆలయములు, ఆదాయము ఎక్కువగా గల ఆలయములు, చాలవరకు బాగానే నడచుచున్నవి. వాటిని గురించి యింకొక సారి ముచ్చటించుకుందాము. ఏ విధమైన ఆదాయములేక కడు బీద స్థితిలో అర్చకులు వున్నచోట ఆలయ పరిస్థితి కూడఅట్లాగే వుంటుంది (ఏవో కొన్నిచోట్ల తప్ప). అట్టి ఆలయ అర్చకులకు ఈ విజ్ఞప్తి :

రాబోవు శ్రావణ మానములో శ్రావణ పూర్ణిమ అనగా శ్రీ విఖనసాచార్య వర్ధంతి నాటికి చేయపలసిన కార్యక్రమము. 15-8-96 నుంచి 27-8-96 తేదీలోపు ఆయా దేవాలయములలో గర్భగుడిలో "కోవిలాళ్వారు తిరుమంజనము" జరుపుట. అనగా గర్భ గుడిలో బూజు అది దులిపి, గర్భగుడిని శుభ్రముగా కడిగి, అక్కడ గల మూల మూర్తులకు అభిషేకము జరుపుట. శ్రీ ఆచార్యులవారి విగ్రహము లేక పోయినను, ఒక పటము వుంచి నివేదన జరుపవలయును. ఈ ప్రకారము చేసి శ్రీ స్వామివారి అనుగ్రహము పొందగలము.

ఈ కార్యక్రమము శ్రద్ధగా జరిపించి దిగువ అడ్రసుకు ఆ వూరి పేరు, మూలమూర్తి పేరు వ్రాస్తూ వారి అడ్రసుతో జాబు వ్రాయ ప్రార్థన. వారికి పారితోషికము క్రింద రు. 80/– (యెనుబది రూపాయలు) మనియార్డరు ద్వారా వెంటనే పంపబడును.

చిరునామా :

కార్యదర్శి
శ్రీ వైఖానస దివ్యసిద్ధాన్త నివర్తనసభ
శ్రీ విఖనస ఆశ్రమము
రింగ్‌రోడ్డు
తిరుపతి-517 504.

సంపాదకులు
దీవి విఖనసాచార్యులు
శ్రీ వైఖానస పత్రిక

అర్చకత్వము - ప్రస్తుత పరిస్థితి

D. V. CHARY, Tirupati

19-3-96 వ తేది సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అర్చకుల పరిస్థితి ఏమిటి అనే విషయముపై భిన్న భిన్నాభిప్రాయములతో యున్నారు అర్చక కాంగ్రెస్, అర్చక సేవా సమితి కార్యవర్గ సభ్యులకు తప్ప మిగతా అర్చకులకు (ముఖ్యముగా గ్రామములలో యున్నవారికి) స్పష్టమైన పరిస్థితి యింకా తెలిసినట్లు లేదు. యీ పరిస్థితి తెలుపుచూ తిరుపతిలో శ్రీవైఖనస ట్రస్టువారు ఒక చిన్న పుస్తకము వేసినారు. అది కొంత ఇంగ్లీషులో కొంత తెలుగులో వుండుటచే అందరికీ అర్థము కాకపోవచ్చును.

శ్రీ సౌందర రాజన్, ధర్మరక్షణ సమితి కార్యదర్శి హైద్రాబాదువారు ఈ పరిస్థితులను వివరించుచూ ఒక పుస్తకమును ఇంగ్లీషులో వ్రాసినారు. అందులోని కొన్ని భాగములు తెలుగులోనికి అనువదించి ఇతర వివరములతో ఈ క్రింద యివ్వబడినవి.

31-3-96 వ తేదీన ఎండోమెంటు కమీషనరు వారు అర్చకులకు యిచ్చు వాటాలు, పైకము నిలుపవలసినదిగా ఒక పత్రమును ఇచ్చినారు. 6-4-96వ తేదీన కమీషనరుగారు యింకొక పత్రమును ఇచ్చినారు ఇందులో సుప్రీం కోర్టులో పెండింగు వున్న కేసుల దేవాలయముల జోలికి పోవద్దని చెప్పినారు. అందుచే అర్చక సేవా సమితి ద్వారా వేసిన కేసులో గల ఆలయములకు రక్షణ వున్నది; 19-3-96 వ తేది తీర్పు ఆ ఆలయములకు అన్వయించదు.

19-3-96 వ తేది సుప్రీంకోర్టు తీర్పు అమలు పరచుటకు గవర్నమెంటు వారు రెండు కమిటీలను నియమించవలసియున్నది. ఒకటి అర్చకుల జీతములను నిర్ణయించుటకు, రెండవది అర్చక సంక్షేమ కార్యక్రమ విధానము ఏర్పరచుటకు. ఈ కమిటీలు స్కీమును తయారుచేసి ప్రభుత్వమువారి ఆమోదమునకు పంపెదరు. ప్రభుత్వము వారు ఆరు మాసముల లోపుగా వాటిని సుప్రీంకోర్టు వారికి పంపెదరు. ఈ కమిటీలకు అర్చక ప్రతినిధులు వారి వారి కష్ట సుఖములను స్వేచ్ఛగా తెలుప కొనవచ్చును. G. O. Rt. No. 688, Revenue (End I) dept dated 17-5-96 తేదీన అర్చకుల జీతమునకు సంబంధించిన కమిటీని వేసినారు.

ఈ లోపుగా అర్చక కాంగ్రెసువారి ద్వారాను, విడిగాను కొందరు హైకోర్టుకు వెళ్ళి ప్రస్తుత పరిస్థితి కొనసాగునట్లుగా తాత్కాలిక స్టే ఉత్తర్వులు పొందుచున్నారు. తిరుపతి వగైరా పెద్ద దేవాలయముల అర్చకులు ప్రస్తుత పరిస్థితిని కొనసాగించవలెనని కోరుచూ సుప్రీంకోర్టుకు వెళ్ళినారు. అక్కడ ఆగస్టు నెలకు ఈ కేసు వాయిదా వేయబడినది.

యింతలో తిరుపతి దేవస్థానములో యున్న అర్చకులకు, పంటవాళ్ళకు మనిషికి రు. 1500/- చొ॥న సంభావన పేరుతో జీతమును నియమించుచూ తీర్మానించబడినది. ప్రస్తుతము పని చేయుచున్నవారి సంఖ్యను బట్టి 20-3-96 నుంచి లెక్కకట్టి యిచ్చిన సంభావనను కైంకర్యపరులు తీసుకొన్నారు. కొన్ని దేవాలయములలో ఇంతవరకు ఏ నిర్ణయమూ తీసుకొనలేదు.

ఏ యే దేవస్థానములో ఏమి జరుగుచున్నదో, ఏ యే అర్చక సంఘము వారు ఏమేమి చేయుచున్నారో అందరికీ తెలియుటలేదు. ఎవరి ప్రయత్నము వారిదిగా యున్నది. ఈ మధ్య అనగా జూన్ చివరి వారములో హైద్రాబాదులో వైఖానస యూత్ ఫోరంవారి సారధ్యమున ఒక సమావేశము జరిగినది. ఆ సమావేశములో ఆంధ్రప్రదేశ్ అంతటికీ కలసి ఒక సంఘము పెట్టవలెనని తీర్మానించినట్లు తెలిసినది. "ఆంధ్రప్రదేశ్ అర్చక సంక్షేమ సంఘము" అని దానికి పేరు పెట్టినట్లు తెలిసినది. అర్చక సేవా సమితి కేసుపై తీర్పు వచ్చుటకు ఏమి చెయ్యాలో ఆలోచించవలసి యున్నది.

యిప్పటికైననూ వారి వారి మధ్య గల వైషమ్యములను మరచి, అసూయా ద్వేషములు లేక, నిస్వార్థతతో అర్చక సంఘాలవారు పని చేయవలసియున్నది. విడి విడిగా అర్చకులు ఏమీ సాధించలేరు.

ప్రస్తుతము మిరాశీలు రద్దు కాబడినవి. మర్యాదలు వాటివల్ల ఆదాయము రద్దు కాబడినది. జీతములు యిచ్చుటకు గవర్నమెంటువారు ముందుకు వచ్చుచున్నారు. కనీస వేతనము రు. 2,500/-లు గాను, వారి అర్హతలను బట్టి రు. 5000/- అయిననూ అడుగుటలో తప్పులేదు. ఎందోమెంటు డిపార్టుమెంటులోని ఉద్యోగస్థుల జీతములు చూడవలయును. పనిని బట్టి గౌరవ వేతనముగాని సంభావనగాని నిర్ణయించవలసి యున్నది.

అర్చకులందరూ వారి వారి సంఘముల ద్వారా సమావేశమై తీర్మానములు చేసి ప్రభుత్వమునకు త్వరలో పంప ప్రార్థన.

ఆంధ్రప్రదేశ్ అర్చక ప్రతినిధుల సమావేశము

"కలసి ఉంటే కలదు సుఖం"

హిందూమతానికి ఆది బిందువైన వేదాలకు, వాటి నుంచి విలసిల్లిన ఆగమ శాస్త్రాలకు పరిరక్షకులై, ఆలయాలకు, అర్చక వృత్తికి అంకితమై జీవనం సాగించే ఆధ్యాత్మిక జీవులైన వేలాది కుటుంబాలవారు ఆంధ్రదేశంలో నేడు ఆపదలలో చిక్కుకుని ఉన్నారు. న్యాయం కోసం పోరాటం సాగుచున్ననూ, ఏమి కాను న్నదో అన్న ఆందోళన, అర్థం కాని భవిష్యత్, ఊహకందని మార్పులు, ఇలా ఎన్నెన్నో ఆలోచనలతో, అందరికోసం అర్చించే అర్చకుని పరిస్థితి, జీవన భృతి అగమ్యగోచరమైనది. వయస్సు ననుసరించి దేహంలో మార్పు ఎంత సహ జమో కాల ప్రభావం వల్ల సమాజంలోని అనేక వ్యవస్థలు కూడా మార్పుకు గురి కావడం అంతే సహజం. తన ప్రమేయం లేకుండా జరిగే ఈ మార్పుకు అను గుణంగా తాను మారి, మిళితమై ముందుకు సాగిపోగల ధైర్యం, ఓర్పు, నేర్పు, తెగువప్రతి మనిషి సంతరించుకోవాలి. అందుకు కొంత మార్గదర్శకత అవసరం. అట్టి పని సేవా సంస్థలు చేస్తే బహుళ ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ అవసరం అర్చకులకు కొన్ని దశాబ్దాల క్రితమే వచ్చినది. అందుకు తగినట్లుగా ఎన్నో సేవా సంస్థలూ వెలిశాయి. వెలుస్తున్నాయి కూడాను. ప్రతి జిల్లాకు మూడు నాలుగు తక్కువ కాకుండా ఉన్నవి. ప్రస్తుతం వీటిలో చాలా సంస్థలకు అనేక రకాల యుగ్మతలు- కార్యకర్తలు కొరవడి కొన్ని, ఆర్థిక స్థితి బాగుండక కొన్ని, సంవత్స రాల తరబడి నాయకత్వం మార్పులేక కొన్ని-అంతేకాదు కసిన చందాలు కట్టని నభ్యులు, రేయింబవళ్ళు కార్యకర్తలు కృషి చేసినను, వారిని హర్షింపక, వారి కృషికి స్పందించక పైరాగ్యపు మాటలు చెప్పే పెద్దలు, ఇలా అనేకానేకమైనవి.

ఇన్ని ప్రతికూల పరిస్థితులలోనూ, కొన్ని సంస్థలవారు మంచి కార్యక్రమాలు చేయుచునే యున్నారు. వారి కృషి నిరంతరం సాగాలంటే ఆంధ్రదేశంలోని అర్చకసేవా సంస్థలు అన్నియు కలసి "సమైక్యవేదిక" ఒకటి ఏర్పరచుకోవాలని కొందరు విజ్ఞులైన పెద్దలు, శ్రేయోభిలాషులు, హితులు ఏనాటినుంచో అభిలషిస్తు న్నారు.

అట్టి అభిలాషను కార్యాచరణంగా....

ది. 7-7-96 ఆదివారంనాడు, బాగ్ అంబర్‌పేట, అహోబిల మఠ కళ్యాణ మండపమందు, ఆంధ్రప్రదేశ్ అర్చక ప్రతినిధుల సమావేశము జరిగినది. ఈ సమావేశమునకు శ్రీ గోవర్ధనం శ్రీనివాసాచార్యులు, (అడ్వకేట్-ఆంధ్రప్రదేశ్ హైకోర్టు) అధ్యక్షత వహించిరి. కాకతీయ సిమెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ P. వెంకటేశ్వర్లుగారు ఛైర్మన్, ధర్మరక్షణ సమితి వారు ముఖ్య అతిథిగా విచ్చేసిరి. శ్రీ వి. పి. రాఘవాచార్యులుగారు Ex M.L.C. (ప్రెసిడెంట్-తెలంగాణా అర్చక సమాఖ్య) జ్యోతి ప్రజ్వలనం గావించిరి.

శ్రీ డాక్టర్ T.K.N. చారిగారు స్వాగతోపన్యాసమిచ్చిరి. శ్రీ ప్రొఫెసర్ M. V. సౌందరరాజన్‌గారు-కార్యదర్శి ధర్మరక్షణ సమితివారు, అర్చక కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ సోమరాజుపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, సెక్రెటరీ శ్రీ T. రామాచార్యులుగారు, శ్రీ ప్రభుల్ల చంద్రగారు; అర్చక సేవాసమితి అధ్యక్షులు శ్రీ దీవి కోదండరామశర్మగారు; తూ.గో.జి. అర్చక కాంగ్రెస్ సెక్రెటరీ శ్రీ K.V.S.R.N. ఆచార్యగారు; శ్రీ D. భరతాచార్యులుగారు; శ్రీ P. సీతారామభార్గవగారు, శ్రీ అల్లవరపు సూర్యనారాయణశాస్త్రిగారు, శ్రీ వి.రామకృష్ణమాచార్యులుగారు, అర్చక సమస్యలపై ఉపన్యశించిరి. రాష్ట్రం నలుమూలలనుండి మూడువందల మంది అర్చక ప్రతినిధులు పాల్గొనిరి. ఈ సమావేశమును వైఖానస యూత్ ఫోరమ్, ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు శ్రీ దీవి శ్రీనివాస కృష్ణగారు, బాగ్యనగర్ శాఖఅధ్యక్షులు శ్రీ పి. శేషాచార్యులుగారు, ప్రధాన కార్యదర్శి పెద్దింటిరాంబాబుగారు ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించినారు. శ్రీ R. B. శేషసాయి రామాచార్యులు, కోశాధికారి, వందన సమర్పణ గావించిరి.

తీర్మానములు

1. ఎండోమెంట్స్ కమీషనర్ వారు సుప్రీంకోర్టు తీర్పు అనంతరం అర్చకులకు అర్చకుల హక్కులకు భంగం కలిగిస్తూ చేసిన అన్ని సర్క్యులర్‌లను, ఆర్డర్‌లను బేషరతుగా ఉపసంహరించాలని తీర్మానించడమైనది.
2. రాష్ట్రి వ్యాప్తంగా అర్చకుల అధీనంలో గల భూములనుండి అర్చకులను తొలగించరాదని తీర్మానించడమైనది.
3. ఇటీవల గుంటూరు జిల్లా పాలడుగు గ్రామంలోని అర్చకుల మీద దేవాదాయ శాఖవారి వేధింపు చర్యలను ఏకగ్రీవంగా ఖండిస్తూ తీర్మానింపడమైనది

4. సుప్రీంకోర్టులో మరికొన్ని రిట్ పిటిషన్‌లపై తీర్పురావలసి ఉన్నది. తీర్పు లన్నియు వచ్చేవరకు, స్టేట్‌గవర్నమెంట్‌వారు, దేవదాయ శాఖవారు, యథా పూర్వ స్థితిని కొనసాగించవలయునని కోరుచూ తీర్మానించడమైనది.

5. సుప్రీంకోర్టు అర్చకుల వంశపారంపర్య హక్కులపై తీర్పు ఇచ్చిన తదనం తరం, దేవాదాయ, ధర్మాదాయ శాఖవారు అర్చకులకు ఏ విధమైన ఆధా రములు చూపకుండ అర్చకుల జీవనోపాధికి ఆటంకం కలుగజేయు చున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి ఇద్దరు అర్చక ప్రతినిధులతో అర్చకుల సంక్షేమం కొరకు ఏ విధమైన నిర్ణయం తీసుకోకుండగా, మరియు దేవాలయములోని అర్చకులకు తగినంత జీత భత్యములు ఏర్పాటు చేయకుండగ, అర్చకుల రాయితీలను రద్దుపరచి అర్చకులను వేధించు చున్నారు. ఈ వేధింపు చర్యలకు ఈ సభ తీవ్ర నిరసన తెలియజేయు చున్నది.

6. రాష్ట్రీ వ్యాప్తంగా ఉన్న అన్ని అర్చక సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు కాబడిన ఆంధ్రప్రదేశ్ అర్చక సంక్షేమ సంఘమువారి సహకారంతో అర్చక కాంగ్రెస్‌వారు జరుపబోవు మహా జన సభలో, ముఖ్య మంత్రిగారికి, దేవాదాయశాఖా మంత్రి మొదలగువారికి వినతిపత్రములను సమర్పించుటకు తీర్మానించడమైనది.

7. దేవాలయ వ్యవస్థలకు మూలస్తంభమైన అర్చకులను వేధించుటవలన దేవా లయ వ్యవస్థ నశించుచున్నది. దీనివలన దేశ సంస్కృతి, సమైక్యతలకు భంగము కలుగును. గాన ప్రభుత్వము వారీ విషయమును దృష్టియందిడు కొని సంస్కృతి పరిరక్షణ చేయవలసినదిగా కోరుచూ తీర్మానించటమైనది.

అర్చక లక్షణం

శ్లో ।। వైఖానసేన సూత్రేణ నిషేకాది క్రియాన్వితం:
అధ్యాత్మ గుణ సంయుక్తో నిత్యస్వాధ్యాయ తత్పరః
వృత్తవాన్ సత్యవాదీచ స్నానశీల్చయోగవిత్
గృహస్థో బ్రహ్మచారీ వా భక్త్యైవాఽర్చన మారభేత్
యదోపనయనా ద్రౌతద్విధినార్చన మ్మర్హతి
ప్రతిష్టాముత్సవం కర్తుం బ్రహ్మచారీ నమర్హతీతి.

ఉత్తమ విద్యార్థులకు బహుమతులు

శ్రీ వైఖానస యూత్ ఫోరం, ఆంధ్రప్రదేశ్ విజయవాడ వారు తమ వార్షికోత్సవ సందర్భంగా ప్రతి ఏటా ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న విషయం శాఖీయులందరకు విదితమే. 1995-96 విద్యాసంవత్సరంలో 7, 10 తరగతులు, ఇంటర్, బి.ఏ., బి.కాం., బి.యస్.సి, ఇంజనీరింగ్ పట్టభద్రులు, పోస్ట్‌గ్రాడ్యుయేట్లుగా విశిష్టమైన మార్కులతో (60% ఆపైన) ఉత్తీర్ణులైనవారు తమ మార్కులలిస్టు ఫోటోస్టాట్ కాపీని 20-8-97 తేదీలోగా కార్యదర్శికి పంపవలసినదిగా కోరుతున్నారు.

ది 28-8-96 బుధవారం శ్రావణ పూర్ణిమ రోజున విజయవాడలో ఫోరం వారు సామూహిక ఉపాకర్మలు నిర్వహిస్తారు. ఆసక్తిగల వారు ది 20-8-96 తేదీలోగా రు. 100/- చెల్లించి నమోదు చేయించుకొన గోరుచున్నారు.

ఉత్తర ప్రత్యుత్తరములకు :
ప్రధాన కార్యదర్శి,
వైఖానస యూత్ ఫోరం, ఆంధ్రప్రదేశ్,
1-4/6-18 కామకోటి నగర్, విజయవాడ-520012

నిత్యానుష్ఠానక్రియ

శ్లో॥ బ్రాహ్మే ముహూర్తేచోత్థాయ నారాయణమనుస్మరేత్
కృత్వా సూత్రోక్త విధినా శౌచాదీని యథావిధి
స్నాత్వా స్నాన విధానేన ధృత్వామృదేపునః
ఊర్ధ్వపుండ్రాణి సందార్య విధినా కేశవాదిభిః
ధృత్వా పవిత్ర పద్మాక్ష తులసీమణిమాలికాః
ధృత్వోభయ పవిత్రేచ తథా సన్ధ్యాముపాస్యచ
సమాప్య నిత్య కర్మాణి మహామన్త్రాదికం జపన్
అరుణంతు జపిత్వైవ నారాయణ మతఃపరమ్
ఉష్ణీషేణచ పంచాంగ భూషణైస్తు విభూషిత-ఇతి

శ్రీనివాస వందనం

శ్రీమతి బృందావనం రంగనాయకి,
హుజూర్‌నగర్.

శ్రీ శేషశైలేశ శ్రీనివాసప్రభూ
పాదాబ్జ యుగళికి వందనంబు
నార్తి నెడబాపు ఆదినారాయణా
వరదాభయ హస్త వందనంబు
ఆనందనిలయవాస వేంకటనాథ
వజ్రమకుటధారి వందనంబు
ఘనసార కస్తూరికాతిలక శ్రీనివాస
మణిమయాలంకార వందనంబు
తిరుమలాధీశ ! పుష్కర తీరమందు
నిత్యకళ్యాణ భోగాలు నిచ్చలుగను
అమరియున్నవి అమరేంద్రవంద్య నీకు
అందుకొనుమయ్య శతకోటి వందనములు

పద్మావతీ వందనం

అలమేలు మంగమ్మ ఆర్తితో సేవింతు
అపరంజి బొమ్మ మాయమ్మ నతులు
నీదు బిడ్డను కావ నిప్పుడే రావమ్మ
కరుణ బిడను కోరి కాంచుచుంటి
సకల సద్గుణరాశి స్వామికి నా మనవి
విన్నవించగదమ్మ విపులముగను
శ్రీనివాసుని పాదసేవలో నా జన్మ
ధన్యమగువరము నాకు యెల్లవేళ
వెంకటేశు జపము విడవకుండ
నన్ను దరి జేర్చి బ్రోచుట ధర్మమగును
దయను గనుమమ్మ తండ్రికి తెలుపుమమ్మ
మొరను వినుమమ్మ మేలు మహవనమ్మ.

అర్చకుల భూములపై హైకోర్టు ఇచ్చిన "స్టే" ఉత్తర్వులు పొడిగింపు

ఆంధ్రప్రదేశ్ అర్చక కాంగ్రెసు అర్చకుల ఆధీనంలో గల భూములను యథాతథంగా ఉంచాలని కోరుతూ గత మే మాసంలో హైకోర్టు నందు 9,874/96 నెంబరు గల రిట్ పిటీషన్ దాఖలు చేయగా, ఆనాడు 8 వారాల వరకు తాత్కాలిక 'స్టే' ఉత్తర్వులు మంజూరు చేసిరి. కానీ కోర్టు వారిచ్చిన గడువు ముగిసినందున మరల "స్టే" ఉత్తర్వులను పొడిగించమని కోరగా పై రిట్ పిటీషన్ పై తిరిగి ఉత్తర్వులు జారి చేసేవరకు గతంలో ఇచ్చిన "స్టే" ఉత్తర్వులను పొడిగిస్తూ, అర్చకులకు అనుకూలంగా ఆదేశాలు జారీ చేశారని, రాష్ట్ర అర్చక కాంగ్రెసు ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ టి. రామాచార్యులు తెలియజేశారు.

కొవ్వూరు మండల అర్చక మీటింగ్

ది 26–5–96న కొవ్వూరు గోష్పాద క్షేత్రమున వేంచేపియున్న శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ సుందరేశ్వరస్వామి ఆలయమునందు శ్రీ మానేపల్లి వెంకటసూర్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతన కొవ్వూరు మండల అర్చక సమావేశము జరిగి నూతన కార్య వర్గముగా ఈ క్రింది వారిని ఎన్నుకొనిరి.

అధ్యక్షులు : శ్రీ మానేపల్లి వెంకట సూర్యనారాయణ మూర్తిగారు, కొవ్వూరు
ఉపాధ్యక్షులు : శ్రీ గోవర్ధనం పట్టాభిరామాచార్యులుగారు, వాడపల్లి.
ప్రధానకార్యదర్శి : శ్రీ వెలవలపల్లి సత్యనారాయణగారు, కుమారదేవం
కార్యదర్శి : శ్రీ పెద్దింటి సత్యనారాయణాచార్యులుగారు, కుమారదేవం
కోశాధికారి : శ్రీ పెదపూడి వీరవెంకట సుబ్రహ్మణ్యంగారు చేములూరు

వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకొనుట జరిగింది.

తీర్మానములు :

1. అర్చక వంశములో గల వృద్ధ అర్చకులకు, పిల్లంతపులకు, అవివాహితులకు అర్చక విద్యార్థులకు జీవన రక్షణ కల్పించాలని,
2. అల్ప సంఖ్యాకులైన అర్చక వంశీయులకు అన్యాయం చేయకుండా ఆలయాలు ఆచార సాంప్రదాయాలు కాపాడాలని,
3. ఆలయ స్థిర ఆస్తులను పరిరక్షిస్తూ, క్రొత్త దేవదాయ ధర్మదాయ చట్టాన్ని రద్దు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సంఘ సమావేశము ఏకగ్రీవంగా తీర్మానించింది.

అర్చకులకు నష్టపరిహారం ఇవ్వాలి

రాష్ట్ర అర్చక కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ అర్చక కాంగ్రెస్ అత్యవసర కార్యవర్గ సమావేశం విజయవాడలో పున్నమ్మతోట నందలి శ్రీ బోధానంద ముష్యాశ్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోమరాజుపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారి అధ్యక్షతన జరిగినది.

సమావేశములో రాష్ట్ర అర్చక కాంగ్రెసు ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ టి. రామాచార్యులు ప్రసంగిస్తూ దేవాదాయ చట్టంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును విశదీకరిస్తూ, 1972వ సంవత్సరములో అర్చకుల వంశపారంపర్య హక్కు రద్దు చేస్తూ, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికి, దేవాలయ వ్యవస్థ చిన్నాభిన్నమై పోతుందనే భావనతో తమిళనాడులో ప్రభుత్వం అమలు చేయుటలేదని, అలానే ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా రాష్ట్ర ప్రభుత్వం చేయాలని వివరించారు.

పేద, మధ్య తరగతికి చెందిన ఈ అర్చకులు కొన్ని తరతరాలుగా అర్చక సర్వీసు గావించుచూ, అనుభవించుచున్న భూములపై అర్చకులకు రైట్స్ ఆఫ్ ప్రాపర్టీస్ హక్కు ఉంటుందని, దానిని భంగపరచటం రాజ్యాంగ విరుద్ధమని ఒకవేళ అలాంటి మార్పుచేస్తే నష్టపరిహారం చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ రామాచార్యులు విజ్ఞప్తి గావించారు.

హైదరాబాద్‌లో త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి పద్ద తేదీలు తీసుకొని, రాష్ట్ర అర్చక మహాసభ ఏర్పాటు చేయుటకు ఆ సభా నిర్వహణ ఏర్పాట్లకు ఈ దిగువ వారితో ఒక కమిటీను ఏర్పాటు చేయడమైనది.

1. కె.వి.యస్.ఆర్.యన్. ఆచార్యులు (రాజమండ్రి)
2. యం. వి. సుబ్బారావు (భీమవరం)
3. వి. రామకృష్ణమాచార్యులు (విజయవాడ)
4. కొల్లిపర సుబ్బారావు (నరసరావుపేట)
5. ఉదయగిరి సీతారామాచార్యులు (ఒంగోలు)
6. శ్రీ కంఠం నందీశ్వర్ (నంద్యాల)
7. కె. రామాచార్యులు (గుంతకల్)

8. బెల్లంకొండ సుబ్రహ్మణ్యం(కడపజిల్లా)

9. గోలి రాధాకృష్ణమూర్తి (హైదరాబాద్)

ఎండోమెంట్స్ అధికారులు అర్చకుల ఆధీనంలోగల భూములను స్వాధీనం చేసుకోరాదని, ప్లేట్ కానుకలు, కొబ్బరిచివ్వలు తీసుకొనకుండా నిలుపుదల చేయరాదని అర్చకులకు అనుకూలముగా హైకోర్టు, జిల్లా కోర్టు తాత్కాలిక "స్టే" మంజూరు చేశారని, వివరములను రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యస్. సుబ్రహ్మణ్యశాస్త్రి, కార్యదర్శి కె. ప్రపుల్లచంద్ర తెలియజేశారు. సమావేశములో వివిధ అర్చకుల సమస్యలను అర్చకం రామానుజభట్టాచార్యులు, అర్చకం రామచంద్ర దీక్షితులు, కె. సుబ్రహ్మణ్య శివాచార్య, ఉదయగిరి వెంకట శేషాచార్యులు, కె.వి.యస్.ఆర్. యస్. ఆచార్యులు, యం.వి. సుబ్బారావు మొదలగువారు ప్రసంగించిరి.

సమావేశమునకు రాష్ట్రములోని 20 జిల్లాలనుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు హాజరైరి.

పాచక లక్షణమ్

శ్లో॥ పాచకః పరిచార్యస్యాత్సచనాలయ పంగతః
హవిష్పాక విధానంచ శౌచాచార పరాయణః
అర్చకస్య మహాయార్ధ్య కింకరాః పరిచారకాః
బహుకార్యకరాశ్చైతే గ్రాహ్యాస్తు పరిచారకాః
సమ్మార్జన కరశ్చైవ తథాస్యాదుపలేపకః
దీపోద్దీపయితాచైవ పాత్రశోధనకారకః
పానీయ వాహకశ్చైవ పుష్పావచయ కారకః
ధూపదీపాది కర్తాచ గంధ పేషణ తత్పరః
తత్త త్పరిచ్ఛదా హర్తా తథైవ బలివాహకః
ఏవమాదీని కార్యాణి కుర్వంతి పరిచారకాః

పాఠకాభిప్రాయ(ము) వేదిక

ప్రియమైన సంపాదకులకు- ఆర్యా,

మన వైఖానస పత్రిక జూన్ నెల సంచిక అందుకున్నాను. అందు ప్రచురితము లైన అంశములు నా అభిప్రాయమును తెలియపరుస్తున్నాను.

1. ఆత్రేయ శ్రీనివాసుల వారిచే వ్రాయబడిన "వేదమంత్రము" వ్యాఖ్యాన సహితముగా చదువరులకు జిజ్ఞాసపరులకు పఠనీయముగా నున్నది.

2. అపరోక్షిత శిక్షికన శ్రీ రొంపిచర్ల కోదండరాము పాకయాజిగారిని గూర్చి వ్రాస్తున్న విషయము ఆసక్తిదాయకముగను, విజ్ఞానదాయకముగను నున్నది. కనుక దీనిని సంపూర్ణముగా ప్రచురింపగోరుచున్నాను.

3. ఆనందానుభూతి శిక్షికలో "శ్రీ అగ్నిహోత్రం యోగానంద నరసింహాచార్యులు గారిచే రచింపబడిన "శ్రీ వికనోమని" అవిర్భావము గూర్చి చారిత్రకమైన కాల నిర్ణయము, అవతరించిన ప్రదేశము (నైమిశము) గూర్చి చక్కగా పరిశోధనాత్మకంగా వివరించినందున మిక్కిలి సంతోషము కలిగించినది. వారికి నా అభినందనలు.

4. "కలియుగ వైకుంఠము-నైమిశము" శిక్షికతో శ్రీచక్రవర్తుల సుబ్బారావుగారు నైమిశములో జరిగిన దేవాలయముల ప్రతిష్టావనోత్సవ వైభవాన్ని కన్నులకు కట్టినట్లుగా చదువరులకు అట్టి ప్రత్యక్షానుభూతిని కలిగించునట్లు వ్రాసినందుకు అభినందనీయులు. ఇస్లాం మతంలోని ఐదు సూత్రాలలో ఒకటిగా మహమ్మదీయుడు అయిన ప్రతివాడు తన జీవితకాలంలో ఒకసారి అయినా మక్కాను దర్శించాలని మహ్మదు ప్రవక్త చెప్పారు. అదే విధంగా వైఖానసుడు అయిన ప్రతి ఒక్కరు తన జీవిత కాలంలో ఒక్కసారి అయినా నైమిశారణ్య దర్శనం చేయుట అవసరం అని నిబద్ధించితే మంచిదేమో ! ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం వైఖానసులందరిమీద ఉన్నదని నా అభిప్రాయం.

5. "అర్చకుల తక్షణ కర్తవ్యం" అనే శిక్షికన శ్రీ D.V. వారిగారి మనోగతమును నేను అభినందిస్తూ దానిని సమర్థిస్తున్నాను. ఈ విషయములో నాకు తెలిసిన విషయాల్ని నేను ప్రకటితం చేయాలి అనుకుంటున్నాను. శ్రీ వికనసాచార్యులు వారి అభిప్రాయాలు అభినందనీయాలు. నిష్పక్షపాతంగా వాస్తవ స్థితిని మనం అందరం గమనించటం మన అందరి

కర్తవ్యం. మన వైఖానస సమాజ శ్రేయస్సు కోసమే అన్ని సంఘాలు పని చేస్తున్నప్పటికి సుప్రీంకోర్టు వ్యవహారం విషయంలో మాత్రం అర్చక కాంగ్రెసువారు (నాయకులు, అనుయాయులు కూడ) వైఖానస అర్చకులకు పూర్తి యదార్థాన్ని వివరింపక తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పవలసి వస్తున్నందుకు విచారిస్తున్నాను. అంతేకాక అట్టి తప్పుదోవ పట్టించేవారి వార్తల, విషయాలకు మాత్రం అనవసర ప్రాధాన్యం ఇచ్చి (మీ) మన పత్రికలో ప్రచురించటం శోచనీయం. ఎందువలన అంటే అర్చక సేవా సమితి వారిచే వేయబడిన సుప్రీంకోర్టులోని W.P. 696/87 నెంబరు గల పిటీషను విచారణకు రాలేదు. విచారణకై బెంచ్ ఏర్పడలేదు. వాదోప వాదనలు జరుగలేదు. ఇంకను సుప్రీంకోర్టు వారి "స్టే"లో మనమంత మనుగడ సాగిస్తున్నాం.

6. ఇప్పుడు ఇవ్వబడిన తీర్పు సుప్రీంకోర్టులోని W.P. 638/87 1088, 1090, 174/90 మరియు 168/88, 170-1/8/88, 2/90, 3/93; 4/93 నెంబర్లకు ఆ నెంబర్ల కిందికివచ్చే పార్టీలకు మాత్రమే వర్తిస్తుంది. ఈ విషయాన్ని అర్చక కాంగ్రెసువారు వైఖానస సోదరులకు మనం ఓడిపోయాం అనే ప్రచారం చేస్తున్నారు. ఇది మిక్కిలి విచారించాల్సిన విషయం.

7. కనుక వైఖానసార్చకులకు నేను మనవి చేసేది ఏమిటంటే W.P. 696/87 కిందకి వచ్చేవారికి ఎవ్వరికి ఇంతకుముందు ఇవ్వబడిన సుప్రీంకోర్టు తీర్పు వర్తించదు. ఈ విషయం అంతా స్పష్టంగా తెలుసుకోగోరుచున్నాను. మన పత్రిక (మీ) ఈ విషయాన్ని వచ్చే సంచికలో విలంబనం చేయకుండా ప్రచురిస్తే మంచిది. 'బ్రాహ్మణానాం అనేకత్వం' అన్నట్లు 'వైఖనసానాం అనేకత్వం' అనే నానుడి రుజువు కాకుండా చూచుకోవాల్సిన బాధ్యత మన అందరిమీద వున్నది. అంతేకాక శ్రీ విఖనసాచారిగారు అన్నట్లు మనం సంఘబలాన్ని నిరూపించుకుంటూ సుప్రీంకోర్టు ద్వారా శాశ్వతమైన మనకు అనుకూలమైన తీర్పు వచ్చేందుకు మన కోసమై సుప్రీంకోర్టులో కృషి చేస్తున్న సంఘానికి బలం చేకూర్చుకోవలసిన అవసరం ఎంతైనా వుందని గమనించాలి. ఏ సంఘంవల్ల మేలు జరిగినా వైఖానసులందరకు వర్తిస్తుంది. వారు ఏ ఇతర సంఘాలలో ఉన్నప్పటికి కనుక మనం ఏ సంఘం ద్వారా శాశ్వతమైన, ఉత్తమమైన పరిష్కారం సాధించగలమో ఆ సంఘానికి

చేయూత నివ్వడం మన అందరి బాధ్యత అని మనవి చేస్తున్నాను. ఇందులో ఏవైనా తప్పులు, పొరపాట్లు దొర్లినట్లయితే రాజహంస క్షీరమును స్వీకరించి నీటిని విడిచినట్లుగా మంచిని స్వీకరించి తప్పులను విడువవలసినదిగా కోరుకుంటున్నాను.

సుజన విధేయుడు,
"శ్రీ లలిత భారతి" లక్ష్మీనరసింహాచార్య- తనయుడు,
దీవి శ్రీ హర్షవర్ధనాచార్యులు
పట్టాభిపురం, గుంటూరు - 6.

P.S. : ఇటీవల అర్చక సేవానమితి వారిని, అర్చక కాంగ్రెసు వారిని వారి నాయకులను గుంటూరు R అగ్రహారంలో ఒక కళ్యాణ మంటపంలో సమావేశ పర్చటం జరిగింది. ఒకే వేదికపై ఒకేచోట కూర్చున్నవారి అభిప్రాయాలు ఒకటిగా చేయలేకపోయారు కార్యనిర్వాహకులు. అర్చక వర్గమువారు కూడ కలిపే ప్రయత్నాలు విఫలమైనవి అప్పట్లోనని గమనించండి.

పవిత్రభూమికి పరమ పవిత్రత

శ్రీ మద్విభవో మహీంద్రులు నైమిశారణ్యంలో ప్రవేశించి, పవిత్రభూమికి పరమ పవిత్రత సమకూర్చారు. మహామహిమ శ్రీమాన్ పరాశరం వేంకట రామాచార్యులు గారి సత్సంకల్పముతో ప్రారంభించబడి, శ్రీమద్వైఖానసకుల తిలకుల పట్టుదలతో ఆలయాది నిర్మాణములు. మహాప్రతిష్ఠాదికము బహదూరప్రదేశంలో, మహా వైభవోపేతంగా జరిపించబడడం మన జాతి గర్వించదగిన విషయము. అప్పట్లో ఆరోగ్యం సరిగా లేకపోవడం, మా ఇంట్లోమా చిరంజీవి వివాహ మూలంగానూ అవకాశం కుదరకపోవడం మూలంగాఅందులో పాల్గొనక లేకపోయాను.

కనక మన శ్రీవైఖానస పత్రిక ద్వారా 'కలియుగ వైకుంఠం నైమిశం' అను శ్రీ చక్రవర్తుల సుబ్బారావుగారి వ్యాసముతోనూ "ఆనందానుభూతి" అను శ్రీమాన్ అగ్నిహోత్రం యోగానంద నరసింహాచార్యులుగారి వ్యాసము ద్వారాను, పాఠకులకు అందించి అస్మదాదులకు తృప్తి కలిగించిన రచయితలకు పత్రికా నిర్వాహకులకు నా ధన్యవాదములు తెలుపుకుంటున్నాను.

ఇట్లు
భగవద్భాగవత కైంకర్యాభిలాషి
పెద్దింటి కేశవస్వామి, మండపాక

శరద్రుతుచర్య

డాక్టర్ దీవి కోదండరామాచార్యులు
అసిస్టెంట్ ప్రొఫెసర్
ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల
విజయవాడ

ఆశ్వయుజ, కార్తీక మాసములు రెండు నెలలు కాల వ్యవధి శరత్ ఋతువుగా వ్యవహరింపబడును. ఈ ఋతువునందు ఆకాశము తెల్లని మేఘపంక్తులతో కూడియుండును. భూమికొద్ది పాటి బురద కలిగి, ప్రకాశవంతమైన రెల్లు పుష్పములు, ఏడాకుల అరటి, కలువలు, పెరిగి పచ్చనైన పైరులతో కూడియుండును. మేఘపంక్తులు తొలగగవే(ప్రసరించబడిన తీక్షణ కిరణములు గలిగి సూర్యుడు బభ్రు వర్ణములో (కపిలవర్ణం) ప్రకాశించుచుండును. దిక్కులు నిర్మలములై క్రొంచ పక్షుల పరుసలతో వ్యాపించి సుందరముగ మండును. తటాకాదులు ఒకింత నిర్మలములై, చేపలు, హంసలు, మొదలగు జలచరములయొక్క సంచారముచే ఏర్పడిన ఎత్తైన అలలతో ఒప్పారుచుండును, వర్షా కాలపు శీతాకాలపు ధర్మములు రెండు కూడా ఈ ఋతువునందు కలసి వుండును

శరద్రుతువునందు పిత్తము స్వస్థానమును వీడి శరీరమంతటా సంచరించుచుండును. (పిత్త ప్రకోపావస్థ) కనుక శరద్రుతువునందు పిత్తశామకమైన ఆహార, విహారములచే ఆరోగ్యమును కాపాడుకొనవలెను.

శరద్రుతువునందు ఆచరింపదగినవి : పిత్త శామకద్రవ్యములలో ఘృతము అత్యంత శ్రేష్ఠమైనది. అట్లే రసములలో తిక్తరసము శ్రేష్ఠమైనది. కనుక ఈ ఋతువునందు తిక్త ఘృత పానము మిక్కిలి శ్రేష్ఠము. పిత్తశమనమునకు విరేచనకర్మ శ్రేష్ఠమైన శోధన ప్రక్రియ. కనుక ప్రతివారు శరద్రుతువునందు తప్పక విరేచన ఔషధము తీసుకొనవలెను. రక్తము, పిత్తమునకు ఆధారముగా నుండును గనుక పిత్తశమనమునకు రక్తమోక్షణము కూడా ఈ ఋతువునందు తప్పక ఆచరించవలసిన ప్రక్రియ. (రక్తమోక్షణము అనగా ఉదాహరణకు: రక్తనాశములలో రక్త ప్రమాణము ఎక్కువై కొందరిలో రక్తపోటు ఎక్కువగును (బి.పి) అట్టివారు తరచు తప్పక కొంత రక్తమును తీయించుకొనుచుందురు: సిరలనుండి అలా కొంత రక్తమును తీయు విధానమును ఆయుర్వేదమున రక్త మోక్షణము అందురు. అట్లే ఆరోగ్యవంతులు కూడా ఈ ఋతువునందు కొంత రక్తమును దానము చేయుట ఆరోగ్యమునకు చాలా మంచిది. వగరు, తీపి, చేదు రసములు గల ఆహారములు ఈ ఋతువునందు తగినంత ఎక్కువగా వాడుచుండవలెను. తేలికగా అరుగు ఆహార పానీయములు సేవించుచుండవలెను. శాలి

ధాన్యము, షష్టిక ధాన్యము, (మేలిరకపు సాళవా బియ్యం) గోధుమ, యవలు, పెసలు, చక్కెర, తేనె, పొట్లకాయలు, ఉసిరికాయ, ద్రాక్ష, పేట మాంసం ఇది ఈ ఋతువు నందు తినుట ఆరోగ్యమునకు మంచిది. ఈ ఋతువులో కడుపు నిండుగా కాక, ఒక ముద్ద తక్కువగా తినుట మంచిది. పగలు బాగా సూర్యరశ్మి, రాత్రిపూట బాగుగా వెన్నెల, అగస్త్య నక్షత్ర ప్రభావము సోకి గుణవంతమైన, తియ్యగా నుండు నీటిని ఈ ఋతువునందు త్రాగుచుండవలెను. సన్నమైన, పరిశుభ్రమైన పట్టు వస్త్రములు మొదలగునవి ధరించవలెను. చిన్న చిన్న పడవలు (తెప్పలు) మొదలగు వానిపై ఎక్కి జలవిహారము చేయుట ఈ ఋతువు నందు మానసిక, శారీరక ఆరోగ్యమునకు మంచిది.

గ్రీష్మఋతువు నందు సూర్యుడు తన తీక్షణమైన కిరణములచే తపింప చేయుటచే జీవ కోటి సహజ శక్తిని కోల్పోయి బలహీనమగును. (ఆదానము). దానికి ప్రతిగా శరత్ ఋతువు నందు చంద్రుడు మిక్కిలి తెల్లనైన వెన్నెలచే ప్రకాశించుచు, తన కిరణములచే భూమిపై అమృత ధారలు కురిపించుచు తిరిగి జీవకోటికి సహజ శక్తిని ప్రసాదించుచు (విసర్గము) కనుక ప్రతివారు ఈ ఋతువు నందు తప్పక సాయంత్రం 6 నుండి 9 గంటల మధ్య కొంత తడవు వెన్నెలలో గడపవలెను. (రాత్రి 9గం॥ దాటిన క్రమముగా మంచు ప్రారంభమగును. కనుక ఎక్కువ సేపు బైట సంచరించరాదు, అట్లే ఈ ఋతువులో వచ్చు కార్తీక పున్నమి నాడు ముఖ్యముగా ఇండ్లలో వుండు స్త్రీలు కూడా ఉపవాసముండి, సాయం సమయములో వెన్నెలలో దేవాలయములకు రావటం, అట్లు మొదలగునవి వండి కొంత తడవు వెన్నెల సోకునట్లు చంద్రునకు నివేదించటం మొదలైన ఆచారాలు ప్రకృతి ప్రసాదించే అమూల్యశక్తిని పొందు అర్థవంతమైన అలవాట్లు).

శరద్ఋతువు నందు వర్జనీయములు : కడుపు నిండుగా తృప్తి తీరా భుజించరాదు. పెరుగు, క్షీరములు, నువ్వులునూనె, వస తినకూడదు. మంచు, ఎండలలో తిరగరాదు. పగటి నిద్ర, తూర్పు దిక్కు నుండి వచ్చుగాలి సేవించ కూడదు. బాగా ఎండ తగలని మాయ మూలగ చెట్లచే మూసుకుపోయిన ప్రాంత మందలి జలము తాగరాదు.

జలపానము-నియమములు :

నీరు జీవనాధారమైనదైనను నియమవంతమైన జలపానము ఎక్కువ గుణకారిగా నుండును. జలపాన మందు ఆయుర్వేదమున చెప్పబడిన కొన్ని నియమములు :

1. దాహమైనపుడు తప్పక నీటిని త్రాగుచుండవలెను. అప్పుడు కూడా అధికముగా త్రాగరాదు.

2. దాహము లేనపుడు ఆచమన ప్రమాణము మించి కొద్ది బలము కూడా తాగరాదు.

3. ఆరోగ్యవంతులు కూడా గ్రీష్మ, శరద్రుతువులలో తప్ప ఇతర ఋతువులలో ఎక్కువగా నీరు త్రాగరాదు. భుజించిన ఆహారము తడియునంత ప్రమాణము చాలును.

4. ఒకచోట నీరు త్రాగి అది అరగక మునుపే వేరొక చోట నీరు త్రాగరాదు. అనగా బావి నీరు త్రాగి అవి అరగక మునుపే నదీ జలమో, తటాక జలమో, పంపునీరో మొ॥ త్రాగరాదు.

5. వేడినీరు త్రాగి అది అరగక మునుపే చన్నీరు, అట్లే చన్నీరు త్రాగి అవి అరగక మునుపే వేడినీరు త్రాగకూడదు.

6. భోజనమునకు ముందు అలవాటుగా ఎక్కువగా నీరు త్రాగుచున్న, అగ్ని మాంద్యముచే ఎక్కువ ఆహారము తినలేక దుర్బలుడుగా అగును. భోజనం తరువాత అలవాటుగా నీరుత్రాగిన ప్రమాణము కన్న ఎక్కువయిన ఆహార నాళంలోనికి పోవును కనుక అసహజమైన రూపము కల్గును. అందువలన ఆహారమునకు మధ్య, మధ్య నీరు త్రాగటం ఆరోగ్య కరము.

నిర్యాణము

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, ఆగమ పండితులు, హేలాపురి విశ్వ హిందూపరిషత్ అధ్యక్షులు శ్రీమాన్ రొంపిచర్ల భట్టర్ రాఘవాచార్యులుగారు ఉ. 3-7-96న విష్ణుసాయుజ్య మందిరి. వీరికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, మనుమలు, మనుమరాండ్రు కలరు. వీరి పరమపదోత్సవము ది. 15-7-96న ఏలూరులో జరిగిన సందర్భముగా శ్రీ వైఖానస తాంబూలం రు. 25లు సమర్పించినారు. వారి ఆత్మకు శాంతి చేకూరుగాక.

యజమాన లక్షణమ్

శ్లో॥

యజమానస్సదాధ్యాత్మరతో మోక్షార్థ చిన్తకః
ధనీ సర్వ సమస్త్యాగీ భక్తి యుక్తః ప్రసన్నధీ
శాస్త్రోక్తేన విధానేన విష్ణులాంఛన లాంఛితః
దేవస్య నిత్య పూజార్థ ముత్సవార్థం విశేషతః
తథాన్య విభవార్థంచ దాపయే ద్ధనసఞ్చయమ్
ఆచార్యాజ్ఞా ప్రతిక్షస్యా త్పూజకే హితచిన్తకః
వరిచారే ప్రసన్నశ్చ కింకరేషు దయా పరః
తీర్థ ప్రసాద సేవీచ కర్మాల్యేషు కృతాదర -ఇతి

With best compliments from :

ANDHRA POLYMERS Pvt. Ltd.

Manufacturers of :

Moulded Rubber Products

6-3-1111/2, Begumpet
HYDERABAD-500 016

శ్రీమద్వికనస గురవేనమః

శ్రీ కేశవాది చతుర్వింశతి మూర్తిధ్యానములు

పెద్దింటి కేశవస్వామి, మండపాక

1	2
దక్షిణ ఊర్ధ్వకరం 4	వామ ఊర్ధ్వకరం 3
దక్షిణ అధోకరం	వామ అధోకరం

(సూచిక)

శ్లో॥ "ఐశ్వర్యస్య సమగ్రస్య। జ్ఞానస్య యశసఃశ్రేయః వైరాగ్యస్యవధర్మ స్యషణ్ణాం భగవతాంగనా" 1) సమగ్రమైన ఐశ్వర్యము (ఈశ్వరత్వము) 2) జ్ఞానము 3) యశస్సు 4) సంపద 5) వైరాగ్యము 6) ధర్మము అను ఆరున్నూ భగమనబడును. అట్టివి కలవాడు భగవానుడు. అట్టి భగవానుని నామములు అనంతములు. అందులో కేశవాది చతుర్వింశతి నామములు ప్రసిద్ధములు. పూర్వా చార్యులు అనుగ్రహించిన మూర్తి ధ్యానములు నల్లూరు శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్ర గ్రంథమాల వారి ప్రతి నుంచి, లక్షణములు ధర్మ సింధువునుంచి, సేకరించి రూప కల్పన గావించి సమర్పించుచున్నాను.

మూర్తి ధ్యానములు

1 శ్లో॥ శ్రీ కేశవం కరతలోద్ధృత రమ్య పద్మం।
చన్ద్రిప్రభా విశద నిర్మల పాంచజన్యమ్
మార్తాండకోటి రుచిరోజ్వల తీక్ష్ణ చక్రం వన్దే గదాధరయుతం
(మహం) సుర బృందవంద్యం ॥

లక్షణములు

1) కేశవాది చతుర్బాహోః దక్షిణోర్ధ్వ కరక్రమాత్ ।
శంఖ చక్ర గదా పద్మాయుధైః కేశవ ఉచ్యతే ॥

రూపశిల్పము

	1	2
1	శంఖం 4 పద్మం	చక్రం 3 గద

మూర్తి ధ్యానములు

2 శ్లో॥ నారాయణం హర విరించి విచిన్త్యమాన మిష్టార్థదం
సకల భక్తజనైః ప్రసేవ్యమ్ ।
శంఖేంద్ర వీరజ గదా విమలారి హస్తం ।
చేతో విచిన్తయ సదా వరమం పుమాంసమ్ ॥

లక్షణములు

2) నారాయణః పద్మ, గదా, చక్ర, శంఖాయుధైః క్రమాత్

రూప శిల్పము

	1	2
2	పద్మం 4 శంఖం	గద 3 చక్రం

మూర్తి ధ్యానములు

3 శ్లో॥ శ్రీమాధవం దురితమత్తవదావిలాసా న్ముచ్చాలనే
మృగపతిం ప్రతిభాతి కీర్తిమ్ ।
కామోదకీ ఘన సుదర్శన పాంచజన్యం ।
పద్మైరలంకృత కరం కలయామిచిత్తే ॥

లక్షణములు

3) మాధవశ్చక్ర శంఖాభ్యాం, పద్మేన గదయా భవేత్ ॥

రూప శిల్పము

	1	2
3	చక్రం 4 గద	శంఖం 3 పద్మం

(తరువాయి వచ్చే సంచికలో)

అర్చకులకు శుభవార్త

ఆంధ్రప్రదేశ్ వైఖానస యూత్ ఫోరం - విజయవాడ - భాగ్యనగర్ శాఖ వారు ది 7-7-96న హైదరాబాదులో రాష్ట్రములోని అన్ని అర్చక సంఘాలను ఆహ్వానించి, ఒకే వేదిక మీద అందరి అభిప్రాయములు విన్న తరువాత నేటి పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వముతో అర్చక సమస్యల గురించి చర్చించి పరిష్కార సూచనలు చేయు నిమిత్తం "ఆంధ్రప్రదేశ్ అర్చక సంక్షేమ సంఘం" అను పేరుతో ఒక ఐక్య సంఘముగా ఏర్పాటు చేయుటకు అందరు అంగీకరించినారు. కాని ఆనాడు కాలాతీతమగుటచేత సంఘ సభ్యులను పూర్తిగా నూచించలేదు. ప్రభుత్వము వారు అర్చకుల జీతముల నిర్ణయమునకు ఇద్దరు ప్రతినిధులు కావలెనని, వైఖానస యూత్ ఫోరం వారిని కోరుటచేతను, ది 24-7-96న మరల మన అర్చక సంఘముల వారి నందరిని హైదరాబాదులో సమావేశపరచి, ప్రతిసంఘము నుండి ఇద్దరు ప్రతినిధుల చొప్పున తీసుకొని "ఆంధ్రప్రదేశ్ అర్చక సంక్షేమ సంఘం"ను ఏర్పాటు చేసిరి. పరిపాలనా సౌలభ్యం కోసము తొమ్మిదిమంది సభ్యులను ఎన్నుకొనిరి. ఈ తొమ్మిది మంది సభ్యులు వారి వారి సంఘములతో సంప్రదించి అర్చక సమస్యలను తీసుకొని మిగతా సభ్యులతో సహకరించుచు ఈ తొమ్మిదిమందిలో ఇద్దరు మాత్రము ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదించుటకు తీర్మానించడమైనది.

అర్చక ప్రతినిధులు

శ్రీ T. రామాచార్యులుగారు, తెనాలి	కన్వీనరు
శ్రీ సౌందరరాజన్ గారు, హైదరాబాద్	సభ్యులు
శ్రీ M.A. శేషాచార్యులుగారు, B.A.,LL.B., హైదరాబాద్	,,
శ్రీ భాస్కర భట్టర్ చంద్రమౌళిగారు, హైదరాబాద్	,,
శ్రీ K.V.S.R.N. ఆచార్యులుగారు, రాజమండ్రి	,,
శ్రీ T. అంజయ్యగారు, హైదరాబాద్	,,
శ్రీ కారంపూడి నరసింహాచార్యులుగారు, యాదగిరిగుట్ట	,,
శ్రీ V. రామకృష్ణమాచార్యులుగారు, విజయవాడ	,,
శ్రీ M.V. సుబ్బారావుగారు, పెదఅమిరం	,,

ఆహ్వానము

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ యొక్క కార్యవర్గ సమావేశము, సర్వసభ్య సమావేశములు **10-8-96**వ తేది తిరుమల లోని శ్రీ విఖనసాశ్రమములో జరుగును. రాబోవు మూడు సంవత్సరము లకు కార్యవర్గమును ఎన్నుకొనబడును. అందరూ విచ్చేసి సమావేశము లలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

D. విఖనసాచార్యులు
కార్యదర్శి

BOOK POST

PRINTED MATTER

To

Sri .....

.....

.....

.....

Edited, Printed & Published by D. Vikhanasacharyulu, Secretary, Sri Vaikhanasa Divya Sidhanta Vivardhini Sabha, Tirumala. Printed at Vani Press, Vijayawada-520 002

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

వ్యవస్థాపకులు : కీ॥శే॥ "బాలకలానిధి" దీవి శేషాచార్యులు

శ్రీ వైఖానస దివ్యసిద్ధాన్త విమర్శినీ సభ, తిరుమల వారిచే ప్రచురించబడుచున్నది.

సంపాదకులు : దీవి విజయసాచార్యులు

సంపుటి : 1 ఆగస్టు 1996 సంచిక - 6



శ్రీ మద్విఖనో మునీంద్రుల అవతరణోత్సవము

శ్రావణ శుద్ధ పూర్ణిమ, బుధవారం ది. 28-8-'96

సంపాదకులు :
వీవి విఖనసాచార్యులు

ఉప సంపాదకులు :
V. రామకృష్ణమాచార్యులు
A. రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :
P. సీతారామ భార్గవ
A. Y. నరసింహాచార్యులు
D. కోదండరామాచార్యులు
D. నరసింహ దీక్షిత్

చందా వివరము

మహారాజ పోషకులు	రు. 5000/-
రాజపోషకులు	రు. 2500/-
పోషకులు	రు. 1116/-
జీవిత చందా	రు. 500/-
సంవత్సర చందా	రు. 60/-
విడి పత్రిక	రు. 5/-

విషయసూచిక

	విషయము	పుట
1.	వేదమంత్రాలు	1
2.	సంపాదకీయం	2
3.	గురుపూజా శ్రావణీపూర్ణిమా	3
4.	అర్చకులు - ఆలయాలు	9
5.	అర్చకుడు - విశిష్టత	11
6.	పుష్ప ఆలాపము	14
7.	యజ్ఞము గొప్ప శత్రువు	17
8.	భాగవత పద్యగాథావళి	21
9.	విశిష్ట ఆశ్రమము	25
10.	ఉజ్జయిని కుంభమేళా	28
11.	మిరాకిల్ సంక్షేమనిధి	31
12.	బాలల పబిల్ నెం. 1	32
13.	శ్రీ కేశవాది చతుర్వింశతి మూర్తి ధ్యానములు	33
14.	ఆశ్చేయ ఆణిముత్యం	35
15.	శ్రీనివాసప్రభు ఆవిర్భావము	36
16.	అర్చక సంక్షేమసంఘ ఆవిర్భావము	39
17.	దివ్యచరణాలు	42
18.	లక్ష్మీ విశిష్టాద్వైత భాష్యము - సమీక్ష	43

చిరునామా :
శ్రీ వైఖానస పత్రిక
వైద్య సేవాసదన్, గాంధీనగర్
విజయవాడ-520 003

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

సంపుటి : 1 ఆగస్టు 1996 సంచిక - 6

వేదమంత్రః

ఓం యః ఛందసా మృషభో విశ్వరూపః
ఛందోభ్యో జమృతాత్సం భభూవ
సమేంద్రో మేధయా స్పృణోతు
అమృతస్య దేవధారణో భూయాసమ్
శరీరంమే విచర్షణమ్, జిహ్వామే మధుమత్తమా
కర్ణాభ్యాం భూరివిశ్రవమ్
బ్రహ్మణః కోశో మేధయా పిహితః
శ్రుతం మే గోపాయ,
ఓం శాంతిః శాంతిః శాంతిః

"తైత్తిరియోపనిషత్"

వేదములు ఎవరిని పరమపురుషుడని తెలుపుచున్నవో, ఎవరు భక్తులయొక్క న్యాయమైన ధర్మమైన, కోరికలను దీర్చునో, అట్టి పరమాత్మ నాకు బుద్ధిబలమును ప్రసాదించుగాక, నా శరీరమునకు తగిన మంచి బలారోగ్యములను ప్రసాదించు గాక, నా నాలుక ఎల్లప్పుడు మధురమైన మాటలు పలుకునట్లును, నా చెవులు ఎల్ల ప్పుడు మంచిశబ్దములను. మంచి మాటలను వినుచుండునట్లును చేయుగాక.

సంపాదకీయం

శ్రీ వైఖానసాగమ గ్రంథములను ముద్రించి ఈ అమూల్య సంపదను భావితరము వారికి ఇవ్వవలసిన బాధ్యత మనపై గలదు. కీ॥శే॥ శ్రీ పార్థసారథి భట్టాచార్యులు గారి కృషి వలన కొన్ని పుస్తకములు ఈగావారిపాలెంలోను, కొన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారి ద్వారాను, మరికొన్ని ద్వారకా తిరుమల లోను, శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్రగ్రంథమాల లోను, వైఖానస మండలి ద్వారాను ప్రచురితమైనవి. వీటిలో కొన్ని లభ్యమగుటలేదు. ఇవి కాక అముద్రిత గ్రంథము లెన్నియో కలవు. మొత్తము 30 మూలగ్రంథములలో ఇంతవరకు 7 మూల గ్రంథ ములు మాత్రము వెలుగు చూచినవి. ఇంకను

అత్రి మహర్షి ప్రాసినవి — 3
భృగు " " — 9
మరీచి " " — 7
కాశ్యప " " — 4

మొత్తము 23 గ్రంథములు మొదటి ప్రచురణ కావలసి యున్నది. యిందులకు షుమారు పది లక్షల రూపాయలు ఖర్చు కాగలదు. అయి నను పరవాలేదు. ఒక్క వాసాధికారము తప్ప మిగతా 22 గ్రంథముల వ్రాత పతులు కూడా బయటకు రాలేదు. ఈ గ్రంథములు గల ఉదారులు వాటి కాపీలను జిరాక్స్ తీసి పంపినచో ఆ ఖర్చులు యిచ్చుటయే గాక స్త్రీవారి ఉదారతను పత్రికా ముఖముగా అందరికీ తెలుపగలము. ఈ గ్రంథములు సేకరించి ఒక కమిటీ ద్వారా పరిష్కరించి అచ్చువేయవలయునని శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ సభ్యులు దృఢ నిశ్చయముతో యున్నారు. ఆర్థికముగా సహాయపడు దాతలు వున్నారు. గాన వైఖానస సోదరులు ఈ కార్యక్రమమునకు సహాయపడవలెనని ప్రార్థించుచున్నాము. ఎవరే గ్రంథములు (వ్రాతప్రతులు) ఇచ్చెదరో వాటు వ్రాసిన వాటిని సేకరించి వాటి కాపీ తీసుకుని వారి వారి గ్రంథములను తిరిగి ఇచ్చివేయ గలవారము.

శ్రీలక్ష్మీ నరసింహాయనమః-అస్మద్గురుభ్యో నమః

గురుపూజా, శ్రావణీ మహిమా

అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు
రెడ్డిపాలెం, కృష్ణాజిల్లా

శ్రీవైఖానస కులగురువులైన శ్రీవిఖనస మహర్షివారి జయంతి ది 28-8-'96 తేదీ జరుప వలసిన సందర్భముగా యీ వ్యాసము వెలువరించుట జరుగుచున్నది.

కర్మభూమి యైన మన భారతావని యందు గురుపూజ, గురుస్మరణము మన భారతీయులకు క్రొత్త విషయము కాదు. మనం ప్రతి శ్రావణికి సర్వత్ర శ్రీవిఖనస జయంతి కార్యక్రమములు జరుపుకుంటూనే యున్నాము. ఈ క్రియ మన సంప్రదాయంలో చోటు చేసుకున్నది. గురువుల యెడ గాఢ విశ్వాసం కలిగియుండుట కూడా ఒక సంస్కారలక్షణం. గురువు గారికే ఆచార్యులవారని కూడానామాంతరం. "ఆచార్య దేవో భవ" యని శ్రుతి వాక్యము గదా! గురువును దేవుని వలె పూజింపవలయునని వై శ్రుత్యర్థము. గురుశబ్ద నిర్వచనము = సర్వార్థాన్ గృణాతీతి గురుః సర్వశాస్త్రార్థములను పఠించువాడు గురువని అర్థము. ఆచారములను తానాచరించి శిష్య గణములకు చెప్పి, వారిచే ఆచరింప చేసినవారు ఆచార్యులు.

శ్లో॥ గుకార స్త్వంధకారస్స్యాత్ రు కార స్తన్నిరోధకః। అంధకారనిరోధత్వా ద్గురు రిత్యభిధీయతే॥ అనగా గు అను అక్షరము చీకటిని గుర్తించును. రు అను అక్షరము చీకటిని అడ్డగించును. అనగా జ్ఞాన ప్రదుడని భావము.

శ్లో॥ అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా। చక్షురున్మీలితంయేన తస్మైశ్రీ గురవేనమః. "తిమిర"ము అనగా కంటి వచ్చు వ్యాధులలో "లింగ నాశము" అను వ్యాధి ఇది వచ్చిన కంటికి ఏమియు కనువడవు. దానికి మహర్షులు అంజనాదుల (కాటుకలు)తో వైద్యము ప్రవచించి ఆ రోగమునకు చికిత్సను చెప్పిరి. ఇచట అజ్ఞానము అనే తిమిర వ్యాధి కలిగిన వానికి జ్ఞానము అనే అంజన కణిక (శలాక) నుపయోగించి అజ్ఞానచీకటుల అంతమొందించునట్టి గురువునకు నమస్కారము అని. గురువు అజ్ఞాన నిర్మూలన కారి.

ఇక గురుపూజ యందలి విశ్వాసము ఎలాటిదనగా "హరౌ రుష్టే గురు స్త్రాతా గురౌ రుష్టే న కశ్చన" అనగా మనపై హరి కోపించిన యెడల గురువు

రక్షించును. గురువే కోపించిన మరి రక్షకు లెవరును లేరు అని అర్థము. మనము అజ్ఞానముచే హరికి చేయు అర్చనాదులయందు గాని, మన ప్రవర్తనల యందుగాని కావించిన అపచారముల వలన శ్రీహరికి కోపము వచ్చిన యెడల, మనము ఆ విషయములను శ్రీగురుపరేణ్యులకు విన్నవించిన వారు తత్ప్రాయశ్చిత్తముల నుపదేశించి మనచే ఆచరింపచేసి మనల పాపముల నుండి ఉద్ధరించును. అందువలన గురువు గారు రక్షకుడైనాడు. ఆదియే "గురుస్త్రాత" అనుటకు కారణము. అంతియే గాని హరి కన్న గురువు అధికుడని గాని హరిపై గురువు నియంత అని గాని అనరాదు. గురువు మనపై కోపించిన ప్రాయశ్చిత్తాదుల నెరిగించు మరో వ్యక్తి మనకులేడు. ఇచట ఒక చిన్న విషయము వ్రాయవలసి వచ్చినది. ప్రాయశ్చిత్తముల వలన అపరాధములు అంతరించునా ? యని సందేహము కలుగుచున్నది. ప్రాయశ్చిత్తము గురించి భృగు మహర్షి వారిట్లు నిర్వచనమిచ్చిరి. శ్లో॥ ప్రాయోదోష సముత్పత్తిః చిత్తం తస్యా నిరానసం। తస్మాత్ప్రాయశ్చిత్తపదం దోషనాశార్థకం స్మృతం॥ (ఖిలాధి) న్యూనేఽతిరిక్తే వ్యాఘాతే ప్రాయశ్చిత్తం సమాచరేత్॥ (ప్రకీ). శాంత్యా శాంతో భవేద్దోషః వ్యాధయశ్చౌషధైర్యథా। తస్మాత్సర్వ ప్రయత్నేన ప్రాయశ్చిత్తం సమాచరేత్। న్యూనాతిరిక్త వ్యాఘాతః ప్రాయశ్చిత్తేన శామ్యతి॥ (యజ్ఞాధి) దోషములు చేయుట మానవ సహజము. దానిని చిత్తశుద్ధితో పోగొట్టుటకై చేయు కార్యములే ప్రాయశ్చిత్త కర్మలు. ఏ క్రియ యందైనను చెప్పిన దాని కన్న తక్కువగా చేయుట, ఎక్కువగా చేయుట, ఆసలు చేయకుండుట, ఆరంభించి అర్ధంకుల వలన ఆపివేయుట యివి ప్రాయశ్చిత్తము చేయవలసిన కారణములు. ఔషధ సేవనచే వ్యాధులు శమించినట్లు ప్రాయశ్చిత్త కర్మలచే దోషములు నశించును. అందుకని భృగువే శ్లో॥ గురర్గోప్తా గురుర్భర్తా గురురాత్మా గురుఃపితా। గురుర్మాయమోదేవః తస్యయద్వారణం గురుః (యజ్ఞాధి) అని చెప్పినారు. అయితే గురువెవరు ? మనకంటె అధికమైన విషయములు, విద్యలు కలవారందరు గురువులే. మనకంటె లఘుజ్ఞాని కాని వారంరరు గురువులే.

గురువును శుశ్రూషాదులతో సంతసించునట్లు చేసి వారి వద్ద విద్యల నభ్యసింపవలయును. పరాశర సంహితయందు. శ్లో॥ఏకాక్షర ముదాహరం యోగురుం నాభి మన్యతే। శ్వయోని శతం గత్వా చండాలత్వమవాప్నుయాత్। గురుం హుంకృత్య తుం కృత్య ఉల్లంఘ్య జ్ఞాం గురోరపి। అరణ్యే నిర్జలే దేశేభవతి బ్రహ్మరాక్షసః॥ యద్య దిష్టతమఃలోకే తత్సిద్ధతి న సంశయః గురుసంతోషతస్సిద్ధి శ్శీఘ్రమేవ

భవిష్యతి॥ మనకు ఒక్క అక్షరమైనను విద్య చెప్పినవాడు గురువులే. అట్టివారిని గురువుగా ఎంచుకున్నను, వారిపై కోపముతో సంభాషించినను, తృణీకరించినను, వారి ఆదేశములను పాటింపకపోయినను తక్కువ జన్మనెత్తుట, కర్మరహితుడుగా (చండాలః) జన్మించుట, అరణ్యములందు బ్రహ్మ రక్షస్సుగా జనించుట మొదలైన పాప జన్మలకు శిక్షార్హుడుగా అగును. గురుపుంగవుని సంతోషపరచిన మనకు సుఖములు కలిగించు కోరికలు ఏవి వున్నావో అవన్నియు వెంటనే ప్రాప్తించును. అట్టైన అందరకు గురువు అవసరమా ? అన్నయడల రోగికి వైద్యునితో అవసరమున్నదా ? అన్నట్లుండును. కావున ఐహికాముష్మిక ఫల ప్రదములగు మంత్రోపదేశమునకుగాని, లౌకిక భాగ్యాదుల కాంక్షించువారికి మార్గదర్శకమునకుగాని గురువు ముఖ్యావశ్యకమని నిశ్చయ మగుచున్నది. గాన యిట్టివారి ప్రతి వ్యక్తియు సద్గురువుల నాశ్రయింపవలసి యున్నది. కొందరు గురువులు బోధలు చేయుటకు బదులుగా బాధలు కలిగించుదురు. ఈ విషయం ప॥ సం॥యందు శ్లో॥ అత్యాశమతిలుబ్ధంచ దాంభికంజ్ఞానవర్జితమ్। అసంతుష్టమశాంతంచ న పాపం గురుమాశ్రయేత్ ....ఃభా॥ ఎక్కువ ఆశ కలిగినటువంటిన్ని, మిక్కిలి లోభము కలిగినటువంటిన్ని, బడాయి కలిగినటువంటిన్ని, విషయముల యందు జ్ఞానములేనటువంటిన్ని, సంతోషములేనట్టిన్ని, శాంతగుణము లేనట్టిన్ని, పాపాత్ముడైనటు వంటిన్ని గురువును ఆశ్రయింపరాదు. "శత్రోరపి గుణావాస్యాఃదోషావాస్యాఃగురోరపి॥ మంచి గుణములు శత్రువయందున్నను గ్రాహ్యములు. దుర్గుణములు గురువయందున్నను అగ్రాహ్యములు. గాన ఒకవేళ గురువయందు దుర్గుణములున్నను క్షీరనీరన్యాయముగా సద్గుణములనే గ్రహించవలయును. గురువును దూషింపరాదు. సద్గురువు నాశ్రయించి గురువయందు సంపూర్ణమైన భక్తి ప్రపత్తులు కలిగి తరించిన వారనేకులున్నారు. ఉదా॥ ప॥ సం॥యందు గాలుడను కుష్ఠరోగియు, నీచ ప్రవృత్తి గల కిరాతుడు, వుష్కరుడు అను మహాఋషిని ఆశ్రయించి నాకు మంత్రోపదేశము చేయుడని ప్రార్థింపగా ఆ ఋషి శ్రీ సువర్చలాంజనేయుని ఆజ్ఞచే ఉపదేశించుటకు ముందు ఒక పుణ్య సరస్సును చూపి అందు స్నానమాడి రమ్మని ఆజ్ఞయిచ్చెను. అంత గాలుడు భక్తితో "ఆ సరస్సులో స్నానము చేయను. తమ పాదోదకము నాకీయుడు; అదియే గంగాది సర్వనదుల కంటె ఫలాధికమైనద"ని వేడగా ఆ ఋషి తన పాదములు కడిగికొనిన తీర్థముచే అతని శరీరమును ఆపాదమస్తకమును తడియునట్లుగా ప్రోక్షణాదుల సలిపెను. వెంటనే శ్లో॥ గురుపాదోదక

స్పర్శ విశ్వాసార్ద్రతకిల్బిషః। సద్యోనివృత్తి మగమ ద్వ్యాధేర్వ్యాధో దురాత్మనః॥ గురువుగారియొక్క పాదోదక బిందువులు శరీరమందంతటను తగులుటచేత వెంటనే యాతని శరీరములోనుండు కుష్ఠరోగము మొదలంట నశించిపోయినది. ఆయన వ్యాధి విముక్తుడై సుఖముగా యుండెను. అట్లే ధ్వజదత్తుడను బ్రాహ్మణుడు వేద వేదాంగాది విద్యలను చదివి సర్వశాస్త్రములను అధ్యయనము చేసి సదాచారముతో జితేంద్రియుడుగా యుండెడివాడు. అతడు పరమాత్మను గూర్చి ఘోరతపమాచరించి మంత్రసిద్ధి కలుగని కారణమున పుష్కరుని ఆశ్రయించి తన దీన గాథను విన్న వించెను. పుష్కరుడు త్రికాలవేదియగుట వలన దివ్యదృష్టితో విషయగ్రహణము చేసినాడు. ధ్వజదత్తునితో ఓ మునీ! నీకు గురువుగారి విషయములో నమ్మకము లేక మిక్కిలి సందేహముతోనున్నావు॥ మంత్రేతీర్థే ద్విజే దైవే దైవజ్ఞే భేషజే గురౌ। యాదృశీ భావనా యత్ర సిద్ధిర్భవతి తాదృశీ॥ మంత్రము, పుణ్యక్షేత్రము, బ్రాహ్మణుడు, దైవము, జ్యోతిర్విదుడు (సిద్ధాన్తి), వైద్యుడు, గురువులయందు ఎట్టి అభిప్రాయము కలిగియుందురో ఫలసిద్ధియును దానిననుసరించియే యుండును. గాన "గురురేవ పరం దైవం గురోర్నాన్యద్ధికించన" గురువే దైవము, గురువు కంటె మించిన పదార్థము లేదొండు లేదు గావున గురుభక్తి కలిగియుండుమనెను. ఇంతవరకు గురుభక్తి లేనందున వచ్చిన పాపమునకు ప్రాయశ్చిత్తము చెప్పుడని "ప్రాయశ్చిత్త విహీనస్య నాస్తి కర్మాధికారితా" ప్రార్థించెను.

అంతట ఋషి భగవత్పాదోదకముచే అతనిని ప్రోక్షించి గురుపాదోదక స్నానము చేయుమని ఆజ్ఞాపించెను. అతడట్లే చేసి మరల జపము చేయగా మంత్ర సిద్ధి కలిగినది. గురు నామస్మరణము, గురుపాదాభివందనము, గురు పాద తీర్థ స్వీకరణముల తెలుపు గాథలు ఎన్నో గలవు. గాన గురువుగారియొక్క ప్రభావ మును ఎరింగి మనమందరము గురుపూజ జరుపుకోవలసిన ఆవశ్యకత మనపై బాధ్యతగా యున్నది. అది శ్రావణి యందు చేయవలసియున్నది.

శ్రావణి యనగా శ్రావణ శుద్ధ పూర్ణిమ. దీనికి శ్రవణ నక్షత్రము కలువక పోయినను, కలసినను పూర్ణిమ రోజుననే జరుపవలసియున్నది. జయంతులన్నియు తిథి ప్రాధాన్యముతో జరుపుకొనవలసి యున్నది గాన వైఖనస జయంతి అనునది సర్వత్రా వాడుక పదముగా గూడ వినుచున్నాము. గ్రాంథికముగాను పంచాంగము లండును అదే నిర్ణయముతో నుండును. కొందరు తిరు నక్షత్రమని వ్యవహరించును.

ఇది తమిళము, సంస్కృతములతో మేళవింపబడిన శబ్దము. ఆళ్వారులకు జరుపు తిరు నక్షత్రములన్నియు నక్షత్ర ప్రధానమేగాని వారికి తిథితో పనిలేదు. ఆ కథన మంతయు సౌరమానము నాచరించు దేశమునందు జరుపుచున్నారు మనము చాంద్ర మాన దేశ మందున్నాముగాన పూర్ణిమయే ప్రధానముగా జరుపవలసియున్నది. ఇట్టి పుణ్య, పర్వ దినముననే మన కుల గురువులైన శ్రీ వికనసాచార్యులవారు భరత ఖండమండలి భరతవర్షమున భారతావనియందు విరాజిల్లునట్టి సర్వ పురాణము లకు పుట్టినిల్లు అయినట్టి, పుణ్యప్రదములైన చక్రతీర్థ, గోమతీ నదులచే అలంకృత మైనట్టి నైమిశారణ్యమునందు అవతరణ మొసర్చినరోజు. అవతరణ మనగాదిగుట. వారు వైకుంఠమునందు జనించి శిష్యుల సృజించి వారిని వెంట నిడికొని భూలోకము నకు దిగిన రోజుగాన ఆ రోజే వారి జన్మ దినముగా ఎంచి పూజలు చేయుట, తదాది నేటి వరకు అదే రోజున వారిని పూజించుట అనూచానముగా వచ్చుచున్నది. "పితామహై రాచరితం పితృభిః ప్రపితామహైః అవశ్యం పితురాచారం పుత్రస్త మనువర్తతే" అని సిద్ధాన్తము. కావున ఆ రోజు వికనసులవారి అవతరణోత్సవ మనుట యుక్తమని తోచుచున్నది,

ఇంతియేగాక అదే రోజు శ్రీ హయగ్రీవమూర్తి ఆవిర్భావ దినము. శ్రీ హనుమానులు యీ సృష్టిలోని మొదటి మహాయుగమున రెండవ యుగమగు త్రేతాయుగమందు యీ శ్రావణి యందే శ్రీ హనుమద్దేవులు జన్మించినట్లు మరీచి మహర్షి "శ్రావణేమాసి శ్రవణ జాతః" అని చెప్పియున్నాడు. అందువలన హనుమ త్పూజ కూడ ఆ రోజు చేయుట అవుసరము. (జయంతీ రూపకముగా పూజించుట). ఆయన చిరంజీవియై యుండి ప్రతి త్రేతాయుగమునందు మరల మరల రామకార్యము నిర్వర్తించి పంపానదీ తీరమున రామ నామ జపము సలుపు కొనుచు రాబోవు బ్రహ్మ పదవిని (ప్రస్తుత చతుర్ముఖ బ్రహ్మ పదవీ విరమణానంతరము) అలంక రించి సృష్టికర్తగా అగును. దినచర్యల నుంచి యుగనటన వరకు ఒకే మాదిరిగా జరుగక పోవచ్చును. అట్టి తరి 28 (యిరువది ఎనిమిదవ) వ మహా యుగాంతర్గత త్రేతాయుగమునందు హనుమ దవతరణము వైశాఖ బహుళ దశమి కావచ్చును. సృష్టికి పూర్వమున్న వికనస బ్రహ్మ శిష్యులు మరీచి వ్రాసిన ప్రకారము శ్రావణ మాస శ్రావణ నక్షత్రమే హనుమదావిర్భావము సిద్ధము. కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి శ్రావణి రోజుననే అర్చామూర్తిగా ఆవిర్భవించిరి. ఈ రోజు ననే బ్రహ్మ క్షత్రియ వైశ్యులందరు (ద్విజులు) ఉపనయన ప్రభృతి ఆజన్మాంతము

ఏ ఆశ్రమము నందున్నను ఉపాకర్మ చేయుదురు. (ఉపాకర్మల గురించి వేరుగా వ్రాయగలను.) ఈ దినమునందే సోదర బృందమునకు సోదరీమణులు అన్యోన్య ప్రేమానుబంధ రూపముగా "రాఖీ" బంధనము చేయుదురు. అందువలన యిది రక్షిబంధన పూర్ణిమ అని కూడా పిలువబడుచున్నది. ఈ రక్షిబంధము యుద్ధాదులకు వెళ్ళు వారు విజయార్థము కూడ కట్టిన గాథలున్నవి. ఈ దినముననే ద్విజులందరు సూతన యజ్ఞోపవీతములు ధరింపవలయుననిధర్మశాస్త్రములు చెప్పినవి. గాన ద్విజులు (ఉపనయనమైనవారు) అందరు తప్పక ధరింతురు. ఆ కారణమున యిది "జంధెముల పూర్ణిమ" అని పిలువబడుచున్నది. ఇన్ని విధముల పుణ్య దినమైన యీ శ్రావణి యందే మన విఖనస గురువులను పూజించి వారి ఆశీస్సులు పొందుదము. ఈ రోజే వ్యాసపూర్ణిమ అనుటకు కూడ చాల ఆధారములున్నట్లు పెద్దలు చెప్పుచున్నారు.

"బుధ జన విధేయ, ఆత్రేయ శ్రీనివాస"

సామూహిక ఉపాకర్మలు

ది. 28-8-96 బుధవారం (శ్రావణ శు॥ ౧౫ పూర్ణిమనాడు)

విజయవాడ-1

బ్రాహ్మణవీధిలో వేంచేసి యున్న

శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయమున

వైఖానస యూత్ ఫోరం (ఆంధ్రప్రదేశ్)

విజయవాడవారి ఆధ్వర్యాన

'సామూహిక ఉపాకర్మ'లు

జరుపబడును. గాన ఆసక్తిగల వారు ది. 20-8-96 లోగా ఈ దిగువ చిరునామాకు వ్రాస్తూ రు. 100/- చెల్లించవలెను.

కార్యదర్శి

వైఖానస యూత్ ఫోరం (ఆం. ప్ర.)

1-4/6-18, కామకోటినగర్

విజయవాడ-520012

అర్చకులు - ఆలయాలు

— డి. విఖనసాచార్యులు,
తిరుపతి

"అర్చకస్య హరి స్సాక్షాత్" - అన్నారు

ప్రజలలో భిన్న భిన్న రుచులున్నాయి. కొందఱు విష్ణాలయములకు, కొందఱు శివాలయములకు, కొందఱు యితర దేవుళ్ళ, దేవతల ఆలయములకు వెళ్తూ వుంటారు. అందఱూ ఒకటే.

యేఽప్యన్య దేవతా భక్తాః యజంతే శ్రద్ధయాఽన్వితాః
తేఽపి మామేవ కౌంతేయ యజంత్య విధి పూర్వకమ్-

— భగవద్గీత - 9 - అధ్యా 23 శ్లో.

ఆయా ఆలయములలో కల అర్చకులు ఆయా స్వామి వారిని భక్తి శ్రద్ధలతో ఆగమాను సారముగా పూజించుచూ భక్తుల కోరికలను భగవంతునికి విన్నపము చేసి ఆ భక్తుల కోరికలు తీరేటట్లు చూస్తారు. భక్తులు అర్చకులపైననే చాలవరకు ఆధారపడి వుంటారు. అర్చకుని ఆశీర్వాదము భగవంతుని ఆశీర్వాదముగానే భావిస్తారు.

అట్టి గురుతర బాధ్యతలు గల అర్చకులు కొందఱు ప్రస్తుతము ఏ పరిస్థితిని అవలంబించుచున్నారో చూద్దాము. వైఖానసులుగాని, శైవులుగాని అర్చకత్వము డ్యూటీలో వున్నవారిని గురించి ఆలోచించండి. యితర పృత్తులలో నున్నవారి పద్ధతి ప్రస్తుత అంశము కాదు.

కొందఱు చక్కని పద్ధతిలో వుండి దేవాలయముల ప్రాపకము పెంచుచున్నారు. కొందఱు తనవని తను చూసుకుంటూ ఆగమ ధర్మాలను కాపాడుచున్నారు. మరి కొంతఱు ఒక ప్రక్క అర్చకులుగానే వుంటూ యితరులను ఆరాధిస్తున్నారు. ఉదాహరణకు తిరుపతి శ్రీ స్వామివారి అర్చకులొకరు అయ్యప్పదీక్ష బూని కొండలకి తన యింటివద్దనే (ఒక మంటపములో) అయ్యప్ప దీక్షనిచ్చి 40 రోజులు ఆడుస్తులతో దీక్ష పాటించినారు. వీరికి గల శ్రద్ధ స్వంత విషయమేకావచ్చు. భక్తులపై దాని ప్రభావము ఆలోచించవలసియున్నది. కొందఱు బాబాలకు, కొందఱు స్వామీజీలకు, కొందఱు మాతాజీలకు పరమ శిష్యులుగా యుంటి దేవాలయములలో గల నైవ

దేవుని కంటె వారి వారి స్వాములకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చుచున్నారు. ఆ మహానుభావులంతా పూజనీయులే.

దేవాలయములో పని చేయుచున్న అర్చకులకు ఒక ప్రత్యేక బాధ్యతవున్నది. వారు విష్ణార్చకులు కావచ్చు, శైవార్చకులు కావచ్చు, శాక్తేయులు కావచ్చును. వారు ఏ దేవునికి లేక దేవతకు అర్చకులుగా నియమింపబడినారో వారి పాద పద్మములను పీడరాదు. ఆ ఆలయమునకువచ్చు భక్తులకు అతను మార్గదర్శకుడు. శ్రీ రామకృష్ణ పరమహంస మహా వేదాంతి అయినను కాళీమాత అర్చకుడుగానే చివరి వఱకు వున్నారు.

అట్లు కానిచో ఆయా దేవాలయములకు, ఆ దేవుని ఆరాధించుటకు వచ్చు భక్తులకు న్యాయము చేకూఱదు. ఇక్కడొక చిన్న కథ చెప్పుకుందాము.

అక్బరు పేరు ప్రఖ్యాతులను విని ఒక ఫకీరు అక్బరు వద్దకు వెళ్ళాడు. ఆ సమయానికి అక్బరు నమాజు చేస్తున్నాడు. "అల్లా ! ఖుదా ! నన్ను కాపాడు. నా రాజ్యం కాపాడు; ఆరోగ్యం ప్రసాదించు, ఐశ్వర్యం ప్రసాదించు"– అని ఏమేమో కోరుకుంటున్నాడు. ఫకీరు విన్నాడు. మెల్లమెల్లగా వెనక్కు సర్దుకునిపోతున్నాడు. అక్బరు లేచి చూచాడు. అతనితో అంటాడు. "అయ్యా ఫకీర్ సాహెబ్ ! అక్బరు దగ్గరకు వచ్చి వూరకపోతావెందుకు ? అడుగు యిస్తాను." అప్పుడా ఫకీర్ అంటాడు. "బాబూ ! నేనూ అలాగే అనుకొనివచ్చాను. తీరా యిక్కడకు వచ్చి చూస్తే నీవే అల్లాను వేడుకుంటున్నావు. నీవు వేడుకొనే వాణ్ణే నేను వేడుకుంటాను."

ఈ దృష్టాంతములో యున్న నత్యాన్ని దృష్టిలో యుంచుకొనవలయును. అర్చకత్వము అనునది ఒక్క ఆదాయము దృష్టితో మాత్రమే చూడరాదు. అందులో గల పరమార్థమును, పూర్వులు, ఋషులు అర్చకులపై యుంచిన బాధ్యతలూ గుర్తు యుంచు కొనవలయును. భక్తుల పూజలు, ప్రసాదాలు స్వీకరించి వారి కోరికలను తీర్చే ఆ భగవంతుడు అర్చకుల కోరికలు కూడ తీర్చి వారికి సకల సంపదలు యిస్తాడు. అట్టి భక్తి, ప్రపత్తులు అర్చకుల కుండాలని కోరుచున్నాను. అప్పుడు ప్రస్తుత సమస్యలు పటుమాయము కావా ? సేవకులుగా యున్నవారు స్వామిభక్తి పరాయణులుగా ఉండాలి. గృహిణి, పరపురుషులెంత సమర్థులైనను, భర్తతో సమానముగా చూచునా ? కొలువులోయున్న సేవకునికి ఆ రాజుపై విశ్వాసము, భక్తి, శ్రద్ధ వుండవలయునా ? లేదా ? ఆలోచించ ప్రార్థన.

అర్చకుడు - విశిష్టత

— ఎ. వి. రఘునాథాచార్యులు, స్వర్ణ

ప్రాచీన కాలం నుంచి భారతీయ సంస్కృతిలో దేవాలయం ప్రధాన పాత్ర వహిస్తున్నది. అయితే ఎప్పుడు ఏ విధంగా ఆలయ నిర్మాణం ప్రారంభమైనదో కచ్చితంగా చెప్పటం కష్టం. దేవాలయ వాస్తు, వ్యవస్థీకరణ, అందులో పూజా విధానం యొక్క స్థిరీకరణ, విగ్రహ శిల్పం యొక్క ప్రమాణీకరణ, అర్చనా సంబంధ ఆచారకర్మల నిర్ణయం మున్నగు వాటిని ఆగమశాస్త్రాలు సాధించి, విశదీకరించినవి. ఈ ఆగమంలో మరో ప్రధాన విషయం భగవంతుని మీద అచంచల భక్తి. ఇక ఆగమశాఖలన్నిటి ప్రకారం భగవంతునకు, సామాన్య భక్తునకు మధ్య అనుసంధానమే దీక్ష పొందిన అర్చకుడు.

అసలు ఆగమం అనేది అర్చకుని విధులను నిర్దేశించే శాస్త్రం. ఆలయం యొక్క మహిమకు హేతువులు ఇలా చెప్పబడినవి.

"అర్చకస్య తపో యోగాత్ అర్చనస్యాతి శాయనాత్ ।
అభి రూప్యాశ్చ మూర్తీనాం దేవః సాన్నిధ్యమృచ్ఛతి ॥"

అర్చకుని యొక్క తపో యోగం వల్ల, అర్చనలోని విశిష్టతవల్ల దేవుని ప్రతిమ యొక్క అభి రూప్యం వల్ల ఆలయంలో దేవుడు సన్నిహితుడవుతాడు. అర్చకుడు తన శీలంవల్ల, నడవడి వలన, అర్చన విధులను నిర్వహించటంలో చూపే అభినివేశం వలన ప్రతిమలో దైవత్వాన్ని సాధిస్తాడు. ఒక శిలా ప్రతిమను దేవుడుగా రూపొందించడం అర్చకునకే సాధ్యమవుతుంది.

ఒక ఆలయం ప్రసిద్ధికి వచ్చిందంటే అందుకు దాని వాస్తు దోషలేమి కాని, ప్రదేశంకాని, శిల్ప వైచిత్రికాని కారణం కాదు. అందుకు ఒకే ఒక కారణం అర్చా మూర్తిలో దైవత్వం నెలకొనడం. అలా దైవత్వం మూర్తీభవించడానికి ప్రధాన కారణం సుశిక్షితులు, సద్వర్తనులు అయిన అర్చకులు క్రమ పద్ధతిలో నిరంతరాయంగా, లోపరహితంగా శతాబ్దాలపాటు అర్చనలు చేయడమేనని ఆగమాలు పేర్కొంటున్నాయి. విగ్రహంలో దైవత్వం మూర్తీభవించటానికి గల ప్రధానాంశాలలో ఆలయార్చకుడు హేతువు. అది అతని జీవన విధానంలోని పవిత్రత, అతడు పాటించే నియమాదులపై ఆధారపడి ఉన్నది. తరువాత అర్చామూర్తిలోని విశిష్టతను పేర్కొనవలసియున్నది. కావున ఆలయ సంస్కృతిలో అర్చకుని పాత్ర విస్మరింపరానిది. మరియు తక్కువ అంచనా వేయరానిది.

అర్చకుని విధులు :

అర్చకుని ప్రభావం వలన శిలలో దైవత్వం మూర్తీభవిస్తుంది. అందులకు అర్చకుడు తన వృత్తిలో ఉపదేశం, దీక్ష పొంది ఉండాలని తన శాఖకు చెందిన శాస్త్ర విషయాలలో సరి అయిన అవగాహన కలిగి వుండాలని ఆగమాలు చెబుతున్నాయి. అతడు దైవత్వంతో తాదాత్మ్యం చెందకపోతే సామాన్య భక్తునకు, దైవత్వానికి మధ్య అతని అనుసంధానం ఫలవంతం కాజాలదు. పూజా సమయంలో దైవత్వంతో తాదాత్మ్యం చెందటానికి ఉపదేశం, దీక్ష అనేవి అర్చకునకు అర్హత కలిగిస్తాయి. ఉపదేశం, దీక్ష తరువాత ప్రధానమైనది శాస్త్రజ్ఞానం. అర్చకుడు, విద్వాంసుడు లేదా ఉపాధ్యాయుడు కానక్కరలేదు. ఉపదేశ దీక్ష సమయాలలోనే అతని శాస్త్ర శిక్షణ కూడా పూర్తవుతుంది. విద్వత్తు కలిగి ఉండటంకంటే దైవంమీద అచంచలమైన భక్తి, తాను చేపట్టిన వృత్తిమీద అభినివేశం వలన అర్చకుడు విశిష్టడవుతాడు.

పూజా విధులలో కొన్నింటిని సామాన్య భక్తుల తృప్తికోసం అందరకూ కన్పించేటట్లుగా అర్చకుడు నిర్వహింపవచ్చు. అయితే ఇందులో కొంత తెలుసుకోవలసినది ఉన్నది.

"దేవార్చన పరోయోపి పరార్థం విత్తకాంక్షయా।
చతుర్వేద ధరో విప్రః సచండాల సమోభవేత్॥"

పరులకోసం ధనకాంక్షతో మాత్రమే దేవార్చన చేసే అర్చకుడు చతుర్వేద పారంగతుడైనప్పటికి చండాలునితో సమానము. అలాగాక....

"వైదికేన విధినా దంభలోష వివర్జితః।
పూజామేద్ భక్తితో విష్ణుం సహి దేవలకోనవై॥"

అర్చకుడు లోభం లేనివాడై వైదికమైన విధితో, భక్తితో విష్ణువుని పూజించాలి. ఇటువంటివాడు ఇతరులకోసం అర్చనచేసి అందుకు ప్రతిఫలముగా సొమ్ము పొందినప్పటికీ దోషం లేదు.

"అధ్యాత్మ గుణసంయుక్తో యోగజ్ఞో భక్తిమాంశ్చుచిః।
అర్చకః సుప్రసన్నాత్మా హరిరేవనసంశయః॥"

ఆధ్యాత్మిక, దయాది గుణములు కలవాడు, యోగజ్ఞుడు, భక్తిమంతుడు, శుచి అయిన అర్చకుడు సుప్రసన్నమైన ఆత్మ కలిగిన హరిగా పేర్కొనవచ్చును.

అర్చకుడు లేక భక్తుడు గమనించవలసిన విషయములు :

1. దేవాలయములో పాదుకలతో సంచరించరాదు.
2. దేవుని ఉత్సవాలలో పాల్గొనవలెను. దేవుని ఎదుట ప్రణామం చేయవలెను.
3. ఒక చేతితో ప్రణామం చేయరాదు ప్రణామానికి ముందుగా ప్రదక్షిణం చేయరాదు.
4. అశుచిగా భగవంతునకు వందనాదికం చేయరాదు.
5. దేవుని ముందు పర్యంకంమీద కూర్చుండరాదు.
6. దేవుని ముందు శయనించుట, భుజించుట, వ్యర్థ సంభాషణము చేయరాదు.
7. బిగ్గరగా మాట్లాడుట, రోదనము చేయుట, తగవులాడుట చేయరాదు.
8. ఇతరులను శిక్షించుట, అనుగ్రహము చూపుట పనికిరాదు.
9. అశ్లీల కథనము చేయుట, అపాన వాయువును విడుచుట పనికిరాదు.
10. పరనింద, పరస్తుతి, నైవేద్యము పెట్టనిదానిని భక్షించుట చేయరాదు.
11. ఆ యా కాలములందు దొరకు ఫలములను దేవునికి అర్పించవలెను.
12. భగవంతునివైపు పీపు పెట్టి కూర్చొనుట, ఆలయములో ఇతరులకు అభివందనము చేయుట, గురువులను నిందించుట చేయరాదు.
13. స్వీయస్తోత్రం, దేవతానింద

ఈ విధములైన అపచారములను ఆలయంలో భక్తుడు, అర్చకుడు పరిత్యజించాలి. ఒకవేళ పొరపాటుగా అపచారాలు జరిపినపుడు "క్షమింపుము" అని భగవంతుని ప్రార్థించాలి. అలా జరిగితే నిష్కృతి జరిగి ఉపద్రవం తప్పుతుంది అని గ్రంథములలో పేర్కొనబడినది.

పుష్ప ఆలాపము

శ్రీమతి టి. కె. చూడామణి,
విజయవాడ.

అది అరుణోదయవేళ. దేవాదిదేవుని పూజా సమయం. ఆ భగవంతుని పవిత్ర పాదాలను పూజించాలని పూలకోసం మా రామానుజ నిలయంలో చిన్న తోటలో అడుగుపెట్టాను. ఆ తోట- ఆ పూలు, ఆ అందం నన్ను మైమరపించాయి. ఆనందంతో పూలకోయాలని చేయిచాచాను. ఇంతలో కరుణశ్రీగారి "పుష్పవిలాపం" మదిలో మెదిలింది. పూలు కోయనా- మాననా ? ఆ స్థితిలో ఆవిర్భవించిన భావ వల్లరి ఈ "పుష్ప ఆలాపం". భగవంతుని సృష్టి అత్యద్భుతమైనది. అందులో ఉదయించిన ప్రతి ప్రాణి - ప్రతి వస్తువు ఆయన సేవకు అంకితం అయినప్పుడే చరితార్థత-ధన్యత ఈ భావాలకు అక్షరరూపమే ఈ "ఆలాపం."

1. మనమున నెంతో కోరికతో మా నిలయమ్మున చిన్నితోట నే
ఘనముగ తెచ్చి పెంచి తొక కమ్మని తావుల పూలతీగ నా
మనమున నున్న కోరికయె మల్లిగ విచ్చినదేమోగాని మా
వనమున తోచె నొక్క విరిబాల మనంబును దోచురీతిగన్॥

2. వాసంత వేళలో వయ్యార మొప్పంగ చిన్నారి మా తోట చేరినాను
పూల బాలను చూచి పులకించి పులకించి నేనొక్క బాలనై నిలిచినాను
'కూ' యను పికాళినే కూ యంచు పలికించి పారవశ్యముతో పాడినాను
మధుర నాదాలనే మారుమ్రోగించునా తేటి బృందములనే త్రిప్పినాను॥

ఆటపాటలలో పొంగి హాయి తేలి
పుడమి పూబాల శోభల పులకరించి
మధుర జన్మంబు నిచ్చిన మాధవాంఘ్రి
సత్సపర్యలు సేయగా సాగినాను॥

3. పూలు కోయంగ నేనటే పోయినాను
కాని మనమది ఏలనో కలత నొందె
జాలియే లేనివారహో జాణలనెడి
మాట మది తోచి నేనెంతో మధనపడితి॥

ప్రేమ-జాలి-వాత్సల్యం.... అన్నీ మూ రీభవించిన శ్రీ పూలు కోయడం వలన జాలిలేనిదై పోతుందా ... ఏమో .... తల్లిని బిడ్డను వేరు చేయడమంటే మరి అంతేనేమో. పోనీలే ఎందుకు. పూలు కొయ్యను అనుకుంటూ వెనుకకు తిరిగాను.

4. నాదు విరిబాల జాలిగా నన్ను చూచె
గూడు కట్టిన గుబులెల్ల గుండె వెడలి

జాలు వారిన దుఃఖపు జలములట్లు
జారె మకరంద బిందువై జగతిపైని

ఎందుకలా కన్నీరు పెట్టుకుంటోంది నా బాల ? నన్ను పిలుస్తోంది... అదిగో ఏమో అంటోంది ఏమిటది ?

5. బంధమునూడ్చి మోక్షపద భాగ్యమొసంగెడి వారికై తపం
బందుచు వాయు వేగమున నార్తిగ నలెనలంచు చూచుచున్
అందుకొనంగ రావె యిక అమ్మరొ నీవెయటంచు దీనతన్
మందపరీమళమ్మునెడి మాటల పిల్చిన బేల చూచితిన్॥

తల్లీ ! ఇలా గాలిలో అల్లల్లాడిపోతున్నానే ! నన్ను విడిచి వెళ్ళడానికి నీ మాతృహృదయం ఎలా ఒప్పిందమ్మా. రా నన్నందుకో అంటోంది నా బాల. ఏం చేయడం ? కోయనా.... కోస్తే వాడిపోదా ? ఆ ?.... ఏమంటోంది ?

6. వాడక యున్న మాత్రమున వాడమె ? మేమిక నేల రాలమే,
కూడునె జన్మ సార్థకత కూడని సందియమేలనమ్మ ? మా
రాడకు మమ్మ మమ్ములను శ్రీహరి పాదములందు చేర్చుమో
చేడియ ! మా మొరన్ మనవి చేకొనుమంచును వేడె దీనతన్॥

నిజమే ! మనం వాడినా, వాడకపోయినా అవి వాడిపోయేవే. పాపం. వాటి జన్మకి సార్థకత లేదా ? మరి ఊరు దారాలు వాటి గొంతుకు ఉరి యటకదా .. ఏంచెయ్యాలి ? అదుగో నన్నని కంఠంతో ఆనందంగా పలుకుతోంది నా బాల

7. ఊలు దారాలు మాకెట్టు లుదులు తల్లి
శుభములే కూర్చు మాంగల్య శోభలమ్మ
మాదు కందాల సౌభాగ్య మహిమ కూర్చు
పసిడి కాంతులు వెదజల్లు బంధమమ్మ॥

ఎంత మధురమైన ఆలోచన తల్లీ నీది....కాని.... తల్లిని విడ్డను వేరు చేయనా ?.... చెప్పు ఏమంటావు ?

8. ఘోరతపమంది కన్నట్టి కూతురైన
ముద్దు మురిపాల గారాల పుత్రియైన
వయసు విరబూయ సొంపైన వలపు వేళ
ఆయ్య చేతికి నియ్యగా నొసగు గాదె....

ఔను ఎన్ని నోములు నోచి కన్నకూతురైనా సకాలంలో వయసు వచ్చి సపుడు ఒక అయ్య చేతిలో పెడితేనే తృప్తి ఆనందం సార్థక్యం. తల్లి దండ్రులు అలా చేయలేని నాడు వాయ పొందే బాధ మాటలకందేదా ? అవివాహితగా కనుల

ముందు తిరిగే కూతురు తల్లిదండ్రుల కెలా అనిపిస్తుంది. అదుగో పూదాల పెదవి విప్పింది ఏదో అంటోంది.

9. గుండెపై ఆడించుకున్న కూతురై యైన
గుండె కుంపటి యయిన గుబులురాదె
కనుల కానందమౌ కమనీయ రూపమే
చూడంగ దుఃఖమే సుడులు కొనదె
వయసు పొంగులు వారు వన్నెచిన్నెలు తగ్గి
వయ్యార మంతంత వాడిపోదె
పరువాల మురిపాల పసదనంబులు పోయి
నీరసంబగు రూపు నిలిచిపోదె
నన్ను చేపట్టి శ్రీరమానాథు చేర్చి
జన్మ సార్థక్యమందించు జనని వీవ
విడిచి పోకమ్మ రావమ్మ విమల చరిత
అందుకొనవమ్మ నన్ను నా ఆశ వీవ !

ఈ బాలను గ్రహించాలా.... శ్రీహరి పాదాలపై చేర్చాలా ? ఎంత ఆశతో పిలుస్తోంది ఏం చెయ్యను ? పూమాల సేవలో ధన్యులైన వారెందరో.... స్మృతి పథంలో మెదులుతున్నారు.

10. నుమ దామములు నంద సూనున కర్పించి
ముక్తినందదె సుదాముండు నాడు
రమ్యదామములు శ్రీరంగేశు కర్పించి
ఆముక్తమాల్యదే అయ్యెగోద
పూలనర్పించునొక పుణ్య భావన మాత్ర
కరిరాజు ఘనకీర్తి కలితుడయ్యె
పారిజాతము దాల్చు పతి భక్తిలో
పరమాత్మ తత్త్వంబు పాదుకొనియె
పూలనే కోసి కొని తెచ్చి పూజ చేసి
భక్తి భావంబు జోడించి రక్తి గూర్చి
స్వామి నిర్మాల్యమును భక్తినీమమెంచి
తాల్పనే గాదె శరములనే తరుణులార :

ఈ పూలను కోయాలి.... వాటికి జన్మసార్థక్యం కలిగించాలి. భగవంతుని పాదాలపై వాటిని చేర్చాలి. అప్పుడు వాటి పేరు 'నిర్మాల్యము' ఆ నిర్మాల్యాన్ని భక్తితో తలదాల్చాలి ఈను. చేతుల నందిస్తోంది. నా బాల.... ఆర్తిగా అంద కున్నాను స్వామి పాదాలపై సమర్పించాను.

యజ్ఞము గొప్ప శత్రువు

ఆగమికవర, అగ్నిహోత్రం ధన్వంతరి B. A. తెనాలి

యజ్ఞమున కంటె గొప్ప శత్రువులు లేరు. ఈ మాట వినగనే ఆబాల గోపాలమునకు అనుమాన ముద్భవించును. కొందరకు కోపము కూడ వచ్చినను ఆశ్చర్య పడనవసరం లేదు. అదెట్లన? నారద వచనము : హంత్యర్థహీనా కర్తారం మంత్రహీనాతు ఋత్విజం, స్త్రియం ఋణహీనాతు సప్రతిష్ఠా సమోరిపుః॥ భృగు వచనం : అన్న హీనోదహేద్రాష్ట్రం మంత్ర హీనస్తు ఋత్విజః । యజమాన మదక్షిణ్యాః నా స్తి యజ్ఞ సమోరిపుః" భావము : శ్రుతి - "యజ్ఞస్యదక్షిణాభిః "అని వేదవాక్కు యజమాని యజ్ఞ కార్యము నందు ఆచార్య ఋత్విక్కులను పూజించి దక్షిణాదానము చేయగా, వారు "దేవస్యత్వా" మొదలైన ఋక్కుల పఠించుచూ దాన సంగ్రహణము చేయుదురు. ఈ క్రియతో గాని యజ్ఞము పరిపూర్తిగాదని పై శ్రుత్యర్థము. అట్లు యథార్థముగా దక్షిణలు యీయనిచో యజమానుని నష్ట పరచును. మంత్రహీనము అనగా ఏయే క్రియలకు ఏయే మంత్రములు కల్పము లలో మహర్షులు నిర్ణయించిరో ఆయా మంత్రములను ఉచ్చరింపక తోచిన వానిని తోచిన రీతి నుచ్చరించినను, మంత్రములను సద్గురువుల దగ్గర సుశిక్షితముగా నభ్యసింపక పుస్తకములు చూచి చదివినను, వచ్చిన మంత్రముల కూడ సరిగా నుచ్చరింపక యజమానులకు క్రియలయందు ఆడంబరములు చూపి (Show) చేసినను ఋత్విక్కును యజ్ఞము నష్టపరచును. మంత్రములు సుశిక్షితముగా ఏల నేర్చు కొనవలయును? నారాయణ సంహితా 3వ అధ్యాయమునందు "సర్వే మంత్రా స్సర్వ ఫలా గురుసక్తాద్విదిశ్రుతాః। యస్మచ్చ యాశ్రుతో మంత్రశ్చన్నోనాధచ్ఛతేనవా । పత్రేక్షితోవా వ్యర్థస్స్యాత్ ప్రత్యుతానర్థదాయకేః। తస్మాత్సర్వ ప్రయత్నేన మంత్రమేతచ్ఛతుర్ముఖ। ఆచార్య సన్నిధావేవ సంగ్రహ్యాన్యపర్వతా"

భావము : సర్వవిధ ఫలములనిచ్చునట్టి సర్వదేవతల మంత్రములున్ను గురు ముఖతః విని ఉచ్చరించినవి సత్ఫలితముల నిచ్చును. పుస్తకము చూచి పఠించినవి, ఇతరులు ఉచ్చరించుచున్నప్పుడు విని పఠించిన వన్ని సత్ఫలితముల నీయకపోగా అనర్థ (నష్ట) దాయకములుగా నుండును. గురువు గారికి తెలియకుండ మోసము చేసి సంగ్రహించినవి కూడ ఫలదాయకములు గావు. అని పరమాత్మచే నారాయణ సంహితలో చెప్పబడినది. అందువలన కష్టనష్టముల కోర్చియైనను గురుముఖతః

మాత్రమే అధ్యయనం చేయవలయును. వేదము ఛన్దోబద్ధముగాన వేదమునకు ఛందస్ శాస్త్రమని పేరు సార్థకమైనది. తైత్తిరీయోపనిషత్తు లందు శిక్షవల్లి అను నదొక యుపనిషత్తు. అందు మంత్రములకు గల ఉచ్చారణ విధానమును 6 (ఆరు) విధములగు శిక్షను చక్కగా చెప్పినారు.

మంత్రః : శిక్షాంవ్యాఖ్యాస్యామః। వర్ణస్స్వరః। మాత్రాబలమ్। సామసంతానః। ఇత్యుక్తశ్శిక్షాధ్యాయః అని శ్రుతి. 1) వర్ణములనియు 2) స్వరములనియు 3) మాత్రలనియు 4) బలమనియు 5) సామమనియు 6) సంతానమనియు ఆరు విధములైనవి శిక్షాభాగములు గలవు. వాని వివరణ మిట్లు చెప్పవలయును.

1) వర్ణములు = అకారాది ఏబది అక్షరములు.

2) స్వరములు = ఉదాత్త, అనుదాత్త, స్వరితములు. ఉదాత్తములు ఉచ్చగా పలుకునవి (ఉచ్చైరుదాత్తః) అను దాత్తములు నీచగా (తక్కువగా) పలుకునవి. (నీచైరనుదాత్తః) స్వరితములు ఉచ్చనీచలు లేకుండ సమానముగా పలుకునవి (సమాహారస్స్వరితః) అనునవి స్వరములు.

3) మాత్రలు = హ్రస్వ, దీర్ఘ, ప్లుతములు. హ్రస్వము దీర్ఘములుగాక యున్నవి. అ,ఇ మొదలైనవి. దీర్ఘములు కొంచెము ఎక్కువ కాలము పలుకునవి. ఆ, ఈ, మొదలైనవి. వీనికి వరుసగా ఏక మాత్రాకాలికము. ద్విమాత్రాకాలికము లని పేర్లు. ప్లుతమనగా మూడు మాత్రాకాలికములు. దీర్ఘము కొంచెము ఎక్కువ కాలము పలుకునవి. ఇవి తప్ప నొల్లవ విధానములేదు. కొందరు భజనాదులు ఆరంభించునపుడు ఓం కారమును శంఖనాదము గుక్కపట్టి ఊదినట్లుగా గుక్కపట్టగలపరకు ఓం.....అని ఉచ్చరించుచున్నారు. కాని దానికి శాస్త్రమునందు దుష్టఫలితములు చెప్పబడినవి.

తైత్తిరీయ ప్రాతిశాఖ్యం (ప్రాతిశాఖ్యమనగా వేదమంత్రములకు వ్యాకరణ విషయములు నిర్ణయించిన శాస్త్రము) 3 అధ్యాయం 36 సూత్రం "త్రిప్లుతః" అనే సూత్రమునకు వ్యాఖ్యానము వ్రాయునప్పుడు "శరాదివ దూరగామిత్వాత్ ప్లుత ఇత్యుచ్యతే" బాణం మొదలైన వాటివలె దూరంగా పోవటాన్నిబట్టి, ప్లు = "దుముకుము" అనే ధాతునిష్పన్నం వల్ల "ప్లుత" అనే శబ్దం పుట్టినది. ప్లుతం అర్థభేదక సామర్థ్యం కలది. దూరంగా వుండేవాళ్ళను పిలచేటప్పుడు చివరి అచ్చును ప్లుతంగా

ఉచ్చరిస్తారు. "దూరాద్దూతేచ" (తై. ప్రా. 8-2-84) ఉదా = ఆగచ్ఛ దేవదత్త 3 అని పిలుస్తారు. ఇచట కూడ చివర 3 అంకె వేస్తాడు. అంటే త్రిమాత్రాకాలికంగా మాత్రమే ఉచ్చరించాలి. అంతకంటె ఎక్కువ దీర్ఘం తీయటం వలన ప్రమాదకర మైన అర్థాలు వస్తాయి.

ఉదాత్తాది స్వరాలు కూడా వేద వాఙ్మయంలో అర్థభేదక సామర్థ్యం కలిగి వున్నట్లు ఇంద్ర శత్రుపద ప్రయోగంపట్టి శిక్షాశాస్త్రంపల్ల తేటతెల్లమవుతోంది. వృత్రాసురుడు ఇంద్రుణ్ణి జయించవలయుననే కోరికతో ఒక మహా యజ్ఞాన్ని చేసి నాడు. అచట మంత్రము "ఇన్ద్రశత్రుఃవర్ధస్వ" (అంత్యోదాత్తంవలన షష్ఠీ సమాసం కలిగి ఇంద్రుడియొక్క శత్రువు నశించుగాక అని భావము) అని ఉచ్చరింప వలసి వుండగా ఋత్విక్కు "ఇన్ద్రశత్రుర్వర్ధస్వ" (ఆద్యుదాత్తం వలన బహు వ్రీహి సమాసం కలిగి ఇంద్రా వర్ధిల్లుము అని భావము) అని ఉచ్చరించటం వలన కలిగిన స్వరాపరాధము వలన వృత్రుడు మరణించినాడు. చూచితిరా స్వర వైప రీత్యము వలన ఫల వైపరీత్యము జరిగినది. ఈ స్వర ప్రాముఖ్యాన్ని పాశ్చాత్య పండితులైన "థామస్ బరో" అనువారు గుర్తించి వారి "The Sanskrit Language" అనే వ్యాసంలో 215 పేజీలో పూర్తిగా వివరించి వ్రాసినారు. మన వేద వాఙ్మయములోని రహస్యములు, స్వర ప్రాముఖ్యము దగ్గర నుంచి పాశ్చాత్యు లెరిగినంత కూడ మనం తెలుసుకొనలేని స్థితిలో వున్నాము.

పాణినీయ శిక్ష గ్రంథమున "మంత్రోహీన స్స్వరతో వర్ణతోవా, మిథ్యా ప్రయుక్తోన తదర్థమాహ। సవాగ్వ జ్రో యజమానంహినస్తి। యథేంద్ర శత్రు స్స్వరతోఽపరాధాత్" అని పై విషయమునే గట్టిగా చెప్పినారు. "అపస్వరములతో ఉచ్చరింపబడిన మంత్రము వజ్రాయుధము వంటి వాక్కుగా మారి యజమానుని చంపినది." అనే భావాన్ని పతంజలి మహర్షి బలపరుస్తూ యీ శ్లోకమునే వ్రాయుచు "దుష్టాశ్చబ్దాన్ మా ప్రయుంక్ష్మహీత్యధ్యేయం వ్యాకరణం" ఇట్టివి చాలా కలవు. వ్యాస విస్తరమగునని వ్రాయుట లేదు.

4) బలము : ఆయా అక్షరముల నుచ్చరించునపుడు చేయవలసిన ప్రయత్న విశేషము. ఉదా : "బ" యను అక్షరమును ఉచ్చరింపదలచితిమేని పెదవుల రెంటిని కలుపవలయును. ఆ విధముగా "బ" అను అక్షరము నుచ్చరించుటకుగాను పెదవుల రెంటిని కలుపు ప్రయత్నమునకే "బల"మని పేరు. ఇట్లే సకలాక్షరములకు బల విశేషము నెరుంగవలయును.

5) సామము : అనగా సమత. అక్షరములను అతి వేగమును, అతి మంద్రము గను పలుకక మధ్యమ వృత్తిగా నుచ్చరించుట.

6) సంతానము : అనగా సంహిత "వర్ణానాం అవిలంబేనోచ్చారణం సంహితా సంజ్ఞం స్యాత్" అను ప్రమాణానుసారము అక్షరములను విలంబము లేక ఉచ్చరించుట సంహిత యనబడును.

పైన చెప్పబడిన ఆరు విషయములను గుర్తులో నుంచుకుని అధ్యయనము, (నేర్చుకొనుట), ప్రవచనము (పఠనము), అధ్యాపనము (నేర్పుట) లను యాగ కాలమునందును (యాజ్ఞిక కాలము) సావధానముగ పరిశీలించవలయును. అట్లు కాని యడల మనమనుకొన్న దానికంటె విరుద్ధమైన అర్థము వచ్చి ఋత్విక్కులను, యజమానుని నష్టపరచును.

శ్లో॥ గురుత్వం లఘుతా సామ్యం హ్రస్వ దీర్ఘ ప్లుతానిచ। లోపాగమ వికారాచ్చ ప్రకృతి ర్విక్రమః క్రమః. అని యున్నదిగాన సుస్వరముతో నుచ్చరించుచు ఋత్విక్కులు తమ్ము తాము కాపాడుకొనుచు యజమానులను కూడ రక్షించు మార్గము నాలోచించి యాజ్ఞికములు చేయకున్న ఆధి, వ్యాధులు సంప్రాప్తించునుగాన తగు జాగ్రత్తలు తీసుకుని మెలగవలయునని కోరుచున్నాను.

ప్రతి క్రియయందును ఉపయోగించు కూర్చు దగ్గరనుంచి అగ్ని కుండము వరకు తంత్రములలో విమర్శగా లక్షణములు నిర్ణయించి చెప్పియున్నారు. ఆ విషయముల నెరిగిన యాజ్ఞికులు ఆ కొలతలతో లక్షణముగా తయారుచేసియు, స్థండిలాదుల నిర్మించియు, సక్రమముగా చేయక అజ్ఞానము చేతనో చేయుటకు బద్ధకము చేతనో ఏదో ఒక రకముగా పూర్తి చేశామనిపించుకుంటే యజమాని భార్యకు నష్టము కలుగును.

ఏ చిన్న కార్యమాచరించినను యథాశక్తిగా బంధుజనుల పిలచి భోజన దానము చేయుట పరిపాటిగా వచ్చుచున్నది. ప్రతిష్ఠాదుల యందు సంతర్పణము చేయుచునే యున్నారు. అది మంచి విషయము. అట్లు అన్నదానము యథాశక్తిగాను కార్యము ననుసరించియు జరుపని యడల రాష్ట్రమునకే నష్టమని చెప్పిరి. కావున అన్నదానము నాచరించి సత్ఫలముల పొందవలయును.

ఈ విషయములిట్లు జరుగనప్పుడు పైశ్లోకములో "హన్తి" అను పద ప్రయోగమున్నది. దాని అర్థము చంపును అని. గాన యజమానులు ఋత్విక్కులను (యాజ్ఞికులను) మంత్రములు క్రమశిక్షణలో గురుముఖతః నేర్చుకున్నవారిని పిలచి కార్యక్రమములు చేయించుకోవలయుననియు, సక్రమ దక్షిణల నొసంగవలయుననియు, యాజ్ఞికులు పూర్తిగా మంత్ర భాగమును సుస్వరంగా నుచ్చరించ ప్రయత్నించి చక్కగా క్రతువులు చేయించి తమ్ము తాము రక్షించుకొనుచు యజమానులను రాష్ట్రమును కూడా రక్షింపవలయునని సవినయముగా మనవి చేయుచున్నాను. ఈ ప్రకారం జరుపకపోయినపుడు యజ్ఞము సంపూర్ణమైన శత్రుత్వముగా పరిణమించుట తథ్యం.

ఇతిశమ్

భాగవత పద్యగాథావళి

రచన : శ్రీ కాలనాథభట్టు వీరభద్రశాస్త్రి

[శ్రీ వేద వ్యాస మహర్షిచే సంస్కృతములో వ్రాయబడి, శ్రీ బమ్మెర పోతనామాత్యునిచేత తేనె లొలికే తెలుగులో రచించబడిన శ్రీ మద్భాగవతములోని మధుర ఘట్టాలను, చిన్న చిన్న కథలుగా అందరికీ సులభంగా అర్థమయ్యే ఆట వెలది పద్యాలలో ప్రతినెలా ప్రచురించుచున్నామని తెలియజేయుచున్నాము. సం॥సమితి]

ఆ॥వె॥ శ్రీగజాననునకు, చేయెత్తి మ్రొక్కెద
భాగవత కథలను, భక్తితోడ
వ్రాయనెంచినాడ, లక్షణ మొప్పార
శక్తినిమ్ము భావ, యుక్తి నిమ్ము. 1

సరసదేవభాష, సంస్కృతమందున
వ్యాసముని రచించె, భాగవతము
సుతుడు పరమయోగి, శుకమహర్షి
మొదటిశ్రోతగాను, ముదము నొందె॥ 2

శాప మొందినట్టి, ఆ పరీక్షిత్తుకు
ముక్తి మార్గమరయ, యుక్తితోడ
భాగవతము తెలియ,పరచెను శుకముని
అట్లు వ్యాప్తిచెందె, అవనియందు 3

పుణ్యచరితుడైన, పోతనామాత్యుడు
తెనుగుసేతచేసె, తేనెలొలుక
పరమ పూజ్యనీయ, భాగవతంబట్లు
తెలుగునాట దివ్య, వెలుగులీనె॥ 4

అట్టి భాగవతము, నందలి కథలతో
ఆటవెలది పద్య, హారమటుల
శక్తి కొలది నేను, శారదాంబకృపను
తేట తెనుగునందు, తెలియజేతు॥ 5

విష్ణులీలలెన్నో, వీనుల విందుగ
భాగవతమునందు, బరగియుండె
పామర జనులైన, పఠియింపకల్గెడి
శైలిలో రచింతు, సదయులార !!! 6

దశావతారములు

శ్రీ మనోహరునకు, చిన్మయానందుకు
ఆశ్రితజనరక్షణాశయునకు
త్రిభువనైక సుందరేశుకు హరికి
పంచశరుని పితకు ప్రణతిజేతు 1

ఆ॥వె॥ ధర్మహానిచెందు తరుణానభవి, పెక్కు-
యుగయుగాల నేను, యుద్భవించి
శిష్ట రక్షణమును, దుష్టశిక్షణ చేతు
అనుచు పార్థుతోడ, హరియు బల్కె-॥ 2

1. మత్స్యావతారము

మున్నుకల్పమంత, మొందు సమయమందు
ద్రవిళ దేశరాజు, ధర్మపరుడు
సరసనామధేయ, సత్యవ్రతుడనగ
తపముచేసె ఏటి, తటమునందు 3

జలము తర్పణమును, సల్పెడి వేళలో
చేతిలోనగించె, చేపపిల్ల
పదలెబోయె నులికి, పడుచు కొలనులోన
మత్స్యమపుడుపల్కె, మార్దవముగ 4

ఇందు జలచరములు, యిడుముల బాల్జేయు
స్వీకమండలమున, నాకు చోటు
యిచ్చి కావుమయ్య, యిక్కట్లు రాకుండ
అన,కమండలమున, దానినుంచె 5

రాత్రి గడిచె, చేప, రాజుతో ననియెను
లోనచోటులేదు , గాననన్ను
మార్చుమనగ దాని,మడుగులో వైచెను
అందు మత్స్యము నడయాడ దొడిగె 6

అంతలోన దాని, ఆకార మంతయు
అబ్బెపెద్దదాయె, అద్భుతముగ
స్థలము చాల కపుడు, సంధాన మించగా
నూరు యోజనములు, పెరిగిపోయె 7

వింతనొందె నృపతి, వివరించె మత్స్యంబు
ప్రళయమొకటి కలుగు, కాళరాత్రి
మునిగిపోవు ధరణి, పెనుతుఫాను వలన
పెద్దనావ అపుడు, వెదలివచ్చు 8

సప్త ఋషుల మరియు, సకల ఓషధులను
బీజరాసులందు, పేర్చుకొనుము
నీవు కూడ ఎక్కి, నెమ్మదియుండుము
హరినినేను, మిమ్ము, అరయుచుందు 9

మత్స్యమట్లు పల్కి, మాయమైపోవగ
ప్రస్తుతించె హరిని, భక్తి తోడ
దర్భశయన మొకటి, తలగడగాచేసి
విశ్రమించె రాజు, వేచియుండె 10

* * *

సృష్టిచేసిన పర, మేష్ఠి అలసిపోయి
ఆవులించి నిద్ర, నావలేక
చేతిని తలదిండు, చేకొని నిద్రించ,
చదువులతని ముఖము, వదలి వడియె 11

అపహరించె వాటి, నా హయగ్రీవుడు
సాగరమున దాగె, జలకు తోడ
మరల హరియు దాల్చె, మత్స్యావతారము
దుష్ట దనుజవరుని, దునుమజేయ 12

జలధిలోన యుద్ధ, సంరంభమాయెను
రాక్షసుండు నీట, రాలి చచ్చె
చతుర వేదములను, సంధాత కిచ్చెను
వేద రక్షకుండు, విష్ణుమూర్తి

* * *

13

సీరు పొంగి పొరలె, నీటమునిగె భూమి
కల్పమంత మయ్యె, కాళరాత్రి
పెద్దనావరాగ, విష్ణు చెప్పినటుల
దానినెక్కి నృపతి, తరలి పోయె

14

ఉదధిలోన కెరట, ముప్పెత్తు లేచెను
హరియు మత్స్యమయ్యె, తెరపు జూప
వారికతడు తెలిపె, బ్రహ్మస్వరూపంబు
సాంఖ్యయోగమదియు, నల్పు విధము

15

* * *

ప్రళయ మంతరించె, ప్రభవిల్లె భానుడు
కాంతి నింపె జగతి, శాంతి నొందె
నిదుర లేచె బ్రహ్మ, నెరపగా సృష్టిని
భువిని జీవరాశి, పుట్టె మరల

16

(మత్స్యావతారము సమాప్తము)

రచయితలకు మనవి

మన "శ్రీవైఖానస పత్రిక" లో ప్రచురణార్థం వైఖానస ఆగమ సంబంధమైన విషయ వివరణలతో రచయితలు తమ రచనలను పంపగోరుచున్నాము. మతపరమైన, ఆగమపరమైన, వ్యక్తిపరమైన నిందలు లేకుండా రచనలు కొనసాగాలి. రచయితలీ విషయాన్ని గమనించ ప్రార్థన.

—సంపాదకుడు

విశిష్ట ఆశ్రమము

వి. గీతాకృష్ణ, విజయవాడ

గృహస్థాశ్రమము, సన్యాసాశ్రమము రెండును ప్రాధాన్యతవహించిన ఆశ్రమములే కదా! అయితే వీనిలో ఏ ఆశ్రమము గొప్పదనిన తెల్పి చెప్పుట కష్టమైనపనే అయినను ఈ క్రింది కథ మనకు కొంత అవగాహన కలిగించగలదు.

సుధర్ముడనే రాజు కాశీరాజ్యాన్ని పరిపాలించు సమయంలో ఒక రోజున విద్వాంసులు, మహాపండితులు పాల్గొనిన సభలో మహారాజు "గృహస్థు - సన్యాసి, వీరిలో ఎవరు గొప్పవారని?" ప్రశ్నించెను. అందుకు కొందరు పండితులు గృహస్థు గొప్పవాడనిరి. మరికొందరు పండితులు సన్యాసి గొప్పవాడనిరి. ఈ వాదనలు మహారాజుకు సంతృప్తిని కలిగించలేదు. అంతలో ఒక వృద్ధ సన్యాసి లేచి "మహారాజా ఎవరు గొప్ప అను విషయాన్ని మీకు ఉదాహరణ రూపంగా చూపిస్తాను, నాతో రండి" అనగా, మహారాజు అందుకు అంగీకరించి సన్యాసితో బయలుదేరెను.

మహారాజు, సన్యాసి కలసి చాలా దూరం ప్రయాణం చేసి మాళవరాజ్యాన్ని చేరినారు. అచ్చట మాళవ నగరాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించుచున్నారు. ఏమిటి కారణమని అడుగగా ఈ రోజున మా రాజకుమారి స్వయంవరమని చెప్పిరి. ఆ స్వయంవర విశేషాలు చూద్దామని, మహారాజు, సన్యాసి కూడా స్వయంవర సభకు వెళ్ళినారు. రాజకుమార్తె వరమాలను చేతబట్టి సభలోనికి ప్రవేశించింది. చెలికత్తెలు ప్రతిరాజకుమారుని పరిచయంచేస్తూ-వారి గుణ గణాలను తెల్పుతున్నారు. కాని రాజకుమార్తెకు ఆ రాజకుమారులెవరు నచ్చలేదు. చివరలో ఆ సభలోనికి ఒక యువ సన్యాసి కాషాయాంబరములు ధరించి, దండ కమండలాలతో యుండి బ్రహ్మ వర్చస్సుతో వెలుగొందుచున్న వానిని చూచి, అతని అందమునకు ఆనందించి అతని మెడలో వరమాలను రాజకుమార్తె వేసింది. అది చూచి యువసన్యాసితో బాటుగా అందరును ఆశ్చర్యపోయిరి. యువసన్యాసి ఆశ్చర్యము నుంచి తేరుకొని "నేను సన్యాసిని, నాకు స్త్రీ స్పర్శ పనికిరాదు" అని తన మెడలోని వరమాలను తీసివేసికొన్నాడు. అంత మాళవరాజు "నాయనా నీకు ధనములేదని విచారించవలదు నా కుమార్తెతోబాటుగా నా రాజ్యము అంతయునీదే" అనెను. రాజకుమార్తె కూడా వచ్చి యువసన్యాసి పాదములపైబడి, తనను వివాహము చేసుకోవలసినదిగా ప్రాధేయపడి దుఃఖించినది. కాని యువసన్యాసి చలించక "నేను కాంతా కాంచనములను

త్యజించిన వాడిని, సంసార సుఖములకు దూరముగా వుండి మోక్షమును గూర్చి వెదుకుచున్నవాడిని, నాకు ఈ బంధములు వలదని" వెళ్ళిపోవుచున్నాడు. అతని వెనుకనే రాజకుమార్తె మీరే నా పతియని వారివెంట పోవుచున్నది. ఈ వింత ఏమి జరుగునో చూడవలెనని మహారాజు, వృద్ధ సన్యాసి కూడా, వారి వెంట నడుచుచుండిరి. అట్లు కొంత దూరమునడచి ఒక అరణ్య ప్రాంతముచేరిరి. అరణ్య మధ్యమునకు చేరునప్పటికి యువసన్యాసి కనుపించకపోయెను. యువసన్యాసిని కానరాక రాజకుమార్తె శోకించుచుండగా, మహారాజు, వృద్ధ సన్యాసి ఇరువురు ఆమె వద్దకు వెళ్ళి "కుమారీ దుఃఖించకుము, నిన్ను అతడు వివాహమాడ నిరాకరించి పారి పోయెను. రాత్రి చీకటులు కమ్మినవి. ఇప్పుడు వెదకుట కుదరదు, తెల్లవారిన తరువాత మీ తండ్రిగారి రాజ్యమునకు నిన్ను చేర్చెదము. ఈ రాత్రికి ఈ చెట్టు క్రింద విశ్రమించెదము" అని పలికి రాజకుమార్తెను శాంతపరచిరి. ఆ రాత్రి వారు మువ్వురు ఆ చెట్టు క్రింద విశ్రమించుచుండగా, ఆ చెట్టు పైన కాపురమున్న పక్షుల జంట, వీరిని చూచి వాటి భాషలో అవి మాట్లాడు కొనుచున్నవి. "మహారాజ వర్చస్సు కలిగినవారు, బ్రహ్మ తేజస్సు కలిగినవారు, లక్ష్మీ తేజస్సుకలవారు. వీరు ముగ్గురు సామాన్య మానవులుగా తోయుటకాదు. వీరు ఏదో కార్యార్థమై బయలు దేరి మార్గమధ్యంతో ఇట విశ్రమించినారు. వీరు మన కుటీరము క్రింద విశ్రమించి నారు కావున వీరు ఈ రోజుకు మన అతిథులు. వీరికి అతిథి మర్యాదచేయుట మన గృహస్థ ధర్మము. బయట వాతావరణము చలిగా వున్నది. కనుక వీరికి చలి బాధ లేకుండుటకు గాను, నేను ఎండు సమిధలను ప్రోగు చేసెదను, నీవు సమీప గ్రామమునకు వెళ్ళి నిప్పును తెమ్ము అని ఆడ పక్షిని పంపి, మగపక్షి సమిధలను ప్రోగు చేయుచున్నది. పక్షి భాష తెలిసిన మహారాజు ఈ సంభాషణ విని ఏమి ఈ పక్షుల వివేకము, మనుష్యులకంటే ఎక్కువ జ్ఞానాన్ని కలిగివున్నవే. ఇంకను ఏమి చేయునో చూతమనుకొనెను. మగపక్షి సమిధలను ప్రోవు చేసెను. ఇంతలో ఆడ పక్షి నిప్పుతో వున్న కర్రను ముక్కుతో పట్టి తెచ్చి అందులో వేసెను. మగపక్షి రెక్కలతో విసిరి మంట చేసెను. ఆ మంటతో ఆ ప్రదేశమంతా వెలుగుతో నిండి వాతావరణం వెచ్చబడింది. చలి తగ్గగానే అతిథుల కడుపులో ఆకలి చోటు చేసు కొంది. చెట్టుపై నున్న పక్షులు ఇది గ్రహించినవి. మగపక్షి ఆడపక్షితో, అతిథులకు చలి బాధనైతే తగ్గించినాము, వారు ఆకలి బాధతో ఉన్నారు. మన దగ్గర ఏమి ఆహార పదార్థములు లేకపోయినవి కదా ! ఇప్పుడు నేనే వారికి ఆహారమయ్యెదను"

అని చెప్పి మగపక్షి చలి తగ్గుటకు వేసిన మంటలో పడి ఆత్మార్పణము చేసినది. మహారాజు పక్షి చర్యకు చకితుడైనాడు. ఇంతలో ఆడపక్షి, అతిథులు ముగ్గురు వుండగా, నా భర్త మాంసము వారికి చాలదని తలచి తను కూడా మగపక్షిని అనుసరించి ఆత్మార్పణము చేసినది. పక్షుల ఆత్మత్యాగ చర్యకు వారు దిగ్భ్రాంతి చెంది, అతిథి మర్యాద గృహస్థునికి మోక్షప్రదమైనదని మహారాజు గ్రహించె. సన్యాస ధర్మములను నిర్వహించుచూ, కాంతాకనకములను, రాగ, మోహ, భోగములకు అతీతుడుగా నుండి సన్యాసాశ్రమమును గడుపు సన్యాసి మోక్షమును పొందుచున్నాడు. అలాగుననే గృహస్థు కూడా తన ఆశ్రమ ధర్మములను చక్కగా ఆచరించుచూ వానప్రస్థులు, సన్యాసులు, యతులు, పీరియందును, అతిథుల యందును సేవాభావము చక్కగా నిర్వహించిన గృహస్థు కూడా మోక్షమును పొందుచున్నాడు. కనుక గృహస్థాశ్రమములోని గృహస్థు, సన్యాసాశ్రమములోని సన్యాసి కూడా వారి వారి ఆశ్రమ నియమములు చక్కగా పాటించిన మోక్షము పొందగలరు. దీనినే భగవద్గీతలో కర్మయోగము, కర్మసన్యాస యోగముగా చెప్పబడినది.

ఎ డ్డె స్తె

వారసత్వంగా వచ్చే ఏ విద్య అయినా పరంపరానుగతంగా కొనసాగాలంటే భావి భారత పౌరులైన నేటి బాలలకు తదనుగుణమైన ఆసక్తి, శిక్షణ నేర్పాలి. అటువంటి ప్రయత్నాన్ని "శ్రీవైఖానస పత్రిక" కూడా సంకల్పించి, కొద్ది స్థలాన్ని ప్రతి నెలా వారికోసం కేటాయించదలచింది. ఇందులో పజిల్స్, ప్రశ్నలు, చిన్ని కథలు, కవితలు, ముద్దు మురిపాలు, చిన్నారుల కోసం పెద్దలందించే ప్రమోదాలు మొదలైనవి ఉంటాయి. శీర్షికకు అనువైన పజిల్స్‌గాని, మరేవైనా కొత్త సూచనలుగాని మీ పేరు, ఎడ్రస్ వ్రాసి, ఎడిటర్, శ్రీ వైఖానస పత్రిక, వైద్య సేవాసదనం, గాంధీనగరం, విజయవాడ-520003 చిరునామాకు పంపండి.

ఉజ్జియని కుంభమేళా

హిందీ వ్యాసం మూలం = తరన్ జిత్

ఉజ్జయని నగరంలోని పూర్ణ కుంభమేళా ప్రాచీనమైనది. పవిత్ర క్షిప్రనది ప్రక్కనే వున్న ఈ పవిత్ర క్షేత్రం దూర దూర ప్రాంతాలనుంచి అనేక లక్షల యాత్రికులు పుణ్య నదీ జలాల్లో కుంభమేళా పర్వణిలో స్నానాలు చేసి పునీతులౌతారు. ప్రాచీన భారత సాహిత్యంలో కుంభ మహా పర్వప్రారంభాన్ని గురించి అనేక గాధలు వున్నవి. ఒక గాధ ననుసరించి సురాసురులు సముద్ర మథనం చేసినప్పుడు లభించిన అనర్ఘ వస్తువుల్లో అమృత కలశం కూడా వున్నది. దీన్ని స్వంతం చేసుకోవడానికి దేవాసురులు ధ్వంద యుద్ధం చేశారు. అపుడు కలశరక్షణ భారాన్ని బృహస్పతి, చంద్రుడు సూర్యుడు మరియు శని దేవతలపై వుంచారు. సురుల రణనీతి పసిగట్టి అసురులు దేవతలనుంచి అమృత కలశాన్ని పొందటానికి దేవతలను వెంబడించారు. యీ పరుగు 12 అహోరాత్రులు జరిగినది. దేవతలు పై విధంగా పరుగెడుతూ అమృత కలశాన్ని హరిద్వార్, నాసిక్, ప్రయాగ, మరియు ఉజ్జయనిలలో వుంచుట జరిగినది. ఈ నాల్గు తీర్థాలలో వుంచిన అమృత కలశాలు స్మృతి చిరుకాలము జ్ఞప్తి వుంచుకొనేందుకు నాల్గు తీర్థాలలో వరుసగా ప్రతి పన్నెండు సంవత్సరాలకు కుంభ మహాపర్వ విధిని యుక్తించారు. స్కంద పురాణంలో వర్ణించిన మరొక గాధను ననుసరించి అమృత కలశ రక్షణకు నియుక్తుడైన ఇంద్ర కుమారుడు జయంతుడు కలశాన్ని తీసుకొని పుడాయిస్తాడు. అతనిని అసురులు వెంటాడేటపుడు ఆకలశంలోని కొన్ని అమృత బిందువులు పై నాలుగు క్షేత్రాలలోపడినట్లు, ఆ దివ్య విశేషస్మృతి చిహ్నంగా జరిగేదే యిక్కడ కుంభమేళా. పై ఆధ్యాత్మిక కోణం నుంచే కాకుండా జ్యోతిషశాస్త్ర మహత్యం కూడా వున్నది. గ్రహ, నక్షత్ర స్థితిని బట్టి కుంభ పర్వయోగాన్ని నిర్ధారించటం జరుగుతుంది. మకరరాశిలోకి సూర్యుడు వృషభరాశిలోకి గురువు, మాఘమాసం అయితే, కుంభ పర్వణి ప్రయాగలో నిర్ణయిస్తారు. యిదే విధంగా, గంగా తీరం హరిద్వార్‌లో గోదావరి తీరంలో నాసిక్‌లో, అర్ధకుంభ పర్వణి జరుగుతుంది. ఉజ్జయినిలో జరిగేదాన్ని కుంభ సింహస్థ (కుంభపూర్ణ) అంటారు. ఉజ్జయినిలో జరిగే మేళకు 10 మహా యోగాలు వున్నవి. అవి వరుసగా వైశాఖ మాసం, శుక్లపక్షం, పూర్ణిమ, మేష రాశిలో సూర్యుడు, స్వాతి నక్షత్రం, వ్యతిపాత యోగం, సోమవారం, మరియు

ఉజ్జయని పుణ్యక్షేత్రం. ఈ పుణ్య విశేషాన్ని పురస్కరించుకొని దేశ విదేశాల నుంచి లక్షల సంఖ్యలో యాత్రికులు, విద్వాంసులు, ఋషులు, మునులు తపస్యులు ఉజ్జయని సందర్శించుతారు.

రోమ్, ఏధెన్సు మొదలగు అతిప్రాచీనమైన నగరాలకంటే ఉజ్జయని భారతీయ శాశ్వత నగరాల్లో ఒటికగా ప్రసిద్ధి చెందింది. కాశీ, అయోధ్య, మధుర నగరాల కంటే ముందే ఉజ్జయని ప్రాచుర్యం పొందింది.

వాల్మీకి మహర్షి రామాయణంలోనూ మరియు మహాభారతంలో కూడా ఈ పట్టణ ప్రాశస్త్యం వివరించబడినది. ఉపనిషత్‌లలో తైత్తరీయ బ్రాహ్మణంలో, బోధాయన సూత్రంలో కూడా అవంతి వర్ణన కనబడుతుంది. ఉజ్జయిని స్థాపకులు ఎవరు అనే దానికి సరియైన సమాధానం దొరకలేదు. "అచ్యుతగామి" ఉజ్జయని స్థాపకులంటారు. కానీ ఈయన ఎవరు, ఎక్కడివాడు వగైరా ఏ వివరాలు తెలియరాలేదు.

స్కంధ పూరాణానుసారం పరమశివుడు త్రిపురాసురుణ్ణి సంహరించి ఈ నగరాన్ని సందర్శించారని ఈ విజయాన్ని సంస్మరిస్తూ సనకాది మునులు ఈ పట్టణానికి ఉజ్జయిని అనిపేరు పెట్టినారట. శంకరుని మొదటి భార్య సతి శరీరభాగం తెగి ఈ ప్రదేశంలో పడిన కారణంగా దీనికి విశేషత లభించింది. ఈ నగరానికి స్వర్ణగంగ, కనక శృంగ, కుశస్థలి, అవతింక, పద్మావతి, కుముదవతి, అమరావతి, విశాల, ప్రతికల్ప, అంభిక, భోగవతి, రాగామతి మొదలైన పేర్లు ఉన్నవి.

జైన మహాపురాణానుసారం వృషభదేవుని కోరిక మేర యింద్రుడు భారత వర్షంలో 52 దేశాలు సృజిస్తాడు. వీనిలో అవంతిదేశాన్ని సుకోమలంగా లెక్కించబడినది. ఈ అవంతి దేశ రాజధాని అవంతిక, కాలాంతరంలో దీని పేరే ఉజ్జయని అయింది. స్కంధపురాణంలో అయిదవ భాగం అవంతి ఖండం. ప్రాచీన కథనం ప్రకారం మనువు ఆది పురుషుడు. ఈయనకు ఒక్క కుమార్తె 9 మందికుమారులు. భారతదేశాన్ని ఈ మను సంతానం పంచుకొని పరిపాలించినది. పురూరవ చక్రవర్తి మను కుమార్తెఅయిన ఇల కుమారుడు. పురుకుమారుడు, యయాతి,యయాతికి యదు, తర్వసు, అను, ద్రుహ్యు, పురు అనే అయిదుగురు పుత్రులు. వీరు అయిదు మహా రాజ్యాలు స్థాపించారు, యదుకుమారులు యాదవ, హైహయ అనే రెండు శాఖలుగా చీలినారు. హైహయ వంశపు కార్తవీర్యార్జునుడు గొప్ప పరాక్రమశాలి.

ఆయన పుత్రులలో యొకరైన జయధ్వజుడే అవంతి సంస్థాపకుడని అంటారు. ఈయన కుమారుడైన నీతిహోత్రుని తరువాత యిరువది పిడీలవారు అవంతిని పాలించారు. వీరిలో చివరి పాలకుడు రిపుంజయుడు.

గడచిన ఐదువేల సంవత్సరాల సింహస్థ మహాపర్వ కాలంలో భారతీయ కళలు, సాహిత్యము, సంస్కృతి, విజ్ఞానము వగైరాల విశిష్టత ప్రకటితమౌచున్నది. ప్రాచీన గాథలవల్ల ఇచటి రాచబాటలు సువిశాలముగా వుండెడివి ఇక్కడ చాతుర్వర్ణాల ప్రజలు, విద్యావంతులూ, బుద్ధికుశలురూ, కర్తవ్య పరాయణులు. ప్రతివారు దానశీలతకు, ధార్మిక చింతనకు ప్రసిద్ధి గాంచినవారే. ఉజ్జయిని స్త్రీలు గాన, నృత్య పారంగతులు. ఇచ్చటి కవి, గాయక చిత్రకార మరియు భాష్యకారులు ఉజ్జయిని కీర్తి ప్రతిష్టలను యినుమడించినారు. ఈ మహాపట్టణంలో రత్న, సువర్ణ, వ్యాపారం విస్తృతంగా జరుపబడెడిది. సుందరమైన ఉద్యానవనాలకు, పవిత్రమైన దేవాలయాలకు ఈ పట్టణం విఖ్యాతి చెందినది.

(ఇంకావున్నది)

అనువాదం : N. పార్థసారధి

"శ్రీ వైఖనస పత్రిక"కు చందాలు పంపుటకు

ఉత్తర ప్రత్యుత్తరములకు చిరునామా :

శ్రీ వైఖానస పత్రిక

"వైద్య సేవా సదనము"

గాంధీనగరం

విజయవాడ-520003

గమనిక : స్వల్ప ఆర్థిక వనరులతో నడచుచున్న పత్రిక నిర్వాహణ సౌలభ్యానికి - ఉత్తరములు వ్రాయగోరువారు రిప్లై కార్డును ఉపయోగించ గోరుచున్నాము.

మిరాశీల సంక్షేమ నిధికి రూ. 20 కోట్లు

టి.టి.డి. బోర్డు నిర్ణయం

సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా టి. టి. డి. ఫిక్స్‌డ్ డిపాజిట్ల నుంచి 20 కోట్ల రూపాయలను మిరాశీల సంక్షేమార్థం ఏర్పాటుచేసే కార్పస్ ఫండ్‌కోసం కేటాయించాలని (జులై 28, 29) ఆది, సోమవార్లలో తిరుమలలో జరిగిన టి.టి.డి. పాలక మండలి సమావేశం నిర్ణయించింది మిరాశీ వ్యవస్థ రద్దును సమర్థిస్తూ మార్చినెలలో తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు మిరాశీల సంక్షేమం కోసం 75 కోట్ల రూపాయలతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని, అందులో టి.టి.డి. ప్రస్తుతం 20 కోట్ల రూపాయలను, ఆ తర్వాత మూడేళ్ళపాటు ఐదేసి కోట్ల రూపాయలను కేటాయించాలని, మిగతా మొత్తాన్ని ఆర్థికంగా పటిష్ట స్థితిలో ఉన్న ఆలయాలనుంచి వసూలు చేయాలని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఇప్పటివరకు అధికారులు తీసుకున్న చర్యల్ని పరిశీలించడంతోపాటు 20 కోట్ల రూపాయలను కేటాయించడానికి సమావేశంలో ఆమోదం తెలిపారు. తక్షణం ఐదు కోట్ల రూపాయలు విడుదల చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు ఈ సమావేశపు తీర్మానాలను సోమవారం తిరుపతిలో విలేకరులకు వివరించిన ఇ. ఓ. రమేష్‌కుమార్ చెప్పారు.

ఉత్తరతెలంగాణా సమైక్య వైఖానస సంఘ సమావేశము

28-7-96న, వరంగల్‌లోని శ్రీమాన్ మురికిపూడి వెంకటాచార్యులవారి గృహంలో జరిగిన వైఖానస సమావేశమునకు శ్రీమాన్ నల్లూరు పార్థసారధి ఆచార్యులు వారు అధ్యక్షత వహించిరి. కరీంనగర్ జిల్లా, వరంగల్ జిల్లా, ఆదిలాబాద్ జిల్లాలనుంచి వచ్చినవైఖానసులు పాల్గొనిన ఈ సభలో 1. శ్రీ విఖనసాచార్యులవారి జయంతిని ప్రతి సంవత్సరం జరుపవలెననియు, ఈ సంవత్సరం, ది. 28-8-96న, వరంగల్‌లో జరిపించుటకు తీర్మానించిరి; 2. "ఉత్తర తెలంగాణా సమైక్య వైఖాన సంఘముగా" రిజిస్ట్రేషను చేయించుటకు ఏకగ్రీవముగా తీర్మానించిరి. 3. పైపేరుతో సంఘము యొక్క నియమ నిబంధనలు ఏర్పాటు చేసి, రిజిస్ట్రేషను చేయించుటకు ఈ క్రింది సభ్యులతో అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయుచూ ఏకగ్రీవముగా తీర్మానించిరి.

అడ్‌హాక్ కమిటీ సభ్యులు

1. శ్రీమాన్ నల్లూరు పార్థసారధి ఆచార్యులుగారు (కన్వీనర్)
2. మురికిపూడి వెంకటాచార్యులుగారు
3. దీవి శోభనాద్రి వెంకట లక్ష్మీనరసింహాచార్యులుగారు
4. G. రమేష్‌బాబుగారు

శ్రీ మురికిపూడి వెంకటాచార్యులుగారు వందన సమర్పణ చేశారు

బొ ల ల ప జి ల్ నెం. 1



(పై పజిల్‌ను 'కేశవనామములతో' పూరించవలెను)

సరియైన సమాధానాలు వ్రాసిన పేర్లలో నుండి లాటరీ పద్ధతి ద్వారా విజేతను నిర్ణయించి వారికి ఒక చిన్న బహుమతిని పంపుతాము. విజేత పేరును మరునటి సంచికలో ప్రకటించగలము. ఈ విషయములో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

ఈ శీర్షికకు అనువైన పేరును సూచించిన వారికి ఒక మంచి బహుమతిని ఇవ్వగలము. కనుక సమంజసమైన పేర్లను పంపించండి. మాకు చేరిన పేర్లనుండి ఎంపిక చేసిన పేరుకు మంచి బహుమతిని పంపించగలము. మీ చిరునామాను స్పష్టంగా వ్రాయండి.

(గత సంచిక తరువాయి)

శ్రీమద్వికనస గురవేనమః

శ్రీ కేశవాది చతుర్వింశతి మూర్తి ధ్యానములు

పెద్దింటి కేశవస్వామి, మండపాక

1	2
దక్షిణ ఊర్ధ్వకరం 4	వామ ఊర్ధ్వకరం 3
దక్షిణ అధోకరం	వామ అధోకరం

(సూచిక)

మూర్తి ధ్యానములు

4 శ్లో॥ సువర్ణ మాణిక్య మయాసనస్థ । సుస్నిగ్ధ చేలాభరణోజ్వలాంగమ్ ।
నదా గదా, పద్మధరం గోవింద మిందీవర పద్మనేత్రమ్ ॥

లక్షణములు

4) గోవిందో గదయా పద్మ శంఖ చక్రైః క్రమాద్భవేత్ ॥

రూపశిల్పము

	1	2
4	గద 4 చక్రం	పద్మం 3 శంఖం

మూర్తి ధ్యానములు

5 శ్లో॥ సింహాసనస్థం వరనీలవర్ణమ్ । పీతాంబరం భూషణ భూషితాంగమ్ ॥
గదాబ్జ శంఖారి ధరం ప్రసన్నం । నమామి విష్ణుం కమలాయతాక్షమ్ ॥

లక్షణములు

5) విష్ణుం పద్మేన శంఖేన చక్రేణ గదయాత్క్రిమాత్ ॥

రూప శిల్పము

	1	2
5	పద్మం 4 శంఖం	శంఖం 3 చక్రం

మూర్తి ధ్యానములు

6 శ్లో॥ మందారమాలా రుచిరోజ్వలాంగ మిన్దీవరాయతపత్రనేత్రమ్ ॥
రథాంగ శంఖాబ్జ గదాయుధాఢ్యం నమామిదేశం మధుసూదనా ఖ్యమ్ ॥

లక్షణములు

6) శంఖపద్మ గదాచక్రై ర్మధుసూదన యారితః ॥

రూప శిల్పము

	1	2
6	శంఖం	పద్మం
	4	3
	చక్రం	గద

మూర్తి ధ్యానములు

7 శ్లో॥ త్రైలోక్యనాధం సురనాధ సేవ్యమ్ । త్రయీమయం తామరసాయతాక్షమ్ ।
పద్మం గదాం, చక్ర మసిం దధానం త్రివిక్రమాఖ్యం శరణం గతోస్మి ॥

లక్షణములు

7) త్రి విక్రమో గదా, చక్ర శంఖ, పద్మైరను క్రమాత్ ॥

రూప శిల్పము

	1	2
7	గద	చక్రం
	4	3
	పద్మం	శంఖం

మూర్తి ధ్యానములు

8 శ్లో॥ నీలాభ్ర వర్ణం నళినాయతాక్షమ్ । దోర్భి శ్చతుర్భిర్యు తనూది దేవమ్ ।
శంఖాదికామోదకీ పద్మహస్తం । శ్రీ వామనం దైత్య హరం నమామి ॥

లక్షణములు

8) శంఖ చక్రాభ్యాం పద్మేన గదయా పిచ వామనః

రూప శిల్పము

	1	2
8	శంఖం	చక్రం
	4	3
	గద	పద్మం

ఆత్రేయ ఆణిముత్యం

ఇది విఖనసాచార్య తిరునక్షత్ర వైభవం !
నిఖిల జగత్తునలరించిన మహర్షిప్రాభవం !!
శ్రావణ పూర్ణిమ శుభసమయం
నైమిశారణ్య పుణ్యస్థల నిలయం
అవతరించిన విఖనమహర్షి వాక్ప్రవాహం
అందించె అంతులేని వైఖానసవాఙ్మయం !
పారమార్థిక జప పరాయణుండు-పీతాంబరుండు
సర్వలోకేశ్వరార్చనార్చితుండు-నీలమేఘ దేహుండు
శ్రీ మహావిష్ణు మానసపుత్రుండు-సూర్యసమతేజుండు
వెలలేని వైఖానస సూత్రకారుండు-ఈ విఖనసమునీంద్రుండు
భృగు, మరీచ్యత్రికశ్యపాదుల అంతే వాసిత్వం
పదిలమైన సంక్షేప వైఖానససూత్రమహత్వం
అర్చ్యావైభవాంతర్గత ప్రభవ నిత్య సత్యం
ఆస్తిక మహోదయులకందిన ఆణిముత్యం !
వైకుంఠవాసుని వాహనత్వము నొంద
ఖగేంద్రుననుగ్రహించిన ఘనమునీంద్రుండు
స్వామి సన్నిధిని చామర గ్రాహిణులుగ
అప్సరసల నేర్పాటు చేసిన ఆచార్యుడీతండు !
విఖనస మహర్షి అర్చ్యామూర్తి గల క్షేత్రాలు
ప్రవిమల శ్రీ మహావిష్ణువు కృపాపీఠికాలు
అంతులేని అర్చకస్వాముల అర్చకత్వ సత్ఫలాలు
అందించుగాత ! శ్రీ వైఖానసుల కనుక్షణం !

దీవిరంగాచార్యులు, స్వర్ణ

విఖనస తాంబూలం

ది 22-5-96 న, కృష్ణాజిల్లా, రెడ్డిగూడెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ రాజగోపాలస్వామివారి సన్నిధిన శ్రీమాన్ వేదాంతం శ్రీమన్నారాయణాచార్యులు గారి కుమారునికి ఉపనయన సందర్భమున శ్రీ వైఖనస పత్రికకు విఖనస తాంబూలముగా రూ. 25/ ఒసగిరి.

ఉత్తరప్రదేశ నైమిశారణ్య చక్రతీర్థ ప్రదేశములందు శ్రీనివాసప్రభు ఆవిర్భావము

సంస్కృతమూలము : ప॥వేం॥ నరసింహాచార్యులు

అనువాదము : అగ్నిహోత్రం భార్గవి, కోవిద

భారతదేశము హిందుధర్మ ప్రతి రూపముగా జగత్ ప్రసిద్ధి పొందినట్టి దేశము. దేశమున ప్రతిగ్రామమునగల దేవాలయ శిఖరములే ధర్మధ్వజ పతాక రూపముగా ఆకాశమార్గమున కనబడుచుండును. దేవాలయమున సాకార విగ్రహము గల దైవమును కన్నుల పండుగగా దర్శించినప్పుడే భక్తులు సఫలీకృత మనోరథులగుచుందురు.

భగవాన్ శ్రీమన్నారాయణుని పంచాయుధములలో సుదర్శన చక్రము విశేష మహిమ శక్తులు కలదని పురాణాది గ్రంథముల వలన అనేక దృష్టాంతముల ద్వారా ప్రస్తావించబడియున్నది. తపస్సునకు పవిత్రస్థల నిర్దేశమునకు మహర్షులు విష్ణువును ప్రార్థించిన మీదట శ్రీ సుదర్శన చక్రము ప్రదక్షిణం చేయు సమయమున దాని నేమి(అంచు) ఏ అరణ్య ప్రదేశమును స్పృశించునో ఆ ప్రదేశమునకు నైమిశారణ్య మనియు, క్రమేణ తీర్థ క్షేత్రముగా పరిణమించబడినదని యుగయుగాదిగా ప్రసిద్ధి పొందినదని మహాత్ముల వచన పరంపర కలదు. కనుకనే భారతదేశమునకు పుణ్య భూమి, కర్మభూమి, తపోభూమి, దేవతల యజ్ఞవాటికయనియు వృద్ధ మునులు పలుకుచున్నారు. ఈ ప్రదేశములందు వేదవ్యాసులవారి పురాణాది మహాగ్రంథముల ఆవిర్భావము, సూతులవారి ధర్మ ప్రవచనములు, దేవతలకు దధీచి అస్థి (ఎముక) దానము, సీతాదేవి భూగర్భ ప్రవేశము (మిస్రిత్) మొదలగునవి నేటికి మన కంటికి కనబడు నిదర్శనములు చెక్కు కలవు. కనుక ఇచ్చట భూమి, గాలి, నీరు, పవిత్రములు, నామము కూడ పవిత్రమే. ఇన్ని మాటలేల ఒక్కమాటలో చెప్పాలంటే నమీప గోమతీనదీ ప్రవాహజల వాయుగంధముచే నైమిశారణ్యమంతయు పవిత్రమైనదే. ఈ కారణముల వలన కలియుగమున శ్రీమన్నారాయణుడు అర్చా రూపముగా భూతలమున పాదమిడుట ప్రప్రథమముగా ఈ నైమిశారణ్యమునందే జరిగినదని పురాణవేత్తలు సంభావించుచున్నారు సాంప్రదాయ సిద్ధముగా.

భూతలమున ఆవిర్భవించియున్న శ్రీమన్నారాయణుని యొక్క ఆగమోక్త ఆరాధన కొరకు తన సంకల్పమున తన యంశగా జనింప చేయబడినవాడు విష్ణు భూజావరుడు, వైఖానసాగమ ఆది పురుషుడు అయిన శ్రీ విఖనస మహర్షియు ఈ నైమి శారణ్య పుణ్యభూమియందే అవతరించెననియు, ఆనువంశకముగా తెలియు చున్నది. వేదాత్మను విశేషముగా ఖననము (మథన) చేయగా జన్మించినవాడే విఖనస మహర్షియని సార్థకనామధేయుడు అనియు పెద్దల సాంప్రదాయము కలదు.

నేటి కలియుగ ప్రథమ పాదమున అట్టి నైమిశారణ్యమున శ్రీ విఖనస మహర్షి సహిత శ్రీమన్నారాయణుని సాన్నిధ్యము ఆవశ్యకమని దైవ ప్రేరితుడువలె వైఖానస వంశ తిలకుడు విజయవాడ వాస్తవ్యుడు అకాలమునందే కీర్తిశేషుడు అయిన శ్రీమాన్ పండిత పరాశరం వేంకట రామాచార్యులు యావజ్జీవితం తద్దీక్ష బద్ధ కంకణధారియై శ్రీవారి దేవాలయము కొరకు పదిహేను సంవత్సరములుగా క్షీర సాగర మథనరీతిగా సాధ్యాసాధ్యములను లెక్కచేయక తన భూలోక నివాసాంత్య క్షణంవరకు శ్రమించి మహాదాతల సహాయ సంపత్ సహకారముల వలన భక్తుల యొక్క, కార్యకర్తలయొక్క కృషివలన కేవలం దేవాలయ నిర్మాణం గావించి కృతార్థ జన్ములైనారు. బృహత్కార్య మధ్యలోనే మానవ శరీరభారము సహించని వానివలె భావనచేసి కాబోలు కార్యభారమును సోదర-పుత్రుల భుజములందు పదిలపేసి సూక్ష్మదేహి అయి సర్వసాక్షిగా, సర్వద్రష్టగా అంతట వ్యాపించియుండు విష్ణువువలె సర్వాత్మలీనుడై కీర్తిదేహిగా రూపొందియున్నాడు. క్రమేణ ఎట్టి యవరోధం లేకనే సర్వాత్మ ప్రేరకుడై నైమిశారణ్యమున శ్రీ విఖనస-ముసీంద్ర సహిత శ్రీనివాస (బాలాజీ) నూతన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవమును త్రయాహ్నిక (27, 28. 29-5-96) శుభ ముహూర్తమున (29-5-96) స్వప్రేరిత కార్యకర్తలతో సహ నిర్విఘ్నముగా నిర్వహింప చేసినారని సోత్సాహ ఆనందముగా సీ పత్రముఖముగా (ఉత్సవద్రష్ట-రచయితగా) వైఖానస సోదరులకు నివేదించుకొను చున్నా(ను)డు.

ప్రతిష్ఠా మహోత్సమున మహోద్ధృతమైన గ్రీష్మ మహాతపముచే సర్వప్రాణి కోటి కొట్టుమిట్టాడుచున్నను దైవప్రేరితమో అన్నట్లుగా పుష్ప-వృష్టి రూపమగు శీతల జలవృష్టి అతిధివలె వచ్చి సాశ్చర్యముగా విద్యుత్ మెరుపువలె నంభవించెను. భక్తజనులందరు నానందోత్సాహ భరితులై నాట్యమాడుచు గోవింద యనెడి ఏక

కంఠస్వరముతో పెద్దగా ఘోష చేయుచు దేవాత్మ లీనానుభూతి యనుభవించువారుగా కన్పించసాగిరి. అత్యంత అద్భుతము అనిర్వచనీయమైన అట్టి దృశ్యము ఇలాలోకికమే అని సార్వజనికాంతరంగ స్థితి తలపోసెను. అట్టి ప్రతిష్ఠా మహోత్సవమున తదంగముగా లోక కళ్యాణార్థము అష్టోత్తర శతకుండాత్మక సుదర్శన పాండరీక మహా యాగమును యాజమాన్యమువారు నిర్వహించియున్నారు. యాగ ధూమము మేఘమన్నట్లు ఆకసమున భావన కలిగించినది. యాగములు చేయ బడగా వానలు కురియునను భారత సంస్కృతికి నీ వృష్టి ప్రబల నిదర్శనముగా భావించవలసి యుండును.

అట్టి మహా క్రతువునకు ఆంధ్రప్రదేశ్ మొదలగు నానా రాష్ట్రీయ వైఖానస జాతీయులు సకుటుంబముగాను, భిన్నభిన్న ధార్మిక భక్తులును ప్రవాహంగా నేతెంచి జన్మ కృతార్థులైనారు. యోగులు, సాధువులు, సంస్థానాధీశులు దైవకార్యమున పాల్గొని చేయూత నొసంగిరి. తరించిరి.

శ్రీయుతులు శ్రీనివాసాచార్యులు, పట్టాభి రామాచార్యులు, వెంకట రమణాచార్యులు, నారాయణాచార్యులు మొదలగు ప్రధాన కార్యకర్తలు అభిమాన కార్యకర్తలతో సహా నిర్విరామ కృషి గావించినారు. పరిపూర్ణ నాదస్వర సంగీత సద్గోష్ఠి భరితమగు నీ మహాక్రతువువలన చరాచర భూతప్రాణికి శాంతి,వ్యవస్థాపన సకాల శాంతియు కలుగుగాక యని శ్రీనివాస ప్రభువును గైర్వాణీ సంస్కృత మాసపత్రిక సవినయముగా ప్రార్థించుచున్నది—

(గైర్వాణీ సంస్కృత మాసపత్రిక సౌజన్యంతో)

శ్లో॥ అగ్నిహోత్రం గృహం, క్షేత్రం గర్భిణీంవృద్ధబాలకౌ।
రిక్తహస్తేన నోపేయా ద్రాజానం దైవతం గురుమ్॥

యజ్ఞములు జరుగు చోటునకును, గృహము, పుణ్యక్షేత్రములకు, గర్భిణీ స్త్రీలను చూచుటకు వెళ్ళునప్పుడును, వృద్ధులు, బాలురు, వీరిని చూచుటకు వెళ్ళునప్పుడును, రాజును, భగవంతుని దర్శించుటకు వెళ్ళునప్పుడును వట్టి చేతులతో వెళ్ళరాదు ఏవైనా పండ్లు, మధుర వస్తువులు వెంట తీసుకొని వెళ్ళవలెను.

అర్చక సంక్షేమ సంఘ ఆవిర్భావము

అర్చకసోదరులకు విజ్ఞప్తి

సుప్రీంకోర్టు ది. 31-3-96 తేదీని వివిధ అర్చక సంఘముల వారు వేశిన రిట్‌పిటీషన్లతో పాటు అర్చక కాంగ్రెస్‌వారు దాఖలు చేసిన నెం. 638/87 గల పిటీషన్ కూడా కొట్టివేస్తూ 1987సంలో అప్పటి ముఖ్యమంత్రి తీసుకువచ్చిన ఎండోమెంట్సు 30/87 ఆక్టు రాజ్యాంగ బద్ధమేనని తీర్పు చెప్పిన విషయము నువిదితమే.

తదుపరి 6-4-96 తేదీని హైదరాబాద్ ఎండోమెంట్సు కమీషనర్ వారు ఇమ్మిడియట్ సర్కులర్ జారీచేస్తూ సదరు ఆక్టులోని సెక్షన్లు 34, 35, 37, 39 మరియు 144 సెక్షన్ల ప్రకారము అర్చకుల వంశపారంపర్య హక్కు రద్దు అయినదని అర్చకుల స్వాధీనంలోయున్న భూములను స్వాధీనం చేసుకొనుట, హుండీల ఆదాయము, పూజసేర్లు, ప్రసాదములో భాగము, ఇతర వరుమానములలో ఏ ఒక్కటీ అర్చకులకు చెందనీయరాదని అసిస్టెంటు కమీషనర్లకు E O.లకు ఆదేశాలు జారీ చేయడమైనది. ఆనాటి నుండి అర్చకులపై వేధింపులు ప్రారంభమైనవి. దీనిని ప్రతిఘటించుచూ జిల్లా అర్చక కాంగ్రెసు కాకినాడలో సర్వసభ్య సమావేశము జరిపి హైదరాబాద్ నుండి వచ్చిన కమీషనర్ శ్రీవెంకటపతి రాజుగార్ని కలసి తీవ్రమైన అభ్యంతరముతెలియజేసినది. ఈ విషయములో తూ.గో.జిల్లా అర్చక సంఘ కార్యదర్శి గారైన K.V.S R.N. ఆచార్యులుగారు ఆరోజున కమీషనర్‌గారి సమక్షంలో చేసిన సుదీర్ఘమైన సమీక్ష కమీషనర్‌గార్కి కనువిప్పు కలిగించినది అనుటలో సందేహము లేదు. సుప్రీంకోర్టులో కొన్ని రిట్‌పిటీషన్లు పెండింగ్‌లో యుండగా మరియు సుప్రీంకోర్టు సూచించినమేరకు అర్చకప్రతినిధులతో కమిటీని ఏర్పాటు చేయకుండగా దేవాదాయ కమీషనర్‌గారు నోటీసు అమలు జరపడం ధర్మ విరుద్ధము, కోర్టు ధిక్కారము కాగలదని ఆచారిగారు హెచ్చరించినారు. యీ రోజుననే అర్చక కాంగ్రెస్ కార్యవర్గమును ఉత్తేజపరచుటకును, ప్రాంతీయ సమస్యల పరిష్కారము నకుగాను ఆరుజిల్లాల అర్చక కాంగ్రెస్ ఉపసంఘము ఏర్పాటుకాబడినది.

దేవాదాయశాఖ ఉద్యోగుల వేధింపులు, జులుము భరించలేక అర్చక కాంగ్రెసు వారు కమీషనర్ నోటీసు అమలు జరుపరాదని 7 5-96 తేదీని ఒక రిట్‌పిటీషను

చాలు చేసినారు. దీనిపై వెకేషన్ జడ్జి కమీషనర్ చర్యలు అరికట్టుచూ 8 వారముల వ్యవధి గల స్టే ఆర్డరు మంజూరు చేసినది. సదరు గడువు 8 వారములు జూలై 7వ తేదీతో ముగియనుండగా 10-7-96 తేదీన జరిగిన వాయిదాలో మన స్టే ఆర్డరును నిరవధికముగా (అంటిల్ ఫర్‌దర్ ఆర్డర్సు) పొడిగించుచూ ఆర్డరును జారీ చేసినది ఇందు మూలముగా యిప్పట్లో మన ఆదాయముల దరికి, దేవాదాయశాఖ అధికార్లు ముఖ్యముగా అర్చకుల స్వాధీనంలో గల భూముల జోలికి వచ్చుటకు వీలుండదు.

అర్చక సేవాసమితి వారి రిట్‌పిటీషను (అనగా 7 గురుజడ్జీల బెంచి) ఆగష్టులో విచారణకు రాగలదని ఆ తీర్పులో సేవాసమితివారు విజయము సాధించి తిరుతారని వారు ప్రగాఢ విశ్వాసముతో యున్నారు. వారి కల నిజమై తీర్పు అర్చకులకు అనుకూలముగా వచ్చి రాష్ట్రీములోని అర్చకుల వంశ పారంపర్య హక్కు నిలబడి మన భూములు మన స్వాధీనములో ఉంచుకోగలిగి ఇతఃపూర్వమువలె పూజా స్థేర్లు, హుండీ కలెక్షన్లులో వాటాలు, మనకు లభించు చుండునెడల ఇంతటి మహోపకార మొనర్చిన అర్చక సేవాసమితి వారికి ప్రతి అర్చక కుటుంబము తరతరాలుగా రుణపడి యుండగలదు. ఇంతటి సత్పరిణామము సంభవించిన ఎడల ప్రతి అర్చక కుటుంబము సేవా సమితికి అంగబలము, అర్థబలము సమకూర్చుటలో వెనుకాడ రాదు ఈ నేపథ్యములో 7-7-96న హైదరాబాద్‌లో వైఖానస యూత్ ఫోరం భాగ్యనగరశాఖవారు అర్చక సంఘాల ఉమ్మడి వేదిక పేరుతో ఒక భారీ కార్యక్రమము సమావేశము ఏర్పాటు చేసినారు. సదరు సమావేశమునకు అర్చక కాంగ్రెసుతో బాటు, అర్చక సేవాసమితి, తెలంగాణా అర్చక సంఘము, రాయలసీమ, భాగ్యనగర అర్చక పరిషత్ వగైరా సంఘముల నాయకులు అనేక మంది హాజరైనారు. సదరు సమావేశము పట్ల తూ.గో. జిల్లా అర్చక సంఘనాయకులు బ్రహ్మశ్రీ పూజ్యం సుబ్రహ్మణ్య శర్మగారు, అల్లవరపు సూర్యనారాయణ శాస్త్రిగారు, శ్రీమాన్ K.V.S.R.N. ఆచార్యులుగారు కనపరిచిన శ్రద్ధ, తీసుకొన్న చొరవ, ప్రశంసనీయము. సమావేశము ఏర్పాటుకు విశేష కృషి సల్పిన శ్రీమాన్ పి. రాంబాబు పి. శేషాచార్యులు, దీవి శ్రీనివాసకృష్ణ, ఎ. చక్రధరాచార్యులు అభినందనీయులు. ఈ సమావేశములో ప్రతినిధులు 1967 సంవత్సరంలో ప్రభుత్వము ప్రవేశపెట్టిన దేవాదాయ ఆస్తిని గర్హించినారు పల్వురు వక్తలు ప్రస్తుతం దేవాదాయ శాఖ అధికారుల దౌర్జన్యమును, పేధింపులను ఖండించుచూ మాట్లాడినారు. వివిధ విషయములు చర్చించిన తర్వాత అర్చక సంక్షేమ సంఘము అను పేరులో ఒక ఉమ్మడి పోరాట

తమిటీని రూపొందించి వివిధ సంఘములలోని ప్రతినిధులను కార్యవర్గములోనికి తీసుకొనుట జరిగినది. తదుపరి ఆగష్టు నెలలో రాష్ట్ర అర్చక సంక్షేమ సంఘం, అర్చక మహానాడు అను పేరుతో భారీ ఎత్తున హైదరాబాదులో ఒక సమావేశము ఏర్పాటుచేసి మా ధ్యమంత్రిగార్ని, దేవాదాయ శాఖామంత్రిగారిని, ఇతర ఎమ్.ఎల్.ఎ. లను, ఆహ్వానించాలని తీర్మానించినది. ఈ విస్తృత సమావేశమునకు జిల్లాల నుండి ప్రత్యేక బస్సులో వెళ్ళి సమావేశములలో పాల్గొనుట ముఖ్య అవసరము. సమావేశపు తేదీ ముఖ్యమంత్రిగారు ఖరారు చేయవలసి యుండును. సదరు సమావేశమునకు అన్ని జిల్లాల నుండి ఎక్కువ మంది అర్చక సోదరులు హాజరై మన సంఘము యొక్క ప్రత్యేకతను నిరూపించుకోగలరని ఆశించుచూ సమావేశపు తేదీకై నిరీక్షించుండవలసినదని వినయపూర్వకముగా ప్రార్థించుచున్నాను.

సేవాభివందనములతో

P. శీతారాము భార్గవ

గౌ॥ అధ్యక్షులు, తూ॥గో॥జిల్లా అర్చక కాంగ్రెస్

నీరాజన కాలములు

శ్లో॥ హని ర్నిదేదనా త్పూర్వం రాత్రౌ నీరాజనం చరేత్ ।
స్నానా న్తే చోత్సవా న్తేవ అర్చనా న్తే తథైవచ ।
నిత్యే నైమి త్తికే చైవ సాయం నీరాజనం చరేత్ ।

భగవత్తీర్థ వినియోగక్రమం

శ్లో॥ తతః పతద్గ్రహ తీర్థ మాదాయైవతు పూజ కః ।
త్రిపిబే న్నియతో భూత్వా తులసీమపి భక్షయేత్ ।
పూజా న్తే తులసీ తీర్థం పూజక ప్రథమం పిబేత్ ।
అన్యథా వినియుక్తం చే త్త త్పూజా నిష్ఫలాభవేత్ ।

శ్లో॥ అర్చా న్తే తులసీ తీర్థ మర్చకః ప్రథమం పిబేత్
యతీనాం విష్ణు భక్తానా మితరేషాం ప్రదాపయేత్ ॥

దివ్యచరణాలు

సుందర సుమతోరణాలు
అందమైనవీ పాదాలు
నవ్యకాంతులనళినములు
త్రిలోకాగ్నికి ఉపశమనాలు
ఆశ్రయించిన ఆచరణములు
అయ్యో ధృవాదులు చిరంజీవులు !
జగతిలో ఈ చరణములు
జననానికి మూలం ఈ పాదాలు
ఇచ్చెను సందేశం వేదాలు !
ఇలలో నిలిచే దివ్యపథాలు
కాళియమర్దన కాధారాలు
కాళింగుని గర్వాపహరణాలు !
రాసక్రీడల కేళీ నినాదాలు
గోపకాంతల తీపి చిహ్నాలు
గోవర్ధనగిరి నెత్తుటలో—
కొదువలేక నిల్చినపాదాలు !
అంతులేని ఈ దివ్యచరణాలు
అందరి ఎదల మధుర భావాలు
సుందరసుమ మాలికలు !
అందమైనవీ పాదములు ! !

దీవి రంగాచార్యులు, స్వర్ణ

గ్రాహ్య పుష్పాలు

శ్లో॥ గ్రాహ్యం సుగన్ధి కుసుమం నిర్గన్ధం వర్జయేద్ధరేః
చమ్పకం కరవీరంచ మల్లీ జాత్యుత్పలాదికమ్
దమనోశీర లామజ్జాతుళస్యాదీ న్సమాహరేత్ ॥

శ్రీ లక్ష్మీ విశిష్టాద్వైత భాష్యము - ఒక సమీక్ష

— పరాశరం వేంకటరమణాచార్యులు M.A.

ఉపోద్ఘాతము : మానవుడు ఆధ్యాత్మిక, ఆది భౌతిక, ఆది దైవికమని మూడు విధములైన దుఃఖములతో పీడింపబడతాడు. వాటి నుండి విముక్తి కొరకు జరిపిన మార్గాన్వేషణలో అనేక శాస్త్రములు ప్రభవించినవి. వాటికే దర్శనములని పేరు. విచార ప్రయోజనము దర్శనము, తత్త్వ జ్ఞానమును ప్రతిపాదించేది అనగా పదార్థము యొక్క యదార్థ జ్ఞానమును కలుగజేసేది దర్శనము. దర్శనమను పదమునకు జ్ఞానమని కూడా అర్థము. ఆ జ్ఞానమునకు పరమ పురుషార్థము ఫలము. ధర్మ, అర్థ, కామ, మోక్షములలో నాలుగనదైన మోక్షము పరమపురుషార్థము. దుఃఖనివృత్తికి మోక్షమని పేరు. మోక్షము పరమ లక్ష్యం కనుక దీనిని "మోక్ష దర్శనము" అని అంటారు. మోక్షప్రాప్తి ఆత్మ ద్వారా కలుగుతుంది కనుక "ఆత్మ విద్య" అని మరొక పేరు

ఆస్తిక నాస్తిక భేదములతో వివిధములైన దర్శనములలో న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, మీమాంసా, వేదాన్తములు ఆస్తిక దర్శనములు. వీటిలో చివరిదైన వేదాన్త దర్శనమున కొక ప్రత్యేక స్థానమున్నది. అసలు పాశ్చాత్యులు చాలాకాలం వరకు భారతీయ దర్శనమంటే వేదాన్తమనే భావించారు. ఈ వేదాన్త దర్శనమునకు ఉపనిషత్తులాధారములు. వేదములకు అంతిమ భాగములు కనుక ఉపనిషత్తులను వేదాన్తములన్నారు. అనంతరకాలంలో వాటినుంచి ఉద్భవించిన దర్శనములన్నీ వేదాన్తమను పేరుతో ప్రచారము పొందినని.

బ్రహ్మ సూత్రములు : ఉపనిషత్తులు సులభంగా బోధనపడునవి కావు. అందుచేతనే బాదరాయణుడు వాటిలో ప్రతిపాదింపబడిన బ్రహ్మస్వరూపాన్ని, సూచిస్తూ బ్రహ్మసూత్రములను రచించాడు. ఈ బ్రహ్మ సూత్రములే వేదాన్త దర్శనములో ప్రతిఫలిస్తాయి కనుక వీటిని వేదాంత సూత్రములని కూడాఅంటారు. అంతేకాదు శారీరక సూత్రమని, శారీరక మీమాంస, ఉత్తర మీమాంస అని కూడా వీటికిపేర్లు కలవు. ఈ బ్రహ్మ సూత్రములు "అథాతోబ్రహ్మజిజ్ఞాసా" అను సూత్రముతో ఆరంభమై "అనావృత్తిశ్శబ్దా దనావృత్తిశబ్దాత్" అను సూత్రముతో సమాప్త

మొత్తాయి. ఇవి మొత్తము అయిదు వందల యాభై అయిదు సూత్రములు. ఇవి సమన్వయము, అవిరోధము, సాధనము, ఫలమని నాలుగు అధ్యాయములుగా విభజింపబడినవి.

జగత్తు కంతటికీ బ్రహ్మమే కారణమని సమన్వయించేది సమన్వయము. కార్యకారణములు రెండిటికీ అభేదమును నిరూపించేది అవిరోధము. అభిన్నమైన తత్త్వాన్ని జీవుడు అనుభవానికి తెచ్చుకునే ఉపాయాన్ని బోధించేది సాధన. ఆ సాధన ద్వారా లభించే మోక్ష స్వరూపాన్ని వివరించేది ఫలము.

ఈ బ్రహ్మ సూత్రములు కూడా ఇతర సూత్రములవలెనే సంక్షిప్తములుగాను దుర్బోధ్యములుగా నున్నవి. అందువలన అనేక శంకలు, వాటికి సమాధానములు అవసరమైనవి. ఈ ఉద్దేశ్యంతోనే ఎందరో భాష్యకారులు వివిధ భాష్యములను రచించారు. అందరికీ ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రములు, భగవద్గీత ఈ మూడు పరమ ప్రమాణములు. వీటికి ప్రస్థానత్రయమని పేరు. వేదాన్త దర్శనము ఈ ప్రస్థానత్రయము వల్లనే శాఖోపశాఖలుగా వర్ధిల్లినది. అసలు వేదాన్తము దర్శనము కాదు అది దర్శనముల సమూహము. శంకర, భాస్కర, రామానుజ, నింబార్క, మధ్వ, వల్లభ, శ్రీకంఠ, బలదేవాదులెందరో తమ భాష్యములతో ఈ దర్శనమును పరిపుష్టం చేశారు. ఇందులోని అనేక సంప్రదాయములలో అద్వైతము, విశిష్టాద్వైతము, ద్వైతము, ద్వైతాద్వైతము అనే నాలుగూ ముఖ్యమైనవి.

(సశేషం)

శ్లో॥ భక్తిహీనం హతం దానం హతం నైవేద్య మనాయకమ్ ॥
హతా రూపవతీ వంధ్యా హతోయజ్ఞస్త్వ దక్షిణః

తా॥ భక్తిలేని దానము, నాయకుడులేని నైవేద్యము, ఎంత సౌందర్యవతి యైనను గొడ్రాలైనభార్య, దక్షిణయివ్వని యజ్ఞమును నిష్ప్రయోజనము లగును.

శ్లో॥ అస్థిరం జీవనంలోకే హ్యస్థిరం యౌవనం ధనమ్ ।
అస్థిరో దారపుత్రాద్యా ధర్మ కీర్తిర్ద్వయం స్థిరమ్॥

తా॥ జీవితకాలము, యౌవనము, ధనము, భార్యా పుత్రులు ఇతర ఆస్తులు, వస్తువాహనములు, శాశ్వతముకావు, కాని తాను చేసిన దానము ధర్మములు, వాటి వలన కలిగే కీర్తి శాశ్వతముగా నుండును.

శ్రీ వైఖానస సమాజ
విజయవాడ — నైమిశారణ్యం
అభ్యర్థన

వదాన్య శేఖులారా ! వైఖానస కుల తిలకులారా !

సమస్త వేదాగమములు ప్రభవించిన నైమిశారణ్యమున వదాన్యుల సహాయ సహకారములతో శ్రీ బాలాజీ దేవాలయ నిర్మాణము, స్వామివారి ప్రతిష్ట అత్యంత వైభవోపేతముగ ది. 29-5-1996 న జరిగినది. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రీయుల నుండి మన వైఖానస సోదరులందరు యథాశక్తి ప్రతిష్టా మహోత్సవములో పాల్గొనిరి.

శ్రీ వేంకటేశ్వర స్వామివారి కరుణాకటాక్ష వీక్షణములచే యింత బృహత్తర కార్యక్రమము నిర్విఘ్నముగ సంపీయుల అందదండలతో నిర్వహించ గల్గితిమి. కాని ఇప్పుడు దాని నిర్వహణ బాధ్యత చాల కష్ట నష్టములతో కూడు కొని యున్నది. స్వామివారి నిత్య కైంకర్య మూన దీప నివేదనలకు కావలసినంత ధనమును సమకూర్చుకొనవలసి యున్నది. అందులకు సంపీయుల సహాయమును అర్థించుటకు మీ ముందు నిలిచినాము. ద్రవ్య సేకరణకు ఒక ప్రణాళికను రూపొందించినాము. తమరే కాక తమకు తెలిసిన దాతల నుండి కూడ ధనమును సేకరింప వచ్చును. వైఖానస సోదరుల ఆర్థిక పరిస్థితిని దృష్టి యందుంచుకొని వారికి భారము కాని రీతిలో ద్రవ్యమును దశలవారిగా కూడ చెల్లింపవచ్చును. దాతల నుండి సేకరించిన ధనమును బ్యాంకులో దీర్ఘ కాలికముగ పొదుపుచేసి దానిపై వచ్చు వడ్డీతో మాత్రమే నిర్వహణ చేయుటకు సంకల్పించాము. ఈ ఆశయ సిద్ధికి వైఖానస శాఖీయులెల్లరు తోడ్పడగలరని ఆశించుచున్నాము.

ఆలయముఖ మండపానికి గ్రిల్ వేయుటకు	రు. 1,53,000
స్వామివారికి గరుడ వాహనమునకు	రు. 48,000
స్వామివారి పల్లకికి	రు. 45,000
ముఖ మండపం క్రింద సెల్లార్ చుట్టు నిర్మాణమునకు	రు. 46,000
స్వామివారి పుష్కర నిర్మాణమునకు	రు. 1,75,000
స్వామివారి ఉద్యానవన పెంపకానికి	రు. 32,000

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రీ వైఖానస శాఖీయులు అర్చకుల దన నిర్మాణములకై రెండు గదులకు అగు ఖర్చును వారు భరించుటకు వాగ్దానము చేసి యున్నారు. గుంటూరు జిల్లా సంపీయులు స్వామివారి నిర్మాణ కార్యక్రమములో పాలు పంచుకొనుటకు ముందుకు వచ్చినారు.

వదాన్యశేఖరు లెల్లరు యథాశక్తి సహకరించి శ్రీ బాలాజీవారి కృపకు పాత్రులు కాగలందులకు అభ్యర్థిస్తున్నాము.

మీ విరాళములను చెక్కుల, డి. డి.ల రూపంలో క్రింది చిరునామాకు పంప ప్రార్థన.

కార్యదర్శి, శ్రీ వైఖానస సమాజమ్
24-28/6-15, లక్ష్మణరావువీధి, దుర్గాపురం - విజయవాడ-3.

శ్రీ వైఖానస పత్రిక

రాజిపోషకులు

1. శ్రీమాన్ వింజరపు శ్రీనివాస్, ఏలూరు
2. శ్రీమాన్ డా॥ పెద్దింటి సీతారామ భార్గవ, తల్లి పిల్లల వైద్యశాల, కోరుకొండ
3. శ్రీమాన్ అగ్నిహోత్రం రంగాచార్యులు, వాడ్రేవు, విజయవాడ-2
4. శ్రీమాన్ డా॥ దీవి కోదండరామాచార్యులు, వణుకూరు
5. శ్రీమాన్ డా॥ వేదాంతం రామకృష్ణమాచార్యులు, వైద్య సేవా సదనం, విజయవాడ-3
6. శ్రీమాన్ కె.వి.యస్.ఆర్.ఎన్. ఆచార్యులు, శ్రీ సాయిదుర్గా ప్యాషన్ జ్యూయలర్స్, రాజమండ్రి

పోషకులు

శ్రీమాన్ గోవర్ధనం వెంకట నాధాచార్యులు, ద్వారకాతిరుమల

జీవిత సభ్యులు

శ్రీమాన్ వాడవల్లి సింగరాచార్యులు, కాకినాడ
శ్రీమాన్ పి. వి. సత్యసాయిప్రసాద్‌గారు, కోరుకొండ

BOOK POST

PRINTED MATTER

To

శ్రీ: .....

.....

.....

Edited, Printed & Published by D. Vikhanasacharyulu,
Secretary, Sri Vaikhanasa Divya Sidhanta Vivardhini Sabha,
Tirumala. Printed at Vani Press, Vijayawada-520 002

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

వ్యవస్థాపకులు : కి॥ శే॥ "బాలకవినిధి" దీవి శేషాచార్యులు

శ్రీ వైఖానస దివ్యసిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

సంపాదకులు : దీవి విఖనసాచార్యులు

సంపుటి : 1 సెప్టెంబరు 1996 సంచిక - 7



ది 10-8-96న ఎన్నికైన వివర్ధినీ సభ నూతన కార్యవర్గ సభ్యులు

సంపాదకులు :
దీవి విఖనసాచార్యులు

ఉప సంపాదకులు :
వేదాంతం రామకృష్ణమాచార్యులు
అగ్నిహోత్రం రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :
A. శ్రీనివాసాచార్యులు
దీవి వెంకట్రామాచార్యులు
A. Y. నరసింహాచార్యులు
P. వెంకట రమణాచార్యులు

ఈ పత్రికలోని రచయితల అభిప్రాయములు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గాని, సంపాదకవర్గము గాని, శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ వారు గాని వాటికి బాధ్యత వహించ బాలరు.

విషయసూచిక

1. సంపాదకీయం 1
2 వేదమన్త్రాః - శకునసూక్తమ్ 3
3. వైఖానస అగమ పండితులకు విజ్ఞప్తి 9
4. దివ్యసిద్ధాన్త వివర్ధినీసభవార్తలు 10
5. భగవత పద్య గాథావళి 14
6. కేశవాది చతుర్వింశతిమూర్తి ధ్యానములు 19
7. హేమంత ఋతుచర్య 21
8. ధ్యానం 23
9. ఏకాదశీ ఉపవాసమెందుకు చేయవలెను 24
10. రాచామార్గం 30
11. అర్చక సమస్యలు-సూచనలు 31
12. శ్రీ వైఖానస వృద్ధ పండిత పెన్షన్ స్కీమ్ 34
13. ఆలయాలు-వైఖానస అర్చకులు 35
14. అర్చకత్వము - సుప్రీంకోర్టు తీర్పు ప్రచురణ 37
15. విఖనస తాంబూలము 38
16. అర్చకత్వము - సుప్రీంకోర్టు తీర్పు 39
17. అభిప్రాయాలు 43
18. ఆంధ్రప్రదేశ్ అర్చకుల నిరాహారదీక్ష 44
19 వాదవాదలా శ్రీ విఖనస జయంతులు 45

ఉత్తర, ప్రత్యుత్తరములు, వ్యాసములు, చందాలు, వగైరా పంపవలసిన చిరునామాలు :

శ్రీ వైఖానస పత్రిక
S.V.D.S.V. సభ కార్యాలయం
రింగురోడ్డు-తిరుమల
చిత్తూరు జిల్లా
Pin : 517 504

శ్రీ వైఖానస పత్రిక
వైద్య సేవాసదన్,
రాజ్ యువరాజ్ ఎదురుగా
గాంధీనగర్, విజయవాడ
Pin : 520 003

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

వ్యవస్థాపకులు : కి॥శే॥ "బాలకళానిధి" దీవి శేషాచార్యులు

"భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్"

సంపుటి : 1 సెప్టెంబరు 1996 సంచిక - 7

సంపాదకీయం

శ్రీ విఖనసాచార్యుల వారు మనకు వైఖానస గృహ్య సూత్రము, వైఖానస ధర్మసూత్రము, వైఖానస శ్రౌత సూత్రము అనబడు మూడు దివ్య గ్రంథములను ఇచ్చినారు. ఇతర సూత్రములతో అవసరము లేకుండా వైఖానసులకు అన్ని విషయములు వీటిలో చెప్పబడినవి. వీరి శిష్యులు భృగువు, అత్రి, కశ్యప, మరీచి మహర్షులు ఆగమ శాస్త్రములు రచించినారు.

ప్రస్తుతాంశమేమనగా వైఖానసులకు వై గ్రంథములు, శాస్త్రాధ్యాసమును గురించిన విధానము. T.T.D. ఆగమ పాఠశాలయందు 8 సంవత్సరములు ఆగమ కోర్సు బోధించబడుచున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు ప్రవేశ, వర, ప్రవర పరీక్షలు నిర్వహించుచున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానము వారు అప్పుడప్పుడు పూర్వ, ఉత్తర భాగముల పేరిట పరీక్షలు నిర్వహించుచున్నారు. ఆగమ పాఠశాలలో చేరుటకు అయిదవ తరగతి ప్యాసయి వుండిన చాలును.

ప్రస్తుతము గురుకుల విద్యాబోధన లేనందుననూ (ఎక్కడో ఒకటి రెండు మినహాయింపులనేమో) ఆగమ పాఠశాలపై ఎందోమెంటు డిపార్టుమెంటువారు తగిన

శ్రద్ధ చూపనందువలననూ ఆగమములో పండితులు తయారగుటలేదు. తిరుపతిలోని పాఠశాలలోగాని, ద్వారకా తిరుమలలోని పాఠశాలలోగాని 8 సంవత్సరముల విద్యార్థులకు ఆగమమును బోధించు ఉపాధ్యాయుడు ఒక్కరుగానే యున్నారు. అనగా రోజుకు 1 గంట చొ॥న మాత్రమే ఆయా సంవత్సర విద్యార్థికి బోధించ గలరు. పైగా 8 గంటలు ప్రతిరోజూ సంవత్సరము పొడుగునా ఒకరే బోధించుట కూడ చాల కష్టము. దీని వలన ప్రతి సంవత్సరము నూతన విద్యార్థులందరికీ ప్రవేశము కల్గుటలేదు. విద్యార్థులకు గురుముఖతః విద్యాబోధన కాలము తక్కువగా యున్నది.

పై చెప్పబడిన పాఠశాలలలోను, యితరత్రా గల ఆగమ పాఠశాలలలోను ఉపాధ్యాయులను పెంచవలసిన ఆవశ్యకత యున్నది. కాలయాపన వలన విద్యార్థులకు తగిన విద్యాబోధన జరుగదు.

పాఠశాలలలో ప్రస్తుతమున్న సిలబసును కూడ పరిశీలించవలసి యున్నది వేద విభాగములో వేదములు చదువు వారికి వేఱుగాను, పౌరోహిత్యము కోర్సు వేఱుగాను బోధింపబడుచున్నది. వైఖానసాగమము కూడ ఈక్రింది విభాగములుగా పెట్టిన ఎట్లుండును.

1. కర్షకాది ప్రతిష్ఠాంతము కోర్సు
2. నిత్య నైమిత్తిక అర్చనా విధానము కోర్సు
3. అష్టాదశ శారీరక సంస్కారములు చేయించు పౌరోహిత్యము కోర్సు

మొదటి కోర్సు 8 సం॥లు, 2, 3 కోర్సులు నాలుగు సంవత్సరముల కాల పరిమితి పెట్టవచ్చును. పాఠశాలలో విద్యా బోధనతోపాటు ఆచరణ విధానము కూడ వారికి నేర్పించవలయును.

ఈ విద్యా విధానము ఎటులుండవలెననే సూచనలను త్వరలో పంప ప్రార్థన.

విద్యార్థులకు ప్రవేశార్హతగా ఎంతవఱకు చదివినవారుగా యుండవలెను.

శ్రీలక్ష్మీ నారసింహాయనమః

వేదమన్త్రః - శకునసూక్తమ్

ఆత్రేయ శ్రీనివాసః, రెడ్డిపాలెం.

మంత్రః 1) కనిక్రదజ్జనుషం ప్ర బ్రువాణ ఇయర్తి వా చమరిేవ నావమ్ ।
సుమంగలశ్చ శకునే భవాసి మాత్వా కా చిదభిభా విశ్వ్యావిదత్ ॥౧॥

అవతారిక : ఈ శకున సూక్తము పదునేడు (17) మంత్రముల కలయికతో కూడినది. ఈ మంత్రములన్నియు ఋగ్వేదములోనివే. అయినను యివన్నియు వరుసగా లేక మొదటి ఆరున్నూ రెండవ మండలంలోని నలుబదిమూడు నలుబది నాలుగు సూక్తము లందును, ఏడవ మంత్రము ఒక్కటి మాత్రం ఎనిమిదవ మండల మందలి నూరవ (100) సూక్తమునందును, మిగిలినవి ఎనిమిది నుంచి పదునేడు వరకును ప్రథమ (1 వ) మండలము నందలి ఎనుబది తొమ్మిదవ సూక్తమునందును కలవు. అన్ని మంత్రములకు వలెనే వీట్లకున్నూ ఋషి, ఛందస్సు, దేవతలు వేరువేరుగ కలవు. శకున శబ్దము నపుంసక లింగమై నపుడు శుభసూచక నిమిత్తము అని అర్థము. పుంలింగములో వాడబడినపుడు ఒకపక్షి విశేషము. ఇక్కడ మన కథావస్తువు పక్షి రూపము నుద్దేశించి లేక పక్షిని పిలిచి, మాకు శుభసూచకమైన శకునముల నిమ్ము అని అడుగుటయే ప్రధానము. ఏలయన "మనోజవంతు మాండవ్యః శకునంకు బృహస్పతిః" అని ధర్మశాస్త్ర వాక్యము. మాండవ్య మహాముని మనస్సున తలంచినపుడే కార్యమును చేయ మనెను. కాని దేవ గురువైన బృహస్పతులవారు మంచి శకునములు కలిగినపుడే క్రియారంభాది ప్రయాణ పర్యంతము చేయమని చెప్పిరి.

మరీచి మహర్షి దేవాలయ నిర్మాణార్థము చేయు భూ పరీక్ష దగ్గరనే "కన్యాం పురస్కృత్య దేశం ప్రవిశ్య ప్రదక్షిణం కృత్వా శకునాన్యుపలక్షయేత్ ....అథాన్యే ర్నిమిత్తైస్సంలక్ష్య కార్యమారభేత్." అని ఆరంభించి సర్వ కార్యములందు మంచి శకునములందే కార్యారంభము చేయమనిరి. శ్రీ సూత్రకారులు వివాహమునకు ప్రయాణించు వరుడు, సూ="కనిక్ర దాదినా కన్యాగృహం గత్వా (ప్రశ్న 3, ఖండ్ర) అని నిర్దేశించిరి. ఇట్లే దైవిక, శారీరకాది కార్యములందు సర్వత్ర యీ సూక్త పఠనములేని కార్యమే లేదు. మన వికనసాచార్యులవారు వేద విభాగము

నకు పూర్వమే సూత్ర రచన చేసిన కారణమున అప్పటికున్న క్రమములో వీనిని చెప్పిరి. తరువాత వేదవ్యాసులవారు విభాగము చేయుటలో యివి మండలాంతరములు అయి వుండవచ్చును. ప్రతి కార్యారంభ, ప్రయాణాదుల యందును శకునముల పరికించి దుర్నిమిత్తములు కనుపించిన ఆ పనిని ఆపుకొనుటయు, మంచి శకునములు కనిపించినపుడు సంతోషముతో ఆ కార్యముల నిర్వర్తించుటయు పరిపాటిగా మనము చూచుచునేయున్నాము. శకున శాస్త్రము ప్రత్యేకించియున్నది. చూడనగును.

ఇపుడు యీ సూక్తమునందు శకున పక్షి నుద్దేశించి మాచే చేయబోవు కార్యములందు మాకు దుశ్శకునములు కలుగనీయక మంచి శకునములనే ఎల్లపుడు కలుగ చేయుచుండవలసినదిగా ముందుగా పక్షి రూపమైన శకున దేవతను ప్రార్థించుట ప్రధానాంశము.

భావము : శకున పక్షియను నామాంతరము గల ఓ కపింజల పక్షీ! నావను నడుపునట్టి అరిత (చుక్కాని పట్టువాడు) నావనెట్లు భద్రముగా నడపునో అట్లే నీవు సరసమైనట్టిన్ని, మంగళప్రదములైనట్టిన్ని శబ్దముల వాక్కులు, మాటి మాటికి బలుకుచు మా కార్యమును జయప్రదము మాచే నుచ్చరింపబడు వాక్కులకు మంచి ప్రేరణల నిమ్ము. నీవు కల్యాణప్రదవు కమ్ము. నీకు అన్ని దిక్కులయందు స్థిరమగు మంగళములే కలుగుగాక.

మంత్రః (2) మాత్వాశ్యేన ఉద్వధీన్మా సుపర్ణో మాత్వా విదదిష్ణుమాన్
పీరో అస్తా।
పిత్ర్యామనుప్రదిశం కనిక్రదత్కపింగలో భద్రవాదీవ దేహ ॥2॥

భావము : ఓ శకునపక్షీ! బలవంతుడైన గరుడ పక్షియు, డేగయు నిన్ను హింసింపవు. వీరుడైన విలుకాడు నిన్ను కొట్టడు. కాన నీవు దక్షిణ దిశయందుండి మాటిమాటికి మంగళప్రదమైన శోభనకరమైన శబ్దముల పలుకుచు నాకు కూడ మంగళముల పలుకుచు శుభములను సూచించుము.

మంత్రః (3) అవక్రంద దక్షిణతో గృహాణాం సుమంగలో భద్రవాదీశకుంతే।
మానస్తేన ఈశత మాఘశగ్ంసో బృహద్వదేమ విదథేసువీరాః ॥3॥

భావము : ఓ కపింజల పక్షీ ! దక్షిణ దిశయందుండి పక్షులు శబ్దము చేయుట మంగళసూచకముగాన నీవు మా యిండ్లకు దక్షిణ దిశయందుండి మంగళ శబ్దముల చేయుము. అప్పుడు మాకు దొంగలవలన గాని, వంచకులవలనగాని, పాపకృత్యములు చేయువారి వలనగాని భయము లేకుండ చేయుము. మేము మంచి సంతానము కలవారమగుదుము. నిన్ను యజ్ఞములందు గొప్పగా స్తోత్రము చేయుదుము.

మంత్రః 4) ప్రదక్షిణీదభిగృణన్తికార పూనయో వదంత ఋతుధా శకుంతయః ।
ఉభేవాచావదతి సామగా ఇవగాయత్రంచత్రైష్టుభం చానురాజతి ॥౪॥

భావము : శకున పక్షులు సమయము వచ్చినపుడు సారవంతమైన అన్నమును కోరినవై యజ్ఞములయందు స్తోతలు ప్రదక్షిణముల చేయురీతిని వారిని అనుకరించి మధుర శబ్దములు చేయుగాక. సామగానము చేయు ఋత్విక్కులకు గాయత్రి, త్రిష్టుప్ ఛందస్సులతో కూడిన సామవేద పఠనశక్తిని కలిగించి నీవును వారివలె ఉచ్చరించుచు వినువారల అనుకరించునట్లు చేయుము.

మంత్రః 5) ఉద్గాతేవశకునే సామగాయసి బ్రహ్మపుత్ర ఇవసవనేషు శంససి ।
పృష్ఠేవవాజీ శిశుమతీర పీత్యా సర్వతోనశ్యకునే భద్రమావద, విశ్వతో
పశ్యకునే పుణ్యమావద ॥ ॥౫॥

భావము : ఓ శకునిదేవ ! ఉద్గాతవలె (యజ్ఞములయందు సామవేదగానము చేయు ఋత్విక్కు పేరు ఉద్గాత) నీవును సామగానము చేయుచుందువు. బ్రాహ్మణోచ్ఛంసివలె (ఒక ఋత్విక్కు పేరు) నీవును ఆనంద వాక్యములను, శ్రోత స్వరములపలుకుచుందువు. ఆడగుఱ్ఱము చెంతకుపోవునట్టి మగగుఱ్ఱము ఎట్టి శబ్దము చేయునో అట్టి శబ్దము నీవును చేయుము. మాకు సర్వత్ర మంగళములను, పుణ్యములను కలిగించునట్టి వాక్యముల పలుకుము.

మంత్రః 6) ఆపదంస్త్వంశకునే భద్రమావద తూష్ణీమాసీనస్సుమంచితికిర్దినః ।
యదుత్పతన్వదసి కర్కరిర్యథా బృహద్వదేమ విదథేసువీరాః ॥౬॥

భావము : ఓ శకుని రాజ ! నీవు మంగళ శబ్దములు చేయుచు మాకు మంగళముల పలుకుము. నీవు మౌనముగా నున్నప్పుడు కూడ మాకు మంచి బుద్ధులు కలిగించుము. నీవు ఎగురునప్పుడు కూడ కర్కరి శబ్దమువలె (కర్కరి మంగళ వాద్య విశేషము) శబ్దించుము. దానివలన మేము సుగుణములు గల పుత్రపౌత్రుల బడయగలము. నిన్ను యజ్ఞములయందు పెద్దగా స్తోత్రము చేయగలము.

మంత్రః 7) దేవీంవాచమజనయన్త దేవాస్తాం విశ్వరూపాః పశవోవదంతి।
సానో మంద్రేష మూర్జం దుహానాధేనుర్వాగస్మానుపసుష్టైతు ॥౭॥

భావము : దేవతలు వాగ్రూపమైన ఒకదేవిని సృజించిరి. ఆ వాక్కును అనేకరూపులైన మనుష్యులు, చతుష్పాత్తులైన పశువులు అన్ని రకములైనవి కూడ వాని వాని భాషా రూపములుగా పలుకుచున్నవి. అట్లు గ్రహించిన పశువులలో వాగ్రూపధారియైన ధేనువు మనకొరకు అన్నమును, క్షీరాదిరసములను సంపాదించి యిచ్చుచున్నది. అట్టి ధేనువు మనచే ఉచ్చరింపబడుచున్న వేదమంత్రస్తోత్రముల చేత సంతుష్టయై మనలకు క్షేమము చేయుటకు గాను వచ్చుగాక.

మంత్రః 8) ఆనోభద్రాఃక్రతవోయన్తు విశ్వతోఽదబ్ధాసో అపరీతాస ఉద్భిదః
దేవానోయథాసదమిద్వృధే అసన్నప్రాయవో రక్షితారోదివేదివే ॥౮॥

భావము : అగ్నిష్టోమాది మహాయజ్ఞములు అన్ని దిక్కుల నుంచి మనల గురించివచ్చుగాక, ఆ యజ్ఞము లెట్టివనిన సత్యమైనట్టి, పాపరహితమైనట్టి ఫలముల నిచ్చునవియు, రాక్షసులచేతను శత్రువులచేతను అడ్డగింపబడనటువంటివియు, శత్రువుల పారద్రోలు నటువంటివియు అయిన క్రతువులు మనకు సంప్రాప్తించుగాక. దేవతలు యజ్ఞరక్షకులై ప్రతిదినము మనలకు రక్షణ కల్పించుచుగాక. మన వృద్ధిని కోరిన దేవతలు ఎల్లపుడు మనచెంతన వుందురు గాక.

మంత్రః 9)దేవానాంభద్రాసుమతిర్ ఋజూయతాం దేవానాం రాతిరభినోనివర్తతామ్।
దేవానాం సఖ్యముపసేదిమావయం దేవాన ఆయుఃప్రతిరంతు జీవసే॥౯॥

భావము : దేవతలయొక్క మంగళకరము, అనుగ్రహరూపము అయిన బుద్ధి మనకు కలుగుగాక. మంచి అనుష్ఠానముల జేయు మనలకు దేవతలు దయతో యిచ్చు దానము ఎల్లప్పుడు మనకు చెందుగాక. మనము దేవతల స్నేహమును పొందుదుము గాక. ఆ దేవతలు మనకు సుఖజీవనము చేయుటకు మంచి ఆయుర్దాయము నొసంగుదురుగాక.

మంత్రః 10) తాన్పూర్వయాని విదాహూమహేవయం భగం మిత్రమదితిం దక్షమస్రిధమ్ ॥
అర్యమణంవరుణం సోమమశ్వినా సరస్వతీన స్సుభగా మయస్కరత్ ॥౧౦॥

భావము : మనము అపౌరుషేయమైన "నివిద" వాక్కులతో('నివిద'యనగా వేదమంత్రములలో కొన్నిటికి సంజ్ఞ) ద్వాదశాదిత్యులలోని వారైన భగుని, మిత్రుని, దేవతల తల్లియైన అదితిని, సృష్టికర్తయైన ప్రజాపతిని, వాయువులను, సూర్యుని, వరుణుని, సోముని, సర్వవ్యాపియైన అశ్వినీదేవతను, మనలను రక్షించు నిమిత్తము ఆహ్వానించుచున్నాము. మనచే ఆహ్వానింపబడిన సరస్వతీదేవియున్ను మంగళయుక్తమైన ద్రవ్యములకలదై మనలకు సుఖము చేకూర్చుగాక.

మన్త్రః -(11) తన్నోవాతో మయోభువాతు భేషజం తన్మాతా పృథివీ తత్పితాద్యౌః।
తద్గ్రీవాఆస్సోమసుతో మయో భువస్త దశ్వినాశ్రుణుతం ధిష్ణ్యా
యువమ్ ॥౧౧॥

భావము : మనలకు సుఖమును కలిగించు ఔషధములను వాయుదేవుడు యిచ్చు గాక. మరియు భూదేవియు, స్వర్గలోకమున్ను యజ్ఞములందు సోమరసమును తయారుచేయు రాళ్ళను (నన్నికల్లు, పొత్రము) అట్టి ఔషధములనే మనకు యిచ్చుదురుగాక. దేవలోకమందు వైద్యులైన ఓ అశ్వినీ దేవతలార ! మాకు సుఖకరములగు ఔషధము లేవియున్నవో మీ బుద్ధిబలముతో యోచించి మా ప్రార్థన విని మాకు యిచ్చుదురుగాక.

మన్త్రః - (12) తమీశానం జగతస్తస్థుషస్పతిం ధియంజిన్వమవసే హూమహే వయమ్ -
పూషానో యథావేద సామసద్వృధే రక్షితా పాయురదబ్ధ స్స్వస్తయే॥౧౨॥

భావము : మనము ఐశ్వర్యవంతుడున్ను, చరాచరములైన స్థావర జంగమములకు రక్షకుడైనట్టిన్ని, యజ్ఞాదులచే తృప్తి పొందునట్టి ఇంద్రుని రక్షణ కొరకై ఆహ్వానించుచున్నాము. శత్రునాశము చేయునట్టిన్ని, ఎవరిచేతను ఓటమి ఎరుగనట్టిన్ని సూర్యుని ఐశ్వర్యముల వృద్ధి చేయుటకును, కష్టములు తొలగించుటకును ఆహ్వానించుచున్నాము.

మన్త్రః : (13) స్వస్తిన ఇంద్రోవృద్ధశ్రవాఃస్వస్తినః పూషా విశ్వవేదాః।
స్వస్తినస్తార్క్ష్యో అరిష్టనేమిః। స్వస్తినో బృహస్పతిర్దధాతు॥ ౧౩

భావము : ఇంద్రుడు మనలకు వినాశములు రాకుండ రక్షించుగాక. సర్వవేదములను తెలిసినట్టిన్ని, జ్ఞానైశ్వర్యపేత్త అయిన సూర్యుడున్ను, దేనిచేతను కుంటుపడని ఆయుధధారియైన గరుడుడున్ను దేవతల రక్షకులైనట్టి బృహస్పతిన్ని మనలను వినాశరహితులుగా చేయుగాక.

మంత్రం : (14) వృషదశ్వాసురుతః పృశ్నిమాతరశ్శుభం యావానో విదథేషు జన్మయః
అగ్నిజిహ్వా మనవస్సూరచక్షసో విశ్వేనోదేవా అవసాగమన్నిహ॥౧౪॥

భావము : పృశ్ని అను ఆమె కుమారులు, (రంగురంగుల గోవునకు కూడ పృశ్నియను నామాంతరము గలదు) ఎల్లప్పుడు శోభన ప్రదేశములకు యాగ ప్రదేశములకు వెళ్లుచుండువారు అగ్నియొక్క జిహ్వాలయందు నివసించి హవిస్స్వీకరణము చేయువారు, సూర్యప్రకాశము వలె ప్రకాశించు నేత్రములు కలవారు అయిన మరుత్తులు (వాయువులు) అను పేరుకల సర్వదేవతలు మనలను రక్షించుటకు ఇచటకు వచ్చుదురుగాక.

మంత్రం : (15) భద్రంకర్ణేభిశ్శృణుయామదేవా భద్రంపశ్యేమాక్షభిర్యజత్రాః।
స్థిరైరంగైస్తుష్టువాగ్ం సస్తనూభి ర్వ్యశేమ దేవహితం యదాయుః॥౧౫॥

భావము : ఓ ఇంద్రాది దేవతలారా ! వేద, ధర్మశాస్త్రరూపమైన వాక్యములను మంగళప్రదములైన వానిని గురు శిష్యులు, యజమానఋత్విక్కులు వలుకగా కర్ణేంద్రియములచే (చెవులతో) వినుటకు మీదయ వలన సమర్థులమగుదుముగాక. శుభప్రదము లైన యజ్ఞ కర్మలను నేత్రేంద్రియములతో ప్రత్యక్షముగాచూచుదుముగాక. వికలములుగాని దశేంద్రియముల పాటవముతో కూడిన శరీరము కలవారమై మిమ్ములను స్తోత్రములు చేయగలము అందువలన బ్రహ్మ దేవుడొసంగిన సంపూర్ణాయుర్దాయమును, అపమృత్యువు మొదలైన విఘ్నములు లేకుండ చిరకాలము పొందగలము. చిరకాలము మంగళ వాక్కులను వినగలుగుదుముగాక.

మంత్రం : (16) శతమిన్నుశరదో అంతిదేవాయత్రానశ్చక్రాజర సం తనూనామ్ ।
పుత్రాసోయత్రపితరోభవన్తి మానో మధ్యారీరిషతాయుర్గనోఃమ॥౧౬

భావము : దేవతలార ! సృష్టి కాలమున మీచే మాకు నూరు సంవత్సరముల ఆయుర్దాయము ప్రసాదింపబడినది. అందువలన మాకు ముసలితనమందు కూడ బాధలు లేకుండ కాపాడవలయును మీరు మమ్ములను పుత్రులవలె కాపాడుచుండ వలసినదిగా ప్రార్థించుచున్నాము.

మంత్రం : (17) అదితిర్ద్యౌరదితిరంరిక్షమదితి ర్మాతా సపితా సపుత్రః ।
విశ్వేదేవా అదితిఃపంచజనా అదితిర్జాతమదితిర్జనిత్వమ్ ॥౧౭॥

భావము : అదితియను (శబ్దవాచ్యదేవత) దేవతయే లోకత్రయ రూపము. అదితియే తల్లి, తండ్రి. అదితియే పుత్రుడు. సర్వదేవతలున్ను, బ్రాహ్మణాది చతుర్వర్ణములు, నిషాదులతో కలసి అయిదు సర్గములు అదితియే. ఇప్పటికి సృష్టి అయినది, కానున్నది అంతయు అదితియే. అట్టి అదితి దేవత మనల రక్షించుగాక.

శకునసూక్తం సమాప్తమ్॥

ది 11-8-96 ఆదివారం తిరుమలలో శ్రీ వికనసాశ్రమమున జరిగిన

శ్రీమాన్ ఆర్. పార్థసారథి భట్టాచార్యులవారి సంస్మరణ సభ సందర్భమున సమ్మానితులు

శ్రీమాన్ పండిత వేదాంతం అనంతపద్మనాభాచార్యుల వారిని సమ్మానిస్తున్న శ్రీమాన్ ఎ. రామస్వామి దీక్షితులు.

శ్రీమాన్ యం. కె. శ్రీనివాస భట్టాచార్యుల వారిని సమ్మానిస్తున్న శ్రీమాన్ టి. రామాచార్యులు.

శ్రీమాన్ ఏ. రామస్వామి దీక్షితుల వారిని సమ్మానిస్తున్న
డాక్టర్ పి. సీతారామ భార్గవ.

డాక్టర్ జి. శ్రీనివ సమూర్తిగారిని సమ్మానిస్తున్న
డాక్టర్ బి. ధన్వంతరి ఆచార్యులు.

వైఖానసాగమ పండితులకు విజ్ఞప్తి

నమస్కారములు. ప్రస్తుతము కొన్ని వైఖానసాగమ గ్రంథములు లభ్యమగుట లేదు. ఋషి ప్రోక్తములైన సంహితలు, అధికారములు అనగా మూల గ్రంథములు శ్రీవైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభద్వారా అచ్చు వేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. నిత్య జీవితములో అర్చనకు శారీరక కర్మలు చేయించుటకు కావలసిన కొన్ని గ్రంథములు లోగడ ఈగావారి పాలెములోను, శ్రీవైఖానస భగవచ్ఛాస్త్ర గ్రంథమాల, నల్లూరులోను, సత్యప్రచార గ్రంథమాల, కుప్పుమూరు, బాపట్ల, బొన్నూరు, చేబ్రోలు, విజయవాడలలోను ప్రచురించియున్నారు. ఇవికూడ కొన్ని లభ్యమగుట లేదు.

ప్రస్తుతాంశము ఏమనగా ప్రవేశ, పర, ప్రవర పరీక్షలుత్రాయు విద్యార్థులకు పాఠ్యగ్రంథములు ప్రచురించు విషయము. తిరుపతిలో శ్రీ కె.కె. ఆచార్యగారు, (ఇతరత్రా ఏమైనా వున్నవేమో తెలియదు కాని), ప్రశ్నలు - సమాధానాల రూపములో పరీక్షల సౌకర్యార్థము ప్రచురించినారు. ఆ యా పరీక్షల సిలబసు ప్రకారము కావలసిన పుస్తకములు వున్నవా ? లేవా ? లేనిచో పండితులచే గ్రంథములను త్రాయించి, పరిష్కరించి అచ్చు వేయవలసియుండును. ఈ సమస్యను శ్రీ వికనస ట్రస్టువారు అర్చకత్వము - సుప్రీంకోర్టు తీర్పు అనుచిన్ని పుస్తకము ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళినారు. పండితుల అభిప్రాయము, సూచనలు సేకరించి పాఠ్యగ్రంథముల ముద్రణ విషయములో కూడ దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ వారు తగు ప్రయత్నములు చేయవలెనని యున్నారు. పరీక్షలకు కావలసిన పాఠ్య గ్రంథములు ఎంతవరకు ఏ విధముగా త్రాయవలసి యున్నదో లేక ప్రచురించవలసియున్నదో పండితులు తెలియపరచవలసినదిగా ప్రార్థించుచున్నాము. ఆ గ్రంథములు తయారుచేయుటలో దోహదము చేయుటకు అవకాశముగల పండితులు వారి అంగీకారమును, పూర్తి చిరునామాతో దిగువ అడ్రసుకు పంపవలసినదిగా ప్రార్థించుచున్నాము.

ఓం. వికనసాచార్యులు
కార్యదర్శి
శ్రీ వైఖానస దివ్యసిద్ధాన్త వివర్ధినీ సభ
తిరుమల-517 504

శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత పవర్తిని సభ, తిరుమల

ఆగస్టునెల వార్తలు - విశేషాలు

10-8-96వ తేది తిరుమలలోని శ్రీ విఖనసాశ్రమములో కార్యవర్గ సభ్యుల సమావేశము, సర్వసభ్య సమావేశములు శ్రీ ఎ. రామస్వామి దీక్షితులవారి అధ్యక్షతన జరిగినవి. పందమంది వరకు సభలకు హాజరయినారు. రాబోవు మూడు సంవత్సరముల కాలమునకు నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనబడినది. గౌరవ సభ్యుల నియామకము కూడ జరిగినది. ముఖ్యముగా శ్రీ విఖనసాశ్రమ నిర్వహణ, వైఖానసాగమ గ్రంథ ముద్రణ, శ్రీ విఖనసాచార్యుల వారి ఆలయములకు వైమికారణ్యములోను, ఉత్తనూరు (కర్నాటక రాష్ట్రము)లోని వాటికి సభ తరపున విరాళములు యివ్వబడినవి. శ్రీ వైఖానస పత్రికా నిర్వహణకు సంబంధించిన నిర్ణయములు తీసుకొనబడినవి. శ్రీ వైఖానస పత్రికకు నూతన సంపాదక వర్గము ఏర్పాటు చేయబడినది. సభాకార్యక్రమములు నిర్వహించుటకు వివిధ విషయములపై సబ్‌కమిటీ సభ్యుల జాబితా విడిగా యివ్వబడినది.

11-8-96వ తేది కీ॥శే॥ శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారధి భట్టాచార్యుల వారి శత జయంతి సందర్భముగా సన్మానములు/సత్కారములు జరిగినవి. శ్రీమాన్ ఎ. రామస్వామి దీక్షితులుగారు సభను ప్రారంభించి, జ్యోతిని వెలిగించినారు. శ్రీ టి. రామాచార్యులుగారు సభకు అధ్యక్షత వహించినారు. శ్రీ పెద్దింటి సీతారామ భార్గవగారు, శ్రీ బి. ధన్వంతరిగారు, శ్రీ అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులుగారు శ్రీ పార్థసారధిగారి స్మృతులను, వారి జీవిత విశేషములను చక్కగా వివరించినారు. సభలో యున్నవారందరు కీ॥శే॥ పార్థసారధి భట్టాచార్యులుగారిని స్మరించి కంట తడి పెట్టినారు. ఆ తర్వాత పండిత సన్మానములలో శ్రీ ఎ. రామస్వామి దీక్షితులుగారిని, శ్రీ వేదాంతం అనంత పద్మనాభాచార్యులుగారిని, శ్రీ మాడంబాకం శ్రీనివాస భట్టాచార్యులుగారిని సన్మానించిరి. సభకు లోగడ అధ్యక్షులుగా యున్న శ్రీ గంజాం రాఘవాచార్యులుగారి సన్మానమును, శ్రీ రాఘవాచార్యులుగారు అస్వ

స్థితగా యున్నందున వారి కుమారులు శ్రీ జి. శ్రీనివాసమూర్తిగారి ద్వారా అంద చేసిరి.

ఈ రోజు ఉపన్యాసకులుగా విచ్చేసిన శ్రీ అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు గారికి సన్మానము చేసిరి. తర్వాత శ్రీ ఆర్. శతపృష్ఠాచార్యులు (శ్రీ భట్టాచార్యులుగారి కుమారులు)ను సభవారు సత్కరించిరి. శ్రీ డి. వికసనాచార్యుల దంపతులను శ్రీ వైఖానస మహా మండలివారు సన్మానించిరి. 1990సం॥ నుంచి నేటివరకు 1996 సం॥ పని చేసిన కార్యవర్గ సభ్యులను, గౌరవ సభ్యులను ఆశ్రమ సిబ్బందికి సత్కారము చేసిరి. ఈ కార్యక్రమమంతయు తిరుమల దివ్య క్షేత్రములో జరుగుట విశేషము. మంగళ వాయిద్యములు, వేదమంత్రములతో సాంప్రదాయక పద్ధతిలో ఈ కార్యక్రమమంతయు దివ్యసిద్ధాన్త వివర్ధినీ సభవారు జరిపించిరి. తిరుమలలో సభలు, సమావేశములు మొదలగు కార్యక్రమములు గవర్నమెంటువారిచే నిషేధింపబడినందున ఈ వైకార్యక్రమమంతయు శ్రీ వికసనసాశ్రమములోని "శుభశ్రీ కళ్యాణమంటపము"నందు ఆశ్రమములోపల జరుపబడినది. రాష్ట్రపతి నలుమూలల నుండి వైఖానసులు విచ్చేసి సభను జయప్రదము గావించినారు. కీ॥శే॥ శ్రీ పార్థసారధి భట్టాచార్యులు వారు వారి జీవిత కాలములో చేసిన పనులను, వారి ఆశయములను నెరవేర్చుటకు సభా సభ్యులందరూ కృషి చేయుటకు సంకల్పించినారు. ఈ కార్యక్రమము నంతయూ కార్యనిర్వాహక సభ్యులైన శ్రీ డి. శ్రీనివాసదీక్షితులు, శ్రీ డి. రాఘవ దీక్షితులు, శ్రీ బి. పార్థసారధి, శ్రీ ఎ. వేణుగోపాలదీక్షితులు, శ్రీ ఎ. అనంతశయన దీక్షితులు, శ్రీ. ఎ. సనత్‌కుమార్, శ్రీ జి. ప్రభాకరాచార్యులు, శ్రీ. ఆర్.బి బి. వాసుదేవభట్టాచార్యులు, శ్రీ యన్.వి.వి.యన్. దీక్షితులు చక్కగా శ్రద్ధతో నిర్వహించినారు. సభకు విచ్చేసిన వైఖానసులు చాలామంది కుటుంబ సభ్యులతో వచ్చి సభను శోభాయమానము గావించినారు. వీరందరికీ వసతి మరియు భోజనసౌకర్యములు శ్రీ వికసనాశ్రమములోనే ఏర్పాటుచేయబడినది. ఎవ్వరివద్దనూ విరాళములు ఏ మాత్రము స్వీకరించకయే దివ్యసిద్ధాన్త వివర్ధినీ సభవారు ఈ కార్యక్రమము జరిపించిరి. వారి ఆశీస్సులే సభయొక్క దినదినాభివృద్ధికి కారణము.

SVDSU సభ నూతన కార్యవర్గ సభ్యులు

(11-8-96 to 10-8-99)

10-8-96 వ తేది సర్వసభ్య సమావేశములో ఎన్నికలలో ఎన్నుకొనబడినవారు

అధ్యక్షుడు : శ్రీ ఎ. రామస్వామి దీక్షితులు, తిరుపతి

ఉపాధ్యక్షులు : శ్రీ టి. రామాచార్యులు, తెనాలి
శ్రీ పి. సీతారామ భార్గవ, కోరుకొండ

సెక్రటరీ : శ్రీ డి. విఖనసాచార్యులు, తిరుపతి

జాయింటు సెక్రటరీ : శ్రీ బి. పార్థసారధి, తిరుపతి
శ్రీ వి. రామకృష్ణమాచార్యులు, విజయవాడ

ట్రెజరర్ : శ్రీ డి. రాఘవదీక్షితులు, తిరుమల

సభ్యులు : శ్రీ ఎ. యస్. నారాయణదీక్షితులు, తిరుపతి
శ్రీ యం.కె. శ్రీనివాసభట్టాచార్యులు, తిరుమల
శ్రీ డి శ్రీనివాసదీక్షితులు, తిరుమల
శ్రీ జి. ప్రభాకరాచార్యులు, తిరుమల
శ్రీ ఎ. వేణుగోపాల దీక్షితులు, తిరుపతి
శ్రీ వాడవల్లి శ్రీరామచంద్రమూర్తి, తిరుపతి
శ్రీ యస్. భావనారాయణమూర్తి, చిత్తూరు
శ్రీ జి. శ్రీనివాసమూర్తి, ఒంగోలు
శ్రీ యు. సీతారామాచార్యులు, ఒంగోలు
శ్రీ యస్. వి. సీతారామాచార్యులు, బాపట్ల
శ్రీ ఆర్. శ్రీనివాసాచార్యులు, తెనాలి
శ్రీ డి. రామమూర్తి, గుంటూరు
శ్రీ బి. ధన్వంతరి, బందరు
శ్రీ అంగర రాజగోపాలాచార్యులు, కాకినాడ
శ్రీ కె.వి.యస్.ఆర్ యస్. ఆచార్యులు, రాజమండ్రి
శ్రీ యస్. రాధాకృష్ణమాచార్యులు, హైదరాబాదు
శ్రీ బి.వి. కృష్ణమాచార్యులు, హుజూర్‌నగర్

పై వారిని సర్వసభ్య సమావేశములో కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనడ మైనది. వీరి పదవీకాల పరిమితి మూడు సంవత్సరములుండును.

11-8-96 న నూతన కార్యవర్గ సమావేశములో ఏర్పాటు చేయబడిన సబ్ కమిటీలు మరియు గౌరవ సభ్యుల లిస్టు

1. గౌరవ సభ్యుల నియామకము ఈ విధముగా చేయటమైనది :

1. డా॥ డి. కృష్ణస్వామి అయ్యంగార్, నల్లూరు
2. శ్రీ వి. నరసింహాచార్యులు, కాకినాడ
3. శ్రీ యస్. వి. రామశర్మ, అమలాపురం
4. శ్రీ డి శ్రీనివాస కృష్ణ, పణుకూరు
5. శ్రీ పి. నారాయణరావు, పెదపాడు
6. శ్రీ డి. సారంగపాణి అయ్యంగారు, హైదరాబాదు
7. శ్రీ డి. కోదండరామాచార్యులు, పణుకూరు
8. శ్రీ ఎ. రంగాచార్యులు, విజయవాడ

2. మెయిన్ టెనెన్స్ కమిటీ సభ్యులు :

1. శ్రీ డి. వికసనాచార్యులు, తిరుపతి
2. శ్రీ డి. యస్. దీక్షితులు, తిరుమల
3. శ్రీ బి. పార్థసారధి, తిరుపతి
4. శ్రీ డి. రాఘవదీక్షితులు, తిరుమల
5. శ్రీ జి. ప్రభాకరాచార్యులు, తిరుమల

3. కళ్యాణ మంటపముల రిజర్వేషను కమిటీ సభ్యులు :

1. శ్రీ డి. రాఘవదీక్షితులు, తిరుమల
2. శ్రీ డి. శ్రీనివాసదీక్షితులు, తిరుమల

4. గ్రంథ ముద్రణల సలహా సంఘము : do

1. అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు, రెడ్డిపాలెం
2. శ్రీ యన్. వి. సీతారామాచార్యులు, బాపట్ల
3. శ్రీ దీవి వెంకట్రామాచార్యులు, గుంటూరు

5. వైఖానస పత్రిక సంపాదక వర్గము

1. శ్రీ డి. వికసనాచార్యులు, సంపాదకులు
2. శ్రీ వి. రామకృష్ణమాచార్యులు, విజయవాడ సబ్ ఎడిటరు
3. శ్రీ ఎ రంగాచార్యులు "
4. శ్రీ పండిత,అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు, రెడ్డిపాలెం సభ్యులు
5. శ్రీ దీవి వెంకట్రామాచార్యులు, గుంటూరు "
6. శ్రీ ఎ. యోగానంద నరసింహాచార్యులు, "
7. శ్రీ పరాశరం వెంకట రమణాచార్యులు, విజయవాడ "

భాగవత పద్య గాథావళి

దశావతారములు - (2)

ఆది కూర్మావతారము

రచన : కాలనాథభట్ట వీరభద్రశాస్త్రి

ఆ॥వె॥ శ్రీ రమ హృదిలోన, చెల్వొందు రూపము
నారద ముని నిత్య, మరయు రూపు
పాలకడలి శేషు, పాన్పుపై పవళించి
రమ్య రూపమునకు , ప్రణతిజేతు॥ 17

× × ×

మున్ను గజమునెక్కి, ముల్లోక సామ్రాట్టు
స్వర్గసీమలోన, సంచరింప
త్రోవ నెదురువచ్చె, దూర్వాసమౌని, తా
నిచ్చె పుష్పహార , మింద్రునకును॥ 18

దానినతడు చుట్టె, తంతావళితలకు
నేల విసిరికొట్టి, కాలి తోడ
హస్తి త్రొక్కగగని, ఆగ్రహించెను ముని
శాపమిచ్చె యింద్ర, శక్తి తరగ॥ 19

ఇంద్రు డదరిపోయె, ఇక్కట్లు మొదలాయె
సత్వముడిగిపోయె , స్వర్గమందు
దనుజసేన దినికి , దండెత్తి వచ్చెను
పోరలేక సురులు , పారిపోయి॥ 20

బ్రహ్మకడకు జనిరి "రక్షించుమో ధాత !
దైత్య లిడెడు బాధ , తాళలేము !
తొల్లి మౌని వరుడు , దూర్వాసు శాపాన
శక్తి నన్నగిలెను , శరణు శరణు" 21

"లెండు ! నేను కాదు ! లీలావిధూషుడా
శ్రీధరుండె దిక్కు , దిక్కు దీర్చు"
అనుచు సృష్టికర్త, అరిగె వైకుంఠము
సురులు వెంట రాగ, హరిని గాంచె॥ 22

"ఓ మహాత్మ ! జగతి। సుదరాన గలవాడ !
దనుజసేన దివిని। దాడి చేసి
బలములేని మమ్ము । బాధలు పెట్టిరి
నీవె దిక్కు మాకు । నీరజాక్ష" 23

సురులు దీనులౌచు। మొరపెట్ట గానట్లు
హరికి వారిపైన। కరుణకల్గె
"అమృతము లభియింప। అమరులై యుండురు
తీరు బాధలన్ని ! తెరవు వినుడు 24

పాల సంద్ర మందు। పరమ దివ్యౌషధుల్
కలపి, మందరగిరి। కవ్వముగను,
వాసుకి తరితాడు। చేసి చిలుకగాను
అమృత మందగలరు। అనఘులార! 25

క్షీరసాగరమును। చిలికెడి సమయాన
ఘోర విషము పుట్టు। దారుణముగ
కలవర పడవలదు! చిలుకు టాపవలదు
కష్టపడిన మీకు। కలుగు మేలు 26

మీరు వక్కరైన। మిక్కిలి శ్రమయగు
అసుర సాయమిపుడు। అవసరంబు
కష్టమైన పనిని। కలసి చేయునెడల
ఫలము మీకు, భంగ పడుట వారు !" 27

హరినుడువ, సురుల కది సమ్మతంబాయె
దైత్యజేడు బలిని। డాసినారు
విందుచేసి తృప్తి। నొందించి కోరిరి
సాగర మధనమున। సాయపడగ 28

సురులు కోరగ బలి। సరియని పల్కెను
వారితోటి మైత్రి। వలదటంచు
అడ్డు చెప్పినట్టి। అసురుల వారించి
సురుల సాయపడగ। తరలు మనియె। 29

మందరగిరితెచ్చి! ఉదధిలో వైచిరి
వాసుకి తరితాడు, చేసినారు
ఓషధులను వైచి, ఉరగ వాలముపైపు
సురులు, శిరము వైపసురులు పట్టి 30

సాగర మధసంబు, సల్పుచు నుండగా
గిరికిడలిని కూలె! బరువు ఫలన
అసురులు సురులపుడు, ఆర్తనాదము చేయ
హరియు కూర్మరూప, మవధరించె 31

మాపు మీద గిరిని, మోయుచు తాబేలు
నీటిపైకి తెచ్చి, నిలుపగాను
సాగర మధసంబు, సాగించిరి మరల
సుధను బొందుటింక, సులభమంచు 32

అంతలోన పుట్టె, హాలాహలంబను
ఘోర విషము దిశల, పారదొడగె
భీతి చెందివారు, బెంబేలు పడుచుండ
హరుడు క్రుంగె గరళ, మద్భుతముగ 33

కంఠమందు నిలిపి గరళ కంఠుండాయె
భక్త వరదుడైన, భవుడు శివుడు
జగతి శాంతి నొంద, సంతస మొప్పార
చిలుక సాగి రుదధి, చింతలుడిగి 34

పాల కడలినుండి, ప్రభవిల్లె గోమాత
కామధేనువనెడి, నామమొంది
యాగమందు తమకు, అవసరమగునని
దేవ ఋషులు దాని, తీసుకొనిరి 35

ఉదధినందు పుట్టె, ఉచ్చైశ్రవంబను
హయము, దాని బలికి, హరి యొసంగె
అంత గజము పుట్టె, ఐరావతంబది
ఇంద్రుడే గ్రహించె, ఇంపుగాను. 39

కల్పవృక్షమొచ్చె। కన్యలప్సరలతో
స్వర్గలోకమందు। స్థాన మందె
కలువపేడు పుట్టి। గగనాన నిలచెను
లక్ష్మీయుద్భవించె। రమ్యమలర 17

సాగరుండు మదిని। సంతోషమొందుచు
హరికి లక్ష్మినిచ్చె। పరిణయమున
హృదయమందునహరి। ముదముతో లక్ష్మికి
స్థాన మిచ్చె వలపు। జాలువార ! 37

మరలకడలి చిలుక। వారుణిపుట్టెను
అసురులా వనితను। తీసికొనిరి
క్షీరసాగరమును। చిలుకుచునుండిరి
తామృతము నొంద। తధ్యమనుచు 38

తరచ తరచ నపుడు। ధన్వంతరి జనించె
హస్తమందు వెలయ। అమృత పాత్ర
పుష్ప వృష్టి కురిసె। పొంగె సముద్రుడు
అతడు యుద్భవించ। అక్కజమున 39

ధవళ వస్త్రధారి। తరుణ వయస్కుడు
సింహ సత్వయోధ। స్మితవదనుడు
శంఖ చక్రధారి। సాక్షత్తు విష్ణ్వాంశ
సంభవుండు వైద్య। శాస్త్రవేత్త 40

జగతి వ్యాప్తి నొందు। సకలరోగాలను
దివ్య ఔషధాల। తీర్చువాడు
ఆదివైద్య దేవు। డారాధ్యుడెల్లెడన్
కమలలోచనుండు। కరుణమూర్తి 41

అమృత కలశమతని। హస్తమందు గనగ
గంతులిడిరివారు। సంతసమున
మాకు మాకటంచు। మార్మోగ కేకలు
అసుర గణము దాని। నవహరించె 42

43

దిక్కుతోచకపుడు దేవతలందరు
హరిని వేడుకొనిరి శరణటంచు
ముగ్ధ మోహనంబు మోహిని రూపంబు
దాల్చి వచ్చె హరియు దైత్యదెసకు 44

ఆమె రూపముగని అచ్చెరు వొందిరి
చిత్తమందు మోహ చింత కలిగె
అమృత భాండమపుడు అసురులామెకు యిచ్చి
పంచమనిరి భామకు పాటవముగ 45
ఒక్క వరుస సురులు ఒకవైపు దైత్యులు
కూరుచుండ నడుమ కూర్మితోడ
కడపచేత బట్టి కదలె మోహిని ముందు
దేవతలకు పోసె దివ్యసుధను 46
ఆమె సొగసు వగలు ఆ నగుమోమును
గాంచు వరపశాన గానలేదు
సుధను మొదటి నుండి సురులకే పోయుట 47
తాము భంగపడుట దైత్యగణము
సురులచేరె నొక అసురుడు రాహువు తాను
వారి రూపమంది బడసె సుధను
త్రాగుచుండగ్రుక్క రవిచంద్రులది తెల్ప 48
తలను త్రుంచె హరి సుదర్శనమున
శిరము నిలచిపోయె మరణమే లేకుండ
అమృత పాన కతన అంబరాన
గ్రహములందు తాను గ్రహమాయె రాహువు
సూరి చంద్రులకును వైరిగాను

×× ×× ××

ఆది కూర్మ మాయె హరి గిరి నెత్తెను
మత్స్యమయ్యి దనుజు మడియజేసె
సుధను సురులకిచ్చె సుందరి రూపాన
వినగ సొంపులీను విష్ణులీల 50

(ఆది కూర్మావతార ఘట్టము సమాప్తము)

(గత సంచిక తరువాయి)

శ్రీమద్వైఖనస గురవేనమః

శ్రీకేశవాది చతుర్వింశతి మూర్తి ధ్యానములు

పెద్దింటి కేశవస్వామి, మండపాక

(సూచిక)

1	2
దక్షిణ ఊర్ధ్వకరం 4	వామ ఊర్ధ్వకరం 3
దక్షిణ అధోకరం	వామ అధోకరం

మూర్తి ధ్యానములు

9 శ్లో॥ నీలాంబుదా భారుణ కంజలోచనో దోర్భిశ్చతుర్భి స్సహతోబ్జ చక్రే।
గదాంచ శంఖంచ ధరోఽమరాధిపో హరిస్సదా శ్రీధర మూర్తిరవ్యాత్॥

లక్షణములు

9) చక్రేణ గదయా శంఖ పద్మాభ్యాం శ్రీధరం స్మృతః॥

రూపశిల్పము

	1	2
9	చక్రం 4	గద 3
	పద్మం	శంఖం

మూర్తి ధ్యానములు

10 శ్లో॥ గోక్షీర శంఖాభ ముదార బాహుం। సురార్చితాంఘ్రిం కమలాయతాక్షమ్।
గదాది పద్మాంబుజ చారుహస్తం। వందే హృషీకేశ మవాప్తకామమ్॥

లక్షణములు

10) హృషీకేశః స్మృత చక్ర పద్మ శంఖ గదాయుధైః

రూప శిల్పము

	1	2
10	చక్రం 4	పద్మం 3
	గద	శంఖం

మూర్తి ధ్యానములు

11 శ్లో॥ దూర్వాంకుర శ్యామల కోమలాభం। భూషాసహస్రైరపి శోభితాంగమ్।
శంఖాబ్జ చక్రం గదయా సమేతమ్। శ్రీపద్మనాభం శిరసానమామి॥

లక్షణములు

11) పద్మనాభః పద్మ, చక్ర, గదా, శంఖైః క్రమాస్మృతేః॥

రూప శిల్పము

	1	2
11	పద్మం	చక్రం
	4	3
	శంఖం	గద

మూర్తి ధ్యానములు

12 శ్లో॥ హరిం హరిద్రాభ సమానకాన్తిః సువర్ణ ముఖైరపి పూజ్యమానః।
సరోజ శంఖేంద్ర గదాది పాణి ర్దామోదరో వ్యాత్కిల సుప్రసన్నః॥

లక్షణములు

12) దామోదరః శంఖ గదా చక్ర పద్మైరుదీర్యతే ॥

రూప శిల్పము

	1	2
12	శంఖం	గదా
	4	3
	పద్మం	చక్రం

మూర్తి ధ్యానములు

13 శ్లో॥ ఉద్యత్సహస్రాంశు సమానవర్ణ మాకల్ప సంకల్పిత శోభనాఢ్యమ్।
కౌమోదకీం కమ్ము సరోజ చక్రం సంకర్షణం దేవ మహంభజామి॥

లక్షణములు

13) సంకర్షణాః, శంఖ పద్మ చక్రాయుధ గదాయుధైః ।

రూప శిల్పము

	1	2
13	శంఖం	పద్మం
	4	3
	గద	చక్రం

(తరువాయి వచ్చే సంచిక

హేమంత ఋతుచర్య

డాక్టర్ దీవి కోదండరామాచార్యులు
అసిస్టెంట్ ప్రొఫెసర్
ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల
విజయవాడ.

మార్గశిర, పుష్యమాసములు హేమంత ఋతువు అనబడును. మరియు ధనుస్సు, మకరరాసులు రెండు హేమంత ఋతువును సూచించును. ఈ ఋతువు నందు దిక్కులన్నియు మంచుచే ఆవరించబడి, సూర్యతాపమును తగ్గించును. ఉత్తర దిక్కునుండి వీచు వాయువు మిక్కిలి శీతలమై, శరీరమునకు గగుర్పాటు కలిగించుచుండును. లోధ్ర, ప్రేంఖణము, గరుడుమల్లి, తెల్లకలువలు, బంతి, ఇవన్నియు పుష్పించి ప్రకాశించుచుండును. నదులు దట్టమైన మంచుతో కప్పబడియుండగా, జలచరములు నీటి అడుగున దాగియుండును. బావి నీరు ఆవిరితో కూడి వెచ్చగా నుండును. ఈ ఋతువునందు చల్లని వాయువుల తాకిడి వలన చర్మమునందలి స్వేదగ్రంధులు ముకుళీ భావము చెందుటచే శరీరోష్మ బైలు వెడలక శరీర మందలి అగ్నిని బలపరుచును. అందువలన ఈ ఋతువులో ప్రతివారు బలకరమైన అన్నపానములను సేవించుచుండవలెను. అట్లు తినకున్న అగ్ని , శరీర ధాతువులను దహించి శరీరమును నాశనము చేయును. అగ్ని బలముగా నుండుటచే ఎంతటి బలవత్తరమైన ఆహారము తిన్నను జీర్ణమై ఈ ఋతువునందు ప్రజలు సహజముగ బలవంతులుగ నుందురు. అట్టి ఆరోగ్యమును బలమును పెంపొందించు కొనుటకు హేమంత ఋతువులో ఈ ఋతు చర్యను పాటించవలెను.

హేమంత ఋతువు నందు ఆచరింపదగినవి : హేమంత ఋతువునందు చలి బాధాకరముగ నుండును కనుక దానిని జయించుటకు స్నాన, పాన, శౌచకర్మ సహితము వేడి నీరు వాడవలెను. శీతల స్పర్శవలన చర్మమందు వాత లక్షణము లేర్పడి రూక్షముగా, చర్మము పగిలినట్లగునుకనుక వాతహరముగ బలా తైలము, తిల తైలము (నువ్వులనూనె) కొబ్బరినూనె మొదలైన ఏదో ఒక తైలమును చర్మములో ఇంకు వరకు బాగుగా రాచుకొనవలెను (అభ్యంగము) ప్రతి రోజు శరీరమందు కొద్ది చెమట పట్టువరకు వ్యాయామము చేయవలెను. సున్నిపిండితో నలుగుపెట్టి స్నానము చేయుట (ఉద్వర్తనము) ఈ ఋతువు నందు మిక్కిలి ఆరోగ్యము. (ఈ ఋతువునందు శరీరము మిక్కిలి రూక్షముగా ఘూరును. శరీరమును తోముటకు మామూలు నల్ఖులు వాడిన

శరీరము మరింత రూక్షముగామారి చర్మమునకు హాని కలుగును. కనుక నలుగు పెట్టి స్నానము చేయుటవలన చర్మమునకు సుకుమారము కలిగి ఎట్టి వికృతి చెందకుండును.

హేమంత ఋతువునందు రాత్రి కాలము చాలా దీర్ఘముగా నుండును. అందువలన తెల్లవారుసరికి అగ్ని బలపడి వుండును. కనుక ఈ ఋతువునందు నిదుర లేవగానే కాలకృత్యములు తీర్చుకొని ఉదయమునసే తప్పనిసరిగా తగిన ఆహారము తీసుకొనవలెను. ఆహారమగ, స్వభావముగా గురుగుణముగల (బలిష్ట మైన) మినుములు, ఘృతము, చక్కెర, పాలు, పెరుగు వీనిచే తయారుచేయబడు వివిధ పదార్థాలు, వస, తైలము, తీపి, పులుపు మరియు లవణరసములు గల పదార్థములను తగినంత ఎక్కువ ప్రమాణములో భుజించవలెను. (ధనుర్మాసమందు ప్రసాదముల రూపములో చక్కెర పొంగలి, పులిహోర, దద్దోజనం మొదలైన వాటిని ఉదయమునసే ప్రజలకు వినియోగము చేయుట హేమంత ఋతుచర్యకు ఆరోగ్యవంతమైన శాస్త్రీయ అవగాహన)

చలి బాధను తట్టుకొనుటకు ఊలు, ఉన్నితోచేయబడిన వస్త్రములు ధరించుచుండవలెను. వరుపు, కంబళి మొదలైనవాటిచే ఏర్పరచిన శయ్యపై వెచ్చని వస్త్రము కప్పుకొని నిదురించవలెను. కుంకుమ పువ్వు, కస్తూరి, అగరు మొదలైన సుగంధ ద్రవ్యములను శరీరమునకు రాచుకొనుట మంచిది. శయ్యా గృహమందు ఎర్రని నివ్వు కణములతో కూడిన కుంపట్లను తగిన ప్రదేశములందు అమర్చుట ద్వారా ఇంటి యందలి వాతావరణమును సమోష్ణముగా చేసుకొనవలెను. (ధనవంతులు ఎ/సి మిషను వాడుకొనవచ్చును). శారీరక, మానసిక శక్తి మేర హేమంతఋతువునందు యదేచ్ఛగా రతిలో పాల్గొనవచ్చును. హేమంత ఋతువునందు మూడు దోషములు సమస్థితిలోనుండుటచే ప్రజలు ఆరోగ్యవంతులుగ, బలవంతులుగా నుందురు. అగ్ని బలముగా నుండుట వలన ఆకలి కలిగినపుడు తరచుగా తగిన ఆహారమును తీసుకొనుచు మరింత బలోపేతులగుటకు తగినకాలము.

హేమంత ఋతువునందు వర్జనీయములు : ఆకలిని నిరోధించుట, మంచు, శీతల వాయువులను సేవించుటకూడదు.

సూచన : మాఘ, ఫాల్గుణ మాసములు శిశిరఋతువు. ఈ శిశిరఋతువునందు హేమంత ఋతు ధర్మములే ఎక్కువగా కలిగియుండుటచే హేమంత ఋతు చర్యనే పాటించవలెను.

ధ్యానం (Meditation)

డాక్టర్ వి. వి. కృష్ణమాచార్యులు
హుజూర్ నగర్

దైవ చింతకు, దేహారోగ్యమునకు ధ్యానం యెంతో అవసరం. మానవుని, భగవంతుని కలిపే వారధి ధ్యానం. మాయాభ్రాంతి నుంచి శాంతిని, పరమసుఖమును కల్గించే ధ్యానం-దైవధ్యానం, ప్రతినిత్యం చేస్తే (మన నిజ ఆత్మనుమనం పరీక్షించుకొనవచ్చును) అహంకారం, క్రోధం, ద్వేషం నమసిపోగలవు.

ప్రసాదే సర్వదుఃఖానాం
హాని రస్యోపజాయతే
ప్రసన్న చేతసోహ్యాశు
బుద్ధిఃపర్యవతిష్ఠతి

(భగవద్గీత 2 అ., 65 శ్లో)

నిర్మల మనస్సుకు బుద్ధి శీఘ్రముగ స్థిరత్వం జెందుతుంది. యదార్థముగా దేవాలయములలో కూడ నిర్మల మనస్సు లభిస్తుంది. కాని అందుకు భక్తునికి ముక్తి - మనకు (అర్చకులకు, సేవకులకు) భుక్తి మార్గములో చేస్తాము. అందుచే దీనికి ప్రత్యేకముగా నిర్మల ప్రదేశం కావాలి. అది పవిత్రమైన స్థానంగా వుండాలి. మన హృదయం నిర్మలముగా వుండాలి. కలహము, కోపము, అపవిత్రమైన ఆలోచనలు వుండకూడదు. ఆనందం-అంతర్గతశాంతి కావాలంటే ధ్యానం అవసరము. ఇది రెండు పద్ధతులు.

యోగపద్ధతిని ధ్యానం
వేదాంత పద్ధతిని ధ్యానం

యోగపద్ధతిలో ధ్యానం అనుష్ఠానమునకు ఉపయోగం. దేహమునకు సౌష్ఠవమును కలిగించును. వేదాంత పద్ధతిలో ధ్యానం దైవ చింతను కలిగించును.

ధ్యానం విషయములో బుద్ధభగవానుడు కొన్ని సూత్రులు ఛలోక్తిగా చెప్పి పట్లు గ్రంథాలున్నాయి. ధ్యానించు సమయములో సింహముపలె శబ్దమునకు వణక

ద్దు—తామరపుష్పముపలె జలముచేస్మర్శింపబడక-ఖడ్గముపలె పంటరిగా పయనించు. ంచే ధ్యానములో ఏకాగ్రత కావాలి అని భావం. ధ్యానములో శరీరము మఱచే ్థితికి రావాలి. శిరస్సు శిలగా కనపడే స్థితికి రావాలి.

ధ్యానం చేసే ముందు ఋషులందరికి వందనం చేయాలి. గురువుకు ప్రణామం చేయాలి. ఆ తరువాత ఇష్టదైవమునకు నమస్కరిస్తే, మనస్సు ముందుగా ర్మలమౌతుంది. ధ్యానం చేసి విజయము పొందాలంటే అనంతమైన దీక్ష-మానసిక క్తి కావాలి ద్వేషం ధ్యానానికి పరమ శత్రువు.

వివేకానంద సూక్తి ప్రకారం సరస్సు నిర్మలముగా వున్నప్పుడు, జలము ాలిన్యముగా లేనపుడు, అలలు, లేనపుడు సరస్సు అడుగు భాగం చూడగలము. లాగే మన మనస్సు కూడ రాగద్వేషాలు లేకుండగా ధ్యానం చేస్తే మన నిజ త్మను (Intenal soul)ను మనం పరీక్షించుకొనవచ్చును. ధ్యానం ప్రతినిత్యం శపకుండగా చేస్తే, స్వాభావికముగా మారి అహంకారం, క్రోధం సమసిపోగలవు. ్యానం అంటే తన మనస్సును తనవైపే మరల్చి త్రిప్పుట. మనస్సులో వున్న ్రోచనా తరంగాలు అన్నియు తటస్థముగా వుండి, ఈ బాహ్య ప్రపంచముతో బంధం, నెమ్మదిగా సమసిపోగలదు. ఇది మూడు దశలుగా మార్పు రావాలి.

ుడవదశ-ధారణ

ధ్యానంలో ఏదైన ఒక వస్తువుపై దృష్టి కేంద్రీకరింప చేయాలి. ఎపుడైతే ాగ్రత నిలుపుకోగల్గుతామో-అపుడు దానిని సమాధి-(లీనమగుట) అంటాము. డవదశగా మన మనస్సు ధ్యానంలో లీనమైనపుడు మన ఇంద్రియములు పని ుట ఆగిపోవును. ఇది అనుభూతి చెందాలి. ధ్యానశక్తి మనకన్నీ లభింప ్తుంది. ప్రకృతి-ప్రపంచం మరవాలంటే ధ్యానశక్తి కావాలి. దీని వలన ఆలోచనా ు పెరుగుతుంది. శాస్త్ర పరిజ్ఞానంగలవారు ఈ ధ్యానశక్తిని అలవరచుకొని సముగా గొప్పగొప్ప సత్యములను కనుగొన కల్గుచున్నారు. దీనినే ఈశ్వర రిత జ్ఞాన మనుకుంటారు కాని యదార్థముగా ఆలోచించి చూస్తే లోగడ వారి స్సులో యిమిడి వున్న విశేష జ్ఞానమును శాస్త్ర పరిజ్ఞానముచే వెలుపలికి కురాగల్గుతారు. ఇదే విధానాన్ని శ్రీమహర్షి మహేష్‌యోగి అనేక రకములుగా

పరిశోధనలు చేయించి ధ్యానం, పూర్వ సిద్ధాంతమైన, ఆచరణలో అది మానవునికి, ఏ రకముగా ఉపయోగమో, నిరూపించి చూపిస్తున్నారు. ఇందు నిమిత్తం మన దేశములోనే కాకుండగా అనేక యితర దేశాలలో, దీనికి తగు ధ్యానమందిరములు నెలకొల్పి నిష్ణాతులైన గురువులను నియమించి పండితులకు పామరులకు కూడ అవగాహన అయి ఆచరణకు తీసుకు వస్తున్నారు.

ఈ ప్రచారమును మహర్షీజీ యిలా చెప్పుచున్నారు.

Just a few poles of lights here and there keep the cites lighted even when its is dark alround. Just a few drains keep the city neat and clean.

Just a few Schools hear and there keeps the whole city populations educated; likewise a few meditators here and there improve the quality of life.

ఇదే ధ్యేయంతో మహర్షీజీ పట్టణాలు-పల్లెలకు వ్యాపింప జేయాలని కృషిచేస్తున్నారు. దీనినే TRANSEDENTAL MEDITATION అన్నారు. Many great Scientists discribed the period of Transcedencal Meditation (TM) as a unique state of restful alertness indicative of fourth major state of consciousness.

You know the other three states we get in nature as, Wakefulness, dreaming and deep sleep.

"జాగ్రత్ స్వప్న-సుషుప్తి"

ఇట్టి మహత్తర శక్తిగల ధ్యానం ప్రతి మానవుని జీవితానికి అవసరమని భావించి అందరు ఆచరించి వారి మనస్సులను నిర్మలము చేసుకోవాలని ఆశిస్తున్నాను.

ఏకాదశీ ఉపవాస మెందులకు చేయవలెను

డా॥ పి. నరసింహాచార్య
ఓ.గోలు

హిందూ ధర్మశాస్త్రములందు ఏకాదశీ ఉపవాస వ్రతమునకు చాలా ప్రాముఖ్యత కలదు. దాని ప్రభావమెంతయో చెప్పబడినది. రుక్మాంగద మహారాజు పూర్వం ఏకాదశీ వ్రతం తాను చేయుచూ ప్రజలచేత కూడ ఆచరింపజేసెను. దానివలన రాజ్యములోని ప్రజలు సుఖముగా, ఆరోగ్యవంతులై యుండిరి అటులనే అంబరీషుడున్ను ఏకాదశీ వ్రతమాచరించి దైవానుగ్రహమును పొందెను. జీవితమంటే పరిపూర్ణమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్యమును, ఆనందమును అనుభవించుచూ నూరు సంవత్సరములు సుఖముగా నుండగోరుట. అందుకనే "పశ్యామ శరదశ్శతం, నన్దామ శరదశ్శతం, జీవామ శరదశ్శతం"అని ఆర్ష్యోక్తి.

జీవిత ధ్యేయము చేరుటకు శరీరమొక ప్రబల సాధనం. "శరీరమాద్యం ఖలు ధర్మసాధనం". అట్టి శరీరము ఆధివ్యాధిగ్రస్తము కాకుండుటకు ఉపవాసమొక దివ్యమార్గము. ఆయుర్వేదమునందు సర్వ వ్యాధులకు లంఖనమొక పరమౌషధముగా చెప్పబడినది. "లంఖనమ్ పరమౌషధం" లంఖనమనగా శరీరమునకు లాఘవమును కలిగించు ప్రక్రియలు. "శరీర లాఘవకరం, యద్రవ్యం, కర్మ, వాపునఃలంఖనమితిజ్ఞాయతే". అటు శరీరమునకు తేలికదనమును, చురుకుదనమును, ఉల్లాసమును కల్గించు పనులలో ఉపవాసము మొక ప్రక్రియ. ఈ ఉపవాస చికిత్సనే ప్రకృతి వైద్య శాస్త్రజ్ఞులు ప్రధానముగా గ్రహించుచుందురు. ఉపవాస చికిత్సను రెండు విధములుగా ఆచరించు ఆచారము గలదు. సజలోపవాసం, నిర్జలోపవాసం. సజలోపవాసమందు తగినంత నీరు మాత్రమే త్రాగుచుండుట. ఎంతగా ఎక్కువ నీరు సేవించితే అంత మంచిది. దానివలన జీర్ణకోశం కడిగివేయబడును. నిర్జలోపవాసమందు నీరు కూడ సేవించరు. మహాత్ములు రంజాన్ పండుగ సందర్భముగా నెలరోజులు పగలంతయు నిర్జలోపవాసముండు ఆచారము గలదు. శరీరములోని అనేక రుగ్మతలకు ముందుగా జీర్ణకోశ అసమర్థత కారణమగును. దానివలన మందాగ్ని ఏర్పడును. "మందాగ్నిరేవ సర్వ వ్యాధీనాం నిదానం" అని చెప్పబడినది. మందాగ్ని వ్యాధి నిర్మూలన మొసర్చు మార్గములలో లంఖనము అవసరం. లంఖణంలోని విధాగమే ఉపవాస చికిత్స. ఉపవాసం చేయుటలో ఆంతర్యము జీర్ణకోశమునకు పరిపూర్ణమైన విశ్రాంతి నొసంగుటే యని భావము. మన ఆహారసేవన

లోని ఎగుడుదిగుడు వ్యవహారములచేత(మిథ్యాహారవిహారేభ్యః) జీర్ణకోశ రసములు, ఎంజైమ్సు సమతూకంగా ఉద్భవించి, పని చేయనందున, ఆహారములో కొంత భాగం జీర్ణము కాక మిగిలిపోవుచుండును. దీనినే ఆమరసమందురు. ఈ ఆమరసం శరీరములో ఏ భాగములోనికి చేరునో, అచ్చటి జీవకణములు చేయు పనులు ఆగిపోవును తద్వారా అచ్చట కొన్ని రకముల బాధలు ఏర్పడగా, ఆ యా స్థానముల నమసరించి వాటికి పేర్లు పెట్టుదుము. ఆమవాతం, వాతరక్తం, దగ్గు, వాపులు మొదలగు అనేక అసందర్భ స్థితులేర్పడును. వీటన్నిటికి నివారణ మార్గం. (లంఘనం), ఉపవాసం మాత్రమే. ఉపవాసమందు, జీర్ణకోశమందు ప్రభవించు రసములు, అచ్చట గల అపరిపక్వ ఆహారకోశములను పూర్తిగా పరిపక్వత నొందించును. దానివలన రసాది సప్తధాతునిర్మాణం జరిగి, మలములు అన్నియూ విసర్జనావయవముల ద్వారా బయటికి నిర్గమించును. దానివలన స్వస్థత చేకూరును.

ఆరోగ్య రక్షణార్థం ఉపవాసం ఎంత అవసరమో గ్రహించియున్నాము. ఇలాంటి ఉపవాసం, ఎప్పుడు అవసరమయితే అప్పుడు చేయవచ్చును. ఈ పద్ధతి చికిత్సావిధానములోని ఒక ముఖ్య విభాగము. అయితే ఏకాదశి రోజు విధిగా ఉపవాస మెందుకు చెప్పబడినది ?

ఏ పనియైనా దూరాలోచనతో చేసిన మేలు కలుగును. మందబుద్ధి గలవారు "ఇల్లు తగులబడుతున్నప్పుడు బావి త్రవ్వుట" అను సామెతగా మెలగుచుందురు. కాని సూక్ష్మ బుద్ధి గలవారిలో ముందుజాగ్రత్తలే మెండుగా నుండును. Prevention is better than Cure." అను విషయమును పాటింతురు వ్యాధి కల్గినప్పుడు బాధపడుదానికంటె, వ్యాధి రాకుండగనే కాపాడుకొనుటలో ఎంతో విజ్ఞత గలదు అందుకనే ఏకాదశీ ఉపవాసం ధర్మశాస్త్ర గ్రంథములు, ఆయుర్వేద గ్రంథములు విధిగా పాటించవలసిందిగా ప్రబోధించుచుండును ఇప్పుడు ఏకాదశిలోని విశిష్టతను గ్రహింతుము గాక !

ఏకాదశి నెలకు 2 పర్యాయములు వచ్చుచుండును. పౌర్ణమి అమావాస్యలు, చంద్రుని గమనము ననుసరించి కలుగుచుండును. చంద్రుని యొక్క ఆకర్షణ ప్రభావం భూమి మీద చాలా ఎక్కువగా నుండును. కారణం చంద్రుడు భూమికి షుమారు 1 లక్ష 50 వేల మైళ్ళ దూరంలో మాత్రమే ఉన్నాడు. ఇతర గ్రహములు చాలా దూరము నందు గలవు. చంద్రుని ప్రభావము కారణముగనే భూమి మీద సముద్రపు ఆటుపోటులుండును. పర్వ సమయములందు భూమికి చంద్రుడు చాలా సమీపమందుండుట వలన, "మహోదయం, అర్ధోదయం" లాంటి సముద్ర స్నాన ప్రధానమయిన పర్వ దినములు ఏర్పడుచుండును. కొన్ని రకముల మానసిక వ్యాధులు గలవారికి, సాధారణంగా పౌర్ణమి తిథులందు ఉన్మాదము పెరుగుచుండును. దీనికి కారణం చంద్ర ఆకర్షణ శక్తి యొక్క ప్రభావమే.

ఇది ఎటుల మానవ శరీరం మీద పనిచేయును? మానవ శరీరం, పంచ భూతములతోను, సప్తధాతునిర్మితం. అంతేగాక, పంచ జ్ఞానేంద్రియములు, పంచ కర్మేంద్రియములు, వీటికి అధిష్టానమయిన మనస్సుతో Mind కూడి యుండును. ఈ మనసుకు, సముద్రమునకు పోలికలున్నవి. సముద్రం అనంతముగా నున్నది. మనసు అనంతమయినది. సముద్రం నిరంతరం తరంగమయమై యుండును. మనస్సును, నిరంతరం ఆలోచనా తరంగములతో నిండియుండును. సముద్ర తరంగములు చంద్రాకర్షణతో ఎటుల ప్రభావితమగుచుండునో, మనో తరంగములును చంద్రాకర్షణ ప్రభావితమగుచుండును. "చంద్రమా మనసోజాతః" అని పురుషసూక్తమందు చంద్రునికి, మనసుకు గల సంబంధము తెలియజేయబడు చున్నది. మనసులోని తరంగములు భావప్రధానమయినవిగా నుండును. భావము వలన, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు. మానసిక తరంగశక్తి ఈ భావములద్వారా బహిర్గతమగుచుండును. ఈ భావ ప్రకోపమునకు శరీరములోని నాళరహిత గ్రంధులలోని రసోత్పత్తి (Hormones) కారణము. ఈ రసోత్పత్తికి, జీవరసము Lymph కారణమగును. అది ఆహార పరిపాక సంజనితము. యిది స్థూలకారణం సూక్ష్మకారణములలో సూక్ష్మమయిన ఈ Hormones, చంద్రాకర్షణ ప్రభావమునకు లోబడియుండి, ఉద్వేగ, ఉపశమనములు కల్గియుండును. బయాలజీ శాస్త్రము ననుసరించి, మానవశరీరమందు నూటికి 80 భాగములు, ద్రవపదార్థమై యున్నది. ఈ ద్రవపదార్థము మీద చంద్రాకర్షణ శక్తి పనిచేయును. స్టారిడాలోని మనస్తత్వ శాస్త్రవేత్త మానవులలోని అనేక ప్రవృత్తులకు యీ చంద్రాకర్షణ వలన (ద్రవక్షేత్రము) Liquid kingdom ప్రభావితమగుటయే కారణమని చెప్పెను- ఎడ్గార్ జైస్లర్, అను శాస్త్రజ్ఞుడు. పౌర్ణమి తిథులందు నేరములు ఎక్కువ జరుగుచుండు నటుల ఎన్నో ప్రమాణములు గ్రహించిరి. జనవరి 8వ తేదీ, ఫిబ్రవరి 7వ తేదీ లందు సముద్రపుటలలు ఒకదాని వెంట ఒకటి వెంట వెంటనే లేచుటను ఒక సముద్ర శాస్త్రజ్ఞుడు గ్రహించెను. Lunar Biological Tides, శరీరములో ఒడుదుడుకులు సృష్టించుచుండునని, వివిన్న శాస్త్రజ్ఞులు ధృవీకరించిరి. అంతేగాక, మన శరీరమందలి చర్మము యిరువైపులా వేగవంతమయిన సమానత్వము (Dynamic equalibriation)ను నిల్పి గలిగి, elctro magnetic waves, విద్యుదయస్కాంత శక్తులు తిరుగుచుండుటకు అనువుగా నుండునని తెలుసు కొనిరి. శరీరములోని ప్రతి చిన్న జీవకణము కూడా శక్తి యొక్క ప్రతిభను ఉత్పత్తి చేయుచుండును. ప్రతి అణువు సౌరకుటుంబములో చిన్న గోళమువంటి దని Limber శాస్త్రజ్ఞుడు చెప్పుచున్నాడు. యీ అణుమండలము పై నుంచి వచ్చు Electro Magnetic Waves ప్రభావమునకు లోనై, లోపల గలగురుత్వాకర్షణ శక్తి దెబ్బతిని, తీవ్రమార్పులు కలుగజేయుచుండును. దాని వలన అనేక శారీరక,

మానసిక వ్యాధులు కలుగుచుండును. అప్పుడు, అలసట, నిద్రలేమి, గుండెదడ మొదలగు విషయములను చంద్రాకర్షణ ఆటుపోటులందే కలుగుచుండుట గమనించెను. ఫైలేరియా వ్యాధి రాత్రి పూటనే ఉద్రేకించుటకు యిదే కారణమని చెప్పెను. ఈ ఆటుపోటు రోజులు, ప్రతినెల ఏకాదశి నుంచి పాడ్యమి వరకని నిరూపించెను.

చంద్రాకర్షణ ప్రభావము భూమిమీద ఆటుపోటుల రూపంలో ఏకాదశి నుంచి పాడ్యమి వరకు ఉండునని శాస్త్రజ్ఞులు నిర్వచించిరి. అందులో ముఖ్యముగా శుక్ల పక్షములోని ఏకాదశి మొదలు పాడ్యమి వరకు చంద్రుని ఆకర్షణ ప్రభావము శరీరముపై ఎక్కువగా నుండును. గాన, ఏకాదశి రోజున ఉపవసించుటచేత, శరీరములో జీవాణు విద్యుదయస్కాంత మండలము ప్రభావితము కాజాలదు. దాని వలన శరీర గురుత్వాకర్షణశక్తి సక్రమంగా పనిచేసి, దానివలన అన్ని అవయవములు, రాసాయనిక ద్రవ్యములు సమతూకం గలిగి, శరీరము క్రమబద్ధమై యుండుటయేగాక, వ్యాధిరాహిత్యము దీర్ఘాయువు కలుగును. ఏకాదశి ఉపవాస ప్రభావము శరీరము, మనస్సు రెంటిపైనా పనిచేయును. చంద్రాకర్షణ, పాడ్యమి నుంచి, దశమి వరకు, కర్మేంద్రియ జ్ఞానేంద్రియముల మీద పనిచేసి, 11వ రోజున (ఏకాదశి) రోజున 11వ ఇంద్రియమైన మనస్సుపై పనిచేయును.

ఆ రోజున ఉపవాసంతోపాటు స్నాన, పూజా, ధ్యాన, మంత్రానుష్ఠానములతో మనసును మేళవించగా, Endocrinal glandular system, Nervous system మొదలుగా గల అన్ని అధిష్ఠానములు, ప్రశాంతి నొంది, విశ్రాంతి పొంది, చంద్రప్రభావ శూన్యమై, రుగ్మతలు తొలగి, ఆయురారోగ్యములు లభించును. ఏకాదశి ఉపవాసమింతటి, విజ్ఞాపలోతులు కలిగియున్న కారణమున ధార్మికశాస్త్రము లందు ప్రథమస్థానము కల్గియున్నది. పరమపూజ్యులయిన భీష్ములవారు ఉత్తరాయణ పుణ్యకాల తిథులయందు, ఏకాదశిరోజుననే పరమదించుటలో, ఏకాదశితిథికి, భౌతికమేగాక, ఆధ్యాత్మిక ప్రభావము కూడ ఎంతగానో యున్నది. అందుకనే ముక్కోటి ఏకాదశి, క్షీరాబ్ధి ఏకాదశి, శయనైకాదశి మొదలగు ఎన్నో పర్వ సమయములు ఏకాదశి తిథితో ముడిపడియున్నవి.

నిర్జలైకాదశి, అంటే నీరు కూడ త్రాగక యుండుటకు చాలా దృఢసంకల్పము, దృఢ శరీరము, బలమైన మనసు ఉండవలెను. నిర్జలైకాదశి వ్రతమందు, శరీరాంతర్గత జలక్షేత్రము నిర్మలమగును. కాని అది అందరూ అవలంబించదగినది కాదు. ఏకాదశి ఉపవాసం, వ్రతపూర్వకంగా ఆచరించిన భుక్తి ముక్తి లభించును. నిరాహారంగాని, అల్పాహారంగాని సేవించి ఏకాదశి వ్రతమాచరించదగును.

రాధామాధవం

కృష్ణస్వామి లీలాతరంగాల ఆమని !
విష్ణావతార అంతరార్థాల మధువని !!

మధురా నగరిలో మురళీనాదం
మానవతకే యిది నవవేదం-
ప్రేమ భావరస కాసారం-
ప్రజాహృదయ జలధికి తీరం !

యమునా నదిపై అడుగులనవ్వడి
సుమబాణుని శరములఒడి
రాధచిత్తమున కృష్ణదేవుని గుడి
కృష్ణుని చెవిలో రాధ తీపిసుడి !

రాధాకృష్ణుల భక్తిమయజీవితం
మధుర భావాల ప్రబోధ విలసితం
సుధలు స్రవించే అనురాగవ్రతం
పతిపదసేవానిరతులకది హితం !

రమణీయ ప్రణయ సుధామణి
రాధాకృష్ణుల సంయోగవిహారిణి
భక్తిప్రబోధాల అమృతవర్షిణి
ముక్తిపథసందేశ మార్గదర్శిని !

పరమాత్ముని కొరకు తపించే
జీవాత్మవడే విరహవినోదం !
కృష్ణస్వామి లీలాతరంగాల ఆమని
విష్ణావతార అంతరార్థ మధువని !

— దీవి రంగాచార్యులు - న్యాయ్

అర్చక సమస్యలు - సూచనలు

శ్రీమాన్ పెద్దింటి కేశవస్వామి - మండపాక

"స్వార్థం గృహార్చనం ప్రోక్తం-పరార్థంత్వాలయార్చనమ్,
పరార్థంస్యా జగచ్చక్షుః-స్వార్థంస్యాద్గృహదీపికా॥"

అను ఆర్షవచనానుసారముగా ఆలయార్చన ఫలితం, సర్వలోకాలకూ ప్రత్యక్ష దైవమైన సూర్యభగవానునితో సూచించడములోనే ఆలయార్చన ఉత్కృష్టత విశదమవుతోంది అటువంటి ఉన్నతమైన ఆలయార్చన పరమార్థాన్ని గ్రహించి, ఆచంద్ర తారార్కము యీ దేవాలయార్చన అవిచ్ఛిన్నంగా నడవాలనే ప్రధాన ఆశయముతోనే స్థిరమైన భూపసతి కల్పించి స్వామివారికి దత్తత చేసి, యీ క్రింది శ్లోకాన్ని వ్రాసేవారు.

"స్వదత్తా ద్విగుణం పుణ్యం, పరదత్తాను పాలనమ్,
పరదత్తాపహారేణ-స్వదత్తం నిష్ఫలం భవేత్॥"

అట్టి పురాతన సూత్రాన్ని విశ్వసించి, భోగభాగ్యాలను మాత్రమే గాక, శాశ్వతమైన మోక్షాన్ని పొందగలిగారు. ధ్రువుడు, ప్రహ్లాదుడు, గజేంద్రుడు, అంబరీషుడు, రామదాసు, త్యాగరాజు, పోతనామాత్యులు అన్నమయ్య మున్నగు భక్తపుంగవులే గాక బలిచక్రవర్తి, శిబి చక్రవర్తి దానకర్ణుడు,, ధర్మ అప్పారావు మున్నగు దాతలు. మహాత్మాగాంధీ మున్నగు శాంతికాముకులు, సత్యం, ధర్మం, అహింస మున్నగు ధర్మగుణాలతో విలసిల్లిన కీర్తి, ఆచంద్ర తారార్కము ప్రకాశించుచుండుట చక్కటి ఉదాహరణలు.

"ధ్యాయన్‌కృతే యజన్‌యజ్ఞై స్తేతాయాం ద్వాపరే అర్చయన్
యదాప్నోతి తదాప్నోతికలే సంకీర్త్య కేశవం॥"

"ధర్మోరక్షతి రక్షితః" అనే విశ్వాసముతో, యీ కలియుగంలో ధ్యానం, యజ్ఞయాగాదులు, తపస్సులవల్ల సాధించడం అందరకూ సాధ్యము కావు. అర్చావతారంలో వేంచేసియున్న మూర్తిని, అర్చన ద్వారాను, సంకీర్తనాదుల ద్వారాను, తరించాలనే విశ్వాసముతోనే ఆలయ నిర్మాణములు, సంరక్షణలు, ధర్మరక్షణ వల్ల,

తరుణోపాయమని గ్రహించి, ధర్మబుద్ధితో అనేక పడిమాన్యాలు సమర్పించారు హరిశ్చంద్రుడు సత్యవాక్పరిపాలన కోసము, సర్వ రాజ్యాన్నీ, కౌశికమునికి ధారాదత్తం చేస్తూ, దేవబ్రాహ్మణ మాన్యాదులు మినహాయించారు. దారాపుత్రాదులను విక్రయించి, ఎన్నో క్లిష్ట సమయాలలో మనస్సును నిగ్రహించి మమకారం వదలి సత్యహరిశ్చంద్రుడుగా శాశ్వతమైన కీర్తిని పొందారు.

"మాతాపితృసమం దైవంచ నదా భువి కీర్తిదం కదా ! దైవానికన్నా మిన్న అయిన పితృదేవుల తదనంతరం, పితృ యజ్ఞంలో గావించు "వృషోత్సర్జనం" సందర్భంగా, దేవ, బ్రాహ్మణమాన్యాదులు మినహాయించి, చతుస్సముద్ర పర్యంతం యథేచ్ఛగా విహరించమని ధార వదులుతారు.

పరమార్థ దృష్టితో సమర్పింపబడిన యీ మాన్యాలు అమ్మివైచి బ్యాంకుల్లో నిల్వ చేయాలనుకోవడం సమంజసంగా ఉండదని మనవి. భూమిమీద వచ్చే ఆదాయం, ఆ సంస్థకే శాశ్వతంగా స్థిరవడి వుండాలంచే దాతల ఆశయాలు నెరవేర్చిన వారగుతారు, వన్నె తెచ్చినవారు అవుతారు. ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంక్ వడ్డీలు ఆకర్షణీయంగా ఉన్నా, భవిష్యత్తులో చరమైన నిధికి భద్రత ఉండదేమో విజ్ఞులు యోచించుదురుగాక !

తరతరాలుగా రక్షించుకుంటూ వస్తున్న అర్చకులు కూడా తమవంతు భూములు సాగుచేసుకుంటూంచే వారి కుటుంబాలకు సహకార, సహాయ, సహపత్తు అందించి చేయూత నివ్వడం, ధర్మరక్షణ క్రిందే ప్రభుత్వం ఫలితాలను పొందుతుంది.

అర్చకత్వం చేయు పదవీదారుల అనువంశిక హక్కు రద్దు చేయుట శ్రేయోదాయకమైన పద్ధతికాదు. ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లూ సంప్రదాయాలు, గ్రామస్థులతో కలసియుండుట, గ్రామ సౌలభ్యానికి దోహదం చేయుట, మున్నగు సేవాభావాలు అనువంశికముగా అలవడును గానీ, తరచు మారినచో యివన్నియు లోపించును.

శ్రీ స్వామివారి నిత్యార్చన కార్యక్రమములు నిర్వహించుటకు మాత్రమే దాతలు స్థిరమైన భూవసతి ఏర్పాట్లు గావించినారు. "స్వయంతార్ణః పరాం తారయతి అనే న్యాయంచేత భక్తుల ప్రయోజనార్థం గావించు వారి మ్రొక్కుబడులు, వారి అభీష్టాలకు అనుగుణంగా గావించు అదనపు సేవా కైంకర్యానికిగానూ (Addi-

tional Duty) పండ్లు, కొబ్బరికాయలు ప్రసాదం, పళ్ళెంలో పచ్చు దక్షిణలు అర్చకులకే చెందుట లోక శ్రేయోదాయకము. "అర్చకస్య మనస్సంతుష్టం దైవం సంతుష్టమేవచ," అర్చకస్య మనసాక్లేశం దైవక్లేశం తదైవచ॥ అను ఆర్ష్యోక్తి అవశ్యాచరణీయమైనది. భగవంతునికీ, భక్తునకూ మధ్య వారధిగా వుండి తరింప జేసే అర్చకుడు, భక్తబృందంవారు సమర్పించిన దక్షిణలు స్వీకరించుట సదాచారముగా వస్తూన్న విషయం-జగమెరిగిన సత్యమేకదా !

అర్చకస్వాములు ఆయా ఆగమశాస్త్ర విధానముగా యోగ్యమైన అర్హతతో బాటు, గీతాచార్యులు తెలిపిన విధంగా, విద్య, వినయ సంపన్నత సుమధుర వాచాలత, భక్తజన వశీకరణత, కలిగినచో దేవాలయ శోభ గ్రామ సౌభాగ్యమూ దేదీప్యమానంగా వెలుగుతాయి.

తరతరాలుగా సంరక్షించుకుంటూవస్తూన్న భూములువారికే హక్కుకలిగించడం శ్రేయోదాయకమైనదిగా ప్రభుత్వంవారు గుర్తించగలరని మనవి. కొద్దికాలం సాగు చేపిసస్తేతే వారికి కలుగజేయుచున్న occupancy right అర్చకుల సర్వీసు చేస్తూ కోరడం ఆక్షేపణీయమేమీ కాదు కదా !

జీత, భత్యములు యిచ్చేచోట Secondary School ఉపాధ్యాయునికి యిచ్చే వేతనానికి తగ్గకుండా పారితోషికం సమర్పించుట, యధాపూర్వంగా Customs and usage ప్రకారం as usualగా జరిపించుట మంచిది. యధాతథంగా పడితరం, విశేషార్చనలు, భోజ్యములు, విశేష భోగములు ఉత్సవాదులు ఘనంగా జరిపించడం దివ్యతేజో విరాజమానంగా దేవాలయాలు శోభిల్లుతాయనడంలో సంశయ మేమాత్రము వుండదని మనవి

"అర్చకస్య హరి స్సాక్షాత్—వైద్యో నారాయణోహరిః" అను ప్రసిద్ధమైన నుడి అందరకూ తెలిసినదే ! ఇప్పటికే చాలామంది గ్రామస్తులు అర్చకుల ద్వారానే వైద్యసేవలు పొందుచుండడం సర్వులకూ తెలిసినవే.

ఆలాగున వైద్యసేవలు అర్చకులద్వారా ఉపయోగించుకొనడం సముచితంగా వుంటుంది.

"అర్చకస్య తపోయోగాత్, అర్చాయాశ్చ విశేషతాత్। సురూపాः ప్రతిమా విష్ణోः దేవసాన్నిధ్యముచ్యతే"

మరికొన్ని సూచనలు మరోసారి విన్నవిస్తాను.

శ్రీవైఖానస వృద్ధ పండిత పెన్షన్ స్కీము

డి. విభవసాచార్యులు, కార్యదర్శి
శ్రీ వైఖానస దివ్యసిద్ధాన్త వివర్ధినీ సభ

శ్రీ వైఖానసాగమములో నిష్ణాతులైన పండితు లెందఱోగలరు. వారందరికీ నమస్సుమాంజలులు. అందులో వృద్ధులైన పండితులకు గుర్తింపుగాను, వారికి ఆర్థిక సహాయము కలుగచేయుటకు ఒక ప్రణాళికను తయారు చేయ సంకల్పము చేయ బడినది. దీనికి ఆర్థిక వనరులను విరాళములద్వారా దాతలవద్ద వసూలుచేసి ఈ కార్యమును జరిపించుటకు శ్రీవైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభయొక్క కార్య వర్గమువారు ఆలోచించుచున్నారు. శాశ్వతనిధి ఏర్పరచబడును. దీనికి తగిన సూచనలు సలహాలు 15 రోజులలోగా పంపవలసినదిగా ప్రార్థించుచున్నాము.

ప్రస్తుతము ఆలోచించుచున్న విధానమేమనగా—

1) వైఖానస ఆగమ పండితులకు మాత్రమే ఇవ్వబడును.
2) వయస్సు 75 సం॥లు దాటి ఉండవలయును.
(ఆర్థిక వసతినిబట్టి వయోపరిమితి తగ్గించుటకు అవకాశము కలదు)
3) పండితులనగా (ఈ స్కీమువరకు)
ఎ) వైఖానసాగమ గ్రంథ ముద్రణలో రచయితలుగా, పరిష్కర్తలుగా కృషి చేసినవారు.
బి) కర్షణాది ప్రతిష్ఠాంతములు స్వయముగా జరిపినవారు.
సి) ఆగమ విద్యార్థులను తమవద్ద విద్యాభ్యాసము ద్వారా తయారుచేసినవారు
యిందులో ఏ రెండింటి యందైనను యున్నవారు అర్హులు.
సంస్కృతములోను, తెలుగులోను పాండిత్యము గల వారెందరో కలరు. కాని ఆగమములో కృషి చేసినవారిని గురించియే ఈ పథకము ఉద్దేశించబడినది. శ్రీ వైఖానసాగమములో కృషియే సభయొక్క ముఖ్యోద్దేశ్యము.
4) యితరత్రా జీతము, పెన్షన్‌ద్వారా ఆదాయములేనివారుగా ఉండాలి.
5) పండితులకు నెలకు రూ. 250/- పారితోషికముగా పంపుట. (ఆర్థిక పరిస్థితినిబట్టి పెంచవచ్చును.

ఈ స్కీముపై అభిప్రాయములు, సలహాలు పంప ప్రార్థన. పై పద్ధతిలో గల పండితుల వివరములు పంపవలయును.

చిరునామా :
కార్యదర్శి, S V D S V సభ
శ్రీవిభవసాశ్రమము
తిరుమల Pin : 517504

విన్నపము

ఆలయాలు - వైఖానస అర్చకులు

డి. విభీషణాచార్యులు, కార్యదర్శి.

దేవాలయాలలో విభిన్న ఆగమాల ప్రకారం పూజలు జరుపబడుతున్నాయి. విష్ణ్వాలయములలో వైఖానసాగమము, పాంచరాత్రాగమముల ప్రకారం ఎక్కువ దేవాలయాలలో అర్చకత్వము జరుగుచున్నది. వైఖానసులు ఎక్కువగా ఆంధ్ర ప్రదేశ్‌లోను, తమిళనాడులోను, కర్ణాటక రాష్ట్రములోని కొన్ని జిల్లాలలోను, కేరళలో కొన్ని కుటుంబములు వున్నారు. యిప్పుడిప్పుడు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయములుగల ఇతర రాష్ట్రములలోను, మరియూ ఇతర దేశములలోనుయున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో నర్సారు జిల్లాలలో ఎక్కువగాను, తెలంగాణా రాయల సీమ జిల్లాలలో తక్కువగాను యుంటున్నారు. పట్టణములలో గల విష్ణాలయము లలో పెద్దవికాని చిన్నవికాని వైఖానసులు ఎక్కువగా ఆంధ్ర రాష్ట్రములో యున్నారు.

ఎన్ని కుటుంబముల వైఖానసులు ఆంధ్రప్రదేశ్‌లో యున్నారో వివరములు అందుబాటులో లేవు. అందుచే శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త విద్వత్సభ వారు ఒక సర్వేద్వారా ఈ వివరములు సేకరించ సంకల్పించినారు. ఈ వివరములు సేక రించిన తర్వాత ఒక పుస్తక రూపములోగాని, రిపోర్టు రూపములోగాని ప్రచురించ బడును.

ఈ కార్యక్రమములో సహాయ పడవలసిందిగా ఆయా ప్రాంతములో గల వైఖానస సంఘములను ప్రార్థించుచున్నాము. వీటి సేకరణకు కొందరు యువకులు కృషి చేయవలసియున్నది. అందరికీ అవకాశము వుండకపోవచ్చును. శ్రద్ధాసక్తులు గల యువకులు ఈ వివరములు అందించినందులకు పారితోషికమనండి లేదా ప్రయాణ ఖర్చులనుండి ఏదో కొంత వారి కివ్వబడును.

		పారితోషిక వివరం
1.	నర్సారు జిల్లాల వివరములు పంపినందుకు	రు. 100/-
	ఎ) శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలకు-	(జిల్లా ఒక్కింటికి)
	బి) తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు,	రు. 200/-
	ప్రకాశం జిల్లాల వివరములు పంపినవారికి	(జిల్లాకు)
2.	నెల్లూరు, చిత్తూరు, రాయలసీమ, తెలంగాణా	రు. 100/-
	జిల్లాల వివరములు పంపినవారికి	(జిల్లాకు)

యివ్వబడును. జిల్లాకు ఒకరిని మాత్రమే ఎంపిక చేయబడును. ఉత్సాహవంతులు తిరుమలలోని సభకు కార్యదర్శిగారి పేర దరఖాస్తులు పంపవలయును. సభ ద్వారా నిర్ణయింపబడినవారు పారితోషికము పొందగలరు. వివరములు నవంబరు 1996 మాసాంతమునకు సభకు చేరవలసియుండును. వివరములు వ్రాత మూలకముగా, అక్షరములు స్పష్టముగా వుండునట్లు వ్రాసి పంపవలయును.

వ. నెం.	ఊరు పేరు	మండలము పేరు	దేవాలయములోని స్వామి పేరు
1	2	3	4

ఎన్ని అర్చక కుటుంబములు	సుమారుగా ఆ కుటుంబములోని వారి మొత్తము సంఖ్య	రిమార్కులు
5	6	7

ఈ మొదటి సర్వేకు ఈ వివరములు చాలును.

ఒక్కొక్క దేవాలయము పై ఎన్ని కుటుంబములవారు ఆధారపడియున్నారనే వివరము కావలయును. అర్చకత్వముకాక యితరత్రా ఉద్యోగములలో యున్నవారి వివరముల సేకరణ తర్వాత కార్యక్రమములో రాగలదు. ఆయా దేవాలయములలో అర్చకులకు వచ్చు ఆదాయము కూడ సేకరించవలెనని యున్నది. యిప్పుడా పనిని జత పర్చినచో ఆలస్యము కాగలదు. గనుక ఆ పనిని తర్వాత చేపట్టగలము.

యీ సర్వేలో ముఖ్యముగా ఎన్ని దేవాలయములలో వైఖానసార్చకులు వున్నదీ, ఎన్ని కుటుంబములు దీనిపై ఆధారపడినదీ, ఎంతమంది ఈ ఆలయాలపై జీవనాధారముగా యున్నదీ సేకరించబడును.

వైఖానసుల గురించిన పూర్తి సర్వే కార్యక్రమము ఆయా సంఘాలవారు జరిపించినచో త్వరగాను, సమగ్రముగాను యుండగలదని భావిస్తున్నాము. ఈసమగ్ర సర్వే వలన ముందు ముందు ఎంతో ఉపయోగము కలదు. ఈ కార్యక్రమములో సహకరించవలసినదిగా అందరినీ కోరుచున్నాము. ఆయా మండలములలోని వారు ఏ ప్రతిఫలాపేక్షయూ లేక ఈ వివరములు సభ వారికి నేరుగా పంపవచ్చును.

చిరునామా :
కార్యదర్శి
S V D S V సభ
శ్రీవిఖనసాశ్రమము
తిరుమల
Pin : 517504

అర్చకత్వము - సుప్రీం కోర్టు తీర్పు ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ ధర్మ, హిందూమత సంస్థలు, దేవాదాయాల చట్టం 1987 వ సంవత్సరములో చేయబడినది. దానినే చట్టము 30వ నెంబరు 1987 స ॥గా పిలుస్తారు. కీ॥శే॥ శ్రీ చల్లాకోదయ్యగారు తమ కమిటీ రిపోర్టులో యిచ్చిన సలహాలలో కొన్నిటిని ఈ చట్టములో ప్రవేశ పెట్టినారు. అందులో ముఖ్యముగా వంశ పారంపర్య హక్కుల రద్దు, అర్చకుల కిచ్చు కానుకలు, వాటాలు, యితరత్రా ఆదాయములు, భూములు అన్నియూ రద్దు కాబడినవి. అందువలన అర్చకులు విడి విడిగాను, తమ తమ సంఘముల ద్వారాను హైకోర్టులో కేసులువేసి స్టే ఆర్డరు పొంది యున్నారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు నాశ్రయించి ఆంధ్రప్రదేశ్ చట్టములోనిపై అంశములు రాజ్యాంగ విరుద్ధమనియూ, అవి వేలాది అర్చక కుటుంబములకు హాని కలిగించుననియూ, హిందూమత సాంప్రదాయములకు విరుద్ధమనియూ రిట్ పిటిషనులు, కేసులు వేసినారు. సుప్రీంకోర్టు వారు తాత్కాలికముగా చట్టములోని నిబంధనలు అమలు చేయకుండా ఆపినారు. కేసులు విచారణ చేసి 9-3-1996 వ తేదీన తీర్పు యిచ్చియున్నారు. అర్చక సేవాసమితి, తెనాలి వారి కేసుపై మాత్రము తీర్పును ఆనాటికి యివ్వలేదు. 19-3-96 తీర్పు విషయములను అయా అర్చక సంఘముల వారు వారి సంఘ సభ్యులకు తెలిపి యుండవచ్చును. తిరుపతిలోని శ్రీ వైఖనస ట్రస్టువారు అర్చకత్వము-సుప్రీంకోర్టు తీర్పు అను పేరుతో ఏప్రిల్ 1996లో చిన్ని పుస్తకమును ప్రచురించినారు. ఆ పుస్తకములో కొంత భాగము యింగ్లీషు, కొంత తెలుగులోను వుండుట చేతనూ, ప్రశ్నలు-సమాధానముల రూపములో యుండుట చేతనూ అర్చకులలో కొందరికి సుప్రీంకోర్టు తీర్పుయొక్క పూర్తి పాఠమును తెలుసుకోవలెనని యున్నట్లు వ్రాయుచున్నారు.

ఆ తీర్పు సుమారు 150 పేజీలుగా యున్నది. అందులో మొదటి 109 పేజీలు హిందూమతము, హిందూ ధర్మము లను గురించిన వివరములతో యున్నది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ చట్టముపై జరిగిన వాద ప్రతివాదనలు కోర్టు వారి తీర్పు యున్నది. గౌరవనీయులైన శ్రీ కె. రామస్వామిగారు శ్రీ బి. యల్. హన్సారియా గార్లు ఇద్దరు జడ్జీలు ఈ కేసుపై సుప్రీంకోర్టు తీర్పును యిచ్చియున్నారు. ఆ తీర్పుకు అనువాదము చేయుట కొంతకష్టమే. అందుచే ఆ తీర్పులోని సారాంశ

మును తెఱగులో వ్రాసి ధారావాహికముగా ప్రతినెలా ఈ పత్రికలో ప్రచురింప దలచినాము. కోరినదే తడవుగా శ్రీ డి. శ్రీనివాసదీక్షితులు, తిరుమలవారు ఈ కార్య క్రమమును చేపట్టుటకు అంగీకరించినారు. ఈ తీర్పుయొక్క పూర్తి సారాంశమును తెలుసుకొనుట అర్చకులందరికీ అవసరము దేవాలయ వ్యవస్థ అందులో అర్చకుని ప్రాధాన్యము అందరికీ తెలిసినదే. స్వతంత్ర భారతదేశములో రాజ్యాంగము ప్రకా రము అర్చకుని ఉనికి ఏమిటో కూడ తెలుసుకోవలయునుగదా. ఈ విషయమై ప్రఖ్యాత న్యాయవాదుల వాదనలుకూడా తెలుసుకోవచ్చును. అర్చకుల సౌకర్యార్థము సుప్రీంకోర్టు తీర్పు యొక్క సారాంశమును శ్రీ వైఖానస పత్రికలో ధారావాహి కముగా ప్రచురించుచున్నాము.

D. వికసనాచార్యులు
సంపాదకులు

వికసన తాంబూలం

ప్రకాశం జిల్లా, స్వర్ణగ్రామ వాస్తవ్యులు శ్రీమాన్ అళహరి వెంకట రమణ నాధాచార్యులు-సుధారాణిల పుత్రిక చి॥ "మీనాశ్రీ" ది 19-4-1996న ద్వితీయ జన్మదినోత్సవ సందర్భముగా వికసన తాంబూలం రు. 25/-లు సమర్పించినారు. చిరంజీవికి మా శుభాకాంక్షలు.

పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు వాస్తవ్యులు శ్రీమాన్ గోవర్ధనం పార్థ సారధిగారి మనుమరాలు చి॥ సౌ॥ "భానుశరణ్య" ది 6-9-96న జన్మదినోత్సవ సందర్భమున వికసన తాంబూలం రు. 25లు సమర్పించినారు. చిరంజీవికి మా శుభ కాంక్షలు.

విజయవాడ వాస్తవ్యులు శ్రీమాన్ డాక్టర్ వేదాంతం రామకృష్ణమా చార్యులుగారి జన్మదినోత్సవం ది 29 9 96. వీరి 59వ జన్మదినోత్సవ సందర్భముగా వికసన తాంబూలం రు. 25 లు సమర్పించినారు. వీరికి మా శుభాకాంక్షలు.

అర్చకత్వము-సుప్రీంకోర్టు తీర్పు

డి. శ్రీనివాస దీక్షితులు
తిరుమల

సారాంశము : తీర్పు చెప్పిన తేది 19-3-1996

జడ్జీలు : 1. శ్రీ కె. రామస్వామిగారు
2. శ్రీ బి. యల్. హన్సారియాగారు

శ్రీ అర్చకం శ్రీనివాస నారాయణ దీక్షితులు – వాది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు ఇతరులు - ప్రతివాదులు

రిట్ పిటిషను నెం. 638 - 1987 సం॥

ఇందుతోపాటు జతపరుచబడిన ఇతర కేసులు.

రిట్‌పిటీషన్ నెంబర్లు

1063/1087 అఖిల భారతీయ అర్చక అసోసియేషన్
1090/1997
1374/1987 బి. వి. జె. రామారావు, ద్వారకా తిరుమల
173/1990 శ్రీ రాఘవేంద్రస్వామి మఠం, మంత్రాలయం

ట్రాన్స్‌ఫర్ కేసు నంబర్లు

168/88 ఎ. రామస్వామి దీక్షితులు, తదితరులు, తిరుపతి
170/88 బి. శ్రీనివాసన్, తదితరులు, తిరుపతి
171/88 రాష్ట్ర ఆగమ అర్చక పండిట్ కాంగ్రెస్
172/88 జి. సంపత్, హైదరాబాదు
173/88 ఆంధ్రప్రదేశ్ అర్చక కాంగ్రెస్, తెనాలి
174/88 శ్రీ కోదండరామస్వామి దేవాలయం, తిరుపతి
175/88 శ్రీ పద్మావతి అమ్మవారి దేవాలయం, తిరుచానూరు
176/88 ఎ. ధాశవట్టం నరసింహాచార్యులు, కదిరి
2/90 వసపాల రామానుజులు, తదితరులు
37/90 పరశురామ గురుక్కల్, శ్రీ కాళహస్తి
38/90 జి. లక్ష్మీనరసింహాచార్యులు, ద్వారకా తిరుమల
3/93
4/93

పీఠిక :

హిందూమత సంస్థలు, దేవాలయముల చట్టము 1987–

సెక్షనులు 34, 35, 37, 39 మరియు 144 లపై–

మిరాసీదారుల, అర్చకుల, గమేకార్ల, ఇతర పదవీదారుల, సేవకుల ఆనువంశిక హక్కులు రద్దు- ఆనువంశికముగా ఆలయములలో తీసుకొనబడుచున్న కానుకలు, వాటాల ప్రతిఫలము రద్దు-

వారులయొక్క వాదన ఏమంటే దేవాదాయ, ధర్మాదాయ సంస్థలలో సేవలు చేసినందులకు గాను అర్చకులు వగైరా వాళ్ళకు ఆయా సంస్థల స్థాపకులు ఏర్పాటు చేసిన అనువంశిక హక్కులను రద్దు చేయుట, మతసంస్థల పద్ధతులు, అలవాట్లు, ఆచారముల విషయములో జోక్యము కలుగచేసుకొనుటగా భావించవలెను.

తీర్పులో వై సెక్షనులు రాజ్యాంగ బద్ధముగా యున్నవనియూ రాష్ట్ర ప్రభుత్వమువారు సర్వేసులను నియమబద్ధము చేయుటకు ఒక కమిటీని, అర్చకుల, యితర పదవీదారుల కుటుంబ సంక్షేమము చూచుటకు, వీరికి వసతి, విద్య, వైద్య సౌకర్యములు కల్గించు విధానము ఏర్పాటు చేయుటకు ఒక కమిటీని వేయవలయు నని చెప్పబడినది.

ఈ తీర్పునకు పరిశీలించబడిన కోర్టుకేసులు- (యిదివరకటి తీర్పులు)

శేషమ్మాళ్ కేసు Vs. తమిళనాడు ప్రభుత్వం (1972 సం॥)

కమీషనరు, హిందూ రెలిజియస్ ఎండోమెంట్సు Vs. శ్రీ లక్ష్మీంద్ర తీర్థ స్వామి సిరూరు మఠం (1954)

గణపత్ Vs. రిటర్నింగ్ ఆఫీసరు, తదితరులు (1975)

శ్రీ వెంకటరమణ దేవరు Vs. మైసూరు రాష్ట్రము (1958)

దుర్గా కమిటి, అజ్మీరు Vs సయ్యద్ హుస్సేన్ ఆలి (1962)

సర్దార్ సయ్యద్ తాహీర్ సైపుద్దీన్ సాహెబ్ Vs. బాంబే ఎస్టేట్ (1962)

కె. శేషాద్రి అయ్యంగారు Vs. రంగభట్టరు

గాజుల దశరధ రామారావు Vs. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము (1961)

తిరుమల తిరుపతి దేవస్థానం Vs. అర్చకం శేషాచలం దీక్షితులు-1990

జడ్జిగారు : శ్రీ కె. రామస్వామిగారు యిచ్చిన తీర్పు.

పేరా 1 : నెం 638/87 రిట్ పిటిషన్‌లో వున్న విషయములు పరిశీలించినచో యితర కేసులలో వున్న విషయములు పరిశీలించినట్లు అగును.

పేరా 14 : ప్రముఖ న్యాయవాది శ్రీ కె. పరాశరన్‌గారు మిరాశీ హక్కులను, ఆనువంశికముగా అర్చకులకున్న హక్కులను రద్దుపరచుట ప్రభుత్వము వారు మత విషయములలో జోక్యము కల్గించుకొనుట యనియూ,

మతములో అంతర్భాగమైన సాంప్రదాయములు వాడుకలకు భంగము కల్గించుటయనియూ వాదించిరి. చట్టము అర్చకులను పేరుచేసి చూడ కూడదనియూ, దాని ఫలితము హిందూమతము దానిపై విశ్వాసములకు కలుగచేయు నష్టమును గురించి కూడ చూడవలసినియూ చెప్పిరి. ఈ చట్టము మతములో అనవసరమైన జోక్యము కల్గించుకొనుచున్న దనియూ, మతములో అంతర్భాగమైన మత సాంప్రదాయములు, ఆచారములు, పదవులను రద్దు చేయుచూ, లౌకిక రాష్ట్రము అర్చకులు, మిరాసీదార్లు, ఇతర ఉద్యోగముల నియామకముపై హక్కు సంపాదించుచున్నదనియూ వాదించిరి.

రాజ్యాంగములోని 25 మరియు 26 పేరాలు మతపరమైన నమ్మకములకే గాక వాటిని ఆచరించు విధానమునకు, సిద్ధాంతములకు, సూత్రములకు కూడ రక్షణ నిచ్చుచున్నది. ఎక్కడైతే మత సంబంధ కార్యములు ఒక ప్రత్యేక ఆగమ శాస్త్రానుసారము జరుపబడుచున్నవో అక్కడ వాటికి భిన్నముగా ఆచరించరాదు.

అర్చకుడు దేవాలయములో ఒక భాగము. అతని హక్కులు వంశపరంపరగా వచ్చుచున్నవి. వైఖానసాగమము ప్రకారము నిత్య నైమిత్తిక కైంకర్యములు, పూజలు, ఉత్సవములు, ప్రసాదములు ఒక పద్ధతి ప్రకారము శ్రద్ధాభక్తులతో చేయుట అనునది మతముయొక్క సమ్యక్ దృక్పథములోని ఒక భాగము.

పేరా 15 : అర్చకత్వము అనునది మతములోని అంతర్భాగము గనుక చట్టములోని 16, 34, 35, 36, 37, 39 మరియు 144 సెక్షనులు రాజ్యాంగములోని ఆర్టికల్ 25 (1) మరియు 26 (b) కి విరుద్ధముగా అనగా అధికారాతీత మైనవిగా యున్నవి. అవి ప్రజల భద్రతకు గాని, నైతిక విలువలకు సంబంధించినవి కాని, ఆరోగ్య, ఆర్థిక, రాజకీయ లేక ఇతర లౌకిక వ్యవహారములకు సంబంధించిగాని, సాంఘిక సంక్షేమమునకు సంబంధించినవి కాని కాదు. గనుక వాటికి రాజ్యాంగములోని 25 (2) మరియు 26 నిబంధనల రక్షణ లేదు.

పేరా 16 : అర్చకుని పదవికి ఇచ్చు జీతభత్యాలు వగైరా, అతను దినవారీ చేయు కైంకర్యముల కొఱకు ఏర్పఱచబడినవి. అతనికిచ్చు కానుకలలో వాటాలు ఆ పదవిని అనుసరించి ఇచ్చుచున్న లాభసాటి ప్రయోజనము కొఱకు మాత్రమే. అవి లేకుండా చేయుటకు అర్చకులకు గాని యితర ఉద్యోగస్తులకు గాని వారి సేవలకు యిబ్బంది కలుగచేయుటయూ పూజా విధానమును నాశనము చేయుటయూ కాగలదు. అర్చకునికి జీతములను యిస్తామని చెప్పుట అర్చకుడు తన విధులను సరిగా చేయకుండా

చేయుటయే. ఈ ప్రతిబంధాలు అన్యాయము, అనుచితమే గాక రాజ్యాంగములోని ఆర్టికల్ 25 (1) మరియు (14) ను ఉల్లంఘించుచున్నవి. ప్రభుత్వము అర్చకుని ఒక సేవకునిగా చేయుట మతాచారములో అంతర్భాగమైన ఆగమశాస్త్ర విధానములో చెప్పబడిన అర్చక నియమములకు వ్యతిరేకము గనుక అది చట్టముల పరిధిలోనికి తీసుకొనరాదు.

ఒకవేళ చట్టము సాంఘిక క్షేమము, పౌర భద్రత, నీతినియమాలు, ఆరోగ్యములకు అన్నను అది లౌకిక విధానములను క్రమబద్ధము చేయవలయునే గాని మత సంబంధమైన వాటిలో జోక్యము కలుగచేసుకొనుట, మార్పు చేయుట, రద్దు చేయుట వగైరాల ద్వారా ఉన్నవాటిని మార్పు చేయరాదు. గనుక వంశపారంపర్య హక్కును రద్దు చేయు చట్టము రాజ్యాంగములోని ఆర్టికల్స్ 25 (1) మరియు 26 ను ఉల్లంఘించును.

(తరువాయి వచ్చే సంచికలో)

ఉత్తర తెలంగాణా వైఖానస మహామండలి

ఎట్టగట్టుగుట్ట శ్రీ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో శ్రావణపూర్ణిమ నాడు జరిగినది

ఆంధ్రప్రదేశ్ వైఖానస మహామండలికి అనుబంధంగా ఉత్తర తెలంగాణా వైఖానస మండలి స్థాపించబడింది. ఈ మండలిని త్వరలో రిజిష్టరు చేస్తాము. ఈ సంఘ బాధ్యులుగా క్రిందివారు ఎన్నికయ్యారు.

1. అధ్యక్షులు - శ్రీమాన్ డా॥ దీవి రాధాకృష్ణగారు, హనుమకొండ
2. ఉపాధ్యక్షులు - శ్రీమాన్ డి.యస్.వి.యల్. నరసింహాచార్యులు, వంగర
3. ప్రధాన కార్యదర్శి - శ్రీమాన్ మురికిపూడి వెంకటాచార్యులు, అంజని చిట్‌ఫండ్స్, హన్మకొండ
4. సహాయ కార్యదర్శి - శ్రీ మాన్ వేదాన్తం నరసింహాచార్యులు, కేశవాపురం
5. ప్రచార కార్యదర్శి - శ్రీమాన్ సల్లూరి పార్థసారధిగారు రిటైర్డ్, యం.ఆర్.ఓ హుస్నాబాద్
6. కోశాధికారి - శ్రీమాన్ వేదాంత పార్థసారధాచార్యులు, హనుమకొండ

కార్యవర్గ సభ్యులు :

1 శ్రీమాన్ గుడిపూడి సీతారామాచార్యులుగారు, ఎల్.ఐ.సి.ఆఫ్ ఇండియా, హన్మకొండ
2. శ్రీమాన్ డి.వి. జోగాచార్యులు, కోగిలవాయి
3. శ్రీమాన్ డి.వి. శ్రీనివాస్, అశోక్‌నగర్,
4. శ్రీమాన్ వి. బలరాం, లక్ష్మీనగర్, గోదావరిఖని
5. కార్యక్రమంలో చివరగా "వైఖానస యూత్ ఫోరం" 25 మంది సభ్యులకు సత్కారం చేయడమైనది.

అభిప్రాయాలు

ఆగష్టు నెల సంచికలో వేసిన శ్రీ లక్ష్మీ విశిష్టాద్వైత భాష్యము-శ్రీమాన్ పరాశరం వేంకటరమణాచార్యులుగారు వ్రాసిన సమీక్ష సర్వజనోపయోగముగా నున్నది. శ్రీలక్ష్మీ విశిష్టాద్వైత భాష్యమును శ్రీ వైఖానస పత్రికలో ధారావాహికగా ప్రచురిస్తే అందరికీ అందుబాటులో వుంటుంది.

శ్రీమతి T.K చూడామణిగారు వ్రాసిన పుష్పవిలాపం మమ్ములందరిని మైమరపించింది. జన్మ బంధాన్నిపీడి, ఊలు దారాల బంధంతో మోక్షబంధాన్ని కోరుతూ "వాడకయున్న వాడమే" చాలా బాగున్నది. వారికి కృతజ్ఞతలు.

గోవర్ధనం పార్థసారధి-కొవ్వూరు

శ్రీ వైఖానస పత్రిక ఆగష్టు నెల సంచికను సర్వాంగ సుందరంగా రూపుద్దిద్ది సకాలంలో చేరేలా చేసిన సంపాదక వర్గానికి అభినందనలు—ఈ నెలసంచికలో అన్ని వ్యాసాలు, కవితలు ప్రత్యేకంగా వుండి చదువరుల హృదయాలను ఆకట్టుకొంటున్నాయి. "కరుణశ్రీ" గారి పుష్ప విలాపం చాలా ప్రచారమొంది, పూలను కోయ్యాంటే భయము వేసేది. శ్రీమతి చూడామణిగారి పుష్ప ఆలాపం చూచిన తరువాత ఆ భయం పోయింది. నిజమే పత్రం, పుష్పం, ఫలం, తోయం అన్నారు గాబట్టి పూచిన ప్రతిపువ్వు పూజార్హమైనవే. వాటి అర్హత వాటికి కలిగించి వాటితో పాటుగా మనం తరిద్దాం. శ్రీమతి చూడామణిగారికి కృతజ్ఞతలు

N. పార్థసారధి హుస్నాబాద్.

"గురుపూజా శ్రావణీ మహిమా" భాగవత పద్యగాధావళి, పుష్ప ఆలాపం ఈ నెల వైఖానస పత్రికకు హైలెట్ అని చెప్పవచ్చును ప్రతి నెల క్రొత్త క్రొత్త పోకడలతో పత్రికను అభివృద్ధి చేయుచున్న సంపాదకవర్గానికి మా ధన్యవాదాలు.

గోవర్ధన శ్రీనివాసాచార్యులు
పాలగూడెం

బాలల పజిల్ నెం. 1 ఫలితం

ఆగస్టు నెల శ్రీవైఖానస పత్రికలో నూతనముగా ప్రారంభించిన బాలల పజిల్ నెం. I లో చాలామంది వైఖానస బాల బాలికలు పాల్గొన్నందులకు మాకు సంతోషంగా వుంది. మా కార్యాలయానికి చేరిన పజిల్ ఫలితాలను పరిశీలించి, సరియైన సమాధానాలు వ్రాసిన వారి చిరునామాలు డ్రా తీయగా అందులో గెలుపొందిన వాయి చిరంజీవి పి. అనిల్‌కుమారాచార్యులు జగ్గయ్యపేటవారు. వీరికి తగిన బహుమతిని త్వరలో పంపించగలము.

ఆంధ్రప్రదేశ్ అర్చకుల నిరాహారదీక్ష

ది 6-4-96 వతేదీన, దేవాదాయధర్మాదాయ కమీషనరుగారు, "అర్చకులను భూములు స్వాధీనము చేయమని, హుండీలలోను, పూజలలోను, ప్లేటు కలెక్షను లోను, ఇతర వరుమానములను అర్చకులకు ఇవ్వకుండగా నిలుపుదల చేయమని" యిచ్చిన ఉత్తర్వును ఉపసంహరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అర్చక కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో అర్చక సేవాసమితి, ధర్మరక్షణ సమితి, తెలంగాణా అర్చక సమాఖ్య, రాయలసీమ అర్చక కాంగ్రెస్, కోస్తా జిల్లాల అర్చక సంఘం, ఆంధ్ర ప్రదేశ్ వైఖానస యూత్ ఫోరం భాగ్యనగర్ శాఖవారు ఇచ్చిన పిలుపును అందుకొని రాష్ట్రం నలుమూలల నుంచి ముమారు వెయ్యిమంది అర్చక ప్రతినిధులు ది 9-9-96 సోమవారం ఉదయం, హైదరాబాద్, రవకోటిలోని జైన్‌భవన్‌లో సమావేశమై, దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనరు వారి కార్యాలయ ఆవరణలో నిరాహారదీక్ష చేయ సంకల్పించి, ఉరేగింపుగా బయలుదేరి, తిలక్‌రోడ్‌లోని కమీషనర్ వారి కార్యాలయ ఆవరణలో నిరాహారదీక్ష ప్రారంభించి, తమ నిరసనను నినాదముల ద్వారా తెలియపరిచిరి. రాష్ట్ర బిజెపి నాయకులు శ్రీ బండారు దత్తాత్రేయ, శ్రీ వి. రామారావుగార, శ్రీ ఉద్దంబాలి రెడ్డిగారు, కాంగ్రెస్ నాయకులు శ్రీ జనార్దన రెడ్డిగారు, దేవాదాయశాఖ మాజీ కమీషనరు శ్రీ ఆనందరావు మొదలియారుగారు, శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు (కాకతీయ హోటల్స్) మొదలైన ప్రముఖులు అర్చకుల నిరాహారదీక్షలను సమర్థించినారు. అర్చకనాయకులు కమీషనరు వారికి, మెమొరాండం సమర్పించినారు.

సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రిగారి పిలుపుమేరకు అర్చక సంఘాల నాయకులు, ప్రభుత్వ ప్రతినిధులు కలసి సంప్రదింపులు జరిపిన మీదట, "అర్చక ప్రతినిధులతోను, ప్రభుత్వ ప్రతినిధులతోను, ఒక రౌండు టేబుల్ సమావేశమును త్వరలో ఏర్పాటు చేస్తామని, అందులో అర్చకుల సమస్యలు చర్చించి పరిష్కరించవచ్చని" ప్రభుత్వ ప్రతినిధులు యిచ్చిన హామీ మేరకు అర్చకులు తమ నిరాహార దీక్షలు విరమించినారు.

వాడవాడలా శ్రీవిఖనస జయంతులు

శ్లో॥ శ్రవణే శ్రావణే శుక్ల పూర్ణిమా సోమవాసరే
సింహలగ్నేచ సంయుక్తే భజే నైమిశమాగతమ్ ॥

ధాత నామ సంవత్సర శ్రావణశుద్ధ పూర్ణిమకు సరియగు ది 28-8-96 న శ్రీవిఖనసాచార్య జయంతిని వివిధ ప్రదేశాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపి శ్రీస్వామివారి అనుగ్రహ పాత్రులైనారు వైఖానసులు.

వివిధ ప్రదేశాల నుంచి మాకు చేరిన జయంతి వేడుకలను మీ ముందు వుంచుతున్నాము.

1. తిరుమల : శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభవారు శ్రీవిఖనస ఆశ్రమములో ప్రతిష్ఠితులైన శ్రీవిఖనసాచార్యులవారికి ఉదయం స్నపన, తిరుమంజనము జరిపించి, ఆరాధన, శాత్తుమొర, ఆస్థానోత్సవము, తీర్థప్రసాదస్వీకారము-తదియారాధన అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు పండిత గోష్ఠి జరిపించి శ్రీవైఖానస పాఠశాలలోని విద్యార్థులకు ఆగమ గ్రంథములను, ఉత్తమ విద్యార్థులకు పారితోషికములను సమర్పించిరి.

2. మంగళగిరి : శ్రీలక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో వేంచేసియున్న శ్రీవిఖనసాచార్యులుగారికి ఉదయం స్నపన, తిరుమంజనం జరిపించి, ఆస్థాన ఉత్సవము, తదియారాధన, అనంతరం సాయంత్రం గ్రామోత్సవము జరిగించిరి. జయంతి సందర్భముగా మూడురోజులు శ్రీస్వామివారికి ఆస్థాన ఉత్సవము జరిపించబడింది.

3. విజయవాడ-I : శ్రీవైఖానస మహా మండలి విజయవాడ వారిచే బ్రాహ్మణవీధిలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శ్రీలక్ష్మీహయగ్రీవస్వామికి, శ్రీవిఖనసాచార్యుల వారికి, ఉదయం స్నపన తిరుమంజనము, ఆరాధన, వర్ష ర్తన హోమము, తదియారాధన జరిగింది. ఈ సందర్భముగా నూతన పటువులకు ఉచితముగా సామూహిక ఉపాకర్మలు జరిపించబడినవి. శ్రీమాన్ పరాశరం శ్రీనివాసాచార్యులుగారు, శ్రీమాన్ గుడిపూడి గోపాలకృష్ణమాచార్యులుగార్లు శ్రీమాన్ పరాశరం వెంకట రమణాచార్యులుగార్లు ఆచార్యత్వము నిర్వహించిరి.

4. సూర్యారావుపేటలో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామి ఆలయంలో శ్రీవిఖనసాచార్యుల వారికి, స్నపన, తిరుమంజనము, ఆరాధన, తదియారాధనలు శ్రీమాన్ నల్లపాటి శ్రీనివాసాచార్యులుగారిచే జరిపించ బడిపవి

5. పశ్చిమగోదావరిజిల్లా భీమవరం తాలూకా శృంగవృక్షం గ్రామంలో వేంచేసియున్న శ్రీవిఖనసాచార్యులు వారికి త్రయాహ్నిక దీక్షతో జయంతి వేడుకలు జరిగినవి 27, 28 తేదీలలో సాయంత్రం సభలు నిర్వహించి వైఖానస విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు యిచ్చినారు.

శ్రీలక్ష్మీ హయగ్రీవస్వామివారి శిలా విగ్రహ ప్రతిష్ట జరిగినది. ఉభయదాతలు శ్రీమాన్ పెరవలి కృష్ణమాచార్యులుగారి దంపతులు (కోరుకొండ)శ్రీవిఖనసాచార్యస్వామివారికి "మీనా బిస్కట్ కంపెనీ" వారిచేత వెండి కవచము, కిరీటము సమర్పించబడినది. శ్రీవైఖానస అభ్యుదయ పరిషత్ యూత్ ద్వితీయ వార్షికోత్సవం జరుపబడినది.

6. నైమిశారణ్యం : నైమిశారణ్యంలో ప్రతిష్ట చేయబడిన శ్రీ బాలాజీ మందిరంలో వేంచేసియున్న శ్రీవిఖనసాచార్యులు వారికి జయంతి వేడుకలు, పవిత్రోత్సవములు త్రయాహ్నిక దీక్షతో జరుపబడినవి. పండిత పరాశరం పట్టాభిరామాచార్యులు, పరాశరం నారాయణాచార్యులు సోదరుల ఆచార్యత్వములో కనుల పండుగగా జరిగిన పవిత్రోత్సవము మరియు జయంతి రోజున శ్రీరాభిషేకము, తిరుమంజనము, ఆస్థాన ఉత్సవము, తడియారాధనలు, ఢిల్లీనుంచి వచ్చిన ఉభయదాతలు సహకారముతో శ్రీవైఖానస సమాజం వారు నిర్వహించారు.

7. ఎర్రగట్టుగుట్ట : ఉత్తర తెలంగాణా వైఖానస మహామండలి వారు, ఎర్రగట్టుగుట్టమీదగల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీ విఖనసాచార్యులవారికి పూజా కార్యక్రమములు, తీర్థ ప్రసాద వినియోగముల జరిపించి, తరువాత జరిగిన సమావేశములో శ్రీ వైఖానస మహామండలి ఉత్తర తెలంగాణా శాఖ భవిష్యత్ కార్యక్రమములను నిర్ణయిస్తూ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలోని వైఖానసకుటుంబముల విషయసేకరణచేయతల పెట్టిరి.

8. ఏలూరు : వడమర పీఠిలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్టించిన శ్రీ విఖనసాచార్యులవారికి శ్రీమాన్ రత్నాకరం పాండురంగ లక్ష్మణాచార్యులుగారి చేత అభిషేకము, వర్షవర్ధన హోమము, ఆరాధన, తీర్థప్రసాద వినియోగము జరుపబడినవి.

9. ఒంగోలు : ఒంగోలులో వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశవ స్వామి సన్నిధిలో వేంచేసియున్న శ్రీ విఖనసాచార్యస్వామికి పంచామృత స్నపన అలంకారము, ఆస్థానము ఆరాధనలు జరిగినవి. తీర్థప్రసాద స్వీకారము, తదియారాధన జరిగినవి. అనంతరం జరిగిన సర్వసభ్య సమావేశములో ముఖ్య అతిథి డా॥ నారాయణం కేశవమూర్తిగారికి, ఆగమపండితులు శ్రీమాన్ పరాంకుశం శీతారామాచార్యులు (రాపర్ల) గారికి పండిట్, శ్రీమాన్ పరాంకుశం కృష్ణప్రసాదాచార్యులు (కొణిజేడు) వారికి, అలంకార కళాకోవిదులైన శ్రీమాన్ పరాంకుశం చక్రాచార్యులు (తెల్లపాడు)వారికి సన్మానములు జరిగినవి. నూతన పదవులకు సామూహిక ఉపాకర్మలు జరిగించబడినవి.

10. రాజమండ్రి : గోదావరి ఒడ్డున గల శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిలో శ్రీ విఖనసాచార్యుల వారి జయంతి వేడుకలు శ్రీమాన్ ఖండవల్లి అనంతాచార్యులుగారి అధ్వర్యంలో జరిగినవి. శ్రీ స్వామివారికి విశేషపూజలు, అలంకారములు, తీర్థప్రసాద వినియోగము, తదియారాధన జరుపబడినవి.

11. మునిపల్లె : నిడదవోలు ప్రాంతీయ వైఖానస పరిషత్‌వారు, నిడదవోలు మండలం, మునిపల్లె గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ విఖనసాచార్య తిరునక్షత్రమును శ్రీమాన్ గోపర్దనం హరి ప్రసాద్‌గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిపిరి.

12. బాపట్ల : శ్రీ భావనారాయణస్వామి ఆలయములో శిష్యసమేతంగా వేంచేసియున్న శ్రీ విఖనసాచార్యులవారికి త్రయాహ్నిక దీక్షతో తిరునక్షత్ర మహోత్సవములను శ్రీ వైఖానస అర్చక సంఘము - బాపట్లవారి ఆధ్వర్యంలో జరిగినవి. పండిత సన్మానములు జరిగినవి. శ్రీమాన్ నల్లూరు శీతారామాచార్యులుగారు ఆధ్వర్యం వహించిరి.

13. మచిలీపట్నం : శ్రీలక్ష్మీ హయగ్రీవస్వామి ఆలయంవద్ద వున్న శ్రీ విఖనసాచార్యులవారి సన్నిధిలో శ్రీ మద్వైఖానస మహామండలి ఆధ్వర్యంలో, శ్రీ స్వామివారికి అభిషేకములు, ఆస్థాన ఉత్సవము, ఆరాధన, తీర్థప్రసాద వినియోగము, తదియారాధన జరుపబడినవి.

14. ఉయ్యూరు : శ్రీవైఖానస సంఘం ఉయ్యూరువారి ఆధ్వర్యంలో, శ్రీ పంచపట్టాభిరామస్వామివార్ల సన్నిధిలో వేంచేయున్న శ్రీ లక్ష్మీ హయగ్రీవ, విఖనసాచార్యుల వారికి చతుర్దశ కలశస్నపన, అలంకారం, ఆరాధన, తీర్థప్రసాద వినియోగం, గ్రామోత్సవము, తదియారాధన, సర్వసభ్య సమావేశములో వైఖానస ఆగమ విద్యార్థికి పారితోషికం, పండిత సన్మానం జరిగినవి.

15. కాకినాడ : శ్రీ వైఖానస సంక్షేమ సేవాసంఘం కాకినాడవారిచేత, శ్రీసీతా రామస్వామి ఆలయమందు శ్రీ విఖనసాచార్య జయంతి, మరియు శ్రీ సీతారామస్వామివారికి శాంతి కళ్యాణము, తీర్థప్రసాద వినియోగము, తదియారాధన జరిగించబడినవి.

16. తెనాలి : శ్రీ గోవర్ధనస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీ విఖనసమహర్షి వర్ష వర్ధనోత్సవములు ఘనంగా జరిగినవి. శ్రీ స్వామివారికి విశేష పూజలు, గ్రామోత్సవం, తదియారాధన జరిగినవి. అనంతరం జరిగిననసభలో వైకుంఠపురంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో "శ్రీ వైఖానస ఆగమ పాఠశాల" ఏర్పాటు చేయాలని రాష్ట్ర దేవాదాయశాఖ వారిని కోరుతూ తీర్మానించిరి.

17. కొడాలి : కృష్ణాజిల్లా కొడాలి గ్రామములో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయములో, శ్రీ లక్ష్మీహయగ్రీవస్వామి, శ్రీ విఖనసాచార్య స్వామివార్ల జయంతి ఉత్సవములు దివిసీమ వైఖానస మండలి ఆధ్వర్యంలో జరిగినవి. ఉదయం, అలంకార, తిరుమంజనములు, ఆస్థాన ఉత్సవము, తీర్థప్రసాద వినియోగము తదియారాధనలు జరిగినవి

స్వర్ణ వాస్తవ్యులు శ్రీమాన్ దీవి హనుమాచార్యులుగారి ధర్మపత్ని కీ॥శే॥ లక్ష్మీరాఘవతాయారు తృతీయ వర్ధంతి (ది. 18-8-96 శ్రావణ శు॥౪) సందర్భముగా కుమారుడు శ్రీమాన్ వల్లభాచార్యులు (అసిస్టెంట్ మేనేజర్, సిండికేట్ బ్యాంక్) శ్రీ వైఖానస పత్రికకు రు. 58/-లు విరాళమొసగిరి.

"శ్రీ వైఖానస పత్రిక"కు వ్యాసములు పంపువారు ఈ దిగువ అంశములను దృష్టియుంచుకుని రచనా వ్యాసంగమున కుపక్రమించ మనవి

1. వేద విహితమైన కర్మానుష్ఠానముల ప్రాశస్త్యము.
2. కలికాలమునకు నిర్దేశింపబడిన మోక్షసాధనములు.
3. "భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్" అను వాక్యార్థమును ప్రచారము చేయుట.
4. ప్రజలలో సత్ప్రవర్తన, సేవాభావము, ప్రేమ, కరుణ, అహింస, సత్యము, సద్భావనలను, శారీరక ఆరోగ్యములను పెంపొందించుటకు చిన్న చిన్న కథలు, వ్యాసములు.
5. భక్తి, ప్రపత్తులు, దేవతార్చనలను చక్కగా వివరించుటకు పురాణేతిహాసముల నుండియు, ఇతర ఆర్ష గ్రంథముల నుండియు, మహాపురుషుల సందేశముల నుండియు వివరములు పేకరించి బాలురకు, స్త్రీలకు కూడ మనోగతమగు నట్లు చెప్పుట.
   సూచన: సంస్కృత శ్లోకములను యథాతథముగా ఎక్కువ పేజీలకు నింపక వాటి తాత్పర్యమును, సంక్షిప్తముగా ముఖ్య వాక్యములను చేర్చి ప్రచురించుట.
6. శ్రీ వైఖానసాగమములోని విశిష్టత, శ్రీ వైఖానస కల్ప సూత్రములోని విషయములపై ఒక్కొక్క అంశముపై యువకుల నుద్దేశించి అర్థమగు రీతిలో ప్రచురించుట.
7. అర్చనా విధానము ప్రతివారు యింటిలో జరుపుటకు, తక్కువ కాలవ్యవధిలో కూడ పూజచేయుటకు, వారి వారి యిష్టదేవతలను పూజించుటకు అవసరమైన ప్రణాళికలను, పద్ధతిని చక్కగా తెలుపుట.
   సూచన : ఆచార నియమములు ప్రస్తుత కాలపరిస్థితిని బట్టి నిర్ణయించుట.
8. పెద్ద పెద్ద వేదాంత విషయములు, తార్కిక విషయములు సులభరీతిలో వివరించుట.
9. శ్రీ వైఖానసాగమ గ్రంథముల విషయములు.
10. అర్చకులకు సంబంధించి కోర్టుతీర్పుల సారాంశము, ప్రభుత్వమువారిచే జారీ చేయబడిన ఆర్డర్సు యొక్క తాత్పర్యములు మాత్రమే ప్రచురించుట.
11. యితర విషయములు అనగా వికసన తాంబూలాది విషయములు సంపాదక వర్గము వారి నిర్ణయమును బట్టి యుండును.
12. ఏ విషయముపైనను చర్చలు, ప్రతిచర్చలూ, విమర్శలూ ప్రచురింపబడవు.

ఇట్లు

డి. వికసనాచార్యులు

సంపాదకులు

(FOR PRIVATE CIRCULATION ONLY)

ఆంధ్రప్రదేశ్ వైఖానస ఎడ్యుకేషన్ సొసైటి (రిజిష్టర్డు)

రాజమండ్రి

1972లో స్థాపించబడిన ఈ ఎడ్యుకేషన్ సొసైటి నాటి నుంచి నేటివరకు పేద వైఖానస విద్యార్థులకు ఆర్థికంగా నుండి ప్రతి సంవత్సరము విద్యార్థులకు ఉపకార వేతనములను యిచ్చుచున్నది. ఈ సంవత్సరము కూడా వైఖానస పేద విద్యార్థులకు ఉపకార వేతనములు యివ్వనున్నది. కావున ఉపకార వేతనములు పొందదలచినవారు సొంత చిరునామా కల కవరును ఈ క్రింది చిరునామాకు పంపి దరఖాస్తుసారం పొందవచ్చును. దరఖాస్తులు పూర్తిచేసి పంపుటకు చివరితేది 30-10-96.

దరఖాస్తులు లభించు చిరునామా :

A.P. వైఖానస ఎడ్యుకేషన్ సొసైటి
వైద్యసేవా భవనము
గాంధీనగరం - విజయవాడ-520 003

BOOK POST

PRINTED MATTER

To

Sri .....

.....

.....

.....

Edited, Printed & Published by D. Vikhanasacharyulu, Secretary, Sri Vaikhanasa Divya Sidhanta Vivardhini Sabha, Tirumala. Printed at Vani Press, Vijayawada-520 002

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

"భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్"

వ్యవస్థాపకులు : కి॥శే॥ "బాలకవినిధి" దీవి శేషాచార్యులు

శ్రీ వైఖానస దివ్యసిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

సంపాదకులు : దీవి విభుసాచార్యులు

సంపుటి : 1 అక్టోబరు 1996 సంచిక - 8



కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతి స్వామివారు, శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారు ది 4-10-96న శ్రీ విభుసాశ్రమమునకు విచ్చేసిన సన్నివేశము.

సంపాదకులు :
దీవి వికనసాచార్యులు

ఉప సంపాదకులు :
వేదాంతం రామకృష్ణమాచార్యులు
అగ్నిహోత్రం రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :
A.-శ్రీనివాసాచార్యులు
దీవి వెంకట్రామాచార్యులు
A. Y. నరసింహాచార్యులు
P. వెంకట రమణాచార్యులు

చందా వివరము

మహారాజ పోషకులు	రు. 5000/-
రాజపోషకులు	రు. 2500/-
పోషకులు	రు. 1116/-
జీవిత చందా	రు. 500/-
సంవత్సర చందా	రు. 60/-
విడి పత్రిక	రు. 5/-

ఈ పత్రికలోని రచయితల అభిప్రాయములు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గాని, సంపాదకవర్గము గాని, శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధిని సభ వారు గాని వాటికి బాధ్యత వహించజాలరు.

విషయసూచిక

		పుట
1.	సంపాదకీయం	1
2	వేదమన్త్రాః	3
3.	శ్రీ వికనస జయంతి	4
4	జయన్తీ, పర్వన్తీ-విజ్ఞాపనము	6
5	శ్రీవానదీక్షితులు - వైశిష్ట్యము	9
6.	వార్తలు - విశేషాలు	13
7.	విశ్వశ్రేయోభిలాషి అర్చకుడు	14
7	మనం ఉనికిని కోల్పోతున్నామా ?	16
8	వైఖానస మండలులు-సంభూతి	19
9.	దేవాలయములు-వాటి చరిత్ర	20
10.	వైఖానసాగమ పుస్తకములు	21
11.	అర్చక సమస్యలు - సూచనలు	22
12.	వైఖానసాగమశాస్త్ర గ్రంథముద్రణ	26
13.	అర్చకత్వము-సుప్రీంకోర్టు తీర్పు	29
14.	భాగవత పద్య గాథాళి	33

ఉత్తర, ప్రత్యుత్తరములు, వ్యాసములు, చందాలు, వగైరా పంపవలసిన చిరునామాలు :

శ్రీ వైఖానస పత్రిక
S.V.D.S.V. సభ కార్యాలయం
రంగరోడ్డు-తిరుమల
చిత్తూరు జిల్లా
Pin : 517 504

శ్రీ వైఖానస పత్రిక
వైద్య సేవాసదన్,
రాణీ యువరాజ్ ఎదురుగా
గాంధీనగర్, విజయవాడ
Pin : 520 003

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

సంపుటి : 1 అక్టోబరు 1996 సంచిక - 8

సంపాదకీయం

మన జీవితకాలము భూత భవిష్యత్ కాలములకు వారధి వంటిది. ఈ వర్తమాన కాలములో మన సంస్కృతిని, ధర్మములను చక్కగా కాపాడి భావి తరము వారికి యివ్వవలసిన బాధ్యత మనందరిపై గలదు. కాలగర్భములో ఎన్నియో గ్రంథములు పోయినవి. లభ్యమైన గ్రంథములను అచ్చు వేయించి అందరికీ అందు బాటులో నుంచవలయును. ఈ విషయము పదే పదే చెప్పుచున్నామని కొందరు భావించవచ్చును. అత్యంత ముఖ్యమైన విషయము గనుక పునరుక్తి దోషములేదు. ఈ పని పూర్తి యగువరకు ఒకే పత్రికలో రెండు మూడుచోట్ల వివరించుటయు, ప్రతి పత్రికలో ఈ విషయము ప్రస్తావించుటయు జరుగును.

వైఖానసులలో కవులు, పండితులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు ఎందరో గలరు. వైఖానసులలో నేను గమనించినదేమంటే ఏ వృత్తిలో యైననూ, ఏ కార్యక్రమము చేపట్టినను భక్తి శ్రద్ధలతో చేయుటమూ, కార్యదీక్షతతో పని చేయుటయూ వీరిలోని ప్రత్యేకత. అట్టి శక్తి సామర్థ్యములను సంఘ సేవకుపయోగించవలసియున్నది. వైఖానస దివ్య సిద్ధాన్తములను ఆచరించుట, ప్రచారము చేయుట అందరూ చేయవచ్చును. ఇది ఒక్క అర్చక వృత్తిలో నున్న వారిది మాత్రమేయని భావించరాదు. ఈ సిద్ధాన్తములో భగవదర్చన ఒక భాగము మాత్రమే. అది ప్రధానమైనది. కలి కాలము లో ప్రజలందరు తరించుటకు, సుఖ శాంతులతో నుండుటకు కావలసిన విధానము ఈ సిద్ధాన్తములలో కలదు. ఈ అమూల్య రత్నములను వెలికి తీసి సానబెట్టగలవారు తెలుగు, సంస్కృత భాష లో వుండయున్నవారు మాత్రమే.

విద్యావంతులైనవారు ఏ కొద్దిమందో తప్ప మిగతావారు ఈ ఆగమ శాస్త్రములోని అంశములపై కృషి చేయుటలేదు. ఆగమమంటే అర్చకత్వము మాత్రమే కాదు కదా! మన ఆగమ శాస్త్రములలోను, కల్ప సూత్రములలోనూ ఎన్నో అమూల్యమైన విషయములు గలవు. ఇతర ఆగమములలో కల యిట్టి విషయములను ఆయా మతాధిపతులు, పండితులు ఎంతో ప్రచారమునకు తెచ్చినారు, తెస్తున్నారు కూడా.

ఆ విధముగనే వైఖానసాగమములలోను, కల్ప సూత్రములలోను గల విషయములపై కవులు, పండితులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు తదితరులు కూడ కృషి చేసి వాటిని బాలురకు యువకులకు, స్త్రీలకు, యితరుల కందరికీ తెలియునట్లు వ్యాసములు, గేయములు, రచనల ద్వారా తెలియపరచవలసినదిగా ప్రార్థించుచున్నాము. శ్రీ వైఖానస పత్రిక అట్టి రచనల ప్రచురణకు ప్రాధాన్యత నిచ్చును.

గడచిన కాలము తిరిగిరాదు. గడవనున్న కాలము వృథా కారాదు. ఈ విషయమై తగు శ్రద్ధ వహించవలయునని అందరికీ మనవి చేయుచున్నాను.

నామస్మరణం

భగవంతుని భక్తులు గోవిందా! గోవిందా! అని భక్తితో పిలవటం సర్వ సహజముగా అందరూ వింటూనే వుంటాము. అయితే గోవిందా అంటే అర్థం మాత్రం అందరికి తెలియకపోవచ్చు. అందువలన గోవిందుడన్న పదానికి అర్థం తెలుసుకుందాం. గాం=స్వర్గమును. విదంతి=ఇచ్చును. గోవిందా అంటే స్వర్గం వస్తుంది. ఆలాగునే గోవులను పాలించేవాడు, పోషించేవాడు గోవిందుడు. అనగా మానవునిలోని అజ్ఞానమనే పశుత్వమును పోగొట్టి మానవత్వమనే జ్ఞానమును ప్రసాదించువాడు గోవిందుడు. కావున భక్తులు సర్వకాల సర్వావస్థలయందు గోవింద నామస్మరణ చేయవలెను. కలియుగంలో భగవన్నామమును భక్తితో స్మరించుట మానవుని కనీన ధర్మము. ఆ నామ స్మరణలో గోవింద - వాసుదేవ, మాధవ, కేశవ, నారాయణాది నామములు ప్రసిద్ధి చెందినవి. నారాయణ నామ స్మరణతో పాపాత్ముడైన అజామీళుడు స్వర్గమును పొందిన కథ మనకందరకు తెలిసినదే! ఆ విధముగానే రామనామము కృష్ణనామముకూడా ముక్తిని కలిగించును.

వేద మన్త్రః

ఆత్రేయ శ్రీనివాసః
రెడ్డిపాలెం (కృష్ణా)

మన్త్రః :

తామగ్ని వర్ణాం తపసా జ్వలన్తీం వైరోచనీం కర్మఫలేషు జుష్టామ్
దుర్గాం దేవీగ్ం శరణ మహం ప్రపద్యే సుతర సి తరసే నమః

దుర్గాదేవిని శరణువేడుట పై మంత్ర విశేషము.

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి విజయ దశమి వరకు పవిత్ర భారతావని లోని వాడవాడలా శ్రీ దుర్గాదేవిని మనసార ఆరాధించుట సంప్రదాయముగ నున్నది. ఆ దేవి ఎవరు ? ఆమె ఎట్టిది ? ఆ తల్లి మనకు చేయు మేలెట్టిది ? అను ప్రశ్నలుదయించుట లోక సహజము.

శ్రీ లక్ష్మీ అష్టోత్తర శత నామావళిలో "నవదుర్గాం" అని ప్రస్తుతించబడిన దేవి యీమెయే. ఆమె లోకమాతయైన శ్రీదేవియే. ఆమె శ్రీమన్నారాయణుని నిత్యానపాయిని. ఆమె రూపగుణ విశేషములను స్తోత్ర పూర్వకముగ స్తుతించుటయే పై మంత్రమున కల విశేషము.

భావము : దేదీప్యమానముగ వెలుగొందు అగ్నివర్ణముతో సమానమైన కాంతితో వెలుగొందుచు, నాలోని అంతశ్శత్రువులైన కామక్రోధాది అరిషడ్వర్గమును నాశమొందింపగల నా తల్లిని, స్వప్రకాశ స్వభావుడగు శ్రీమన్నారాయణునిచే చూడబడుచు మిక్కిలి కాంతివంతమై ప్రకాశించు ఆ జగన్మాతను జప, తప, యజ్ఞాది కర్మఫలములైన స్వర్గము, పశుసమృద్ధి, సంతానాభివృద్ధి మొదలగు శ్రేయములను ఆకాంక్షించు వారి లాంగు బంగారమై వరలునట్టి దేవిని ! నన్ను యీ సంసార సాగరమునుండి తరింపజేసి మోక్షమును నాకు ప్రసాదింపుమని వేడుచు శరణు కోరుచున్నాను.

పెదకూరపాడు వా॥లు వేదాంతం శేషాచార్యుల వారి పరమ పదోత్సవ సందర్భంగా కుమారులు శ్రీ ధన్వంతరి విజయకుమార్, కృష్ణకిశోర్‌లు విఖనస తాంబూలముగా రు. 60/- యిచ్చినారు. సర్వేశ్వరుడు స్వర్గీయులైనవారి ఆత్మకు శాంతి చేకూర్చుగాత !

శ్రీ విఖనస జయంతి

డి. విఖనసాచార్యులు

ప్రతిచోటా ప్రతి వారు శ్రీ విఖనస జయంతి కార్యక్రమములు జరిపించ వలయుననియూ, వైఖానసులందరూ ఆ కార్యక్రమములలో పాల్గొనవలయు ననియూ సభయొక్క ఆకాంక్ష. శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుపులవారు ఈ విషయములో ప్రత్యేక ప్రచారము చేయ సంకల్పించినారు. ప్రతి సంవత్సరము శ్రీవిఖనస జయంతి జరుపుచున్న సంస్థలకు పారితోషికముగా రూ. 58/– పంపుచున్నారు. ఈ సంవత్సరము దేవాలయములలో జరుగు వాటికి గ్రామములలోని వాటికి రూ. 80/- పంపినారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక ప్రాంతములకు ఈ సంవత్సరము 10 చోట్లకుగాను ఈ పారితోషికములు పంపబడినవి. మాకు వచ్చిన జాబులలో సరియైన చిరునామాలు లేక కొన్ని, ఆలస్యముగా వచ్చినవి కొన్ని యుండుటచే వాటికి పైకము పంపుట ఆలస్యమయి నది. యిప్పటికిన్నీ ఒకటి, రెండు జాబులకు అడ్రసు సరిగాలేక పంపలేని వున్నవి. మనియార్డరు ద్వారా పంపుచున్నాము గనుక సంస్థ లేక దేవాలయము పేరు వున్నంత మాత్రాన చాలదు. ఎవరి పేరిట పంపవలయునో వ్రాస్తూ, పూర్తి అడ్రసు పంపవలసి యుంటుంది. రాబోవు సంవత్సరములో 20 రోజులు ముందు గానే వివరములు పంపవలయును. కొందరు మేము ప్రతి సంవత్సరము చేస్తుం టాము గనుక మా జాబుతో పని ఏమి అని అడగవచ్చును. కొన్ని ఆలా జరుగుట లేదు గనుక ప్రతివారు తెలుపవలయును.

రాబోవు సంవత్సరమునుండి శ్రావణ పూర్ణిమ ఒక పర్వదినముగా భావించి అందరూ శ్రీ విఖనస జయంతి లేక వర్ష వర్ధనోత్సవము లేక తిరు నక్షత్రము లేక అవతరణోత్సవము లేక ఆయా ప్రాంత వాడుకనుబట్టి జరుపు కొనవలయునని ప్రార్థిస్తున్నాము. కొన్నిచోట్ల పదిమంది కలువవచ్చును. కొన్నిచోట్ల కుదర పోవచ్చును. ఏ మారుమూలలో యున్ననూ ఆ రోజు శ్రీ ఆచార్యుల వారి స్మరించి, పూజించవచ్చును. బీదలకు అన్న వస్త్రాదుల దానము చేయవచ్చును. ఉచిత వైద్య సౌకర్యములు ఆ రోజు కల్పించవచ్చును. ఏ కార్యక్రమము చేసినను ఆ రోజు శ్రీవిఖనస జయంతి సందర్భముగానే చేయుచున్నట్లు అందరికీ తెలి

వలయును. ఇంట్లో అభ్యంగన స్నానమాచరించి, దేవ దేవుని పూజించి (విగ్రహమైనను పటమైననూ సరే) నూతన వస్త్రములు ధరించుటచే బాలురకు, పిల్లలకు ఆ రోజు చిరస్మరణీయముగా మననులో నిలచిపోగలదు.

తిరుపతి, తెనాలి, పొన్నూరు, రేపల్లె, బావట్ల, అవనిగడ్డ, శృంగవృక్షము, సోంపేటలలో పండిత సన్మానములు, విద్యార్థులకు బహుమతి ప్రదానము కూడ జరిపినట్లు జాబులు వచ్చినవి. చాలా సంతోషముగాయున్నది. యూత్ ఫోరంవారు సామూహిక ఉపా కర్మలు జరిపించినారు. అందరిలో యిదివరకటి కంటె యిప్పుడు ఎక్కువ ఉత్సాహము కన్పించుచున్నది. దానిని ప్రోత్సాహపరచుట మన కర్తవ్యము. శ్రీ వికనస జయంతి దేశ దేశములలో, వాడ వాడలలో, ప్రతి యింటిలో ఒక పర్వదినముగా జరుపుకొనుటకు అందరమూ కృషి చేద్దాము. దీనిపై సభవారు అన్ని విధముల సహకరించగలరు అని మనవి చేయుచున్నాను.

వికనస తాంబూలము

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు కీ॥ శే॥ ప్రాణాచార్య దీవి రంగాచార్యులు గుంటూరు వారి మనుమరాలు శ్రీమాన్ దీవి విద్యానాథ్ B.Sc.,B Ed.గారి కుమార్తె

వధువు : చి॥ ల॥ సౌ॥ వెంకటు శేష రమాలక్ష్మి B. Sc.,

వరుడు : చి॥ బృందావనం మురళీకృష్ణ M. A. B. Ed.

(మధుర కవి కీ॥ శే॥ శ్రీమాన్ బృందావనం రంగాచార్యులుగారి కుమారుడు వరుడు)

వివాహము ది 4-9-96న గుంటూరులో జరిగిన శుభ సందర్భముగా

శ్రీవికనస తాంబూలముగా రు. 58/-లు సమర్పించిరి.

వీర్లకు వైఖానస పత్రిక శుభాకాంక్షలు తెలుపుచున్నది.

జయన్తీ, వర్ధన్తీ, విజ్ఞానము

ఆత్రేయ శ్రీనివాస :
మకాం. రెడ్డిపాలెం, కృష్ణా.

గత శ్రావణికి ముందు తిరుమలలోని శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ వారిచే "శ్రీ విఖనసాచార్య వర్ధన్తీ ఆహ్వానము" అని ప్రచురింపబడినందున, శ్రీ వైఖానస పండిత మన్యులు, వారిని "వర్ధన్తీ" శబ్దము చనిపోయినవారికి జరుపు వార్షిక సంస్మరణలుగా భావించి ఆ పదము ప్రయోగించినందులకు సభవారిని పత్రికా ముఖమున క్షమాపణ చెప్పవలసినదిగా కోరియున్నారు. ఆ సందర్భముగా యీ విజ్ఞాన విషయములు వ్రాయవలసి వచ్చినది. భావి కాలమునందు, భావితరములలో కూడ మరెవ్వరికి యిట్టి తలంపు రాకుండుటకుగాను వ్రాయబడుచున్నది గాని వాదోపవాదములకు కాదని మనవి చేయుచున్నాను.

"జయన్తీ" శబ్దార్థములు

శబ్దార్థ చంద్రిక 549 పుట
మరియు
సూర్య రాయాంధ్ర నిఘంటువు
} శ్రీకృష్ణ జన్మదినము అవతార పురుషుల జన్మదినము

శబ్దార్థ కౌస్తుభం— (జి+శతృ+జీప్) స్త్రీ, నృసింహస్వామి జయంతి మొదలగునవి.

భాద్రపద కృష్ణ అష్టమి అర్ధరాత్రికి రోహిణీ నక్షత్ర యుక్తమైన ఒక యోగము అని యున్నది. ఇంకను ఇంద్రుని కూతురు, వసుపు, పార్వతీదేవి, సింధురాజు కూతురు, చెక్కెము, దుర్గాదేవి, తక్కెడ చెట్టు, యాత్రాయోగ విశేషము అను అర్థములు కూడ కలవు. కాని అవి అప్రస్తుతములు.

"వర్ధన్త్యుత్సవము" అర్థములు

శబ్దార్థ చంద్రిక 1125 పుట (సంస్కృత విశేషణము) = పుట్టిన దినము పండుగ అని యున్నది.

శబ్దార్థ కౌస్తుభం గ్రంథంలో వర్ధన్తీ (స్త్రీలింగము) (వర్ధన+జీప్) విశిష్ట రూపము-సంపన్న జంఘటము.

ఈ శబ్దము వృద్ధి, వర్ధ, అను ధాతువునుండి నిష్పన్నమైనది.

(వృధ్+ల్యు)=ఉత్కృష్ట పురుషుడు, వృద్ధి చేయువాడు.

(నపుంసకలింగం) (వృధ్+ల్యుట్)=బుద్ధి, గొప్పది, ఉత్తేజపరచునది.

(పుంలింగం) (వృధ్+ణిచ్+ల్యు) సమృద్ధి దాతా, శివుడు, పెరిగేవాడు, అభివృద్ధి చేయువాడు, పెరుగుట, పూర్తిగా యిచ్చువాడు, దాతలకు దాతయైనవాడైనైన (ఉన్నతముగ) వుండువాడు. వృద్ధిలోనికి పోవువాడు.

సంస్కృతాంధ్ర నిఘంటువు (ప్రాచీన పబ్లికేషన్స్ వారిది) (త్రి). "వృద్ధి బొందు నైజము గలవాడు" అను అర్థములు గలవు. ఇంకను అనేక నిఘంటువు లందు జన్మదినమనియే గలదు. విస్తరమగును గాన వ్రాయలేదు. వర్ధన్తి అను పదము వృద్ధిని తెలుపు ధాతువు నుండి పుట్టినది. కాన జన్మదినమనగా ఒక సంవత్సరము వయస్సు వృద్ధిని తెలుపు పదముగా గ్రహింపనగును. కావున "వర్ధన్తీ" పద ప్రయోగముతో క్షమాపణ చెప్పనవసరం లేదు.

అసలు విషయం వివరించెదను. శ్రీ విఖనసాచార్యులువారు దేవలోకము నందు శ్రీ విష్ణుని హృదయము (మానసము)ను జననము చేయగా జన్మించిరి. ఆ రోజు ఏదియో యిప్పటికి మనకు లభ్యమైన గ్రంథ సంపదలో నెచ్చటను తెలియ రాదు. ఇక శ్రావణి యన్నది మొదటి సృష్టియందు కృత యుగారంభమునందు శుక్ల సం॥రం శ్రావణశుద్ధ పూర్ణిమా సోమవారం రోజున సింహలగ్నమందు (శ్రావణ మాసంలో సింహలగ్నం పగలు 6 గం॥లకు ఉదయ లగ్నం అగును) కర్మభూమి యైన మన భారతావని యందు గల నైమిశారణ్యమునం గల (నైమిశారణ్యం 168 మైళ్ళ వైశాల్యం గలది) నిమిశ క్షేత్రమునందు గల గోమతీనదీ తీరమునకు అవతరణ మొనర్చిరి. ఆ సమయము నేటికి (క్రీ.శ. 1996 నాటికి) 197 కోట్ల, 29 లక్షల, 40 వేల, 095 సం॥ల కాలమై యున్నది. (ఇంకను వివరములు పూర్తిగా సత్యప్రచార గ్రంథముల వారిచే ప్రచురింపబడిన "శ్రీ వైఖానస కల్పసూత్ర వైశిష్ట్యము" అను గ్రంథమునందు చూడనగును). శ్రీ ఆచార్యులవారు భూలోకము నకు అవతరణ మొనర్చిరే గాని భూలోకములో జన్మింపలేదు. వారు దేవలోకము ననే శిష్యుల సృజించి వారితో కూడ అవతరించిన దినమే శ్రావణి. కనుక మన మందరము గురుపూజా దినముగా శ్రావణశుద్ధ పూర్ణిమ రోజుననే శ్రీ విఖనసా

చార్యులవారి "అవతరణోత్సవము" అని వ్యవహరించుట ఆ పదమునే ప్రయోగించిన బాగుండునని నా మనవి.

అవతరణ శబ్దార్థము :

సూర్యరాయాంధ్ర నిఘంటువు. శబ్దార్థ చంద్రిక Etc. } తీరాటుల నుండి జలాదులయందు దిగుట, అవతారము, దివ్య జన్మ విశేషము, క్రిందికి దిగుట, రేవు, అవతారిక, వస్త్రాంచలము, చెఱగు మొదలగునవి.

వీనిలో అవతారము, దివ్యజన్మ విశేషము ఈ రెంటిని మనము గ్రహించ నగును. మిగిలినవి అప్రస్తుతములు. వైకుంఠము నుండి క్రిందికి దిగినరోజు. పై విషయముల పరిశీలించిన వైఖానసపర్యాలందరు యీకముందు "శ్రీ విఖనసాచార్యులవారి అవతరణోత్సవము" అని వాడుకలోనికి తెచ్చుకొనుట యుక్తమని నా విన్నపము. పాండిత్యము కలిగినంత వినయ మేర్పడవయునుగాని పెద్దల క్షమాపణ చెప్పమని ఒత్తిడి (Demand) చేయుట అతి సాహసమగునేమోనని భావించుచున్నాను. సాహసించి యిట్లు వ్రాసినందులకు క్షంతవ్యుడను.

"పునః పావరతిర్మాఽస్తు నద్బుద్ధిస్తు సదాఽస్తువః॥

బుధజన విధేయుఃఅత్రేయ శ్రీనివాసః

శ్రీ విఖనస తాంబూలము

గుంటూరు వాస్తవ్యులు, 'జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత' శ్రీమాన్ పరాశరం వేంకట నరసింహాచార్యులు, జయలక్ష్మీలు తమ జ్యేష్ఠపుత్రుడు చి॥ రాజ గోపాల్, గుడివాడ వాస్తవ్యుఁ శ్రీమాన్ జి జి. కృష్ణమాచార్యులు, ఇందిరాదేవుల తృతీయ పుత్రిక చి॥ కారదల వివాహము ది 4-9-96న, గుడివాడ టి.టి.డి. కళ్యాణ మండపమున జరిగిన సమయమున శ్రీవిఖనసాచార్య తాంబూలముగా రూ॥ 25/-లు సమర్పించిరి. శ్రీ వైఖానస పత్రిక నూతన వధూవరులకు శ్రీహరి కృపా కటాక్ష పూర్ణ శుభాశీస్సుల నందజేయుటకు శ్రీ విఖనసాచార్య స్వామివారిని అభ్యర్థించుచున్నది.

శ్రీనివాసదీక్షితులు-వైశిష్ట్యము

డాక్టర్ వేదాంతం శ్రీవిష్ణుభట్టాచార్యులు M.A.Ph D.

వైఖానస కులోద్భూతం ।
వేంకటే శార్చనాపరం॥
వేదాంత దేశికం వందే।
శ్రీనివాసార్య దీక్షితమ్॥

మహర్షులచే ఉపదేశింపబడింది వేదవాఙ్మయం. భగవద్గీత-బ్రహ్మసూత్రములు - ఉపనిషత్తులు అను ఈ మూడు ప్రస్థానత్రయంగా వేదవాఙ్మయంలో రూపొందింపబడినది. ధర్మ-అర్థ-కామ మోక్షములనెడి చతుర్విధ పురుషార్థములలో మోక్షసాధనకు జప-హోమ-అర్చన-ధ్యానములు విధింపబడినవి. వీటి ప్రవేశమునకై ప్రస్థానత్రయంలో విశిష్టంగా ఏర్పడినవే బ్రహ్మసూత్రాలు. ఇవి వ్యాసమహర్షిచే ప్రణీతములు. వీటికి ద్వైత (మధ్వాచార్య) అద్వైత (శంకరాచార్య) విశిష్టాద్వైతముల (రామానుచార్య) భాష్యములు మూడు ప్రధానంగా వైదికమతములకు దీపికలు వంటివి. ఇందేదీ క్షేత్రస్థానమునకు ప్రాధాన్యత నివ్వలేదు. శ్రీమహావిష్ణువునకు లక్ష్మీ నిత్యానపాయిని. వీరిద్దరు ప్రకృతి పురుషులకు ప్రతీకలు. ప్రకృతి క్షేత్రం. పురుషుడు బీజం. లక్ష్మీ సహిత నారాయణుడే ప్రపత్తవ్యుడు అని నిర్ధారించి బ్రహ్మసూత్రములకు లక్ష్మీ విశిష్టాద్వైతమని భాష్యమును రచించిన వాడు శ్రీ శ్రీనివాస దీక్షితులు. ఈ భాష్యమునకే "లక్ష్మీవిశిష్టాద్వైతం"గా గుర్తింపు లభించింది. ఆ శ్రీనివాస దీక్షితుల చరిత్రము అతని విశిష్టత, సంక్షిప్తంగా వివరించుటయే ఈ పత్ర ముఖ్యోద్దేశ్యము.

శ్రీనివాస దీక్షితులు కాలము :

వైఖానస కల్పసూత్ర భాష్యకర్త నృసింహవాజపేయి. ఇతని శిష్యులు భట్ట భాస్కరాచార్యులు. వీరి శిష్యులు సుందరరాజ భట్టాచార్యులు, వీరి శిష్యులు కృష్ణసూరి, వీరి శిష్యులు అనంతాచార్య, ఈ అనంతాచార్య శిష్యులు యజ్వాచార్యులు. వీరి శిష్యులు గోవిందాచార్యులు, వీరి శిష్యులు మరియు పుత్రులే శ్రీ శ్రీనివాస దీక్షితులు. ఈయనకే శ్రీనివాసమఖి అను నామాంతరము కలదు.

నిరవద్యశీలస్యగోవిందాచార్య స్యానురూపయా యక్ష్మీద్యాఖ్యయా
భార్యయా భగవదేకవరలి ఖివవ్ కాలం...."

అను ప్రమాణముచే గోవిందాచార్య రుక్మిణి అను కౌశికగోత్ర వైఖానస బ్రాహ్మణ దంపతులకు భగవదనుగ్రహముచే కల్గిన సంతానమే ఈ శ్రీనివాస దీక్షితులు.

ఈ దంపతులు

నిత్యం వేంకటనాథ పాదకమలద్వంద్వం సమారాధయన్,
శ్రీవైఖానస చోదితేన విధినా హృష్టోఽభవత్సన్తతమ్॥

తిరుమల దివ్యక్షేత్రమున ఆవిర్భవించిన శ్రీ శ్రీనివాసుని పాదపద్మములను సేవించుచూ కాలయాపన చేయుసమయమున

"త్రింశదుత్తర చతుస్సహస్రేషు వ్యతీతేషు కలివర్షేషు
సర్వజిద్వత్సరే తుంగస్థేనవితరి తథా చంద్రేచ వైశాఖే
ప్రాజాపత్యే నక్షత్రే శ్లాఘనీయలగ్నే సాధ్వీసాప్రాసవిష్ట
ప్రభూత గుణం కమపి పుత్రం భువనమిత్రమ్"

(శ్రీనివాసదీక్షితేంద్ర చరిత్రం)

అను ప్రమాణ వాక్యముచేత అసాధ్వి ఒక శుభముహూర్తమున క్రీ॥శ॥ 9-10 శతాబ్దముల మధ్యకాలమున ఒక పుత్రుని కనినది ఆ దంపతులు ఆ శిశువునకు శ్రీనివాస దీక్షితులని నామకరణము చేసి సర్వశాస్త్ర పారంగతునిగా చేసిరి. ఆ దీక్షితులు నప్తపాకయజ్ఞ హవిర్యజ్ఞాదులను ఆచరించి యజ్ఞదీక్షితో వేదాంత దేశికుడని అపరనామమును పొందెను. "సర్వతంత్ర స్వతంత్ర" అనునది అతని పాండిత్య ప్రకర్షకు నామాంతరము.

అసాధారణే తస్యాపేక్ష్య ధోరణీ సహి మహిత మనీషః
సర్వతంత్ర స్వతంత్ర ఇతి"

ఈ శ్రీనివాస దీక్షిత వేదాంత దేశికుడు పిన్న వయసులో తండ్రి ఆజ్ఞను సారము వేంకటాద్రి రమణుని అర్చించుటకు వెళ్ళి గాఢభక్తితో అర్చనాదులు జరిపి నైవేద్య సమయమున స్వామి రానందున విలవిలలాడి స్వామిపాదములపై తల మ్రోదుకొనుచుండ ఆ సన్నివేశమునకు భక్తవత్సలుడు పరవశుడై సాక్షాత్కరించి భక్తుని అన్నమును తిని శ్రీనివాస దీక్షితునకు పెట్టి అంతర్ధాన మయ్యెను. ఆనాటి నుండి నేటివరకు శ్రీ శ్రీనివాసునికి వైఖానస ఆగమ సంప్రదాయముగనే అర్చనా నైవేద్యాదులు అక్లేశ జరుగుచున్నవి.

శ్రీనివాస దీక్షితులు వైఖానస ఆగమమునకు మూలముగ నున్న కల్ప సూత్రమునకు భాష్యమును రచించెను. అదే నేడు శ్రీనివాస దీక్షితీయమన

పేరుతో బహుళ ప్రచారములో నున్నది. పదిహేతువులతో ఆ కల్ప సూత్రమునకే ఒక విశిష్టతను నిరూపించుచూ "దశవిధ హేతునిరూపణం" అను గ్రంథమును రచించినాడు. శ్రీమద్వాల్మీకి రామాయణమునకు ఒక వ్యాఖ్య రచించినట్లు తెలియు చున్నది. శ్రౌతవిషయక ప్రాయశ్చిత్తగ్రంథమొకటి రచింపబడినట్లు ప్రమాణ వాక్యము. అట్లే తిథి నిర్ణయ కారికను కూడా రచించినట్లు అవగతమగుచున్నది. ఆపై వేదాంత సూత్రములకు ఒక భాష్యమును రచించెను. అదే ఇతని పాండిత్య ప్రకర్షకు గీటురాయి.

లక్ష్మీ విశిష్టాద్వైతము :

"వివక్ష్చిదేషవిదధే వేదాన్త సూత్రభాష్యం. యల్లక్ష్మీ విశిష్టాద్వైతంనామ భాష్యమస్తీతి చరాత్ విద్వత్కర్ణ మవతీర్ణ మపినోపలేఖీ తద్ధి సాంప్రతం అస్మాభి కృచ్ఛ్రేణ ఉపలబ్ధం ముద్రితంచ. యత్తలు నాతి విస్తురం నాతి సంక్షిప్తంచ, తచ్చ భాష్యం" అని శ్రీవిశిష్టాద్వైత భాష్యమును గూర్చి చెప్పబడినది ఇందు లక్ష్మీ విశిష్టుడైన నారాయణుడు ధ్యాన జప హోమ అర్చనలతో ఉపాసనార్హుడు.

విశిష్టంచ విశిష్టంచ విశిష్టే, విశిష్టయోః అద్వైతం విశిష్టాద్వైతం. లక్ష్మీ విశిష్టంచ అద్వైతంచ లక్ష్మీ విశిష్టాద్వైతం అని దీని వ్యుత్పత్తి.

ఈ గ్రంథారంభమున

నిరుపమగుణసింధుర్నిత్యలక్ష్మీ సమేతో।
నిఖిల నిగమవేద్యో నిస్తులో వేంకటేశః॥
నిజచరణ సపర్చాసక్త భక్తాభరక్షో।
నివసతు హృదయ మే స్వాంఘ్రిభక్తిం వితన్వన్॥

అని శ్రీవేంకటేశ ప్రార్థనతో చతు రధ్యాయాత్మకముగ శారీరక వివృతి చేయబడినది.

లక్ష్మ్యాసహా హృషీకేశః
శ్రియా సార్ధం జగత్పతిః

అని లక్ష్మీ సహిత నారాయణుడే ప్రపత్త్యుపాయార్హుడు అని ఇందు నిర్ధారించినాడు. "నారాయణ పరాయణో నిర్ద్వంద్వో మునిః" అనుసూత్ర వాక్యమును "విష్ణుస్సర్వేషా మధిపతిః" అను మొదలుగాగల పారమాత్మిక కోపనిషత్ మంత్రములను ప్రధానంగా గ్రహించి వాటి సమన్వయముచే లక్ష్మీసహిత విష్ణువే ఆరాధ్యుడని నిర్ణయించినాడు.

పరమ వైష్ణవోపనిషత్తుగా ప్రసిద్ధి చెందిన పారమాత్మికోపనిషత్తుకు చక్కని భాష్యము కూడా ఇతనిచే వెలుగు చూడబడినది. ఈ ఉపనిషత్తునందుగల 105

మంత్రముల చివరి భాగమున ఉండు "స్వాహా" శబ్దము సమశ్శబ్దమునకు పర్యాయ వాచకముగా ఈ భాష్యమందు నిర్ణయింపబడినది. దీనితో ప్రపత్తి ప్రతిపాదింపబడి నట్లైనది. అది "యోవాభూతే ర్భూతిరానీత్' (11-1) అను మంత్రమునందు గల శబ్దాగతి విధికి దారి చూపినట్లయినది.

శ్రీనివాసదీక్షిత గ్రంథమాల

ఉత్తమ బ్రహ్మవిద్య అను నిర్ణాయక గ్రంథమునకు కూడా కర్త ఇతడే. (ఉత్తమ బ్రహ్మవిద్యాసారము అను గ్రంథమునకు కర్త సుందరరాజ భట్టాచార్య)

గర్భవైష్ణవత్వము వైఖానసులకు నిర్ణయింపబడినదని వికసన సూత్రకర్త చరణ ద్వారా సాయుజ్యసిద్ధి అని, "యేన భాతే వైఖానసాః"అను శ్రుతిప్రతిపాదిత రీత్యా వైఖానసులు పాపరహితులని మొదలైన అంశములు విశిష్టంగా వివరింపబడే మరొక గ్రంథం "వైఖానస మహిమ మంజరి". ఇందు సన్యాసులకు భగవదారాధ మందు ఆరాధనాధికారము కలదని కూడా నిర్ణయింపబడింది. ఇది వీరి రచనలలో ఒక విశిష్ట గ్రంథము.

సుప్రభాతశతకము, తప్తచక్రాంకణ ప్రమాణవృత్తిక, ప్రపన్నజనపారి జాతము, విష్ణుపురాణవ్యాఖ్య, న్యాయభాస్కరము, విశిష్టాద్వైత న్యాయచంద్ర లోకము, మహాభాష్యదర్శన వ్యాఖ్య, సాంఖ్యదర్శకప్రద్యోత విచారఖండనము, వాదనిరాకరణము, తత్వ త్రయార్థమంజూష, తత్వత్రయ సంగ్రహకారికావళి, అలం కార రత్నాకరము, ఆమ్నాయ నిత్యత్వ నిరూపణము, సిద్ధాంత శిరోమణి, గో ప్రచార నిర్ణయము, భారత చంద్రిక, రసార్ణవసుధాకరము, శిల్పాగమసంగ్రహము, వైశేషికానుపత్తి, శాకుంతల నాటక వ్యాఖ్య ఇత్యాదిగ్రంథములను రచించి సర్వ తంత్ర స్వతంత్రుడై ప్రసిద్ధిగాంచెనట. ఈ గ్రంథములలో కొన్ని లభ్యము కొన్ని అలభ్యములు. లభ్యములైన గ్రంథస్థ విషయములను సరళీకరించి వైఖాన వైఖానసేతర లోకానికి అందించాల్సిన బాధ్యత వైఖానసాగమ పండితుల ప్రథ కర్తవ్యం.

శ్రీశ్రీనివాస దీక్షితులు ఈ అశాశ్వతమైన మానవ దేహరూపమున చే పోయినప్పటికీ శాశ్వతమైన యశఃశరీరమునందు మాత్రం మనలో ఒక్కడిగా ఉం మన మనో విజ్ఞాన వికాసమునకు కారణ భూతుడగుచున్నాడనుటలో ఎటువం సందేహము లేదు.

జయంతితే సుకృతినో ।
రససిద్ధాః కవీశ్వరాః॥
నాస్తి తేషాం యశఃకాయే ।
జరామరణజం భయమ్ ॥

శ్రీ వైఖానస దివ్యసిద్ధాన్త వివర్ధినీసభ

సెప్టెంబరు 1996 వార్తలు, విశేషాలు

* తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవముల సందర్భముగా శ్రీఖనసాశ్రమములో 15-9-96 నుండి 23-9-96 వరకు (9 రోజులు) ప్రతి దినము రెండు పూటలా సమారాధన జరుపబడినది. శ్రీ G. సీతారామన్, మద్రాసు (చార్టర్డు అక్కౌంటెంటు) వారు ఈ సమారాధనకయ్యే ఖర్చులు సుమారు యాభై వేల రూపాయలు ఖర్చు పెట్టిరి. వేద పారాయణదారులకు, వేద ఆగమ విద్యార్థులకు వైఖానసులకు వారి కుటుంబముల వారికి ఈ ఉత్సవ దినములలో సమారాధన జరుపబడినది.

* 1931 సం॥లో ఈగావారిపాలెంలో ఆచ్చుకాబడి ఇప్పుడు లభ్యముకాకున్న యజ్ఞాధికారము, ప్రకీర్ణాధికారము తెలుగు లిపిలో తిరిగి అచ్చు వేయించుటకు తిరుమల తిరుపతి దేవస్థానం వారు అంగీకరించినారు. దేవస్థానం తరపున అచ్చు వేయించుటకు ఈ సభవారి ద్వారా ఆ పని చేయుటకు ఒక లక్షపదివేల రూపాయలు కాంట్రాక్టు చేసినారు. విజయవాడలోని వాణీప్రెస్ ద్వారా త్వరలో ఈ ముద్రణా కార్యక్రమము జరిపించబడును.

* సెప్టెంబరు 1996 సంచికలో శ్రీవైఖానస పత్రికలో వేసిన వృద్ధ పండితుల పెన్షన్ స్కీమువై శ్రీఖనస ట్రస్టు, తిరుమలవారు నలుగురు లేక ఐదుగురు పండితులకు నెలకు రూ. 250/లు చొప్పున వారి ట్రస్టుద్వారా పెన్షను ఇచ్చుటకు అంగీకారము తెలిపినారు

* ఆగస్టు 1996 సంచికలో వ్రాసిన సంపాదకీయముపై ఈ దిగువవారు పాత గ్రంథముల జిరాక్స్ కాపీలు ఇచ్చుటకు అంగీకరించి జాబు వ్రాసినారు.

1) శ్రీ వేదాంతం వెంకటసీతారామ హనుమంతాచార్యులుగారు, విజయవాడ.
2) శ్రీ పరాంకుశం వెంకట కృష్ణమాచార్యులుగారు, పెనుగంచిప్రోలు.
3) శ్రీ రొంపిచర్ల శ్రీనివాసాచార్యులుగారు, పాతరెడ్డిపాలెం.

వారికి కృతజ్ఞతలు. ఆ గ్రంథములు త్వరలో సేకరించబడును. తాళపత్ర గ్రంథములైనచో తిరిగి వ్రాయించబడును.

డి. ఖనసాచార్యులు
కార్యదర్శి.

విశ్వ క్షేమోభిలాషి అర్చకుడు

జి.యస్.రంగాప్రసాద్, కోరుకొండ

నిష్కళంక భక్తి సేవాతత్పరుడు వేణుగోపాలస్వామి ఆలయార్చకుడు. ప్రతీరోజు ఉదయం నిత్యార్చన తర్వాత ఆ గ్రామ జమీందారు మోహనరావు గారిచ్చే నేయి తీసుకువచ్చి ఆ నేతిని మహానివేదనలో కలిపి ఆరగింపు పెట్టడం చాలా కాలంగా వచ్చే ఆనవాయితీ. అలవాటు ప్రకారం ఆరోజు అర్చకస్వామి జమిందారు గారింటికి వెళ్ళాడు. ఆయన వెళ్ళే సమయానికి జమిందారు గారి భార్య ధాన్యపుగాదె అలికించడంలో నిమగ్నమై, పనివాళ్ళపై కస్సుబుస్సులాడుతూ మహా కోపంగా వుంది. ఆమె అరకాసు వుంగరం పోవడం ఆకోపానికి అసలు కారణం. ఆ కోపమంతా అప్పుడే వెళ్ళిన అర్చకస్వామి పైకి మళ్ళింది.

"ఏమయ్యా ఒక్కరోజు కూడా 'నేయి' నాగా రావడానికి వీలు లేదా? ఉదయం గుడికివచ్చి అరకాసు ఉంగరం పొగొట్టుకున్నాను. మేమెంత నష్టపోయినా మీ స్వామికి నేతి భోజనం తప్పదన్నమాట" అంటూ కోపంతో చిందులేసింది. వెంటనే అర్చకస్వామి,

"అపచారం తల్లీ గోపాలస్వామి నేయి అడగలేదు. మనం సంతోషంతో యిస్తున్నాము గాబట్టి తీసుకుంటున్నాడు. ఒక నేయి అన్నమాటేమిటి 'పత్రంపుష్పం ఫలం తోయం' ఏదయినా ఆ స్వామికి సమానమే నమ్మా" అన్నాడు వినయంగా. అర్చకస్వామి తిరిగి సమాధానం చెప్పడంవల్ల జమిందారుగారి భార్యకు అహం దెబ్బతిన్నట్లు అనిపించింది. ఆమె కోపం మరింత పెరిగింది. ఏదయినా సమానమయితే ఇది తీసుకువెళ్ళు అంటూ చిన్న కర్రతో అక్కడ వున్న 'ధాన్యపుగాదె అలికిన గుడ్డ'ను అర్చకస్వామి పైకి విసిరింది. ఆ సంఘటనకు కొంచం ఆశ్చర్యపడిన అర్చకస్వామి చేతిమీద పడిన 'గుడ్డ'తోనే తిరుగుముఖం పట్టాడు.

మేడమీద నుంచి ఈ తతంగమంతా చూసిన జమిందారు మోహనరావుగారు గబాగబా క్రిందికి వచ్చి "వుంగరం పోయిన కోపాన్ని అర్చకుడి మీద చూపడం భావ్యంకాదు. ప్రతినిత్యం మన కుటుంబ క్షేమ స్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాలకోసమే నిత్యార్చన చేస్తున్నాడు. అర్చన తర్వాత లోకాస్సమస్తా స్సుఖినోభవంతు' అంటూ విశ్వక్షేయస్సే తన ధ్యేయంగా బ్రతుకుతున్నాడు. అటు వంటి అర్చకస్వామిపై క్రోధం, గోపాలస్వామిపై క్రోధం, మనకుటుంబానికి శుభ

కరం గాదు ఒక్కసారి మనసు విప్పి ఆలోచించు నేను చెప్పింది న్యాయమని తోస్తే సాయంత్రం గుడికి వెళ్ళి ఈ విషయం చెప్పు", అంటూ సున్నితంగా మందలించారు.

జమిందారు గారి భార్య సాయంత్రం గుడికి వెళ్ళింది. ఆలయముఖ ద్వారం దాటగనే అందంగా అలంకరింపబడిన 'వేణుగోపాలస్వామి' నూతన శోభతో వెలుగొందుతూ కన్పిస్తున్నాడు గర్భగుడి ద్వారం చుట్టూ వెలిగించిన దీపాలు నూతన కాంతులు వెదజల్లుతున్నాయి. పుష్పాలకోసం మందార చెట్టుదగ్గరకు వెళ్ళిన ఆమె ఒక్కసారి ఆశ్చర్యంలో మునిగింది. దీపాలకాంతిలో మిణుకు మిణుకు మంటూ మెరుస్తున్న తన ఎర్ర బొడి వుంగరం చెట్టుమొదట్లో వుంది. ఆశ్చర్యం నుంచి తేరుకోకుండానే వుంగరంవేలికి తగిలించుకొని ఆలయంలోకి ప్రవేశించింది. అర్చక స్వామి కంఠం గంభీరంగా వినిపిస్తోంది.

"మోహనరావు నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య సకుటుంబస్య క్షేమస్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం.....ఆమె ఇంకా వింటోంది. కళ్ళు చెమ్మగిల్లాయి. తీర్థప్రసాదాలతో అర్చకస్వామి వచ్చాడు.

"వచ్చావా తల్లీ! గోపాలస్వామి వారికీ నూతన శోభ నీ వల్లనే వచ్చింది. ఉదయం నువ్వు యిచ్చిన గుడ్డను నడికి వెళ్ళి పుతికి, ఆరవేసి, వత్తులు చేసి ఈ దీపాలు వెలిగించాను. చూశావా తల్లీ ! స్వామి ఈ రోజు ఎంత దివ్యకాంతులతో వెలుగొందుతున్నాడో" చెప్పసాగాడు అర్చకస్వామి ఆమె ఏమీ చూసే స్థితిలో గాని, వినే స్థితిలోగాని లేదు. పశ్చాత్తప్త అశ్రుధారలతో అర్చకస్వామి పాదాలు అభిషేకిస్తోంది అప్పుడే ఆలయ ప్రాంగణంలోకి అడుగుపెట్టిన జమిందారు మోహనరావుగారు ఆ దృశ్యం చూచి ఆనంద భాష్పసయనాలతో రెండు చేతులూ జోడించి వేణుగోపాలస్వామికి హృదయ పూర్వక నమస్సుమాంజలులర్పించారు.

విఖనస తాంబూలము

కృష్ణాజిల్లా, ఉయ్యూరు వాస్తవ్యులు శ్రీమాన్ వేదాంతం శ్రీమన్నారాయణాచార్యులుగారి కుమారుడు చి॥ పురందర్‌నకు శ్రావణోపాకర్మ జరిగించిన సందర్భముగా విఖనస తాంబూలం రు.25/లు సమర్పించిరి. వారిని, వారి చిరంజీవిని శ్రీ స్వామివారు సర్వదా రక్షించుగాక.

శ్రీ వల్లభరాయస్వామినే నమః

మనం ఉనికిని కోల్పోతున్నామా ?

ఎ. వి. రఘునాథాచార్యులు (M.A.) B. Ed., స్వర్ణ.

"బ్రాహ్మణోస్య ముఖమాసీత్, బాహూరాజన్యః కృతః,
ఉరూతదస్య యద్వైశ్యః! పద్భ్యాగ్ం శూద్రో అజాయత."

వేదకాలము నుండియే బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అని నాలుగు వర్ణములు కలవని పురుష సూక్తము ద్వారా తెలియనగును. వీరు ఎట్లు జన్మించిరో కూడా విపులముగా విశదీకరింపబడినది. అట్లే వారు చేయవలసిన విధులను విష్ణు సహస్ర నామములో ఈ క్రింది విధముగా తెలియ చేయబడినది.

"వేదాంత గోబ్రాహ్మణస్యాత్ క్షత్రియో విజయాభవేత్,
వైశ్యోధన సమృద్ధస్యా చ్ఛూద్ర స్సుఖ మవాప్నుయాత్."

బ్రాహ్మణ కులములో వారు చేయు విధులను చెప్పకయే తెలుసుకొనుటకు వీలుగా "ఆచార్యులు, శర్మ, శాస్త్రి" అను పదములు వారి నామధేయముల చివర కలుపబడుట గమనార్హము. అట్లే వైశ్యుల నామధేయములకు చివరను 'శ్రేష్ఠి లేక శెట్టి' అను పదమును మనము గమనించవచ్చును.

"ఆచార్యులు" అను పదము ఆనాడు బ్రాహ్మణులలో విష్ణు దేవతార్చనకు నియోగింపబడిన వారికి ఉపయోగింపబడిన పదమని నా భావన. [ఎందుకనగా బ్రాహ్మణులలో మరొకవృత్తి చేయు వారల పేర్లలో ఈ పదము లేకుండుట గమనార్హము] అందువలననే విష్ణు దేవాలయములలో అర్చకులుగా పని చేయు వారల నామధేయముల చివర ప్రస్తుతము వరకు ఈ పద ప్రయోగము కలదు.

నేడు ఈ పదము "Professor" అను ఆంగ్ల పదమునకు తెలుగు అర్థముగా నిఘంటువులలో కన్పించుచున్నది. అట్లే ఈ అర్హత కలిగిన వ్యక్తుల నామధేయముల మొదట ఈ పద ప్రయోగమును మనము గమనింపవచ్చును. ఉదాహరణగా 'ఆచార్య ఎన్. జి. రంగా'ను తీసికొనవచ్చును. ఇది గౌరవ వాచకముగాను కొందరి పేర్లముందు ఉపయోగింపబడుచున్నది. ఉదాహరణకు 'ఆచార్య వినోబాభావే'.

గ్రామీణ ప్రాంతాలలో మన వారల ఇండ్లను కనిపెట్టవలెనన్న 'ఆచార్యుల గారి ఇల్లు ఎక్కడ ?' అని ఏ గ్రామీణుని ప్రశ్నించిన చూపగలడు. దీనినిబట్టి మనవారు పల్లెటూర్లలో "ఆచార్యులవారు"గానే పరిచితులని మనము గమనించ వచ్చు. అట్లే ఈనాడు ఎక్కువ ప్రభుత్వ సంస్థలలో పనిచేయు మనవారు వారి లోటి ఉద్యోగులకు ఈ పేరుతోనే సుపరిచితులు. ఈ పేరుతో గుర్తింపు పొందిన వారు వారి పనిచేయు ఆఫీసులలో ఎక్కువ గౌరవమును కలిగి యుండుటను [ఎక్కువ ప్రదేశములలో] మనము గమనింపవచ్చును.

ప్రస్తుత పరిస్థితి :

ప్రస్తుత పరిస్థితి దీనికి భిన్నముగా నుంటుననుటలో సందేహము లేదు. ఎందు కనగా నేటి పెద్దలు వారి పిల్లల పేర్ల చివర 'ఆచార్యులు' అను పదమును కలుపుటకు ఇష్టపడుటలేదు. వారి పిల్లలు వైఖానసులుగానేకాక కనీసం బ్రాహ్మ ణులుగా నైనను సమాజంచేత గుర్తింపు పొందుటకు ఇచ్చగించుటలేదు. దీనికి కారణము ప్రభుత్వ ఉద్యోగావకాశములు సులభముగా పొందుటకు వీలు కలుగు ననునది ఎక్కువమంది భావనగా తోచుచున్నది.

ఈ ఆలోచన ఎంత మాత్రము సమర్థనీయముగా కన్పించుటలేదు. ఎందు కనగా 'మన పుల మేమిటనునది, తండ్రి పేరు వేమిటనునది విద్యార్థి "ఉత్తీర్ణతా పత్రము" (Pass certificate) నందు పొందుపరచబడి యుండును. ఉద్యోగ మిచ్చు సమయమునందు ఈ పత్రములు తప్పని సరిగా పరిశీలించబడును. ఇట్టి పరిస్థితులలో ఈ పదమును పేరునుండి తొలగించుట వలన కలుగు అదనపు ప్రయోజనము లెట్టివో తెలియటలేదు. అదియేగాక ఈ పదము లేనందువలన మనలను మరొక కులముగా భావించి సులభముగా ఉద్యోగమును ఇవ్వగలరని మనము అనుకోలేము కదా.

కాగా అన్యకులజులు తమ కులములను గొప్పగా తమ పేర్లలో ప్రదర్శించుకొనుచున్నారు. ఏలనగా కమ్మవాడు 'చౌదరి' అనియు, యాదవులు 'యాదవ్' అనియు, తెంగ, కాపు, బలిజ కులస్థులు 'నాయుడు' అనియు, రెడ్డి కులస్థులు 'రెడ్డి' అనియు పదములు నుపయోగించుచుండుట గమనార్హము.

పెద్దలకు మనవి :

'ఆచార్యులు' అను పద ప్రయోగమును తొలగించుట వలన కలుగు అదనపు ప్రయోజనము కాని, ఉపయోగించుట వలన కలుగు నష్టములు కాని ఏమియూలేవు.

నామధేయములో ఈ పదమును కలిగి యుండుటవలననే అస్మత్కులజులచే హేళన కాబడుతున్నాము అని భావించిన నేటి యువతలో ఎక్కువ మంది ఈ పదము ద్వారానే సమాజములో గౌరవమును పొందుచున్నారు. అయితే దీనికి వారి సత్ప్రవర్తన, పనిపట్ల అంకిత భావము, విద్యార్హతలు, ఎదుటి వారిని గౌరవించి సంభాషించుటను ప్రధాన కారణములుగా తీసుకొనవలసి యున్నది.

కావున పిల్లలను సత్ప్రవర్తకులుగాను, విద్యలో రాణించు విధముగను చేయవలసిన బాధ్యత పెద్దలకు కలదు. అంతేగాకుండా మనము వైఖానసులమను భావన వాఁలో కలుగునట్లుగా చేసి మన ధర్మములైన "సంధ్యావందనము, దేవాలయ విధి నిర్వహణ"పట్ల ఆసక్తి కలుగునట్లుగా చేయవలసి యున్నది.

ముఖ్యముగా 'దేవాలయ నిత్యార్చనా విధి' పట్ల పిల్లలలో "ఇది ప్రభుత్వ ఉద్యోగములతో పోల్చిన తక్కువ ఉద్యోగము" అను భావన కలుగకుండునట్లుగా చేయవలసియున్నది. దేవాలయములోని "విష్ణుసేవ"ను ఎన్ని తీర్పులు వెలువడినను మన చేజారిపోకుండా చూడవలసియున్నది. ఎందుకనగా అర్హుడైనవాడు ఏ కులజుడైనప్పటికి అర్చకునిగా చేయుటకు వెనుకాడబోమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మాటలను మనము సదా గుర్తుంచుకొనవలసి యున్నది.

విద్యా వినయ సంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని
ఘనిచైవ శ్వపాకేచ పండితాస్సమదర్శినః॥

(శ్రీమద్భగవద్గీత)

విఖనస తాంబూలము

గుడివాడ వాస్తవ్యులు శ్రీమాన్ నల్లపాటి గోపాలాచార్యులవారి ధర్మపత్ని కీ॥ శే॥ రాజ్యలక్ష్మిగారి సంవత్సర వియోకము సందర్భముగా (ది. 5-10-96) కుమారులు శ్రీమాన్ నల్లపాటి మారుతి ఆచార్యులు, శ్రీనివాస దాశరధి విఖనస తాంబూలముగా రు. 58/– సమర్పించిరి.

వైఖానస మండలులు, సంఘాలు

డి. విభనసాధార్యులు,
తిరుపతి.

ఆంధ్రప్రదేశ్‌లో వున్నన్ని వైఖానస సంఘాలు మరే రాష్ట్రములోనూ లేవు. కొన్ని అర్చక సంక్షేమమును గురించి కృషి చేస్తున్నాయి. కొన్ని విద్యార్థులకొఱకు, కొన్ని సేవా కార్యక్రమములు, కొన్ని శ్రీ విఖనస జయంతి జరుపుటకు, కొన్ని ఆ యా ప్రాంతీయ అభివృద్ధి కొఱకు యిలా ఎన్నో వున్నాయి. అన్నింటి వివరములు సేకరించుటకు లోగడ సభవారు ప్రయత్నించి తెలిసినంతవఱకు జాబులు వ్రాసి వివరములు కోరినారు. ముగ్గురు తప్ప మిగతా వారెవరూ సమాధానము వ్రాయలేదు. సభవారి ఆశయమేమంటే శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్తములను గురించిన విషయములు ఆ యా ప్రాంతీయ చిన్న చిన్న సంఘాల ద్వారా ప్రచారము చేయవలయునని. యిప్పుడు శ్రీ వైఖానస పత్రిక ద్వారా ఆ కార్యక్రమము చేయవచ్చును. అయిననూ ఆ యా సంఘాల అడ్రసులు సభా కార్యాలయమునకు అవసరముగా తోచుచున్నది. కొన్ని సమాచారములు, కార్యక్రమములు స్వయముగా ఆ యా సంఘాల ద్వారా సంఘటితపరచుట, ప్రచారము చేయుట చేయవలయునని సంకల్పము శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభయొక్క ఆశయములు అందరికీ సహాయపడునవి. సిద్ధాన్త పరమైన విషయములు అందరికీ అవసరమై యున్నవి. షడ్దర్శనములు అనగా వైశేషిక, న్యాయ, సాంఖ్య, యోగ, పూర్వ మీమాంస, ఉత్తర మీమాంసలకు మరియు బ్రహ్మ సూత్రములు, ద్వైత, అద్వైత, విశిష్టాద్వైతములకు వైఖానస సిద్ధాన్తములకు గల తారతమ్యములు, సారూప్యములు వైఖానసులందరికీ తెలియవలసి యున్నది ఈ సిద్ధాన్త విషయములపై జరుపుచున్న కృషిలో అందఱూ భాగస్వాములే. విడివిడిగా ప్రతి ఒక్క వైఖానసునకు ఈ సంఘాల ద్వారా దగ్గఱ కావాలని మా ఆశయము. అందుచే ప్రతి చిన్న వైఖానస సంఘమువారు వారి పూర్తి చిరునామా, ప్రెసిడెంటు, కార్యదర్శుల చిరునామాలతో వివరములు సభా కార్యదర్శికి పంపవలసిందిగా కోరుచున్నాము. వారికి అభిలాష, అవకాశమున్నచో ఆ యా సంఘము తరపున సభలో సభ్యులుగా చేరవచ్చును. యిది తప్పనిసరిగా వుండవలయునని కాదు, వారి అవకాశానుసారము సభ్యత్వములో చేరవచ్చును.

దేవాలయములు- వాటి చరిత్ర

D. వీఖనసాచార్యులు,
తిరుపతి.

భగవంతుని అవతారము లెన్నియో కలవు. ఆయా సందర్భములను బట్టియూ, ఆ యా భక్తుల కోరికల ననుసరించియూ ఆర్తత్రాణ పరాయణుడైన ఆ దేవ దేవుడు ఎన్నో రూపములలో పూజింపబడుచున్నారు. ఆ యా దేవాలయములలో యున్న మూర్తి స్వరూపమును అర్చకులు, భక్తులు తెలుసుకొన్నప్పుడు ఆ మూర్తి ధ్యానము కూడ చక్కగా చేయగలరు. వైఖానసార్చకులు పూజ చేయుచున్న దేవాలయములలోని మూర్తి స్వరూపము, దాని ఇతిహాసము, చరిత్ర అర్చకులు బాగా తెలుసుకుని ఇతరులకు కూడ చెప్పవలసిన ఆవశ్యకము కలదు. ఉదాహరణకు సర్వశ్రీ వేణుగోపాలస్వామి, చెన్నకేశవ స్వామి, రాజగోపాలస్వామి, భావనారాయణ స్వామి, గోవర్ధనస్వామి లక్ష్మీనారాయణ స్వామి, సత్యన్నారాయణ స్వామి, జనార్దన స్వామి, సీతారామస్వామి, వీరాంజనేయ, ప్రసన్నాంజనేయ, వెంకటేశ్వర, లక్ష్మీనృసింహ, యోగ నృసింహ, రంగనాయక స్వామి వగైరా అనేక నామధేయములతో దేవాలయములు గలవు. ఆ యా మూర్తి ధ్యానము, ఆ మూర్తి యొక్క అవతార విశేషము తెలియనివారు ఎందతో యున్నారు. అంతేగాక ఆ దేవాలయ చరిత్ర, ఏయే భక్తులు, మహర్షులు ఆ దేవుని అర్చించినది, ప్రతిష్ఠించినది, పూజించినది తెలుసుకోవలయుననే కుతూహలము అందరికీ వుంటుంది.

గనుక ఆ మూర్తియొక్క ఫొటోగాని, చిత్రలేఖనము గాని జతపరచి ఆ మూర్తి ధ్యానము, అవతార విశేషము, చరిత్ర వగైరా వివరములు చక్కగా వ్రాసి శ్రీ వైఖానస పత్రికకు పంపవలసిందిగా కోరుచున్నాము. ఆ మూర్తిలో గల విశేషములూ, ఆయుధములు, లక్షణములూ, భంగిమలు, ముద్రలు కూడ చక్కగా విపులీకరించవచ్చును. దేవాలయ చరిత్ర స్పష్టముగా తెలియకపోయిననూ మిగతా విషయములు వ్రాయవచ్చును. ఆయా మూర్తికి సంబంధించిన ధ్యాన శ్లోకము వ్యాసమునకు మొదటగా వ్రాసిన బాగుండును. కొంతమంది ఆ యా మూర్తులకు సంబంధించిన అష్టోత్తర శత స్తోత్రములు విడిగా ఉన్నవా అని అడుగుచున్నారు. వాటి వివరము తెలుపవచ్చును. పూర్తిగా 108 నామములు వ్యాసములో వ్రాయనవసరము లేదు. కావలసినవారికి రచయిత విడిగా పంపవచ్చును. దేవాలయ చరిత్రకు సంబంధము లేకుండా ఆ యా మూర్తులను గురించి ఎవరైనను వ్రాయవచ్చును. అందరి సహకారమును అభ్యర్థించుచున్నాము.

వైఖానసాగమ పుస్తకములు

ఇతర రాష్ట్రములలో లేనంత ఉత్సాహముతో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యముగా సర్కారు జిల్లాలలో వైఖానసాగమము పై చిన్ని చిన్ని పుస్తకాలు అచ్చు వేయబడినవి. ముఖ్యముగా నిత్యార్చన, సంధ్యావందనము, ఆబ్దిక మంత్రముల పుస్తకములు చాలామంది వేసినారు. కాని వాటి వివరములు ఆ జిల్లాలవారికి తప్ప ఇతరులకు తెలియవు. వాటికి తగిన ప్రచారము జరుగలేదు. చాలమంది వద్ద పుస్తకములు నిలిచిపోయినవి. ఉదాహరణకు విజయవాడ, నల్లూరు వారివద్ద చాల గ్రంథములున్నవి. వాటిని గురించి అందరికీ తెలియునట్లు శ్రీవైఖానస పత్రికలో వేయవలయునని సంకల్పము. గ్రంధరచయితలు గాని ప్రచురణ కర్తలుగాని ఈ దిగువ వివరములు సభాకార్యదర్శి, తిరుమలకు తెలుపవలయును. వాటిని తిరుమలలో గల ఆశ్రమములో అమ్మకమునకు పుంచబడును. పంపవలసిన వివరములు.

1. పుస్తకము పేరు దాని ఖరీదు.
2. లభ్యమగు చోటు యొక్క పూర్తి చిరునామా.

లోగడ ప్రచురించి యిప్పుడు లభ్యము కాని పుస్తకములు యుండవచ్చును. వారు కూడ వివరములు పంపవచ్చును. తిరుమలలోని శ్రీ వికసన ఆశ్రమములో ఆగమ గ్రంథము కొఅకు ఒక గ్రంథాలయము ప్రత్యేకించి కలదు. ఎవరైననూ గ్రంథములు అక్కడనే చదువుకొనవచ్చును. ఎవరికైననూ కాపీ కావలయునన్నచో వారి ఖర్చులతో జిరాక్స్ తీసి యివ్వబడును. అందుచే గ్రంథాలయము కొఅకు ఒక్కొక్క కాపీని ఉచితముగా పంపవలయును. ప్రస్తుతము అమ్మకమునకు లేనివి కూడా పాతవి ఒక్కొక్క కాపీ పంపిన బాగుండును. తిరుమలలోని గ్రంథాలయమును అభివృద్ధి పరచుటకు గ్రంధ వివరములు అందరికీ తెలియ పరచుటకు పై సూచనలు చేయబడినవి గ్రంథమాలలవారు, విడివిడిగా ఒకటి, రెండు పుస్తకాలు ప్రచురించిన వారందరూ పై వివరములు పంపవలసినదిగా కోరుచున్నాము.

కన్నడలిపికి, తెలుగులిపికి కొంత సామ్యముండుటచే తెలుగు పుస్తకములు ఎక్కువ శ్రమ లేకుండా కర్ణాటక వారు చదువగలరు. కర్నాటక ప్రాంతములవారికి కూడ తెలుగుపుస్తకములు పంపి వారి కొరతను తీర్చవలయునని సంకల్పము. తమిళములో అన్ని అక్షరములు లేనందున వారిలో పండితులు సంస్కృతము గాని తెలుగు లిపిగాని నేర్చుకుని ఆయాగ్రంథములు వాడుకొనుచున్నారు. తమిళములో ఆగమ గ్రంథములు సంస్కృత పదములు అచ్చువేయలేరు. అందుకు వారు వేరే లిపిని వాడుచున్నారు.

D. వికసనా చార్యులు
కార్యదర్శి

అర్చకసమస్యలు- సూచనలు

శ్రీమాన్ పెద్దింటి కేశవస్వామి
పుండపాక

(గత సంచిక తరువాయి)

"అర్చకశ్చ తపోయోగాత్-అర్చాయాశ్చ విశేషణాత్ !
సురూపాం ప్రతిమాం విష్ణోః దేవస్సాన్నిధ్యముచ్యతే ॥"

అర్చకుని యొక్క తపస్సంపన్నత చేతను, భక్తుల చేతనూ, పరిపాలకుల చేతనూ గావింపబడు విశేషార్చనలతో, సుందరమైన మూర్తులకు, అలంకారాదులు విశేష పూజలు, ఉత్సవము విశేష నివేదనలు జరిపించడం వల్ల దేవతాసన్నిధి, లోక కళ్యాణ కారకమవుతుందని, తపస్సంపన్నులు, అనుభవజ్ఞుల ఆదేశం. భక్తి శ్రద్ధలతో జరిపించడం, పరిపాలకుల విద్యుక్త ధర్మంగా భావింపగోరుతారు. అర్చకత్వం మున్నగు కార్యకలాపాలలో శిక్షణ గరపడానికి, ఆయా ఆగమములలో, వివిధ శాఖల అధ్యాపక బృందముతో కనీసం 2,3 మండలముల కొక్క ఆగమ పాఠశాల నిర్వహించడం ఉత్తమ పద్ధతిగా వుంటుంది.

కుమార అధ్యాపక స్కీము ద్వారా వేద విద్యను ప్రోత్సాహపరచు రీతిలో ఆగమశాస్త్ర విద్యను, అర్చకత్వపు నిర్వహణలో శిక్షణను గరపు, ఆగమ పండితులకు పారితోషికము విద్యార్థులకు వరుమానము, ఒసంగి ప్రోత్సాహపరచుటలో కృతకృత్యత పొందుట యొక మార్గము.

వృత్తి విద్యకు ప్రోత్సాహము యివ్వాలనే సంకల్పము గల ప్రభుత్వ పథకాలకు అనుగుణంగా, హైస్కూలు విద్యాభ్యాసములో 1,2 గంటల కాలము సంస్కృత విద్య, ఆగమవిద్య తరగతులు నిర్వహించడం మరియొక మార్గము. ముందుగా ఓరియంటల్ పాఠశాలల్లో నిర్వహించి ప్రాథమిక ప్రయత్నం సఫలీకృతం గావించిన, మిగతా విద్యాలయాలకు వ్యాప్తి చెందించుట యోగ్యంగా యుంటుందని మనవి.

అర్చకులు తమ స్వసూత్రోక్త విధానముగా, సంస్కారములు పొంది, ఆధ్యాత్మ గుణ సంపద కలిగి, వేష, భాషలలో ఆదర్శ పురుషులుగా, ఆచార్యపుంగవులుగా ఖ్యాతి చెందుచూ సత్ప్రివర్తన, భక్తజనాకర్షణత, దేవాలయములు, ఆధ్యా

త్మిక నిలయాలుగా చేయగలిగి వుండడానికి అనువైన ఉన్నతమైన ఏర్పాట్లు ప్రభుత్వము వారు కలిగించవలయును.

లోగడ యిచ్చిన G.O. నియమావళిలో సూర్యోదయానికి ముందుగా విధిగా ఉషఃకాలార్చన జరుపవలయునని నిర్ణయించినారు. షట్కాలార్చనములలోనూ ఉషఃకాలార్చన ఒకటి. సాధారణంగా చాలా దేవాలయములలో ప్రాతఃకాలార్చన, మధ్యాహ్న కాలార్చన, సాయం కాలార్చనములు జరుగుచున్నవి. కావున ప్రాతఃకాలార్చనము సూర్యోదయమునకు ప్రారంభించవలయునని సదరు సర్కులర్ మార్చి, పూజాద్రవ్యాదులు, ముఖ్యంగా, పూజాపుష్పములు, పత్రాదులు సమకూర్చుటవల్ల ఆచరణ యోగ్యముగా వుండును.

హిందూమత వ్యాప్తికి, మతోద్ధరణకు, పురాణ కాలక్షేపాదులు, హరికథా గానము ఆరాధన విశిష్ఠత తెలియజెప్పే ఆగమ పండితుల ప్రవచనాలు, ఉపన్యాసాలూ ప్రబోధనలూ చాలా అవసరము. మన పండుగల విశిష్టత, సాంప్రదాయాలు రహస్యాలు తెలియపరచే ప్రవచనాలు కూడా చాలా అవసరమని మరలా మనవి చేస్తున్నాను.

శ్రావణమాసం, కార్తీకమాసం ధనుర్మాసం వంటి ముఖ్యమైన రోజులలో అర్చకులకు విశేషంగా విచ్చేయుభక్తబృందాన్ని సమర్థించడం సరిపోతుంది. విశేషార్చనలు అభిషేకాదులు నిర్వహించుటకు అర్చకులే యోగ్యులయిన వారిని ఆఆగమ ప్రకారంగా సహాయకులుగా నిర్ణయించుకోవడం సముచితంగా వుంటుందని మనవి.

అర్చక పరీక్ష సందర్భంగా ప్రత్యేక సూచన

సాంప్రదాయ పద్ధతులలో జరుగు అర్చక పరీక్షల నిర్వహణ, ప్రాచీన కాలాన్నుంచి జరుగు వేదపరీక్షల పద్ధతిలో మౌఖికముగా జరుపుట ప్రయోగ్యముగా వుండునని నా అభిప్రాయము.

చాలామంది అభ్యర్థులు అర్చన గావించుటలో నిష్ణాతులయిననూ, వ్రాతలో కొందరు అనుభవము చాలక, వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత కాలేకపోవుచున్నారు.

సాంప్రదాయసిద్ధమైన యీ అర్చక పరీక్షలకు విచ్చేయు అభ్యర్థులకు తగు వసతి, భోజన సదుపాయము గావించుట అత్యవసర విషయముగా భావించగోరుతాను.

శ్రావణమాసములోనూ, ఆశ్వయుజమాసములోనూ అనేకమంది, వేద పండితులకు సభలు నిర్వహించు సందర్భములలో భోజనవసతి కల్పించి, పండితులను సత్కరిస్తున్న ఉన్నతమైన దేవాదాయశాఖవారు, యీ అర్చక పరీక్షార్థం విషయములో కూడా శ్రద్ధ తీసుకుని ఆచరణలో అమలు చేయగలరని ఆశిస్తున్నాను.

ఆధునిక కాలములో సమాజం అభిప్రాయాలు ఎంత మారినాగానీ, ఆధ్యాత్మిక చింతన, సనాతన సంప్రదాయ పరిరక్షణ గావించాలనే కుతూహలం కూడా హెచ్చు జనంలో కనిపిస్తోంది. తాను తరించి, తన వంశీయులకు, సర్వప్రజలకూ క్షేమం కోరుతూ ఉదారంగా దానధర్మాలు చేసి శాశ్వతమైన ఏర్పాట్లు గావించారు. ఆస.క్తి, ఆధ్యాత్మిక పరిరక్షణ గావించాలనే కుతూహలం గల అనువంశిక ధర్మకర్తలను ధర్మకర్తల మండలిలో ఇటీవల సుప్రీంకోర్టువారు నిర్ణయించుట, దాతల అభిప్రాయానికి న్యాయం చేకూర్చిన వారయ్యారని అభినందిస్తూ అదే రీతిలో అర్చకలోకాన్ని కూడా వంశపారంపర్యా సాగించడం ధర్మపరిరక్షణ క్రిందే అవుతుందని మనవి.

ఆగమశాస్త్రీయులలో యజమాని లక్షణాలు యీ విధంగా వుండడం సముచితమన్నారు.

"యజమానసదాత్మస్మరతో మోక్షార్థచింతకః ।
ధనీ సర్వసమస్త్యాగీ భక్తియుక్త ప్రసన్నధాః ।
శాస్త్రోక్త విధానేన విష్ణులాంఛన లాంఛితః ।
దేవస్యనిత్య పూజార్థం, ముత్సవార్థం విశేషతః ।
తథాఽన్య విభవార్థంచ దాపయే ద్ధనసంచయమ్ ।
ఆచార్యజ్ఞా ప్రతీక్షస్థ త్పూజకే హితచింతకః ।
పరిచారే ప్రసన్నశ్చ కింకరేషు దయాపరః ।
తీర్థప్రసాదసేవీచ నిర్మాల్యేషు కృతాదరః ।

ఆగమ శాస్త్రీయులలో తెలిపిన పై యజమాన లక్షణాలలో కొంతభాగమైనా అర్హత కలిగిన ఆధ్యాత్మిక చింతన కలిగినవారిని నియమించుట యుక్తముగా యుండును. ధర్మకర్తమండలి అధ్యక్షులుగా పై అర్హతలు మాత్రముగాక, అనుభవము, సుమారు 40 సం॥రములు పై వయస్సు కలవారుండుట యోగ్యముగా వుండును.

ధర్మకర్తల మండలిలో అర్చక స్వాములలో ఒకరిని సభ్యులుగా ఉంచుట అత్యవసరమైన విషయముగా భావించ గోరుచున్నాను.

గర్భాలయ పారిశుధ్యత మాత్రము పెద్ద దేవాలయము (6 A) లోనూ, మధ్యతరగతి (6 B) దేవాలయములోనూ అర్చకులు నిర్వర్తించుకోవాలి. గర్భాలయమూ, అంతరాలయము పరిశుభ్రత బాధ్యత సామాన్య దేవాలయములు (6.C) లోనూ అర్చకులు మాత్రమే నిర్వహించుకోవాలి. మిగిలిన ముఖమండపము ప్రాకారములలోని పారిశుభ్రతా బాధ్యత, పరిపాలకులు స్వీకరించి తమ సిబ్బందితో నిర్వర్తించవలయుమ.

పూర్వకాలంలో ఈనాములుగా ఉన్నపుడు రెవిన్యూశాఖవారు నామమాత్రపు పన్ను వసూలు చేస్తూయుండేవారు. ఈనాము రద్దయిన తదుపరి అర్చకుల సర్వీసు భూముల ఆదాయంపై జిరాయితీ పన్నులు అదనంగా డిపార్టుమెంటువారు కంట్రిబ్యూషన్ వసూలు చేస్తూండడం, అర్చకుడు 2రకాల పన్నులు చెల్లించవలసి వస్తోంది. 1966 Act ప్రకారం అప్పటినుంచి కంట్రిబ్యూషన్, ఆడిట్ ఫీజులు అవసరంలేవని నిర్ణయించారు. ప్రస్తుత ఉన్నత న్యాయస్థానం తీర్పు ప్రకారం పంచ పారం పర్యాహక్కు రద్దు గావించాలనే నిర్ణయం పునరాలోచించి, కొద్దికాలం సాగు చేసుకునే రైతుకు యిస్తున్న హక్కు తరతరాలుగా ఆస్థిని సంరక్షించుకు వస్తున్న అర్చక కుటుంబీకులకు సంక్రమింపజేయడం సముచితమైనదిగా వుంటుందని మనవి.

ప్రముఖ వ్యక్తులు దేవాలయములు సందర్శించునప్పుడు పూర్ణ కుంభ స్వాగతం మున్నగు మర్యాదలు విభిన్న ఆచారములు కనిపిస్తున్నవి.

పలువురు పండితులను సమావేశపరచి, చర్చించి, యీ స్వాగతాదులు ఎవరెవరికి, ఏరీతిగా, ఆచరించవలయునో నిర్ణయించుట, అత్యంతావశ్యకమైనదిగా నిర్ణయించమని వినయ పూర్వకంగా విజ్ఞప్తి గావిస్తూ విరమిస్తున్నాను. సర్వేజనాస్సుఖినోభవంతు. సమస్త సన్మంగళానిభవన్తు.

వైఖానసాగమ శాస్త్ర గ్రంథ ముద్రణ

డి. విభవసాచార్యులు, తిరుపతి.

ఆగమ గ్రంథ ముద్రణ విషయమై శ్రీ వైఖానస పత్రిక ఆగస్టు 1996 సంచికలో సంపాదకీయములో విజ్ఞప్తి చేయబడినది. దీనిపై ప్రతిస్పందనగాని సలహాలుగాని యింతవరకు రాలేదు. ఈ విషయముపై పండితులు, అర్చక వృత్తిలో నున్నవారు. ఆ విషయమై కృషి చేయుచున్నవారు ఏలనో ఉదాసీనత వహించినారు. యిదే విషయముపై జనవరి 1996లో సభ వారిచే ప్రయత్నము చేయబడినది. ఫిబ్రవరి, మార్చి నెలలలో ముమారు 80 పండితులకు జాబులు వ్రాయగా 56 మంది జవాబు వ్రాసినారు. అందులో 20 మంది మాత్రము ఈ క్రింది పుస్తకముల ప్రచురణ కావలయునని వ్రాసినారు.

1) లోగడ ప్రచురించి యిప్పుడు లభ్యముకాని పుస్తకములు.
2) త్రిశతి. 3) వాసాధికారము

యిందులో త్రిశతి, వాసాధికారముల జిరాక్స్ కాపీల కొరకు ప్రయత్నించినాము. అందులో ఒక్కొక్క కాపీ మాత్రమే లభించినది. అవి సరిగా కాపీ రాలేదు రెండవప్రతి కొరకు ప్రయత్నము చేయుచున్నాము. లోగడ ప్రచురించిన ఈ దిగువ పుస్తకములకు అయిదులక్షల రూపాయలు కావలయును.

1) యజ్ఞాధికారం 2) ప్రకీర్ణాధికారం 3) విమానార్చనకల్పము
4) అత్రిసంహిత 5) శిలాధికారము 5) క్రియాధికారము
7) కాశ్యప జ్ఞానకాండ 8) ఆనందసంహిత.

ఆ అయిదు లక్షల రూపాయల విరాళమునకు లేక ప్రచురణకు తగిన ప్రయత్నములు జరుగుచున్నవి. బహుశః ఆరు మాసములలోపుగా వీటి ముద్రణ పూర్తికాగలదు.

యితర పుస్తకముల ముద్రణ సహకారము లేనిదే చేయలేము. ఆర్థిక సహాయము కోరుటలేదు. గ్రంథములు వున్నచోటు తెలుపుమని కోరుచున్నాము వాటి జిరాక్స్ కాపీలు సభ ఖర్చులతోనైనను సేకరించలేకపోవుచున్నాము. యిప్పటికే చాల గ్రంథములు మరుగైపోయినవి. మిగిలిన వాటిని కాపాడుట మన బాధ్యతగా గుర్తించవలయును. సంపాదకీయములో వ్రాసినట్లు 23మిగతా గ్రంథములలో వాసాధికారము, ఆనంద సంహిత తీసివేయగా 21 గ్రంథములు ఏవనగా :

అత్రిప్రోక్తములు - 1) ఆత్రేయ తంత్ర 2) విష్ణుతంత్ర 3) ఉత్తరతంత్ర.
భృగు "
4) పురాధికార 5) మానాధికార
6) అర్చనాధికార 7) వర్ణాధికార
8) చిత్రాధికార 9) నిరుక్తాధికార
10) ప్రతి గృహ్యాధికార

మరీచి ప్రోక్తములు 11) జయసంహిత 12)విజయసంహిత
13) విజేత సంహిత 14) సంజ్ఞాన సంహిత
15) విమల సంహిత 16) వీర సంహిత
17) జ్ఞాన సంహిత.
కాశ్యప ప్రోక్తములు18) సత్యకాండ 19) సంతాన కాండ
20) తర్క-కాండ 21) కాశ్యప కాండ

(సూచనలు : ఈ జాబితాలో మార్పులున్నచో తెలుప ప్రార్థన)

యివి ఋషిప్రోక్త గ్రంథములు. యివికాక ఆచరణకు అవసరమైనవి, సులభగ్రాహ్యము కొరకు పూర్వులు వ్రాసినవి కొన్ని గలవు. వాటిలోనివే దశహేతు నిరూపణము, అర్చనాతిలకము, అర్చనా నవనీతము, త్రిశతి, బ్రహోత్స వానుక్రమణిక, ప్రతిష్ఠానుక్రమణిక మొదలైన గ్రంథములు.

ఈ గ్రంథములు ఈగావారిపాళెం, నల్లూరువారు, కుమ్మమూడు, యితరులు అచ్చువేసినారు. అవి చాలవరకు లభ్యమగుచున్నవి. ఇప్పుడీ ఆగమ గ్రంథములు వివిధ స్థాయిలలో వాళ్ళకు వివిధ రకములుగా కావలసియున్నది.

1 రీసర్చి స్కాలర్సు - వైఖానసాగమ పండితులు : ఋషిప్రోక్త మూల గ్రంథములు.
2. కర్షణాది ప్రతిష్ఠాంతము జరిపించు ఆచార్యులు : ఆగమ శాస్త్ర అనుక్రమణికలు.
3. అష్టాదశ కర్మలు జరిపించు పురోహితులు : సూత్రానుక్రమణికలు.
4 అర్చకులు : పూజావిధానము, ఉత్సవానుక్రమణికలు
5. ఉద్యోగములు, వ్యాపారములలో నున్నవారు.సంధ్యావందన, యజ్ఞోపవీతధారణ లఘు నిత్యార్చనలు, ఆబ్దిక మంత్రములు
6. స్త్రీలకు : వరలక్ష్మీవ్రతము, శుక్రవారపూజ, నిత్య పూజా విధానము.
7 దేవాలయ నిర్మాణదారులకు : ఆగమములలోని విపులమైన వాస్తుశాస్త్రము.
8. వేదాంతులకు : ఆగమములలోని వేదాంత రహస్యములు.
9. పైన 2 నుంచి 7 వరకు గల వారలకు : ముహూర్త, జ్యోతిష విజ్ఞానము
10. విద్యార్థులకు : ఆ యా సంవత్సర సిలబసు ననుసరించియూ, ఆ యా పరీక్షల సిలబసు ననుసరించియూ.
11. సర్వులకు మరియు బాలురకు : వివిధ దేవుళ్ళ సుప్రభాతములు, అష్టోత్తర. సహస్ర నామార్చనలు.
12. అనుష్ఠానపరులకు : తదీయ మంత్రశాస్త్ర అనుక్రమణికలు.

సమస్త వేదములు, శ్రుతులు, స్మృతులు, శాస్త్రములలోని విషయములన్నియు శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్రములైన ఆగమ గ్రంథములలో కలవు. సాధారణ ముగా ఆగమ శాస్త్రములు చరిత, క్రియా, జ్ఞాన యోగ పాదములను నాలుగు భాగ

ములతో వుంటున్నది. వీటితోపాటు కల్పసూత్రములో స్వయముగా శ్రీ విఖనసాచార్యుల వారిచే స్మార్త సూత్ర, ధర్మసూత్ర, శ్రౌతసూత్ర భాగములు ప్రసాదించబడినవి. యివన్నియూ తెలుసుకోవలసియున్నది. వైఖానస శాస్త్రము అంటే చాలమందికి అర్చకత్వమునకు సంబంధించినది మాత్రమే అను అభిప్రాయము కలదు. అందులో ఎన్నో అమూల్యరత్నములు కలవు. పాశ్చాత్యులు చాలమంది ఈ ఆగమ శాస్త్రములోని అంశములపై కృషి చేయుచూ, పుస్తకములు లభ్యమగుటలేదని విచారపడుచున్నారు. మన దేశములోని ప్రాచ్య కళాశాలలు, సంస్కృత విద్యాలయములలోని వారు కూడ ఈ ఆగమముపై ఎంతో శ్రద్ధ చూపుతూ గ్రంథములు లభ్యము అగుటలేనని బాధపడుచున్నారు.

పై వాటిలో అనుక్రమణికలు, సంధ్యా వందన, నిత్యార్చనావిధి పుస్తకముల పట్ల ఆదరణ, ప్రోత్సాహము మిగతా వాటిపై కూడ యుండవలయును. ఎవరైనా ఆగమ గ్రంథములు ఆచ్చు వేయాలంటే అవి అమ్ముకం కావని భయపడుచున్నారు. ఉదాహరణకు నల్లూరి వారివద్ద, విజయవాడ వారివద్ద నిలచిపోయిన గ్రంథములే సాక్షి. ప్రతి వైఖానసుడు (ఉద్యోగములోను, వ్యాపారములలోను, ఇతర వృత్తులలో నున్నవారు కూడ) వైఖానస గ్రంథములు సేకరించుట (చదివిననూ, చదవకున్ననూ) వాటిని సంవత్సరమున కొకసారి పూజించుట, తిరిక సమయములలో చదువుట చేయవచ్చును. దానివలన బాలురకు వాటిపై ఆసక్తి కలుగును. వృద్ధాప్యములో వారికే పనికి వచ్చును. ఈ పుస్తక సేకరణ అలవాటును ప్రతివారు అలవరచుకొనవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభవారు 1996,1997 సంవత్సరములకు ఋషిప్రోక్త (మరీచి, అత్రి, భృగు, కశ్యప) గ్రంథ ముద్రణ, వాటి సేకరణ కార్యములు చేపట్టినారు. తర్వాత కార్యక్రమము 1998 లో సభవారు నిర్ణయించుదురు. ఈ లోపుగా ఆయా ప్రాంతములలోని దాతల విరాళములతో స్త్రీలకు కావలసిన పుస్తకములు, అష్టోత్తర శత, సహస్ర నామార్చనాదులు ఆయా వైఖానస సంఘములవారు అచ్చు వేయించిన సౌకర్యముగా నుండును. వైఖానస పండితులు, సంస్కృత పండితుల సహకారముతో యితర గ్రంథములు తయారు చేయవలయునని సంకల్పము. వీటి వ్రాతప్రతులు సిద్ధము కాగానే ప్రభుత్వము వారి ద్వారాగాని, పెద్ద పెద్ద దేవాలయముల ద్వారాగాని, విరాళముల ద్వారాగాని వాటిని ప్రచురించవచ్చును. ఈ ఉద్యమము ఒకరిద్దరివల్ల అయ్యేదికాదు. అందరి సహకారము అవసరము మనకున్న సాహితీ సంపద అమూల్యమైనది. ఇదివరకటికంటె ఇప్పుడు విద్యావంతులు, ఉత్సాహవంతులు ఎక్కువగాయున్నారు. ముద్రణా సౌకర్యము సులభముగా యున్నది. చక్కగా ఆలోచించి ఈ ఆశయ సిద్ధికి ఈ తరుణమును ఏ విధముగా సద్వినియోగ పరచుకోవలయునో సూచనలు, సలహాలు పంపవలసినదిగా అందరినీ అభ్యర్థిస్తున్నాము.

అర్చకత్వము-సుప్రీంకోర్టు తీర్పు

డి. శ్రీనివాస దీక్షితులు
తిరుమల

(గత సంచిక తరువాయి)

పేరా 17 : ఒక ఉద్యోగి పెత్తందారు అయిన కమీషనరుకు బాల్యమునుంచి ఆగమ శాస్త్రమును చదివి కంఠస్తము చేసుకున్న అర్చకుని అర్హతలుగాని, సామర్థ్యమునుగాని పనిని గాని పరీక్ష చేయగల సామర్థ్యము, అర్హత లేవు. వంశ పారంపర్యముగా వచ్చుచున్న కుటుంబములో పుట్టిన అర్చకులు మంత్రములు చదువు పద్ధతి, పూజ చేయు విధానము ఆగమ శాస్త్ర ప్రకారము తెలుసుకొనును చట్టము ద్వారా క్రమబద్ధము చేయుటకు గాని, అర్చకుని నియామకమును, అర్హతలను పరీక్షించుటకుగాని కమీషనరుకు దక్షత లేదు.

లౌకిక కార్యమే అయినను అర్చకుని అనువంశిక హక్కును రద్దు చేయుటకుగాని, వారి అర్హతలు పరీక్షించుట గాని వారి సమర్థతను నిర్ణయించుటగాని కమీషనరు చేయరాదు.

పేరా 18 : ప్రజాహితము దృష్ట్యా ఆచారములు, పూజలు అర్చకుడే చేయవలయును భక్తుల కోరికలు తీర్చుటకు పూజా విధానములో విశ్వాసము కల పూజారినే నియమించవలెను. అట్టివారు తర తరాలుగా వస్తున్న అర్చక కుటుంబములలో మాత్రమే గలరు. భక్తులిచ్చిన కానుకలలో భాగము అనునది మత సాంప్రదాయము, ఆచారములలో ఒక భాగమైయున్నది. గనుక అర్చకుడు నిర్వర్తించిన విధులకు డబ్బు ప్రతిఫలముగా యిచ్చుచున్నామనే ప్రశంసయే లేదు. అర్చకునికి ప్రసాదములు, లడ్లు, యితర వస్తూళ్ళలో భాగము నిర్ణయించిన ప్రకారము తీసుకొను హక్కు మత సాంప్రదాయము, ఆచారములలోని భాగముగా పరిగణించవలెను. చట్టములో చెప్పబడిన విధానము అంతయు అపోహవల్ల అయినదియూ మత సంబంధ వాడుకకు, ప్రతికూలమైనదిగనూ యున్నది.

పేరా 19 : చట్టములో ఎక్కడనూ యిది ప్రజాహిత కార్యముల కొరకు, నీతి నియమములు, ఆరోగ్యముల దృష్ట్యా చేయబడినట్లు చెప్పలేదు. ఆర్టికల్ 25(1) ప్రకారము అట్టి సందర్భములో మాత్రమే మత విష

యములతో ప్రభుత్వము జోక్యము చేసుకొనవచ్చును. ప్రభుత్వము లౌకిక చట్టము అనే మిషతో మతములో అంతర్భాగమైన ఆచారము లను నిబంధించుటగాని, హద్దులో నుంచుట గాని చేయరాదు.

పేరా 20 : వైష్ణవ దేవాలయములే అయినను, అచ్చటచ్చట గల ఆచార భేదముల వల్ల వైష్ణవ అర్చకుని బదిలీ చేసి వేరే వైష్ణవ ఆలయములో నియమించ రాదు. పెద్ద జియ్యంగారు, చిన్న జియ్యంగారు అనువారల ప్రాముఖ్యతను, మతాధికారులుగాను న్యాయ స్థానములలో ప్రివీ కౌన్సిలులో కూడ గుర్తించబడెను. గనుక వారి ఆఫీసు ఆనువంశికమైనదిగా గుర్తించి చట్టముద్వారా రద్దు చేయరాదు బ్రహ్మచారిని ఆగమ శాస్త్ర ప్రకారము అర్చకునిగా నియమించరాదు.

యీ విధముగా వాదన చేయుచూ (శ్రీపరాశరన్) శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయములోను, శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయము లలో వంశ పారంపర్య అర్చకులు చేయుచున్న కైంకర్య విధానము చెప్పి నారు. వారు చాలా సాక్ష్యాధారములతో ఇతర రాష్ట్రాలలో వంశ పారం పర్యముగా యున్న పద్ధతిని, వాటిని రద్దుపరచకయున్న విషయ మును చెప్పినారు. వారు ఈ దిగువ కేసులపై ఎక్కువ విశ్వసనీయత చూపినారు.

శేషమ్మాల్ మరియు ఇతరులు V/s తమిళనాడు ప్రభుత్వం (.972)
మద్రాసు హిందూ రెలిజియస్ ఎండోమెంటు కమీషనరు V/s
శ్రీ లక్ష్మీంద్ర తీర్థస్వామి, శ్రీషిరూరు మఠం (1954)
(యింతవరకు శ్రీ పరాశరన్‌గారి వాదనల సారాంశము)

పేరా 21 : యికముందు ప్రభుత్వము తరపున వాదించిన శ్రీ పి. ఆర్. రావుగారి వాదన. చట్టములో స్పష్టమైన విధముగా మత సంబంధ విషయములు, మరియు మతపరమైన ఆచారములు, లౌకిక చర్యలు మత సంస్థలకు సంబంధములను గురించి చెప్పబడినది. సెక్షనులు 13, 23 మరియు 142 ద్వారా ప్రస్తుతమున్న మతపరమైన వాడుకలు, అలవాట్లు, ఆచారము లను సంరక్షించుటకు తగిన శ్రద్ధ తీసుకోబడినది. వాటిని కాపాడుటయే గాక వాటి విషయములలో ఏ ఉల్లంఘన ఆఫీసులద్వారా జరుగకుండు నట్లు చట్టములో ఆదేశించబడినది. మత సంస్థలు, ధార్మిక సంస్థలలో

గల లౌకిక భాగమును సరిదిద్దుటకు పరిపాలనా విధానమును భాగు చేయుటకు మాత్రమే చట్టము ఉద్దేశింపబడినది.

అర్చకులుగాని, జియ్యంగార్లు గాని సాంప్రదాయకము ననుసరించి పొందుచున్న గౌరవమర్యాదలు ఈ చట్టము వల్ల నష్టపడవు. ఈ చట్టము ద్వారా మతపరమైన పూజా విధానము, ఉత్సవములలో ఎట్టి జోక్యము వుండదు. అంతేగాక ఏ మత సంస్థగాని సాంప్రదాయముగా గాని, ఆగమానుసారముగా గాని నడుచుచున్నచో వాటికి ఎట్టి అభ్యంతరము పెట్టదు.

షేరా 22 : మతాచారముతో కలసియున్న లౌకిక వ్యవహారములను నిబంధించుటకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 (2) అనుమతించును. అర్చకుని నియామకము లౌకిక కార్యము. అర్చకులు, జియ్యంగార్లు తదితరులు తిరుమల తిరుపతి దేవస్థానములో ఉద్యోగస్థులు, పెద్ద జియ్యంగారు, చిన్న జియ్యంగారు అనువారలు వారి వారి మఠములకు సంబంధించినంత వరకూ మతాధిపతులే కావచ్చు కాని టి.టి.డి. కి సంబంధించి వారు ఉద్యోగస్థులు మాత్రమే. కమీషన్ (శ్రీ చల్లా కొండయ్య కమీషను) వారు యివన్నియూ పరిశీలించి వాటిని రద్దు చేయవలసిందిగా సిఫారసు చేసినారు.

30-5-79వ తేదీన టి.టి.డి. వారితో అర్చకులు, మిరాశీదార్లు ఒక ఒప్పందము కుదుర్చుకున్నారు. అందులో ఏ విధముగా వారికి జీత భత్యాలు యివ్వాలో నిర్ణయించబడినది. అంతే లడ్లు వాటిలోను, ప్రసాదములలోను వాటాలు యిచ్చుట అనునది మతాచారములో ఒక భాగము కాదనియే కదా స్పష్టమగుచున్నది. అర్చకులు గాని, గమేకార్లు (వంటవాళ్లు) గాని వారంతట వారే స్వయముగా ఏకైంకర్యము చేయుట లేదు. జీతభత్యాలు యిచ్చి పెట్టుకున్న డిప్యూటీల (ఉపనియుక్తుల) ద్వారా మాత్రమే సర్వీసు చేయించుచున్నారు. గనుక వంశపారంపర్య హక్కు అనునది అసందర్భమైనది. రిట్ పిటిషన్‌లో చూపబడిన వారి కుటుంబముల (వైఖానస) లోని వారు మాత్రమే సర్వీసు చేయుటకు అర్హులు అని వైఖానసాగమ శాస్త్రములో ఎక్కడా చెప్పబడలేదు.

అర్చకుని నియామకమునకు సంబంధించిన ఆనువంశిక హక్కు అనునది లౌకిక పద్ధతి గనుక దానిని చట్టము ద్వారా క్రమబద్ధము చేయ

వచ్చును. ఆలయములలో అచ్చటచ్చట అనువంశిక పద్ధతి ఉన్నదనే కారణము శాసనసభకు చట్టము చేయు హక్కును ఆటంకపరచలేదు. అనగా వంశపారంపర్య హక్కుల రద్దు, దానికి సంబంధించిన జీత భత్యాల రద్దులను చేయు అధికారము శాసనసభకు కలదు.

పేరా 23 : రద్దు చేయుటతోపాటు అర్చకుల అర్హతలు నిర్ణయించుటకు (36 సెక్షన్) వాటి నియమావళి తయారుచేయుటకు శాసనసభకు సామర్థ్యము కలదు. శాసనబద్ధమైన కార్యములను ఆగమశాస్త్ర పండితుల సలహాల ననుసరించి ఎండోమెంటు కమీషనరు నిర్వహించును. వేదపండితుల సలహా ప్రకారము ఆ యా విషయములను బోధించుటకు నియమావళిని చేసి మూడుచోట్ల పాఠశాలలు ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో పెట్టబడినవి. ఆ యా అంశములపై పండితుల ద్వారా పరీక్షలు నిర్వహించబడుచున్నది. గనుక నిర్ణీత అర్హతలు ఉద్యోగ నియామక అర్హతలుగా చెల్లుబాటు అగును. అర్హత గలవారందరూ అర్హులే అయిననూ బ్రహ్మచారులకు ప్రాధాన్యము యివ్వబడినది. అర్చకుల బదిలీల విషయము 39వ సెక్షన్ ద్వారా క్రమబద్ధము చేయబడినది. దానిని సెక్షను 13 మరియు 142 లలో యిచ్చిన మార్గదర్శక సూత్రములతో కలపి చూడవలయును.

గనుక ఆ యా మతసంస్థల ఆచార వ్యవహారములు, సాంప్రదాయములు, ఆచారములు, క్రియలు, వాడుకలు, పూజలు ఆచరించుటలో బాగా తెలిసినవారు, అర్హులైన అర్చకులనే అక్కడకు బదలీ చేయబడును. యింతకుముందు చట్టము 17/1966 సంగ్రహీకరించిన రూల్స్‌లో 7వ రూలు పిటికన్నిటికీ రక్షణ కలుగచేయునట్లుగా యున్నది. సెక్షను 155 (2) ప్రకారము అవి అన్నియూ కొత్తగా రూల్స్ తయారుచేయువఱకు అమలులో వుండును.

వాడుకలోయున్న జీతభత్యములు రద్దు చేసినందున (అర్చకులకు) నియమిత జీతములు, యితర భత్యములు వగైరా సేవ చేసినందులకు గాను వారివారికివ్వబడును.

(తరువాయి వచ్చే సంచికలో)

భాగవత పద్యగాధావళి

దశావతారములు

(3) శ్రీ వరాహావతారము

రచన:

శ్రీ కాలనాధభట్టు వీరభద్రశాస్త్రి

ఆ॥ వె॥ శ్రీ కరి వరదునకు, శృంగార మూర్తికి
భక్తవత్సలునకు, భాగ్యపతికి
అవనినుద్ధరించు, ఆనందమూర్తికి
వరహా రూపునకిదె, ప్రణతిజేతు 51

xx xx xx



వర ముఖనిసుతులు, సనకసనందాది
మునులు మున్ను బాలమూర్తులుగను
పన్నాభుగాలువ వైకుంఠపురికేగ
య విజయులు దారి, నీయమనిరి 52

కోపగించి మునులు శాప మిచ్చిరి, వారు
భువిని అసురులుగను, పుట్టునటుల
"ద్వారపాలకులము, వైకుంఠనాధుని
ఆజ్ఞలేదుగాన, అడ్డినాము 53

అరయ విష్ణు భక్తులగు మిమ్ము వారించి
తప్పుచేసినాము; దయతో మాదు
తప్పును క్షమించి; తాపసోత్తములార
కావు" డంచుపడిరి; కాళ్ళపైన 54

భక్తపరుడైన; వైకుంఠనాథుడు
పచ్చెనటకు భటుల; బాధతీర్చ
హరినిగాంచ మునుల కానంద ముప్పొంగె
వినుతిచేసిరపుడు వేవిధముల 55

మునుల భక్తికెంతొ; ముదమందె శ్రీ హరి
పలికె అనునయమున; వారితోడ
"ద్వారపాలకులిట; వీరు తెలివిమాలి
అడ్డగించిరదియు; అఘము నిజము 56

తప్పుచేసినారు; దండనార్హులు వారు
భువిని రక్కసులుగ; పుట్టవలయు
అచట మూడు జన్మలందు నావైరులై
నాతొపొరి ముక్తి; నొందగలరు 57

వారి నూరడించి; వారిజనేత్రుడు
మాయమయ్యె, మునులు; మరలినారు;
తప్పదింక భువిని దైత్యులై జన్మింప
జయ విజయుల కయ్యె; సంకటంబు 58

xx xx xx

కశ్యపముని భార్య కలికి దక్షతనూజ
దితికి సంజెవేళ; దేహమందు
మదనతాపమొందె; మగనిదరినిజేరి
కూర్మిగవయమంచు; కోరుకొనియె 59

అసుర సంధ్యవేళ; అతివకోరికతీర్చ
దైత్య సంతుకల్గు; తప్ప దిదియె
దైవ నిర్ణయమని; తలచెకశ్యపముని
రమణి కోర్కె తీర్చె; లాలనమున 60

"తరుణి! నీదుకోర్కె; తప్పైన తీర్చితి
దైత్యులుద్భవింత్రు; తప్పదింక
హరికి చైరులౌదు; అవని దుశ్చరితులై
సంచరించెదరు అశాంతి గొలుప 61

పౌత్రుడొకడుపుట్టు; ప్రహ్లదనాముడు
హరికి ప్రీతి పాత్రుడగుచుబరగు
వంశముద్ధరించి వర్ధిల్లు నాతడు"
అనియెకశ్యపుండు; అతివతోడ 62

xx xx xx

జయ విజయులు దితి తనయులుగా పుట్టిరి
అసుర లక్షణములు; అమరియుండ
అందు అనుజుడైన; ఆ హిరణ్యాక్షుడు
కుటిల మానసుండు; క్రోధమూర్తి 63

సాధు సజ్జనులను; బాధలు పెట్టెను
యజ్ఞ కుండములను; ఆర్పివేసె
బాలవృద్ధులనెడి; భావమే లేకుండ
చేతికందినట్లు; చితకబాదె 64

అతని దురితములను; అడ్డువారే లేక
ధరణి వణకిపోయి; తల్లడిల్లె
హరినిశరణుగోర; వరహమై విష్ణువు
దంష్ట్రమందు భువిని; దాల్చి నిలిచె 65

శనతో పోరుచారు ధరణిలో లేరని
సంభ్రమందుజొచ్చి; సమరమునకు
కరుణ; రమ్మనమున; వైకుంఠనాథుడే
శ్రీడునీకు పోయి; చూడుమనియె 66

కరుణడట్లు తెలుప; హరితోడ పోరగ
లత్రపడుమనరిగె; అసురవరుడు
నడుమ ఎదురు వచ్చె; నారద మౌనియు
విష్ణు జాడ తెలుప; వేడె మునిని 67

"పద్మనాభుడిపుడు; పాతాళమందున
నీకు చిక్కనీక; సాకెభువిని
వరహారూపమందె; అరయు మచ్చోటను
హరితో పోరు, ధరణి; దొరుకు నీకు" 68

ముని పలుకులను విని; ముదముతో దైత్యుడు
భుజ బలాతిశయము; పొంగిపొరల
అరిగెతాను వేగ మారసాతలికిని
గాంచె వరహ మొకటి; కనులు చెదర 69

భీతి గొల్పు రూపు; చెను ఘూర్ణరవమున
నిడుపుకోరలందు; నిలిచె ధరణి
గాలిగిట్టలార్చి; కవ్వించె దైత్యుని
అది వరాహమా; మహాద్భుతంబు 70



"బ్రహ్మవరము చేత బడసితి ధరణిని
దాని సంగ్రహించ; తగునె నీకు
నిన్ను కయ్యమందు; నిగ్రహింతు; భువి నా
కైవసంబగు; యిక; గాచుకొనుము" 71

దైత్యుడిట్లు పల్కి; తన దరిజేరగ
కోరలందు ధరణి నొరసిపట్టి
ఆదనుజుని గర్వ మణచగ మార్కొనె
భీకర సమరాన; కేకలిడుచు 72

ఒకరినొకరు బిగియ నొడసిపట్టుకొనుచు
కుమ్ముకొనిరి రోష మిమ్ముకొనగ
గదతోగదయు ముష్టిఘాతము లందున
తగిన జోడుగాను; సాగె రణము 73

తడవుచేయనింక తగదని శ్రీహరి
కరము జాచికొట్టె; కర్ణమందు
బాధ సోర్వలేక పడిహిరణ్యాక్షుడు
పండ్లు గీటివదలె; ప్రాణములను 74

దేవదుందుభులును దిక్కుల మార్మోగె
దైత్యుడట్లు మడియ దరహాసా
పుష్ప వృష్టి కురిసె భూమాత పులకించి
వరహరూపుడైన హరికి మొక్కె 75

మునులు దేవతలును ముల్లోకవాసులు
భక్తి తోడ స్తోత్ర పఠనచేయ
అభయ ముద్రజూపి హరి నిజరూపును
పొంది తా వికుంఠ పురికినేగె 76

xx xx xx

మొదట జలచరంబు పిదపుభయచరము
తదుపరి పరిణామ మందుచుండ
వసుధనైన తిరుగు వరహ మవతరించి
జీవకోటి వృద్ధి చెందెనిట్లు 77

(వచ్చే నెల - శ్రీ నారసింహావతారము)

రాజపోషకులు

శ్రీమాన్ వింజరపు శ్రీనివాస్, ఏలూరు
శ్రీమాన్ డా॥ పెద్దింటి శీతారామ భార్గవ, తల్లీపిల్లల వైద్యశాల, కోరుకొండ
శ్రీమాన్ అగ్నిహోత్రం రంగాచార్యులు, వాణీప్రెస్, విజయవాడ-2
శ్రీమాన్ డా॥ దీవి కోదండ రామాచార్యులు, పణుకూరు
శ్రీమాన్ డా॥ వేదాంతం రామకృష్ణమాచార్యులు, వైద్య సేవా సదనం, విజయవాడ-3
శ్రీమాన్ కె.వి.యస్.ఆర్.యస్. ఆచార్యులు, శ్రీ సాయిదుర్గా ఫ్యాషన్ జ్యూయలర్స్, రాజమండ్రి

పోషకులు

శ్రీమాన్ గోవర్ధనం వెంకట నాధాచార్యులు, ద్వారకా తిరుమల

జీవిత సభ్యులు

శ్రీమాన్ వినుకొండ పార్థసారధి ఆచార్యులు, ముప్పారం, ఖుర్దు
శ్రీమాన్ ఎ.వి. కృష్ణమాచార్యులు, రామరాజనగర్, విజయవాడ-12

పాఠకులకు విజ్ఞప్తి

శ్రీ వైఖానస పత్రికలోని వ్యాసములపై అభిప్రాయములు, సలహాలు వ్రాయువారుగాని, యితరత్రా విషయముల కొరకు వ్రాయువారుగాని వారి పూర్తి చిరునామా, పిన్‌కోడు నెంబరుతో సహా వ్రాయవలయును. కొందరు వ్రాసిన జాబులలో వారి పూర్తి అడ్రసు లేవందున వారికి సమాధానములు వ్రాయలేక పోవుచున్నాము.

కొన్ని వ్యాసములపై అభినందనలు, సందేహములు వ్రాయుచున్నారు. ఇకనుంచి పత్రికలో వ్యాస రచయితల అడ్రసు కూడ ఇవ్వబడును. అభినందనలు స్వయముగా వారికే వ్రాసినచో రచయితలకు ఆనందముగా యుండును. సందేహములకు సమాధానములు కూడ వారు వ్రాసెదరు. ఇది పాఠకులకు, రచయితలకు కూడ సౌకర్యముగా నుండును. పాఠకులకు, రచయితలకు సంబంధము వుండును.

అప్పుడప్పుడు అర్చకసంఘముల వారు వారి ప్రాంతముల సమావేశములను గురించి పత్రికలో వేయమని కోరుచున్నారు. వారి ఆహ్వానము మాకు సంతోషమే. కాని పత్రికలో వేయుట కుదరదు. సకాలములో ఆ వార్తరానిచో దాని వలన ప్రయోజనముండదు. తిరిగి పత్రికను విసుర్కించెదరు. గనుక సమావేశముల ఆహ్వానములు పత్రికలో వేయలేము. సమావేశానంతరము అక్కడ చేసిన తీర్మానములు అందరికీ అవసరమైనవి పంపినచో పరిశీలించబడును. ఎవరైనను అర్చకులకుపయోగించు కోర్సు తీర్పులు, ఎండోమెంటు డిపార్టుమెంటు వృత్తరువులు పంపినచో వాటిని వేయబడును.

బాలల పజిల్‌ను బాలుర కొరకు కొంత అభివృద్ధి పరచవలసియున్నది. ఈ పత్రిక ముఖ్యముగా వైఖానస దివ్య సిద్ధాంత ప్రచారము కొరకు ఏర్పరచబడినది బాలురకు కూడ ఆ విజ్ఞానము తేలిక భాషలో చెప్పవలసియున్నది.

పత్రికను దినదినాభివృద్ధిగా చేయుటకు రచయితలు, పాఠకులు చూపుచున్న ఆదరము సంతోషకరముగా యున్నది ఎక్కువమంది చందాదారులను చేర్చుటయు, ప్రకటనలు పంపుటయు చేసి అందరూ పత్రిక ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచవలసిందిగా కోరుచున్నాము.

D. వినయసాచార్యులు
సంపాదకులు

వైఖానస యూత్ ఫోరం ఆంధ్రప్రదేశ్ రి.నెం. 25/93 విజయవాడ

విజ్ఞప్తి

రాష్ట్ర వైఖానసయూత్‌ఫోరం చతుర్థ వార్షికోత్సవము 1996, ఫిబ్రవరి నెలలో, రాజమహేంద్రవరములో చేయదలచినాము. ఈ వార్షికోత్సవమునందు 1995-96 విద్యాసంవత్సరములో, వైఖానస ఉత్తమ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహక మెరిట్ మెడల్స్ యిచ్చుటకు నిర్ణయము జరిగినది. 1995-96 విద్యా సంవత్సరములో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైనవారు చాలామంది, వారి మార్కులిస్టు కాపీలు మాకు పంపియున్నారు ఇంకా ఎవరైనా మార్కులిస్టు కాపీలు పంపవలసినవారు ఉన్నచో ది. 30 10-96లోపుగా ఈ క్రింది చిరునామాకు పంపవలసినదిగాకోరుచున్నాము. ఆగమము, 7,10, తరగతులు. ఇంటరు రెండవ సంవత్సరము. డిగ్రీ చదివినవారు, ఇంజనీరు, వైద్యం, సాంకేతిక మరియే ఇతర కోర్సులో చదివిన వారైనను ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైనవారు వారి మార్కులలిస్టు జిరాక్సు కాపీలు పంపించవలెను. మాకుచేరిన మార్కులలిస్టుల మంచి ఆయా తరగతులలో అత్యధిక మార్కులొందినవారికి పోత్సాహక పతకములు ఇవ్వబడును.

1996-97 వం॥ పైపు పరీక్షలకు వెళ్ళు బీద వైఖానస విద్యార్థులకు పరీక్ష ఫీజు, వైఖానసయూత్ ఫోరంవారు కట్టుటకు నిర్ణయించినారు కమక పేద వైఖానస విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకొనవమని. వారియొక్క పూర్తి చిరునామాతో వారియొక్క ఆర్థిక పరిస్థితి తెలియజేయుచు బాబు వ్రాయవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు

డా॥ టీవి శ్రీనివాసకృష్ణ

అధ్యక్షులు

పమిడికూరు (కృష్ణాజిల్లా), 1/46-18. కామకోటినగర్, విజయవాడ-520012

వంప్రదించవలసిన చిరునామా :

శ్రీ అగ్నిహోత్రం చక్రధరాచార్యులు

ప్రధాన కార్యదర్శి

BOOK POST

PRINTED MATTER

To

Sri .....

.....

.....

.....

Edited, Printed & Published by D. Vikhanasacharyulu, Secretary, Sri Vaikhanasa Divya Sidhanta Vivardhini Sabha, Tirumala. Printed at Vani Press, Vijayawada-520 002

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

"భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్"

వ్యవస్థాపకులు : కీ॥శే॥ "బాలకవినిధి" దీవి శేషాచార్యులు

శ్రీ వైఖానస దివ్యసిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

సంపాదకులు : దీవి విభవసాచార్యులు

సంపుటి : 1 నవంబరు 1996 సంచిక - 9



శ్రీశ్రీ రామానుజాచార్య వాసుదేవాచార్య స్వామివారు, అయోధ్య (ఉత్తర ప్రదేశ్) ది 11-10-96 న శ్రీ విభవసాశ్రమము సందర్శించిన సన్నివేశము.

సంపాదకులు :
దీవి విభుసన్నాచార్యులు

ఉప సంపాదకులు :
వేదాంతం రామకృష్ణమాచార్యులు
అగ్నిహోత్రం రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :
A. శ్రీనివాసాచార్యులు
దీవి వెంకట్రామాచార్యులు
A. Y. నరసింహాచార్యులు
P. వెంకట రమణాచార్యులు

చందా వివరము

మహారాజ పోషకులు	రు. 5000/-
రాజపోషకులు	రు. 2500/-
పోషకులు	రు. 1116/-
జీవిత చందా	రు. 500/-
సంవత్సర చందా	రు. 60/-
విడి పత్రిక	రు. 5/-

ఈ పత్రికలోని రచయితల అభిప్రాయములు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గాని, సంపాదకవర్గము గాని, శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త విచక్షణీ సభవారు గాని వాటికి బాధ్యత వహించరు.

విషయసూచిక

		పుట
1	సంపాదకీయం	1
2	వేదమన్త్రాః	3
3.	వరమ పవిత్రమైన యజ్ఞోపవీతము	5
4	భారతీయ తత్త్వశాస్త్రము-వంశీప్రవరయిము	10
5.	ఉన్నతాధికులు అమ్మోన్నే ఆలయాలు అధోగతే !	13
6.	సమూర్ధ్వాధాన	15
7.	'గోవిందనామ వైశిష్ట్యం'	19
8.	వానప్రస్థాశ్రమము	22
9	S V D.S.V. సభాకార్యక్రమముల సమీక్ష	24
10	విశ్వజనని ! నమోస్తుతే !	26
11.	అర్చకత్వము-సుప్రీంకోర్టు తీర్పు	28
12.	పండిత దీవి గోపాలాచార్యులు గారి జయంతి	32
13.	సుభాషితములు	34
14.	అర్చకుల తక్షణ కర్తవ్యం	35
15.	భాగవత పద్యగాథావళి	37

ఉత్తర, ప్రత్యుత్తరములు, వ్యాసములు, చందాలు, వగైరా పంపవలసిన చిరునామాలు :

శ్రీ వైఖానస పత్రిక
S.V.D.S.V. సభ కార్యాలయం
రింగురోడ్డు-తిరుమల
చిత్తూరు జిల్లా
Pin : 517 504

శ్రీ వైఖానస పత్రిక
వైద్య సేవాసదన్,
రాజీ యువరాజ్ ఎదురుగా
గాంధీనగర్, విజయవాడ
Pin : 520 003

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామివారు తిరుములలోని
శ్రీ విభవసాశ్రమము ది 11-10-96 న సందర్శించి శ్రీ విభవోత్సవ నిండ్రులకు
అర్చనలు జరిపించి వస్తున్న దృశ్యం.

అమృతసర్, స్వర్ణదేవాలయ అకల్‌తక్ట్ సద్గురు సాహెబ్ మంజీత్ సింగ్‌జీ
ది 11-10-96 న శ్రీ విజ్ఞానసాగరము చదివించి విజ్ఞులో మునీంద్రులకు
అర్చకాదికములు జరిపించిన సన్నివేశము.

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

వ్యవస్థాపకులు : కీ॥శే॥ "బాలకళానిధి" దీవి శేషాచార్యులు

"భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్"

సంపుటి : 1 నవంబరు 1996 సంచిక - 9

సంపాదకీయము

శ్రీ వైఖానసాగమ గ్రంథములు ఎక్కడెక్కడ ఏయే పుస్తకములు దొరుకునో తెలుపమని కొందరు జాబులు వ్రాయుచున్నారు ఇంతవరకు అచ్చువేసిన వాటిలో ఎవరెవరి దగ్గర ఏ గ్రంథములు ప్రస్తుతము అమ్మకమునకు గలవో వాటి వివరములు, వాటి ఖరీదు, ప్రాప్తిస్థానము (పూర్తి చిరునామా) వ్రాసినచో ఆ వివరములు రాబోవు సంచికలో ప్రచురించగలము. శ్రీ వికనసాచార్యుల వారు నలుగురు శిష్యులతో గల వర్ణ చిత్రము యొక్క ఫొటో 15cm × 10cm (ధర ఆరురూపాయలు) తిరుమలలోని శ్రీ వికనసాశ్రమములో లభ్యమగును. శ్రీ ఆచార్యుల వారి రంగులఫొటో 15cm × 10cm (తిరుమల శ్రీ వికనసాశ్రమములోని మూలమూర్తిది) కావలసినవారు (ధర ఆరురూపాయలు) తిరుమలలోని సభ ఆఫీసుకు వ్రాయవలయును. సాదాపోస్టులో పంపబడును.

ఆంధ్రప్రదేశ్‌లో చాల చోట్ల శ్రీ ఆచార్యులవారి విగ్రహములు ప్రతిష్ఠించబడియున్నవి. కొన్ని చోట్ల ఒక్క శ్రీ ఆచార్యుల వారిని, మరికొన్ని చోట్ల నలుగురు శిష్యులతోను ప్రతిష్ఠించియున్నారు. విశేషాలంకారములు లేకుండా తీసిన ఫొటోలు(తెలుపు నలుపువి గాని రంగుల ఫొటోగాని) శ్రీ వైఖానసదివ్య సిద్ధాంత నిధి సభ, తిరుమల వారికి పంపవలయును. ప్రస్తుతము ఒక ఆల్బమ్‌లో యుంచి, వివిధ ప్రాంతములనుండి తిరుమలకు వచ్చిన వారికి చూపించబడును. ధనము కలిగి యింకా కొంతమందికి స్ఫూర్తి కలిగి వారి వారి గ్రామములలో శ్రీ ఆచార్యుల విగ్రహ ప్రతిష్ఠ చేయవచ్చును. తర్వాత వాటినన్నిటిని చేర్చి ఒక చిన్న పుస్తక

రూపములో ప్రచురించవచ్చును. ఆ ఫోటోలలో శ్రీ స్వామి వారి మూర్తులు మాత్రమే పుండవలయును. అనగా అర్చక స్వాములు కొంచెం ప్రక్కగా యుండవలయును. పంపవలసిన వివరములు.

1) గ్రామము పేరు, మూర్తి చిరునామాతో

2) ఏ ప్రధాన దేవాలయములో ప్రతిష్ఠించబడినది.

3) ఏ సంవత్సరములో ప్రతిష్ఠించినది. (తెలియకపోయిన పరవాలేదు)

4) శిల్పి పేరు, అతని గ్రామము.

5) ప్రధాన అర్చకుల పేరు. (ఇబ్బందికరమైనచో వ్రాయవలదు).

6) ఉత్సవమూర్తులు వున్నవా ?

శ్రీ వికనస స్తోత్రములు, అష్టోత్తరశత, సహస్రనామావళులు ఆయా ప్రాంతములందు లభ్యముగు చున్నది లేనిదీ కూడ తెలువవలయును. కొందరు సహస్ర నామావళి కావాలని వ్రాస్తున్నారు. రాబోవు సంవత్సరము నుంచి శ్రీ వికనస జయంతి అన్ని హంగులతో అన్ని ప్రాంతములలో ఘనముగా జరుగవలెననే ఆకాంక్షతో యిప్పటినుంచే ఈ ప్రయత్నములు శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభవారు చేబట్టు చున్నారు. ఈ కార్యక్రమమునకు అందరి సహకారము అభ్యర్థించు చున్నాము.

—దీవి వికనసాచార్యులు

వికనస తాంబూలము

కృష్ణాజిల్లా కుందేరు వాస్తవ్యులు డాక్టర్ A.V.G. కృష్ణమాచార్యులుగారి ధర్మపత్ని శ్రీమతి అద్దేపల్లి రాజ్యలక్ష్మమ్మగారి పరమపదోత్సవం ది. 12-10-96న జరిగిన సందర్భంలో వీరి కుమారులు A.V.L. నరసింహాచార్యులు, A. ప్రసాద్, A. ప్రేమకుమార్ గార్లు శ్రీ వికనస తాంబూలముగా రు. 58లు యిచ్చినారు. స్వర్గస్థులైన శ్రీమతి రాజ్యలక్ష్మమ్మగారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చుగాక.

వేదమన్త్రాః

"ఓమ్ శన్నో మిత్రః శంవరుణః శన్నో భవత్వర్యమా ।
శన్న ఇన్ద్రో బృహస్పతిః శన్నో విష్ణురురుక్రమః॥

అర్థము. ఋ ౧-౯౦-౯

(ఓమ్) ఓంకార శబ్దము పరమేశ్వరుని పరోత్తమ నామము.

ఇందలి అ, ఉ, మ్ అను మూడక్షరములు కలసి యొక (ఓమ్) సముదాయమైనది. ఈ నామమునుండి ఆ పరమాత్మకు అనేక నామములు పొడమచున్నవి. అది ఎట్లనగా.

అకారము : విరాట్, అగ్ని, విశ్వాది నామములకును.

ఉకారము : హిరణ్యగర్భ, వాయు, తైజసాది నామములకును

మకారము : ఈశ్వర, ఆదిత్య, ప్రాజ్ఞాది నామములకును వాచకములును; గ్రాహకములును అయియున్నవి.

ఇట్లే వేదాది సత్యశాస్త్రములు కూడ స్పష్టముగా వ్యాఖ్యానించి యున్నవి. గాన నీ నామములన్నియు ఆ పురుషోత్తమునివే.

(ఉరుక్రమః) మహా పరాక్రమ యుక్తుడును, (మిత్రః) అందరకు సుహృదుడును అనగా అవిరోధియును, (శమ్) సుఖకారకుడును, (వరుణః) పరోత్తముడును, (శమ్) సుఖ స్వరూపుడును (అర్యమా) న్యాయాధీశుడును (శమ్) సుఖ ప్రచారకుడును, (ఇంద్రః) సకలైశ్వర్యవంతుడును (శమ్) సకలైశ్వర్య దాయకుడును (బృహస్పతిః) అందరకు నధిష్ఠాతయు (శమ్) విద్యాప్రదుడును (విష్ణుః) అన్నిటియందు వ్యాపకుడును అగు ఆ పరమాత్మ (నః) మాకు కళ్యాణ కారకుడు (భవతు) అగుగాక.

నమోబ్రహ్మణే, నమస్తే వాయో, త్వమేవ, ప్రత్యక్షం బ్రహ్మాసి
త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసాదివ్యమి, ఋతం వదిష్యామి
సత్యం వదిష్యామి । తన్మామవతు, తద్వక్తార మవతు
అవతు మామవతు వక్తారం ॥ఓం శాన్తిః శాన్తిః శాన్తిః॥

తైఆ ౩—౦

(వాయోతే బ్రహ్మణే నమోస్తు) విరాజమానుడును, అన్నిటి కంటె గొప్పవాడును, అనంత బలయుక్తుడునగు పరమాత్మకు బ్రహ్మమునకు మేము నమస్కా-

రించుచున్నాము. ఓ పరమేశ్వరా (త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి) నీవే అంతర్యామి రూపముచే ప్రత్యక్ష బ్రహ్మమవు. (త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మావదిష్యామి) నీవే అంతటా వ్యాప్తమై అందరకు నిత్య ప్రాప్తుడవు. గాన నేను నిన్నే ప్రత్యక్ష బ్రహ్మమని చెప్పుచున్నాను (ఋతం వదిష్యామి) వేదస్థము యదార్థమునైన నీ నీ యాజ్ఞ నందరకు నుపదేశము చేయుము నాచరించెదను. (సత్యం వదిష్యామి) సత్యమే చెప్పెదను. సత్యమే నిచ్చెదను. సత్యమే చేసెదను. (తన్మామవతు) అట్టి నన్ను నీవు రక్షింపుము (తద్వక్తారమవతు) నీ యాజ్ఞయే ధర్మము. నీ యాజ్ఞ యందు నా బుద్ధి స్థిరమై ఎన్నటికిని విరుద్ధము గాకుండునుగాక. అప్పుడును సత్య వక్తయు నగు నన్ను రక్షింపుము (అవతు మామవతు వక్తారమ్) ధర్మమునందు సునిశ్చితుడనై, యధర్మమును సదా తిరస్కరించు చుండునట్లు నాయందు గృప దయ చేయుము.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః : దీనియందు మూడు పర్యాయములు శాంతి పాఠకుండుటకు ప్రయోజనము.

సంసారమందు మూడు విధములగు దుఃఖములున్నవి.

ఒకటి ఆధ్యాత్మికము : అనగా ఆత్మయందును, శరీరమందును, అవిద్య, రాగము, ద్వేషము, మూర్ఖత, జ్వరము మొదలగువానిచే గలుగునది.

రెండవది అధిభౌతికము : అనగా శత్రు, వ్యాఘ్ర సర్పాదులచే గలుగునది.

మూడవది అధిదైవికము : అనగా అతివృష్టి, అనావృష్టము, అత్యుష్ణము, మనస్సుయొక్కయు, ఇంద్రియముల యొక్కయు అశాంతిచే గలుగునది.

ఈ క్లేశముల నుండి నీవు మమ్ము దూరము జేసి కళ్యాణ కారకమగు కర్మములయందు సదా ప్రవర్తిప జేయుము. నీవు కళ్యాణ స్వరూపుడవు. ప్రపంచ మునకంతకు కళ్యాణ కర్తవు. ధార్మికులకుగళ్యాణము నిచ్చు వాడవు. కాబట్టి సమస్త జీవులను, అధర్మమునువదలి ధర్మము నాచరించి దుఃఖముల నుండి దూరులై పరమానందమును బొందునట్లు నీవే నీ కరుణచే సమస్త జీవుల హృదయమందును ప్రకాశింతువుగాక !

సంకలనము :

— భండవిల్లి వెంకటాచార్యులు

మల్లయ్యగ్రహారం,

కాకినాడ – 533 004,

తూ. గో. జిల్లా (ఆం. ప్ర)

పరమ పవిత్రమైన యజ్ఞోపవీతము

యజ్ఞోపవీతమును గురించి వేద మంత్రములు చెప్పుచున్నది.
"యజ్ఞోపవీతం పరమం పవిత్రం, ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్
ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం, యజ్ఞోపవీతం బలమస్తు తేజః॥"

మానవునికి, ఆయుష్యమును, తేజస్సును, పవిత్రతను, పరిశుభ్రతను, బలమును చేకూర్చునిమిత్తమై బ్రహ్మ ముందుగనే యజ్ఞోపవీత పరికల్పన చేసెను. దానిని ధరించిన మానవుడు పై నుదహరించిన శుభలక్షణములతో శోభిల్ల గలడని బ్రహ్మదేవుని ఆకాంక్ష. మానవుడు శుభముహూర్తమందు, సంస్కారవంతుడై దానిని ఎడమ భుజమందు ధరించగా అది కుడివైపునకు వ్రేలాడుచుండును. యజ్ఞోపవీత సంస్కారమందు ఉపనయన క్రతువులో యజ్ఞోపవీతం ఒక పర్యాయం ధరించబడగా, జీవితాంతము అది నిలిచియే యుండును. పునః దానిని ధరింపజేయు ఆచారమెచ్చటను లేదు.

తల్లి గర్భమందు శిశువు ఏర్పడి నప్పటి నుంచీ, శిశువు భూమి మీదపడగానే ఆకలి బాధను నివారించుటకై బ్రహ్మ ముందుగనే తల్లి యందు స్తన్యమును సిద్ధపరచియుండగా, శిశువు అమృతోపమానమై ఆ స్తన్యమును త్రాగి ఆనందపడుచుండును. అటులనే బ్రహ్మ తాను సృజించిన ప్రాణికోటి సుఖముగా నుండగలందులకై, ఉత్తమమయిన మానవ సృష్టిచేసి, ఆ మానవులు సుఖశాంతులతో తులదూగుటకై, యజ్ఞములను సృష్టించెను యజ్ఞములతో పాటు ప్రజలను కూడ సృష్టించెను. "సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా, పురోవాచప్రజాపతిః. అనేన ప్రసవిష్యధ్వ మేషవోఽ స్త్విష్ట కామధుక్" మీ మీ అవసరములను, కోరికలను తీర్చుకొనుటకై వేదోక్తమయిన యజ్ఞకర్మల ద్వారా, ఆ యా దేవతలను, భజించవలెను. వారి వలన భూమి వర్షధారాలతో సూర్యకాంతులతో సస్యశ్యామలమయి భూలోక స్వర్గముగా రూపొందును. అని బ్రహ్మ ఆశీర్వదించెను. అలాంటి యజ్ఞములకు, ఉత్తమోత్తమమయిన పుణ్యకర్మలను అనుష్ఠించుటకు యజ్ఞోపవీతధారణ నొంది యగును.

మూడుముడులు, 9 పోగులు గల ఒక దారపు పుంజమును భుజమున వ్రేలాడ వీసినంత మాత్రచుననే,, ఆయురారోగ్యాది ఫలితములు లభించునా? ఎట్టుల లభిం

చును ? పరిశీలన మొనర్చవలసి యుండును. యజ్ఞోపవీత సంకేతమెమో తెలుసు కొనవలసి యుండును. ఏపనియైనా చేయబోయేముందు దానిని గుర్తించిన పూర్తి పరిశీలన గావించి, ఆ పని చేసినపుడు మనసు దాని యందు బాగా లగ్నమగును. అలాగాక గ్రుడ్డిగా అనుసరించినపుడు, దాని వలన ఫలము లభించదు. లభించినా స్వల్పమే. మానవ మనస్సు యొక్క శక్తి అనంతమయినది. పైగా ఆ మనసు అతిచంచల స్వభావము కలది. ప్రకృతిలోని ప్రతి వస్తువు దానిపై ప్రభావము చూపు చుండును. అనగా ప్రకృతి లోని వస్తువులపై దానికి మోజు కలిగినపుడు, అది ప్రభావితమగుచుండును. ఈ విషయమును గ్రహించిన మహర్షులు, ప్రకృతిలోని కొన్ని ప్రదేశములు, కొన్ని వస్తుపులు, దైవీభావప్రేరణచేత మానవ మనసును ప్రభావితం చేయగలవని గ్రహించిరి. అలాంటి వాటిలో హిమాలయాది పర్వతములు, గంగా మొదలగు నదులు, పుణ్యక్షేత్రములు, సాలగ్రామములు, శివలింగములు, నర్మద బాణములు, దక్షిణావర్తి శంఖములు, రుద్రాక్ష తులసి మొదలగు పూసలు, ఇటుల ఎన్నో కలవు. వాటి సంసర్గము చేత మనసు ప్రభావితమై, దైవీ భావనలతోనిండును. ఎవరి భావములు పవిత్రములో వారుచేయు కర్మలున్నూ పవిత్రములై యుండును. పవిత్ర కర్మల వలన తాను పవిత్రతగుటయే కాక, యితరులను గూడ పవిత్ర పరచును. ఏ పని చేయుటకయినను శ్రద్ధా విశ్వాసములు అవసరము. ఈ శ్రద్ధా విశ్వాసములే పార్వతీపరమేశ్వరులు. "భవానీశంకరౌవన్దే శ్రద్ధా విశ్వాస రూపిణౌ యాభ్యాం వినానపశ్యంతి, సిద్ధాః స్వాంత స్థమీశ్వరం" (తులసీదాసు). శ్రద్ధా విశ్వాసములు లేక తన అంతస్థులోనే ఉన్న భగవంతుని ఎవరును దర్శించ లేరు పార్వతీ పరమేశ్వర రూపులయిన శ్రద్ధా విశ్వాసములు, వాక్కు అర్థముల వంటివి. అర్థములేని శబ్దముండదు. శబ్దము లేక అర్థముండదు. అందుకనే కాళిదాసు "వాగర్థా విన సంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే జగతఃపితరౌవన్దే పార్వతీ పరమేశ్వరౌ" అనివచించెను యజ్ఞోపవీతధారణయందును, ఆ శ్రద్ధా విశ్వాసములే అవసరమని వేరుగా చెప్పనవసరంలేదు. భౌతికమయిన అత్యల్ప వస్తువులే, జ్ఞానదృష్టితో పరిశీలన మొనర్చిన, వాటివిలువ ఇంత అంత అనిచెప్పలేము. ఎటులన భగవద్గీత కొన్ని కాగితముల కూర్పు మాత్రమే. దాని వెల అతి స్వల్పము. కాని జ్ఞానదృష్టితో పరిశీలించినపుడు, అందులో ఇమిడియున్న జ్ఞానం విలువ అనంతము. ఆ విధమైన జ్ఞానదృష్టితో దానిని, గ్రహించిన మానవుడు తనను ఎంతో అదృష్టవంతుడుగ భావించును జ్ఞానపీఠం బహుమతిని పొందిన విద్వాంసుడు ఆ బహుమానమును సూచినపుడు తన జన్మసార్థకమయినదిగా భావించును. మిలిటరీ Commanders

వారు పొందిన Badges ధరించినపుడు, ఆనందోల్లాసములతో వారి మనసు ఊగి పోవుచుండును భగవంతుని ప్రతిమను, విగ్రహమును దర్శించిన భక్తుకు, భక్తి తన్మయత్వమును పొందును ఇచట భౌతిక పదార్థములను భౌతిక దృష్టితో చూచినపుడు వాటి విలువ చాలా స్వల్పము కాని వాటి స్పర్శ, సంయోగములచేత జనించిన మానసిక ఆనందము, ఉల్లాసములతో వాటివిలువలు లెక్కించలేనివి. పర్యవసానము ఏమనగా, అత్యల్పమైన భౌతిక పదార్థస్పర్శన, సంయోగముల చేత మనను నిరంతరము ప్రభావితమగుచుండును అలా ప్రభావితం చేయగల శక్తి వాటికి కలదు. Madam Blovetsky, "The Internal situation of the common thing" అను గ్రంథములో, భౌతిక పదార్థ అంతరాళమందు మన మనసును ప్రభావితం చేయగల దివ్యశక్తి కలదని, తన దివ్యదృష్టిచేత గ్రహించిన విషయమును వివరించినది. దివ్య జ్ఞానసమాజము వారు ఒక యజ్ఞము జరుపుచుండిరి. అందులో బ్లావెటాస్కీ ఆసీనురాలై తన దివ్యదృష్టితో యజ్ఞమయమందు సూక్ష్మలోకములో జరుగు విషయమును పరిశీలించెను. సాధారణ మానవులు యజ్ఞము చేసినపుడు పాడుపడిన కొంపవలె, ఒక యజ్ఞ మండపము అగుపించెనట. అదే యజ్ఞమును, యజ్ఞోపవీతం ధరించిన నిష్ఠపరులు చేసినపుడు ఒక దివ్యభవనము దివ్య యజ్ఞమండపముతో కూడినదై దర్శనమిచ్చెనట. దీనినిబట్టి తేలిన విషయమేమన యజ్ఞోపవీతధారులైన పవిత్ర పురుషులు చేసిన యజ్ఞమునకు దివ్య ఫలములు లభించునని. గాన యజ్ఞోపవీత ధారణమున సూక్ష్మలోక దివ్య ఫలములు అందుబాటులో నుండగలవు.

యజ్ఞోపవీతమన యజ్ఞ సూత్రము. సూత్రమన నూలుపోగు అను సామాన్యార్థమే కాక, మహత్తర విషయములను అతి సూక్ష్మముగా సున్నితముగా ఇముడ్చుకొనిన వాక్యాంశములను కూడ సూత్రములని అందురు. బ్రహ్మసూత్రములు, గుహ్య సూత్రములు ఉపనిషత్ సూత్రములు ఈ కోవకు చెందినవే. అవి చూచుటకు అతి సామాన్యముగా కనుపించును. అందలి భావగాంభీర్య మింతని వచించలేము. యజ్ఞోపవీతమున్ను అలాంటి సూత్రమే. అందులో ఎంతో విశిష్ట జ్ఞానమును మహర్షులు ఇమిడ్చి యుంచిరి. అనంత దివ్యజ్ఞాన శాఖలకు, యజ్ఞోపవీత మొక సంకేతము. సంకేతములకు అది సారధి వంటిది. దాని పవిత్రతను, దానిని ధరించిన మానవుడు నిరంతరం కాపాడుచుండవలెను. దీర్ఘకాలం నుంచి మనం మరచిపోయిన జ్ఞానమును తిరిగి మనం గ్రహించగల అవకాశము కలిగించగలిగినది

యీ యజ్ఞోపవీతము. గాన యజ్ఞోపవీత సాంకేతిక అంతరార్థమును గ్రహించు అవసరం ప్రతి భారతీయునికి కలదు. బ్రహ్మ చతుర్ముఖుడు, విష్ణువు చతుర్భుజుడు. ఈశ్వరుడు పన్నగ భూషణుడు, కుమారస్వామి షణ్ముఖుడు, దుర్గ అష్టభుజి, కార్తవీర్యార్జునుడు సహస్రబాహువు, రావణుడు దశశీర్షుడు, గాయత్రి పంచముఖి, ఇటుల ఎన్నెన్నో రూపకల్పనలు పురాణ సాహిత్యమందు గలవు. వాటిలోని ఆ యా రూపములగాక, వాటి సంఖ్యయే ప్రాముఖ్యత కల్గియున్నది. బ్రహ్మ నాల్గు ముఖములు నాల్గు వేదములకు ప్రతీకలు. నాల్గు వేదములు నాలుగు విధములైన జ్ఞానధారలు. విష్ణువు చతుర్భుజములు, చతుర్విధ పురుషార్థములకు సాంకేతికములు. ఇటులనే ఆ యా సంఖ్యల సంకేతములను, వాటి భావములను గ్రహించవలసి యుండును తంత్రశాస్త్ర గ్రంథములన్నియూ సాంకేతిక శబ్దములతో కూడిన భాషలో లిఖించబడియున్నవి. విజ్ఞులైనవారు, ఆ యా సంకేతములను విశదీకరించిననే గాని, వాటి యదార్థ జ్ఞానమవగతం కానంతవరకు వాటి ప్రయోజనం శూన్యమనియే చెప్పవచ్చును యజ్ఞోపవీత నిర్మాణంలో కూడా సంఖ్యా పరమైన సాంకేతిక జ్ఞానమిమిడి యున్నది అది పూర్తిగా వివరించినచో అదియొక గ్రంథ రూపమును ధరించును. ఈ చిన్ని వ్యాసంలో అది సాధ్యపడదు గాన చాలా క్లుప్తముగా యజ్ఞోపవీత సంకేతములను తెలియపరచుచున్నాను.

యజ్ఞోపవీతం ధరించుటలో, ఎడమభుజం పైకుంచి, కుడి తొడవరకు వ్యాపించియుండి, అందులో గల 3 ముడులు హృదయస్థానము స్పృశించుచుండును శరీర నిర్మాణమందు వామపార్శ్వం శక్తికి నిలయం. అందుకనే అర్ధనారీశ్వర రూపమందు శక్తిని ఎడమ భాగమందు చూపబడును. విష్ణువు లక్ష్మిని (హృదయ స్థానమందు) తన వక్ష స్థలమం నిలుపుకొనెను. వామపార్శ్వము శక్తికి, ఐశ్వర్యమునకు కేంద్రము భారము భుజముపై మోయుచుండగాన (భుజము) వామ భుజమును యజ్ఞోపవీత మధిష్ఠించి, "నీవు నిరంతరం శక్తి సమన్వితుడవై యుండుము. శక్తి సామర్థ్యముల వలనే నీకు ఐశ్వర్యము (లక్ష్మి) సంప్రాప్తించగలదు" అని ప్రబోధించును. మానవుని గమనమునకు ఊరువులు (తొడలు) ప్రముఖ పాత్ర వహించును. ఊరువుల బలం లేనివాడు అనూరుడు అగును. అనూరుడు పురాణములలో గరుడుని అగ్రజుడై సూర్య రథమును నడిపించు చుండును. ఆయనకు తొడలు లేవు. ఉదయించు ప్రథమ సూర్యుని దర్శించాడని, అప్పుడు అనూరుడు రథముపై నుండును గాన, చూడరాదని పెద్దలు చెప్పుచుందురు. ఇందులోని విజ్ఞాన విశేషము

మరియొకచోట వివరించబడును. ఇచ్చట మానవుడు శక్తి వమన్వితుడై, జీవితంలో కొట్లుపాటు పడని దృఢగమనం చేసి, ఐశ్వర్య ప్రాప్తిని పొందుమని యజ్ఞోపవీతం నాభిప్రదేశము నుంచి, కుడి తొడపరకు ప్రేలాడుచు, తన మూక భాషలో మానవుని హెచ్చరించుచుండును. వామపార్శ్వం శక్తికి విలయమైనందుననే భగవంతుడు సర్వ శరీరమునకు, రక్తమును ప్రవరింపజేయగల హృదయ కోశమును, వక్షస్థల మందు ఎడమ భాగములో నిర్మించెను. ఆ హృదయకోశము శిశువు తల్లి గర్భ మందుండగనే తన పనిని ప్రారంభించి, జీవుని తుది శ్వాసవరకు పని చేయుచునే యుండును. అవిశ్రాంతమైన యీ హృదయకోశ స్థానమందే, యజ్ఞోపవీతములోని 3 ముడులు అధిష్ఠించి యుండవలెను ఆ ముడులు స్థానభ్రష్టత్వమొందిన, జీవిత భ్రష్టత్వమునకు కూడ అవకాశ మేర్పడును (విద్యుచ్ఛక్తి, Positive, Negative కరెంట్సు కలిగియుండును. మానవ శరీరమందు గల విద్యుత్తున్నూ, కుడి ఎడమ భాగములందు Positive, Negative కరెంట్సు కల్గియున్నది. (సశేషం)

డా॥ పి. నరసింహాచార్య,
ఒంగోలు.

శ్రీ వికనస తాంబూలము

ప్రకాశంజిల్లా, ఒంగోలు వాస్తవ్యులు శ్రీమాన్ డాక్టరు గంజాం శ్రీనివాస మూర్తిగారి జ్యేష్ఠ కుమారుడు చిరంజీవి డాక్టర్ రమణీవ్‌కు బెంగుళూరు వాస్తవ్యులు శ్రీమాన్ డాక్టరు నారాయణం గోపాలకృష్ణమాచార్యులుగారి ద్వితీయ కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి స్వాతిని ఇచ్చి జరిగిన వివాహ సందర్భముగా ది. 22-9-96 ఒంగోలులో జరిగిన రిసెప్షన్‌కు వైఖానస ప్రముఖులందరు వచ్చి నూతన వధూవరు లను ఆశీర్వదించారు. ఈ సందర్భముగా శ్రీమతి శోభారాజ్ & పార్టీ వారిచేత భక్తి సంగీత కచేరి జరిపించారు. ఈ వివాహ సందర్భముగా శ్రీ వికనస తాంబూలముగా రూ. 116లు సమర్పించిరి. శ్రీ వద్మావతి శ్రీనివాసులు నూతన దంపతులకు సరళ సౌభాగ్యములు కలిగించుగాక-

భారతీయ తత్త్వశాస్త్రము - సంక్షిప్త పరిచయము

మానవుడు జ్ఞానం వచ్చిన తరువాత తననుగూర్చి, పరిసరములను గూర్చి, సృష్టినిగూర్చి, భగవంతుని గూర్చి ప్రశ్నలు వేసుకొంటూ, కొన్నింటికి సరియైన సమాధానములను వివరించ గల్గినాడు. ఈ విధమైన ఆలోచనలు తాత్త్విక చింతనగా పరిగణించబడినవి. దార్శనికులు తాము తపోబలంచేత గ్రహించి వివరించిరి. దర్శనమంటే "దృశ్యతే అనేనేతి దర్శనం" అనగా దేని వలన చూడబడునో అది దర్శనము ఇందలి విషయములన్నియు నిజస్వరూపము, యదార్థత్వము కాబట్టి దాన్ని తత్త్వశాస్త్రం అన్నారు. దార్శనికులు దీనిద్వారా, ఆత్మానందం, బ్రహ్మజ్ఞానం పొందిరి. ప్రతివారికి ఈ తత్త్వశాస్త్ర పరిజ్ఞానం కొంతైన అవసరమన్న దృక్పథంతో పరిజ్ఞానం కలిగించాలనే ఉద్దేశంతో సంక్షిప్తంగా వివరించుటకు ప్రయత్నించెదను.

తత్త్వశాస్త్రము అనేక పేర్లతో పిలువబడుచున్నది. దర్శన శాస్త్రమని, వేదాంత శాస్త్రమని, కౌటిల్యుడు ఆన్వీక్షికి అని, మనువు చెప్పింది కావున మనుశాస్త్రమని, సంసారహేతు నివృత్తి అని శంకరుడు, బ్రహ్మసాయుజ్య విద్య అని రామానుజుడు. "తత్త్వం నారాయణః పరః" అనుశ్రుతి ననుసరించి మరీచి, పరబ్రహ్మం, పరమాత్మ అయిన నారాయణుని అవగతం చేసుకొనుట "జ్ఞానం తత్త్వమని, (తస్యభావస్తత్వమితి) నిర్వాణ సోపానాలకు ధారితిసే శాస్త్రం అని బౌద్ధులు ఈ విధంగా తాము పొందిన ఆనందానుభూతితో నిర్వచించిరి.

తత్త్వశాస్త్రము ఈ క్రింది విషయములను పరిష్కరించుటను గూర్చి తెలుపును.

1. భగవంతుడు అస్తిత్వము 2. విశ్వములో మానవుని స్థానం ఏమిటి. 3. జ్ఞానమనునది ఎచ్చటనుండి లభించును. 4. నిజమైన సుఖసంతోషము లేవి. 5. సృష్టి అంతా ఎట్లు నడుచుచున్నది 6 మరణానంతరం జరిగేది ఏమిటి. 7. ఆత్మ విచారణ 8. పాపపుణ్యాలు. 9. ఏది అనలైన సత్యము. 10 మంచి చెడ్డలు అనువానికి సరియైన నిర్వచనము, మొదలగు యింకా అనేక ప్రశ్నలను గూర్చి వివరించి సమాధానములు చెప్పును. ఈ ప్రశ్నలకు అనాదిగా సమాధానములు కొన్ని లభించినను యింకను చాలా వాటికి సమాధానములు పరిష్కారములును కావలసియున్నవి. భూత, భవిష్యత్, వర్తమానకాలములలో వీటిని గూర్చి, చర్చజరుగుతూ ఉంది కావుననే ఇది తత్త్వశాస్త్రమని, వేదాంతం అని పిలువబడుదున్నది

తత్త్వశాస్త్రం అభివృద్ధి చెందిన మోట నాగరికత, సాంప్రదాయములు ఆలోచనాధోరణి. వైజ్ఞానిక దృక్పథము సంస్కారము అలవడును. భారతీయ, తాత్త్విక ఆలోచనలకు, ప్రాచీన కాలం నుండి విలువైన గ్రంథములు చాలా కలవు. భారతదేశ సంస్కృతి అనలు తాత్త్వికచింతనతోనే ప్రారంభమైనదంటే ఆశ్చర్యం లేదు. మనను నిత్యం సన్మార్గంలో నడిపిస్తున్నవి మంత్రములు. శిశువు జన్మించినప్పటి నుండి వివిధ దశలలో మనం చేయు సంస్కారములు, మరణానంతర కార్యక్రమములు అన్నియు వేదవిహితములే. యాంత్రికంగా మనం చేసుకొని పోవుచున్నాము. కొంచము తీరికగా ఆమంత్రార్థములను పరిశీలించిన వాటిలో అనేక మైన తాత్త్విక ధోరణులు కన్పట్టును. తత్త్వము అనగా ఒక విషయమును గూర్చి అసలైన జ్ఞానమును తెలుసుకొనుటయే కాని వైరాగ్య బుద్ధికాదు.

ఇంతటి హామత్తరమైన విషయాలను తెలిపేవి భారతీయ సంస్కృత వాఙ్మయంలోను, ఇంకను ఇతర ప్రాకృతాది భాషలోను చాలా కలవు. ఆత్మదర్శనానికి తత్త్వశాస్త్రం ఉపయోగపడుతుందని యాజ్ఞవల్క్యుడు చెప్పినాడు. ఆత్మదర్శనం వల్ల అమృతం లభించి ఈశ్వరసాక్షాత్కారం గోచరించుననని దర్శనములు చెప్పుచున్నవి. దార్శనికులు ఇంద్రియగోచరముకన్నా అతీంద్రియ దృష్టి చాలా గొప్పదిగా భావిస్తారు.

చతుర్వేదములు, బ్రాహ్మణములు, అరణ్యకములు, ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రాలు, దర్శన శాస్త్రాలు, కల్పసూత్రములు, పురాణములు భగవద్గీత మొ॥ అనేక గ్రంథములు తత్త్వశాస్త్రమునకు గూర్చి వివరించుచున్నవి.

ఇదే విధంగా వైఖానస సూత్రంలో విఖనస మహర్షి. మనకు తాత్త్విక దృష్టిని ప్రబోధించాడు. అసలు ఆగమమంతా అర్చావతారాలాపంలో సాక్షాత్కరింప జేసి మనలను తరింపజేసినారు. వీరి శిష్యులగు అత్రిచే రచింపబడిన 1. పూర్వ కంత్రం, 2. అత్రేయ తంత్రం 3. విష్ణుతంత్రం. 4. ఉత్తర తంత్రములు, భృగు మహర్షిచే రచింపబడిన అఖిలతంత్రం, పురాధికారం, మానధికారం, అర్చనాధికారం, పర్వాధికారం, నిరుక్తాధికారం. ప్రకీర్ణాధికారం, యజ్ఞాధికారం, వాసాధికారం, క్రియాధికారం, ఉత్తరతంత్రం, దిమానార్చనలో చెప్పబడిన చిత్రాధికారం ప్రతిగృహ్యాధికారం వాసాధికారంలోని ఖిలాధికారాలను, మరీచిప్రోక్తములగు జయసంహిత, ఆనంద సంహిత, సంజ్ఞానసంహిత, వీర సంహిత, విజయసంహిత, విమలసంహిత, జ్ఞానసంహిత అను ఎనిమిది సంహితలు, కాశ్యపునిచే చెప్పబడిన నత్యకాండ,

తర్కకాండ, జ్ఞానకాండ అనునవి వైఖానసాగమమునకు మూలగ్రంథములై ఈనాడు సమగ్రమైన శారీరక దైవిక సంబంధమగు క్రియలకు తోడ్పడుచున్నవి. ఈ గ్రంథములన్నియు తాత్త్విక చింతనలు గలవే. మరియు ఏ గ్రంథములకు అనేకమంది విపరణాత్మకమగు వ్యాఖ్యానములు వ్రాసిరి వీరు 1. నృసింహవాజపేయయాజి రచితములైన 1) వైఖానస కల్పసూత్రంలోని స్మార్త విభాగానికి వ్యాఖ్య 2) సకలాగమసార సంగ్రహమునకు ప్రతిష్ఠాధి దర్పణ (వ్యాఖ్య) 2) శ్రీనివాసము (శ్రీనివాసదీక్షితులు అను నామాంతరము) రచనలగు శారీరక సూత్రముల మీది 1) లక్ష్మీ విశిష్టాద్వైత భాష్యం. 2) ప్రతిమారాధన సమర్థించే "ఉత్తమబ్రహ్మ విద్య 3) వైఖానస కల్పసూత్రాల విశిష్టతను వివరించే "వైఖానస మహిమ మంజరి" వైఖానస గుహ్య సూత్రములకు వ్యాఖ్యానముగా "తాత్పర్య చింతామణి" 3) వైఖానస కల్ప సూత్రాలకు సుందరాజ ప్రయోగవృత్తి వ్యాఖ్యానము. 4)రఘుపతి భట్టాచార్యులు "మోక్షోపాయ ప్రదీపిక" మొదలగు గ్రంథములన్నియు తాత్త్విక చింతన ప్రబోధములే

పెదపూడినారాయణరావు
భాషాప్రవీణ, పి. ఓ. ఎల్.
M.A (తెలుగు) M.A (సంస్కృతం)
M.A (ఫిలాసఫీ)
గ్రేడ్ I తెలుగు పండిట్
పెదపాడు
W.G Z.P. High School

ఆధారములు.

1) విజ్ఞాన సర్వస్వము-దర్శనములు పుతములు 7వ భాగం
2) భారతీయతత్త్వశాస్త్రం
సమగ్ర పరిశీలన G సుందరరామయ్య
2) తత్త్వవేత్తలు-త్రిపురనేని గోపిచంద్
4) మనుస్మృతి
5) ఉపాధ్యాయుడు-వివిధ తాత్త్వికభూమికలు
5) వైఖానసాగమము. (ఆంగ్లం) యస్.కె. రామచంద్రరావు అనువాదం పోణంగి శ్రీరామ అప్పారావు)

ఉన్న భూములు అమ్మేస్తే ఆలయాలు అధోగతే!

ఈ ప్రపంచమంతా సుఖశాంతులతో ముందుకు సాగాలంటే నిరంతర మానవ కృషితోపాటు మానవాతీతమైన శక్తి (పరబ్రహ్మ, పరమాత్మ) కృప కూడా అవసరమే. అన్ని మతస్థుల వారు ప్రార్థించే భగవంతుని కృప పొందటానికి కర్మ ధ్యాన మార్గములనేవి రెండున్నాయి. వాటిలో కర్మమార్గం విశిష్టమైనదని గీతాచార్యుల ప్రబోధం. అట్టి కర్మాచరణకు వేదాలు మార్గదర్శకాలు. 'శన్నోస్తు ద్విపదే శన్నశ్చతుష్పదే' అనేది వైదిక సంస్కృతి కాగా 'లోకాస్సమస్తాస్సుఖినోభవన్తు' అనేది ఆర్ష సంప్రదాయం. ఇవి వేదోక్త కర్మాచరణకు పట్టుగొమ్మలు. ఈరోజుటిని పరిరక్షించేవి దేవాలయాలు. ఆగమశాస్త్రానుగుణంగా ఆలయాలు నిర్మించి అర్చనామూర్తిని అందులో ఆరాధించి వర్ధిల్లు ఇహపర సుఖాలను పొందటమే వీటి లక్ష్యం. పూర్వం రాజులు జమీందారులు సామాన్య ప్రజలు కూడా ఆలయ వ్యవస్థను గౌరవించి వాటిని పోషిస్తూ వచ్చారు. వాటిని ఆరాధిస్తూ భగవంతునికి భక్తునికి అనుసంధానంగా వుంటున్న అర్చకులను కూడా పోషిస్తూ వైదిక కార్యక్రమాలు తుంటుపడకుండా చూసేవారు కొన్ని దేవాలయాలలో అర్చకులతో పాటు, పాచక, పరిచారక, వాహనకారక, వాద్య, నర్తకాదులకు కూడా ఈనాము (భూము) లిచ్చి ఆ కుటుంబాలకు తరతరాలుగా జీవన భృతి కల్గించేవారు. ఆనాటి పాలకులు, ధనవంతులు ఆలయాలను నిర్మించి 'పరోపకారార్థం ఇదం శరీరం', 'ఆత్మవత్ సర్వభూతాని' అనే ఆర్యోక్తులను ఆచరణలోకి తేవడం ద్వారా సమాజానికి తమ శక్తి కొలది ఇహ పర సుఖాలను కలిగించేవారు. దాతలు దాతృత్వంలో ఇచ్చిన ఈనాములను అర్చకుడు అనుభవిస్తూ అప్రమత్తతతో మెలిగి ప్రజలను ఆధ్యాత్మికమార్గంలో మనలేలా కృషిచేసే వారు. కాలక్రమేణా ఈ వ్యవస్థలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. 1922లో బ్రిటీషు వారి పుణ్యమా! అని ఏ ఇతర మతానికి లేకుండా కేవలం హిందూ మతానికే వర్తించేలాగా ఒక చట్టం ఏర్పాటైంది. ఫలితంగా ప్రభుత్వ నేతలతో పాటు, ప్రజలలో కూడా ఆలయ వ్యవస్థపై దృక్పథంలో కొంత మార్పు వచ్చింది.

ఆలయాల్లోనే దేముడున్నాడా! గృహదేవతార్చన చాలదా! ఆలయాలకు భూములెందుకు? అర్చకులకు జీతం చాలదా? ఇత్యాది అభిప్రాయాలు ఉత్పన్నమవ టంతో పాటు రాజకీయ లబ్ధికోసం ఆలయ భూములను పేదలకు పంచిపెట్టాలనే వాదనలు కూడా సమాజంలో ప్రారంభమైనాయి. వీటిని అమలు చేయాలనుకునే నాయకులు కొన్ని విషయాలను లోతుగా పరిశీలించాలి. ఆలయ భూములను అమ్మితే ఆ డబ్బు పక్కదారులు పట్టి ఆలయాల నిర్వహణ దెబ్బతిని వ్యవస్థే చిన్నాభిన్న మౌతుంది. అర్చకుడికి జీతం ఇవ్వటం జరిగితే అందులో కూడా గ్రామస్థాయి రాజకీయాలు చోటు చేసుకుని అతను వృత్తికి న్యాయం చేయలేకపోవటం ద్వారా ఆలయ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది. నైతిక విలువలను కోల్పోయి తరచూ రకరకాల ఉపద్రవాలకు లోనవుతున్న నేటి సమాజం ఈ దుస్థితినుంచి బయటపడా లంటే ఆలయ వ్యవస్థ, అర్చనాదుల నిర్వహణ, అత్యంత ఆవశ్యకం అనేది వలువరి పెద్దల వాదన. ఇందుకోసం ప్రభుత్వం కొన్ని మార్పులు చేపట్టాలి. 1987 సంవత్సరపు 'యాక్ట్'ను, ఎండోమెంట్ బోర్డ్‌ను రద్దుచేసి భక్తులతో కూడిన ధర్మరక్షణ సమితిని ఏర్పాటు చేసి ఆలయ నిర్వహణ కొనసాగించాలి. 1968 సంవత్సరపు కాంప్రమైజ్ జి.వో.ను రాష్ట్రవ్యాప్తంగా అమలు జరిగేలా చూడాలని అర్చక సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. భూసంస్కరణల ద్వారా పేదలకు ఉచితంగా భూములను పంచుతూ కౌలుదార్లకు జిరాయితీ హక్కును కల్పించిన ప్రభుత్వం అర్చకులకు కూడా వారి నర్వీసు భూములపై (కాంప్రమైజ్ ద్వారా ఇచ్చినవి) జిరాయితీ హక్కు కల్పించి, వారికి వాటిపై రుణసౌకర్యం కల్పించిననాడు అర్చకుడి జీవనభృతికి ఏ ఆటంకం కలగదని కొందరి అభిప్రాయం. ఆలయభూము లను కౌలుదారీ చట్టం నుండి మినహాయించాలి. అలా కాకుండా ఆలయ భూములను అమ్మితే 'ఎలుక కోసం ఇంటికి నిప్పు పెట్టినట్లవుతుంద'ని కొంతమంది అర్చక పరిషత్‌కు చెందిన నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనా ఆలయ వ్యవస్థ గత వైభవాన్ని సంతరించుకున్ననాడు భారతీయ ధార్మిక వ్యవస్థ మూడు పువ్వులు ఆరుకాయలుగా దేదీప్యమానంగా ప్రజ్వరిల్లుతుందనడంలో సందేహంలేదు

- శ్రీ దీవి రామకృష్ణమాచార్యులు, పురుషోత్తపట్నం

సమూర్త్యారాధన

నిరుపమ గుణసిన్ధుర్నిత్య లక్ష్మీ సమేతో
నిఖిల నిగమ వేద్యో నిస్తులో వేంకటేశః
నిజచరణ సపర్యా భక్తరక్షేఘదక్షో
వసతు హృదయేమే స్వాంఘ్రిభక్త్యోతన్వన్

అనేక శతాబ్దాలు గతించినా ఐశ్వర్యోన్నతములైన మహా సామ్రాజ్యము లస్తమించినా సంస్కృతి కాలవాలమైన భగవదారాధనా చరణ విధానమును విడువకుండా ఉండే ఆదర్శ స్వరూపమే భారతదేశం.

మన పూర్వులు ప్రత్యక్షానుమాన ప్రమాణవాదులేకాక శబ్ద ప్రమాణమున కెంతటి గౌరవమునో ఉంచి వున్నారు ఈ శబ్ద ప్రమాణమునే వేదమని చెప్పుదురు. ఆ వేదము అస్యమహతో భూతస్య విశ్వశితమేతత్ తస్మాద పౌరుషేయం.

పరమాత్మ ఉచ్ఛ్వాస నిశ్వాసలే వేదము. బ్రహ్మ మొదలు ఋషుల వరకు గురుశిష్య పారంపర్యముగా వేదమును స్మరించినవారే కాని వేదమును సృష్టించిన వారు లేరని, అపౌరుషేయమని శ్రుతి పలుకుచున్నది. వేదాగమ శాస్త్రమందు పరమాత్మను గురించి తన్నివాసము మూర్త్యారాధన ఫలితము ఎటుల చెప్పబడుచున్నదో తెలిసికొనుట అత్యావశ్యకమైయున్నది.

యచ్చకించిజ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేపివా
అంతర్బహిశ్చతత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః

ఈ సమస్త ప్రపంచములో ఏది కనిపించుచున్నదో, ఏమి కాన రాకున్నదో వినవచ్చుచున్నదో వాని యందన్నిట లోపల వెలుపల నారాయణుడు వ్యాపించి యున్నాడని వేదము చెప్పుచున్నది. ఎటులనగా గాలిలో నుంచబడిన కడవ యందు లోపల వెలుపల గాలి యెటులున్నదో అటులనే భగవంతుడు ప్రపంచమునందున్నాడని ఎరుగవలెను.

పరమాత్మ పర, వ్యూహ, విభవ, అంతర్యామి అర్చా రూపముగా వేంచేసి యున్నారు.

పరమనగా : అప్రాకృత దివ్య వైకుంఠమునందు నివసించుచున్న దివ్య మూర్తిని నిత్యులగు అనంత, గరుడ విష్వక్సేనాదులకు మాత్రమే దర్శనావకాశం.

వ్యూహ : క్షీరసాగరమున జగత్ సృష్టికి మూలాధారమైన విష్ణు, పురుష, సత్య, అత్యుత, అనిరుద్ధ నామములచే వ్యవహరింపబడు భగవత్స్వరూపము. ఈ ప్రాకృత లోకమునం బొడమి భార్యామయ, పాశబద్ధులై దుష్కృత, సుకృత కర్మలనాచరించి తద్వారా పునర్జన్మంబుల నొందుచు కొంతకాలమునకు బ్రహ్మజ్ఞానము సంపాదించిన ముక్తులకు శేవనీయం.

విభవావతారః : రామకృష్ణాద్యవతారములు ఆ యా అవతార కాల సమ కాలికులకు లభ్యము.

అంతర్యామి : హృదయము లందుండెడిది రూపము. యోగశిద్ధి నొందిన వారలకు దెలియదగినవాడు.

అర్చావతారము : వైఖానసాది ఆగమోక్త ప్రకారము మూర్తులను ప్రతిష్ఠించి, తద్విధుల ప్రకారము మూర్త్యారాధన చేయుటయే అర్చావతారము. సకల జన సౌలభ్యమైన సకల కళ్యాణ గుణాకరమై విలసిల్లుచున్నది.

ఇదియే సాకార విధానము. పాంచ భౌతిక శరీరము వంటి మూర్తి కలవాడు కాదనియు, కర్మ నిబద్ధమైన ఆకార మెవ్వరికీ లేదో అతడు మూర్తి మంతుడని భావము. యజుర్వేదమునందు యతోవీరః కర్మణ్యాః స్సుదక్షో యుక్త గ్రామ జాయతే దేవకామః।

పరమేశ్వరుని శిల్ప విశారదునిచే కల్పింపబడిన రూపము గల శిలారూపి అగుచున్నాడనియు ఈ మంత్రమునందు అశ్మారణిమాఖణం ప్రపద్యే శిలా రూపియైన శ్రీమూర్తికి ప్రపత్తి చేయుచున్నాననియు వేదములద్వారా వెలుక బడినది.

భారతవ్యపదేశే సహ్యోహ్మన్యార్థ దర్శితః అనునట్లు భారతమను గాదా మిషతో. వేదార్థమునే చెప్పబడిన పంచమ వేదమైన మహాభారతమునందు

సురూపాం ప్రతిమాం కృష్ణో ప్రసన్న వదనేక్షణాం
కృత్వాత్మనః ప్రీతికరం సువర్ణ రజితాదిభిః తామర్చ
మేత్తాం ప్రపాపేద్.

ప్రసన్నమైన ముఖము చూపులు కలిగి సౌందర్య వంతమైన శిలా, సువర్ణ, రజిత, తామ్ర కాంశ్యాదులచే నిర్మింపబడిన విష్ణు విగ్రహములను ఆరాధించవలెనని నమస్కరించవలెనని పేర్కొనబడినది.

సర్వోపనిషత్సారమగు గీతయందు

మన్మనాభవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు

నిరంతరం నా యందే మనస్సు నిల్పి ధ్యానించుము నాకు నమస్కరించుము.

భగవదారాధనాశ్చతుర్విధం భవతి.

"జపహుతార్చన ధ్యానాని"

యేష్వర్చనం సర్వార్థ సాధనం స్యాత్"

వీనిలో మూర్త్యారాధన సమస్త విధులందు సర్వ పురుషార్థములకు పరమ శరణ్యమైనదిగా మంగళాశాసనం చేసియున్నారు.

"జపతోనాస్తి పాతకం" జపము వలన పాపోపశమనము

జకారో జన్మవిచ్ఛేదః
పకారః పాపనాశనం
జన్మకర్మ వివృత్తేశ
జపమిత్యభిధీయతే.

శ్రీయవిచ్ఛేద్దుతాశనః, హోమము వలన మహాశ్వర్యము "విజాతీ యా న్తరిత ప్రత్యయ ప్రవాహా ధ్యానం"

ఏ విషయమును గురించి మనస్సుచే ఆలోచించుచుంటిమో తదితర విషయమగు జ్ఞానమా మనస్సునందు రానీయక, ఏక లక్ష్యముతో నుండు, బుద్ధిప్రవాహమే ధ్యానమని ఆర్షాభియుక్తులు. కేవలం అష్టాంగ యోగధ్యానాది కముచే నిర్ణయించి నిరాకారునిగా తలంచి ఉపాసించుట సామాన్యులకు అశక్యమైన విషయము కనుక జపహోమ ధ్యానాదులు, స్వతంత్ర సాధనములు కావని ఆరాధ

నాంగములని పెక్కు శాస్త్రములు ఘోషించుచున్నవి.

అర్చయన్నుభయ సిద్ధిం మశ్నో విన్ద త్యతృప్తిం

సన్నారాధించినవారు ఐహిక ఆముష్మిక ఫలముల రెండింటిని పొందుచున్నా
డని భాగవతమండలి భగవద్వాక్యము.

మరిచి ఆశయమగు. "అర్చనం సర్వార్థ సాధకంబగు".

విధిని సుదృఢముగా బలపరచడమైనది.

వేదాగమశాస్త్ర, భాగవత, భారత, రామాయణాది గ్రన్థములయందు
మన్వాది ఆవస్తంభాది, సమస్త మహర్షిగణములకు సమ్మతమై శంకర, రామానుజ
మధ్వాచార్యులను జగత్పీఠాధిపతుల చేతనే సంపూర్ణాంగీకృతమై విశ్వమునకు ఉప
దేశించబడి ఆధ్యాత్మిక తత్వములేనిదే జీవయాత్ర సక్రమంగా సాధ్యం కాదని
సూక్తి నిరూపించబడి ముక్తికి మూలకందమగు మూర్త్యారాధన ఉగ్గడించబడినది
ప్రతి శ్వాస అంతశ్వాసగా తలంచి ఎల్ల ప్పుడూ చేయబడిన సమూర్త్యారాధన ఆచ
రించుట ముఖ్యకర్తవ్యము.

ఆగమాచార్య,
నారాయణం రంగాచార్యులు
దుద్దుకూరు (P.O.)
(వయా) ఉప్పగుండూరు
ప్రకాశంజిల్లా

వైఖానస తాంబూలము

ప॥గోదావరిజిల్లా, మల్లవరం వాస్తవ్యులు శ్రీమాన్ శ్రీనివాసుల కృష్ణమా
చార్యులుగారు స్వర్గస్థులైనారు. వీరి పరమ పదోత్సవము 16-10-96న జరిగిన
సందర్భములో వీరి కుమార్లు శ్రీనివాసుల వెంకట సత్యరామ శేషాచార్యులుగారు
శ్రీ వైఖనస తాంబూలం రు. 25 లు సమర్పించారు. కి॥శే॥ కృష్ణమాచార్యులుగారి
ఆత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని వేడుతున్నాము.

'గోవిందనామ వైశిష్ట్యం'

'కలౌవేంకట నాయకః' కలియుగంలో శ్రీ వేంకటేశ్వరుడు ప్రత్యక్ష దైవంగా చెప్పబడింది. అంతేకాదు. 'కలౌనామస్మరణాన్ ముక్తిః' అన్నారు. ఆయా యుగములలో యజ్ఞములు క్రతువులు తపస్సులు, ప్రాధాన్యత ననుసరించి ఆచరించబడినప్పటికీ కలియుగములో మాత్రము నామస్మరణము చేతనే ముక్తిని పొందవచ్చని పెద్దల సూచన. భగవంతునికి వ్యాపక అవ్యాపక నామము లెన్నో వున్నాయి. కాని "గోవింద" నామం ఒక విశిష్టతను సంతరించుకొన్నది. 'శృతజ్ఞో నిత్యనూతనాః' అని భాగవతంలో పరీక్షన్మహారాజు అన్నట్లుగాశ్రీభగవంతుని దివ్య లీలలు ఎన్ని మార్లు విన్నా నిత్యనూతనంగానే వుంటాయి. నిత్య జీవితంలో మనం చూస్తూవుంటాం ఒక యాత్రా బస్సు బయలుదేరేటపుడు వెళ్ళేది కాశీ యయినా, రామేశ్వరమయినా 'గోవింద గోవింద' అంటూ బయలుదేరుతుంది. బంధు మిత్రులతో భోజనం చేసేటపుడు "భోజన కాలేహరి నామస్మరణ 'గోవిందా గోవింద'" అంటూ వుంటారు. ఈ విధంగా గోవిందనామం భక్త జనావళికి చేరి కయై తన ప్రత్యేకతను నిరూపించుకుంటూ వుంది అసలు ఈ గోవింద నామో ద్భవం ఎలా జరిగిందో తెలుసుకుందాం.

అది శుభోదయం. బృందావనంలో ఏదో ఒక శుభనందర్భానికి సంబంధించిన కోలాహలం. అప్పుడే నిద్రలేచిన బాలకృష్ణుడు వీధిగుమ్మం ముందు నిల్చొని ఈ హడావిడి చూచాడు. 'భగవాన్ సర్వాత్మావర్వ దర్శనః' ఆయనకు తెలియనిదేముంది. గోపకులంతా ఇంద్రునికి ప్రీతికరమైన యజ్ఞము చేయబోతున్నారు. అని భగవానుడు గ్రహించాడు. అయినప్పటికీ ఏమీ తెలియనట్లుగానే 'మీరేదో ఉత్సవం చేయబోతున్నట్లున్నారు. ఈ ఉత్సవం పేరేమిటి? ఇందువల్ల కల్లబోయే ఫలితమేమిటి? అని ప్రశ్నించాడు. ప్రక్కన ఉన్న నందుడు "కుమారా వర్షోత్పత్తికి హేతుభూతము లైనవి మేఘములు, వాటికి అధినాధుడు ఇంద్రుడు. ఆయన కృపవల్లనే మనమంతా పాడివంటలతో సుఖజీవనము సాగిస్తున్నాము. అందు వల్ల ఆయనను ఘనంగా పూజించడం మన కర్తవ్యము" అన్నాడు.

"తండ్రీ! మనం పర్వతములూ, వనములూ, నదుల వల్ల నిత్య జీవనం కొనసాగిస్తున్నాము. పాడి సమృద్ధిగా అందించే గోవులను తృప్తిపరచి వాటి ఆశీ

రానికి ఆధారభూతమైన గోవర్ధన పర్వతమును పూజించాలి గాని ఈ విషయంలో ఇంద్రుడు మనకు యిచ్చేది గాని, మనం ఆయనకు ఇవ్వవలసిందిగాని ఏమీ లేదు. అందుచేత ఇంద్ర యజ్ఞానికి సంబంధించిన ద్రవ్యాలను గోవర్ధనగిరి పూజకు తరలించండి, గోవులకు ప్రీతికరమైన ఆహారాన్ని సమకూర్చండి" అని భగవానుడు అందరికీ వినిపించేలా చెప్పాడు. భగవన్నిర్ణయమును కాదనగలిగే శక్తి ఎవరి మనసుకు వుంటుంది? అంతా ఏకీభవించారు. గోవర్ధనగిరిని యథాశక్తి పూజించారు. ప్రదక్షిణలు చేసారు. ప్రసాదాలు స్వీకరించారు.

శ్రీకృష్ణుడు గోపాలకులందరినీ తన వద్దకు రమ్మన్నాడు. తన చూపుడు వ్రేలితో గోవర్ధన శిఖరంవైపు చూపిస్తూ "గిరిరాజు ప్రత్యక్షమయ్యాడు. అంతా నమస్కరించండి" అన్నాడు.

"కృష్ణ స్వస్యతమం రూపం గోప విస్రంభణం"

ఇక్కడ గోపాలురందరితోనూ తానూ నమస్కరిస్తూనే గోవర్ధన గిరిమీద విశాల దేహంతో గిరిరాజుగా అందరి నమస్కారాలు అందుకుంటున్నాడు. అంతా ఆనందించారు గిరి పూజోత్సవం ముగిసింది.

విషయం ఇంద్రుడు గ్రహించాడు. సామాన్య గోపాలురకు ఇంత గర్వమా అనుకున్నాడు సంవర్తక నామక మేఘముల నాజ్ఞాపించి శిలావర్షం కురిపించడాని కుద్యుక్తుడయ్యాడు. వ్రజ మండలమంతా అంధకారం ఆవరించి, ఉరుములు, మెరుపులతో, ప్రచండ వాయువుతో వర్షం ప్రారంభమయ్యింది. గోకులమంతా ప్లావహమై దిక్కుతోచని స్థితిలో శ్రీకృష్ణుని శరణు జొచ్చారు. శ్రీకృష్ణుడు అందరినీ గోవర్ధన గిరి సమీపానికి రప్పించాడు. ఇంద్ర గర్వభంగానికీ, గోకుల రక్షణకు సమయ మాసన్నమైనదని తలచాడు. భగవంతుడికి అసాధ్యమేముంది?

"కృత్వా గోవర్ధనాచలం దధార లీలయా కృష్ణశ్ఛత్రాక మివ బాలకః"

చిన్న పిల్లవాడు ఛత్రాక పుష్పమును (పుట్టగొడుగు) ఎత్తినంత తేలికగా గోవర్ధన పర్వతమును ఎత్తి గోకుల వాసులందరినీ పర్వతం నీడకు రప్పించాడు. అందరికీ శరీరాలు పులకరించాయి. కొందరికి ఆనంద భాష్పాలు రాలుతున్నాయి. కొందరు కలయోనిజమో తేల్చుకోలేని స్థితిలో వున్నారు. గోకుల ప్రజల కీఅనుభూతి క్రొత్తగాదు. పూతన సంహారం నించి నేటివరకూ బాలకృష్ణుని లీలలు వారు

కన్నులారా చూచారు. ఇక గోపికలు మనసా వాచా కర్మణా కృష్ణునే నమ్మినవారు కావడం చేత ఏ సంకోచం లేకుండానే పర్వతం నీడలో నిశ్చింతగా వున్నారు.

"పీతమాణో దధారాద్రిం వప్తాహం నాచలాత్పదాత్"

చూస్తూండగానే తన చరణాలకు చలనం లేకుండా అచలాన్ని ధరించి ఏడు రోజులయ్యింది ఇంద్రుడు ఆశ్చర్యచకితుడయ్యాడు ఆలోచించడం మొదలుపెట్టాడు మేఘములను తానే ఉపసంహరించాడు. ఆకాశం నిర్మలమయ్యింది. భూమికి సూర్య రశ్మి సోకింది వాతావరణం గంభీర, ప్రశాంతతతో ఉంది. శ్రీకృష్ణుడు ప్రజలందరినీ పర్వతం నీశనుంచి బయటకు రప్పించాడు. గోవర్ధన పర్వతాన్ని అవలీలగా యథా స్థానంలో వుంచాడు.

ప్రజాభిమానం వెల్లువై శ్రీకృష్ణుని ముంచెత్తింది. కొందరు పూవులు గుమ్మ రిస్తున్నారు. కొందరు 'దృష్టి' తీస్తున్నారు కొందరు ప్రేమతో అక్షతలు చల్లు తున్నారు. కొందరు వీర తిలకములు దిద్దుకున్నారు గంధర్వాది దేవతలు పూలవర్షం కురిపిస్తున్నారు. దేవదుందుభులు మ్రోగిస్తున్నారు శంఖములు ఊదుతున్నారు. ఇదంతా చూస్తున్న ఇంద్రుడికి గర్వభంగమైంది. భగవంతుడి ప్రభావం అర్థమైంది. రెండు చేతులూ జోడించి శ్రీకృష్ణుని శరణుజొచ్చాడు. ఇంద్రుని కూడా వచ్చిన కామధేనువు తన క్షీరముతోనూ, ఐరావతం తన తొండముతో తెచ్చిన ఆకాశగంగ తోనూ, మహర్షులతో కలసి శ్రీకృష్ణుని అభిషేకించారు వారందరూ ముక్తకంఠంతో భగవానుని 'గోవింద' నామంతో సంబోధించి స్మరించారు.

"అభ్యషించత దశార్హం గోవింద యితి చాబ్రువన్"

ఇదీ గోవింద నామోద్భవ ఘట్టం.

అను నిత్యం కలియుగ ప్రత్యక్ష దైవ సన్నిధిలో, సప్తగిరుల మధ్య 'గోవిందా గోవింద' అంటూ ప్రతిధ్వనించే నామాన్ని వింటూ, స్మరించుకుంటూ తిరుమల వేంకటేశుని నిత్యార్చన జరిపే మన వైఖానస సోదరులు ధన్యజీవులు. మనం కూడా అవకాశం ఉన్న అన్నివేళలూ వినియోగించుకొని గోవిందనామ స్మరణతో తరిద్దాం.

సర్వేజనాః సుఖినోభవంతు !

G. S. రంగాప్రసాద్
కోరుకొండ
తూ॥గో॥ జిల్లా-533289,

వానప్రస్థాశ్రమము

కర్మభూమియను భరత ఖండములో, మానవులకు మాత్రమే ధర్మములన్ని చెప్పిరి. ద్విజులందరు బ్రహ్మ, క్షత్రియ, వైశ్యులందరు తరించుటకు, త్రికాల వేత్తలు, మంత్రద్రష్టలు అయిన మహర్షులందరు, స్మృతులలోను, కల్పసూత్రములలోను, బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, యత్యాశ్రమములని, నాల్గు ఆశ్రమములుగా చెప్పి యుండిరి. కల్పసూత్రములలో అనాది సూత్రమైన వైఖానస కల్ప సూత్రమునందు ఆశ్రమ స్వీకారము, వాటి ధర్మములు విపులముగా వికసన మహర్షి చెప్పియున్నారు. ఇతర సూత్రములందులేనిది వీరు వానప్రస్థాశ్రమ స్వీకారము ఈ ఆశ్రమ ధర్మములన్ని చెప్పిరి. ద్విజులెవరైనా ఈ ఆశ్రమ స్వీకారం చేయవలెనంటే, వైఖానస సూత్ర ప్రకారమే తీసుకోవలసి యున్నది. మనుస్మృతి కర్త, భృగు మహర్షి గూడా అన్ని ధర్మములు చెప్పుచు, వానప్రస్థాశ్రమ విషయం చెబుతూ, "వైఖానసమాస్థితః" అని వివరములన్ని వైఖానస సూత్ర ప్రకారం చేసుకోమని చెప్పిరి. లోగడ రామాయణ, భారత కాలం వరకు క్షత్రియులు వాన ప్రస్థం తీసుకున్నట్లు పురాణములలో కనబడుచున్నది గాని ఈనాడు, ఏ ఒక్కరైనను, వానప్రస్థాశ్రమం తీసుకున్నవారు కనబడుటలేదు.

ఒక పండితుడు మాత్రం వానప్రస్థం కలి నిషేధమని చెప్పిరేగాని ప్రమాణము చూపలేదు నిషేధం యత్యాశ్రమానికిగాని, వానప్రస్థానికి లేదు. "అశ్వాలంబం గవాలంబం సన్యాసం పలపైతృకం దేవరాజసుతోత్పత్తి కలౌ పంచవర్జయేత్" అని వున్నది. ఆపస్తంబాది బ్రాహ్మణులలో వాన ప్రస్థం వదలి సన్యాసం తీసుకొనుచున్నారు కారణం చెప్పరు. ప్రమాణములున్నవా? ఆ ఆశ్రమ నియమాలు పాటించుట కష్టమనియా అటులైన నాల్గు ఆశ్రమములు పాటించుట కష్టమే గదా. బ్రహ్మచారులు, గృహస్తులు ఏమి పాటించుచున్నారని అందుకని వికసన మహర్షికల్పసూత్రంలో ఒక్కొక్క ఆశ్రమంలో, నాల్గు తరగతులుగా విభజించి చెప్పినారు. గాయత్రీడు. బ్రాహ్మణుడు, ప్రాజాపత్యుడు, నైష్ఠికుడు అని నాల్గురకముల బ్రహ్మచారులుగాను, వార్తావృత్తి, శాలీనవృత్తి, యాయావర, ఘోరాచారికులని నాల్గురకముల గృహస్తులుగాను బోదుంబరులని, వైరించులని, వాలఖిల్యులని, ఫేనపులని నాల్గురకముల వానప్రస్థులుగాను, కుటీచకులు, బహూదకులు, హంసలు, పరమహంసలని, నాల్గురకముల యతులుగాను చెప్పియుండిరి. వానప్రస్థులను, వైఖానసులని గూడా పిలుతురు. వేదంలో "యోనఖాః తేవైఖానసాః, యోవాలాః తేవాలఖిల్యాః" అని వైఖానసులన్న వాలఖిల్యులన్న వైఖానసులే. వైఖానసేతరులు ఎవరు వాన ప్రస్థాశ్రమం తీసుకున్న వార్ని గూడా వైఖానసులని పిలిచెదరు.

"నవాని పూర్వసూత్రాణి నవాన్యపర సూత్రాణి." అని అగ్ని వైశ్య సూత్రంలో చెప్పిన 18 కల్పసూత్రములలో ఒక్కవైఖానస సూత్రమే వాన

వ్రస్థాశ్రమ విషయం సంపూర్ణంగా విపులంగా చెప్పినదని చెప్పుటకు ఎంత మాత్రము సందేహము లేదు. నేను అచ్చువేయించిన 'వైఖానధర్మ ప్రశ్న'లను గ్రంథమున ఆంధ్రానువాదముతో వున్న గ్రంథము చూచిన వివరములన్ని తెలియును అందు వర్ణాశ్రమ ధర్మములన్ని విపులముగా చెప్పియుండిరి. ఈ గ్రంథం వైఖానసస్మృతి యన్నను అతిశయోక్తి కాదు.

కర్మ, భక్తి, జ్ఞాన, యోగములనే నాల్గు మార్గములున్నవి. ఈ నాల్గు నాలుగు ఆశ్రమ ధర్మములలో కలిసియున్నవి. ఈ నాల్గు ఆశ్రమములు ఒకదాని కంటె నొకటి గొప్పదనము కలిగియున్నది. మోక్షార్థియైన వాయి వానప్రస్థాశ్రమం గడిపిన తరువాతనే, యత్యాశ్రమం తీసుకోవాలి. వానప్రస్థం వదలి యత్యాశ్రమం తీసుకున్న యతిధర్మములు పాటింపలేకున్న పతనమగును

విఖనస మహర్షి వానప్రస్థాశ్రమ ధర్మములు, స్వీకారము ఇంత విపులముగా చెప్పుట వైఖానసులు ఎంతగానో గర్వించతగిన విషయము. కాని, ఈనాడు వైఖానసులలోనైనా ఒక్కరైనా, వానప్రస్థాశ్రమం స్వీకరించినవారు లేరంటే శోచనీయం వానప్రస్థం కష్టమని భయపడవలసిన పనిలేదు. వనములందు, అడవులలోనే వుండాలనే నియమము లేదు. భార్యతోగాని, భార్యను కుమారుని వద్ద వుంచిగాని, ఇంటియందుగాక, ఇల్లు గూడా వదలి జనసమర్దనలేని ఆలయమందైనా తపస్సుకు అనుకూలమైన చోట ఉండి మోక్షార్థియై తపస్సు చేసుకొనుచు యతులవలె నాల్గు ఇళ్ళలో భిక్ష ఎత్తుకొని సాత్వికాహారమే తినుచు కర్మ, భక్తి, జ్ఞాన యోగములు అలవరచుకొనుటకు సాధన చేయవలెను. దెబ్బది ఏళ్ళవరకు వానప్రస్థంలో ఉండి తరువాత యత్యాశ్రమం తీసుకోవలెను అని వైఖానస సూత్రమందుగలదు.

వానప్రస్థునికి మూడు యజ్ఞోపవీతములు ధరించి, వెదురు కర్రలు, రెంటిని కలిపి కట్టిన దండము స్వీకరించవలెను నార వస్త్రములు ధరించి, గ్రామణకాగ్నితో వుండవలెను. వానప్రస్థం బ్రహ్మ, క్షత్రియుల వంకే అధికారము గలదు. ఈ ఆశ్రమము స్వీకరించుటకు వసంతఋతువు శుక్ల పక్షమున, శుభనక్షత్రమందు భార్యతోనైనా స్వీకరించవలెను. ఈ ఆశ్రమ స్వీకార క్రతువు 3 రోజుల క్రతువు నలుగురు రుత్విక్కులు పెద్దవయసున్నవారిని నియమించుకొని పూర్తిచేసుకోవలయునని విఖనోముని కల్పములో చెప్పియుండిరి.

"ధర్మోరక్షతి రక్షితః"

సాంగచతుర్వేద తపోయోగాత్ ఋషిః॥
నారాయణపరాయణోనిర్వ్యగ్రోమునిః ॥
ఓం తత్సత్

వేదాంతం శ్రీరామాచార్యులు
కృష్ణవేణి గ్రంథమాల
వ్యవస్థాపకులు.

S.V.D.S.V సభా కార్యక్రమముల సమీక్ష

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ యొక్క ఆశయములు ఎన్నో కలవు. అందులో ఈ దిగువ పనులు మాత్రమే పూర్తి అయినవి.

1. తిరుమలలో శ్రీ వికసనాశ్రమ నిర్మాణము
2. తిరుమల ఆశ్రమములో శ్రీ వికసనాచార్యుల వారి ప్రతిష్ఠ
3. తిరుపతిలో స్థలసేకరణ

యింకనూ ఎన్నోకార్యక్రమములు చేయవలసి యున్నది. మనమింకనూ ఉన్నత శిఖరములు అధిరోహించలేదు. మన యాత్రలో చిన్నచిన్న గుట్టలు దాటు చున్నాము సంస్థను పూర్తిగా ఆశయ సిద్ధి కాలేదు. యింతవరకు చేసినవి కొంచెము మాత్రమే. కొత్త పనులు చేపట్టుట, వాటికి ప్రయత్నించుట అవసరము. అవి చిన్నవి కావచ్చు, పెద్దవి కావచ్చు. ప్రతివాని ఫలితము సభయొక్క కీర్తి పతాకములోను, సంఘసేవలోను భాగమే అవుతుంది. శ్రీ వైఖానసాగమమును గురించి ఉత్తర భారతదేశములో చాల తక్కువమందికి మాత్రమే తెలుసును. సంస్కృత విశ్వవిద్యాలయములలోను, మఠములలోను దీనిపై తెలియ చెప్పవలసియున్నది. ఈ ప్రయత్నములో సహకారము ఎంతగా ఉపయోగపడునో సలహాలు, విమర్శలు కూడ అంతగా సహకరించును. సంఘసేవకు, సంస్థ అభివృద్ధికి త్యాగము, నిస్వార్థత, నిరాడంబరము, పట్టుదలతో కూడిని కృషి అవసరము. ప్రస్తుతము రాబోవు మూడు సంవత్సరముల కాలములో ఈ దిగువ కార్యక్రమములు జరిపించ వలయునని సభవారు అభిప్రాయపడుచున్నారు.

1. టి.టి.డి వారు మరియు ఈగావారిపాలెంవారు లోగడ అచ్చువేసి యిప్పుడు లభ్యముకాని గ్రంథముల పునర్ముద్రణ.
1. అముద్రిత గ్రంథములైన వాసాధికారము, త్రిశతిలను ముద్రించుట.
3. వైఖానసాగమములోని దేవాలయ నిర్మాణ విషయములపై వివరములతో గ్రంథముద్రణ.
4. నిత్యార్చన (గృహదేవతార్చన), సంధ్యావందన, లఘిక ప్రయోగ, శ్రీ వికసస్తోత్ర, శ్రీ ఆచార్యుల వారి ఫోటోలను అందరికీ అందుబాటులోనికి తెచ్చుట ముఖ్యముగా ఉద్యోగస్థులు, యితర వృత్తులలోనున్న వారి కొరకు.
5. వైఖానస వృద్ధ పండితులకు పెన్షను స్కీము పద్ధతిలో పారితోషికము ఏర్పాటు చేయుట.

6 ఆగమ విద్యార్థుల నిలబడును గురించి టి.టి డి. వారితోను, ప్రభుత్వము వారితోను చర్చించి అవసరమైన మార్పులు తెప్పించుట.

7. అముద్రిత గ్రంథ సేకరణ

8. శ్రీ విఖనస జయంతి అన్నిచోట్లా, అందరూ జరుపుకొనుటకై తగిన ప్రచారము చేయుట.

9. ఆగమ పరీక్షలకు పాఠ్య గ్రంథములు తయారు చేయుట.

10. వైఖానసాగమ విద్యార్థులకు సహాయము చేయుట.

ఈ పది సూత్రములు ముఖ్యముగా ఆగమ గ్రంథములు, ఆగమ విద్యార్థులు ఆగమ పరీక్షలకు సంబంధించినవి. వీటిపై తగిన కృషి జరిపి 1999 సంవత్సరాంతమునకు పూర్తి చేయవలెననే సంకల్పముతో సభయొక్క సభ్యులు, కార్యవర్గము వారు అభిప్రాయపడిచున్నారు. ఈ ప్రణాళిక జయప్రదముగావించుటకు ఆర్థికముగా మూడు పదిలక్షల రూపాయలు పైగా కావలసియుండును. స్వచ్ఛందముగా ఎవరైనను విరాళములు తిరుమలకు పంపవచ్చును. ప్రత్యేకించి విరాళములు వసూలు చేయు పుస్తకములుగాని, పద్ధతిగానిలేదు చాలని దానికి బయటి వారినుంచి ఏ షరతులు లేని పద్ధతిలో వసూలు చేకూర్చుటపై ప్రయత్నము జరుగుచున్నది.

వైఖానస సోదరులు గ్రంథసేకరణ, గ్రంథరచన, గ్రంథముద్రణ, గ్రంథములు కొనుట వగైరా కార్యక్రమములలో వారి ఉత్సాహమును చూపగలరనే విశ్వాసమున్నది. ఈ కార్యక్రమములో అందరూ సహకరించవలయునని ప్రార్థించుచున్నాను. యిది సభకు, సంఘానికి పేరు తెచ్చునదేగాని ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదు. ముఖ్యముగా కార్యదర్శి పేరు ఏ గ్రంథము మీద ప్రచారము కాదు. ఒక ముఖ్యాలహారములోయున్న దారమువలె కనుపించకుండా జాగరూకతతో దాక్షిణ్యతలను కార్యదర్శి నిర్వహించవలసినవాడు అని నా భావము. ఈ కార్యక్రమ నిర్వహణకై శ్రీవైఖాననపత్రికలో జూలైనెల (1996) నుంచి స్థిరచనలు, విజ్ఞప్తులు చేయబడుచున్నవి. పని పూర్తియగు వఱకు తిరిగితిరిగి దానినే మననము చేయుట, ప్రచారము చేయుట, కృషి చేయుట జరుగును. అందరి సలహాలు, విమర్శలు, సహకారము కోరుచున్నాము. ఈ పనులు పూర్తి కాగానే యితర కార్యక్రమములు చేపట్టబడును. ఏ సంస్థకైనను విశ్రాంతిలేని కృషి, పట్టుదల, నిజాయితీ, సభ్యుల సహకారము చాలా అవసరము.

"శుభం భూయాత్"

"కార్యదర్శి"

విశ్వజననీ ! నమోస్తుతే !

జననీ ! భవానీ ! దేవీ !
జగజ్జననీ ! శివానీ ! దేవీ !

నీ కన్నుల వెన్నెల జల్లులలో
నీ కరాల వరాల వరుసలలో

ఈ కలియుగ వైభవ వైశిష్ట్యం
ఈ కాలపు మహిమల వైశద్యం !

సంతతశోభలు విరియిస్తాయి !
సముచిత కాంతుల మురియిస్తాయి !

దర్పం, దౌష్ట్యం తలఎత్తి
తల్లీ ! నీకడ గెలుచుటయా ?

అక్రమ దృష్టి, అహంకృతి కలిసి
అమ్మా ! నీకడ నెగ్గుటయా ?

తలచినవారల తలపుల కొలువై
దాసోహమ్మను గుండెల నెలవై

శుభములు, సుఖములు ప్రభవించునట !
విభవము, విజయము వెలయించునట !

కరుణారస మయ సురుచిర భావన
కలియుగ జనముల వరమే అగునట !

పిలిచిన పలికే ప్రేమ తత్వమే
ఇలకొక నిధి నిక్షేపమ్మగునట !

ఎన్ని నామములో ! ఎన్ని అర్థములో
ఎన్ని రీతుల పూజావిధులో !

అన్నియు నీ చరణారవిందముల
వన్నెలొలుకు సుమవర్షములే !

అన్నియు నీ మహిమా విశేషముల
కద్దము పట్టు మహోత్కర్షములే !
ఆది జననివి ! మోదదాయినివి !
ఆదిదేవు నర్ధాంగ లక్ష్మిని !
ఖేదక్లేశములంతరింపగ
ఆదరించి లాలించు మాతవు !
నీపద యుగమొక నిమునము నిలిచిన
భూపతి భవనము భువపూజ్యమట
నీ కటాక్షలేశమ్మే దక్కిన
లోకమ్మున సుశ్లోకుండగునట !
ఆశ్రిత హృదయ మహానందమున
అమ్మా ! నీ కృప పాఁజాతమట !
అర్థిలోక భావాంబరమున నీ
అడుగులు అగునట పున్నెపు మడుగులు
అసదృశములు నీ అనురాగోక్తులు
కొరతలు తీర్చే కోర్కెల గొడుగులు
విశ్వజననీ ! నమోస్తుతే !
ప్రియ మృదుభాషిణీ ! జయోస్తుతే ! ?

దీవి రంగాచార్యులు, స్వర్ణ

వికసన తాంబూలము

పశ్చిమగోదావరి జిల్లా పెదపాడు వాస్తవ్యులు శ్రీమాన్ పెదపూడి నారాయణ రావు-హేమలతల కుమారుడు చి॥ సత్యరాఘవ విద్యాసాగర్ జన్మదినోత్సవము ది. 14.10.96న జరిగిన సందర్భంగా శ్రీ వికసన తాంబూలం ధు. 25లు సమర్పించారు. చిరంజీవికి మా శుభాశీస్సులు.

అర్చకత్వము-సుప్రీంకోర్టు తీర్పు

డి. శ్రీనివాస దీక్షితులు
తిరుమల

(గత సంచిక తరువాయి)

పేరా 24 : స్వతంత్రముగా స్వామివారికి నివేదన కాబడిన వాటిలో అర్చకులు భాగము తీసుకొనుటకు అర్హత కలదు. కాని ప్రసాదములలో మాత్రము లేదు. సెక్షను 144 ప్రకారము హుండీలో భాగములు, యితర రుసుము లలో భాగములు రద్దు చేయబడినదే గాని, డిట్టము ప్రకారము స్వామి వారికి నిత్య నైవేద్యముగా సమర్పించు అన్నము ఇగైరాలలో కాదు. అర్చకులకు, యితరులకు జీతము యిచ్చుట దృష్టిలో నుంచుకొని సెక్షన్ 144 చేయబడినది. గనుక చట్టములోని అంశములు రాజ్యాంగములోని ఆర్టికల్స్ 25 మరియు 26ను ఉల్లంఘించుట లేదు.

పేరా 25 : వివిధ వివాదములను తెలుసుకొనుటకు ముందు ఆ యా అంశములను గురించియూ, వాటి ప్రభావమును గురించియూ తెలుపవలసి యున్నది. అవి ఏవనగా–

సెక్షన్ 2 (3) ధర్మదాన దేవాదాయం

సెక్షన్ 2 (4) ధర్మదాన సంస్థ;

" 2 (5) ధర్మకార్యం

" 2 (15) ఆనువంశిక పదవీదారు

" 2 (23) మతపరమైన సంస్థ

" 2 (27) దేవాలయం

" 2 (28) తిరుమల తిరుపతి దేవస్థానాలు

" 34 మిరాసిదారుల, అర్చకుల, ఇతర పదవీదారుల, సేవకుల, ఆనువంశిక హక్కులు రద్దు.

ఈ సెక్షన్‌లోని పూర్తి వివరము ఏమనగా :

34 [1] [ఎ] ఈ చట్టం ప్రారంభానికి పూర్వం, ఏదేని రాజీ లేదా ఒప్పందంలో చేరిన లేదా తయారుచేసిన పథకం లేదా పట్టా లేదా చేసిన గ్రాంటు లేదా ఏదేని కోర్టు/ట్రిబ్యునల్ లేదా అధికార పద్ధల

తీర్పు, డిక్రీ లేదా ఉత్తరువులో ఏమి ఉన్నప్పటికి, ఆనువంశికమైనప్పటికి, కంట్రాక్టు ద్వారా కుదుర్చుకున్నప్పటికి, పెద్ద జియ్యంగారు, చిన్న జియ్యంగారు, మిరాసిదారు, అర్చకులు లేదా పూజారి లేక ఏదేని ధర్మ లేదా మతసంస్థ లేక దేవాదాయంలో ఏ పేరుతో పిలిచిననూ ఏదేని అట్టి ప్రారంభనాటికి అమలునందున్న ఏదేని ఇతర పదవి లేక సర్వీసు లేక ఉద్యోగం, అన్ని హక్కులు ఈ చట్టం ప్రారంభమైన మీదట రద్దు కావాలి.

(బి) (ఎ) ఖండంలో పేర్కొన్న ఏదైన పదవి లేదా సర్వీసు లేదా ఉద్యోగం ఉత్తరాధికారానికి సంబంధించిన ఏదేని వాడుక లేదా ఆచారం చెల్లదు

(సి) (ఎ) ఖండంలో పేర్కొన్న ఏదేని పదవి లేదా సర్వీసు లేదా ఉద్యోగానికి సంబంధించిన అన్ని హక్కులు, వగదు రూపంలో లేక వస్తు రూపంలో లేక రెండింటి రూపంలో ప్రాప్తించిన తత్సంబంధమైన వేతనం వగైరాలు ఈ చట్టం ప్రారంభమైన మీదట రద్దు కావాలి.

(2) ఈ చట్టం ప్రారంభమైన తేదీ నాటికి పదవిలో వున్న (1వ ఉప విభాగంలోని (ఎ) ఖండంలో పేర్కొన్న ప్రతి పదవిదారు, ఉద్యోగి వంశపారం పర్య హక్కుల రద్దుతో నిమిత్తం లేకుండా, 35వ విభాగంలోని (3), (4) ఉప విభాగలలో నిబంధించినటువంటి జీత భత్యాలు, సర్వీసు షరతులకు లోబడి, అట్టి పదవి లేదా ఉద్యోగంలో కొనసాగాలి.

పేరా 26 : అందుపై సెక్షను 35లో పదవీదార్లు, ఉద్యోగుల నియామకం వగైరాలను గురించియూ, సెక్షన్ (36)లో అర్చకుల అర్హతలను గురించియూ, సెక్షను (37)లో పదవీదార్లకు, సేవకులకు దండన విధించడం గురించియూ, సెక్షను (38)లో కొన్ని సందర్భాలలో పదవీదార్లు మొదలగు వారిని దండించడానికి కమీషనరు వగైరా అధికారులకున్న అధికారము,

సెక్షను (39) లో పదవీదారులు లేదా సేవకుల బదిలీని గురించియూ,

సెక్షను (40) లో కొన్ని షరతుల క్రింద తప్ప ఆభరణాలు మొదలైనవాటిని పదవీదారుని లేదా సేవకులు కలిగి ఉండకుండా వుండటం గురించియూ

సెక్షను (144) లో హుండీ ఇతర రుసుములలో వాటాల రద్దును గురించియూ చెప్పబడియున్నది.

సెక్షను (144)లోని వివరములు

హుండీ ఇతర రుసుములలో వాటాల రద్దు :

ఏదేని ధర్మాదాన లేక మత సంస్థ లేక దేవాదాయానికి వర్తించడానికి విరుద్ధంగా లేక ఏదేని న్యాయస్థానం, ట్రిబ్యునల్ లేక ఇతర అధికార వర్గపు ఏదేని తీర్పు, డిక్రీ లేక ఉత్తర్వు లేక ఏదేని పథకం, వాడుక లేక ఒప్పందం, ఆచారంలో లేక ఏదేని సంస్థ తయారు చేసిన నియమ నంపుటి లేక ఏదేని పర్మానా, లేక సనద్, లేక ఏదేని దస్తా వేజు లేక ప్రభుత్వ ఉత్తర్వులో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టం ప్రారంభము నాటికి, అర్చకుడు లేక మిరాసీదారునితో సహా ఎవరేని ట్రస్టీ, ధర్మకర్త, ముత్తవళ్ళి, ఎవరేని పదవీదారు లేక సేవకునికి చెల్లించ దగివున్న చెల్లిస్తున్న లేక ఇచ్చిన లేక అనుమతించిన అన్ని వాటాలు, హుండీలో, స్థలంలో లేక ఇతర విధంగా గాని, వస్తురూపేణాగాని, నగదు రూపేణాగానీ లేక రెండింటిరూపంలోగాని, భక్తులు ఇచ్చే కానుక లలో వాటా లేక వాటాలను అర్చన లేక సేవా టిక్కెట్లలో ఏవైనా రుసుం లేక ఖరారు నిమిత్తం ఏదేని రుసుం, వివాహం లేక ఉపనయనం లేక అటువంటివి నిర్వర్తించే నిమిత్తం వ్యక్తి నుండి వసూలు చేసిన ఏవేని రుసుములను, దేవాలయం ఆవరణలో లేక ధర్మకర్త నిర్దిష్టపరచు నట్టి స్థలాల్లో ఇచ్చిన అన్ని కానుకలు, దేవాలయం లేక భక్తుడు ఇచ్చిన అన్ని ప్రసాదాలు, పణ్యారములు, అట్టి ఇతర రకాల కానుకలను, సేవ చేసినందుకు ప్రతిఫలంగా లేక ఇతర విధంగా ఎవరేని పదవీదారు లేక సేవకుని స్వాధీనం, అనుభవంలో ఉండటానికి దేవాదాయం సర్వీసు లేక నిర్వహణకు సంబంధించి పడితరం లేక ఇతర ఖర్చులను చెల్లించే

నిమిత్తం సంస్థలేక దేవాదాయం కేటాయించిన లేక అనుమతించిన లన్ని వాటాలను ఈ చట్టం ప్రారంభమైన తేదీకి, ఆతేది ను-డి రద్దు కావాలి.

పేరా 27 : చట్టము యొక్క 14వ అధ్యాయములో తిరుమల తిరుపతి దేవస్థానాలకు చట్టాన్ని వర్తింపు చేయటం, ధర్మకర్తల మండలి ఏర్పాటు, ధర్మకర్తల మండలి అధికారాలు,కర్తవ్యాలు వగైరా విషయాలతో కూడి దేవాదాయ, ధర్మాదాయ సంస్థలన్నింటికీ కలసి సమగ్రమైన, సంపూర్ణమైన చట్టముగా రూపొందించబడినది.

Note : పేరా 21 నుంచి 27 వఱకు ప్రభుత్వ న్యాయవాది యొక్క వాదనల సారాంశము.

పేరా 28 నుంచి 112 వఱకు

హిందూమతము, ధర్మములపై విపులముగా విశదీకరించబడినది.

పేరా 113 : వైఖానసుల ప్రాచీన చరిత్ర మరియు సాహిత్యము అనే పుస్తకము లో 160-161 పేజీలలో, వైఖానస శాస్త్రము పరిశుద్ధమైన నడవడికకు ప్రాధాన్య మిచ్చినట్లు చెప్పబడెను. ఉదాహరణకు కాళిదాసు శాకుంతలము లో (1.22) దుష్యంతుడు శకుంతలను గురించి వైఖానస వ్రతము ఆచరించుచున్నదా అని అడిగెను. దేవాలయముల పరిపాలన, వాటి ఆస్థిపాస్థుల పోషణ వైఖానసులకు అప్పగింపబడి యుండెను. అప్పగించిన భూములు, అప్పగించని భూముల వ్యవసాయము మొదలగు విషయములలో వారు ప్రభుత్వ అధికారులతో ఒప్పందములు కుదుర్చుకున్నారు. వారు విష్ణ్వాలయములకు ఆనువంశిక ధర్మకర్తలుగా నుండి, వాటి ఆస్తులను పోషించుచూ దేవుని సేవచేయుచున్నారు. రామానుజులు, ఆళ్వారుల ఆలయములు తర్వాత చేర్చబడి ఆలయములలో తిరుపతి లోను, తిరుచానూరు లోను పాంచరాత్ర ఆగమ పద్ధతి ప్రవేశపెట్ట బడెను. రామానుజుల అనుయాయులైన జియ్యరులు బాలాజి దేవాల యాధిపత్యమును పొందిరి. అయిననూ బాలజి (శ్రీ వేంకటేశ్వరస్వామి) ఆలయములోని గర్భగుడిలో వైఖానసాగమానుసారము వైఖానసులే పూజాది కార్యక్రమములు జరుపుచుండిరి. దక్షిణ భారతదేశములో ఈ నాటికిపాంచరాత్రము కంటె వైఖానసాగమము ప్రకారము పూజలు జరుగుచున్న దేవాలయములే ఎక్కువగాయున్నవి. (సశేషము)

పండిత దీవి గోపాలాచార్యులుగారి జయంతి

ది. 27-10-96 ఆదివారం సాయంత్రం 4 గంటలకు విజయవాడ తాకూర్ లైబ్రరీ హాలులో హరీత ఆయుర్వేద కేంద్రంవారిచే వైఖానస కులతిలకులు "వైద్య రత్న, భిషగ్వరేణ్య, ఆయుర్వేద మార్తాండ పండిత దీవి గోపాలాచార్యులుగారి 124వ జయంతి ఘనంగా జరుపబడింది.

సభకు అధ్యక్షత వహించిన "వైద్యాచార్య" వేదాంతం రామకృష్ణమాచార్యులుగారు మాట్లాడుతూ "ఆయుర్వేద ప్రచారకర్తవ్యం" అనే దీక్షతో పండిత గోపాలాచార్యులుగారు 22 ఆయుర్వేద గ్రంథాలను తెలుగులోనికి అనువదించి, ముద్రించినారని, వాటిలో 'మాధవనిదానం' ఆయుర్వేద పరిభాష, అర్క ప్రకాశిక, పథ్యాపథ్యములు అను గ్రంథములు ప్రసిద్ధిచెంది ఆంధ్ర దేశములో వైద్యుల ప్రశంసలు అందుకొన్నవని, కాని నేడు ఆ గ్రంథములు రెండవ ముద్రణ లేక దొరుకుటలేదని వాటిని పునర్ముద్రణ చేయవలసిన అవసరమున్నదనియు ఈ పనికి పదాన్యులైన ఆయుర్వేద వైద్యులు, వైద్య సంస్థలు పూనుకొనవలెనని చెప్పినారు. అట్లే గోపాలాచార్యులుగారు ఆయుర్వేద కళాశాలను స్థాపించి ఎందరో ఉద్దండులైన వైద్యులను తయారుచేసి దేశానికి అందించారని, ఆయుర్వేద ఫార్మశీని స్థాపించి, ఆయుర్వేద మందులు తయారుచేసేవారని వారు తయారుచేయు మందులలో "జీవామృతం" "అరుణ, బాలప్రాశ, మాదీఫల రసాయనం"వంటివి నేటికీ ప్రజాదరణ పొందుతున్నాయనియు, ఆ రోజుల్లో జనపదోధ్వంసముగా వచ్చిన ప్లేగు, కలరావంటి వ్యాధులు, ఆధునిక వైద్యులకు లొంగని పరిస్థితులలో పండిత గోపాలాచార్యులుగారు ఆయుర్వేద మూలికలతో మందులు చేసి ఉచితంగా ఆ యా రోగులకు యిచ్చి ప్లేగు, కలరాలను పటుమాయం చేశారని, వీరు చేసిన ఈ కృషిని ఆనాటి బ్రిటిష ప్రభుత్వ నేతలైన అయిదవ జార్జి చక్రవర్తిగారు ప్రశంసించి బంగారు పతకములు యిచ్చారని, ఆ కాలంలో గవర్నర్ల వంటి ఉన్నతోద్యోగులకు మాత్రమే పరిమిత మైన "స్పెషల్ సెలూన్" (రైలులో ప్రత్యేక బోగీ) సౌకర్యాన్ని నాటి ప్రభుత్వం

వారికి కల్పించిందని, ఆట్టి మహత్తర కీర్తి నార్జించిన ఆ మహనీయునిస్మరిస్తూ వారి అడుగుజాడలలో నడుస్తూ వారి ధ్యేయమైన ఆయుర్వేద ప్రచారానికి మనమంతా కృషి చేయాలని అన్నారు.

ముఖ్య అతిధిగా విచ్చేసిన "మహామహోపాధ్యాయ" "ఆయుర్వేదాచార్య" శ్రీ ఆతి సత్యనారాయణ శాస్త్రిగారు మాట్లాడుతూ పండిత గోపాలాచార్యుల వారి ప్రియశిష్యులు పండిత నోం రామశాస్త్రిగారు గురువుగారి ఉపదేశసారం విజయవాడలో శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాలను 1922లో స్థాపించి ఆయుర్వేద వైద్యులను తయారుచేశారని ఈనాడు ఈ వేదికమీద ఉన్న వైద్యులు, రామకృష్ణమాచార్యులు, డి. యస్. నారాయణ, కె. విశ్వేశ్వర్‌లు, నేను, కాకుంటే కూడ ఆ కళాశాలలో చదివినవారమేనని, ఆ విధంగా పండిత గోపాలాచార్యులుగారు మాకు పరమ గురువులని, వారి శిష్య ప్రశిష్యులంతా ఇక్కడ ఉన్నారని, శ్రీ గోపాలాచార్యులుగారు మహా పురుషులని లక్ష్యసాధన, త్యాగం, వితరణ, వారి గుణాలని అటువంటి మహానుభావుని నిత్యం జ్ఞాపకం చేసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల అధ్యాపకులైన వైద్యశ్రీ కర్రా విశ్వేశ్వర్‌గారిని హరీత ఆయుర్వేద కేంద్రం తరపున వైద్యశ్రీ దీవి కోదండరామాచార్యులుగారు ఘనంగా సన్మానించారు. డాక్టర్ డి. యల్. నారాయణగారు ప్రారంభంలో పండిత గోపాలాచార్యులుగారి చిత్రపటానికి పుష్పమాల వేసి జ్యోతిని వెలిగించారు,

అధ్యక్షుల వారి కోరిక మేరకు శ్రీ గోపాలాచార్యులుగారిచే ముద్రించి ప్రకటించబడిన "ఆయుర్వేద పరిభాష" అను గ్రంథాన్ని శ్రీ దీవి కోదండరామాచార్యులుగారును, "అర్క ప్రకాశిక" అను గ్రంథాన్ని డాక్టర్ డి.యల్. నారాయణగారును, 125వ జయంతి నాటికి ముద్రించి ప్రకటించగలమని వాగ్దానం చేశారు. కేంద్రం కార్యదర్శి వైద్యశ్రీ పమ్మి సత్యనారాయణ శాస్త్రిగారి పంచన సమర్పణతో ఆనాటి సభ ముగిసినది.

సుభాషితములు

1. శ్లో॥ అహింసా ప్రథమం పుష్పం, పుష్పమిన్ద్రియ నిగ్రహః
సర్వభూత దయాపుష్పం, క్షమాపుష్పం విశేషతః,
ధ్యానం పుష్పం తపః పుష్పం, జ్ఞానం పుష్పం తథైవచ
సత్యంచేష్టవిధం పుష్పం విష్ణోః ప్రీతికరం భవత్॥

అహింస, ఇన్ద్రియ నిగ్రహం, భూతదయ, క్షమాగుణం, ధ్యానం, తపము, జ్ఞానం, సత్యవ్రతము, ఈ ఎనిమిది విధములైన గుణములు గల మానవుడు, భగవంతుని అనుగ్రహమునకు ప్రీతిపాత్రుడు కాగలడు. అట్టి మానవునకు భగవంతుని పూజకు పుష్పములు అవసరము లేదు. ఈ ఎనిమిది గుణములే పూజా పుష్పములుగా భగవానుడు స్వీకరించును.

2. శ్లో॥ సత్యం మాతా పితాజ్ఞానం, ధర్మోభ్రాతా దయాసఖా
శాంతిః పత్నీ క్షమా పుత్రషడ్భిర్తే మమబాంధవాః"

సత్యవచనము నా తల్లి, జ్ఞానము నా తండ్రి, ధర్మము నాకు తోడబుట్టిన వాడు, దయ నా మిత్రుడు, శాంతి నా భార్య వంటిది, క్షమ నా పుత్రుడు. ఈ ఆరు గుణములు నాకిష్టమైన బంధువులని ధర్మరాజు చెప్పినాడు.

3. శ్లో॥ ఆమంత్రణోత్సవా విప్రాః గావో నవతృణోత్సవాః
భర్తాగమోత్సవా నార్యః పుత్రోహం కృష్ణరణోత్సవః॥

బ్రాహ్మణులకు భోజనము సంతోషమైనది. గోవులకు లేత వచ్చిగడ్డి ఇష్టము, పతివ్రతలైన స్త్రీలకు భర్త ఆగమనము సంతోషమును కలిగించును. కృష్ణా నాకు యుద్ధము చేయుట సంతోషకరమని అర్జునుడు చెప్పినాడు.

4. శ్లో॥ మాతృవత్ పరదారాంశ్చ పరద్రవ్యాణి లోష్ఠవత్,
ఆత్మవత్సర్వ భూతాని యః పశ్యతి న పశ్యతిః॥

పర స్త్రీలను తల్లివలెను, ఇతరుల ద్రవ్యమును మట్టిపెంకుల వలెను సకల భూతములు తనవలెనే ఉండవలెనని తలచు మానవుడు బ్రహ్మ జ్ఞానియగును.

5. శ్లో॥ అనిత్యాని శరీరాణి విభవోనైవ శాశ్వతః
నిత్యం సన్నిహితో మృత్యుః కర్తవ్యో ధర్మసంగ్రహః॥

ఈ శరీరము శాశ్వతము కాదు. ఈనాడు వున్న సంపదలు, వైభవములు శాశ్వతము కాదు. మృత్యువు సర్వకాలముల యందు వెన్నంటి యుండును. కావున ధర్మ సంగ్రహమే ఎల్లప్పుడు ఆచరించదగినది.

అర్చకుల తక్షణ కర్తవ్యం

గతాన్ని పరిశీలిస్తూ వర్తమానానికి వద్దాం.

1857 సిపాయిల తిరుగుబాటు. మీ మత విషయాలలో జోక్యం చేసుకోమని విక్టోరియా మహారాణి ప్రకటన. 1896 రిలిజ్యస్ బోర్డు రద్దు. కారన్‌వాలీసు శాశ్వత భూమిశిస్తు నిర్ణయం, భూముల సమోదు, దేవాలయ భూములకు శిస్తు మినహాయింపు. 1927 దెవాదాయ ధర్మాదాయ విభాగం అవతరణ 7-2 1955 రాజముండ్రి కాంప్రమైజు . తదనంతరం 31-3-56 మరియు ఆగష్టు సుప్రీంకోర్టు తీర్పులు.

సుప్రీంకోర్టు వారి తీర్మానపు అమలు రాష్ట్ర ప్రభుత్వ ఇష్టాఇష్టాలమీద ఆధారపడి వున్నది 1962 సుప్రీంకోర్టు వారి తీర్మానాన్ని మద్రాసు రాష్ట్రం అర్చకుల క్షేమాన్ని దేవాలయ వ్యవస్థ మూల సిద్ధాంతాన్ని దృష్టిలో ఉంచుకొని అమలుపరచ లేదు. మన ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని చెప్పలేం. అదిగాక తమ నిర్ణయాన్ని అతి గోప్యంగా ఉంచి కల్లబొల్లి మాటలతో కాలహరణం చేయుట కద్దు. వారి పథకం ఏమిటో వేచిచూడటం అవివేకం. మన ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు ఉంచుదాం. కాల నిర్ణయం గడువు ముగియగానే ప్రతికూల పరిస్థితులలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలియచేద్దాం. భగవదపచారమని భావించకండి. అనేక సమస్యలకు పరిష్కార మార్గమిదే.

ప్రతిపాదనలు :

1. లోగడ అర్చక రాజీలు యథాతథంగా కొనసాగాలి.
2. సర్వీసు భూమి రక్షిత కౌలుదారీ చట్టం వర్తింపజేయాలి.
3. రాజ్యాంగ నిబంధనకు లోబడి నష్టపరిహారం చెల్లించాలి.
4. అత్యవర స్థితియందు నెలసరి జీతాలు అర్చకునకు 5000 రూ. సహాయకునికి 3000/- రూ. ఇవ్వాలి. అత్యవసరమనగా సర్వీసు భూములు రద్దు అయినచో
5. చట్ట ప్రకారం సెలవులు, ఇతర రాయితీలు కల్పించాలి.
6. 40 సంగల వయస్సు దాటినవారికి యోగ్యతా పరీక్ష వర్తింపరాదు.

దేవదాసీలు మేళం స్వస్తి స్థానాచార్య అధ్యాపక మొదలగు సర్వీసు ఇనాములు వారికే దాఖలు చేయబడ్డాయి. వందల సంవత్సరాల అర్చక సర్వీసు భూములు వారికే దాఖలు పరుచుటకు ప్రజలు ప్రభుత్వము తీవ్ర అభ్యంతరము తెలిపాయి. మన వాళ్ళకు దూరదృష్టి లేదు. తమకు తమ సంతానానికి దక్కకుండా దేవునికి కట్టబెట్టి చేతులు దులుపుకున్నారు మాకు మాన్యాలివ్వండి దేవునికి సేవ చేస్తాం అన్నారు. అర్చకులు తప్ప. దేవుని ఆస్తే మా ఆస్తి అన్నారు మన శ్రేయోభిలాషులు 'అర్చక సంక్షేమనిధి' ఏకొలది భర్తృ విహీనులైన వైఖానస వితంతువులకు కొంత మేలు జరిగినా అది కన్నీరు తుడుపు మాత్రమే.

"అర్చకస్య హరిస్సాక్షాత్ నరరూపి నసంశయః"
"వైఖానసోహి మత్పుత్రాః భోక్తారోమారు ద్ధనం"

మీరు వ్రాసుకున్నవి—

చీమలు పెట్టిన పుట్టలు పాములు ఆక్రమించాయి.
పూలు అమ్ముకునేచోట కట్టెలు అమ్ముకుందాం పదండి.
చెప్పులు కుట్టుకునే పృథ్వి మొదలు రాచరికం వెలగబోసే అనేక వృత్తులు వున్నాయి.
అందరికి నేను లోకువ. నంబి నరసయ్య నాకు లోకువ.
అర్చక సోదరులారా లేవండి. రేపు చచ్చేది నేడే చద్దాం. ఈ పని లోగడ జరిగివుంటే బాగుపడే వారం.

ప్రజలు ప్రభుత్వం చివరకు దేవుడు వ్యతిరేకించాడు.

అర్చక వ్యతిరేక ఉద్యమం ద్వారా భగవంతుడు బజారుపాలు అయినాడు. అవిచ్ఛిన్నంగా నిరంతరం త్రికాల అర్చనలు భక్తపురస్సరంగా జీతాలతో జరగవనే మన పెద్దల ఆశయం నిర్వీర్యమైంది. మారుతున్న ప్రపంచములో మారని అర్చకులారా పులి పులి అంటే పరిహాసం అనుకున్నాం నిజంగా రానే వచ్చింది.

వి. కేశవాచార్యులు, B.A.,
భీమవరం,
(జగ్గయ్యపేట తాలూకా-కృష్ణాజిల్లా).

ఉత్తమ ఉపాధ్యాయునికి అభినందన

కృష్ణాజిల్లా, కొండాలి-జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్న శ్రీమాన్ అగ్నిహోత్రం శ్రీనివాసమూర్తిగారికి ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వముచేత "ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారము" ఇవ్వబడిన సందర్భములో కొండలిలో జరిగిన అభినందన సభకు శ్రీ చింతలపాటి పూర్ణచంద్రరావుగారు అధ్యక్షత వహించారు. పలువురు వక్తలు శ్రీనివాసమూర్తిగారి విద్యాబోధన గురించి ఉపన్యసించారు శ్రీనివాసమూర్తిగారు నూజివీడు హైస్కూల్‌లో పని చేయుచున్నప్పుడు "క్విజ్ ఫర్ ఎలక్ట్రిసిటి" అను సైన్సు పరికరమును తయారుచేయగా, దానికి జాతీయ స్థాయిలో అవార్డు వచ్చినది. వీరు సెంట్రల్ ఎగ్జామినేషన్ బోర్డు మెంబరుగాకూడా ఎన్నిక కాబడినారు వీరిని శ్రీవైఖానస మహామండలి విజయవాడ, శ్రీ వైఖానస సమాజం విజయవాడ, శ్రీ వైఖానస యూత్ ఫోరం-వారు కృష్ణాజిల్లా అర్చక పరిషత్‌వారు, శ్రీకాకుళం బ్రాహ్మణ సంఘంవారు, విశ్వ ధర్మపరిషత్‌వారు, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయ సంఘంవారు ఘనంగా సత్కరించినారు.

భాగవత పద్యగాధావళి

దశావతారములు

(4) శ్రీ నరసింహావతారము

రచన:

శ్రీ కాలనాధభట్ట వీరభద్రశాస్త్రి

శ్రీ నరహరి! అవని! సింహాచలనివాస
మేననిత్యగంధమేల్మిరూప!
రౌద్రమూర్తి నిన్ను లాలించు చెంచిత
ప్రాణవల్లభ! యిదె! ప్రణతిజేతు! 78

దితికి పెద్దకొడుకు! అతిలోక భీకరు
డౌహిరణ్యక శివుడా మురారి
తన అనుజుని చంపె, ననివిని రోషాన
పగను తీర్చుకొనగ! పంతమూనె 79

మొదట తాను శక్తి! నొందిన పిమ్మట
హరిని గెల్చుటెంత! అతిసులభము
తపముచేసి బ్రహ్మ! దయతోడ వరములు
బడయవలయునంచు! అడవికేగె 80

ఘోరతపము చేయ! ధరణి కంపించెను
దేవ లోక మందు! దిగులుపుట్టె
బ్రహ్మ అతని ముందు! ప్రత్యక్షమై పల్కె
వరములిత్తు నీవు కోరుకొనుము 81

ఓ పితామహా! మహోత్కృష్టమైనది
నాదు జన్మ! వరము లీదలచిన
కోరుచుంటి, నాకు మరణమే లేకుండ
వెలయువరమునీయ వేడుకొందు! 82

అనగధాత పలికె! అసురనాథ వినుము
విగతజీవులగుట విధికృతంబు
అదియు దక్కవేరు అడిగిన యిచ్చెద
అనగ బ్రహ్మజూచి అసురుడడిగె 83

గాలిలోనగాని నేలమీదను గాని
నింగిలోన గాని నీటగాని
రాత్రి, పగలు, చావు రాకుండగ మరియు
జంతుజాల పక్షి సర్పజాతి 84

దేవగణము, నరులు, నావంశజులచేత
యుద్ధభూమినైన! సిద్ధ సాధ్య
కింపురుషులు యక్ష కిన్నెరుల వలన
ఎట్టి అస్త్రములచె గిట్టకుండ 85

వరము కోరుచుంటి పరమేష్ఠి దయతోడ
నన్ననుగ్రహించి నాదుకోర్కె
తీర్చుమంచు అడిగె దితియగ్రపుత్రుడు
ధాత తప్పదని తథాస్తు అనియె 86

అటు హిరణ్యకశిపుడటవి కేగినపుడు
అంతిపురము జొచ్చె అమర విభుడు
పూర్ణగర్భిణియగు పొలతిలీలావతిన్
చెరనుబట్టబోవు తరుణమందు 87

నారదుడరుదెంచి వారించెనింద్రుని
కోరి యిడుము తెచ్చుకొందువేల?
విడువు మీ సతినన, విడిచి దేవేంద్రుడు
వెడలిపోయె అమర వీటి దెసకు 88

సుదతిని తనవెంట సురముని తోడ్కొని
ఆశ్రమంబుచేరి, అతివకచట
లోప మరయకుండ కాపాడుచుండెను
సతియు మనసునందు చింతవీడ 89

భాగవత కథలను భామకు చెప్పెను
కడుపులోని శిశువు కూడ వినగ
మంచి సమయమందు మగబిడ్డ జన్మించె
పూర్ణ శశికళాప్రపూర్ణుడతడు 90

× × ×

వరము లొంది దైత్య వల్లభు డేతెంచె
అమరనాథుడు సతి నపహరించె
నన్నవార్త వినెను ఆగ్రహమొందెను
అంత నారదముని అరుగుదెంచె 91

సతిని, ఆమెతోడ సుతుని గాంచి మురిసె
మునిని గౌరవించె ముదము తోడ
బ్రహ్మయిచ్చినట్టి వరములు తెల్పెను
దర్పమందగాను దైత్యతేడు 92

× × ×

పగను తీర్చుకొనగ పట్టవలెహరిని
అతడువుండుచోటు అరయుటెట్లు
అనిహిరణ్యకశిపుడాలోచనము చేసి
ఆనతిచ్చె దైత్య సేనకిట్లు 93

మునులు చేయు యాగములు పాడుచేయుడు
హరిని గొల్చునట్టివారినెల్ల
బట్టి, హింసలెన్నో పెట్టి బాధించుడు
సాధుపుంగవులను జాలివలదు 94

తానె దండుతోడ దండెత్తె దివిపైన
ఇంద్రభవన మాక్రమించుకొనియె
మూడులోకములకు ముప్పు వాటిల్లెను
తానె దైవమనగ దైత్యరాజు 95

అసురుడు హరి కొరకు అరిగె వైకుంఠము
అతడు వచ్చునట్లు హరికి తెలిసి
వడిగ వీడె తాను వైకుంఠపురమును
దాగుకొనగ తిరిగె తావు వెతుక 96

కడకు తా హిరణ్యకశిపు హృదయమందు
సూక్ష్మరూపిగాను సొచ్చియుండె
హరి తన హృది నుండె అన్నదే ఎరుగక
అతనికై అసురుడు వెతుకుచుండె 97

సిద్ధ, సాధ్య ఖచరు, చీకాకుపరచును
యక్ష కిన్నెరులకు, శిక్షవేయు
కింపురుషుల గ్రహములన్ పట్టి పీడించు
నరులబాధ చెప్ప నలవి కాదు 98

అతని దుండగముల కంతమేలేదని
సురులు మరల హరిని శరణుగోర
వారి నూరడించె వైకుంఠనాథుడు
వేచియుండుమనియె వేగపడక 99

× × ×

రాచముద్దుపట్టి ప్రహ్లాదనాముడు
చిన్నతనము నుండి చిత్తమందు
హరిని తలచునెపుడు అతనిని స్తుతియించు
పంచవర్ష ముద్దు బాలుడయ్యె 100

అతని తీరుగనగ వెతనొంది దైత్యుడు
బాల్యచేష్టలింక వదలలేదు
వదువునేర్చుకొన్న సరియగువర్తన
మంచు పిలచె ఛండమార్కువరుల 101

బాలకుడు యితండు పరిపూర్ణ విద్యలో
పాటవంబు పొందవలయుగాన
పాఠశాలయందు పరియింపనేయుడు
అసురవంశ విద్య అనుములూర 102

రాజు ఆనతీయ ప్రహ్లాదు తోడ్కొని
ఛండ మార్కులు తమ శాల కరిగి
శాస్త్ర విషయములను చక్కగా చెప్పిరి
వినియు మానలేదు విష్ణుభజన 103

కొంతకాలమాగి కుమరుని చదువును
వినగనెంచి దైత్య విభుడుపిలచె
కూర్మిచెంత చేర్చి కొడుకును అడిగెను
ఏమి చదివినావొ ఎరుకపరచు 104

తండ్రి! గురువు లెన్నో దయతోడ నేర్పిన
శాస్త్రములు చదివితి చక్కగాను
అన్ని శాస్త్రములలో అరయసారమొకటె
హరిపదాంబుజంబె ఆశ్రయంబు 105

ఉలికిపడెను రాజు ఉద్రేకముప్పొంగ
గురువులగనిపల్కె కోపమంది
ఏలయిట్లు వైరి హితబోధననుచేసి
పాడుచేసినారు బాలునొర 106

తప్పుమాదికాదు దైత్యవల్లభ! ఏల
బాలుడిట్లు పల్కె తెలియలేదు
అసురశాస్త్రమంత అవగతమొనట్లు
బోధపరచినాము సాధనమున 107

అసురనాథుడెంతొ ఆరాటమొందెను
బాలుని మనసెట్లొ బాగుపరచి
అసురశత్రువైన హరిని స్మరించుట
మానునట్లు మార్చ మనుచుకోరె 108

పాఠశాల కరిగి ప్రహ్లాదుడచ్చట
ఇతరబాలురు తన జతనుగూడ
విశ్వమునకు ప్రభువు విష్ణువేయగుగాని
దానవేంద్రుడెట్లు దైవమగును 109

అతడట్లు అడుగ ఆబాలురందరు
విష్ణుభక్తులైరి వేడ్కతోడ
హడిలిపోయి గురువు లాతని తోడ్కొని
దానవేంద్రునకది విన్నవించ 110

కోపమంది రాజు కుమరునితో పల్కె
హరి మనకులమునకు వైరిగాదె
అతనిపైన భక్తి నందుట పాడియా
బాలక! హరిపూజ వలదునుమ్మ! 111

తండ్రి! శాశ్వతంబె తనువు యీ జన్మము
విషయవాంఛలన్ని విడువవలయు
సర్వలోకములలొ సర్వోత్తముడు హరి
అతడె తండ్రి, తల్లి, అతడె గురువు। 112

కమలనేత్రుగాంచు కన్నులెకన్నులు
శ్రీ హరి కథలు వినుచెవులెచెవులు
కమరరూపుగొల్చు కరములె కరములు
శ్రీపతినిజపించు జిహ్వజిహ్వ 113

కరివరదునిదవులు కాయమే కాయము
మాధవుని తలచెడు మనసె మనసు
చక్రి గూర్చి తెల్పు చదువులె చదువులు
శేషశయుని మొక్కు శిరము శిరము 114

మధువుకై భ్రమరము మందార పూజేరు
నేల గడ్డిపూల నేలజేరు?
మావిచిగురుమేసి మధురముగా పాడు
కోకిలరుగబోదు కుటజములకు 115

పద్మనాభు దివ్యపాదారవిందాల
చింతలోననుండు చిత్తమరయ
యితర విషయములకు ఏ రీతి చేరును
విష్ణుభక్తినెట్లు విడువగలను 116

అట్లు తనకు ఎదురు మాట్లాడు సుతునిపై
గాసిలుచు హిరణ్య కశిపుడనియె
ఇతడు సుతుడుగాడు ఈ కుల ద్రోహుడు
సంహరించుడితని జాలిలేక 117

శూలములతొ పొడువ సోలలే దాతడు
విషమునీయ అదియు బీరుపోయె
హస్తితొక్కెగాని అణువైన నొవ్వడు
విష్ణు నామజపము వీడలేదు 118

ఇంద్రజాలమా! యిదేమిర! బాలుడు
ఎన్ని బాధలైన యిట్టె ఓర్చె
నొవ్వలేదు తాను నోరు మెదపలేదు
ఏమిరా! విచిత్రమేమితెల్సు 119

నేను అన్ని దిక్కులను జయించితిగాని
ఎదురుచెప్పువారు ఎవరు లేరు
ఇంత సాహసంబు ఎట్లు నీ కబ్బెరా
చెప్పరా కుమార యిప్పుడైన 120

జనక! గెలిచినావ సర్వలోకాలను?
కాని గెలువలేదు మనసులోని
మదము క్రోధ కామ మాత్సర్యవైరుల
వీనిగెలువకున్న విజయమగునె? 121

అన హిరణ్యకశిపు తనువెల్ల కోపాన
వణకిపోవ సుతుని వంకజూచి
ఎక్కడ హరి? తెలుపుమెందు దాగున్నాడొ
వాని నేను గాంచవలయునిపుడు 122

తండ్రి! ఇందుగలడు తలప నందుగలడు
ఎందు లేడనుకొనుటేల వినుము
ఎందు ఎందు వెతుక సందేహము వలదు
విశ్వమంతట హరి వెలయుచుండు 123

అసలు హరియె లేడు అనెడిజనకునితొ
కలడు ఎల్లెడలను బాలవాక్కు
నిజముచేయగ హరి నిండెను జగమంత
నారసింహరూపధారిగాను 124

అసురుకు హరితోడ పొసగెను వైరము
వైర మంది రోష భరితుడయ్యె
రోషభరితుడవగ లుప్తమయ్యె వినయ,
మా వినయ విహీన మానసాన 125

తామసంబుకల్గి ధైర్యము కోల్పోయె
తానధైర్యమంది తల్లడిల్లియును, యా
స్తంభమందున హరి దాగినేమొయని
శక్తికూడగట్టి సాచికొట్టె 126

స్తంభమంతవూగె దనుజప్రహరణాన
ఘోరశబ్దమయ్యె కూలెచీలి
నరుని తనువు సింహ శిరముతో గాన్పించె
వింతరూపులోన విష్ణువందు 127

అతని జూచి దైత్యుడచ్చెరువొందెను
స్తంభమందు యిట్టి జంతువుండ
నంభవమెటులయ్యె? చాలవింతగొలిపె
ఇది మృగమ? నరుడ? ఏది నిజము!! 128

బ్రహ్మవరము కెట్టి భంగము రాకుండ
మాయ రూపున నను మట్టుబెట్ట
వచ్చినట్టివాడు, వైకుంఠపతియని
తలచె తనకుచావు తప్పదనుచు 129

ఔను! నేను వీరుడను! భీరువును గాను
పోరుసల్పువాడ వైరితోడ
గెలుతునేని నాకు కలుగు కీర్తి మరియు
వైరిబాధతొలగు పగయు తీరు! 130

గదను విసరికొట్టి గర్జించె దైత్యుడు
హరికి తగులునట్లు గురినిచూసి;
మార్గమందుపట్టి మధ్యకు విరిచెను
నారసింహుడు గదనాపుజేసి 131

కలియబడె హిరణ్యకశిపుడు హరితోడ
దారుణంబుగాను పోరుసాగె
ఆగలేకపోయె అసురుడా హరిముందు
బ్రహ్మవరములన్ని వ్యర్థమయ్యె 132

దైత్యునొడసిబట్టి ద్వారబంధమునందు
నింగి నేలకాని నీళ్ళు లేని
గడప మీద సంధ్యకాలమున తొడపై
నిడుకొని, నఖములతొ వడువుగాను 133

కడుపు చీల్చి ప్రేగు దండగా దాల్చెను
రోషయుక్త నేత్ర రూక్షుడౌచు
విగతజీవుడయ్యె వెంటనే దైత్యుడు
పండిపోయెనతని పాపమపుడు 134

రాజు చావు గాంచి రక్కసులేతెంచ
చక్రమంపి వార్ని చంపివేసె
లోకభీకరంబు లోకేశ రూపంబు
తేరిపారజూడ తరము గాదు 135

హరుడు, బ్రహ్మ, యింద్రుడాది దేవతలును
నరహరిదరిజేర వెరచినారు
తామసంబు బాపి దైవత్వమొనగూర్చు
సాహసంబువారు సలుపలేక 136

బాలభక్తుడైన ప్రహ్లాదు పిల్చిరి
హరియు శాంతినొందు తెరవు నరసి
అతనిని స్తుతించి అలరించుమని కోరి
నారసింహుదరికి జేరమనిరి 137

లోకపాలకుడవు లోకేశుడవు నీవు
దీనజనులగాచు దేవుడీవు
సాధుపుంగవులను బాధించు జనకుని
చంపినావు జగతి చల్లబడగ 138

శాంతితత్వ సుగుణ సౌమ్యమూర్తివి నీవు
శిష్ట రక్షణమును చేసినావు
ఉగ్రరూపమింక ఉపశమించుము దేవ!
కావుమయ్య మమ్ము కరుణతోడ 139

బాలుడట్లు తన్ను ప్రార్థించ నరహరి
ఉగ్రరూపమపుడు ఉపశమించి
అతని చేరబిలిచి ఆదరమున పల్కె
కోరుకొనుము నీకు వరము నిత్తు 140

పారవశ్యమందు ప్రహ్లాదుడనియెను
చిన్నతనము నుండి చింతలెరుగ
కోరమంటివి మరి కోరుచుంటిని నాకు
నీదుపదము గొలుచు నేర్పునిమ్ము 141

అతని భక్తి కలరి హరి యిట్లు తెలిపెను
రాక్షసాధిపతిగ రాజ్యమేలి
అనుభవించుమయ్య అన్ని భోగాలను
అంత్యమందు మోక్షమందగలవు

అటు లనుగ్రహించి అంతర్ధి తుండాయె
నారసింహరూపధారి శౌరి
ప్రజలు సౌఖ్యమొంద ప్రహ్లాదుడేలెను
విశ్వమందు శాంతి వెలయునట్లు 143

× × ×

తొలిగ జలచరంబు మలినుభయచరము
వసుధపై చరించ వరహముగను
నగము నరుడు నగము జంతువై భువిలోన
క్రమముగాను జీవరాశి పెరిగె 144

(వచ్చే నెల - శ్రీ వామనావతారము)

శ్లో॥ ఉగ్రం వీరం మహా విష్ణుం జ్వలంతం సర్వతోముఖమ్
నృసింహం భీషణం భద్రం, మృత్యుం మృత్యునమామ్యహమ్॥

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

శ్రీ విఖనో మునీంద్ర వాణీ

శ్రీ వైఖానస కల్పసూత్రే ధర్మసూత్రము

అష్టమ ప్రశ్నః - ప్రథమ ఖండః

1. వర్ణాశ్రమ ధర్మముల గురించి
2. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులని నాలుగు వర్ణములు.
3. మొదటి మూడు వర్ణములకు నిషేకాది సంస్కారములు గలవు.
4. అందులో ఉపనయనమయిన వారికి వేదాధికారము గలదు.
5. బ్రాహ్మణులకు ఆరు కర్మలు గలవు. అవి ఏవనగా విద్యాభ్యాసము చేయుట, బోధించుట, యజ్ఞములు తన కొఱకు చేయుట, ఇతరుల కొఱకు జరుపుట, దానమిచ్చుట, దానము తీసుకొనుట యనునవి.
6. క్షత్రియులకు, వైశ్యులకు మూడు కర్మలు గలవు. విద్యాభ్యాసము చేయుట, యజ్ఞములు చేయుట, దానమిచ్చుట అనునవి.
7. క్షత్రియులకు ప్రజాపాలన, దుష్టనిగ్రహము, యుద్ధములు చేయుట, ధర్మ రక్షణ అనునవి.
8. వైశ్యులకు పశుపాలన, అప్పుగా ధనమిచ్చుట, వాణిజ్యము చేయుట అనునవి.
9. శూద్రులకు వ్యవసాయము చేయుట, ఇతరులు చేయు కర్మలకు సహాయపడుట అను కర్మలు.
10. బ్రాహ్మణులకు నాలుగు ఆశ్రమములు.
11. క్షత్రియులకు మూడు ఆశ్రమములు.
12. వైశ్యులకు రెండు ఆశ్రమములు.
13. నాలుగు ఆశ్రమములు అనగా బ్రహ్మచర్యము, గృహస్థ, వానప్రస్థ, భిక్షు అనునవి.

ప్రథమ ఖండ సమాప్తము

వ్యాఖ్యానము : అందఱి ధర్మములు పరోపకారము కొఱకే అని తెలియుము. మరియు పరిశీలించినచో ప్రపంచములోని మానవులందరూ వారి వారి వృత్తిధర్మము లచే ఈ నాలుగు వర్ణములలో చెప్పబడిన కూటముల జాబితాలో నుందురు. "చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః" - భగవద్గీత.

సేకరణ : D. విఖనసాచార్యులు - తిరుపతి

వేణు వైభవము

అదరంబానుట పాణినందుట రహస్యాలాపగానంబుతో
యదువంశోద్భవునందజేరుటది తూర్యంబా మనోభావమే
కద నీ వంశము పర్వమున్ వినుతికెక్కింగల్గె వంశోత్తమా
యదునాథుండును వేణుగోపకునిగా ఖ్యాతి వడా నిల్పెడే.

శేషుని విశేషము

తొలి జన్మంబున నేమిచేవెనొ కదా తీరంపు బుణ్యంబు నే
పటు సర్వంబును తానెయై వరిసె తల్పంబై మణుల్దీపమై
వటు రోగంబులు సీడనిచ్చు గొడుగై పైయార్పులే వీవనై
జలధిన్ శేషుడు సిక్కువన్, వరద ? నీ చాతుర్యమార్యర్కమే

గోవర్ధనం పార్థసారథి
రిజిస్ట్రార్ తెలుగు వండిట్
కొవ్వూరు

BOOK POST

PRINTED BOOK

To

Sri

Edited, Printed & Published by D. Vikhanasacharyulu, Secretary, Sri Vaikhanasa Divya Sidhanta Vivardhini Sabha, Tirumala. Printed at Vani Press, Vijayawada-520 002

శ్రీ వైఖానస పత్రిక

మాసపత్రిక

'భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్"

వ్యవస్థాపకులు : కీ॥శే॥ "బాలకళానిధి" దీవి శేషాచార్యులు

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధనీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

సంపాదకులు : దీవి విఖనసాచార్యులు

సంపుటి : 1 | డిసెంబరు 1996 | సంచిక - 10

తూర్పుగోదావరి జిల్లాలో వరదలకు గురియైన స్వశాఖీయులకు యధోచిత సహాయమందిస్తున్న డా॥ పెద్దింటి సీతారామ భార్గవ

సంపాదకులు :

దీవి విభుననసాచార్యులు

ఉప సంపాదకులు :

వేదాంతం రామకృష్ణమాచార్యులు

అగ్నిహోత్రం రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :

A. శ్రీనివాసాచార్యులు

దీవి వెంకట్రామాచార్యులు

A.Y. నరసింహాచార్యులు

P. వెంకట రమణాచార్యులు

చందా వివరములు

మహారాజ పోషకులు	రూ.5000/-
రాజపోషకులు	రూ.2500/-
పోషకులు	రూ. 1116/-
జీవిత చందా	రూ. 500/-
సంవత్సర చందా	రూ. 60/-
విడి పత్రిక	రూ. 5/-

ఈ పత్రికలోని రచయితల అభిప్రాయములు వ్యక్తిగతమైనవి సంపాదకులు గాని, సంపాదవర్గము గాని, శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ వారు గాని వాటికి బాధ్యత వహించజాలరు.

విషయసూచిక

	పుట
1. సంపాదకీయం	1
2. భారతీయ తత్త్వశాస్త్రము - సంక్షిప్త పరిచయము	3
3. ఆగమ విద్యార్థులకు ప్రశ్నోత్తరములు	7
4. శబరీ	9
5. 'ప్రకాశం'లో శ్రీ వైఖానస ఎంప్లాయీస్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కార్యకలాపాలు	12
6. అర్చకులు - జీతభత్యాలు	15
7. శ్రీ ధన్వంతరి చరిత్ర	20
8. పాఠకులకు విజ్ఞప్తి	23
9. అర్చకులకు ఆదేశము	25
10. అర్చకత్వము - సుప్రీంకోర్టు తీర్పు	28
11. దేవాలయములు - నృత్తములు	34
12. భాగవత పద్యగాధావళి	34
13. పరమ పవిత్రమైన యజ్ఞోపవీతము	41
14. 1997 సంవత్సరం క్యాలెండు	45

ఉత్తర, ప్రత్యుత్తరములు, వ్యాసములు, చందాలు, వగైరా పంపవలసిన చిరునామాలు :

శ్రీ వైఖానస పత్రిక

S.V.D.S.V. సభ కార్యాలయం

రింగురోడ్డు - **తిరుమల**

చిత్తూరు జిల్లా - 517 504

శ్రీ వైఖానస పత్రిక

వైద్య సేవాసదన్,

రాజ్ యువరాజ్ ఎదురుగా

గాంధీనగర్, **విజయవాడ** - 520 003

శ్రీ వైఖానస పత్రిక

మాసపత్రిక

"భక్త్యా భగవంతం నారాయణమర్చయేత్"

సంపుటి 1 | డిసెంబరు '96 | సంచిక 10

సంపాదకీయం

అక్టోబరు 1996, నవంబరు 1996 మాసాల్లో వచ్చిన పెనుతుపానులవల్ల ఆంధ్రరాష్ట్రములో అపారనష్టము జరిగినది.

19-10-96, శనివారంనాడు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తాకిడి మూడు జిల్లాలను ముంచెత్తింది. భారీ వర్షంవల్ల చెరువులు తెగి, వాగులు పొంగటంతో నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాలు జలదిగ్బంధమయ్యాయి. భారీ వర్షాలు, గండ్ల కారణంగా విజయవాడ, గూడూరు మార్గంలోని లైన్లు దెబ్బతిన్నందువలన రైళ్ళ రాకపోకలు, బస్సుల రాకపోకలు రద్దు అయినాయి.

తిరిగి 6-11-96, బుధవారం నాటి రాత్రి పెనుతుఫాను వచ్చి ఉభయ గోదావరి జిల్లాలలో తీవ్ర నష్టం కలిగించింది. పెనుగాలులు, కుంభవృష్టివల్ల ఎక్కువగా కోనసీమ ప్రాంతం దెబ్బతిన్నది. మనుష్యులు, పశువులకు ప్రాణనష్టం కలిగించింది. కొన్ని లక్షల కొబ్బరిచెట్లు, జీడిమామిడి, మామిడి చెట్లు విరిగిపోవటం, పడిపోవటం సంభవించింది. ఇతర పంటలు చెరుకు, అరటి, వరి అన్నీ పూర్తిగా నష్టమైనాయి. ఈ పెనుతుపాను దెబ్బకు ఉభయగోదావరి జిల్లాల్లో 5040 కోట్ల రూపాయల మేరకు నష్టం జరిగినట్లు అంచనా వేసిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రిగారు, భారత ప్రభుత్వ ప్రధానమంత్రికి సమర్పించారు. ఈ ప్రాంతాలను ప్రధానమంత్రిగారు చూచి ఇది జాతీయ విపత్తుగా గుర్తించవలసి యున్నదన్నారు.

కోనసీమ ప్రాంతములోను, ఉభయ గోదావరి జిల్లాలలోను దెబ్బతిన్న వైఖానస కుటుంబములను ఆదుకుని వారికి మన సహాయమందించ వలసియున్నది. ఇప్పటికే కొన్ని వైఖానస సంఘాలు ఈ కార్యక్రమమున కుద్యమించినవి. వారివారి

శక్త్యానుసారము ధనరూపేణాగాని, వస్తు రూపేణాగాని తుపాను బాధితులకు సహాయపడవచ్చును.

ఉభయ గోదావరిజిల్లాలలోని వైఖానస కుటుంబములలో తుపాన్ల బాధితులైనవారి సహాయము కొరకు ఉదారంగా విరాళములు దిగువ అడ్రసుకు పంపవలయును.

డాక్టర్ పెద్దింటి శీతారామభార్గవ,

అధ్యక్షులు, తూ॥గో॥జిల్లా అర్చక సంక్షేమ సంఘం, కోరుకొండ.

(వయా) రాజమండ్రి, తూ॥గో॥ జిల్లా పిన్ : 533 289.

రూ॥ 116/- గాని, అంతకుమించిగాని విరాళములు పంపినవారి పేర్లు శ్రీ వైఖానస పత్రికలో ప్రచురించబడును. విరాళములను "గోదావరి జిల్లాల తుఫాను బాధితుల సహాయనిధి" (వైఖానస కుటుంబములకు) అని వ్రాసి పై చిరునామాకు పంపవలసిందిగా కోరుచున్నాము.

డి. వికసాచార్యులు

విఖన తాంబూలము

తూర్పుగోదావరి జిల్లా ముంజవరపు కొట్టు గ్రామ కాపురస్థులు లేటు శ్రీమాన్ ఖండవల్లి సీతారామాచార్యులు గారి జ్యేష్ఠ పుత్రుడు శ్రీమాన్ ఖండవల్లి గోపాలకృష్ణమాచార్యులు గారి ధర్మపత్ని శ్రీ వైఖానస ఆగమ సాంప్రదాయం ప్రకారము సీమంతము, విష్ణుబలి, గర్భ చక్రాం కణ సంస్కారము జరుపబడినది. శ్రీమాన్ పెద్దింటి నరసింహాచార్యులు గారు, అధ్వర్యం వహించిరి. ఈ సందర్భముగా శ్రీ వైఖానస పత్రికకు విఖన తాంబూలం రూ. 25 లు సమర్పించిరి. దైప్రూదికి భగవంతుడు శుభాశీస్సులు అందించాలని కోరుతున్నాము.

భారతీయ తత్త్వశాస్త్రము - సంక్షిప్త పరిచయము

వేదవాఙ్మయము : వేదములు అతి ప్రాచీన గ్రంథములు. వేదము అనే పదము విద్ అనే ధాతువునుండి జ్ఞానము అనే అర్థంలో ప్రయోగించబడినది. వేదములలో చెప్పబడినవి సత్యములు. భగవంతుడు తానే మహర్షుల ద్వారా వేదములను లోకమునకు వివరించెను. అందుచేత వేదములకు అపౌరుషేయములు అని పేరు. వేదములకు 1. శ్రుతి 2. అనుశ్రవం 3. త్రయి 4. ఆమ్నాయం 5. సమామ్నాయం, 6.ఛాన్దం. 7 స్వాధ్యాయం. 8. ఆగమం, 9. నిగమం అని పేర్లు కలవు. వేదములు నాలుగు అవి. 1. ఋగ్వేదము 2. యజుర్వేదము 3. సామవేదము 4. అధర్వణ వేదము. ప్రతి వేదము నాలుగు భాగములుగా విభజింపబడినది. అవి 1. సంహితం 2. బ్రాహ్మణములు 3. ఆరణ్యకములు 4. ఉపనిషత్తులు. సంహితలలో దేవతాస్తోత్రములు, బ్రాహ్మణములలో యజ్ఞయాగములు, కర్మకాండలు, ఆరణ్యకములలో వానప్రస్థులకు చెందిన విషయాలు, ఉపనిషత్తులలో బ్రహ్మ, ఆత్మ మొదలగు తాత్త్విక అంశములు వివరించబడినవి. వేదములను అర్థం చేసుకోవడానికి వేదాంగములు ఏర్పడినవి. అవి 1. శిక్ష 2. కల్పం 3. వ్యాకరణము 4. నిరుక్తం 5. ఛన్దస్సు 6. జ్యోతిషము.

"ఛన్దః పాదౌతు వేదస్య హస్తౌ కల్పోఽథ పఠ్యతే ।
జ్యోతిషామయనం చక్షుర్నిరుక్తం శ్రోత్రముచ్యతే ।
శిక్షాఘ్రాణస్తు వేదస్య ముఖం వ్యాకరణం స్మృతమ్॥

అను పాణినీయ శిక్షననుసరించి వేదానికి ఛందస్సు పాదాలు. కల్పం హస్తాలు, జ్యోతిషం నేత్రం, నిరుక్తం చెవి, శిక్షఘ్రాణం, వ్యాకరణం ముఖంగా చెప్పబడింది. ఈ అంగముల యొక్క అర్థంతెలిస్తే గాని వేదము యొక్క అర్థం తెలియదు. వేదఋషులు దేవతలను సంతోషపరచడానికి యజ్ఞములు నిర్వర్తించారు. ప్రకృతికి సన్నిహితంగా వుంటూ ప్రకృతిశక్తులనే ముఖ్యమైన దేవతలుగా స్తుతించి ఆరాధించారు. అందు వర్ణించబడిన ముఖ్యమైన దేవతలు కొందరు.

1. ఇంద్రుడు : ఇతడు అంతరిక్ష దేవత. దేవతలలో ప్రధానుడు

2. అగ్ని : వైదిక దేవతలలో అగ్నిది రెండవ స్థానం. దేవతలకు మనుష్యులకు మధ్య అనుసంధానకర్తగా వుంటాడు. యజ్ఞంలో ప్రధాన పాత్రధారి.

3. వరుణుడు : జలాధి దేవత - ఋతువులను, కాలాన్నికూడా సక్రమంగా నడిచేటట్లు చూస్తాడు.

4. సోముడు : కోరిన వరాలు ఇస్తాడు. సోమరసానికి అధిదేవత . సోమదేవత అంటే చంద్రుడని కొందరి అభిప్రాయము.

5. విష్ణువు : యజ్ఞమే విష్ణువుగా కీర్తించబడినాడు. సర్వ వ్యాపకుడు. త్రివిక్రముడుగా వర్ణించబడినాడు.

6. సూర్యుడు : ప్రత్యక్ష దైవము. ఏడు గుర్రాలు లాగే బంగారు రథంలో విరామం లేకుండగా ప్రయాణిస్తాడు. ప్రాణులకు ఆధార స్వరూపుడు.

7. ఈశ్వరుడు : కార్యకారణ రూపాల్లో ప్రపంచం అంతా నిండియున్నాడు; ఋతువులను, మాసాలను, సంవత్సరాలను తిథులను సృష్టించాడు.

8. బృహస్పతి : యజ్ఞపురోహితుడు. ఇతడు లేనిదే యజ్ఞం పూర్తికాదు.

9. అశ్వనీదేవతలు : వీరు దేవవైద్యులు. అనేక వ్యాధులను నయం చేస్తారు.

10. వాయువు : సర్వవ్యాపకుడు- ప్రాణులను రక్షించేవాడు.

11. ద్యావాపృథువులు : భూమి ఆకాశములు జంట దేవతలు. వీరు దేవతలకు, మానవులకు తల్లిదండ్రులు.

12. యముడు : ప్రేతాత్మల సామ్రాజ్యానికి అధిపతి. యజ్ఞంలో ఆవాహితులైన పేతరులతో ఆవాహనం చేయబడి ఆహుతులు స్వీకరిస్తాడు. వీరేగాక ఇంకా పెక్కుమంది దేవతల స్తుతి వేదాలలో కలదు. ప్రకృతిలో మానవునకు ఉపయోగపడే వాటిని ఆరాధించడం కనిపిస్తూ వుంటుంది. గోవును పూజించడం ఆనాటి నుండి ఈనాటి వరకు ఆచారం కలదు. అదే విధంగా సర్పాన్ని పూజించడం కూడా వేదాలలో పేర్కొనబడింది. సర్పాలకు నమస్కారం చేస్తే అవి మన జోలికి రావని భారతీయుల విశ్వాసం.

మానవజాతి అభివృద్ధి చెందినకొలది దేవతల సంఖ్యకూడా పెరుగుతూ వచ్చింది. అందరికీ అంగీకారమైన దేవతలు స్థిరత్వం పొందిన ఈ సందర్భమును బట్టి ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క దేవతకు ప్రాధాన్యత యిచ్చుట జరిగినది. క్రమపరిణామములో బహుదేవతారాధన నుండి ఏకేశ్వర ఆరాధనకు దారితీసింది. సృష్టికర్త ఒక్కడే అనియు అన్ని పేర్లు ఆ భగవంతునికే చెందుతాయని తలంచిరి. "ఏకంసత్‌విప్రాబహుదావదన్తి" అని సృష్టికర్తను ఒకనిగా భావించి తనకు ఇష్టమైన దేవతను ఆరాధించారు.

వేద ఋషులు : తపో మహిమచే వేదములను మనకు అందించిన మహర్షులను నిత్యము స్మరించాలి. అటువంటి మహర్షులలో కొందరు - వశిష్టుడు, భరద్వాజుడు, విశ్వామిత్రుడు, ఆత్రేయుడు, వామదేవుడు, అగస్త్యుడు, జమదగ్ని, ప్రజాపతి, యాజ్ఞవల్క్యుడు, భృగువు, శౌనకుడు, శుక్రుడు మొదలగువారు. వేద సూక్తాలను దర్శించిన మహర్షులు ఇంకను చాలామంది కలరు.

వేదాలలో స్త్రీల గౌరవము : స్త్రీకి ఆనాటి సంఘంలో ఎంతో గౌరవం కలదు. స్త్రీతోకూడి యజ్ఞమును పురుషుడు ఆచరించాలి. ఒంటరిగా చేయడానికి ఆచారంలేదు. అందుకే అర్ధాంగి అనే పదం సార్థకమైనది. స్త్రీని గృహలక్ష్మిగా భావించారు. భార్య శరీరమైతే భర్త అందులోని ఆత్మవంటివాడు.

వేదాలలో తాత్త్విక విషయాలు :

ప్రపంచం యొక్క ఉత్పత్తిని గూర్చి నాసదీయసూక్తం వర్ణించింది. ఋగ్వేదంలోని నాసదీయసూక్తంలో సృష్టి ఎట్లు జరిగెనో, విశ్వము యొక్క మూలమును గురించి వివరించబడింది. అదే విధంగా పురుషసూక్తం సృష్టిని గూర్చి, సమగ్రమైన స్వరూపాన్ని వర్ణించింది. ఇందు పరమ పురుషుని గూర్చి ప్రతిపాదించుట జరిగినది. దాని నుండి సర్వము పుట్టినట్లు వర్ణించబడింది. ఈ విధంగా సృష్టిని గూర్చి ఈ రెండు సూక్తములు అనేక విషయములు మనకు తెలియజేయుచున్నవి.

ఆత్మ : ఆత్మయొక్క వివరణం కూడా వేదాలలో కలదు. మరణించిన పిమ్మట అగ్ని ఆ శరీరాన్ని ఊర్ధ్వ లోకాలకు తీసికొని పోతాడు. ఆ వ్యక్తి యొక్క ఆత్మ తేజోమయ లోకాన్ని చేరి పితృదేవతలతో సంతోషంగా వుంటుంది. అచ్చట మరొక శరీరాన్ని ధరించి పరపూర్ణత్వంతో ఏ లోటూ రాకుండా యముడు, వరుణుడు అనే రాజుల దగ్గర, దేవతలలో ఒకడుగా వుంటాడు. దివ్యమైన సంగీతాన్ని వింటూ ఆనందిస్తాడు.

అదే విధంగా స్వర్గం, నరకం గూర్చి చెప్పబడింది. స్వర్గం ఆకాశంమధ్యలో మూడవ భువనంలో విష్ణువు యొక్క అత్యున్నత పదంలో వున్నట్లు చెప్పబడినది. వీరులు, యజ్ఞయాగాదులు చేసినవారు, దాన ధర్మాలు చేసినవారు స్వర్గం పొందుతారు. దుష్కృతులు, పాపులు, అసత్యవంతులు నరకాన్ని పొందుతారు. ముక్తిమార్గం వివరిస్తూ నిష్కామకర్మ చేయమంటుంది. దాని వల్ల మనిషి బంధాలలో చిక్కుకొనడు. ఇదే ముక్తికి మార్గము. కోరికలు పెరిగే కొలది అజ్ఞానంలో పడి జనన మరణాలు పొందుతూ వుంటాడు.

చతుర్థ ఆశ్రమాలు : మానవుడు సుఖమైన జీవితం గడపడానికి నాలుగు విధములుగా సాంఘిక జీవనాన్ని వివరించారు.

అవి : 1. బ్రహ్మచర్యం 2. గార్హస్థ్యం 3. వానప్రస్థం 4. సన్యాసం

1. **బ్రహ్మచర్యాశ్రమము :** ఉపనయం జరిగిన తరువాత బ్రహ్మచర్యం ఆచరించేవాడు బ్రహ్మచారి. విద్యాభ్యాసం పూర్తి కాగానే స్నాతకవ్రతం చేయబడేది. తరువాత పెద్దల అనుమతితో అనుకూలవతి, శీలవతి అగుకన్యను వివాహంచేసుకుని గృహస్థాశ్రమంలో ప్రవేసించేవాడు.

2. గృహస్థాశ్రమములో సంతతిని పెంపొందించుకోవడం ముఖ్య ఉద్దేశము. అన్ని ఆశ్రమాలు గృహస్థాశ్రమమును ఆశ్రయంచి వున్నాయి. అతిథి సత్కారం, గృహపోషణ, ధర్మాచరణం మొదలగునవి గృహస్థాశ్రమధర్మాలు.

3. మూడవ ఆశ్రమం వానప్రస్థం : తమ సంతానం విద్యాభ్యాసం ముగిసిన తరువాత కుమారులకు, కుమార్తెలకు వివాహం చేసి కుటుంబాన్ని కుమారులకు అప్పగించి వయసు మళ్ళిన తల్లిదండ్రులు వానప్రస్థాశ్రమం స్వీకరించేవారు. ఆధ్యాత్మిక చింతనతో కాలక్షేపం చేసేవారు.

4. నాల్గవ ఆశ్రమం సన్న్యాసాశ్రమం : సర్వము పరిత్యజించుట, సత్యాన్ని అన్వేషించుట జనులను ధర్మవర్తనులుగా తీర్చిదిద్దుట - వీరి కృత్యములుగా వుండేవి.

వేదములు విజ్ఞాన భాండాగారములు. సామాన్యులకు ఇందలి విషయాలు పరిచయం చేయుటయే ప్రధానాంశము. ఇంకా మరెన్నో విషయాలు పండితులద్వారా, గ్రంథ పరిశీలన చేయటంవల్లను తెలుసుకోవచ్చును.

ఆధార గ్రంథాలు :

1) విజ్ఞాన సర్వస్వము - దర్శనాలు మతములు 7 వభాగం

2) ఆర్ష విజ్ఞాన సర్వస్వం మొదటి సంపుటి - తిరుమల తిరుపతి దేవస్థానము, తిరుపతి.

3) భారతీయ సాహిత్య సంకలనం - తెలుగు అకాడమీ

4) భారతీయ తత్వశాస్త్రం - సమగ్ర పరిశీలన. జి.సుందరరామయ్య.

పెదపూడి నారాయణరావు ఎం.ఎ. (తెలుగు)
భాషా ప్రవీణ P.O.L.M.A , Grade - I తెలుగు పండిట్,
జెడ్.పి. హైస్కూల్, పెదపాడు, ప.గో.జిల్లా.

ఆగమ విద్యార్థులకు - ప్రశ్నోత్తరములు

కాలానుగుణంగా ప్రభుత్వ వైఖరిలో మార్పులు సంభవించుట సహజముగావున అర్చక సోదరులకు పరీక్షా విధానము అవసరముగా గుర్తింపబడి, అర్హతకు ప్రమాణంగా పరీక్ష చెప్పబడినది. అట్టి పరీక్షా విధానానికి అర్హమగు ప్రశ్నోత్తరములను అర్చకసోదరులు వైఖానసాగమపత్రిక ద్వారా గ్రహించగలరని ఆకాంక్ష-

అర్చక స్వరూపము - అర్చక ముఖ లక్షణాన్ని వివరించండి ?

భగవంతునికి అర్చనచేయువాడర్చకుడు. దేవతార్చనను కర్తవ్యంగా, అంకితభావంతో పనిచేయువాడు అర్చకునిగా భావింపబడుతున్నాడు. భగవంతునికి - భక్తునికి వారధి అర్చకుడు. అర్చక లక్షణాలను ఆగమశాస్త్రములో యిట్లు చెప్పబడినది.

శ్లో॥ "వైఖానససూత్రేణ నిషేకాది క్రియాన్వితః
ఆధ్యాత్మ గుణసంయుక్తో - నిత్య స్వాధ్యాయతత్పరః।
వృత్తవాన్ సత్యవాదీచ స్నాన శీలశ్చ యోగవిత్
గృహస్థో బ్రహ్మ చారీవా, భక్తివార్చనమర్హతి।
తథోపనయనాదేతద్విధినార్చనమర్హతి.
ప్రతిష్ఠామత్సవంకర్తుం బ్రహ్మచారీ సమర్హతి।"-

వైఖానసాగమ సూత్రప్రకారము తన విధులను, కాలకృత్య స్నానాదులను పూర్తి చేసి, శుభ్రవస్త్రోత్తరీయములు ధరించి, ఊర్ధ్వ పుండ్రములను ధరించి, ప్రణాయామములతో, గాయత్రీజపముతో, సంధ్యానుష్ఠానాదులను సరియగుమార్గాన త్రికాలములలో ననుసరించుచు, భగవదారాధనమందు కృతనిశ్చయుండై, ఆధ్యాత్మిక గుణసంయుక్తుడై వుండాలి. నిత్యము వేదశాస్త్ర పారాయణాతత్పరుడుగా నుండాలి. సత్యమార్గమున సత్ప్రవర్తకుడై, దీక్షాతత్పరుడై, గృహస్థాశ్రమ ధర్మాదులను యథావిధిగా నిర్వహించుచూ, ప్రతిష్ఠాద్యుత్సవ కార్యక్రమాల నిర్వహించుచూ భగవంతుని ప్రీతి కొరకు కైంకర్యము చేయువాడు ఆ యా గ్రామ, ఆలయాస్థాన పరిచారకాభివృధ్యర్థం, సత్సంకల్పంతో కైంకర్యము చేయువాడే 'యర్చకుడని' పై నియమావళిలో శాస్త్రోక్తముగా చెప్పబడినది. కావున ప్రతి అర్చకస్వామి "సాక్షాద్విష్ణురూపోఽర్చకః" అన్నట్లుగా చక్కని రూపముతో ఊర్ధ్వ పుండ్రధారణతో విష్ణురూపముగా గోచరించువాడే యర్చకుడన్న భావనతో మెలగవలయును. అట్టి సంప్రదాయమే అర్చకునికి క్షేమకరము.

అర్చక ముఖ లక్షణము : పై నియమావళిననుసరించి, భగవత్కైంకర్య మొనర్చువాడు అర్చకుడని తెలియచేయబడినది.

భగవదర్చనలో నర్చకుడాసీనుడగు విధానము కూడా సశాస్త్రీయంగా తెలియజేయబడుచున్నది. అది ఈ క్రింది విధంగా నున్నది.

శ్లో ॥ "పూర్వాశో 2 భిముఖం, దేవముత్తరాభిముఖో 2 ర్చయేత్,
దక్షిణాభిముఖం దేవం పూర్వాశా 2 భిముఖో 2 ర్చయేత్,
పశ్చిమాభిముఖం దేవం దక్షిణాభిముఖోర్చయేత్
ఉత్తరాభిముఖం దేవం, పశ్చిమాభిముఖో 2 ర్చయేత్ ॥

దైవం తూర్పుదిక్కుగా నున్నపుడర్చకుడుత్తరాభిముఖుడై యర్చించాలి. దక్షిణాభిముఖంగా దైవమున్నపుడు అర్చకస్వామి తూర్పు దిక్కున కభిముఖుడై తన విధి నిర్వహించాలి. దైవము పడమర దిక్కుగా నున్నచో నర్చకుడు దక్షిణాభిముఖుడై కూర్చోవాలి. ఉత్తరాభిముఖుడుగా దైవమున్న పశ్చిమాభిముఖాసీనుడై యర్చకుడు పూజాది కార్యక్రమాలను నిర్వహించుట శాస్త్ర ప్రమాణముగా చెప్పబడినది. పై విధానమునుకేవలము అర్చకుడేగాకదేవతార్చనా విధినాచరించు ప్రతి ఒక్కరీ విధానమును పాటించుటవసరము.

పంపినవారు : **పరాంకుశం శ్రీనివాసాచార్యులు**
తె.పం. ఎం.ఎ.,ఎం.ఇడి.,
వావిళ్ళ, విడవలూరు (మం)
నెల్లూరు జిల్లా - 524 318

విఖనస తాంబూలము

విజయవాడ వా॥లు శ్రీమాన్ పరాశరం వట్టాభిరామాచార్యులవారి ప్రథమపుత్రుడు చి॥ లక్ష్మీనారాయణాచార్యులు ధర్మపత్ని చి॥ల॥సౌ॥ శారదలకుమారుడు చి॥వెంకట్రామ్ (కార్తీక్) జన్మదినపు వేడుక ది.25-11-96న జరిపిన సందర్భాన రు.58/- విఖనస తాంబూలమొసగిరి. చిరంజీవికి ఆశీస్సులు.

శబరీ

తారావళీ

శ్లో॥ 1. అద్యాయాస్యతి మే కుటీం రఘువర శ్రీరామచంద్ర స్వ్సప
త్పంకేజద్వయ చిహ్నితాం విరచయేదిత్యన్తర జ్ఞోద్గత।
స్సమ్మోదస్సకలం శరీరమసకృద్రోమాంచ సఞ్చదితం
కుర్వన్ శైత్యభరాత్త దుఃఖమఖిలం సమ్మార్షి నీశారవత్॥

తా॥ రామచంద్రమూర్తి నేడు నా గుడిశకు వస్తాడని, తనపాద పద్మముల గుర్తుల నిట నెలకొల్పుతాడని, మనస్సులో కలిగిన మహానందము శరీరమునంతయు గగుర్పొడిచిన దానిగా చేసి దుప్పటి కప్పుకొన్నట్లు చలి బాధనంతను తుడిచి వేసినది.

2. ఆయాతి మే సదన మద్య రఘుప్రవీరో
మాం తోషయిష్యతి మనోజ్ఞకృపావలో కైఃl
ఇత్యాదరాతి శయతః పరిమృజ్యవస్త్యం
నవ్యాతి నవ్యసుమపుంజమకారి వర్త్మ ॥

తా॥ ఈనాడు రఘువీరుడు నా యింటికి వచ్చి తన సుందర దయాదృష్టి నాపైన పరచి నన్నానందింపచేయగలడని యెంతో ఆదరముతో ఇంటి నంతను శుభ్రము చేసి క్రొత్తగా వికసించి మెచ్చదగిన పువ్వులు పరచి అతని దారినలంకరించితిని.

3. రామచంద్ర పదపద్మ మనోజ్ఞ
స్పర్శ సౌఖ్య మధునైవలభ్యే హమ్।
ముక్తి శంధకిదహో మునిసేవా
పూర్వపుణ్యఫలమద్య సుపక్వమ్ ॥

తా ॥ శ్రీరామచంద్రుని పాద పద్మముల స్పర్శవలన సుఖము నిప్పుడే నేను పొందగలను, ఇంక మోక్షమెందుకు ? ఆహా ! చిరకాలము ముని సేవచే కలుగు పుణ్యఫలము నేడు పండినది.

4. నిశాన్తే ప్రశాన్తే నిశాన్తం సమస్తం,
పురః పార్శ్వయోః పృష్ఠతః కౌతుకేన
సుమృజ్యేక్ష్యసద్రఙ్గవల్లీప్రసూనై
రలంకృత్య భక్త్యా ప్రతీక్షేతమేవ।

తా॥ వేకువజాముననే ప్రశాన్త సమయమందు ఇంటినంతను ముందు వెనుకలను ప్రక్క ప్రదేశములను బాగుగా శుభ్రము చేసి నీళ్ళు చల్లి ఉత్సాహముతో ముగ్గులతోడను పూవులతోను అలంకరించి భక్తితో అతని కొఱకే నిరీక్షించుచున్నాను.

5. శీతం నిరఱు రవారి పక్వఫలసందోహాలసత్పల్లవ
స్తోమాస్తీర్ణసుఖాసనాని సురభీణ్యమ్లానదామానిచ ।
శ్రీరామార్హ సుబర్హిబర్హరచితోదంచద్ధవిత్రాణిచ
స్నిగ్ధేన స్వహృదాముదాననుమయా సజ్జీకృతాన్యేవహి ॥

తా॥ శ్రీ రాముడు వచ్చుటకు ముందే అతని పరి చర్యకై చల్లని సెలయేటి నీరు మంచి పండ్ల సముదాయము చిగురుటాకులు ఒత్తుగా పరచిన ఆసనములు పరిమళము వెదజల్లు వాడని పూలదండలు ఆయన సేవకు తగిన మంచి నెమలి పింఛముల విసినకఱ్ఱలు ప్రేమతో నిండిన మనస్సుతోసంతోషముగా అన్నియు నాచే సిద్ధము చేయబడినవి.

6. శ్యామల ः కోమల శ్రీమాన్ శకలోవా తటిత్వత ः।
అయమాయాత ఏవేహాద్రష్టుమ్మామాయతేక్షణः ॥

తా॥ (ప్రకటం) నల్లని కోమల శరీరము గలిగి అపూర్వ శోభను వెదజల్లుచు, నీలమేఘశకలమా యన్నట్లున్న ఈ శ్రీరాముడు లక్ష్మణ సమేతుడై నన్ను చూచుటకు పొడవైన కన్నులను మఱింత పొడవు చేసి కొనుచు రానేవచ్చెను.

7. ఏహకి త్వం రఘూత్తంస ! ఫలానీమానిచాద్ధకి ।
ప్రజిష్ఠం త్వాం కరిష్యామి కర్తారమ్మాంయశస్వినీమ్ ॥

తా॥ రఘుశ్రేష్ఠ ! రా, రా. ఈ పండ్లను భుజింపుము. నాకు లోకములో కీర్తిని నింపు నిన్ను పూలదండలతో అలంకరింతును.

8. కరే కురు తథా పదే శిశర వారిణా రాఘవ ।
సుగంధి సుషిమోల్లసన్మధురవాస్తత ः పాస్యసి॥
ఫలాని వివిధాని మత్కరసమర్ప్య మాణాన్యమూ
న్యశాన మధురాణి సస్మితవచిస్సద్వక్షోణితే॥

తా॥ రాఘవ ! ముందు చల్లని సెలయేటి నీటితో శ్రమ తొలగుటకై చేతులను పాదములను కడిగి కొనుము. పిమ్మట చల్లని పూల సువాసన గల తీయని పానీయము త్రాగగలవు. నీ చిరునవ్వుతో కూడిన మాటల వలె తియ్యనౌ ఈ ఫలముల నారగింపుము.

9. హృత్పద్మపదపద్మేన పావితం తే చిరాన్మమ।
కుటీయం పదసంస్పర్శం వీప్యయా తే సమీప్యతి ॥

తా॥ తండ్రీ ! నా హృదయ సదనము నీపాద సంస్పర్శచే చాల కాలము నుండి పవిత్రమై యున్నది. నేనివసించు గుడిశ నీ పాదస్పర్శను మాటి మాటికి కోరుచున్నది.

10. కర్ణజాహమవిశద్భవదీయ శ్రీమదాగమనమత్రతదాది ।
మామకీన సకలేన్ద్రియవృత్తిర్లోచన ద్వితయమాత్రనివిష్టా ॥

తా॥ తండ్రీ ! నీ సుందర శుభాగమనము నా కర్ణ మూలమును ప్రవేశించినప్పటి నుండియు, నా సర్వేంద్రియముల వ్యాపారము నా కన్నుల యందే స్థిరమై యున్నది.

11. నిషీద మృదులాసనే తవసుఖోపవేశాహృతే
పదేకురుసుమోత్కరే లలితకారవీరద్యుతీ ।
కురే కురు ఫలే ఇమేకురుముఖేతవైకం త యోः
కథం కథమిదం ఫలం జహిహిచామమమ్లంహితత్॥

తా॥ రామా ! నీవు సుఖముగా కూర్చొనుట కేర్పరుపబడిన ఈ మెత్తని ఆసనముపై కూర్చొనుము. ఈ పూవుల ప్రోగుపై సుకుమారవైన ఎఱ్ఱ గన్నేరు పూలకాంతి గల నీ పాదముల నుంచుము. ఈ రెండు పండ్లు చేతిలో పెట్టుకొనుము. వాటిలో నొకటి నోటిలో పెట్టుకొనుము. ఈ పండు ఎలా ఉంది ? ఎలా ఉంది! ఆ పండు పచ్చిది పుల్లనిది, దానిని విడిచి పెట్టుము.

విజ్ఞప్తి

నల్లగొండ జిల్లా మట్టపల్లిలో కృష్ణా నదీ తీరమున గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ప్రాంగణము నందు విఖనస మహాముని, శిష్య బృందములతో కూడిన శిలా విగ్రహముల ప్రతిష్ఠ చేయగల్గినందులకు సంతోషిస్తున్నాము.

ఆశ్రమ నిర్మాణమునకు కూడ దేవాలయ కమిటీ వారు అనుమతితో స్థల సేకరణ లభించినది. ఈ నెల 2వ తేదిని స్థల పూజ కూడ చేసి యున్నాము.

యాత్రా సందర్భముగా వచ్చిన వైఖానస కుటుంబముల సౌకర్యార్థం ఆశ్రమ నిర్మాణం కూడ త్వరలోనే ప్రారంభించ గలము. కనుక తమ తమ దయతో కూడిన విరాళములు ఈ క్రింది చిరునామాకు పంపకోరుచున్నాము.

ఇట్లు,

డా॥ బి. వి. కృష్ణమాచార్యులు,
అధ్యక్షులు
హుజూర్ నగర్ (P.O.)
నల్గొండ జిల్లా - 508 204.

'ప్రకాశం' లో శ్రీ వైఖానస ఎంప్లాయిస్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కార్యకలాపాలు

'వైఖానసము' ఎంతో ప్రాచీనమైనది. 'వైఖానసుని'గా జన్మించినందులకు ప్రతి వైఖానసుడూ ఎంతో గర్వించవచ్చును.

నేటి సంఘములో మనసంఖ్య అత్యల్పము. అయినప్పటికీ మన మధ్య సంఘీభావము, పరస్పర సహకార భావము, వైఖానస ధర్మము పట్ల గౌరవభావము లేకపోవుట అత్యంత విచారకరము. ఇట్టి పరిస్థితులలో కొంత మేర ఐక్యతను, సహకార భావమునుపెంపొందించుటకు కొన్ని సంఘములు (అసోసియేషన్లు) ఏర్పడినవి, మరియు ఏర్పడిచున్నవి. ఇట్టి వానిలో నొకటి ప్రకాశం జిల్లాలోని "వైఖానస ఎంప్లాయిస్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్".

ఈ సంఘము 'శ్రీ వైఖానస సంఘము, ఒంగోలు'నకు అనుబంధముగా 1992వ సంవత్సరములో డిసెంబరు నెల 27వ తేదినాడు స్థాపించబడినది.

వైఖానసులలో ఆగమములోను, వైద్య రంగములోను, విద్యారంగములోను విశిష్ట కృషి సల్పిన వారిని సన్మానించి వారిలోని ప్రతిభను ప్రోత్సహించుట మరియు పేద వైఖానస విద్యార్థులను ఆర్థికముగా ఆదుకొనుట తదితర అంశములను లక్ష్యముగా తీసికొనుట జరిగినది.

సంఘము సాధించిన కార్యములు :

1. జిల్లాలోని వైఖానస కుటుంబీకుల సమాచారము సేకరించుట జరిగినది. దీనివలన మన జనాభా సంఖ్య, స్త్రీలు, పురుషులు, వివాహితులు, అవివాహితులు, S.S.C. లోపు చదివిన వారు, డిగ్రీ మరియు ఆపైన చదివిన వారి వివరములు కలవు. (ఈ జిల్లాలో 54 మండలములుండగా 34 మండలములలో మాత్రమే వైఖానస కుటుంబములు కలవు)

శాఖీయుల జనాభా వివరములను అసోసియేషన్ క్రియాశీలక కార్యకర్తల సహకారముతో ఒక సంవత్సర కాలములో పట్టుదలతో పూర్తిచేయుట జరిగినది.

1993వ సంవత్సరములో అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ వేదికపై పెద్దల చేత "మన జనాభా వివరముల సంచికలు" (ఏ మండలమునకా మండలము) ఆవిష్కరింపబడినవి.

ఈ సంచికల ద్వారా ఈ జిల్లాలోనే గాక ప్రక్క జిల్లాలలోని వైఖానసులకు వధూవరుల సమాచారమును అందించ వీలు కలుగుచున్నది.

2. ఆర్థికముగా వెనుకబడిన వైఖానస విద్యార్థినీ విద్యార్థులకు సాయము చేయుటకు మంచి మనసుతో ముందుకు వచ్చిన దాతల విరాళములను ఒక శాశ్వత నిధిగా Fixed Deposit చేసి దానిపై వచ్చే వార్షిక వడ్డీతో విద్యార్థులను ఆదుకొను ఆశయమును కొనసాగించుట జరుగుచున్నది. Dr. గంజాం శారంగపాణి M.S.D. Ortho గారి జ్ఞాపకార్థము వారి సతీమణి ఇచ్చిన విరాళము ఇట్టి వానిలో నొకటి.

జిల్లాలో 7, 10, ఇంటర్మీడియెట్, డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్, ఎంసెట్ (ర్యాంకు) లలో అత్యంత ప్రతిభ కనపరచిన విద్యార్థులకు వెండి పతకములు దాతల ద్వారా ప్రదానము చేయించి విద్యార్థులలో చదువు యందు పట్టుదల, కృషిని ప్రోత్సహించుట జరుగుచున్నది.

ఆగమ విద్యాభ్యాసములో అన్ని సంవత్సరములు పూర్తి చేసిన విద్యార్థులకు రజత పతకములను దాతల ద్వారా బహుకరింప చేయుచూ వైఖానసాగమ విద్యను ప్రోత్సహించుట జరుగుచున్నది. అట్లే ఆగమములోను, వైద్య రంగములోను, విద్యా రంగములోను విశిష్ట కృషి చేసిన వైఖానసులను పండిత శాలువ, మెమెంటోలతో సత్కరించుట జరుగుచున్నది.

వైఖానసులలో మరుగున పడిన "అష్టావధానము, కవి సమ్మేళనము" మొదలగు సాహితీ కార్యక్రమములను నిర్వహించి వారిలోని ఈ కళలను వెలికితీయుట జరుగుచున్నది.

పైన పేర్కొనిన కార్యక్రమములను నిర్విఘ్నముగా నిర్వహించుటకు తగిన దాతలుండుట ఈ జిల్లా అదృష్టముగా భావించవచ్చును.

ఈ సంవత్సరములో నిర్వహించిన కొన్ని క్రొత్త కార్యక్రమ వివరములు :

1. విద్యార్థినీ విద్యార్థులకు తృతీయ వార్షికోత్సవ వేదికపై 'భగవద్గీత' లోని కొన్ని శ్లోకములను అప్పచెప్పుట మరియు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానము చేయుట జరిగినది.
2. తిరుమలలో 'ఆగమము'ను అభ్యసించుచున్న తృతీయ సంవత్సరం విద్యార్థులలో పదిమందికి ఉన్ని రగ్గులను శ్రీ వైఖానస జయంతి నాడు దాతల ద్వారా ఇప్పించుట జరిగినది.

భవిష్యత్ ఆశయము :

చతుర్థ వార్షికోత్సవ వేదికపై విద్యావంతులైన మహిళలతో "శ్రీ వైఖానస వనితా వేదిక" ను ప్రారంభించవలెనను అభిలాష కలదు.

ముగింపు :

ఈ వ్యాస రచన ద్వారా ఈ సంఘ గొప్ప తనమును మన శాఖీయులకు తెలియచేయుట అనునది కాదు ముఖ్యాంశము. శాఖీయులకు సహాయ మందించుటలోను, విద్య, వైద్య, ఆగమ రంగములలో ప్రతిభను ప్రోత్సహించుటలోను "చంద్రునికో నూలు పోగు" వలె ఈ సంస్థ సహకరించుచున్నది. ఇట్టి సంస్థలు - వీటి ఆశయములు - సాధించిన కార్యములు మరికొంత మందినైనను ఉత్తేజ పరచి వైఖానస సమాజమునకు సహాయపడవలయునన్నదే ఈ వ్యాస ఉద్దేశ్యము.

నేటి సమాజమున 'సంఘము'ల ఆవశ్యకతను గుర్తించి, వాటి లక్ష్యముల నెరిగి, వాటి కార్యములను నిరాటంకముగా కొనసాగుటకు సహాయపడుచున్న 'దాత' లకు మొదటగా నా కృతజ్ఞతలు. 'ధనమూల మిదం జగత్' అనునది అందరికీ తెలిసిన విషయమే. కావున ఆర్థికముగా నిలద్రొక్కుకొనిన వారు, సంస్థలకు సహాయపడిన దాతల బాటలో నడచు ఆలోచనను కలుగ చేయవలసినదిగా శ్రీమన్నారాయణుని కోరుకొనుచున్నాను.

వైఖానస సంఘములు సైతమూ మండలమున కొక ప్రతినిధి నేర్పరుచుట యేగాక వీలయినప్పుడల్లా మండల స్థాయి మీటింగుల నేర్పరచి శాఖీయుల ఐక్యతకు శ్రీకారము చుట్టవలసి యున్నది. అట్లే మన ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేయుచున్న "శ్రీ వైఖానస పత్రిక" మనుగడకు మనము కృషి చేయవలసి యున్నది.

వైఖానస యువతలో "వైఖానస అభివృద్ధి, ఐక్యత మరియు పరస్పర సహకారము" వంటి విషయములను ప్రోత్సహించుటయే గాక ఈ వ్యాసరచనకు విషయ సహాయము చేసి, ప్రోత్సహించిన శ్రీ నల్లూరి రంగనాధాచార్యులు గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

ఎ. వి. రఘునాధాచార్యులు M.A., B.Ed.
స్వర్ణ, ప్రకాశం జిల్లా

అర్చకులు - జీతభత్యాలు

డి. అనంతాచార్యులు
సెట్వీన్, హైదరాబాద్

19.3.96 వతేదీ సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అర్చకుల భవిష్యత్తుపై అందరూ ఆలోచించవలసి యున్నది. యిదివరకటి వలె మిరాసీ పద్ధతి కొనసాగాలని, సాంప్రదాయపద్ధతి, ఆచార వ్యవహారములు అమలు జరుగుచూ వుండాలనిచేసే ప్రయత్నాలు జయప్రదం కావాలని మనసారా శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తున్నాను.

తీర్పులో అర్చకులకు న్యాయమైన జీతాలు వగైరాయివ్వాలని, అర్చకుల సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వము చూడాలని చెప్పబడినది. వాటి విషయమై ప్రభుత్వము రెండు వేర్వేరు కమిటీలను వేసి తగిన రిపోర్టులను తయారు చేసి, ప్రభుత్వము వారి అభిప్రాయములతో సహా 6 మాసములలోగా సుప్రీంకోర్టువారికి పంపవలసిందిగా ఆదేశించబడినది. ప్రభుత్వము వారు ఆ కమిటీలను నియమించినారు. అందులో అర్చక సంఘాలవారుకూడా వారి వారి అభిప్రాయములను తెలిపియున్నారు. పలు ప్రాంతాలలో సభలు, సమావేశములు, ధర్నాలు జయప్రదంగా జరిపియున్నారు.

అర్చక కుటుంబంలోని వారు ఈ జీతాల గురించి కొంత వరకైనా తెలుసుకోవటం అవసరము. ఉద్యోగాలు చేసేవారికి వాటిని గురించి తెలుసు. దేవాలయాలలో వున్న వారి కొరకు, ఒక అవగాహన కొరకు ఈ రచన చేయబడుతున్నది. ఉద్యోగుల జీతభత్యాలు, యితర సౌకర్యాల విషయమై చాలా జి.ఓ.లు అనగా గవర్నమెంటు ఉత్తరువులు గలవు. వాటిలోని అంశములు అందరికీ రాష్ట్రమంతటా వర్తిస్తాయి. ఉద్యోగులకు సంబంధించిన ఉత్తర్వులలోని ముఖ్యాంశాలు ఏమనగా :

1) జీతాలు. ఒక్కొక్క (కేడర్) తరగతి ఉద్యోగికి ఒక్కొక్క తరహా (పే స్కేల్) జీతక్రమము వుంటుంది.

2)ధరల పెరుగుదల బత్తెము. Dearness allowance

3) యితర బత్తెములు (యింటి అద్దె వగైరా)

4) వివాహాది కార్యములకు అప్పులు, అడ్వాన్సులు యిచ్చుట.

5) పిల్లల చదువులకు సహాయము.

6) కుటుంబ సభ్యులకు వైద్య సహాయము

7) గృహ నిర్మాణమునకు అప్పులు యిచ్చుట

8) మోటారు సైకిళ్ళు, వాహనములు, టి.వి.లు వగైరా కొనుక్కొనుటకు అప్పులు వాయిదా పద్ధతులలో తీర్చునట్లు యిచ్చుట

9) సెలవులు

10) ప్రయాణపుఖర్చులు, స్వగ్రామమునకు రాకపోకల ఖర్చులు యిచ్చుట

11) ప్రావిడెంటుఫండు లేక పింఛను

12) ప్రత్యేక జీతములు

13) ఉద్యోగములో అభివృద్ధి (Promotions)

14) ఉద్యోగ విరమణ

15) క్రమశిక్షణా చర్యలు, వాటి విధానము.

16) విధులు, బాధ్యతలు

17) విద్యార్హతలు

18) ప్రాథమిక సూత్రములు (Fundamental Rules)

19) వృత్తిపన్ను, ఆదాయపుపన్నులు

20) బదిలీలు

ఉద్యోగులకు ఈ అంశములన్నియు వర్తిస్తాయి. వాటిని గురించి విపులముగా తెలుసుకోవాలంటే ఒక వెయ్యి పేజీల గ్రంథమవుతుంది. అందుచే వాటిలోని సారాంశమును సూక్ష్మముగా అవసరమయినంతవరకు తెలుసుకోవలసియున్నది. అతి తక్కువ పేజీలలో ముఖ్యాంశమును పరిశీలిద్దాము.

1993 వసం॥లో G.O.(p) No.162 ఫైనాన్సు డిపార్టుమెంటు తేది 20-5-1993న యిచ్చిన ఆర్డరు మరియు G.O.(p) no.18 Fin&Plg (F.W.PC1) dt. 19-1-94 యిచ్చిన ఆర్డరు ప్రకారము రాష్ట్రములోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రస్తుతము జీతములనిచ్చుచున్నారు. యీ ఆర్డరు 1-7-1992 నుంచి అమలులోనికి వచ్చినది. దీనినే రివైజుడు పేస్కేల్సు 1993 (Revised pay scales 1993) అంటారు. యిందులోని గొప్ప విశేషమేమంటే మాస్టరు స్కేలు (Master Scale) అని ఒకటి ఏర్పరచినారు. ఏ ఉద్యోగి జీతమైనా దీనిలోని భాగముగానే వుండాలి.

Master Scale : Rs. 1350-25 -1475-30– 1625-40-1825-50 - 2075-60 -2375-75 - 2750-90-3200-110- 3750-130 -4400-160-5200-190- 6150 -230-7300-280 - 10380

దీని అర్థమేమంటే1350 రూ.లతో ప్రారంభమైన జీతగానికి సంవత్సరానికి రు.25/- అభివృద్ధి అగుచూ (Increment) Rs. 1475 ల వరకున్నూ, ఆ తర్వాత సంవత్సరానికి Rs. 30/- అభివృద్ధి అగుచూ Rs. 1625/-ల వరకున్నూ, ఆ తర్వాత సంవత్సరానికి రూ.లు.40/-లు అభివృద్ధి అగుచూ Rs. 1825/- వరకున్నూ, అలాగే

మిగతాది కూడ వరుసగా వృద్ధి అవుతూ వుంటుంది. అంటే అతి తక్కువ జీతగాని మూల వేతనము (Basic Pay) రూ.1375/-తో ప్రారంభమగుతుంది. దీనికి కరువు బత్తెము అనబడే Dearness allowance, యితర బత్తెములు చేర్చుకోవాలి.

ఒక చిన్న ఉద్యోగి నుంచి అతి పెద్ద ఉద్యోగి వరకూ ఈ క్రమములో scale of pay వుంటుంది. ప్రారంభజీతము యిందులో ఎక్కడనుంచైనా వుంటుంది. ఉదాహరణకు అతి తక్కువ జీతగానికి Pay scale యిలా వుంటుంది.

1) Rs.1375-25-1475-30-1625-40-1825-50-2075-60-2375.

మధ్యలో ఏదో ఒక ఆఫీసరుకు యిలా వుంటుంది.

2) Rs. 3640-110- 3750-130 -4400-160-5200-190- 6150- 230-7300-280- 7580/

ఒకపెద్ద ఆఫీసరుకు యిలా వుండవచ్చును.

3) Rs. 7070-230 -7300-280-10,100.

అంటే ఆ Master scale లో ఎక్కడైనా ప్రారంభించవచ్చు. ఎక్కడైనా నిలుపవచ్చును. ప్రారంభవేతనము, చివరి వేతనముల మధ్యగల వేతనము పద్ధతి Master scale లో యిమిడి వుండాలి.

అప్పుడప్పుడు ప్రభుత్వ సర్వీసుల్లోని ఉద్యోగుల వేతనాలు సవరించటం జరుగుతుంటుంది. కొత్తగాను, మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వోద్యోగులకు యిచ్చే జీతాలు సరిపోయేదీ లేనిదీ చూడటం, వాటిని సరిచేయటం జరుగుతుంటుంది. యీ విషయాలను పరిశీలించే నిమిత్తం వేతన సవరణ సంఘాలను ఏర్పాటు చేస్తుంటారు.

1985 సం॥లో శ్రీ కె.సుబ్రహ్మణ్యం, ఐ.ఎ.ఎస్.వారిని పే రివిజన్ కమిషనరుగాను శ్రీ యం.వి.యస్.ప్రసాద్, ఐ.ఎ.ఎస్. వారిని సెక్రటరీ గాను ప్రభుత్వమువారు నియమించారు. వీరు 1986 జులై 13న తమ నివేదికను సమర్పించారు. ఆ సిఫారసులను రాష్ట్రప్రభుత్వం ఆమోదించింది. ఉద్యోగ సంఘాలు, పత్రికా రంగం కూడా ఈ వేతన నిర్ణయక సంఘం సిఫార్సులను హర్షించింది. ఆంధ్రప్రదేశ్‌లో వేతన సవరణలు క్రమంగా జరుగుతూ వచ్చాయి. అవి 1958, 1961, 1969, 1974, 1978, 1986, 1993 ల్లో జరిగాయి.

1993 సం॥జి.ఒ. ప్రకారం అతి తక్కువ స్థాయి స్కేలు గల ఉద్యోగి కనీస వేతనం నెలకు రు.1375 గా నిర్ణయించబడింది. రాష్ట్ర ప్రభుత్వంలో గరిష్ట వేతనం నెలకు రు.10,380/- గా వుంటుంది. దీనికి కరువు భత్యం వగైరాలు అదనంగా చేర్చుకోవాలి. ఉదాహరణకు :

Pay Scale

వరుస	తరగతి	జీతంస్కేలు రూ.లు.
1.	అటెండరు, కాపలా మనిషి, తోటమాలి, ఊడ్చేవాడు, తుడిచేవారు, పాకీపనివారు, చాకీదారు వగైరా	1375 - 2375
2.	కమ్మరి పనివారు, వడ్రంగి పనివారు	1595-3020
3.	యల్.డి.సి.	1745-3420
4.	యు.డి.సి.	2195-4560
	వేద పారాయణుదారు	
5.	సూపరింటెండెంటు	2600-5580
6.	ఎండోమెంట్సు అసిస్టెంటు కమిషనరు	3310-6840

ఎండోమెంట్సు డిపార్టుమెంటులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా పనిచేయువారి పేస్కేల్సు విభిన్న రీతులలో గలవు. ఆయా దేవాలయముల స్థాయిని బట్టి, ఆదాయమును బట్టి వారిని వివిధ తరగతులుగా విభజించియున్నారు. వేద పారాయణదారుల జీతాన్ని సూపరింటెండెంటు జీతముతో సమానముగా యుండవలెనని జి.ఒ.యం.యస్.నెం.1171 రెవిన్యూ (ఎండోమెంట్సు)-1 తేదీ 16-12-1987లో సూచించి యున్నారు.

ఆ జి.ఓ.లో అర్చకులు, తదితరుల విద్యార్హతలు, వారికి వేతనములను గురించి కూడా చెప్పబడినది. అందులో అర్చకులను 9గ్రేడులు (తరగతులు)గా విభజించినారు.

1,2 తరగతులవారు ప్రవర పరీక్ష ప్యాసుకావలయును
3,4 ,, వర ,, ,,
5 నుంచి 9 ,, ప్రవేశ ,, ,,

అర్చకుల జీతాలు పే స్కేలు విధానములో యివ్వలేదు. అర్చకులకు, అధ్యాపకులకు, ప్రబంధ పారాయణదార్లకు తేవారం చదువువారికి, పరిచారకులకు, వంట వారికి, సన్నాయి, డోలు, శ్రుతి, తాళమువార్లకు, బత్తెములన్నీ కలపిన కన్సాలిడేటెడ్ జీతము నిర్ణయించినారు. వాటిలో కూడా 6 (ఎ) దేవాలయాలకు వేరుగాను, 6(బి) దేవాలయాలకు వేరుగాను 6 (సి) దేవాలయాలకు వేరుగాను, తిరుమల తిరుపతిలో వేరుగాను వేతనములను నిర్ణయించినారు. దానిప్రకారం గ్రేడు - 1 అర్చకునికి నెలకు రు. 1500/- లు గ్రేడు 9 అర్చకునికి నెలకురు.300/-లు నిశ్చయింపబడింది.

1987 సంవత్సరం అనగా ఆ జి.ఓ.యిచ్చునాటికే 1986 సం॥రపు రివైజ్‌డు పే స్కేల్సు వచ్చియున్నవి. అప్పుడు 1-7- 1986 నుండి యీ విధంగా యితరుల జీతాలు వుండేవి.

1. అటెండరు	700	నుంచి	1120	వరకు
2. యల్.డి.సి.	910	,,	1625	,,
3. యు.డి.సి.	1100	,,	2050	,,
4. సూపరింటెండెంట్	1330	,,	2630	,,

ఈ జీతాలకు కరువు బత్తెము,యితర బత్తెములు కలుపవలయును.

అర్చకులుగా ఉద్యోగము పొందుటకు ఆయా సంవత్సరపు జులై 1వ తేదీ నాటికి 45 సం॥పూర్తి కారాదు. అంతకుపైన వయస్సు వున్నచో కమిషనరు గారి ఉత్తర్వులు పొందవలయును.

ఈ జి.ఒ.యాక్టు 30/1987 వచ్చిన తర్వాత, మిరాసీలురద్దు అయినాయని, అర్చకుల నియామకం చేయటానికి ఏర్పరచబడినది. ఈ జి.ఓ.ను రద్దు పరచి సుప్రీంకోర్టు తీర్పును బట్టియూ, ఆధునిక ఆర్థిక యిబ్బందులను బట్టియూ, ఉద్యోగమునకు వుండవలసి గౌరవ స్థానమును బట్టియూ వేతనములను పే స్కేలు రూపములో నిర్ణయించవలసియున్నది. Consolidated emolument అనగా ఒకటిగా చేయబడిన ప్రతిఫలములో ఎదుగుదలకు తగిన అవకాశములుండవు. పే స్కేలు నిర్ణయించినచో యితర ఉద్యోగస్థులతో పాటు అర్చకులకు కూడా ప్రతి సంవత్సరం జీతములో పెరుగుదల, బత్తెములలో పెరుగుదల వస్తుంటాయి. ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి యింతకంటే తక్కువ వేతనము యివ్వరాదని కూలీల విషయంలో కూడా ప్రభుత్వము వారు Minimum Wages Act (కనీస వేతనముల చట్టము)ను అమలు పరుచుచున్నారు.

(మిగతా వచ్చే సంచికలో)

శ్రీ ధన్వంతరి చరిత్ర

'సకలార్ధ సాధనకు ఆరోగ్యమే మూలము.'అన్నాడు చరకాచార్యులు.

శ్రీమన్నారాయణుండు లోక కళ్యాణార్థమై అవతరించిన అవతారములలో ఆది ధన్వంతరి అవతారము ఒకటియై విరాజిల్లుచున్నది. ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ ఫలప్రదాతయు, ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి కరుండును, సమస్త రోగ పరిహార కర్తయు ఆయుర్వేద ప్రవక్తయునగు శ్రీ ధన్వంతరి శంఖము, చక్రము, అమృత కలశము, దివ్యౌషధములను నాల్గు చేతులయందును ధరించి, పాలసముద్రమునందు కార్తీక బహుళ త్రయోదశి గురువారము నాడు, హస్తా నక్షత్రమున రాత్రి ప్రథమ యామమున అవతరించినాడు. అందుచే, ఆ తిధి అప్పటి నుండియు ధనత్రయోదశియని ప్రసిద్ధమయ్యెను. ఆ శుభ తిధినాడు ఆరోగ్యాన్ని అర్థించే ప్రతి మానవుడు ఆరోగ్య ప్రదాతయైన ధన్వంతరి భగవానుని వ్రతమును భక్తితో యధావిధిగా నాచరించిన, గతజన్మలో చేసిన పాపకర్మల వలన కలిగిన సర్వ రోగములు హరించును. సర్వసుఖములు ప్రాప్తించును.

ఇట్లు ధన్వంతరి వ్రతమాచరించి, రోగ విముక్తులైన వారెందరో కలరు, వారిలో కొందరి చరిత్రలు తెలిసి కొందము.

పూర్వ కాలమున "పుష్పరధుడ"ను, మహారాజునకు 'పుష్పవేణి" యను కుమార్తె కలదు. ఆమె మాళవదేశ రాజకుమారుడైన "సుప్రకాశు"ని యందను రాగము కలదియై యాతని పతిగా వరించెను. కాని సుప్రకాశుడు సారవిహీనమైన సంసారమునందు వైరాగ్యము కలవాడై తపోవనమున కరిగెను. అందు ఒక మునివర్యుని వద్ద శిష్యుడుగా చేరి సమస్త శాస్త్రములను, వేద వేదాంగములను అభ్యసించెను. అంతట గురువు ఆజ్ఞప్రకారము, పెళ్ళాడి సంసార సౌఖ్యము నొందదలచి చెలికాడైన "సునీతి"తో యింటికి పయనమయ్యెను. మార్గ మధ్యమున మార్గాయాసముచే నిద్రించిన "సుప్రకాశుని" దురద్రుష్టవశమున పామొకటి కరచెను.

'సుప్రకాశుడు" సంసార భోగవిరక్తుడై తపోవనమున కరిగెనను వార్తవిని, "పుష్పరధుడు" తన కుమార్తెను అతని నుండి మరల్చుటకు చేసిన ప్రయత్నము వ్యర్థమయ్యెను. కాని దృఢవ్రతయైన "పుష్పవేణి" మనస్సాక్షిగా సుప్రకాశుని వరించినదియై తండ్రి మాటలు పెడచెవిని పెట్టి, భర్తను వెదకదలంచి ఆమె అరణ్యమునకు ప్రయాణమయ్యెను. అట్లు వెడలి యొంటిరిగా పొదలయందును, నదీ తీరముల యందును, వెదకి ఒక్కొచో దుఃఖించుచున్న "సునీతిని" అతని చెంతనే మరణించియున్న

"సుప్రకాశుని" కనగొనెను. సునీతి వలన మరణించిన యాతడే తన భర్తయని గ్రహించి పతివ్రతయైన"పుష్పవేణి"మహాదుఃఖితయై అతని తోడనే సహగమనము చేయుటకు ప్రయత్నించెను. అప్పుడు ఆకాశవాణి, నీవు ధన్వంతరి వ్రతమాచరించిన నీ భర్త బ్రతుకునని చెప్పెను. ఆమె అట్లె యథావిధిగా వ్రతమాచరించి భర్తను బ్రతికించుకొనెను.

మరొక చరిత్ర

శర్యాతియను మహారాజునకు "సుకన్య" యను కుమార్తె కలదు. ఆమె ఒకనాడు చెలికత్తెలతో వన విహారము సలుపుచు ఒక పుట్ట నుండి వెలువడుచున్న కాంతిని చూచి ఆశ్చర్యపడి, ఒక కర్రతో పొడిచెను. అప్పుడు ఆ పుట్టయందు తపోనిష్టలో నున్న 'చవన మహర్షి" కన్నులకు తగిలి రెండు కన్నులు పోయెను. అరంధ్రముల నుండి స్రవించుచున్న రక్తమును చూచి భయపడి ఆమె చెలికత్తెలతో యింటికి వెడలి పోయెను. అప్పటి నుండియు, ఆ పురజనులు వ్యాధి పీడితులై దుఃఖ సాగరమున మునిగిరి. "శర్యాతి మహారాజు" దీనియంతకు తన కుమార్తె తెలియక చేసిన చర్యయే కారణమని గ్రహించి పరివారముతో వెళ్ళి ఆ వల్మీకమును త్రవ్వించెను. అందు తపోనిష్టలో నున్న మహర్షి "చవన మహర్షి" యని గ్రహించి అనేక విధముల ప్రార్థించెను. తన కుమార్తె తెలియక చేసిన యపరాధమునకు మారుగా తనకుమార్తెనే భార్యగా స్వీకరించవలసినదిగా వేడుకొనెను. సద్గుణ సంపన్నయగు "సుకన్య" కూడా, అంధుడని, ముసలివాడని, తలంచక, "చవనుని" వివాహమాడెను. అప్పటినుండియు ప్రజలు వ్యాధి బాధలు తొలగి సుఖముగా నుండిరి. మహాపతివ్రతయైన "సుకన్య" పతిసేవలో నిమగ్నయై శ్రీ ధన్వంతరి వ్రతమును కల్పోక్త ప్రకారము భక్తితో ఆచరించెను. వెంటనే "చవనునికి" కన్నులు వచ్చెను.

యౌవ్వనము కూడా కలిగెను. ఈ చరిత్రల వలన సకల రోగహరము సకలార్థ సిద్ధియు కలుగుట స్పష్టముగుచున్నది.

జాతస్య మరణం ధ్రువం, జగతిలో పుట్టిన ప్రతి ప్రాణియు గిట్టుట జగద్విదితమే, అయినను బ్రతికినంతకాలము ఆరోగ్యముగా బ్రతుకకోరుట ప్రతి యొక్కరు వాంఛించునదియేకదా !

ఆరోగ్యమే మహాభాగ్యము అన్నారు పెద్దలు - ప్రస్తుత కాలమున, రోగములు వివిధ రూపములు దాల్చి గుర్తింపనలవి కానివై పీడించు చున్నవి. రోగ పీడితుని బాధా విముక్తి చేయుట సాధ్యము కాకున్నది, శరీరము ఆరోగ్యముగా నున్నప్పుడే, మానవుని మనస్సు వికసించును, అట్టి మనస్సుతోనే అతడు, ఊహాతీతమైన కార్యములనొనర్చి,

సఫలీకృతుడగు చున్నాడు. కనుక సకలార్థ సాధనకు, ఆరోగ్యమే మూలము, అట్టి ఆరోగ్య రక్షణకు ఆయుర్వేదము ఎక్కువగా తోడ్పడగలదు. అందలి ఋషిపుంగవుల వుపదేశాలు ఆచరణలో పెట్టిన యడల, దేహానికి, దేశానికి, కూడా సుఖ శాంతులు, చేకూరగలవు, 'సర్వం నిష్ఫలితం తథైవ విధినా దైవే బలే దుర్బలే' కనుక, మనము యే పని చేయవలయునన్నను, దైవానుగ్రహము వుండవలయునుకదా ! అందుచేత శ్రీ ధన్వంతరి భగవానుని ధ్యానించిన, వారి అనుగ్రహము వలన ప్రజలు సర్వ సుఖములు బడయగలరు. జరా మరణముల నుండి కూడా కాపాడబడగలరు.

"వైద్య విశారద, వైద్య విద్వాన్"
నారాయణం వెంకటాచార్యులు
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

శ్రీ విఖనసాచార్య ఆలయ మహాసంప్రోక్షణ

కర్ణాటక రాష్ట్రం - కోలారు జిల్లాలోని, ముల్‌బగల్ తాలూకా, ఉత్తనూరు గ్రామములో ది. 27-11-96. ఉదయం గం. 9.30 గం. 10.30 మధ్యకాలములో మకరలగ్నంలో శ్రీ లక్ష్మీ వరదరాజస్వామి వారి ఆలయ ప్రాంగణములో నూతనముగా నిర్మించబడిన శ్రీ విఖనసాచార్య స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమము, త్రయాహ్నిక దీక్షతో మహావైభవో పేతముగా జరిగినది. శ్రీ విఖనసాచార్య ప్రతిష్ఠకు గాను, తిరుమలలోని శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధనీ సభవారు రూ. 15000లు ఆర్థిక సహాయము చేసినట్లుగా ఉత్సవ కమిటి కన్వీనరు శ్రీ డి.వి. ప్రభాకర్ గారు తెలియ జేయుచున్నారు.

విఖనస తాంబూలము

తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి వాస్తవ్యులు డాక్టర్ గోవర్ధనం భాస్కరాచార్యులు - హనుమావతి దంపతుల ద్వితీయ పుత్రుడు శ్రీ గోవర్ధనం శ్రీ రంగాచార్యులు - వీరి ధర్మపత్ని శ్రీమతి అనంత వాణి గార్ల చే నూతనంగా నిర్మించబడిన "సాయి నిలయం"లో ది. 20-11-96 రాత్రి గం.8.54ని. లకు గృహప్రవేశము జరిగినది. ది. 21-11-96 గురువారం ఉదయం శ్రీ రమా సత్యనారాయణవ్రతము జరిగినది. డాక్టర్ గోవర్ధనం భాస్కరాచార్యులు - హనుమావతి గార్లచే 'శ్రీ శ్రీనివాస కళ్యాణం" "శాంతి కళ్యాణం" జరగినది. బంధుమిత్రులందరు వచ్చి, దంపతులను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. ఈసందర్భముగా శ్రీ విఖనస తాంబూలం రూ. 116-/ లు సమర్పించిరి.

పాఠకులకు విజ్ఞప్తి

మన శ్రీ వైఖానస పత్రిక ప్రారంభించి ఇప్పటికి 9 మాసములైనది. పత్రికపై వైఖానస సోదరుల అభిప్రాయములను సింహావలోకనము చేసుకుని రాబోవు పత్రికలను అభివృద్ధి చేయవలసియున్నది. ఇంతవరకు వచ్చిన అభిప్రాయములలోని ముఖ్యాంశములేమనగా -

1) బాలల కొరకు పజిల్స్, కార్టూన్సు, వగైరా వేయవలెను.
2) Sports ను గురించి యువకులకు ఒకటి రెండు పేజీలు వేయవలెను
3) స్త్రీల కొఱకువంటలు, వార్పులు లేక ఘుమఘుమలు అల్లికలు వేయవలెను.
4) ఆయుర్వేదము ఎక్కువమంది వైఖానసుల వృత్తిగాన దానిపై వ్యాసములు వ్రాయవలయును.
5) దేవాలయ సమస్యలు, భూములు, అర్చక సమస్యలను గురించి ఎక్కువ ప్రాధాన్యత నివ్వవలయును.
6) అర్చక సభలు, సమావేశములను గురించి ప్రచురించవలయును.
7) అర్చక పరీక్షలు, ప్రశ్నలు సమాధానాలు వేయవలయును.
8) ఆగమ శాస్త్రములను గురించి వ్రాయవలెను.
9) వివిధ దేవాలయములను గురించి వ్రాయవలెను.
10) వేద మంత్రములకు, ఉపనిషత్తులకు ప్రాధాన్యత ఇవ్వవలయును.
11) యోగాభ్యాసము, ఆసనములు, అందర్కీ తెలుపు వ్యాసములుండవలయును.
12) ఆంధ్రసాహిత్యము, పద్యములు, పాటలు వీటిలో వైఖానసులు వ్రాయు వాటిని ప్రచురణ చేయవలెను.
13) ఖిఖసన తాంబూలములు వుండవలెను.
14) వివాహవేదిక అను శీర్షిక క్రింద యువతీ యువకుల వివరములు ప్రచురించి సులభముగా వివాహాదులకు సహాయపడవలెను.
15) సూక్తిముక్తావళి ఉండవలయును.
16) పండుగలు - పరమార్థముల శీర్షిక వుండవలెను.
17) ఉద్యోగములలోనున్న యువకులకు వైఖానసమును గురించి తెలియపరచు వ్యాసములుండవలెను.
18) వేదాంత విషయములకు ప్రాధాన్యత నివ్వవలెను.
19) వైఖానసులలో ప్రముఖులైన వారి జీవిత చరిత్రలు వ్రాయవలయును.
20) అర్చకుల వివిధ సంఘాలు, వాటి కార్యక్రమాలు ప్రచురించవలయును.

యింతవరకు వచ్చిన సూచనలివి. ఇకముందు ఏమి రాగలవో తెలియదు.

నా మనవి ఏమంటే ఏ సంస్థగాని, ఏ పత్రిక గాని అన్ని అవసరములను తీర్చలేదు. ఒక్కొక్క సంస్థ, ఒక్కొక్క పత్రిక ఏ కొన్నింటినో ఆశయములుగా తీసుకొని వాటి కొరకు కృషి చేయుచుండును. ఆంధ్రప్రదేశ్‌లో అర్చకుల సమస్యలను పరిశీలించి, పరిష్కరించుచున్న చక్కని సంస్థలు/ సంఘాలు ఎన్నో గలవు. వారు చేయుచున్న కృషి, ఫలితములను కరపత్రముల ద్వారా వారు వారి సభ్యులందరికీ తెలుపుచున్నారు. కొన్ని మాసములు పత్రిక ద్వారా వాటిని ప్రచురించి తీవ్ర విమర్శలకు గురి కావలసి వచ్చినది. వాటిని అలా ప్రచురించినందులకు క్షమాపణ చెప్పమని నాకు జాబులు కూడా వచ్చినవి. పత్రికలలో ఎవరిపేరైనా మూడు, నాలుగు సార్లు వస్తే దానిని ఓర్వలేక వాటిపై విమర్శించి వ్రాసిన జాబులు నా వద్ద గలవు. ఒకే వ్యక్తి పేరిట రెండు, మూడు వ్యాసములు ప్రచురించినప్పుడు దానిని విమర్శించుచూ వ్రాసినారు.

పత్రిక Popularగా వుండవలయునా ? లేక Standardగా వుండవలయునా అనేది ఒక ప్రశ్న. పత్రికను Standard గా వుంచవలయునని చేయు ప్రయత్నములో Popularity విషయము ఇంతవరకు ఆలోచించలేదు. వైఖానసులలో పండితులు, కవులు, సమర్థులు వున్ననూ వారందరూ వ్యాసములు పంపుటలేదు. ఇది బాల్యావస్థ గనుక కొన్ని తప్పటడుగులు వుండవచ్చును. చక్కని విమర్శలు చేసి, సలహాలనిచ్చి, ఆదరించి, పోషించ వలసిన బాధ్యత వైఖానసులందరికీ గలదు. ఇప్పుడు చూపుచున్న ఆదరాభిమానముల కెంతయో సంతసము. పత్రికకు చందాదారులుగా చేరుట, చేర్పించుట మరియు ప్రకటనలను చేయుట, చేయించుట ద్వారా ఆర్థికపరిస్థితిని మెరుగుపరచవలసిందిగా అందరినీ కోరుచున్నాను.

పత్రికను ఎవరు, ఎప్పుడు, ఎక్కడ నిర్వహించినా పైన వ్రాసిన విజ్ఞప్తిలోని అనుభవాలు వ్యక్తపరచవలసిందే. పాఠకులు , అందరూ పత్రికా నిర్వహణకు ఇంకను ఎక్కువ ఉత్సాహమును చూపవలసిందిగా కోరుచున్నాము.

సంపాదకుడు

ముఖ్య గమనిక :

"శ్రీ వైఖానస పత్రిక" కు 10 మంది సంవత్సర చందాదారులను చేర్చిన వారికి ఉచితముగా ఒక సంవత్సరం పత్రికపంపబడుతుంది.

అర్చకులకు ఆదేశము

శ్రీలక్ష్మీనాథ పదారవింద ఆరాధనము భక్తిశ్రద్ధలతో చేసి తాను తరించి, సకలప్రజల తరింపజేయు అర్చకులకు హితవాక్యములు : - మనము ఆర్షసంస్కృతీ సాంప్రదాయములకు వారసులము. భారతావనియను కర్మభూమియందు జన్మించి ఆయా కల్పసూత్రములననుసరించి ఋతుసంగమనాది పాణీగ్రహణాన్తం గల సంస్కారములు పొందిన పవిత్ర హిందువులము. వారిలో పుట్టుకతో బ్రాహ్మణ జాతిత్వమును, ఉపనయనమున బ్రాహ్మణత్వమొందిన బ్రహ్మచారులము. పాణీగ్రహణముతో గృహస్థులమైన ద్విజులము. ఆ యావర్ణాశ్రమ ధర్మములు నిర్వర్తించుట మనవిధి. స్నాన సంధ్యావందన జప, తప, హోమాదులు నిర్వర్తించుకొని బ్రహ్మతేజో వంతుల మగుట మన ధర్మము.

గాయత్రీ మంత్రజపముగల సంధ్యావందన మాచరించక పోతే ద్విజుడు ఏకర్మాచరణకు అధికారికాజాలడు, సరికదా తన విప్రత్వమునే కోల్పోవును. తిరిగి ప్రాయశ్చిత్త ఉపనయనసంస్కారముల వలన గాని బ్రాహ్మణత్వమును పొందడు. సంధ్యావందనాదులతోపాటు గృహస్థుపంచమహాయజ్ఞములాచరించవలెను.హిందువుల స్వరూపము కట్టు, బొట్టు కలిగియుండుట యని తెలుసుకొని ఆచరించట మనవిధి. కాని కలి ప్రభావమున గౌతముని శాపమున పాశ్చాత్యవికారవిలాస జీవన వ్యామోహమున నాస్తికవాదాభిరుచివలన, కల్మష ఆహారవిహారమున, మనోదౌర్బల్యమున, దుస్సాంగత్యమున ఇంద్రియ సుఖలోలత్వమున,స్వధర్మాచరణము చేయలేని వేంగలుల మైనాము. ఆత్మతేజోహీనులమైనాము. శ్రీరామకృష్ణపరమహంస శిష్యులైన వివేకానందాది మహాత్ములు, ఆత్మబలముతో మన వేద సంస్కృతిని, ఆర్షసాంప్రదాయమును వారివారి మహోపన్యాసములతో విదేశీయులకు తెలియజెప్పి ఆశ్చర్యచకితులనుచేసినారు. వారు ఎంతోమంది పరదేశికులను హిందూతత్వావలంబకులనుజేసినారు. అట్టి ఆర్షసాంప్రదాయులమైన మనము ఈనాడు ఏస్థితికి దిగజారిపోయినామో ఆలోచించి స్వధర్మాచరణజేసి తిరిగి ఉత్తేజవంతులము కావలెనని కోరుచున్నాను.

దేనికయినను మనస్సు ప్రధానము గనుక, మనోనిగ్రహమును ఇంద్రియ విజయము కలిగి, స్వధర్మాచరణమున పూర్వపు ఔన్నత్యము పొందగలమని ఆశిస్తున్నాను. "ధర్మో రక్షతి రక్షితః " అనికదాసూక్తి, తన స్థానపు విలువలను గుర్తించి,

వేషభాషలలో స్థాన భ్రష్టతపొందని విజ్ఞులకుగల గౌరవాభిమానములను చూచి, మన మనస్సులోని భయాందోళనలు వదలి ఎవరి స్థితిలో వాళ్లుంటే, ఎవరివల్ల,ఎప్పుడు గౌరవమునకు లోటు యుండదు. అనవసరపు ఆలోచనలు మాని ఎవరి స్థితిని వారు కాపాడుకొనుచు అర్చకులు తమస్థానమందుండి ప్రజల గౌరవాభిమానములను, శ్రద్ధాభక్తులతో సేవించి భగవదనుగ్రహమును పొందవలసినదని కోరుచున్నాను.

శ్రీవైఖానస ఆగమ శాస్త్రము, అర్చకలక్షణమునుగురించి ఏమిచెప్పిందో తెలుసుకొందాము. శ్రీవైఖానస ఆగమ అర్చనాతిలకము చతుర్థోధ్యాయము 5వశ్లోకము "శ్రీవైఖానస కల్పసూత్ర విధినాచాష్టాదశాఖ్యైః క్రమాత్। సంస్కారైరపి సంస్కృతోధ విధివ ద్వేగాంగవిత్ వేదవిత్। సత్యస్థోవిజితేంద్రియోధనియమీ శ్రీవిష్ణుభక్తోయమి। ఏతైర్యుక్త అర్చక ఇహస్యాత్ బ్రహ్మచారీ తువా ॥ శ్రీవైఖానస కల్ప సూత్రమున చెప్పినరీతి అష్టాదశసంస్కారముల చేత సంస్కృతుడైన గృహస్థుగాని బ్రహ్మచారిగాని షడంగయుత వేదాధ్యయనము జేసి, సత్యసంభాషణము, యమనియములచే జితేంద్రియత్వము, విష్ణుభక్తి, శ్రద్ధతో భగవదారాధనము చేయుట కలిగిన వైఖానస బ్రాహ్మణుడు అర్చకుడుగాయుండి లోకకళ్యాణార్థం దేవాయములందు భగవదారాధనము చేయవలయును. ఈ విధముగనే ఆయాదేవాలయ అర్చకులు వారివారి ఆగమశాస్త్రములలో చెప్పిన విధముగా అర్చకలక్షణములు కలిగి ఆయాదేవమూర్తుల నారాధించుట తమకు లోకమునకు శ్రేయోదాయకము మరియు అర్చక సమస్యలగురించి వ్యవహారము జరుగుచున్న " భగవదనుగ్రహము" కలవారిని , మానవులుగాని, సృష్టిలో ఎవరైననుగాని ఏమిచేయలేరని, భగవదనుగ్రహము లేనివారిని ఎవరైనను ఏమైనను చేయగలరని తెలుసుకొని ఆ శరణ్య శరణ్యుడు, ఆర్తత్రాణ పరాయణుడు, రమారమణుడునగు శ్రీమన్నారాయణుని శరణుజొచ్చి నీదాసుడనైన నాకేమికొరత, నాకేమి భయమనుకొని, నిత్యారాధనలో కన్నీళ్లు జాలువార గద్గదస్వరముతో దేవరవారి అర్చనాకైంకర్యమునకు లోటు కలిగిందని, వంశపారంపర్య స్వామి సేవజేయు భాగ్యము తొలగినదని ఆర్తితో ప్రార్థించిన, జగద్రక్షకుడు మిమ్మురక్షించగలడు. సర్వశేషి వంశపరంపర మీ శిష్యత్వమును కాపాడగలడు కాని ఒక అర్చకుడయిన ఒకనాడయిన త్రికరణ శుద్ధిగనమ్మి సకల శక్తిగల స్వామికి విన్నపము జేసినవారున్నారా? లేదే, అల్పశక్తిగల అధికారుల నాశ్రయించడము తప్ప. ఇకనైన మేలు కొని జగద్భర్తనాశ్రయించి ప్రార్థించిన

సఫలీకృత మనోరథులు కాగలరు. " అర్చకో హరిస్సాక్షాత్ చరరూపీ న సంశయః "అను ఆగమసూక్తిననుసరించి ఆరాధ్యదైవమునకు ప్రతినిధిగ భగవంతునికి భక్తునికి వారధిగయుండి విధి విధానమున భగవంతునర్చించి మీకు, సర్వజీవులకు ఇహపరసుఖానందము కలుగజేయమని అభిలషించుచున్నాను. మాధవునకు దాసులుగ, మానవులకు ఆదర్శకులుగ వర్ధిల్లుడని ఆశాపూర్వక సదుపదేశమిస్తున్నాను. ఈ ప్రజాస్వామ్యప్రభుత్వపు అనాలోచన చర్యలవలన కలిగిన అర్చకులసకలాపదలు నివారించి రక్షించమని శ్రీపరవాసుదేవ పాదపద్మములకు సుకుమార సుగంధసుందర సుమాంజలులర్పించి అనంతకోటి వందనముల ప్రార్థించుచున్నాను. శ్రీవిఖనస దేశికేంద్రుని పదారవిందములకు సహస్రప్రణామములు. శ్రీ లక్ష్మీనాథచరణాబ్జములకు కోటినీరాంజనములు.

శ్రీభగవద్భాగవత చరణదాసుడు

"పౌరాణికశిరోమణి" శ్రీనారాయణం వేంకట రామాచార్యులు.

పొన్నూరు - గుంటూరుజిల్లా.

విఖనస తాంబూలము

కృష్ణాజిల్లా డోకిపర్రు వాస్తవ్యులు శ్రీమాన్ మేడూరి రామకృష్ణమాచార్యులు గారి ధర్మపత్ని శ్రీమతి పుష్పవల్లీ తాయారు గారి పరమపదోత్సవము ది. 12-11-96న జరిగిన సందర్భముగా వారి కుమారుడు శ్రీ మేడూరి లక్ష్మీ శ్రీనివాస్ గారు రూ. 58 లు విఖనస తాంబూలముగా పంపినారు. వారితల్లి గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

అర్చకత్వము - సుప్రీం కోర్టు తీర్పు

by D. శ్రీనివాస దీక్షితులు తిరుమల

(గత సంచిక తరువాయి)

భగవంతుని కృపా ద్వారములు తెరువ బడుటకు భక్తి, ప్రపత్తులు అవశ్యకము. ఆధ్యాత్మిక జీవనమునకు అర్చనా విధానము, కైంకర్యము, అర్చావతారము ముఖ్యమని వైఖానసాగమము బోధించును. అర్చావతార విధానముపై వైఖానసులుఎక్కువ శ్రద్ధ వహించెదరు.

పేరా 114 : భృగు ప్రణీత క్రియాధికారములో ఆచార్య లక్షణము లిట్లు చెప్పబడెను. వైఖానససూత్రానుసారము అష్టాదశ సంస్కారములు పొందినవాడు, వేద తత్త్వములు తెలిసిన వాడు, జితేంద్రియుడు, సౌమ్యుడు, శుద్ధుడు, విష్ణ్వర్చనా పరాయణుడు అయినవాడు ఆచార్యుడు (పూజారి). పూజారి నిత్య పూజా విధానము, శాస్త్రములో చెప్పబడిన అన్ని కర్మలు చేయవలయును. వైఖానస ప్రకీర్ణాధికారములో 443 పేజిలో ఆచార్యుని (అన్నీ తెలిసినవాడు) మాత్రమే అర్చకునిగా నియమించవలెనని చెప్పెను. (ఆచార్య మర్చకం కుర్యాత్) అర్చకుడు విధి నిర్వహణ సరిగా చేయనిచో అతనిని తొలగించి వేరే వానిని నియమించమని కూడా చెప్పెను.

269 పేజీలో అర్చకునికి ఉచిత రీతిలో దక్షిణనిచ్చి అతని కుటుంబము అన్న పానాదులకు లోపము లేకుండా సౌఖ్యముగా జీవించుటకు వసతిని కల్పించవలెనని చెప్పబడెను. అర్చకుడు యావజ్జీవము కైంకర్యము చేయునట్లుగా నియమించవలెను. 302, 303 పేజీలలో తన శక్త్యానుసారము యజమాని అర్చకులను ఒకరిని గాని ఇద్దరిని గాని నియమించవలెనని చెప్పబడెను. వైఖానసులనే అర్చకులుగా నియమించవలెననియూ వారికి పై అర్హతలు కలిగి యుండవలెననియూ, వ్యసనములుండ కూడదనియూ చెప్పబడెను. అర్చకుడు తన ఆదాయమును మూడు భాగములుగా విభజించి రెండు భాగములు తన కుటుంబ పోషణకున్నూ మిగిలిన ఒక భాగము ధార్మిక కార్యములకు ఉపయోగించవలెనని చెప్పబడెను. అతనికి బహుమతిగా యివ్వబడిన భూమిని నిబంధించిన షరతుల ప్రకారము అనుభవించవలెను.

పేరా 115 : ప్రకీర్ణాధికారములో (12అధ్యాయం) ఈ విధముగా చెప్పబడెను. దేవాలయమునకు వచ్చు ఆదాయమును మూడు భాగములు చేయవలయును. మొదటి భాగము తనకు తన కుటుంబమునకు, రెండవ భాగము దేవాలయమునకు, మూడవ భాగము దేవాలయ నిర్మాణమునకు (అర్చకుని ఇంటిని కాపాడుచూ) ఉపయోగించవలెను. కాశ్యప జ్ఞానకాండ 21 పేరాలో కూడ అదే చెప్పబడెను. పూజా

విధానములో కలగలుపు లేకుండటకు గాను అర్చకత్వము వంశపారంపర్యము (తండ్రి కొడుకులుగాని, గురు శిష్య పరంపర గాని) గా యుండవలెనని ఆగమముల ఉద్దేశ్యము.

ప్రకీర్ణాధికారము (17 మరియు 39 అధ్యా) లో ఒక అర్చకుడే పూజ చేయుచున్నప్పుడు రెండవ అర్చకుడు గర్భగుడిలో ప్రవేశించ రాదని చెప్పబడెను. ఇతరులను రానీయ కుండా ఒకడే ఆ కైంకర్యము చేయవలెను. గుర్వాజ్ఞ రాజాజ్ఞతో సమానము. అర్చకుడు ఏ క్లేశములు లేకుండా సుసంతుష్టుడుగా వుండి తన విధులు నిర్వర్తించు కొనునట్లు గా యజమాని ఏర్పాటు చేయవలెనని ప్రకీర్ణాధికారము (17, 84 మరియు 86 అధ్యా) లో చెప్పబడెను. గురువు (అర్చకుడు) ను, అతను గైర్హాజరు అయినచో అతని కుమారుని గాని, మనుమడినిగాని, ముని మనుమని గాని, సోదరుని గాని, శిష్యుని గాని, ప్ర శిష్యునిగాని, బ్రహ్మచారిని గాని వారసునిగా నియమించవలెను.

ప్రకీర్ణాధికారములో అర్చకుడు వైఖానస శాస్త్రము పూర్తిగా తెలిసినవాడు, సౌమ్యుడు, జితేంద్రియుడు, శుద్ధుడు, విష్ణ్వారాధన తత్పరుడుగా యుండవలెను అని చెప్పబడెను. ఉద్దేశ్యమేమంటే దివ్యత్యము లేని వాడు దైవత్వముతో కలియ లేడు.

పరమ పురుష సంహిత రెండవ అధ్యాయము 35 పేరాలో అర్చక లక్షణములను చెప్పినది.

పైన చెప్పిన విధముగా యజమాని అర్చకునికి భూదానము యివ్వక, జీతముపై నియమించినచో, దానివలన కైంకర్య భంగము కలిగిన యజమానికి ప్రాణ నష్టము వాటిల్లును. అర్చకుని ఆదాయమును, సమృద్ధిని చూచి యజమాని అసూయపడరాదు. అర్చకుడు ఒక ప్రత్యేక నామ వర్గీకరణకు సంబంధపడిన వాడుగా వుండవలెనని గాని, ఆగమానుసారం ఆనువంశికముగా వచ్చువాడుగా ఉండవలెనని గాని అందులో నిర్దిష్ట పరచలేదు.

భృగు మహర్షి ప్రణీత క్రియాధికారము (302 నుండి 304) వృత్తి కల్పాపనంలో దేవాలయంలో చక్కగా పూజాది కార్యక్రమములు అర్హత గల అర్చకుని ద్వారా జరిపించుటకు శాశ్వత పరిష్కార ముండవలెనని చెప్పబడెను.

(సూచన : పేజి నంబర్లలో కొంత తేడా కలదు)

పేరా 116 : Dr. వి. వరదాచార్య మహర్షి వ్రాసిన శ్రీ పాంచరాత్ర పారమ్యం అనే పుస్తకము నుంచి చెప్పబడుచున్నది. (21 పేజిలో) నిషేకాది సంస్కారములు వారి వారి సూత్రాను సారముగా గాని, పాంచరాత్ర పద్ధతిలో గాని వారి సాంప్రదాయ ప్రకారము జరిపించ వలయును. తెలుగు వ్రాత ప్రతిలో యున్న లక్ష్మీ తంత్రములో పూజారులందరూ దేవాలయములలో పూజ చేయు హక్కు గలవారు కాదని 70వ పేజీలో చెప్పబడినది. పాంచరాత్రము ననుసరించువారు కణ్వ, మధ్యందిన శాఖలు తెలిసినవారు మాత్రమే

విష్ణు పూజార్హులు మరియు ఆ ఋషుల వంశపారంపర్యముగా వచ్చు వారే అర్హులు. శ్రీ E. కృష్ణమాచార్యులు గారు వ్రాసిన జయాఖ్య సంహిత 22వ పేజిలో వైష్ణవ సాంప్రదాయము గలవారు వంశపారంపర్య పూజారులుగా హక్కుగలవారు అని చెప్పబడెను. సాత్వత సంహిత 411 పేజిలో ముఖ్య పూజారి అభిషేకము ఏ విధముగా చేయవలెనో చెప్పబడెను. ఇతరులు అనగా దీక్ష పొందినవారు, గురువు యొక్క శిష్యులు, లేదా కుమారులు, లేదా శిష్యులు ఎవరైతే పై చెప్పబడిన సలక్షణములు గలవారో వారే పూజ చేయుటకు అర్హులు. ఈ విధముగా ఆచార్యుని కుటుంబములోని వారు మాత్రమే అభిషేకము చేయవలయును.

కర్షణాది క్రియలు జరిపించు హక్కువారికే కలదు. శ్రీ వి. కృష్ణమార్యులు వ్రాసిన పాంచరాత్రగమము లక్ష్మీ తంత్రములో 1వ పేజిలో వైఖానస పద్ధతి అనగా వైఖానస సూత్రము ప్రకారము వంశపారంపర్యముగా పూజ చేయువారనియు, ఆ సూత్రాను సారము జాతకర్మ, నామకరణ, మొదలగు సంస్కారములు చేయబడిన వారనియు చెప్పబడెను. 2వ పేజిలో పాంచరాత్ర పద్ధతిలో పూజారులందరూ గృహదేవతార్చన చేయుటకు హక్కుగల వారని చెప్పబడినది. కాని దేవాలయములో ముఖ్యముగా దివ్యక్షేత్రములలో పూజ చేయుటకు అనువంశికముగా వచ్చు పూజారులు దీక్షను స్వీకరించి మాత్రమే అర్చకులుగా యుండవలెను. మిగతా వారు సహాయకులుగా యుందురు. యితరులకు ప్రత్యేక దీక్ష నిషేధింపబడలేదు. యిది ప్రస్తుత ఆచారము. ఇతరులకు పూజ చేయటకు బ్రాహ్మణులు మాత్రమే అర్హులు అని పద్మ సంహితలో చెప్పబడెను.

165 పేజిలో కాశ్యప గోత్రులు మత్రమే యితరులకు పూజ చేయుటకు అర్హులు, అదియు సార్వత్రికము కాదని చెప్పబడెను. ఈ పుస్తకము తెలుగులో వ్రాత ప్రతిగా మాత్రమే కలదు.

దేవాలయములలో ఇతరులకు పూజ చేయుటలో ఆసక్తి కలవారిచే వారి హక్కులు స్థిరపరచు కొనుటకు ఈ భాగము పుస్తకములో చేర్చబడినట్లుగా అభిప్రాయము కలుగు చున్నది. అది ప్రస్తుతమున్న విధానమునకు కూడ వ్యతిరేకముగ యున్నది. సంవాద ధోరణిలో మరీచి మహర్షి "ఓ పద్మా" ఎవరైతే నీవు చెప్పిన పద్ధతిలో దీక్షను స్వీకరించిరో వారే విష్ణు పూజార్హులు. ఇతరులెవ్వరికీ ఆ హక్కులేదు. కాశ్యప గోత్రీకులు మాత్రమే చేయవలయును. అజ్ఞానముచే ఇతర భాగవతులు పూజ చేసినచో రాజు, రాజ్యము నాశనమగును. విద్య లేకున్నను కాశ్యప గోత్రికుడై దీక్ష పొందినవాడు మాత్రమే పూజారిగా నియమింపబడవలెను. ఎవరైతే శుద్ధుడో అతనే పూజ చేయుటకు తగినవాడు.

(మిగతా వచ్చే సంచికలో)

దేవాలయములు - నృత్తము

P.V.S.S.R. జగన్నాధాచార్యులు
ద్వారకా తిరుమల, పశ్చిమ గోదావరి జిల్లా.
పిన్ కోడ్ : 534 426

పూర్వకాలమందు దేవాలయములలో నృత్త గీత (గేయ) వాద్యములు కూడా యుండెడివి. అవి కాలక్రమేణా అంతరించి పోయినవి. వైఖానసాగమ గ్రంథములలో పూజా విధానములో.

"నృత్త గీత (గేయ) వాద్యైశ్చ కారయేత్"

అని పలుచోట్ల చెప్పబడినది. అందులో నృత్తమును గురించి ప్రస్తుతం తెలుసుకుందాము.

"నృత్" అనే సంస్కృత ధాతువు నుంచి "నృత్తం" అనే పదము "నట్" అనే ప్రాకృత ధాతువు నుంచి "నాట్యం" అనే పదము ఉత్పన్నములయినవి. "నృత్" అనే ధాతువునకు "క్యప్" ప్రత్యయం చేరగా, "నృత్యం" అనే పదం నిష్పన్నమైనది.

నాట్యము : ఒక కథను ఆధారము చేసికొని అనేక పాత్రలతో అభినయాదుల ద్వారా భావ ప్రకటన చేయుట. యిందులో నృత్యము, నృత్తము, అభినయము ఈ మూడును వుండును.

నృత్యము : ఒక పాట యొక్కగాని, పదము యొక్కగాని అర్థమును తెలుపుచూ తాళలయల ననుసరించి అంగ విన్యాసములు, చేతితో ముద్రలు చూపుచు ఆడుట.

నృత్తము : మాట, పాట, అర్థము భావము లేని ఆట. రసభావ ప్రదర్శనము లేక కేవలము కొన్ని మృదంగ జతులకు, తాళములకు, స్వరములకు అంగ విన్యాసము ప్రదర్శించుట.

అభినయము : ఒక పాటలోగాని, పద్యములోగాని, శ్లోకము యొక్కగాని భావమును, సంతోషమును, కరుణ, కోపము మొదలగు వాటిని మనస్సు కరగునట్లు ప్రదర్శించుట.

శ్లో॥ గీత వాద్యాది మిళితం లయమాత్రా సమాశ్రయం.
అంగ విక్షేపణం నృత్తం భవేదభిన యోజ్ఝితమ్ ॥

నృత్తము గీత వాద్యములతోను, లయతోను, అంగ విన్యాసముతోను యుంటుంది. నృత్తమునకు అభినయనమును మేళవించినచో నృత్యం అనే కళ అవుతుంది.

నృత్తం లేక తాండవం అనే పదాలు సమానార్థకాలు. నృత్తమును మొదట శివుడు చేసెడివాడు. తండు మహర్షి చేత బోధింప బడినవాడై, భరతముని నృత్తమును పూర్వ రంగ విధులందు కూర్చినాడు. తండువు ఉపదేశించినది కావున నృత్తమునకు తాండవం అనేపేరు వచ్చినది.

దేవాలయములలో దేవదాసీలు భక్తి భావముతో ఈనృత్త కళను ఆచరించెడు వారు. వారి సాంప్రదాయములో ఇది రెండు విధములు. 1) లాస్యము 2) తాండవము

1) **లాస్యము :** కూర్చొని పదములు, శ్లోకములు, పద్యములు గద్యములు, జావళీలు మొదలైన రచనలనభినయించుట.

2) **తాండవము :** నిలబడి పల్లవులకు, శబ్దములకు, స్వరములకు, జతులకు, తిల్లానలు, జక్కిణి యిత్యాది రచనలకు తాళ, లయ బద్ధమైన హస్త, పాద విన్యాసములను ప్రదర్శించుట.

రసభావము లేక కేవలము తాళలయలను అనుసరించి కాళ్ళు, చేతులు, తల, నేత్రములు యిత్యాదులు కదలించు తాండవమును "శుద్ధ నృత్త"మందురు.

దేవదాసీలలో రెండు విధములు. విష్ణుదాసి, శివదాసి, అనియందురు. వీరికి శిక్షణా క్రమము ఒక్కటే. అయినను నృత్తమునందు బేధముకలదు. సాధారణముగా విష్ణు సాంప్రదాయ నృత్తము "లాస్యము"వలెను, శైవ సాంప్రదాయ నృత్తము "తాండవము" వలెను ఉండును.

ప్రారంభమున ఆరాధనకై నియమింపబడిన ఈదేవదాసీలు, మూల మూర్తిని విడిచి ఉత్సవాదులలో పాల్గొని, తిరు వీధులందుపడి, ఆ తర్వాత రాజస్థానముల నాశ్రయించి, మహమ్మదీయుల పాలనలో వినోద గృహముల నాశ్రయించి నానాటికి రూపు రేఖలు మారుచూ ఈనాటికి ఆ కళయే తెలియకుండా పోయినది. అందుచే నేటికాలంలో ఆలయాల్లో వుత్సవాది వేడుక సమయములందు పూర్వపు నృత్త పద్ధతలు మరచిపోయి భరతనాట్య ప్రదర్శనలు, భాగవత ప్రదర్శనలు ఏర్పాటు చేసి సంతృప్తి చెందుచున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానము వంటి పెద్ద ఆలయాలు సంగీత, నృత్యకళాశాలలు నిర్వహించుచున్నను, ఈ ప్రాచీన సాంప్రదాయమును సరిగా పోషించుటలేదు.

దేవాలయములలో ప్రదర్శించు పద్ధతిని "మార్గి" పద్ధతి యందురు. యితర పద్ధతులను "దేశి" పద్ధతి యందురు. ఇందు శివాలయాల్లో ప్రదర్శింపబడునట్టివి, విష్ణాలయాలో ప్రదర్శింప బడునట్టివి, దేవీ ఆలయాల్లో ప్రదర్శింపబడునట్టివి వేరువేరుగా

నుండును. ఇవిగాక ఆయా ఆలయములలో ఇతర దేవుళ్ళకు ప్రదర్శించునవి, వివిధ పూజా సమయములందు ప్రదర్శించునవి కూడా వేర్వేరుగానుండును.

ఈ నృత్తము దేవతలకు, విష్ణుమూర్తికి కూడ ప్రీతికరమని పురాణములలో చెప్పబడినది. శ్రీవిష్ణు ధర్మోత్తర పురాణము తృతీయ ఖండ 34వ అధ్యాయములో.

శ్లో॥ నృత్తం గీతం తధా వాద్యం దత్వా దేవాయ విష్ణవే
సర్వ కామ సమృద్ధస్య యజ్ఞస్య ఫలమశ్నుతే ॥ ॥27॥

విష్ణువునకు నృత్త గీత వాద్యములతో పూజించినచో సర్వకామ సమృద్ధముగా యజ్ఞము జరుపుటచే కలుగునంత ఫలము కలుగును.

శ్లో॥ దేవతారాధనం కుర్యాద్యస్తు నృత్తేన ధర్మవిత్
స సర్వ కామానాప్నోతి మోక్షోపాయంచ విందతి ॥29॥

ఇట్టి ధర్మమును ఎరిగి ఎవడు నృత్తముతో దేవతారాధనము చేయునో అతడు సర్వకామ ఫలములనుపొందును. మోక్షోపాయమును కూడ పొందును.

ఈ నృత్త గీత (గేయ) వాద్యములు ఎప్పుడెప్పుడు చేయవలయునో ఆగమ శాస్త్రములలో చెప్పబడినవి. అవి లేని యెడలచేయవలసిన ప్రాయశ్చిత్త హోమములు కూడ చెప్పబడినవి. అంతియే కాదు. ఆయా కార్యములు చేయునపుడు నర్తకులు గాని, గేయకారులుగాని, వాద్యకారులు గాని పతనమైనప్పుడు చేయవలసిన ప్రాయశ్చిత్తహోమములు కూడా వివరించబడినవి.

ఎప్పుడెప్పుడు ఆచరించవలెనో శ్రీవిమానార్చన కల్పము మొదలగు వైఖాన సాగమములలో చెప్పిన వివరములు ఈ క్రింది పట్టిక లో యీయ బడుచున్నవి. తర్వాత పాంచరాత్ర, శైవాగమములను కూడ పరిశీలింతము. విమానార్చన కల్పము మొదట చూచెదము.

దేవాలయ నిర్మాణములో కూడ నృత్త మంటప నిర్మాణము చెప్పబడినది.

"తత్పుఖే తధైవ నృత్త మంటపం
ఆగ్నేయాది కోణేషు తధైవాస్థాన మంటపం"

విమానార్చన కల్పము 45వ పేజి

పై వ్యాకమునకు ముందుగా మహా మంటపమును గూర్చి చెప్పబడినది. ఆ మహా మంటమునకు ఎదురుగా అదే మాదిరి నృత్తమంటపము చెప్పడినది.

ఇంతే గాక ఆలయములోని స్థంభములపైన, గోడలపైన వివిధ నృత్త భంగిమలు చెక్కబడినవి. వీటినిబట్టి చూస్తే ఒకప్పుడు ఈ నృత్త గీత (గేయ) వాద్యములు దేవాలయ సంస్థలో ప్రముఖ పాత్ర వహించినట్లు చెప్పవచ్చును.

భాగవత పద్యగాథావళి

దశావతారములు

(5) శ్రీ వామనావతారము

రచన:

శ్రీ కాలనాధభట్ల వీరభద్రశాస్త్రి

శ్రీ సిరిగలపతికి శేషాచలపతికి
బలివదాన్యలబ్ధ వసుధపతికి
భూనభోంతరాళ తానెయా స్థిపతికి
పద్మహృదయపతికి ప్రణతిజేతు 145

×××

అమృతపానకతన అసురులనోడించి
ఇంద్రుడొందె తిరిగి యింద్రపదవి
బ్రతికి బయటపడిన బలిచక్రవర్తియు
శుక్రునాశ్రయించె సోలిపోయి 146

భృగువునాసతిబలి విజయము సాధించ
విశ్వజిత్తుయాగ విధినిసల్పె
వహ్నిప్రీతినొంది ప్రత్యక్షమాయెను
బంగరురధమొకటి బలికి యిచ్చె 147

దానిలోన గొప్ప ధనువు శరంబులు
కవచ మశ్వము పరికరములుండె;
భక్తుడతనితాత ప్రహ్లాదుడిచ్చెను
వాడిపోని దివ్య పద్మమాల! 148

చంద్రశిలనుబోలు శంఖము శుక్రుడు
బలికనుగ్రహించె పరమ దయతొ
పూర్వ తేజమమర సర్వశక్తులతోడ
బలియుపుంజుకొనియె బలమునొందె 149

భూసురులకు మ్రొక్కి భూరి దానములిచ్చి
తృప్తిచేసి పొందె దీవెనలను
యమునికూడ గెల్చు అసహాయశూరులా
దైత్యసేనతోడ దండువెడలె 150

స్వర్గసీమకు బలిచక్రవర్తి చనియె
అమరపురిని తాను ఆక్రమించె
గుండెఝల్లు మనగ గురువును పిలిచెను
ఏమిచేతు మంచు ఇంద్రుడడిగె! 151

దివిజలోకనాధ దేవేంద్ర వినవయ్య!
శుక్రమహిమచేత శోభయుక్తి
బలికి కల్గె పూర్వ బలము సామర్థ్యము
వానిగెలువలేవు పారిపొమ్ము! 152

వీడె అమరపురిని వేయికన్నులవాడు
వెంట దిక్పతులును వెడలినారు
సురుల రాజ్యమపుడసురులపాలాయెను
సంపదలగుగాదె చంచలంబు 153

చెట్టుకొకరు మరియు పుట్టకొకరుగాను
సురులు వనములందు తిరుగుచుండ
అదితిమానసంబు ఆరాటమొందెను
కశ్యపమునిజేరె గాసిలంగ 154

ధ! చూచినార నా బిడ్డ లడవుల
తలనొందుచుండ్రి వేవిధముల;
రిని కరుణించి బాధలు తీరెడి
రువుగలదె స్వామి తెలుపగలరె 155

రిని శరణువేడుమాపదలు తొలగు
రి సమర్పణముగ ఆచరించు
నుచు వ్రత విధాన మామెకు తెల్పెను
క్షబూని సల్పు దీనిననియె 156

ల్గుణాన శుక్లపక్ష పాడ్యమి నుండి
ద్వాదశివరకామె వ్రతముసల్పె
నుదేవుడపుడు ప్రత్యక్షమాయెను
దితిదీక్షకెంతొ ముదమునొంది 157

తల్లి! తెలుసు నాకు ఎల్ల విషయములు
నీదు గర్భమందు నేను పుట్టి
బలిని ఎట్టులైన పాతాళమంపగ
జేతునమ్మ! ఇంక చింతవలదు 158

విష్ణువభయమీయ వేదనతీరగ
పతికి తెల్పె అదితి ప్రీతితోడ
అతనిసేవలోన ఆనందమొందెను
కలికికోర్కెతీరె నెలను తప్పె 159

భాద్రపదము; శుక్లపక్షము; ద్వాదశి;
అభిజిన్ముహూర్త భానుడమరియుండె
అదితిగర్భమందు అచ్యుతుడుదయించె
పంచమావతార వామనుడుగ 160

శంఖుచక్రగదల చైతన్యమూర్తిగ
వెలసె వామనుండు వింతగొల్ప
పుష్పవృష్టి కురిసె పురిటిబాలునిపైన
అదితికశ్యపులతి మోదమొంద 161

వడుగుచేయు వయసు వచ్చిన పిమ్మట
ఉపనయనముచేసె తాపసుండు
గొడుగు, జందెమును, కమండలమును, బిక్ష
పాత్రనుగ్రహించె వామనుండు 162

బలియను ఒక గొప్ప బలశాలి దీక్షతో
యాగమొకటి చేయు యత్నమందు
కోరనెవరికైన భూరి దానము చేయు
వాడట! సుగుణుడని వటుడు వినియె 163

గొడుగు చేతబట్టి బుడి బుడి నడకల
యాగశాలచేరె; అతని గాంచి
శివుడ? హరియ? బ్రహ్మ? ఎవరు యీ విప్రుడు?
అని తలంచిరందరక్కజముగ 164

యాగశాలయందు సాగు విశేషాలు
మంత్ర తంత్ర విధులు మాయవటువు
అట్టునిట్టు తిరిగి అరయుచు, బలిసమీ
పమరగి మధురముగ పలికె స్వస్తి 165

స్వస్తి త్రిభువనైక శాసనకర్తకు!
స్వస్తి అమరసీమ పాలకునకు!
స్వస్తిదాన ధర్మ సౌజన్యశీలుకు!
స్వస్తి సార్వభౌమ! స్వస్తి నీకు! 166

సంభ్రమమునలేచె సాదరపూర్వక
స్వాగతంబుచెప్పె వటువుకు బలి;
అతని కాళ్ళు కడిగెను తడియార తుడిచి
జలము శిరముపైన జల్లుకొనియె 167

ఎవరివాడవయ్య? ఎటనుండి నీ రాక?
నామధేయమేమి? నాదు తనువు
జన్మ యీక్రతువును సార్థకమయ్యెను
వటుడ! నీదురాక వలన నేడు! 168

కోరుకొనుము నీకు కూర్మియొనట్టిది
మణుల! మాడల! ధనమా! వనితల!
వస్త్రముల! గజముల! వాజిల! ధారుణీ
ఖండమా! ఫలముల! కాంచనంబ! 169

అటుల బలియడుగగ వటుడు సంతసమొందె!
భవ్యచరిత! ఎవరివాడగాను!
అరయజగతిలోన అందరివాడను!
సాధు జనుల హృదయ మందునుందు 170

పేరులెన్నో గలవు! పిలువుమేపేరైన
ఒంటివాడ నేను, వెంటనెవరు
లేరు! సిరియు యిపుడు లేదు తొల్లిగలదు!
పోవగలను మూడు పోకలందు 171

గొడుగు, జన్నిదము, కమండలమివిచాలు;
ధనము, వనిత, వస్త్ర కనకములను
ఏమిచేసుకొందు? యివ్వగలవ మూడ
డుగుల నేల నా కొసగుము చాలు! 172

ఇంతియేన వటుడు! యింకేమిలేనట్లు
మూడడుగుల నేల అడిగినావు
చిన్న కోరిక యిది సిగ్గగు నాకిది
మరల తలచుకొమ్ము! కోరుకొమ్ము 173

వలదు వలదటంచు వటుడు వక్కాణించె
సరియటంచును బలిజలముతెచ్చి
దానమీయబోవ దానవ గురువైన
శుక్రుడనియె బలితొ! చూడుమయ్య! 174

ఇతడు వటుడు గాడు! ఇంద్రుని తమ్ముడై
అదితి గర్భమందు ఉదయమందె
అరయ విష్ణు వితడు అసురనాథ! నిను ఏ
మార్చవచ్చెగాన మానుమయ్య!! 175

దానమీయవలదు! తాను ముల్లోకాల
మూడు అడుగులంచు మోపగలడు
ముప్పుకల్గువేళ తప్పేమి కాదయ్య
దాన మీయననుము దానవేంద్ర 176

ఓ మహాత్మ తాపసోత్తమ! నా మేలు
కోరి తెలిపినారు కూర్మితోడ
కాని, తనువు, ధనము కావు శాశ్వతమొర!
నిలుచు కీర్తి యొకటె నెల్లవేళ 177

రాజులెందరోను రాజ్యభోగాలను
అనుభవించి చనిరి; అంత్యమందు
వెంట రాజ్యము సిరి వెళ్ళెనా వారితో?
మరచిరిగద జనులు వారి నెపుడొ! 17

శిబిని, వైన్యగయుల చిరకాల మీ భువిన్
తలతురుగద వారి దానగుణము
వచ్చి అడుగువాని కిచ్చి పంపవలయు
అనృతమాడనేల అఘముగాదె 179

లక్ష్మి ధవునికరము రమ్యమై క్రిందను
అరయమీద నాదుకరము వెలయ
చాలు అదియె నాకు జన్మసాఫల్యంబు
రాజ్యమేల యింక గీజ్యమేల? 180

అనుచు బలి కలశము నందుకొని జలము
మాయవటువుచేత బోయబోవ
ఆగలేక శుక్రు డాధార కడ్డమై
నిలచె కలశమందు నీటినాప 181

దర్భమొనతోడ దామోదరుడు గుచ్చె
గురువునేత్రమొకటి గుడ్డిదాయె
జలము వటువుచేత జాలువారగపోసి
దానమిచ్చెనపుడు దైత్యవిభుడు 182

తాను హితమునీయ దానిని కాదని
వామనునకు బలియుదానమీయ
శాపమిచ్చె గురువు నీపద భ్రష్టత్వ
మగునుగాక యంచు ఆగ్రహమున 183

దానముగ్రహించి ధారపూర్వకముగ
వటువు తనువుపెంచె పాదమిడగ
అంతకంత పెరిగి ఆకాశమంటెను
అన్నిమండలముల నధిగమించె 184

ఇంక పెరుగుచుండె ఇనుడు శిరోరత్న
మయ్యె, పిదప చెవిని అమరె మరియు
కంఠహారమణిగ, కటిసీమ ఘంటగ
భానుడమరెకడకు పాదమందు 185

భూమినొక్క అడుగు, దివినింకొక అడుగు
అట్లు రెండడుగులు ఆక్రమించె
మూడవ అడుగింక మోపగస్థలమేది
బలిని చూపమనయె వామనుండు 186

దేవ దేవ నీదు దివ్యపాదమిదిగొ
నా శిరమునయుంచి, నా వదాన్య
మీ విధి సఫలంబు కావలయు ననగ
బలి శిరమున వటువు పాదమిడియె 187



అసురులాగ్రహించి ఆయుధములుబట్టి
రణముచేయవేగ రాగ బలియు
వలదు వలదటంచు వారించె వారిని
గురుని శాపఫలము గుర్తెరింగి 188

వరుణపాశమందు గరుడుడా దైత్యుని
కట్టివేసెనింక కదలకుండ
బలినతియగు వింధ్యవళి వచ్చి మొక్కెను
బేలగ తనకు పతి బిక్షమడిగె 189

భక్తుడైన తాత ప్రహ్లాదుడు, విరించి
వచ్చి మ్రొక్కినారు వటువుకపుడు
పుణ్యచరితుడితడు బ్రోవుమయ్య బలిని
బంధము తొలగించ బ్రహ్మకోరె 190

ఎవని నేను కరుణ నింపార జూతునో
వానినహములేని వానిజేతు
సంపదలును పదవి జంజాటమందుండి
తొలగజేతునంచు పలికె వటుడు. 191

ఇతడనముడు జ్ఞాని ఇతని సౌజన్యము
నే పరీక్షచేయ నెంచినాడ
మలినమంటనట్టి మహనీయుడీతడు
ఇతని గుణము శీలవితరణమున 192

సుతల లోకమందు శోభిల్లునగరము
విశ్వకర్మచేసె వేడ్కతోడ
దానికితని విభునిగా నొనగూర్తును
నేను గాచుకొందు నెల్లవేళ 193

దైత్యనాథ! బలివదాన్య! ముల్లోకాల
నిన్ను మించువారి నెన్నలేము
యుగయుగాల వెలయు జగతిలో నీ కీర్తి
శుభము కల్గు పొమ్ము సుతలమునకు 194

వామనుడటుపల్కి బ్రహ్మాండ మాకార
మైనతనదు రూపమంత ఉపశ
మించ్యదృశ్యమయ్యె; మేదినిని విడచి
బలియు సుతల మరిగె బిలముజొచ్చి 195

×××

జగతి జీవరాశి జనియించసాగెను
పక్షి, కీటక మృగ పరధి దాటి,
నరుని రూపమరెకురచగ; మారెడి
క్రమమునందు-అతడె వామనుండు 196

(వచ్చే నెల శ్రీ పరశురామావతారము)

కోనసీమ తుఫాను

1996 నవంబరు 6వ తేదీ రాత్రి ప్రకృతి విలయతాండవం చేసింది. ఆ ప్రళయకీల జంఝూ మారుతాలకు వర్షముతోడై సముద్రం పొంగి కోనసీమ మీద కొద్ది గంటలు తన ప్రతాపాన్ని చూపిన ఫలితంగా వేలాదిమంది విగత జీవులుకాగా అనేక ఇండ్లు కూలిపోయి వేలాది జనులు నిరాశ్రయులయ్యారు. కోనసీమకు అలంకారమైన లక్షలాది కొబ్బరి చెట్లు నేల కూలాయి. ఆంధ్రదేశంలో అన్నపూర్ణగా వాసికెక్కిన కోనసీమ బీడుగా, మరుభూమిగా నిశీసీమగా మారి, ప్రజల హాహాకారాలతో ప్రతిధ్వనిస్తోంది.

ఆప్తులను పోగొట్టుకొని, ఇంటిని, పంటను కోల్పోయి నిరాశ్రయులై, ఎప్పుడు ఎవరువచ్చి సహాయం చేస్తారాయని దీనవదనాలతో చూచే కోనసీమ వాసులను చూస్తుంటే నిన్నటి అన్నపూర్ణ ఇదేనా అన్పిస్తుంది. మనస్సులకు ఆహ్లాదాన్ని కలిగించే కోనసీమ నేడు హాహాకారాలతో అరులుచాచి ఆర్తిగా

ిలపిస్తోంది. ప్రకృతి వికటాట్టహాసంతో నిశివేళ చేసిన కరాళనృత్యంతో రాజు-పేద భేదం లేకుండగా అందరూ ఇప్పట్లో కోలుకోలేని దెబ్బతిన్నారు. అట్టి వారికి మానవతాదృక్పథంతో చేయూతనిచ్చి వారి కన్నీటిని తుడవవలసిన బాధ్యత మనమీదున్నది. అందుకనే విజయవాడ శ్రీ వైఖానస మండలి, ఆంధ్రప్రదేశ్‌వైఖానస యూత్ ఫోరం వారు నడుం కట్టి ప్రథమ ప్రయత్నంగా విజయవాడ, కంకిపాడు మండల ప్రాంత వైఖానసులవద్ద నుంచి విరాళములు సేకరించి, మహామండలి అధ్యక్షులు డా॥ వి. రామకృష్ణమాచార్యులు, కోశాధికారి డా॥ దీవి కోదండరామాచార్యులు గారు వైఖానస యూత్ ఫోరం అధ్యక్షులు డా॥ దీవి శ్రీనివాస కృష్ణ, ఉపాధ్యక్షులు దీవి జ్వాలానంద్, ముత్తేవి శరత్ కుమార్, కార్యదర్శి చక్రధరాచార్యులు, యూత్ ఫారం-భాగ్యనగర్ శాఖ కార్యదర్శి పి. రాంబాబు గారు, తూర్పు గోదావరి జిల్లా అర్చక కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు డా॥ పెద్దింటి శీతారామభార్గవ, ఉపాధ్యక్షులు శ్రీ అల్లవరపు సూర్యనారాయణ శాస్త్రి, కార్యదర్శి శ్రీ కె.వి.యస్.ఆర్.యన్. ఆచార్య, శ్రీ కె. అనంతాచార్యులు, డా॥ పి. కేశిబాబు కలసి మందపల్లి, వానపల్లి, కొత్తపేట, అవిడి, విలస, రాణెలంక, నడవపల్లి, కాట్రేనికోన, టి. కొత్తపల్లి, పల్లంకుర్రు, కందికుప్ప, ఐనాపురం, పెద్దగాడపల్లి, ఐ.పోలవరం, ఎదుర్లంక, గుత్తెనదీవి, కొమరగిరి, మురమళ్ళ, బాణాపురం, గాడిలంక, ఉప్పలగుప్తం, కొంకుదురు, వాడపర్రు, కేశనకుర్రు, చెయ్యేరు, కూనవరం, పేరూరు, నందంపూడి, పసుమిల్లి, బిళ్ళ కుదురు గ్రామాలు సందర్శించి ఆయా ప్రాంతాలలో దెబ్బతిన్న వైఖానసులను, అర్చకులను పిలుకరించి వారికి కలిగిన నష్టాన్ని, కష్టాన్ని విచారించి, ఓదార్చి, యాబది కుటుంబాల వారికి ఉడుతాభక్తిగా కొంత ఆర్థిక సహాయమును, వస్త్ర సహాయమును చేసినారు. అయినప్పటికిని మరికొంత మంది సహాయము చేయవలసినవారు మిగిలి పోయినారు. మాకు బాధితుల వివరాలు తెలియకగాని, పొరబాటున మేము మరచిపోయిగాని ఎవరైనా వుండివున్నచో వారి వివరాలు మాకు తెలియజేసినచో వారికి కూడా మా చేతనైన సహాయం అందించడానికి సిద్ధముగా నున్నామని పైన తెల్పిన సంఘాల కార్యదర్శులు మనవి చేయుచున్నారు.



తెనాలిలో శ్రీవైఖానస యూత్ ఫోరం శాఖ ప్రారంభం

ది. 1-12-1996వ తేదిన తెనాలి మారీసు పేటలోని డా॥ రత్నాకరం శ్రీనివాసాచార్యులుగారి యింటివద్ద రాష్ట్ర శ్రీవైఖానస యూత్ ఫోరం శెక్రటరీ అగ్నిహోత్రం చక్రధరాచార్యులుగారి అధ్యక్షతన సమావేశమై తెనాలి సబ్ డివిజన్ స్థాయిలో యూత్ ఫోరం తెనాలి శాఖను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ పటిష్ఠతకు సభ్యుల యొక్క నిస్వార్థ కృషి ఎంతైనా అవసరం అని, ప్రతి సభ్యుడు కష్టించి పనిచేయాలని, మనలోని వర్గ వివక్షతను విడనాడి సంఘ పటిష్ఠతకు ప్రతి ఒక్కరు పాటుపడవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు. మన వైఖానస సోదరులకు ఎటువంటి కష్ట నష్టములు వచ్చిన రాష్ట్రసంఘం తన వంతు సహాయం అందజేస్తుందని, ప్రస్తుతం గోదావరి జిల్లాలలో తుఫాన్ వల్ల నష్టబోయిన వైఖానస కుటుంబాలకు చేతనైన ఆర్థిక సహాయం చేస్తున్నదని ఆయన తెలిపారు.

కాగా తెనాలి సబ్ డివిజన్ స్థాయి సంఘంగా ఏర్పడిన ఈ యూత్‌ఫోరం గౌరవాధ్యక్షులుగా శ్రీమేడూరి పాండురంగాచార్యులు, అధ్యక్షులుగా శ్రీ నారాయణంవేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ అగ్నిహోత్రం ధన్వంతరి,కోశాధికారిగా శ్రీ టి.వి.ఆర్.హెచ్.ప్రసాద్, ఉపాధ్యక్షులుగా శ్రీ మేడూరి శ్రీనివాసమూర్తి, పెద్దింటి గాన కళావతి, సహాయ కార్యదర్శులుగా శ్రీ డాక్టర్ తమిరిశ సూర్యనారాయణాచార్యులు, శ్రీ దీవి జీవన్ కుమార్‌లు, ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా వేదాంతం మాధవ కుమార్, బృందావనం వెంకట రమణ దీక్షితులు, దీవి అనంత బాబు, నారాయణం పద్మప్రియ, నారాయణం శ్రీనివాసాచార్యులు; కార్యనిర్వాహక కార్యదర్శిగా శ్రీ అళహరి రవికుమార్; సమాచార నిర్వహణాధిపతులుగా శ్రీభాష్యం శేషు కుమార్, వేదాంతం కేశవ మూర్తిలు ఎన్నికయ్యారు.

సంఘ నూతన కార్యవర్గం; సభకు విచ్చేసిన వదాన్యులు తమ వంతు సహాయంగా గోదావరి జిల్లాల తుఫాన్ బాధితులకు రూ॥ 435/- విరాళంగా ఇచ్చి తమ దాతృత్వాన్ని చాటు కున్నారు. సమావేశం ఒక తీర్మానంలో ' శతప్రతిష్ఠాపనాచార్య', 'ఆగమ పండిత' శతాధికవృద్ధులు (102సం॥) కే॥శే॥ దీవి రామాచార్యులు (ముట్లూరు) వారి ఆకస్మిక మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఆయన ఆత్మ శాంతికి రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం నూతన కార్యదర్శి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీమాన్ తమిరిశ రామాచార్యులుగారు, డా॥ రత్నాకరం శ్రీనివాసాచార్యులుగారు, దీవి రామకృష్ణమాచార్యులుగారు తమ తమ శుభాభినందనలు తెలియజేశారు.

పరమపవిత్రమైన యజ్ఞోపవీతము

మానవశరీరం ఒకవిద్యుత్ గృహము. యిందులో నాడీమండలం ద్వారా నిరంతరం విద్యుత్ ప్రవహించుచుండును. ఒక గంటకాలములో మానవశరీరం ద్వారా వెలువడు విద్యుత్ ప్రవాహపు వేడిమి ఒకమణుగు మంచుగడ్డను కరిగించి నీరుగా మార్చగలదు . మానవీయ విద్యుత్‌కు, భౌతికమైన విద్యుత్‌కుపోలికలు, స్వభావములు యించుమించుగా సరిపోవుచుండును. విద్యుత్ అయస్కాంతశక్తికి మానవవిద్యుదయస్కాంతశక్తికి పోలికలు సరిపోవుచుండును. మానవ శరీరకుడిభాగమందు పాజిటివ్ కరెంటున్ను, ఎడమభాగమందు నెగటివ్ కరెంటుప్రవహించుచుండును. పాజిటివ్ నెగటివ్ కరెంట్సు కలసిన్నపుడు,విద్యుత్‌ప్రవాహఫలితం లభించుచుండును. బల్బులు వెలుగుట, ఫాన్లుతిరుగుట మొదలగు పనులు అన్నియా వీటికలయిక ప్రభావమే. అటులనే మానవీయవిద్యుత్ ప్రవాహములు కలసినపుడు, ప్రేమ, ఆకర్షణ, ఆనందము, సంతృప్తి మొదలగు మనోవికాసములు కలుగుచుండును. యీ ప్రవాహములు చివరి అంచులభాగములనుంచి, అనగా, వ్రేళ్ళు, వాటిగోళ్ళు, రోమకూపములు,వెంట్రుకల చివరలనుంచి వెలువడుచుండును. స్త్రీ పురుషులు అలిగనానందానుభూతికికారణం యిరువురిలోనున్న పాసిటివ్, నెగటివ్ కరెంట్సు కలియుటచేతనే. మానవీయవిద్యుత్ ప్రవాహములు వృధాకాకుండు నిమిత్తమై యజ్ఞోపవీతం కుడి , ఎడమల కలపుచుండును. దీనివలన విద్యుత్ ప్రవాహములు, శరీరమందే తిరుగుచుండును. రెండు అయస్కాంతములుఒకచోట నుంచినపుడు, వాటి ప్రవాహములు వృధాకాకుండు నిమిత్తమై వాటిని రెంటిని , ఇనుపబద్దీతో కలిపియుంచెదరు. ఆ ప్రవాహములు ఇనుపబద్దెనుంచి, తిరుగుతూ, అయస్కాంతమందే వర్తించుచుండును. అలాచేయనిచో వాటి ప్రవాహములు నిర్వీర్యమైపోవును. యిచ్చట యజ్ఞోపవీతం శరీరమందు జనించుచుండు విద్యుత్‌దయస్కాంతశక్తిని, electromagnetic power ను నిరంతరం కాపాడుచుండును. ఆశక్తి మనలో ఎంత ఎక్కువగా నిలవయుండి అభివృద్ధి చెందితే, మానవుడంతప్రతిభావంతుడుగా మార్పుచెందును. ప్రతిభావంతుడైన మానవుని ప్రభావమున్నూ విలక్షణమైనదే. అతనిలోగల విద్యుత్ ప్రభావము ప్రపంచములోని జడ, చైతన్య పదార్థములన్నిటి మీద పనిచేయ గలిగియుండును.

యజ్ఞోపవీతమందు 3 ముడులు ఉండి, అవిహృదయస్థానమును స్పృశించుచుండును. ముడి, దారమునగు గల రెండు కొనలను కలిపిబంధించుట వలన ఏర్పడుచున్నది. ముడియను పదమునకు గ్రంధి యని సంస్కృతనామము. శరీర భాగమందు అనేక గ్రంధులు గలవు. వీటిని రెండు భాగములుగా శాస్త్రజ్ఞులు విభజించిరి. Duet glands, duet-less glands అని నాళసహితగ్రంధులు, నాళరహిత గ్రంధులు. నాళరహితగ్రంధులు అన్నిటినీ కలిపి Endocrynal glandular system అని వ్యవహరింతురు. వీటిద్రవములు, యీగ్రంధులుకూడ అతిసూక్ష్మమయినవి. మానవవ్యక్తిత్వ నిర్మాణములో వీటిపాత్ర అద్భుతం. పిట్యూటరీ, థైరాయిడ్, ఎడ్రినల్,

మొదలగునవి యీకోవకు చెందినవి. 'గ్రంధి'యని విలుచుటలో (gland)వీటినిర్మాణము అతిసూక్ష్మతత్వము లతో కూడియున్నదని భావం.

"ముడి" అనుపదమునకు ఇంగ్లీషులో "knot' అనివ్యవహరింతురు."జ్ఞాన' 'శబ్దం ఇంగ్లీషులో know, knowledge గా మార్పుచెందినది. అటులనే know అనే శబ్దం " knot గా మారినది. దీని భావం తెలుసుకొనదగినది. యజ్ఞోపవీతమందుగల ముడి, దాని రహస్యమును తెలుసుకోమని కోరుచున్నది. ముందుగా 3 ముడులు దేనికి సంకేతములో గ్రహించవలెను. 3 సంఖ్య ఎంతోవిపుల సంకేతములతో కూడియున్నది. యజ్ఞోపవీతయందలి ముడి దేని సంకేతములో, అవి తెలుసుకొని, ముడివిప్ప ప్రయత్నం అనగా సంకేతవివరణ,, తరువాతచేయునగును.

మూడుముడుల సంకేతములు :

మూడు ముడులు మూడు తధ్యములు.

1. యీప్రపంచమునకు 3 ఆధారములగలవు. ఈశ్వరుడు, ప్రకృతి, జీవుడు, యీమూడింటి తత్వజ్ఞానమునకు సంబంధించిన మూడు మాటలు, సత్, చిత్, ఆనందము.

సచ్చిదానందము:

ఈశ్వరుడు సత్యస్వరూపుడు, సత్యగుణోపేతుడు. మానవ జీవితమే ఈశ్వరదర్శనమునకని గ్రహించవలెను. సత్యసందర్శనమే జీవితధ్యేయంగా ఉండవలెను. దయా ధర్మములు, ప్రేమానురాగములు, వినయ విధేయతలు, సేవాసంయమనములు కలిగి యుండవలెను. సత్యస్వరూపుడైన పరమేశ్వరసందర్శనార్థం, సత్యసంధత జీవితధ్యేయమై యుండవలెను.

చిత్ :

చిత్ అనగా చైతన్యము. జీవునివికాసముచైతన్యతాభివృద్ధిననుసరించి యుండును. ఉత్సాహము, స్ఫూర్తి, చతురత్వము, వివేకము, జాగరూకత దూరదర్శిత్వము, కుశలత్వము మొదలగు గుణాభివృద్ధి వలన చైతన్యమువృద్ధి చెందును. ఆలస్యము, సోమరితనము, అకర్మణ్యత్వము, నిరాశ, నిరుత్సాహము మొదలగువానిచేత మానవునివికాసమాగిపోవును. అలాంటి వాటిని దరిచేరనివ్వరాదు. చేతనా రహితుడు కారాదు.

ఆనందము :

ఆనందము ప్రకృతి సహజగుణము. జీవుని ఆనందము కొరకే భగవంతుడు ప్రకృతిని సృజించినాడు. స్వార్థము, లోభము, మోహము మొదలగు దుర్గుణములు ఆనందానుభవమునకు ఆటంకములు. వీటిని వదలి సహజ,పవిత్రదృష్టిని అలవరచుకొని ప్రకృతిని తిలకించిన, దాని ఆనందస్వరూపము గోచరించును. స్వార్థరహిత, ప్రేమపూరిత, సత్యమార్గములో జీవితమునునడుపుకొని, సచ్చిదానందమునాస్వాదించమని పవిత్ర యజ్ఞోపవీత గ్రంధిత్రయంమనను ప్రబోధించును.

2. ఋణములు 3 :

1. దేవఋణము, 2. ఋషిఋణము, 3. పితృఋణము.

మానవజీవిత పవిత్రత, ఋణరాహిత్యముపై ఆధారపడియుండును. మానవుని

పై ఏవిధమయిన ఋణభారంఉండరాదు. ఋణభారమున్నచో మానవునికి మరోజన్మలోనైనా దానిని తీర్చకతప్పదు.

2. దేవతలు :

దేవతలన నిరంతరమానవాళిసుఖసంతోషములకై తమసర్వస్వమును వినియోగించినవారు. వీరు ఆదర్శవాదులు, లోకసేవకులు, దేశముకొరకు, మానవ సముద్ధరణకొరకు ప్రాణముల సహితం ఆహుతి చేసుకొనినవారు. వీరు దృశ్యా దృశ్యరూపులుగ నుండి నిరంతరం మనల్ని సన్మార్గం వైపు ప్రేరణ చేయుచుందురు. వీరి ఋణము తీర్చుటయన, వీరిజీవితములవంటి జీవితమును ప్రపంచమునకు అందించుటే.

3.ఋషిఋణం :

ఋషులన ఉత్తమ ఆలోచనా ప్రవాహములను మనలో సృజించి, ప్రబుద్ధులనుగా చేయువారు. ఋషులు ఇప్పటికిన్ని, తపోనిష్టాగరిష్టులైయుండి, తమ సంకల్పబలంచేత, మానవాళిమనుగడకై నిరంతరం అదృశ్యరూపంలో కృషిచేయుచుందురు. ఆ సంకల్పములను గ్రహించునిమిత్తమై మనము తెల్లవారుజాముననే (4-30 గం॥లకు) లేచి, ఆచమనపాదప్రక్షాళనాదులచేసి, సుఖాసనమున నిర్మల చిత్తముతో, కూర్చుండి ధ్యానముచేయుచున్నపుడు ఋషుల పవిత్రభావప్రసారములు, మనమనసునుజేరి, క్రమశః అంతర్మానసమందు, ఘనీభూతమై, మనజీవితమునకు నిర్మల ప్రేరణల కలిగించి, తద్వారా జీవితధ్యేయమును అందిచ్చును. మనకు ఆయుర్వృద్ధినికలిగించును. "బ్రాహ్మేముహూరై ఉత్తిష్ఠేత, స్వస్థోరక్షోర్థ మాయుషః " అని ఆయుర్వేదమహర్షులు చెప్పినారు. మనోభూములగల మాలిన్యముల తొలగించి, దివ్యభూములుగ ఋషులు మార్చుచుందురు. సద్విచారములతో నింపుచుందురు.మాలిన్యమైన మనో భూములందు దివ్యభావబీజములు ఫలింపజాలవు. ఊసరమనో క్షేత్రములను ఉర్వరాక్షేత్రములుగ ఋషులు మార్పుచేయుచుండ, వానిలో పవిత్ర భావబీజములను దేవతలునాటుచుందురు. ఒకరు సమర్థవంతులయిన హాలికులవంటి వారు కాగా, మరియొకరు ఉత్తమ బీజారోపకులు. వీరిరువురు మనో కార్షికులు. తపస్సు, స్వాధ్యాయం, సత్సంగముద్వారా, మనోమాలిన్యములను తొలగించి ఋషిఋణం తీర్చుకొనవలయును. మానవాళకి మహోపకృతిని చేయు మహాపురుషులకు త్రికరణశుద్ధిగా సహాయపడుట ఋషిఋణం తీర్చుకొనుటయే. తనలో,తనమిత్రులలో సద్బుద్ధిని ప్రేరేపించుటకు చేయుప్రయత్నం కూడా ఋషి ఋణం తీర్చుకొనుట యేయగును. ఋషుల గురించి, వారి ప్రభావమును గురించి పురాణేతిహాసములు అడుగడుగునా ప్రశంసించుచున్నవి.ఋషులనగా "తపఃశ్శౌచపరాదాంతాః, సత్యవాచోబహుశ్రుతాః, వేదవేదాంతతత్వజ్ఞాః ఋషయః పరికీర్తితాః ",ఊర్ధ్వరేతా, తపస్యుగ్రో నియతాశీ చ సంయమీ, శాపానుగ్రహశక్తో, సత్యవాచోభవేదృషీ "అని నిర్వచనం. అలాంటి ఋషిప్రభోధములు మనకునిరంతరం జ్ఞానదీపికలవంటివి. గురుదేవులు శ్రీరామ శర్మగారు, వారిగురువు అనుగ్రహంతో, సూక్ష్మశరీరములతో, హిమాలయములందున్న అనేకమందిమహాత్ములను దర్శించిరి.

పితృఋణం :

పితరులనగా మనపూర్వులు. సంయమ, సత్య, శుద్ధ, జీవితములగడిపి భావిసంతానమున కాదర్శ ప్రాయులైనవారు. ఆర్థిక,సాంఘిక, ఆత్మికగౌరవముల సంపాదించినవారు. వారికి మనం వారసులం. మనధర్మం మనంపాటించకపోయిన, మనసంతానము పెడత్రోవన సంచరించు ప్రమాదం కలదు. వారిని సత్పథంలో మనం నడిపించకపోయినచో మనం పితృఋణం నుంచి విముక్తులం కాలేము. తనకు, తనవంశగౌరవమునకు హానికలిగించు ఏ పనిని చేయక, సన్మార్గములో నడచుట పితృఋణంతీర్చుటయగును.

3.అజ్ఞానము, అభావము, అశక్తి :

ఈమూడున్ను దుఃఖకారణములు. రోగములు, బాధలు, నష్టములు, అవమానములు, దురాక్రమణలు, దెబ్బలు, పీడించుటలు, దరిద్రము, భయము, చింత, మృత్యుభయము, మొదలగు అనేక విషయములు మానవుని పీడించును. మూర్ఖత్వము, బలహీనత, దరిద్రము, వీటివలన పైన పేర్కొనబడిన, మూడు దోషములు ఏర్పడి, మానవుని యిక్కడనే నరకయాతనలననుభవింపజేయును. యీమూడురకముల దుర్గుణములూ మానవుని పీడింపకుండుటకై భారతీయ వర్ణ వ్యవస్థ ఏర్పడినది. అభిరుచి, సమర్థత, యోగ్యతలను బట్టి, ఎవరికి ఏ పనియందు యిష్టమో వారా పనియందు పూర్తిగా కృషి సలపుటకే వర్ణవ్యవస్థ రూపు దిద్దుకొనినది. గీతలో భగవాన్ "చాతుర్వర్ణ్యంమయా సృష్టం, గుణకర్మవిభాగశః " అనినుడివెను. అజ్ఞానమును, మూర్ఖత్వమును, అవివేకమును, తొలగించి, సమాజమునకు చైతన్యమును ప్రసాదించువాడు బ్రాహ్మణుడు.

అశక్తిజన్యకష్టములనుంచి తొలగించి శారీరిక, మానసిక, సామాజిక, శక్తిని సమకూర్చువాడే క్షత్రియుడు.

అభావగ్రస్థ జీవితములకు, ఆర్థిక సహాయమొనర్చి, జీవితోపయోగ వస్తువుల నందిచ్చి, సమాజసుఖమునే తనదిగా భావించువాడు వైశ్యుడు. ఈ విధంగా వారివారి ధర్మముల నెరవేర్చువారులోకసేవకులు అనుటకు సందేహంలేదు. వీరందరు సమానగౌరవ ప్రతిపత్తులు గల వారే. అందరూపుణ్యభాగులే. ఈ వ్యవస్థ అంతయూ గుణకర్మ విభాగము ననుసరించిఏర్పడెను. ఒక కార్యం ప్రధానంగాచేపట్టి, మిగిలిన కార్యములు గౌణరూపంగా చేయుచుండవలెను. అజ్ఞాన, అభావ, అశక్తులను దరిచేరనివ్వవద్దని యీ విధంగా యజ్ఞోపవితయందలి మూడు ముడులు మనలను హెచ్చరించును.

(తరువాయి వచ్చే సంచికలో)

డా ॥ పి. నరశింహాచార్యులు

ఒంగోలు

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ దాత్రునామ సంవత్సర మార్గశిర బహుళ సప్తమి లగాయితు పింగళ బహుళ సప్తమి వరకు వ్యవహార వైఖానస మహాపాతలు వర్షము వలె విడువలి.

1997
JANUARY జనవరి

దుర్ముహూర్త ప్రమాణములు
12 కు—44 ని, 13 తొలి—45 ని.

ఇయ్యది బ్రహ్మశ్రీ పెదవల్లి చిలకపృథ్వీమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులచే గుణించబడియె.

SUN ఆది	వేడుగలు 1 ఆంగ్ల సంవత్సరాది 5 మత్స్యత్రయ ఏకాదశి 7 మాస శివరాత్రి, గురుమౌఢ్య ప్రారంభం 8 సర్వేషాం అమావాస్య 10 చంద్రదర్శనం 11 రంజాన్ నెల ప్రారంభం 13 భోగి 14 మకర సంక్రమణ పుణ్య కాలం 15 కనుమ ప్రబల తీర్థం 16 బొమ్మల నోము ప్రారంభం 19 మత్స్యత్రయ ఏకాదశి 23 తూల పరీక్ష 26 రిపబ్లిక్ డే	5 ఏకాదశి రా. 8-15 విశాఖ సా. 7-58 రా.వ. 11-48ల1-20కు	12 చవితి రా. 8-20 శతభిషం రా. 1-51 ప.వ. 10-39ల 12.6కు	19 ఏకాదశి ప. 1-51 రోహిణి రా. 1-4 సా.వ. 4-35ల 6-17కు తిథి ద్వాదశి	26 తదియ తె. 4-28 మఘ సా. 4-29 రా.వ. 1-31ల 3-19కు
MON సోమ		6 ద్వాదశి సా. 6-36 ఆరుద్ర సా.6-59 రా.వ. 12-11ల 1-40కు	13 పంచమి సా. 5-41 పూర్వాభాద్ర రా. 12-3 ఉ.వ. 7-46ల 9-15కు	20 ద్వాదశి ప.3-2 మృగశిర రా. 2-55 ఉ.వ. 7-6ల 8-49కు కూన్యతిథి	27 చవితి 24-0 పూర్వ ఫల్గుణి సా. 7-35 రా.వ. 3-41ల5-29కు
TUE మంగళ		7 త్రయోదశి సా.4-13 జ్యేష్ఠ సా. 5-16 రా.వ. 12-30ల1-57కు తిథి త్రయోదశి	14 షష్ఠి ప. 3-34 ఉత్తరాభాద్ర రా.10-48 ప.వ.9-9ల 0-40 కు తిథి షష్ఠి	21 త్రయోదశి సా.4-35 ఆర్ద్ర తె. 5-7 ప.వ. 12-5ల 1-50కు తిథి త్రయోదశి	28 చవితి ఉ. 7-7 ఉత్తర ఫల్గుణి రా. 10-33 వర్జ్యము లేదు
WED బుధ	1 సప్తమి సా. 6-18 ఉత్తరఫల్గుణి ప. 3-39 రా.వ.12-50ల 2-35కు	8 చతుర్దశి ప. 1-16 మూల ప. 3-0 ప.వ.1-33ల 3-0కు రా.వ.11-33ల12-59కు తిథి ద్వయం	15 సప్తమి ప. 2-4 రేవతి రా. 10-8 ప.వ.10-28ల 12-1కు తిథి ద్వయం	22 చతుర్దశి సా. 6-29 పునర్వసు 24-0 సా.వ. 6-22ల 8-8కు	29 పంచమి ప. 9-31 హస్త. రా. 1-9 ఉ.వ. 7-52ల 9-38కు
THU గురు	2 అష్టమి రా. 8-2 హస్త సా 5-54 రా.వ. 2-25ల 4-7కు	9 అమావాస్య ప 9-56 కు. పాడ్యమి తె. 6-23 పూర్వాషాఢ ప. 12-22 సా.వ. 7-25ల 8-50కు	16 అష్టమి ప. 1-10 అశ్విని రా. 10-5 సా.వ. 6-6ల 7-42కు తిథి నవమి	23 పూర్ణిమ రా.8-41 పునర్వసు ఉ. 7-38 సా.వ.4-33ల 6-20కు	30 షష్ఠి ప. 11-28 చిత్త రా. 3-14 ప.వ. 9-50ల11-34కు
FRI శుక్ర	3 నవమి రా. 8-59 చిత్త సా. 7-26 రా.వ. 1-12 ల2-51కు	10 విదియ రా. 2-49 ఉత్తర ఆషాఢ ప. 9-33 ప.వ. 1-5ల 2-30కు	17 నవమి ప. 12-52 భరణి రా. 10-35 ఉ. వ. 7-53ల 9-31కు తిథి దశమి	24 బహుళపాడ్యమి రా. 11-8 పుష్యమి ప.10-24 రా.వ. 12-48ల 2-36కు	31 సప్తమి వ. 12-48 స్వాతి తె. 4-37 ప.వ.9-8ల 10-50కు తిథి అష్టమి
SAT శని	4 దశమి రా. 9-4 స్వాతి రా. 8-8 రా.వ.1-41ల 3-16 కు	11 తదియ రా. 11-25 త్రయోదశి ఉ. 6-45 రవిస్వ తె. 4-8 ప్ర.వ.10-19ల 11-45కు	18 దశమి ప. 1-6 కృత్తిక రా. 11-36 ప.వ. 11-5ల 12-45కు తిథి ఏకాదశి	25 విదియ రా.1-46 ఆశ్లేష ప. 1-23 రా.వ. 2-56ల 4-44కు	సూ॥ఉ -- సూ॥అ 1 --6-34 -- 5-38 8 --6-37 -- 5-43 16 --6-38 -- 5-48 24 --6-38 -- 5-53

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ ధాత్రినామ సంవత్సర పుష్య బహుళ అష్టమి లగాయతు మాఘబహు షష్ఠి వరకు వ్యాస వైభవము మహాపాతలు వర్షము వలె విడువలేదు

1997
FEBRUARY ఫిబ్రవరి

దుర్ముహూర్త ప్రమాణములు
4తాకు—45ని., 5తాకు—46ని.,
23తాలగా—47ని.

ఇయ్యది బ్రహ్మశ్రీ పెదపల్లి చినకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులచే గుణించబడియె.

SUN ఆది	పండుగలు	2	9	16	23
దుర్ము. సా. 4-27ల రాహు కాలం : సా. 4-30ల 6-00కు	4 మత్తత్రయ ఏకాదశి 6 మాసశివరాత్రి, వాజసఅమావాస్య 7 చొల్లంగి అమావాస్య 8 చంద్రదర్శనం 9 ఈద్‌ఉల్‌ఫితర్ షవ్వాల్ నెల ప్రా. 13 రథ సప్తమి 17 స్మార్త ఏకాదశి భీష్మ ఏకాదశి 18 శ్రీ వైష్ణవ ఏకాదశి, అంతర్వేది తీర్థం 20 శుక్ర మాధ్య ప్రా. 22 మహామాఘి	నవమి ప. 1-2, ఆరూఢ తె. 4-56, ప.వ.9-9ల 10-44కు, వ్యతిపా.4-30ల తె. 4-6కు, తిథి దశమి	విదియ ప. 1-11 శతభిషం ప.11-55 సా.వ. 5-38ల 7-4కు తిథి ద్వయం	దశమి తె. 4-26 రోహిణి ఉ. 6-48 ప.వ. 12-50ల 2-33కు	బహుళ పాడ్యమి సా. 6-33 పూర్వ ఫల్గుణి రా. 1-41 ఉ.వ. 7-40ల 9-28కు
MON సోమ		3	10	17	24
దు. ప. 12-40ల వు. దు. 2-56ల రా.కా.ఉ.7-30ల 9-00కు		దశమి ప. 11-52 జ్యేష్ఠ రా. 3-52 ప.వ.10-17ల 11-49కు	తదియ రా.9-53 పూర్వాభాద్ర ప. 9-21 సా.వ. 6-7ల7-35కు	ఏకాదశి తె. 6-11 మృగశిర ప. 8-39 సా.వ. 5-52ల 7-38కు	విదియ రా. 9-1 ఉత్తర ఫల్గుణి తె. 4-33 ప.వ.9-45ల 11-33కు
TUE మంగళ		4	11	18	25
దు. ప. 8-52ల దు. రా.11-01ల రా.కా.ప.3-00ల 4-30కు		ఏకాదశి ప. 9-53 మూల రా. 2-4 ప.వ.11-15ల 12-44కు రా.వ. 12-35ల 2-4కు	చవితి ఉ. 7-4, పంచమి తె. 4-52, ఉత్తరాభాద్ర ఉ. 7-16 రేవతి తె. 4-46 సా.వ. 6-31ల 8-1కు	ద్వాదశి 24-0 ఆర్ద్ర ప. 10-59 రా.వ. 12-19ల 2-6కు	తదియ రా. 11-15 హస్త ఉ. 24-0 ప.వ.1-51ల 3-37కు
WED బుధ	మూఉ -- మూఅ 1 -- 6-36 -- 5-57 8 -- 6-34 -- 6-00 16 -- 6-30 -- 6-03 24 -- 6-26 -- 6-06	5	12	19	26
దు.వ. 11-54ల రాహు కాలం : ప. 12-00ల 1-30కు		ద్వాదశి ఉ. 7-13 త్రయోదశి తె. 4-0 పూర్వాషాడ రా.11-41 ప.వ. 10-43ల 12-9కు	షష్ఠి రా. 3-21 అశ్విని తె. 4-58 రా.వ. 1-6ల 2-39కు	ద్వాదశి ప. 8-19 పునర్వసు ప. 1-39 రా.వ. 10-37ల 12-25కు	చవితి రా. 1-7 హస్త ఉ. 7-10 ప.వ. 3-55ల 5-40కు వ్యతి రా.1-45ల
THU గురు		6	13	20	27
దు.వ. 10-23ల వు.దు. 2-57ల రా.కా.ప. 1-30ల 3-00కు		చతుర్దశి రా.12-24 ఉత్తరాషాఢ రా.8-54 ఉ.వ. 6-45ల 8-10కు రా.వ.12-24ల1-48కు	సప్తమి రా. 2-34 భరణి తె. 4-53 ప.వ. 2-32ల4-8కు వైధృ సా.7-9ల రా.2-40కు	త్రయోదశి ప. 10-44 పుష్యమి సా. 4-33 వర్జ్యము లేదు తిథి చతుర్దశి	పంచమి రా. 2-29 చిత్త ప. 9-23 ప.వ.3-24ల 5-7కు వ్యతి ప. 8-31కు
FRI శుక్ర		•7	14	21	28
దు.వ. 8-51ల వు. దు. 12-40ల రా.కా.ప.10-30ల 12-00కు		అమావాస్య రా. 8-36 శ్రవణం సా. 5-53 రా.వ.9-22ల 10-46కు	అష్టమి రా. 2-32 కృత్తిక తె. 5-31 సా.వ. 5-11ల 6-50కు	చతుర్దశి ప.1-18 ఆశ్లేష సా. 7-35 ఉ.వ. 6-58ల 8-46కు శూన్యతిథి	షష్ఠి రా. 3-16 స్వాతి ప. 11-7 సా.వ. 5-0ల 6-39కు
SAT శని	1	8	15	○22	
దు.ఉ. 8-7కు రాహు కాలం ప.9-00ల 10-30కు	అష్టమి ప. 1-21 విశాఖ తె. 5-12 ప.వ. 10-21ల 11-59కు తిథి నవమి	శుద్ధ పాడ్యమి సా.4-48 ధనిష్ఠ ప. 2-49 రా.వ. 9-9ల 10-33కు తిథి పాడ్యమి	నవమి రా. 3-11 రోహిణి 24-00 రా.వ. 10-23ల 12-4కు	పూర్ణిమ ప. 3-57 మఘ రా. 10-40 ప.వ. 9-7ల 10-55కు తిథి పూర్ణిమ	

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ వాల్మీకి నామ సంవత్సర మాఘ బహుళ సప్తమి లగాయితు ఫాల్గుణ బహుళ సప్తమి వరకు శ్రీవైష్ణవులను పురోహితులు వర్షము వరి విడవాలి.

1997
MARCH మార్చి

దుర్ముహూర్త ప్రమాణములు
—— 9 తాళు 47 ని. 10 తాలగా——
25 తాళు 48 ని. 26 తాలగా—— 49ని.

ఆయ్యలి బ్రహ్మశ్రీ పెదవల్లి చిలకకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులచే గుణించబడియె.

SUN ఆది	MON సోమ	TUE మంగళ	WED బుధ	THU గురు	FRI శుక్ర	SAT శని
దుర్ము. సా. 4-34ల రాహు కాలం : సా. 4-30ల 6-00కు	31 సప్తమి. ప. 1-50 ,మూల సా. 6-12, సా.వ. 4-38ల 6-12 కు రా.వ. 3-27ల 4-59కు, తిథి అష్టమి.	పండుగలు 1 మత్తత్రయ ఏకాదశి 7 మహాశివరాత్రి కోటి ఫల్లి తీర్థం 8 షష్టిపూ అమావాస్యచిన్న శేష రామానుజస్వామి తీర్థం 9 చూడామణి నామక సూర్యగ్రహణం 10 చంద్రదర్శనం 11 జల కాళీల ప్రారంభం 12 పుత్ర గణపతి వ్రతం 14 మీనసంక్రాంతిపుణ్యకాలం 15 మత్తత్రయ ఏకాదశి కోరుకొండ తీర్థం 22 జాతీయ సంవత్సరాది 23 హోళికా పూర్ణిమ 28 గుడ్‌ఫ్రైడే 29 హోళీ శనివారం 30 ఈస్టరు ఆదివారం	1 -- 6-23 -- 6-08 8 -- 6-18 -- 6-10 16 -- 6-11 -- 6-11 24 -- 6-5 -- 6-12	2 అష్టమి రా. 2-43 ఆనూరాధ ప. 12-40 సా.వ. 6-12ల 7-47కు	9 ఆమావాస్య ఉ. 6-45 శుద్ధపాడ్యమి ర.3-14 పూర్వాభాద్ర రా.8-29 శేష 6-21కు తె.వ.5-4ల	16 అష్టమి సా. 6-9 మృగశిర ప. 3-17 రా.వ. 12-24ల 2-8కు	23 చతుర్దశి ప. 8-2 పూర్వ ఫల్గుణి ఉ. 7-59 సా.వ. 4-0ల 5-47కు వృష్ణ సా. 4-56ం రా. 11-10 కు
3 నవమి రా. 1-21 జ్యేష్ఠ ప. 12-23 రా.వ. 8-3ల 9-35కు	10 విదియ రా. 12-2 ఉభా సా. 5-56 శేష 6-29కు, తెవ 4-52ల వైస సా 7.30 ల రా.12-40కు	17 నవమి సా. 7-44 ఆర్ద్ర సా. 5-20 వర్జ్యము లేదు.	○24 పూర్ణిమ ప. 10-15 ఉత్తర ఫల్గుణి ప. 10-43 సా.వ. 7-57ల 9-43కు	
4 దశమి రా. 11-18 మూల ప. 11-24 ప.వ.9-52ల 11-24కు రా.వ.8-22ల9-52కు	11 తదియ రా. 9-17 రేవతి ప. 3-48 శేష వ.6-19కు	18 దశమి రా. 9-51 పునర్వసు సా. 7-55 ఉ.వ. 6-37ల 8-23కు తె.వ. 4-54ల	25 బహుళ పాడ్యమి ప. 12-9 హస్త ప.1-7 రా.వ. 9-48ల 11-32కు తిథి విదియ	
5 ఏకాదశి రా. 8-39 పూర్వాషాడ ప. 9-47 సా.వ. 5-4ల 6-31కు	12 చవితి సా. 7-9 ఆశ్లేని ప. 2-14 ప.వ.10-30ల 12-0కు రా.వ. 11-29ల 1-1కు	19 ఏకాదశి రా. 12-18 పుష్యమి రా. 10 - 50 శేష.వ. 6-40కు	26 విదియ ప. 1-38 చిత్త ప. 3-8 రా.వ. 96ల 10-48కు తిథి తదియ	
6 ద్వాదశి సా. 5-31 ఉత్తరాషాడ ఉ. 7-37 శ్రవణం తె. 5-2 ప.వ.11-11ల 12-37కు	13 పంచమి సా. 5-44 భరణి ప. 1-21 రా.వ. 1-18ల 2-54కు	20 ద్వాదశి రా. 2-55 ఆశ్లేష రా. 1-55 ప.వ. 1-16 ల 3-4 కు	27 తదియ ప. 2-41 స్వాతి సా. 4-44 రా.వ. 10-36ల 12-17కు, మాన్యతిథి	
7 త్రయోదశి ప. 2-3 ధనిష్ఠ రా. 2-13 ప.వ.8-33ల 9-58కు తిథి ద్వయం	14 షష్ఠి సా. 5-5 కృత్తిక ప. 1-13 తె.వ. 5-40	21 త్రయోదశి తె. 5–33 మఘ తె. 5-1 ప.వ 3-27ల 5-15 కు	28 చవితి ప. 3-15 విశాఖ ప. 5-52 రా.వ.9-58ల 11-36కు, తిథి చవితి	
8 చతుర్దశి ప. 10-25 శతభిషం రా. 11-19 ప.వ. 8-33ల 9-57కు తె.వ. 4-58ల	15 సప్తమి సా. 5-14 రోహిణి ప. 1-53 శేష 7-18 కు సా.వ.7-48 ల 9-30కు	22 చతుర్ద - 24-0 పూర్వఫల్గుణి ప. 24-0 ప.వ. 2-0ల 3-48కు	29 పంచమి. ప. 3-18 ఆనూరాధ సా.6-30 రా.వ. 12-8ల 1-44కు తిథి పంచమి	

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త నివర్తినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ వాల్మీకి నంది పేర్లుగా లవ
ఆబ్దము ఐగాయితి శ్రీ ఈశ్వరనామ సంవ
త్సరంబు ఆబ్దము నందు వ్యవహారంబులు
మొదలైంది వస్తువు ఎవి నిరూపణము

1997
APRIL ఏప్రియల్

దుర్ముహూర్త ప్రమాణములు
— 9రాహు 49ని., 10రాహు — 26ని.,
27రాహు — 51ని.

ఇయ్యది బ్రహ్మశ్రీ పెదపల్లి చిలకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులచే గుణించబడియె.

SUN ఆది దుర్ము. సా. 4-36ల రాహు కా : సా. 4-30ల 6-00కు	సూ॥ఉ -- సూ॥అ 1 -- 5-59 -- 6-14 8 -- 5-53 -- 6-15 16 -- 5-48 -- 6-17 24 -- 5-43 -- 6-19	**6** చతుర్దశి సా. 7-37 పూర్వాభాద్ర ఉ. 7-13 ఉత్తరాభాద్ర తె. 4-49 ప.వ.3-51ల 5-17కు	**13** షష్ఠి ప. 8-28 ఆర్ద్ర రా 1-0 ప.వ. 8-24 ల 10-6 కు	**20** త్రయోదశి రా. 11-24 ఉత్తరఫల్గుణి సా.5-43 రా.వ.2-54ల 4-39కు	**27** పంచమి రా. 12-20 మూల రా. 11-39 ఉ.వ.7-56ల 9-30కు రా.వ.10-5ల 11-39కు
MON సోమ దు. ప. 12-29ల య. దు. 2-57ల రా.కా.ఉ.7-30ల 9-00కు	ఉగాది శుభాకాంక్షలు	**7** అమావాస్య సా. 4-32 రేవతి రా 2-37 ప.వ. 3-42ల 5-9కు	**14** పవ్తమి ప. 9-39 పునర్వసు రా. 3-12 ప.వ. 2-5ల 3-50కు	**21** చతుర్దశి రా. 12-59 హస్త సా. 7-58 తె.వ. 4-34ల	**28** షష్ఠి రా. 10-51 పూర్వాషాడ రా.10-55 ప.వ. 8-57ల10-30కు
TUE మంగళ దు. ప. 8-263ల దు. రా.10-56ల రా.కా.ప.3-00ల 4-30కు	**1** అష్టమి ప. 12-19 పూర్వాషాడ సా. 5-18 రా.వ.12-51ల 2-21 కు తిథి నవమి	**8** ఈశ్వర సం॥ చైత్రు॥పా॥ ప.1-44. అశ్వని ప. 12-47 రా.వ.9-5ల 10-34కు తిథి ద్వయం	**15** అష్టమి ప. 11-29 పుష్యమి 24-0 ప.వ. 12-6ల 1-53 కు తిథి నవమి	**22** పూర్ణిమ రా. 2-4 చిత్త రా. 9-45 శేష వ. 6-16 కు రా.వ.3-38ల 5-19కు	**29** పవ్తమి రా. 9-6, ఉత్తరాషా రా. 9-54, ప.వ.6-34ల 8-6కు, రా.వ.1-41ల 3-12కు నైవ రా. 10-25ల
WED బుధ దు.ప. 11-41ల రాహు కాలం : ప. 12-00ల 1-30కు	**2** నవమి ప. 10-18 ఉత్తరాషాడ ప. 3-55 సా.వ. 7-37ల 9-6కు	**9** విదియ ప. 11-22 భరణి రా. 11-26 ప.వ. 9-51ల 11-22కు	**16** నవమి ప. 1-48 పుష్య ఉ. 5-55 రా.వ. 8-20ల 10-8కు శూన్యతిథి	**23** బహుళ పాడ్యమి రా. 2-37 స్వాతి రా. 11-1 తె.వ. 4-48ల	**30** అష్టమి సా. 7-5 శ్రవణం రా. 8-38 రా.వ.12-23ల 1-53కు నైవ సా ఉ.6-40కు
THU గురు దు.ప. 10-40ల య.దు. 2-48ల రా.కా.ప. 1-30ల 3-00కు	**3** దశమి ఉ. 7-52 ఏకాదశి తె. 5-4 శ్రవణం ప. 2-7 సా.వ. 5-46ల 7-14కు	**10** తదియ ప. 9-33 కృత్తిక రా.10-42 ప.వ. 11-3ల 12-36కు	**17** దశమి. సా. 4-21. ఆశ్లేష ప. 8-56, రా.వ.10-29ల 12-17కు వ్యవ ఉ.7-10ల ప. 2-45కు తిథి దశమి	**24** విదియ రా. 2-41 విశాఖ రా. 11-48 శేష వ. 6-26కు రా.వ. 3-51 ల 5-29కు	**పండుగలు** 3 స్మార్త ఏకాదశి 4 శ్రీ వైష్ణవ భాగవత ఏకాదశి 5 శని త్రయోదశి ప్రదోషం 6 వాజస అమావాస్య 7 కొత్త అమావాస్య 8 తెలుగు సంవత్సరాది, చంద్రదర్శనం 9 జలోహేవిళేబి సైవత్సరం 13 మేష సంక్రమణ పుణ్యకాలం 16 మత్స్యత్రయ శ్రీరామనవమి, జయన్తియు 18 సర్వ ఏకాదశి వామన్ల లిద్దం - బక్రీదు 27 మత్స్య జయంతి 30 శుక్ర మాధ్యాగం
FRI శుక్ర దు.ప. 8-25ల య. దు. 12-30ల రా.కా.ప.10-30ల 12-00కు	**4** ద్వాదశి రా. 2-1 ధనిష్ఠ ప. 12-0 సా.వ. 6-31ల 7-58కు నైవ రా. 2-0ల	**11** చవితి ప. 8-25 రోహిణి రా. 10-42 ప.వ. 2-42ల 4-18కు తె.వ. 4-29ల	**18** ఏకాదశి సా. 6-57 మఘ ప. 12-3 రా.వ. 9-3ల 10-51కు	**25** తదియ రా. 2-17 అనూరాధ రా. 12-8 వర్జ్యము లేదు	
SAT శని దు.ఉ. 7-36కు రాహు కాలం ప.9-00ల 10-30కు	**5** త్రయోదశి రా. 10-49 శతభిషం ప. 9-40 ప.వ. 3-25ల 4-51కు నైప ఉ. 7-39కు	**12** పంచమి ప. 8-3 మృగశిర ల. 11-28 శేష వ. 6-7కు	**19** ద్వాదశి రా. 9-21 పూర్వఫల్గుణి ప. 3-2 రా.వ. 11-2ల 12-49కు	**26** చవితి రా. 1-29 జ్యేష్ఠ రా. 12-4 ఉ.వ. 5-43ల 7-19కు	



శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

ఈశ్వరనామ సంవత్సరం చైత్ర బహుళ నవమి
బుధవారము బహుళ పాడ్యమి ఎదిమి
స్వాతినక్షత్రము ముహూర్తాలు న్నయుండి
ఎవరూ

1997
MAY మే

దుర్ముహూర్త ప్రమాణములు
— 17 కు 51 ని. 18 తాల— 52 ని.

ఇయ్యది బ్రహ్మశ్రీ పెదపల్లి చినకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులచే గుణించబడియె.

SUN ఆది	MON సోమ	TUE మంగళ	WED బుధ	THU గురు	FRI శుక్ర	SAT శని
దుర్ము. సా. 4-40ల రాహు కాలం : సా. 4-30ల 6-00కు	**పండుగలు** 1 మే - డే 3 మత్స్యత్రయఏకాదశి 4 కర్తరి ప్రారంభం 5 మాసశివరాత్రి 9 అక్షయ తదియ పరశురామావతారోత్సవం మొహరం నెల ప్రారంభం 10 నాగుల చవితి 11 శంకర జయంతి పెద్ద కర్తరి ప్రారంభం 14 వృషభసంక్రమణపుణ్యకాలం 18 మత్స్యత్రయ ఏకాదశి, అన్నవరంలో కళ్యాణం మొహరం 20 స్మార్త మాధ్వశ్రీ నృసింహజయంతి 21 శ్రీవైష్ణవ శ్రీనృసింహ జయంతి 23 మహావైశాఖి కార్తులు 11 కృత్తిక కార్తెభగం 8-55 24 రోహిణి కార్తి తెగం 5-13					
సూ॥ఉ-- సూ॥అ 1 --5-39 -- 6-21 8 --5-36 -- 6-23 16 --5-33 -- 6-25 24 --5-31 -- 6-28						
	5 త్రయోదశి ఉ. 6-49 చతుర్దశి తె. 4-25 రేవతి ప. 12-12 వర్జ్యము లేదు.	**6** అమావాస్య రా. 2-17 అశ్విని ప. 10-38 ఉ.వ. 6-54 ల 8-24కు సా.వ. 7-44ల 9-15కు	**7** వైశాఖ శుద్ధ పాడ్యమి రా. 12-32 భరణి ప. 9-22 రా.వ. 8-5ల 10-30కు	**8** విదియ రా. 11-18 కృత్తిక ప. 8-32 రా.వ. 12-21ల 1-56కు	**9** తదియ రా. 10-42 రోహిణి ప. 8-15 ప.వ. 1-56ల 3-34కు	**10** చవితి రా. 10-48 మృగశిర ప. 8-37 సా.వ. 5-24ల 7-4కు వ్యవ.సా. 6-42 ల
4 ద్వాదశి ప. 9-21 ఉత్తరాభాద్ర ప. 1-57 రా.వ. 1-5ల 2-34కు	**12** షష్ఠి రా. 1-9 పునర్వసు ప.11-28 రా.వ. 8-16ల 10-2కు	**13** సప్తమి రా. 3-14 పుష్యమి ప. 1-51 తె.వ. 4-10 ల	**14** అష్టమి 24-0 ఆర్ద్రే సా. 4-41 శేష వ. 5-57కు	**15** అష్టమి ఉ. 5-40 మఘ సా. 7-46 ఉ.వ. 6-13ల 8-1కు తె.వ. 4-47ల	**16** నవమి ప. 8-13 పూర్వ ఫల్గుణి రా 10.48 శేష 6-35కు	**17** దశమి ప. 10-37 ఉత్తర ఫల్గుణి రా. 1-35 ఉ.వ. 6-50ల8-37కు
11 పంచమి రా. 11-38 ఆర్ద్ర ప. 9-41 రా.వ.10-34ల 12-17కు వ్యా॥సా 6-48కు	**18** ఏకాదశి ప. 12-38 హస్త రా. 3-54 ప.వ. 10-47ల 12-32కు తిథి ద్వాదశి	**19** ద్వాదశి ప. 2-6 చిత్త 24-0 ప.వ.12-28ల 2-11కు తిథి త్రయోదశి	**20** త్రయోదశి ప. 2-57 చిత్త ఉ. 5-37 ప.వ.11-28ల 1-8 కు శూన్యతిథి	**21** చతుర్దశి ప. 3-9 స్వాతి ఉ. 6-43 ప.వ. 12-26ల 2-4కు తిథి చతుర్దశి	**22** పూర్ణిమ ప. 2-43 విశాఖ ఉ. 7-12 ప.వ. 11-11ల 12-47కు తిథి ద్వయం	**23** బహుళ పాడ్యమి ప. 1-46 అనూరాధ ఉ. 7-7 ప.వ. 12-35ల 2-9కు తిథి విదియ
25 తదియ ప. 10-42, మూల ఉ. 5-43, పూర్వాషాడ తె. 4-36 శేష ప. 5-43 కు ప.వ. 2-52ల4-24కు	**26** చవితి ప. 8-46 ఉత్తరాషాడ రా. 3-20 ప.వ.12-11ల 1-42కు	**27** పంచమి ఉ. 6-42 షష్ఠి తె. 4-35 శ్రవణం రా. 2-0 ఉ.వ. 7-6ల 8-37కు	**28** సప్తమి రా. 2-26 ధనిష్ఠ రా. 12-38 ఉ.వ. 5-46ల 7-16కు	**29** అష్టమి రా. 12-17 శతభిషం రా. 11-16 ఉ.వ.7-26ల 8-56 కు తె.వ. 5-19ల	**30** నవమి రా. 10-11 పూర్వాభాద్ర రా. 9-57 శేష వ. 6-50 కు	**31** దశమి రా. 8-9 ఉత్తరాభాద్ర రా. 8-41 ఉ.వ.7-3ల 8-34 కు
1 నవమి సా. 4-52 ధనిష్ఠ సా. 7-9 రా.వ. 1-51ల 3-21కు తిథి నవమి	**2** దశమి ప. 2-27 శతభిషం సా. 5-30 రా.వ. 11-27ల 12-56కు తిథి ద్వయం					

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

ఈశ్వరనామ సంవత్సర వైశాఖ బహుళ ఏకాదశి లగాయతు జ్యేష్ఠ బహుళ ఏకాదశి వరకు వ్యవహారములను మహాపాత్రలు వర్ష్మువరి విడువలేము

1997
JUNE జూన్

దుర్ముహూర్త ప్రమాణములు
ఈ నెల అంతయు 52 నిములు

ఐయ్యది త్రప్పశ్రీ పెడపల్లి చిలకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులచే గుణించబడియె.

SUN అది	MON సోమ	TUE మంగళ	WED బుధ	THU గురు	FRI శుక్ర	SAT శని
దుర్ము. సా. 4-347 రాహు కాలం : సా. 4-30ల 6-00కు	దు. ప. 12-26ల పు. దు. 3-3ల రా.కా.ఉ.7-30ల 9-00కు	దు. ప.8-6ల దు. రా.10-55ల రా.కా.ఉ 3-00ల 4-30కు	దు.ప. 11-35ల రాహు కాలం : ప. 12-00ల 1-30కు	దు.ప. 10-51ల పు.దు. 3-3ల రా.కా.ప. 1-30ల 3-00కు	దు.ప. 8-6ల పు. దు. 12-27ల రా.కా.ప.10-30ల 12-00కు	దు.ఉ. 7-14కు రాహు కాలం ప.9-00ల 10-30కు
1 ఏకాదశి సా. 6-12 రేవతి సా. 7-31	**2** ద్వాదశి సా. 4-24, అశ్విని సా. 6-30, ప.ప 2-40ల4-12కు రా.వ. 3-46ల5-19కు తిథి ద్వాదశి	**3** త్రయోదశి ప. 2-48 భరణి సా. 5-41 తె.వ. 5-26ల తిథి ధ్వయం	**4** చతుర్దశి ప. 1-29 కృత్తిక సా.5-11 శేష వ. 7-0 కు తిథి అమావాస్య	**5** అమావాస్య ప.12-34,రోహిణి సా. 5-4 ప.వ. 9-6ల 10-42కు, రా.వ. 10-45ల 12-23కు, తిథి పాడ్యమి	**6** జ్యేష్ఠబహుళ పాడ్యమి ప. 12-7 మృగశిర సా. 5-26 రా.వ.2-10ల 3-50కు తిథి రెయు	**7** విదియ ప.12-14 ఆర్ద్ర సా. 6-23 వర్జ్యము లేదు తిథి తదియ
8 తదియ ప. 12-58 పునర్వసు సా. 7-56 ఉ.వ. 7-9ల8-51కు తె.వ.4-39ల, తిథి చవితి	**9** చవితి ప. 2-19 పుష్యమి రా. 10-5 శేష వ. 6-24కు శూన్యతిథి	**10** పంచమి సా.4-14 ఆశ్లేష రా. 12-44 ప.వ.12-18ల 2-4కు తిథి పంచమి	**11** షష్ఠి సా. 6-34 మఘ రా. 3-44 ప.వ. 2-14ల 4-2కు	**12** సప్తమి రా. 9-6 పూర్వఫల్గుణి 24-0 ప.వ.12-46ల 2-34కు	**13** అష్టమి రా.11-34 పూర్వఫల్గుణి ఉ. 6-50 ప.వ.2-55ల 4-43కు	**14** నవమి రా. 1-43 ఉత్తరఫల్గుణి ప. 9-47 సా.వ. 7-4ల 8-50కు
15 దశమి రా. 3-19 హస్త ప. 12-20 రా.వ. 8-59ల 10-43కు	**16** ఏకాదశి తె. 4-13 చిత్ర ప. 2-17 రా.వ. 8-10ల 9-51కు	**17** ద్వాదశి తె. 4-22 స్వాతి ప. 3-31 రా.వ. 9-14ల 10-52కు	**18** త్రయోదశి రా. 3-46 విశాఖ సా. 4-1 సా.వ. 7-59ల 9-34కు	**19** చతుర్దశి రా. 2-29 అనూరాధ ప. 3-48 రా.వ.9-12ల 10-45కు	**20** పూర్ణిమ రా. 12-39 జ్యేష్ఠ ప.2-58 రా.వ.10-32ల 12-3కు	**21** బహుళ పాడ్యమి రా. 10-23 మూల ప.1-40 ప.వ. 12-9ల 1-40కు రా.వ. 10-36ల 12-5కు
22 విదియ సా. 7-51 పూర్వాషాడ ప. 12-1 సా.వ. 7-24ల 8-53కు	**23** తదియ సా. 5-11 ఉత్తరాషాడ ప. 10-11 ప.వ.1-52ల 3-20కు	**24** చవితి ప. 2-29 శ్రవణం ప. 8-18 ప.వ.11 -59ల1-28కు తిథి ద్వయం	**25** పంచమి ప. 11-53 ధనిష్ఠ ఉ. 6-28 శతభిషం తె. 4-47 ప.వ.1-10ల 2-39కు	**26** షష్ఠి ప. 9-27 పూర్వాభాద్ర రా. 3-18 ప.వ.10-47ల 12-17కు	**27** సప్తమి ఉ. 7-13 అష్టమి తె. 5-15 ఉత్తరాభాద్ర రా. 2-5 ప.వ.12-25ల 1-56కు	**28** నవమి రా. 3-33 రేవతి రా. 1-7 ప.వ. 1-36ల 3-8కు

సూచిక -- సూచిక
1 -- 5-30 -- 6-31
8 -- 5-30 -- 6-33
16 -- 5-31 -- 6-36
24 -- 5-53 -- 6-38

పండుగలు

1 మత్రత్రయ ఏకాదశి
1406ఫసలీ ప్రారంభం
3 మాసశివరాత్రి
4 వాజస అమావాస్య
5 వట సావిత్రీ వ్రతం
6 చంద్రదర్శనం
7 రంభా వ్రతం, సఫర్‌నెల ప్రారంభం
11 వింధ్యవాసినీ దేవీ పూజా
15 మిధున సంక్రమణ పుణ్య కాలం
16 పార్థ - నిర్జల ఏకాదశి
21 దక్షిణాయన పుణ్యకాల వృషభ పూజాఫల ప్రవాహం
30 మత్రత్రయ ఏకాదశి కార్తులు
7 మృగశిర కార్తి రా.గం॥ 3-4
21 ఆర్ద్ర కార్తి రా.గం॥ 2-5

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ ఈశ్వరనామ సంవత్సర జ్యేష్ఠ బహుళ చవితి లగాయితు ఆషాఢ బహుళ చవితి వరకు వ్యష్ట నైవేద్యాలను మహాపాత్రలు పర్వములు వలె విడువలయును.

1997
JULY జులై

దుర్ముఖ సౌమ్య ప్రమాణములు
— 27 తాకు 49ని. 10తాకు — 26ని.,

ఇయ్యది బ్రహ్మశ్రీ పెడపల్లి చినకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులచే గుణించబడియె.

SUN ఆది	సూ॥ఉ -- సూ॥అ 1 -- 5-34 -- 6-38 8 -- 5-37 -- 6-39 16 -- 5-39 -- 6-38 24 -- 5-42 -- 6-37	6	13	○ 20	27
దుర్ము. సా. 4-55ల రాహు కాలం : సా. 4-30ల 6-00కు		విదియ రా. 2-31 పుష్యమి 24-00 ప.వ.12-25ల 2-9కు	అష్టమి సా.4-6 చిత్త రా. 10-48 శేష వ. 7-0కు తె.వ. 4-47ల తిథి అష్టమి	పూర్ణిమ ప. 8-50, బ॥సా తె. 5-39, ఉత్తరాషాడ సా. 7-11 శేష వ. 6-9కు రా.వ. 10-47ల12-13కు	అష్టమి ప.11-16 అశ్విని ఉ 5-51 భరణి తె 5-27 ప.వ. 3-17ల 4-51కు
MON సోమ	పండుగలు 1 కూర్మజయంతి 2 మాసశివరాత్రి 6 జగన్నాధస్వామి రథోత్సవం -చంద్రదర్శనం	7	14	21	28
దు. ప. 12-34ల పు. దు. 3-11ల రా.కా.ఉ.7-30ల 9-00కు		తదియ తె. 4-26 పుష్యమి ఉ. 5-50 రా.వ. 8-1ల 9-47కు	నవమి సా.5-19 స్వాతి రా. 12-28 శేష వ. 6-30కు	విదియ రా. 2-22 శ్రవణం సా. 4-45 రా.వ.8-20ల 9-46కు	నవమి ప. 10-13 కృత్తిక తె. 5-31 సా.వ.5-29ల 7-05కు
TUE మంగళ	1	8	15	22	29
దు. ప. 8-11ల దు. రా.11-00ల రా.కా.ప.3-00ల 4-30కు	ద్వాదశి రా. 12-13 కృత్తిక రా. 11-59 ప.వ. 12-1ల 1 37కు	చవితి 24-0 ఆశ్రేష ప. 8-25 రా.వ.9-53ల 11-41కు	దశమి సా. 5-45 విశాఖ రా. 1-20 ఉ.వ.6-16ల 7-56కు తె.వ. 5-21ల	తదియ రా. 11-6 ధనిష్ఠ ప. 2-17 రా.వ. 8-47ల 10-14కు	దశమి ప. 9-39 రోహిణి 24-0 రా.వ.9-52ల 11-30కు
WED బుధ	2	9	16	23	30
దు.ప. 11-41ల రాహు కాలం : ప. 12-00ల 1-30కు	త్రయోదశి రా.11-46 రోహిణి రా. 12-16 సా.వ. 4-11ల 5-48కు	చవితి ఉ .6-45 మఘ ప. 11-21 రా.వ. 8-24ల 10-12కు	ఏకాదశి సా. 5-21 అనూరాధ రా. 1-24 శేష వ. 6-57కు	చవితి రా. 8-1 శతభిషం ప. 11-56 సా.వ. 5-46ల 7-14కు	ఏకాదశి ప. 9-34 రోహిణి ఉ. 6-4 ప.వ. 11-54ల, 1-34కు ద్వీర్ఘవ పాత ప. 12-11ల
THU గురు	3	10	17	24	31
దు.ప.9-56ల పు.దు. 2-48ల రా.కా.ప. 1-30ల 3-00కు	చతుర్దశి రా.11-44 మృగశిర రా. 12-57 ఉ.వ. 6-1ల 7-40కు	పంచమి ప. 9-18 పూర్వ ఫల్గుణి ప. 2-29 రా.వ. 10-3ల 12-25కు	ద్వాదశి సా. 4-9 జ్యేష్ఠ రా. 12-42 ఉ.వ. 6-51ల 8-24కు తిథి ద్వాదశి	పంచమి సా. 5-13 పూర్వాభాద్ర ప.9-50 సా.వ.6-44ల 8-13కు	ద్వాదశి ప. 9-57 మృగశిర ఉ. 7-4 ప.వ. 3-58ల 5-40కు ద్వీర్ఘవ పాత పూర్తి
FRI శుక్ర	• 4	11	18	25	7 రబ్బీలవ్వల్ నెల ప్రారంభం 16 సర్వ తొలి ఏకాదశి కర్కాటక సంక్రమణ పుణ్యకాలం 20 వ్యాస (గురు) పూజ 30 సర్వ ఏకాదశి కార్తులు 5 పునర్వసు కార్తి రా.గం॥ 1-53 19 పుష్యకార్తి రా.గం॥ 1-14
దు.ప. 8-13ల పు. దు. 12-34ల రా.కా.ప.10-30ల 12-00కు	అమావాస్య రా.12-10 ఆర్ద్ర రా. 2-6 ప.వ.9-46ల 11-26కు	షష్ఠి ప.11-52 ఉత్తరఫల్గుణి సా. 5-36 రా.వ.3-0ల4-47కు తిథి సప్తమి.	త్రయోదశి ప. 2-15, మూల రా. 11-19, వ.వ. 8-14ల 9-44కు, రా.వ. 9-49ల 11-19కు, తిథిద్వయం	షష్ఠి వ. 2-48 ఉత్తరాభాద్ర ప. 8-5 సా.వ. 7-24ల 8-54కు తిథి ద్వయం	
SAT శని	5	12	19	26	
దు.ఉ. 7-20కు రాహ కాలం ప.9-00ల 10-30కు	ఆషాఢపా రా.1-5 పునర్వసు రా. 3-43 ప.వ. 2-54ల 4-36కు	సప్తమి ప. 2-13 హస్త రా. 8-27 తె.వ. 4-14 ల శూన్య తిథి	చతుర్దశి ప. 11-45 పూర్వాషాడ రా 9-26 ప.వ. 8-10ల9-38కు తె.వ. 4-41ల, తిథి పూర్తిమ	సప్తమి ప.12-48 రేవతి ఉ. 6-44 రా.వ. 1-59ల 3-31కు తిథి అష్టమి	

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ శుక్లనామ సంవత్సర ఆషాఢ బహుళ త్రయోదశి లగాయతు శ్రావణ బహుళ చతుర్థీ నరక నృప నైవేద్యము మహాపాతు వర్షము వరకు విధునకిము.

1997
AUGUST ఆగష్టు

దుర్ముహూర్త సమయములు
17తారీకు 51ని., 18తారీకు 50ని.

ఇయ్యలి బ్రహ్మశ్రీ పెదవల్లి చినకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులచే గుణించబడియె.

SUN ఆది దుర్ము. సా. 4-51ల రాహు కాలం : సా. 4-30ల 6-00కు	**31** చతుర్దశి రా. 2-51 ఆశ్లేష రా. 9-27 ప.న. 8-57ల 10-44కు	**3** అమావాస్య ప. 1-44 పుష్యమి ప. 12-39 రా.వ.2-51ల4-37కు శూన్య తిథి	**10** నవమి తె. 5-40 చిత్త ఉ. 6-19 ప.వ. 12-25ల 2-9కు	**17** చతుర్దశి రా. 8-0 శ్రవణం రా. 3-6 ప.న. 9-15ల 10-41కు	**24** నవమి రా. 8-23 భరణి ప. 11-37 రా.వ. 11-27ల 1-2కు
MON సోమ దు. ప. 12-35ల పు. దు. 3-08ల రా.కా.ఉ.7-30ల 9-00కు	మూఢ -- మూఢ 1 -- 5-44 -- 6-34 8 -- 5-46 -- 6-31 16 -- 5-48 -- 6-26 24 -- 5-49 -- 6-21	**4** శ్రావణబహుళపాడ్యమి ప. 3-48, ఆశ్లేష ప. 3-18 తె.వ. 4-46ల తిథి పాడ్యమి	**11** అష్టమి 24-0 స్వాతి ప. 8-28 ప.వ. 2-24ల 4-6కు	**18** పూర్ణిమ సా. 4-26 ధనిష్ఠ రా.12-17 ఉ.వ. 6-38ల 8-3కు తిథి ద్వయం	**25** అష్టమి సా. 7-35 కృత్తిక ప. 11-18 రా.వ. 3-31ల 5-8కు
TUE మంగళ దు. ప. 8-18ల దు. రా.11-01ల రా.కా.ప.3-00ల 4-30కు	**పండుగలు** 1 మాస శివరాత్రి 3 వాజస అమావాస్య 5 మంగళగౌరీ వ్రతారంభం - చంద్రదర్శనం 6 రబ్బీసానీ నెల ప్రారంభం 7 నాగులచవితి చూర్ణ గణపతి వ్రతం 15 వరలక్ష్మీ వ్రతం, భారత స్వాతంత్ర్య దినం 16 సింహ సంక్రాంతి పుణ్యకాలం, శని త్రయోదశి, ప్రదోషం 18 శ్రీ వైఖానస జయంతి 24 స్మార్త, భాగవత శ్రీకృష్ణ జన్మాష్టమి 28 మత్స్యత్రయ ఏకాదశి 31 మాస శివరాత్రి 2 ఆశ్లేషకార్తి రా. గం॥ 12-8 16 మఘకార్తి రా. గం॥ 9-46 30 పూర్వకార్తి సా.గం॥5-43	**5** విదియ సా. 6-11 మఘ సా. 6-15 శేష వ. 6-34కు రా.వ. 3-17ల 5-5కు	**12** అష్టమి ఉ. 6-34 విశాఖ ప. 9-55 ప.వ.2-2ల 3-41కు వైధృ ఉ. 6-31ల సా.4-9కు	**19** బహుళపాడ్యమి ప.12-45, శతభిషం రా. 9-26, ఉ.వ. 6-38ల 8-3కు, రా.వ. 3-6ల4-31కు తిథి విదియ	**26** నవమి సా. 7-26 రోహిణి ప. 11-38 సా.వ. 5-27ల 7-7కు
WED బుధ దు.ప. 11-44ల రాహు కాలం : ప. 12-00ల 1-30కు		**6** తదియ రా. 8-46 పూర్వ ఫల్గుణి రా. 9-23 తె.వ. 5-32ల	**13** నవమి ఉ. 6-40 అనూరాధ ప.10-35 సా.వ.4-9ల 5-45కు	**20** విదియ ప. 9-6 తదియ తె. 5-40 పూర్వ భాద్ర సా.6-4 రా.వ. 3-17ల 4-43కు	**27** దశమి సా. 7-56 మృగశిర ప. 12-36 రా.వ. 9-33ల 1-15కు
THU గురు దు.ప.10-01ల పు.దు. 3-07ల రా.కా.ప. 1-30ల 3-00కు		**7** చవితి రా. 11-24 ఉత్తర ఫల్గుణి రా. 12-34 శేష వ. 7-21కు	**14** దశమి ఉ. 5-55 ఏకాదశి తె. 4-23 జ్యేష్ఠ ప. 10-26 సా.వ. 6-7ల 7-39కు	**21** చవితి రా. 2-34 ఉత్తరాభాద్ర సా. 4-12 రా.వ. 3-10ల 4-38కు	**28** ఏకాదశి రా. 9-0 ఆర్ద్ర ప. 2-9 రా.వ. 3-10ల 4-54కు
FRI శుక్ర దు.న. 8-18ల పు. దు. 12-34ల రా.కా.ప.10-30ల 12-00కు	**1** త్రయోదశి ప. 10-46 ఆర్ద్ర ప. 8-30 రా.వ. 9-26ల 11-10కు ద్విగ్ధపాత రా. 11-36కు	**8** పంచమి రా. 1-54 హస్త రా. 3-37 ప.వ. 10-2ల 11-50కు	**15** ద్వాదశి రా. 2-8 మూల ప. 9-29 ఉ.వ. 7-57ల 9-29కు సా.వ.6-26ల 7 56కు	**22** పంచమి రా. 11-55 రేవతి ప. 2-8 వర్జ్యము లేదు	**29** ద్వాదశి రా. 10-34 పునర్వసు సా. 4-12 రా.వ. 1-1ల 2-47కు
SAT శని దు.ఉ. 7-26కు రాహు కాలం ప.9-00ల 10-30కు	**2** చతుర్దశి ప. 12-3 పునర్వసు ప. 10-23 సా.వ.7-8ల 8-53కు తిథి అమావాస్య	**9** షష్ఠి తె. 4-3 చిత్త 24-0 ప.వ. 12-31ల 2-18కు	**16** త్రయోదశి రా. 11-17 పూర్వాషాడ ఉ. 7-52 ఉత్తరాషాడ తె. 5-41 ప.వ. 3-8ల 4-35కు	**23** షష్ఠి రా. 9-50, అశ్విని ప. 12-34, ప.వ 8-49ల10-19కు రా.వ. 9-47ల11-19కు వ్యతీ. సా. 4-25ల రా.11-9కు	**30** త్రయోదశి రా. 12-33 పుష్యమి సా. 6-40 వర్జ్యము లేదు

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ ఈశ్వరనామ సంవత్సర శ్రావణ బహుళ అమావాస్య లగాయతు భాద్రపద బహుళ చతుర్దశి వరకు వ్యక్తైవ్రతము మహాపాతలు వర్ణము వలె విడువవలయును.

1997 SEPTEMBER సెప్టెంబరు

దుర్ముహూర్త ప్రమాణములు
3తాము 50ని., 4తాము — 20తాము 49ని., 21తాలగా — 48ని.

ఇయ్యలి బ్రహ్మశ్రీ పెదపల్లి చినకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులచే గుణించబడియె.

SUN ఆది	సూ॥ఉ --సూ॥అ	7	14	21	28
దుర్ము. సా. 4-32ల రాహు కాలం : సా. 4-30ల 6-00కు	1 --5-51 --6-15 8 --5-51 --6-09 16 --5-52 --6-03 24 --5-53 --5-56	పంచమి సా. 5-9 స్వాతి ప. 3-4 రా.వ. 9-6ల 10-50కు తిథి పంచమి	ద్వాదశి ప. 11-5 శ్రవణం ప. 1-52 సా.వ. 5-26ల 6-52కు	పంచమి ప. 9-1 కృత్తిక సా. 6-48 ఉ.వ. 7-19ల 8-51కు	ద్వాదశి ప. 2-29 మఘ 24-0 సా.వ. 4-58ల 6-46కు శూన్యతిథి
MON సోమ	1	8	15	22	29
దు. ప. 12-28ల పు. దు. 2-57ల రా.కా.ఉ.7-30ల 9-00కు	అమావాస్య తె. 5-22 మఘ రా. 12-28 ప.వ. 10-58ల 12-46కు	షష్ఠి సా. 6-24 విశాఖ సా. 4-58 రా.వ. 9-11ల 10-52కు	త్రయోదశి ఉ. 7-45 చతుర్దశి తె. 4-7 ధనిష్ఠ ప. 11-16 సా.వ.5-36ల 7-0కు	షష్ఠి ఉ. 7-39 రోహిణి సా. 6-29 ప.వ.10-35ల 12-10కు రా.వ.12-12ల 1-50కు	త్రయోదశి సా. 5-7 మఘ ఉ. 6-31 ప.వ. 3-34ల 5-23కు తిథి త్రయోదశి
TUE మంగళ	2	9	16	23	30
దు. ప. 8-20ల దు. రా.10-53ల రా.కా.ప.3-00ల 4-30కు	భా.శు.పా 24-0 పూర్వ ఫల్గుణి రా. 3-37 ప.వ.9-31ల11-20కు	సప్తమి సా. 7-0 అనూరాధ సా. 6-14 రా.వ. 11-58ల 1-36కు	పూర్ణిమ రా. 12-21 శతభిషం ప. 8-24 పూర్వాభాద్ర తె. 5-26 ప.వ.2-1ల 3-25కు	సప్తమి ఉ. 7-4 మృగశిర సా. 6-58 రా.వ. 3-48ల 5-29కు	చతుర్దశి సా. 7-48 పూర్వఫల్గుణ ప. 9-41 సా.వ.5-49ల7-37కు వైవ ప.12-46ల సా. 6-57కు
WED బుధ	3	10	17	24	పండుగలు
దు.ప. 11-38ల రాహు కాలం : ప. 12-00ల 1-30కు	పాడ్యమి ఉ. 7-59 ఉత్తరఫల్గుణ 24-0 ప.వ. 11-46ల 1-35కు	అష్టమి సా. 6-51 జ్యేష్ఠ సా. 6-46 రా.వ.2-42ల 4-17కు	బహుళపాడ్యమి రా. 8-36 ఉత్తరాభాద్ర రా.2-31 ప.వ.1-52ల3-16కు వ్యైవ రా. 9-58ల రా. 3-0కు	అష్టమి ఉ. 7-18 ఆర్ద్ర రా. 8-12 వర్జ్యము లేదు	1 పోలావ్రతం 3 చంద్రదర్శనం 4 జమాదిలవ్వల్ నెల ప్రారంభం 5 పరమోరు కుడుముల తద్ది, ఉపాధ్యాయుల దినోత్సవం 6 సిద్ధి వినాయక చవితి 7 ఋషి పంచమి 8 బౌద్ధ జయంతి 13 మత్తత్రయ ఏకాదశి పరివర్తన ఏకాదశి 14 వామన జయంతి 16 కన్యా సంక్రమణం – ప్రచ్ఛన్నసంద్రగ్రహణం 17 మహాలయ పక్ష ప్రారంభం 18 ఉండ్రాళ్ల తద్ది 27 మత్తత్రయ ఏకాదశి 29 మాసశివరాత్రి
THU గురు	4	11	18	25	
దు.ప.9-58ల పు.దు. 2-55ల రా.కా.ప. 1-30ల 3-00కు	విదియ ప. 10-37 ఉత్తర ఫల్గుణ ఉ. 6-47 సా.వ. 4-15ల 6-3కు	నవమి సా. 5-57 మూల సా. 6-34 సా.వ.4-59ల 6-34కు రా.వ.3-48ల 5-20కు	విదియ సా. 5-2 రేవతి రా. 11-51 ప.వ. 1-11ల 2-36కు	నవమి ప. 8-16 పునర్వసు 10-6 ప.వ. 9-10ల 10-54కు	
FRI శుక్ర	5	12	19	26	
దు.ప. 8-19ల పు. దు. 12-26ల రా.కా.ప.10-30ల 12-00కు	తదియ ప. 1-7, హస్త ప. 9-50, సా.వ. 6-46ల 8-33కు, వైవ రా.8-48ల రా.3-24కు, తిథి చవితి	దశమి సా. 4-18 పూర్వాషాడ సా. 5-38 రా.వ. 1-6ల 2-36కు	తదియ ప. 1-49 అశ్విని రా. 9-35 సా.వ.5-58ల 7-25కు తిథి ద్వయం	దశమి ప. 9-53 పుష్యమి రా. 12-34 ఉ.వ. 6-55ల 8-41కు	
SAT శని	6	13	20	27	కార్యులు
దు.ఉ. 7-30కు రాహ కాలం ప.9-00ల 10-30కు	చవితి ప. 3-20 చిత్త ప. 12-38 సా.వ. 6-48ల 8-34కు శూన్య తిథి	ఏకాదశి ప. 1-59 ఉత్తరాషాడ సా. 4-2 సా.వ. 7-40ల 9-7కు తిథి ద్వయం	చవితి ప. 11-6 భరణి సా. 7-51 ఉ.వ. 6-29ల 7-58కు	ఏకాదశి ప. 12-0 ఆశ్లేష రా. 3-26 ప.వ. 2-54ల 4-42కు తిథి ద్వాదశి	13 ఉత్తరకార్తి ఉ.గం. 11-33 26 హస్త కార్తి రా.గం. 3-07

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధనీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ ఈశ్వరనామ సంవత్సర భాద్రపదబహుళ అమావాస్యలగాయణ అశ్వయుజ బహుళ అమావాస్య వరకు వ్యవహారములు మహాపాతలు వర్జ్యము నిలి విడువలెను

1997 OCTOBER అక్టోబరు

దుర్ముహూర్త ప్రమాణములు
— 4తాలు 48ని., 5తాలు— 21 లా 47ని.,
22తాలుగా—46ని.

ఇయ్యవి ప్రహ్మశ్రీ పెదవర్తి చిలకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులచే గుణించబడియె.

SUN ఆది
దుర్ము. సా. 4-12ల
రాహు కాలం :
సా. 4-30ల 6-00కు

MON సోమ
దు. వ. 12-15ల
వ్య. దు. 2-37ల
రా.కా.ఉ.7-30ల 9-00కు

TUE మంగళ
దు. ప. 8-17ల
దు. రా.10-38ల
రా.కా.మ.3-00ల 4-30కు

WED బుధ
దు.ప. 11-28ల
రాహు కాలం :
ప. 12-00ల 1-30కు

THU గురు
దు.ప. 9-53ల
వ్య.దు. 2-39ల
రా.కా.ప. 1-30ల 3-00కు

FRI శుక్ర
దు.ప. 8-18ల
వ్య. దు. 12-16ల
రా.కా.ప.10-30ల 12-00కు

SAT శని
దు.ఉ. 7-30కు
రాహు కాలం
ప.9-00ల 10-30కు

పండుగలు

1 మహాలయ అమావాస్య
2 శారదనవరాత్రిప్రారంభం
4 బహుపినవిలప్రారంభం
8 సరస్వతీ పూజా దేవీ
10 దుర్గాఅష్టమి,
10 మహా నవమి
11 విజయ దశమి
12 మత్తత్రయదశమి
15 అక్షర్ధ-కౌముదీపూర్ణిమ
17 తులాసంక్రమణపుణ్యకాలం
18 అల్ల తల్లి
27 స్మార్త శ్రీమన్మ దశమి
29 మాసశివరాత్రి,
నరక చతుర్దశి
31 దీపావళి అమావాస్య
కేదార వ్రతం
10 చిత్రకార్తి సా.గం. 4-1
23 స్వాతి కార్తి ర.గం.2-36

5 చవితి తె. 5-43
విశాఖ రా. 10-44
రా.వ. 2-59ల 4-41కు

6 పంచమి 24-0
అనూరాధ రా. 12-14
వర్జ్యము లేదు

7 పంచమి ఉ. 6-29
జ్యేష్ఠ రా. 1-11
ఉ.వ. 6-4 ల 7-44కు

8 షష్ఠి ఉ. 6-41
మూల రా. 1-35కు
ప.వ. 9-19ల 10-57కు
రా.వ. 11-57ల 1-35కు

9 సప్తమి ఉ. 6-18 అష్టమి తె. 5-17 పూర్వాషాఢ రా. 1-23 వ.వ.11-7ల 12-42కు

10 నవమి రా. 3-41
ఉత్తరాషాడ రా. 12-34
వ.వ. 9-7ల 10-40కు
తె.వ. 4-20ల 5-50కు

11 దశమి రా. 1-30
శ్రవణం రా. 11-11
రా.వ. 2-52ల 4-20కు

12 ఏకాదశి రా. 10-49
ధనిష్ఠ రా. 9-18
రా.వ. 3-48ల 5-15కు
వ్యతితె. 5—55ల

13 ద్వాదశి సా. 7-43
శతభిషం సా. 6-59
రా.వ. 12-41ల 2-7కు
వ్యసా వ. 11-28కు

14 త్రయోదశి సా. 4-20
పూర్వాభాద్ర సా. 4-23
రా.వ. 12-53ల 2-18కు
తిథి త్రయోదశి

15 చతుర్దశి వ. 12-48
ఉత్తరభాద్ర వ. 1-37
రా.వ. 12-15ల 1-40కు
తిథి ద్వయం

16 పూర్ణిమ వ. 9-16
బ.సా.తె. 5-54
రేవతి ప. 10-52
తె.వ.4-43ల

17 విదియ రా. 2-52
అశ్విని వ. 8-18
శేష వ. 6-10కు
సా.వ. 5-1ల 6-28 కు

18 తదియ రా. 12-21
భరణి ఉ. 6-5
కృత్తిక తె. 4-24
సా.వ. 5-15ల 6-44కు

19 చవితి రా. 10-28
రోహిణి రా. 3-23
సా.వ. 7-43ల9-15 కు

20 పంచమి రా. 9-22
మృగశిర రా. 3-9
వ.వ.8-57ల 10-32కు

21 షష్ఠి రా. 9-6
ఆర్ద్ర రా. 3-44
ప.వ. 11-45ల 1-23కు

22 సప్తమి రా. 9-42
పునర్వసు తె. 5-9
సా.వ. 4-26ల 6-8కు

23 అష్టమి రా. 11-6
పుష్యమి 24-0
ప.వ. 1-51ల 3-35కు

24 నవమి రా. 1-8
పుష్యమి ఉ. 7-17
రా.వ. 9-31ల 11-18కు
నైవ. రా. 1-32ల

25 దశమి రా. 3-37
ఆశ్లేష వ. 9-59
రా.వ. 11-31ల 1-19కు
నైపా.స. 9-28కు

26 ఏకాదశి 24-0
మఘ వ. 1-3
రా.వ. 10-6ల 11-55కు

27 ఏకాదశి ఉ. 6-20
పూర్వ ఫల్గుణి
సా. 4-14
రా.వ. 12-22ల 2-10కు

28 ద్వాదశి వ. 9-2
ఉత్తర ఫల్గుణ
సా. 7-20
తె.వ. 4-45ల

29 త్రయోదశి వ. 11-33
హస్త రా. 10-13
కేవ. 6-32కు
తిథి చతుర్దశి

30 చతుర్దశి వ. 1-44
చిత్త రా. 12-44
ఉ.వ. 7-4ల 8-50కు
శూన్య తిథి

31 అమావాస్య వ. 3-31
స్వాతి రా. 2-50
ఉ.వ. 6-50ల 8-34కు
తిథి అమావాస్య

మూ॥ఉ--మూ॥ఆ
1 -- 5-54 --5-50
8 -- 5-55 --5-45
16 -- 5-57 --5-39
24 -- 6-00 --5-35

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ ఈశ్వరనామ సంవత్సర కార్తిక శుద్ధపాడ్యమి లగాయితు ఈబహుళ అమావాస్య వరకు నృసింహప్రభలను మహోత్సవాలు నక్షత్రము వలె వివరణలను

1997 NOVEMBER నవంబరు

దుర్ముహూర్త ప్రమాణములు
— 8 తాళు 46 ని, 9 తాలగా— 45ని,

ఇయ్యది బ్రహ్మశ్రీ పెదపల్లి చినకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులచే గుణించబడియె.

SUN **ఆది** దుర్ము. సా. 3-59ల రాహు కాలం : సా. 4-30ల 6-00కు	**30** అమావాస్య ఉ. 7-44 అనూరాధ ప. 12-32 సా.వ. 6-14ల 7-52కు	**2** విదియసా. 5-45 అనూరాధ తె. 5-47 ప.వ. 8-45ల 10-26కు	**9** నవమి ప. 12-24 శతభిషం రా. 3-24 ప.వ. 11-40ల 1-10కు తిథి దశమి	**16** విదియ ప. 3-12 రోహిణి ప. 1-38 శేవ 7-36కు సా.వ. 7-4ల 8-37కు తిథి విదియ	**23** నవమి రా. 9-23 పూర్వఫల్గుణి రా. 11-38 శేవ 7-22కు
MON **సోమ** దు. ప. 12-09ల పు. దు. 2-26ల రా.కా.ఉ.7-30ల 9-00కు	సూ॥ఉ -- సూ॥అ 1 --6-02 -- 5-30 8 --6-05 -- 5-27 16 --6-10 -- 5-26 24 --6-13 -- 5-25	**3** తదియ సా. 6-13 జ్యేష్ఠ 24-0 ప.వ. 11-35ల 1-15కు	**10** దశమి ప. 10-3 పూర్వాభాద్ర రా. 1-33 ప.వ 9-19ల 10-47కు	**17** తదియ ప. 1-51 మృగశిర ప. 12-55 రా.వ. 9-18ల 10- 54కు తిథి ధ్వయం	**24** దశమి రా. 12-7 ఉత్తరఫల్గుణ రా. 2-46 ఉ.వ. 7-46ల 9-34కు
TUE **మంగళ** దు. ప. 8-20ల దు. రా.10-31ల రా.కా.ప.3-00ల 4-30కు	**పండుగలు** 1 ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం ఆకాశదీప ప్రారంభం 2 తోబుట్టువు చేతి భోజనం 4 నాగుల చవితి 10 యాజ్ఞవల్క్యజయంతి -స్మార్త - బోధన ఏకాదశి 11 శ్రీవైష్ణవమాధ్వ ఏకాదశి-క్షీరాబ్ధి ద్వాదశి 14 బాలల దినోత్సవం-హజరత్ ఆలీ మహ్మమద్‌జన్మదినం 16 వృశ్చిక సంక్రమణ పుణ్యకాలం 25 మత్స్యత్రయ ఏకాదశి 28 మాస శివరాత్రి. మజ్ - ద - మీరజ్ 30 ఎద్వన్ను పస్టు సండే కార్తులు 6 విశాఖ కార్తి ఉ.గం.10-40 19 అనూరాధ కార్తి సా. గం. 4-47	**4** చవితి సా. 6-16 జ్యేష్ఠ ఉ. 6-38 ప.వ. 2-47ల 4-25కు తె.వ. 5-27ల	**11** ఏకాదశి ఉ. 7-24 ద్వాదశి తె. 4-31 ఉత్తరాభాద్ర రా. 11-26 ప.వ. 10-19ల11-47కు	**18** చవితి ప. 1-15 ఆర్ద్ర ప. 12-55 రా.వ. 1- 19ల 2-58కు తిథి పంచమి	**25** ఏకాదశి రా. 2-38 హస్త తె. 5-41 ప.వ. 12-12ల 2-0కు
WED **బుధ** దు.వ. 11-24ల రాహు కాలం : ప. 12-00ల 1-30కు	**5** పంచమి సా. 5-54 మూల ఉ. 7-5 శేవ ప. 7-5కు సా.వ. 4-42ల 6-18కు	**12** త్రయోదశి రా.1-30 రేవతి రా. 9-11 ప.వ.10-19ల 11-46కు	**19** పంచమి ప. 1-29 పునర్వసు ప. 1-44 రా.వ.10-16ల 11-58కు తిథి షష్ఠి	**26** ద్వాదశి తె. 4-44 చిత్త 24-0 ప.వ. 2-32ల 4-18కు
THU **గురు** దు.వ. 9-52ల పు.దు. 3-00ల రా.కా.ప. 1-30ల 3-00కు	**6** షష్ఠి సా. 5-8 పూర్వాషాఢ ఉ. 7-9 ప.వ. 3-2ల 4-36కు వ్యన్న రా. 9-23ల	**13** చతుర్దశి రా. 10-31 అశ్విని సా. 6-56 ప.వ. 3-19ల 4-46కు రా.వ. 3-41ల 5-9 కు	**20** షష్ఠి ప. 2-32 పుష్యమి ప. 3-21 తె.వ. 5-22ల శూన్య తిథి	**27** త్రయోదశి 24-0 చిత్త ప. 8-11 ప.వ. 2-15ల 3-59కు
FRI **శుక్ర** దు.వ. 8-22ల పు. దు. 12-09ల రా.కా.ప.10-30ల 12-00కు	**7** సప్తమి ప. 3-58, ఉత్తరాషాఢ ఉ. 6-48, శ్రవణి. తె. 6-3 ప.వ. 10-41ల 12-14కు, వృశ్చి ఉ. 7-58కు, తిథి సప్తమి	○**14** పూర్ణిమ సా. 7-42 భరణి సా. 4-48 రా.వ. 3-53ల 5-22కు	**21** సప్తమి ప. 4-21 ఆశ్లేష సా. 5-40 శేవ 7-8కు తిథి సప్తమి	**28** త్రయోదశి ఉ. 6-18 స్వాతి ప. 10-11 సా.వ. 4-7ల 5-49కు
SAT **శని** దు.ఉ. 7-34కు రాహు కాలం ప.9-00ల 10-30కు	**1** కా.శు.సా. సా. 4-51 విశాఖ తె. 4-32 ప.వ. 8-50ల 10-33కు	**8** అష్టమి ప. 2-23 ధనిష్ఠ తె. 4-55 ప.వ. 9-52ల 11-24కు తిథి ధ్వయం	**15** బహుళ పాడ్యమి సా. 5-12 కృత్తిక ప. 2-59 తె.వ. 6-4ల	**22** అష్టమి సా. 6-42 మఘ. రా. 8-30 ఉ.వ. 7-5ల 8-52కు తె.వ. 5-32ల	**29** చతుర్దశి ఉ. 7-18 విశాఖ ప. 11-37 ప.వ. 3-46ల 5-26కు

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

శ్రీ ఈశ్వరనామ సంవత్సర మార్గశిర శుద్ధ పాడ్యమి లగాయతు పౌషశుద్ధ విదియ వరకు గ్రహవైశలను మహాపాతలు వర్షము వలె విదువలయును.

1997 DECEMBER డిసెంబరు

దుర్ముహూర్త ప్రమాణములు — 2 గంటలు 45 ని. 3 తొలగా — 44ని.

ఇయ్యలి బ్రహ్మశ్రీ పెదపల్లి చినకృష్ణమూర్తి శాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరులచే గుణించబడియె.

SUN **ఆది** దుర్ము. సా. 3-58ల రాహు కాలం : సా. 4-30ల 6-00కు	సూర్య -- సూర్య 1 -- 6-18 -- 5-26 8 -- 6-22 -- 5-27 16 -- 6-27 -- 5-31 24 -- 6-31 -- 5-34	**7** అష్టమి రా. 10-41 శత. ప. 9-21 న.వ. 3-25ల 4-56కు	**14** పూర్ణిమ ప. 8-7 మృగశిర రా. 10-47 శేష వ. 6-29కు	**21** సప్తమి ప. 1-51 పూర్వ ఫల్గుణి ఉ. 7-45 ప.వ. 3-53ల 5-41కు శూన్యతిథి	**28** చతుర్దశి రా. 11-29 జ్యేష్ఠ రా. 9-18 తె.వ. 5-10ల
MON **సోమ** దు. వ. 12-14ల పు. దు. 2-28ల రా.కా.ఉ.7-30ల 9-00కు	**1** మార్గ. శుద్ధ పాడ్యమి ఉ. 7-40 జ్యేష్ఠ ప. 12-58 రా.వ. 8-59ల 10-35కు	**8** నవమి రా. 8-38 పూర్వాభాద్ర ప. 8-5 సా.వ. 5-6ల6-36కు	**15** బ.పా. ఉ. 6-58 విదియ తె. 6-25 ఆర్ద్ర రా. 10-39 ఉ.వ. 7-8ల 8-44 కు	**22** అష్టమి సా. 4-35 ఉత్తర ఫల్గుణి 10-52 రా.వ. 8-20ల 10-8కు తిథి అష్టమి	**29** అమావాస్య రా. 10-27 మూల రా. 8-56, శేష 6-46కు, సా.వ. 7-22ల 8-56కు, తె.వ. 6-31ల
TUE **మంగళ** దు. వ. 8-32ల దు. రా.10-35ల రా.కా.వ.3-00ల 4-30కు	**2** విదియ ఉ. 7-10 మూల ప. 1-0 ప.వ. 11-24ల 1-0కు రా.వ. 10-29ల12-4కు	**9** దశమి సా. 6-27 ఉత్తరాభాద్ర ఉ. 6-39 రేవతి తె. 5-7 సా.వ.5-53ల 7-23కు	**16** తదియ 24-0 పునర్వసు రా. 11-9 ప.వ.10-54ల 12-32కు	**23** నవమి సా. 7-9 హస్త ప. 1-54 రా.వ. 10-48ల 12-35కు	**30** పౌషు పా రా. 8.58 పూర్వషాడ. రా. 8-8 శేష.వ. 7-46కు రా.వ. 3-45ల 5-17కు
WED **బుధ** దు.వ. 11-30ల రాహు కాలం : ప. 12-00ల 1-30కు	**3** తదియ ఉ. 6-20 చవితి తె. 5-12 పూర్వషాడ ప. 12-43 రా.వ.8-32ల 10-6కు	**10** ఏకాదశి సా. 4-11 అశ్విని రా. 3-32 రా.వ. 11-48ల 1-18కు తిథి ఏకాదశి	**17** తదియ ఉ. 6-34 పుష్యమి రా. 12-22 ఉ.వ. 7-34ల 9-15కు	**24** దశమి రా. 9-19 చిత్త. సా. 4-36 రా.వ. 10-42ల 12-27కు	**31** విదియ సా. 7-10 ఉత్తరషాడ సా. 7-1 రా.వ. 10-48ల 12-19కు
THU **గురు** దు.వ.10-30ల పు.దు. 2-29ల రా.కా.ప. 1-30ల 3-00కు	**4** పంచమి రా. 3-51 ఉత్తరాషాడ ప. 12-10 సా.వ. 4-2ల 5-35కు	**11** ద్వాదశి ప. 1-55 భరణి రా. 1-59 ప.వ.12-31ల 2-1కు తిథి ద్వయం	**18** చవితి ఉ. 7-27 ఆశ్లేష రా. 2-17 ప.వ. 2-11ల 3-55కు	**25** ఏకాదశి రా. 10-53 స్వాతి సా. 6-46 రా.వ. 12-43ల 2-25కు	**పండుగలు** 1 చంద్రదర్శనం 2 షాబాన్ నెల ప్రారంభం 5 సుబ్రహ్మణ్య షష్ఠి 10 సర్వ ఏకాదశి 12 హనుమద్వ్రతము 13 దత్త జయంతి 15 ధనుస్సంక్రమణం పరశురామ జయంతి 16 నెల కట్టుట షబే బరత్ 21 మకరాయణం 22 ఉత్తరాయణ పుణ్యకాలం 24 క్రిస్మస్ ఈవు 25 క్రిస్మస్ సర్వ ఏకాదశి 27 శని త్రయోదశి ప్రదోష - మాస శివరాత్రి 28 వాజప అమావాస్య 30 చంద్ర దర్శనం 31 రంజాన్ నెల ప్రారంభం న్యూఇయర్ నెల
FRI **శుక్ర** దు.వ. 8-34ల పు. దు. 12-16ల రా.కా.ప.10-30ల 12-00కు	**5** షష్ఠి రా. 2-19 శ్రవణం ప. 11-25 ప.వ. 3-15ల 4-47కు	**12** త్రయోదశి ప. 11-44 కృత్తిక రా. 12-36 ప.వ. 1-18ల 2-48కు తిథి చతుర్దశి	**19** పంచమి ప. 9-4 మఘ తె. 4-48 ప.వ. 3-32ల 5-18 కు	**26** ద్వాదశి రా. 10-46 విశాఖ రా. 8-17 రా.వ. 12-25ల 2-4కు	
SAT **శని** దు.ఉ. 7-50కు రాహు కాలం ప.9-00ల 10-30కు	**6** సప్తమి రా. 12-35 ధనిష్ఠ ప. 10-28 సా.వ. 5-20ల 6-52కు	**13** చతుర్దశి ప. 9-45 రోహిణి రా. 11-29 ప.వ. 3-52ల 5-24కు తె.వ. 4-55ల	**20** షష్ఠి ప. 11-16 పూర్వఫల్గుణి 24-0 ప.వ. 1-48ల 3-36కు తిథి సప్తమి	**27** త్రయోదశి రా. 11-57 అనూరాధ రా. 9-7 రా.వ. 2-46ల 4-23కు	

శ్రీ విభునో మునీంద్ర వాణి

ద్వితీయః ఖండః

(గత సంచిక తరువాయి)

ఆశ్రమ ధర్మములలో మొదటిదైన బ్రహ్మచారి ధర్మములు

14. బ్రహ్మచారి ఉపనయనము కాబడినవాడై, మేఖల, యజ్ఞోపవీతము, కృష్ణాజినము, దండము ధరించవలయును. స్నానము, తర్పణము, బ్రహ్మయజ్ఞము, ఉదయము, సాయంత్రము, సంధ్యావందనము, సమిధలతో హోమము చేయవలయును. ప్రతినిత్యము గురువు గారి పాదములకు నమస్కరించి వ్రతముతో వేదాధ్యయనము చేయవలయును.
15. గురువుగారు కూర్చున్న తర్వాత కూర్చొనవలయును.
16. లేచునప్పుడు గురువుగారి కంటె ముందు లేవవలయును. నడచునప్పుడు వెనుకగా అనుసరించి నడవవలెను.
17. గురువు గారి అనుజ్ఞ పొందిన తర్వాత వారి కంటె తక్కువ ఎత్తులో కూర్చొనుట గాని, శయనించుట గాని చేయవలెను.
18. చెప్పనిదే ఏ పనిని చేయరాదు.
19. చెప్పకపోయిననూ వేదము చదువుచు, నిత్య కర్మలు చేయవలెను.
20. విసర్జింప వలసిన పనులేవియనగా - వేడి నీటి స్నానము, అంజనము, సుగంధములు పూసుకొనుట, గంధము పుష్పములు వాడుట, చెప్పులు గొడుగు వాడుట, పగలు నిద్రించుట, రేతము విడచుట, స్త్రీలను చూచుట తాకుట, సంగమించుట, కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములు, హింస చేయుట అనునవి.
21. గురువుగారి సేవ చేయుచూ వారికి ప్రియమైన, హితమైన పనులు చేయవలెను. ద్వేషముండరాదు. అనుకూలమైన చిత్తము, వాక్కు, ప్రియమైన సత్యమైన మాటలు మాట్లాడవలయును.
22. కష్టములో యున్ననూ అసత్యము, అప్రియము, నిందా వాక్యము లాడరాదు.
23. వర్జింప వలసిన వేవనగా - త్రాగుట, మాంసము, చేపలు మొ॥ తినకూడనివి వర్జింవలెను. గురువుగారి అనుజ్ఞతో భిక్షాటన చేసి దానినే తినవలయును.
24. గురువులను, వృద్ధులను, దీక్షితులను పేర్లతో చెప్పరాదు.
25. గురువు లేనప్పుడు వారి కుమారులను గురువుగా భావించి కర్మలు చేయవలయును.

కార్తీక వనసమారాధన

ఆంధ్రప్రదేశ్ శ్రీవైఖానస మహామండలి వారి ఆధ్వర్యంలో శ్రీవైఖానస యూత్ ఫోరం - భాగ్యనగర్ శాఖవారి సౌజన్యంతో, ఉస్మానియా యూనివర్సిటి క్యాంపస్‌లోని "ల్యాండ్ స్కేప్‌గార్డెన్సు" యందు జరిగిన కార్తీక సమారాధన కార్యక్రమమునకు జంటనగరాలలోని వైఖానసులు భారీసంఖ్యలో హాజరై సమారాధనను జయప్రదం చేశారు.సమారాధనలో వివిధ వయస్సుల వారికి ఆటల పోటీలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఆనాడు జరిగిన సమావేశమునకు శ్రీమాన్ శ్రీభాష్యం రాధాకృష్ణమాచార్యులు గారు అధ్యక్షత వహించగా, శ్రీదీవి పార్థసారధి ప్రసాద్, శ్రీదీవి మురళీధర కుమార్, శ్రీ R. శ్రీనివాస్ గార్లు మరియు యూత్ ఫోరం గౌరవాధ్యక్షులు శ్రీ గోవర్ధనం శ్రీనివాసాచార్యులు, శ్రీ P. శేషాచార్యులుగారు, శ్రీ P. రాంబాబుగార్లు, డా॥ రఘుగారు, శ్రీ R.B. శేషసాయిరామాచార్యులుగారు, ఉపన్యశించిరి. శ్రీ ఘంటసాల సత్యసాయి బృందంవారిచే వాద్య కచేరి, సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించబడినవి.

ఈ సందర్భముగా శ్రీ వైఖానస పత్రికకు శ్రీ వైఖానసతాంబూలం రూ॥ 25లు సమర్పించిరి.

BOOK – POST

PRINTED BOOK

TO _____

_____

_____

Edited, Printed & Published by D. Vikhanasacharyulu, Secretary, Sri Viakhanasa Divya Sidhanta Vivardhini Sabha, Tirumala. Printed at Vani Press, Vijayawada - 520 002.

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

'భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్"

వ్యవస్థాపకులు : కీ॥శే॥ "బాలకళానిధి" దీవి శేషాచార్యులు

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధనీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

సంపాదకులు : దీవి విఖనసాచార్యులు

సంపుటి : 1 | జనవరి 1997 | సంచిక - 11

నూతన సంవత్సర

మరియు

సంక్రాంతి

శుభాకాంక్షలు

సంపాదకులు :

దీవి విభీషణాచార్యులు

ఉప సంపాదకులు :

వేదాంతం రామకృష్ణమాచార్యులు

అగ్నిహోత్రం రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :

A. శ్రీనివాసాచార్యులు

దీవి వెంకట్రామాచార్యులు

A.Y. నరసింహాచార్యులు

P. వెంకట రమణాచార్యులు

చందా వివరములు

మహారాజ పోషకులు	రూ.5000/-
రాజపోషకులు	రూ.2500/-
పోషకులు	రూ. 1116/-
జీవిత చందా	రూ. 500/-
సంవత్సర చందా	రూ. 60/-
విడి పత్రిక	రూ. 5/-

ఈ పత్రికలోని రచయితల అభిప్రాయములు వ్యక్తిగతమైనవి సంపాదకులు గాని, సంపాదవర్గము గాని, శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ వారు గాని వాటికి బాధ్యత వహించజాలరు.

విషయసూచిక

	పేజి
1. సంపాదకీయం	1
2. స్వపన స్వరూపం	3
3. అర్చక లక్షణములు - ఆగమ శాస్త్రములు	6
4. దేవాలయ నిధులు - వాటి నిర్వహణ	10
5. అర్చకులు - చట్టాలు, నిబంధనలు	15
6. శబరీ తారావళీ	18
7. అర్చకులు - జీత భత్యాలు	22
8. అర్చకత్వము - సుప్రీంకోర్టు తీర్పు	25
9. తుఫాను బాధితులకు సహాయం	28
10. భాగవత పద్యగాధావళి	29

ఉత్తర, ప్రత్యుత్తరములు, వ్యాసములు, చందాలు, వగైరా పంపవలసిన చిరునామాలు :

శ్రీ వైఖానస పత్రిక

S.V.D.S.V. సభ కార్యాలయం

రింగురోడ్డు - **తిరుమల**

చిత్తూరు జిల్లా - 517 504

శ్రీ వైఖానస పత్రిక

వైద్య సేవాసదన్,

రాజ్ యువరాజ్ ఎదురుగా

గాంధీనగర్, **విజయవాడ** - 520 003



SRI VENKATESWARA SWAMIVARU

శ్రీ వైఖానస పత్రిక

మాసపత్రిక

"భక్త్యా భగవంతం నారాయణమర్చయేత్"

సంపుటి 1 | జనవరి '97 | సంచిక 11

సంపాదకీయం

1997వ నూతన సంవత్సర శుభాకాంక్షలు

వైఖానసులందరికీ ఈ సంవత్సరములో అన్ని సమస్యలు పరిష్కారము కావాలని కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రార్థిస్తున్నాము.

1996వ సం॥రంలో చాల కష్టాలను ఎదుర్కోవలసి వచ్చినది. 19-3-1996న సుప్రీంకోర్టు తీర్పు వచ్చినది. ఆనాటి నుంచి అర్చకుల పరిస్థితి అయోమయమైనది. అన్ని అర్చక సంఘాల వారు కూడ ప్రశంసనీయమైన కృషి చేశారు. అయినా సమస్య పరిష్కారము కాలేదు. అనుకూల వాతావరణం కన్పిస్తున్నది. అంతా సవ్యముగా జరుగుతుంది.

1996 సం॥లో వచ్చిన వరదలకు, తుఫానులకు కడపజిల్లా, ప్రకాశం జిల్లా, ఉభయ గోదావరి జిల్లలలో అపార నష్టం కల్గింది. వైఖానస కుటుంబాలకు కూడ నష్టం సంభవించింది. యిదొక మరపు రాని సంఘటన. వారి వారి బంధు మిత్రుల ఆదరణతో పాటు వైఖానస సంఘాల వారు కూడ విజయవాడ, రాజమండ్రి ప్రాంతాల నుంచి సహాయ కార్యక్రమాలు చేబట్టారు. వారందరికీ ధన్యవాదములు. సహాయ కార్యక్రమాలు కొనసాగించవలసి యున్నది. దాతలు వారి విరాళములను Dr. శ్రీ P. సీతారామ భార్గవ గారు, కోరుకొండకు పంపవలసినదిగా మరొక మారు విజ్ఞప్తి చేయుచున్నాము.

1996 సం॥లో కీ॥శే॥ శ్రీ పార్థసారధి భట్టాచార్యుల వారి శత జయంతి వుత్సవాలను విజయవాడలోను, తిరుపతిలోను శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభవారు ఘనంగా జరిపించినారు. ఎంతో మంది సహకరించినారు. హైద్రాబాదులో కూడ వైఖానస మండలివారు జరిపించినారు. అన్ని చోట్ల పండితులకు, యువకులకు, వివిధ రంగాలలో కృషి చేసిన వారికి సన్మానములు జరుపబడినవి. శ్రీ భట్టాచార్యులు వారు ముద్రించిన ఆగమ శాస్త్ర గ్రంథముల పునర్ముద్రణ కార్యక్రమము T.T.D. వారి ఆర్థిక సహాయముతో ప్రారంభించబడినది.

1996 సం॥లో "శ్రీ వైఖానస పత్రిక" ప్రచురణ కూడా పునరుద్ధరించబడినది. సభవారిచే నడుపబడుచున్న ఈ పత్రిక విజయవాడ నుంచి నడుపబడుతున్నది. అనుభవజ్ఞులైన సంపాదక వర్గము వారు దీనిని నిర్వహించు చున్నారు. చందాదారులు 800 మంది మాత్రమే యున్నారు. చందాదారుల ప్రోత్సాహము, ప్రకటన దారుల ప్రోత్సాహము, రచయితల అండదండలు, పాఠకుల సద్విమర్శలు అవసరము. ప్రస్తుత పరిస్థితి మెరుగు పడనిచో ఎంతో కాలము పత్రికను నడుపలేము. 1997 సం॥లో ఇది అభివృద్ధి చెంది 3000 వరకు చందాదారులను చేర్పించుటకు ప్రతి ఒక్కరూ సహకరించవలసిందిగా ప్రార్థించు చున్నాము. చెట్టు నాటటం కంటె దానిని పోషించి, పెద్ద చేయుటకు అవిరళ కృషి అవసరము. తగినంత ప్రోత్సాహము, సహకారము లేనిచో 1998 సం॥ వచ్చే వరకు పత్రికను నిర్వహించుట కష్టమని సవినయముగా మనవి చేయుచున్నాను.

1996 సం॥లో శ్రీ విఖనస జయంతులు కూడ చాల చోట్ల చక్కని శ్రద్ధా భక్తులతో జరిపినారు. ప్రతిచోట పండిత సన్మానములు చేసినారు. ఈ సంవత్సరములో వచ్చిన ఆహ్వాన పత్రికలు చూస్తూంటే వారి ఉత్సాహమునకు చాల ఆనందము కలిగినది.

ఎక్కువగా యువకులు ముందుండి ఈ జయంతి కార్యక్రమములు జరుపుచున్నారు. యీ మార్పు శుభ సూచకము. రాబోవు సంవత్సరములో ప్రతి యింటా, ప్రతి దేవాలయములోను శ్రీ విఖనస జయంతి జరుప వలయునని ప్రయత్నిద్దాము. ఉద్యోగస్థులు, అర్చకులు, వ్యాపారస్థులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, యితర వృత్తులలో నున్నవారు అందరూ వారి వారి శక్త్యానుసారము శ్రీ విఖనస జయంతిని ఎంతో వేడుకగా జరుపవలసినదిగా ప్రార్థిస్తున్నాము. పిల్లల మనస్సులో ఇది నాటు కొనవలెను.

నూతన సంవత్సరము శుభాకాంక్షలతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు అందరికీ చెప్పుకుంటున్నాము. అందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యములను ప్రసాదించవలసినదిగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రార్థిస్తున్నాము.

"శుభం భూయాత్"

స్నపన స్వరూపం

అర్చామూర్తికి జరుపు ఆలయ నిర్మాణ బింబ ప్రతిష్ఠ అర్చన స్నపన ఉత్సవ ప్రాయశ్చిత్త విశేష పూజాదులలో స్నపనకు ఒక ప్రత్యేకత కలదు. స్నపనను అభిషేకం, తిరుమంజనం అని కూడా అంటారు. ప్రతినిత్యము ఆలయములో గల స్నపన బేరమునకు మాత్రమే ఇది జరుగును. ప్రతిష్ఠాంతమందు ఉత్సవాంత మందు అయనములందు వ్యతీపాతులందు సంక్రమణములందు యుగాంతములందు గ్రహణ సమయమందు గురు శుక్రోదయమందు విష్ణు పంచక దినములందు రాజు, రాష్ట్ర గ్రామ యజమానుల యొక్క జన్మ నక్షత్రము లందు అనావృష్టి సమయమున కామ్యార్థమందు ధ్రువమూర్తికి విభవానుసారము స్నపన జరుగవలయునని స్నపన నిమిత్త విధానం వైఖానస ఆగమమున పేర్కొనబడియున్నది. తిరుమల శ్రీవారి ఆలయమున అభిషేకము అనుపేరుతో సుగంధ సుమనోహర ద్రవ్యములతో మూలమూర్తికి స్నపన ప్రతి శుక్రవారం జరుగుతుంది. దాని ప్రమాణము

కించ లక్ష్మ్యాభిషేకస్తు ।
వాసరే భార్గవే పదే ॥
సాన్ని ధ్యకారీ సతతం ।
సర్వ సంపత్ ప్రదాయకః ॥

ఇంకా తిరుమలలో ప్రతి బుధవారం ఉత్సవ మూర్తులకు సహస్రకలశాభిషేకం జరుగును.

ఆగమోక్త స్నపన : పంచగవ్య ఘృత మధు దధి క్షీర గంధోదక అక్షతోదక ఫలోదక కుశోదక రత్నోదక జప్యోదక సర్వౌషధ్యుదకములని స్నపన ద్రవ్యములు 12గా ఆగమ గ్రంథములందు చెప్పబడినవి. ఇది గాక పంచామృత స్నపన కూడా గ్రంథాంతరముల యందు కలదు.

16 భాగములందలి ఒక భాగం ఆవునేతిని రెండు భాగములు ఆవు పెరుగును, ఆవుపాలు మూడు భాగములు, నాలుగు భాగములు గోమయము, ఆరు భాగములు గో మూత్రము, గ్రహించి నట్లయితే అది పంచగవ్యం అనబడుతుంది. నూతనములైన ఆజ్యమును తేనెను పెరుగును పాలను గ్రహించాలి. పుష్ప చందన గంధ ద్రవ్యయుక్తమైనది గంధోదకం, మాష (మినుములు) సర్షప (ఆవాలు) వ్రీహి (వడ్లు) తండుల (బియ్యం) వీటితో కూడింది అక్షతోదకం, అరటి పనస మొదలగు ఫల ద్రవ్యములతో కూడింది ఫలోదకం, కుశములతో కూడింది కుశోదకం, పంచరత్నములతో గానీ సువర్ణముతో గానీ కూడింది రత్నోదకం, అతోదేవాది షట్ వైష్ణవ మంత్రములతో అభిమంత్రితమైంది జప్యోదకం, ఫలపాకాంతములైన ఓషదులతో కూడింది సర్వౌషధ్యుదకం.

ప్రకృతిలో ఉపయోగార్హములైన ద్రవ్యాలనన్నిటినీ గ్రహించి వాటితో భగవంతుని ఆరాధించుట ఇచ్చట ప్రధానాంశము. ప్రకృతి పురుషుల కలయికయే ఈ సృష్టి. "అద్భ్యః పృథివీ" నీటి నుండి భూమి ఆవిర్భవించిందని ఉపనిషద్వచనము. సృష్టిలో పవిత్రమైంది, ప్రధానమైంది, అద్యమైనది నీరు. అందుకే ప్రకృతిలో జనించిన ద్రవ్యాలను నీటితో కలిపి పరమాత్మునికి స్నపన జరుపుటలో ఒక ప్రత్యేకత పవిత్రత గోచరిస్తుంది. ఈ స్నపన నవ విధాలు.

నవ విధ స్నపన :

ప్రధాన కలశముల సంభరణ	ఉపస్నాన కలశములు	కలశ సంఖ్య	విధానం
12 × 1 = 12	12 × 1 = 12	= 24	అధమాధమం
12 × 1 = 12	12 × 3 = 36	= 48	అధమ మధ్యమం
12 × 2 = 24	12 × 7 = 84	= 108	అధమోత్తమం
12 × 4 = 48	12 × 14 = 168	= 216	మధ్యమాధమం
12 × 6 = 72	12 × 21 = 252	= 324	మధ్యమ మధ్యమం
12 × 8 = 96	12 × 28 = 336	= 432	మధ్యమోత్తమం
12 × 10 = 120	12 × 35 = 420	= 540	ఉత్తమాధమం
12 × 12 = 144	12 × 42 = 504	= 648	ఉత్తమ మధ్యమం
12 × 14 = 168	12 × 49 = 588	= 756	ఉత్తమోత్తమం

అశక్త స్నపన : అశక్తులకు నవ విధ స్నపన ఈ క్రింది విధంగా తెలుపబడింది.

పంచగవ్యం, ఉపస్నానం, గంధోదకం, ఉపస్నానం, హరిద్రాచూర్ణ కలశములు. ఈ పంచకలశస్నపన అధమాధమం, పంచగవ్యం, ఉపస్నానం, గంధోదకం, ఉపస్నానం, కుశోదకం, ఉపస్నానం, హరిద్రా చూర్ణం, ఈ సప్త కలశముల స్నపన అధమ మధ్యమం, పంచగవ్యం, ఉపస్నానం, గంధోదకం, ఉపస్నానం, కుశోదకం, ఉపస్నానం, అక్షతోదకం, ఉపస్నానం, హరిద్రా చూర్ణం ఈ నవకలశ స్నపన అధమోత్తమం, ఈ నవ కలశములతో పాటు జప్యోదకం దశ కలశస్నపన మధ్యమాధమం. ఈ దశ కలశములు మధు, ఉపస్నానం ఈ ద్వాదశ కలశస్నపన మధ్యమ మధ్యమం. పంచగవ్య, ఘృత, మధు, దధి, గంధోదక, అక్షతోదక కుశోదక ఈ సప్త కలశములకు సప్త ఉపస్నాన కలశములు కలిపి మొత్తం చతుర్దశ కలశ స్నపన మధ్య మోత్తమం. ఈ చతుర్దశ క్షీరం, ఉపస్నానం ఈ షోడశ కలశస్నపన ఉత్తమాధమం, ఈ షోడశ దధి, ఉపస్నానం ఈ అష్టాదశ ఉత్తమ మధ్యమం, ఈ అష్టాదశ సర్వౌషధ్యుదక, ఉపస్నాన ఈ వింశతి ఉత్తమోత్తమం అని అశక్తునకు నవ విధ స్నపన చెప్పబడింది.

స్నపన వినియోగం :

ద్రవ్య	దేవత	స్నపన మంత్ర
పంచగవ్య	శర్వ	వసోఃపవిత్రం
ఉపస్నాన	విశ్వేదేవ	వారీశ్చతస్ర
ఘృత	సామవేద	అగ్నఆయాహి
ఉపస్నాన	అప్సరస	వారీశ్చతస్ర
మధు	ఋగ్వేద	అగ్నిమోళీ
ఉపస్నాన	ప్రాణ	వారీశ్చతస్ర
దధి	యజుర్వేద	ఇషేత్వోర్జేత్వా
ఉపస్నాన	రుద్ర	వారీశ్చతస్ర
క్షీర	అధర్వణవేద	శంనోదేవ
ఉపస్నాన	అశ్వినౌ	వారీశ్చతస్ర
గంధోదక	ఋతు	అభిత్వాశూర
ఉపస్నాన	మరుత్	వారీశ్చతస్ర
అక్షతోదక	కశ్యప	ఇమాఓషధయ
ఉపస్నాన	బృహస్పతి	వారీశ్చతస్ర
ఫలోదక	సోమ	జపందత్వా
ఉపస్నాన	నాగరాజ	వారీశ్చతస్ర
కుశోదక	మునీ	చత్వారీవాక్
ఉపస్నాన	తక్షక	వారీశ్చతస్ర
రత్నోదక	విష్ణు	నారాయణాయ
ఉపస్నాన	గంధర్వ	వారీశ్చతస్ర
జప్యోదక	పవిత్ర	పూతస్తస్యేతి
ఉపస్నాన	విద్యాధర	వారీశ్చతస్ర
సర్వౌషధ్యుదక	ఆదిత్య	చత్వారిశృంగా
ఉపస్నాన	అప్సరస	వారీశ్చతస్ర

సంహితాంతరములందలి భేదములను గమనించి ద్రవ్య విన్యాస స్థానమును గుర్తెరిగి పరమ ధర్మమైన ఆయా ఆలయ సాంప్రదాయ పద్ధతులతో అధికార - సంహిత - తంత్ర - కాండలందలి గ్రంథములలో ఏదో ఒకదానిని ప్రధానముగా గ్రహించి దేశకాల ప్రాంత భేద యధాశక్తి ఉపచారములతో స్నపన చేసి ఆగమోక్త అపూర్వ పుణ్య ఫలితాన్ని పొందగలరు.

"స్వస్తి ప్రజాభ్యః"

డాక్టర్ వేదాంతం విష్ణుభట్టాచార్య M.A. Ph.D.
541, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.

అర్చక లక్షణములు - ఆగమ శాస్త్రములు

ఆగమ శాస్త్రములలో ఆచార్య లక్షణములు, అర్చక లక్షణములు సవిరముగా చెప్పబడినవి. వైఖానసాగమములు, పాంచరాత్రాగమములు, శైవాగమములలో ఈ వివరములు వున్నవి. మొదటగా వైఖానసాగమములు చూద్దాము.

ఆచార్య లక్షణములు :

"ఆచార్యం సర్వ కార్యోపదేశకం శ్రీ వైఖానస సూత్రోక్తవిధినా
నిషేకాది సంస్కారై స్సంస్కృతం విప్రం వేదవిదం నిత్య స్వాధ్యాయ యుతం
గృహస్థం పత్న్యపత్య సహితం దయాది గుణైర్యుక్తం శుభ లక్షణ సంయుక్తం
భూ పరీక్షాది సర్వక్రియా విశేషజ్ఞం జ్ఞాన యోగవిదం జితేంద్రియం
నిత్య ధ్యాన పరం నిశ్చలం నిత్యార్చన పరం వైష్ణవం భక్తి మన్తం"

విమానార్చన కల్పే - ద్వితీయః పటలా :

అనువాదము : ఆచార్యుని యొక్క లక్షణములు : అన్ని విధులను గురించి చెప్పగలవాడును, శ్రీ వైఖానస సూత్రములో చెప్పబడినట్లు నిషేకాది అష్టాదశ సంస్కారములు పొందిన వాడును, విప్రుడును, వేదము తెలిసిన వాడును, నిత్యము అధ్యయనము చేయువాడును, గృహస్థుడైన వాడును, భార్యా బిడ్డలు కలవాడును, దయాది గుణములు గల వాడును, శుభ లక్షణములతో కూడిన వాడును, భూ పరీక్ష నుంచి అన్ని క్రియలలో బాగా తెలిసిన వాడును, జ్ఞాన యోగము తెలిసిన వాడును. యింద్రియములను జయించిన వాడును, నిత్యము భగవంతుని ధ్యానము చేయువాడును, నిశ్చలమైన మనస్సు గల వాడును, నిత్యము దేవతార్చన చేయు వాడును, విష్ణు భక్తి కలవాడును అయి వుండవలయును.

వివరణ :

1. సర్వ కార్యోపదేశికం - కర్షణాది ప్రతిష్ఠాంతమున్నూ, ప్రాయశ్చిత్తములు, ఉత్సవాదులు, దేవాలయ నిర్మాణము, విగ్రహ లక్షణములు, నిత్య పూజా విధానము, విశేష పూజా విధానము వగైరా కార్యములు ఆగమ శాస్త్రోక్తముగా తెలిసి యుండవలెను.

2. నిషేకాది సంస్కారములు - యివి పదునెనిమిది. నిషేకము, ఋతు సంగమనము, గర్భాధానము, పుంసవనము, సీమన్తము, విష్ణుబలి, జాతకర్మ, ఉత్థానము, నామకరణము, అన్నప్రాశన, ప్రవాసాగమనము, పిణ్డ వర్ధనము, చౌళము, ఉపనయనము, పారాయణ వ్రత బన్ధ విసర్గము, ఉపాకర్మ, సమావర్తనము, పాణి గ్రహణము అనునవి. వీటిని గురించి విపులముగా శ్రీ వైఖానస కల్ప సూత్రములో చెప్పబడినది.

3. విప్రం - సంస్కార విశేషముల చేత జన్మవలన బ్రాహ్మణులనియు, శ్రోత్రియులనియు, అనూచానులనియు, భ్రూణులనియూ, ఋషి కల్పులనియూ, ఋషులనియూ, మునులనియూ పిలువ బడుదురు. యిదే విషయము అత్రి సంహిత ద్వితీయో ఽధ్యాయములో శ్లో.20 నుంచి 23 వరకు కూడ చెప్పబడినది.

"ఏవ మష్టవిధా విప్రా స్తత్సంస్కార విశేషతః"

కొందరు మొదటి అంశమును తీసివేసి ఋషి తర్వాత "యోగి" అను పేరును సూచించు చున్నారు. కల్ప సూత్రము ప్రథమ ప్రశ్న, ప్రథమ ఖండలో ఆ పేరు చెప్పలేదు.

4. వేద విదం - వేదములతో పాటు వేదాంగములు కూడ తెలియవలెను.

వేదములు : ఋగ్వేదము, యజుర్వేదము (కృష్ణ మరియు శుక్ల), సామవేదము, అధర్వణ వేదములు.

వేదాంగములు : శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము.

ఉపాంగములు : ధర్మ శాస్త్రము, పురాణము, మీమాంస, న్యాయ శాస్త్రం.

5. గృహస్థం - గృహస్థాశ్రమ ధర్మములను శ్రీ వైఖానస కల్ప సూత్రము దశమ ప్రశ్నలో చెప్పబడెను. అందులో కొన్ని చూద్దాము. భార్యతో తప్ప ఇతర స్త్రీలతో పోరాదు, అసత్య వాదిగా యుండరాదు, అన్ని ప్రాణుల హితమును కోరవలెను. జీర్ణించిన లేక మలినముగానున్న వస్త్రములు ధరించరాదు, సదాచారములు కలిగి యుండవలెను వగైరా.

6. దయాది గుణైర్యుక్తం - సంస్కృత పాఠములో "దయాది" అనియూ, తెలుగు పాఠములో "దమాది" అనియూ గలదు.

దమ మనగా - ఇంద్రియ నిగ్రహము. దయ - భూతదయ

7. శుభ లక్షణ సంయుక్తం - శుభ లక్షణములు గలవారు. దోషలక్షణములు గురించి చెప్పబడినది చూడుడు.

"దోషైరేభ్యో వివర్జితమ్" -- యజ్ఞాధికారం, ద్వితీయోధ్యాయః

"హీనాతి రిక్త దీర్ఘాంగః కుబ్జ మంధంచ వామనమ్ ॥6॥
క్షయాపస్మార కుష్ఠైశ్చ పాపరోగైః సమన్వితమ్
క్రూరం మత్సరిణం షణ్ఢం పాషండం బధిరం తథా ॥7॥
ఉన్మాదేన యుతం స్తేనం నాస్తికం శౌచవర్జితమ్
విష్ణుభక్తి విహీనంచ చలచిత్తం చ వర్జయేత్ ॥8॥

- అత్రి సంహిత, ద్వితీయో ఽధ్యాయః

పై వాటితో బాటు ఖిలాధికార - ద్వితీయో ఽధ్యాయములో

గురురాజ ద్విజ ప్రాజ్ఞ దేవ దేవాది నిందకాన్ ॥43॥
అయాజ్య యాజకాంశ్చైవ కులాటాస్త మిదోతాన్
అనగ్నీన్ నిందితానన్యాన్ అతివృద్ధాతి బాలకాన్ ॥44॥

అంగ లోపము గలవారు, అంగములు హెచ్చుగా గలవారు, పొట్టి వారు, కుబ్జులు (మరుగుజ్జువారు), గ్రుడ్డివారు, క్షయ, అపస్మార కుష్ఠ రోగములు గలవారు, పాపరోగములు గలవారు (సుఖ వ్యాధులు), క్రూరులు, మత్సరులు (ఈర్ష్యాపరులు), షండులు (నపుంసకులు), పాషండులు (మత భేదము గల వారు), చెవిటి వారు, పిచ్చివారు, నాస్తికులు, శౌచము (నిర్మలత) లేనివారు, విష్ణు భక్తి లేనివారు, యాగము చేయించుటకు తగని వారు, వ్యభిచారులు, చపల చిత్తులు, అతి వృద్ధులు, అతి బాలకులు, గురువును రాజును బుద్ధిమంతులను, విప్రులను దేవుని వేదములను నిందించువారు, యితరులను నిందించువారు వగైరా వీరందరిని వదిలి వేసి శుభ లక్షణములు గలవారని అర్థము.

8. జ్ఞాన యోగ విధం - విమానార్చన కల్పములో ఆశీతితమః (80) పటలము నుండి షణ్ణవతి (96) తమః పటలము వరకు చెప్పబడిన జ్ఞాన యోగములు తెలిసి యుండవలెను. నవతితమః (90) పటలములో అష్టాంగ యోగ విధానము వివరించబడెను.

యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధి అనునవి యోగము యొక్క ఎనిమిది అంగములు. యమ గుణములు పది, నియమ గుణములు పది కలిగి యున్నవారే యోగాధికారులని చెప్పబడెను.

9. జితేంద్రియం - ఇంద్రియములను జయించినవాడు. బహిరింద్రయములను అంతరింద్రియములను జయించిన వాడు.

II. అర్చక లక్షణమ్ :

అర్చనా నవనీతము 38వ పేజీలో ఇట్లు చెప్పబడినది.

శ్రీ వైఖానస సూత్రేణ నిషేకాది క్రియాన్విత :
అధ్యాత్మ గుణ సంయుక్తో నిత్య స్వాధ్యాయ తత్పరః
వృత్తవాన్ సత్యవాదీచ స్నానశీలశ్చ యోగవిత్
గృహస్థో బ్రహ్మచారీవా భక్త్యై వార్చన మారభేత్

యివన్నియూ ఆచార్య లక్షణములలో గలవు. అయితే ఆచార్యులనకు ఎక్కువ లక్షణములు చెప్పబడినవి.

సర్పం దృష్ట్వా నరో యావత్కంపతే చ ముహుర్ముహుః
అమంత్ర మర్చకం దృష్ట్వా తథా భీతో జనార్దనః
అ మంత్రేణార్చనం కుర్యాద కాలేషు తథైవ చ
గ్రామశ్చ యజమానశ్చ రాజా రాష్ట్రం చ నశ్యతి

మానవుడు పామును చూచి ఎట్లు కంపించునో యట్లే మంత్రములు రాని అర్చకులను చూసి భగవంతుడు భీతిల్లును. మంత్రములు లేకుండా అర్చన చేయుట

వల్లను, అకాలములలో అర్చన చేయుటవల్లను భగవంతుని అనుగ్రహము పొందలేక వారి ఆగ్రహము వలన గ్రామము యజమానులు రాజులు రాష్ట్రము నష్టమునకు గురి యగునని చెప్పబడినది.

ఈ విషయములు అందరికీ తెలిసి వుండవచ్చును. యింతకు ముందు ప్రచురించబడి యుండవచ్చును. అయిననూ మంచి మాటలు చెప్పుకొనుటలో పునరుక్తి దోషముండదు. అర్చక లక్షణముల గురించి యితర ఆగమ శాస్త్రములో చెప్పబడిన దానిని తరువాయి సంచికలలో చూద్దాము. యీ శాస్త్రములలో యజమానుల లక్షణములు గూడ చెప్పబడినవి.

యజమాని లేక అధికారి ఆధ్యాత్మ బుద్ధి కలిగి, ధనము కలిగి, త్యాగ బుద్ధి కలిగి, భక్తి కలిగి, ప్రసన్నతతో యుండవలెను. శాస్త్రములపై విశ్వాసము, విష్ణు పూజయందు శ్రద్ధ, నిత్య పూజ, ఉత్సవముల యందు విశేష శ్రద్ధ కలిగి యుండవలెను. ఆచార్యులను, అర్చకులను గౌరవించుట, భక్తుల యందు ఆదరాభిమానములు, పరిచారకులయందు ప్రసన్నత, కింకరుల యందు దయ కలిగి యుండవలెను. తీర్థ ప్రసాదములు భక్తితో సేవించువాడుగను, నిర్మాల్యమందు ఆదరము, సచ్ఛీలత, శౌచము (నిర్మలత), సాంప్రదాయముపై గౌరవము కలిగి ఉండవలెను.

అర్చకులు, ఆచార్యులు, యజమానులు, పరిచారికులు యితర ఉద్యోగస్థులు అందరూ ఆ యా దేవాలయ సాంప్రదాయములను, వాడుకలను (Custom and usage) పాటించవలయును. శాస్త్రములు, ధర్మములు, సాంప్రదాయములు తెలియుటతో పాటు వాటిని ఆచరించుట, ఆచరింప చేయుట ప్రధానము.

వైఖానసాగమ చూడామణి
మాడంబాకం కె. శ్రీనివాసాచార్య
T.T.D. ఆస్థాన పండితులు, తిరుమల

వికసన తాంబూలము

ది. 24-11-1996 కార్తీక పౌర్ణమి ఆదివారము తిరుపతిలో శ్రీ వైఖానస కార్తీక వన సమారాధన, తిరుపతి శ్రీ వైఖానస మండలి, అధ్యక్షుడు శ్రీ. A.S. నారాయణ దీక్షితులవారి ఆధ్వర్యమున వైభవముగా జరిగినది. సుమారు 250 మంది వైఖానసులు ఈ కార్యక్రమములో పాల్గొనిరి. ఈ సందర్భముగా శ్రీ వైఖానస పత్రికకు రూ. 116/- లు శ్రీ వైఖానస మండలి వారిచే సమర్పించబడినది.

దేవాలయ నిధులు -వాటి నిర్వహణ

పవిత్ర భారత దేశము హిందూ దేవాలయములకు పుట్టినిల్లు. ఎన్నో శతాబ్దములుగా దేవాలయములు, విగ్రహారాధన ఈ దేశములో కొనసాగుచున్నది. ఒకానొకప్పుడు విగ్రహారాధన ప్రపంచమంతయు ఉండెడిది. క్రీస్తు, మహమ్మదులు విగ్రహారాధనను పూర్తిగా వ్యతిరేకించుటచే ఆ మత వ్యాప్తి జరిగిన చోట విగ్రహారాధన, దేవాలయముల వ్యవస్థ నశించి పోయినది. భారత దేశములో సుమారు 650 A.D. నుంచి 1947 A.D. వరకు అనగా 1300 సంవత్సరముల కాలము మహమ్మదీయుల తాకిడియు, బ్రిటిష ప్రభుత్వ పరిపాలనయు హిందూ మతముపై వ్యతిరేక ధోరణిలో పనిచేసినవి. వారికి వారి మత వ్యాప్తి పైననే గాక, హింద దేవాలయములపై ద్వేషము, వాటి నిధులను దోచుకోవాలనే ఆసక్తి వుండెడిది. హిందూ రాజులు, భక్తులు దేవాలయములకు ఎన్నో స్థిరాస్తులను, చరాస్తులను, ఏర్పరచినారు.

భారత స్వాతంత్ర్యానంతరము 26-11-1949వ తేదీ భారత రాజ్యాంగము చేయబడినది. అందులో అందరికీ న్యాయము, స్వేచ్ఛ, సమానత్వము ఉండవలయునని నిర్దేశింపబడినది. మత విశ్వాసము, ఆరాధనలలో స్వేచ్ఛ ప్రతిపాదించబడినది. అయిననూ పరోక్షముగా హిందూ దేవాలయ వ్యవస్థకు, ఆలయ నిధులకు దెబ్బలు తగులుచునే యున్నవి.

అంతఃకలహాలను చక్కదిద్దుతున్నామన్న పేరుతో ఈస్ట్ యిండియా కంపెనీ వారు క్రమ క్రమముగా భారత దేశమునంతయూ తమ అధీనములోనికి తీసుకొని పరిపాలించినారు. వారి కాలములోనే దేవాలయ పరిపాలనా వ్యవస్థలో మార్పులు ప్రారంభమైనవి. దేవాలయాల ఆస్థులు, ఆదాయములు వాటిని నిర్వహణలో లోపములను సరిచేయుటకు మొదటగా జోక్యము కల్గించుకున్నారు. 1863వ సం॥లో మత సంస్థలతో మాకు జోక్యము వద్దని చెపుతూ వాటి నిర్వహణకు చట్టము చేసినారు. ఆ చట్టము క్రమ క్రమముగా మారుతూ 1987వ సం॥ నాటికి విష వృక్షమైనది. దాని ఫలితమే కీ॥శే॥ చల్లా కొండయ్య గారి నివేదిక మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి చట్టము 30 of 1987. ఈ చట్టము 23-5-1987 నుంచి అమలులోనికి వచ్చినది.

ఈ పరిపాలనా వ్యవస్థలో వచ్చిన మార్పులు, చేర్పులు, రాజ్యాంగము, దేవాదాయ చట్టాలు, ఆలయ నిధుల వినియోగము, కోర్టు తీర్పులు, మొదలైన విషయాలు అర్చకులందరూ తెలుసుకోవాలని ఈ వ్యాసము వ్రాయబడుచున్నది.

ప్రతి దేవాలయములోను రెండు విధులుండును. ఒకటి మత పరమైనది, రెండవది ఆ వ్యవస్థను నడిపించుటకు పరిపాలనా శాఖ లేక విభాగము. మత పరమైన

దానిని ఆగమ శాస్త్రానుసారం, సాంప్రదాయములు, ఆచారములను పాటిస్తూ జరుపుతుంటారు. ఈ విధి నిర్వహణకు ధర్మశాస్త్రాలు, ఆగమ శాస్త్రాలు ఆధారము. రెండవది అయిన పరిపాలనా వ్యవస్థకు చట్టాలు, నియమ నిబంధనలు, ప్రభుత్వ ఉత్తరువులు, కోర్టు తీర్పులు, ఆధారము. మతపరమైన వాటిని అర్చకులు, ఆచార్యులు, జియ్యంగార్లు, వేద పారాయణ దార్లు వగైరా నిర్వహిస్తుంటారు. లౌకిక పరమైన పరిపాలననను ట్రస్టీలు, ఎండోమెంటు డిపార్టుమెంటు వారు నిర్వహిస్తుంటారు.

అసలు వీరంతా వున్నది భగవంతుని సేవ కొరకు, భక్తుల సౌకర్యార్థము అన్న విషయము మరువరాదు. అటు భగవంతుడు మాట్లాడడు, భక్తులు పట్టించుకోరు. ఎవరి కోసము ఈ సంస్థ వున్నదో, ఎవరి వలన ఈ సంస్థ అభివృద్ధి పొందు చున్నదో, ఎవరి విరాళముల వల్ల, కానుకల వల్ల ఆదాయము వచ్చుచున్నదో వారి భావాలు, వారి అవసరాలు, వారి కష్టసుఖాలు తెలుసుకోవలసి యున్నది. వాటిని అర్చకులు, పరిపాలకులు చేయవలసి యున్నది. విధి నిర్వహణ భక్తుల విశ్వాసము పెంచు విధముగా ఉండవలయునే గాని వారిని చులకన భావముతో, అశ్రద్ధతో చూడరాదు. ఈ విషయం చట్టములలో స్పష్టముగా చెప్పవలసి యున్నది.

రాజ్యాంగములోను, చట్టములలోను, సాంప్రదాయమును, వాడుకను (Custom and Usage) కాపాడునట్లు, వాటిని అమలు పరచునట్లు స్పష్టముగా చెప్పబడినది. ఆగమ శాస్త్రములలోను, ధర్మ శాస్త్రములలోను, ఆచార వ్యవహారములను గురించి చెప్పబడినది. వారంతట వారే అర్చకులు వగైరా వాటని ఆచరించుటయో లేక పరిపాలకులు వాటిని ఆచరించునట్లు చేయుటయో జరుగలయును. గాని అటు భగవంతుడు (అర్చారూపములో), ఇటు భక్తుడు ఏమి చేయగలరు. ఇతర వ్యవస్థల వలె కాక ఈ దేవాలయ వ్యవస్థ ఒక విచిత్రమైన వ్యవస్థ. భక్తి, ప్రవత్తులతో అందరూ వారి వారి విధులను నిర్వహించునపుడే ఇది సార్థకమగును. త్యాగబుద్ధి, నిస్వార్థత, వినయ విధేయతలు, ప్రేమ, దయ చాల అవుసరము.

ముందుగా Act 30 of 1987 లోని పరిధులు తెలుసుకొందము.

1987 సం॥లో చట్టము ఆంధ్రప్రదేశ్ ధర్మ, హిందూ మత సంస్థలు, దేవాలయాల చట్టం అని పిలువబడుచున్నది (సెక్షను1 (1))

ఈ చట్టం నిబంధనల ప్రకారము రిజిష్టరయినా, కాకపోయినా అన్ని హిందూ సార్వజనిక మత సంస్థలు, దేవాదాయలకు వర్తిస్తుంది. (సెక్షను 1(3) (బి))

Religious Endowdments - మత సంబంధమైన దేవాదాయం అంటే మత సంబంధమైన సంస్థ పోషణ కోసం ఇచ్చిన లేదా దానంగా యిచ్చిన లేదా ఏదేని సేవ

నిర్వహణకు గాను ఇచ్చిన లేదా దానం గా యిచ్చిన నగదు రూపంలో గానీ వస్తు రూపంలో గాని ఉన్న ఆస్తి, (చరాస్తితో బాటుగా) మత సంబంధమైన కానుకలు, లేదా అందుకు సంబంధించిన సార్వజనిక (Public) స్వభావం గల ధర్మాదాయం లేదా ఏదేని ఇతర మత సంబంధమైన ధర్మాదాయం అని అర్థం. సంబంధించిన సంస్థ, అందుకు సంబంధించిన ఆవరణలు కూడ ఇందులో చేరుతాయి. సెక్షను 2 (22).

దీనికి 1వ వివరణ : మత సంస్థకు చెందిన లేదా దాని పోషణ కోసం ఇచ్చిన లేదా దానంగా ఇచ్చిన లేదా అందుకు సంబంధించి ఏదేని సేవ నిర్వహణకు గాను సార్వజనిక స్వభావం గల ధర్మదానానికి గాను లేదా ఏదైనా ఇతర మతపరమైన ధర్మదానానికి గాను ఇచ్చిన లేదా దానంగా ఇచ్చిన ఆస్తులన్నిటిని ఈ నిర్వచనం అర్థం మేరకు మత సంబంధమైన దేవాదాయంగా భావించాలి. ఈ చట్టం ప్రారంభమవడానికి ముందు లేదా ప్రారంభమైన తరువాత మత సంస్థ అస్థిత్వంలో ఉండటం విరిమించిందా లేదా మతపరమైన పూజా స్థలంగా ఉపయోగించడాన్ని విరమించిందా, లేదా బోధన లేదా సేవ లేదా ధర్మాదానం నిర్వర్తించడం విరమించిందా అనే దానితో నిమిత్తం లేకుండా, ఆ విధంగా భావించాలి. (Explanation 1 to Sec. 2 (22))

2వ వివరణ : మత సంస్థకు సంబంధించిన ఏదైనా సేవ లేదా ధర్మాదానం (Charity) నిర్వర్తించడానికి మత సంస్థకు చెందిన అర్చకుడు, సర్వీసుదారు లేదా ఇతర ఉద్యోగికి మంజూరు చేసిన ఏదైనా ఇనామును 1956, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) ఇనాముల (రద్దు, రైత్వారీ మార్పు) చట్టం (1956లో 3వ చట్టం) క్రింద అర్చకుడు, సేవాదారు లేదా ఉద్యోగికి యిచ్చిన రైత్వారీ పట్టా అనే దానితో నిమిత్తం లేకుండా అర్చకుడు, సేవాదారు లేదా ఉద్యోగికి ఇచ్చిన వ్యక్తిగత బహుమతిగా భావించరాదు. అయితే దానిని మతపరమైన దేవాదాయంగా భావించాలి. (Explanation II to Sec. 2 (22)).

Religious Institution : మత పరమైన సంస్థ అనగా మఠం, దేవాలయం లేక నిర్దిష్ట దేవాదాయం (Specific endowdment) అని అర్థం. బృందావనం, సమాధి లేక మతపరమైన ప్రయోజనం నిమిత్తం నెలకొల్పిన లేక నిర్వహిస్తున్న ఏదేని యితర సంస్థలు కూడా యిందులో చేరి ఉంటాయి. (Sec. 2 (23))

Temple : దేవాలయం అనగా ఏ పేరుతో పిలిచినా సార్వజనిక మత ఆరాధనా స్థలంగా ఉపయోగించే స్థలం అని అర్థం. అంతే కాకుండా సార్వజనిక మత ఆరాధనా స్థలంగా హిందూ సమాజం లేదా అందలి ఏదైనా వర్గానికి (any section there of) అంకితమైన వారి ప్రయోజనం కోసం వున్న లేదా వారు హక్కుగా ఉపయోగించిన

స్థలం, అని కూడా అర్థం, ఉప దేవాలయాలు, ఉత్సవ మంటపాలు, చెఱువులు అందుకు అనుబంధంగా ఉన్న కట్టడాలు, భూమి ఈ మాటలో చేరి వుంటాయి. (Sec. 2 (27))

దీనికి వివరణ : ఏదైనా ఆరాధనా స్థలంలో ప్రజాబాహుళ్యం లేదా అందులోని వర్గం నిర్నిబంధంగా ప్రవేశించటానికి వీలున్న పక్షంలో న్యాయస్థానం లేదా ఇతర అధికార వర్గం దానిని ప్రయివేటు ఆరాధనా స్థలంగా ప్రకటించినట్లయితే ఏదైనా అట్టి ప్రకటనతో నిమిత్తం లేకుండా అటువంటి స్థలంలో ప్రజాబాహుళ్యం లేదా అందులోని వర్గం అట్టి స్థలం నిర్నిబంధంగా (unrestricted) ప్రవేశించడానికి వీలున్న పక్షంలో దానిని దేవాలయంగా భావించాలి. ఆరాధనా సమయంలో లేదా ఇతర మతపరమైన ఉత్సవ సమయంలో ప్రజాబాహుళ్యం (Public) లేదా అందులోని వర్గం నుండి దేవాలయాన్ని నిర్వహిస్తున్న వ్యక్తి నివేదనలు, కానుకలను స్వీకరించిన పక్షంలో నివాస ఆవరణలో నిర్వహిస్తున్న దేవాలయం కూడా ఈ మాటలో చేరి ఉంటుంది. (Sec. 2 (27) - explanation)

దీనిని బట్టి దేవాలయము అంటే విగ్రహ ప్రతిష్ఠ చేయబడిన ఆలయమే కాక రామమందిరములు, భజన మందిరములు, పటమునో, జ్యోతినో పెట్టుకొని పూజలు భజనలు చేయు ప్రదేశములు, ఊరి బయట గ్రామ దేవతలకు చేయు పూజలు, స్వంత యింట్లో పదిమందితో కలసి చేయు పూజలు వగైరా అన్నీ కూడ ఈ నిర్వచనములోనికి వస్తాయి. ఈ నిర్వచనలోనికి వచ్చిన ఆలయాల మీద, మత సంస్థలపైన ఎండో మెంట్స్ Act 30 of 87 ప్రకారము ఆ యా అధికారులు పెత్తనము చలాయించవచ్చును.

1966 సం॥ చట్టములో సెక్షను 2 (21)లో మత సంబంధమైన దేవాదాయమునకు ఇచ్చిన నిర్వచనలో అర్చకులకు యిచ్చిన బహుమతులు, కానుకలు ఈ పదమునకు అన్వయించవని చెప్పియున్నారు. కాని 1987 సం॥ చట్టములో ఆ భావమును తొలగించుటయే గాక చరాస్తులను, మత విషయముగా పూజకు యివ్వబడిన నగదు కాని వస్తువులు కాని సెక్షను 2 (22) లో దేవాదాయములో భాగముగా చేర్పబడినవి. అంటే శ్రీ స్వామి వారి ఆరాధన కొఱకు యివ్వబడిన పూలు, పండ్లు, అగరువత్తులు, తమలపాకులు, కొబ్బరి కాయలు వగైరా వస్తువులు కూడ Religious Endowdments (మత సంబంధమైన దేవాదాయం) గా పరిగణించ బడతాయి.

అంతే కాదు, శ్రీ స్వామి వారి సేవ కొఱకు అర్చకునకు యిచ్చిన యీనాం భూమి కూడ దేవాదాయము క్రిందకు వస్తుందని పై సెక్షనులోని రెండవ వివరణలో చెప్పబడినది. అంటే అర్చకుడికి ఏ విధమైన స్థిరాస్తి, చరాస్థి లేకుండా చెయ్యాలనే ఉద్దేశముతో ఈ చట్టము చేసినట్లుగా స్పష్టమగుచున్నది.

Endowdmentఅనగా దేవాదాయము అని అర్థము. యిది రెండు రకములుగా విభజింపబడినది. మొదటిది ధర్మదాన దేవాదాయము అనగా Charitable endowdment. యిది లౌకిక పరమైనది. ఇక రెండవది మత సంబంధమైన దేవాదాయము అనగా Religious endowdment. ఇది మతపరమైనది. పూర్వ కాలములో హిందూ దేవాలయములకు, వేద పాఠశాలలకు దానముగా యిచ్చిన స్థిరాస్తులను కాపాడుటకు, వాటిపై సక్రమమైన ఆదాయము తెప్పించుటకు, ఆ వచ్చిన ఆదాయమును ఆ యా ఆశయములకు ఖర్చు పెట్టుటకు, ఏ విధమైన అవినీతి, దుర్వినియోగము లేకుండా చూచుటకు ఎండో మెంటు చట్టాలు, పరిపాలకులు, వారికి అధికారములు యివ్వబడినవి. ఆలయాల స్థిరాస్తులపై నిర్వహణ ఏ విధముగా జరుగుచున్నదీ అందరికీ తెలిసినదే. ఎన్నో ఆస్తులు దురాక్రమణకు, దుర్వినియోగమునకు బలి అయిపోయి దేవాలయముల ఆదాయము గణనీయముగా తగ్గిపోయినది. ఆస్తులు వుండి దారిద్ర్యము పట్టినది.

తర్వాత కాలములో భక్తుల వద్ద విరాళములు వసూలు చేస్తూ వచ్చారు. ఎవరికి తోచినది వారు ఐచ్ఛికముగా భక్తులు యిచ్చేవారు. అది కూడ మార్పు చెంది బలవంతముగా భక్తుల వద్ద డబ్బు వసూలు చేస్తూ వచ్చారు. దేవాలయ ప్రవేశమునకు రుసుము, ప్రతి పూజకు రుసుము, కొబ్బరికాయ కొట్టాలంటే రుసుము, హారతి చెయ్యాలంటే రుసుము, ప్రసాదము కావాలంటే రుసుము, ఆలయంలో అడుగు పెట్టిన దగ్గర్నుంచి బయటకు వచ్చే వరకు దోచుకోవటమే పనిగా భక్తుని యిబ్బంది పెడుతున్నారు. (సశేషము)

D. శ్రీనివాస దీక్షితులు
సీనియర్ ఎనలిస్ట్ - T.T.D.
తిరుమల.

శ్రీ వికనస తాంబూలము

స్వస్తి శ్రీ ధాత నామ కార్తీక బహుళ ఏకాదశి శుక్రవారము ది. 6-12-96 న మా కనిష్ట పుత్రుడు చి॥ కళ్యాణ సుందర్, ల॥స॥ శ్రీ వాణిల సీమంత పుత్రిక చి॥ శ్రీ గంధ స్వరాజ్ నామకరణము పొన్నూరు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిన జరిగిన శుభ సందర్భమున శ్రీ వైఖనస పత్రికకు సమర్పించిన శ్రీ వికనస తాంబూలము రూ. 116/-

N. భావనారాయణ మూర్తి B.A.
లక్ష్మీ పద్మావతి తాయారు
Asst. Project Director, DRDA,
Krishna Dt.

అర్చకులు - చట్టాలు, నిబంధనలు

హిందూ దేవాలయములలో శ్రీ స్వామివారి విగ్రహము, ఆ స్వామికి ఆగమ శాస్త్రానుసారము పూజ చేసే అర్చకుడు ప్రధానమైనవి. అర్చకుడు ఉండవలసిన పద్ధతి, అతను చేసే పనికి సంబంధించిన విధి విధానాలను ఆగమశాస్త్రాలు, ధర్మ శాస్త్రాలు నిర్దేశించు చున్నవి. అయినా ప్రభుత్వము చేసే చట్టాలలో కూడా 1966 సం॥ నుంచి అర్చక పదానికి నిర్వచనము చెప్పుట, అతని అర్హతలు, విధులు వగైరా చెప్పుట జరుగుచున్నది. Act 30 of 1987 లో అర్చక వ్యవస్థపై చాల మార్పులు చేయబడినవి. అంతేగాక వారికి సంబంధించిన(Rules) కూడ చేయబడుచున్నవి. వీటిని అర్చకులు తెలుసుకోవలసియున్నది.

1)సెక్షను (2) (1) అర్చక పద నిర్వచనం :

'అర్చకుడు' అనే మాటలో పూజారి, పాండా లేదా అర్చకత్వం మిరాసీదారు, లేదా ఏదైన అర్చన, పూజ లేదా ఇతర ఆచార విధుల స్వయముగా జరిపే లేదా నిర్వహించే యితర వ్యక్తి చేరి ఉంటాడు.

వ్యాఖ్య : యిందులో నూతనముగా చేర్చిన పదములు ఏవంటే"అర్చకత్వం మిరాశీదారు" "స్వయముగా (Personally) అనునవి. అర్చకుగా వుండాలంటే సాధారణ సమర్థతో మంత్రోచ్చారణ చేయ కలిగి వుండాలి.(A.I.R.(Vol. I) 1914 Mad. 85, 24 I.C. 825 (D.B).

మిరాశి అను పదము పర్షియన్ భాషనుండి వచ్చినది. మిరాశి అనగా అనువంశికముగా వచ్చు ఉత్తరాధికారము.

2) సెక్షను (2) (15) హెరిడిటరీ ఉద్యోగి అనగా అనువంశిక పదవీదారు

పద నిర్వచనం: ధర్మ లేక మత సంస్థ లేదా దేవాదాయానికి సంబంధించిన పెద్ద జీయంగారు, చిన జీయంగారు, మిరాసీదారు అర్చకునితో సహా ఎవరైనా పదవీదారు అనిఅర్థం. సందర్భాన్ని బట్టి సంస్థాపకుడు నిర్దేశించిన వారసత్వ నియమం ప్రకారం. సంస్థ లేదా దేవాదాయానికి వర్తించే రివాజు లేదా ఆచారం (usage or custom) ప్రకారం లేదా తత్ కాలంలో అమలు నందున్న వారసత్వ శాసనం (law of succession) ప్రకారం ఈ పదవికి వారసత్వం సంక్రమిస్తుంది.

వ్యాఖ్య : ఇందులో నూతనముగా చేర్చిన పదములు ఏవంటే "పెద్ద జీయంగారు, చిన జీయంగారు, మిరాసీదారు, అర్చకుడు" అనునవి. యివి 1966 సం॥

చట్టములో లేవు (Sec. 2 (14)) గవర్నమెంటు ఆఫీసులలో ఉన్న ఉద్యోగస్థులకు వారసత్వపు హక్కులేదు. గ్రామమునసబులకు కరణములకు ఈ హక్కు యుండెడిది. యీ పద్ధతి రాజ్యంగములోని ఆర్టికల్ 16(1) మరియు 16(2) లకు విరుద్ధమని సుప్రీం కోర్టుతీర్పు చెప్పినది. (AIR 1961 S.C.564)

3) సెక్షను 2(22)Religious Endowdment. మత సంబంధమైన దేవాదాయం. యిందులో దేవాలయములలో ఏదేని సేవ నిర్వహణకు గాను ఇచ్చిన నగదు గాని, వస్తువుగాని దేవాదాయముగా నిర్వచించబడినది. అంతేకాదు సర్వీసు క్రింద అర్చకులకు యిచ్చిన ఈనాంభూములు వారికిచ్చిన వ్యక్తిగత బహుమతిగా భావించరాదనియు అఇ దేవాదాయంగా భావించాలనియు నిర్వచింపబడినది.

వ్యాఖ్య : 1966 సం॥లోని సెక్షను 2(21) ను విస్తృత పరచబడినది. చరాస్థులను నూతనముగా చేర్చబడినది. 1966 సం॥ చట్టములోఅర్చకులకిచ్చిన బహుమతులు, కానుకలు దేవాదాయములో చేరవని స్పష్టముగా చెప్పబడినది. 1987 నాటికి ఈ భావము పూర్తిగా మార్పుచెంది అర్చకుల కిచ్చిన ఈనాములు, కానుకలు కూడ దేవాదాయములో చేర్చబడినవి.

4) సెక్షను 12(2)లో రెండవ వివరణ. సంస్థలు, దేవాదాయాలలో ప్రవేశించి, తనిఖీ చేయడానికి కమీషనరుకు అధికారాలు.

అర్చకుడు, కాకుండా ఇతర వ్యక్తి గర్భాలయంలోనికి ప్రవేశించరాదు. కాని ఈ కార్యం నిమిత్తం ఆ ఆగమ శాస్త్రానుసారం, ఆచారానుసారం ఎవరైన అర్చకునికి ప్రవేశాధికారము యివ్వవచ్చును.

వ్యాఖ్య : ఈ వివరణ సిరూరు మఠం కేసులో సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి 1966 సం॥లో చేర్చబడినది. (1954 SC J. 335; AIR 1954, SC 282) ఆ వివరణను 1987 సం॥ చట్టంలో కొనసాగించబడినది.

5) సెక్షను 13(2) కమీషనరు మొదలైనవారు సముచితమైన రీతులు, వాడుకలు, ఆచారాలు పాటించడం.

ప్రభుత్వ ఆదేశాలకు లోబడి కమీషనరు అర్చకుల ఉద్యోగుల, ప్రవర్తనా నియమావళి తయారు చేయాలి. ఆ యా ఆలయాలకు సంబంధించి వివిధ ప్రవర్తనా నియమావళులు చేయవచ్చు.

సెక్షను 13 (3) ప్రకారం - ఆ విధంగా తయారు చేసిన ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా ఆ సంస్థ (దేవాలయం) ఆవరణనుండి ఖాళీ చేయించడానికి పాత్రుడు అవుతాడు.

వ్యాఖ్య : ఈ ప్రవర్తనా నియమావళి తయారు చేసేటప్పుడు గాని, వారి వారి ఉద్యోగ నిర్వహణలో గాని కమీషనరు, వారి క్రింద పనిచేయు వ్యక్తులు ఆ యా దేవాలయ పద్ధతులు, వాడుకలు, ఉత్సవాలు, ఆచారాలు పాటించాలి. వాటిలో జోక్యం చేసుకోరాదని సెక్షను 13 (1) లో స్పష్టముగా చెప్పబడినది.

రాజ్యాంగములోని 3 వ అధ్యాయములోని ప్రాథమిక హక్కులలో (fundamental rights) యివ్వబడిన ప్రత్యేక సౌకర్యాలకు (privileges) భిన్నము లేకుండాను, ఆచార వ్యవహారముల కనుగుణంగాను ఈ నియమావళి ఉండాలి.

6) సెక్షను 23 (6) ధర్మకర్తల అధికారాలు :

(ఎ) కమీషనరు ఉత్తరువుకు లోబడి, దేవాలయ సంస్థల ట్రస్టీలు అర్చన జరపడానికి లేదా ఇతర సేవ జరపడానికి, ఉత్సవం జరపడానికి రుసుములను నిర్ణయించే అధికారం కలిగి వుండాలి.

(బి) భక్తుల సౌకర్యార్థం, దేవాలయంలో శుభ్రతను పాటించడం కోసం దేవాలయ పరిసరాలలో కొబ్బరికాయలను కొట్టే చోటును నిర్ణయించే అధికారాన్ని ధర్మకర్త కలిగి వుండాలి.

వ్యాఖ్య : యిందులో 6 (ఎ) 1966 సం॥ చట్టములో గలదు. నూతనముగా 1987 చట్టములో 6 (బి) చేర్చబడింది. ఇది జస్టిస్ చల్లా కొండయ్యగారి రిపోర్టు ననుసరించి చేయబడినది. (Pages 128–129 of Vol. II of Commission report). యిదే సెక్షనులో (5) క్రింద మద్య, మాంసాదులను దేవాలయ ప్రాంగణములో నిషేధించబడినది. దేవుని సన్నిధిలో కొబ్బరికాయ కొట్టిన శుభ్రత వుండదని దానిని ఆలయ పరిసరాలలో ఎక్కడైనా కొట్టుటకుద్దేశించబడినది. అపవిత్రత పేరుతో నిషేధించబడినవాటితో సమముగా అశుభ్రత పేరుతో నివేదనకు సంబంధించినవి కూడ నియంత్రించబడుట విశేషము.

సెక్యూరిటీ పేరుతో దైవ దర్శనము గర్భగుడికి దగ్గరనుంచికాక దూరముగా ప్రఖ్యాత పుణ్యక్షేత్రము తిరుమలలో ఏర్పరచినారు. భద్రత పేరుతోను, శుభ్రత పేరుతోను భగవంతునికి భక్తునికి మధ్య దూరము పెంచుట న్యాయము కాదు. భద్రత, శుభ్రత ఏర్పాటు చేయుట డిపార్టుమెంటువారు చేయలేరా ? శ్రీ స్వామివారి నగలు, నాణ్యములను ఏంచేస్తారో భద్రత పేరుతో చూడవలసి వుంది. *(సశేషము)*

బృందావనం రంగనాథదీక్షితులు, M.A. B.L.,
వెల్ఫేర్ ఆఫీసర్ (S.C.C. Ltd)
మంచిర్యాల

శబరీ తారావళీ

12. నీలనీరదనీకాశ! రాకేశముఖరాఘవ! సౌందర్యంతావకంలోచనాసేచనకమేవహి

తా॥ నీలమేఘ సమానుడవు పూర్ణిమాచంద్ర వదనుడవునగు శ్రీరామా ! నీ యందము ఎంతకాలము చూచినను తనివి తీరదు.

13. చలాచలోత్తమాంగకావిలోలలోచనా స్వయం
చరాచరామహీరుహాంతలేషునైకశః ప్రభో !
పతాపతాన్యమూన్యహంబృహత్ఫలాన్యుపానయమ్
వదావదాధరా శుభం ముదాదదామిత్యే ఽధునా॥

తా॥ ఓ ప్రభూ ! రామచంద్రా ! నేను ముదుసలినగుటచే చలించుచున్న శిరస్సు కలదాననై నేత్రముల నటునిటు త్రిప్పుచు స్వయముగా చెట్ల క్రింద ప్రదేశముల తిరుగుచు అనేక పర్యాయములు క్రింద పడుచున్న పెద్ద పెద్ద పండ్లను తెచ్చితిని. ఇపుడు నీకు శుభము పలుకు పెదవులు కలదానినై సంతోషముతో నీకు సమర్పించుచున్నాను.

14. రామ ! కామశత మోహనాకృతే ! ప్రేమధామసువచోనిచయశ్రీ: !
సోమహేమకమలోపమానన ! శ్యామకోమలశరీర ! తేనమ: ॥

తా॥ రామా ! నీ యాకృతి మన్మథ శతమునకు కూడ మోహము కలిగించునట్టిది. ప్రేమకు నెలవైన మంచి మాటల సంపద కలది. చంద్రుడు బంగారు తామరపూవు(ల) వంటి ముఖము కలది. శ్యామ వర్ణముతో కోమలమగు శరీరము కలదియు. ఇట్టి నీకు ఆత్మ సమర్పణపూర్వక నమస్కారము.

15. పచతి కల్పమమీష విలోక్యతే పచతిరూపమముత్ర చ రాఘవ !
బహుపటుర్నతువేద్మి విచక్షణ:ఖలుభవానిహ సర్వఫలపద: ॥

తా॥ శ్రీ రామా ! ఈ పండ్లలో పూర్ణ పరిపక్వత లేదు, వీటిలో పూర్ణమైన ప్రశస్త పరిపక్వత గోచరించుచున్నది. నేను నిర్ణయించుటకు పూర్ణ పటుత్వము కలదానను కాను. నీవు సమస్త కర్మ ఫలముల నొసగు వివేచనగల సమర్థుడవు, కాన నీవే ఎంచుము.

16. రామ ! శ్యామల కోమలంగసుషమా నీరాజితేవ్రజా
దీవ్యత్సౌరభనైక వర్ణమృదుల శ్రీమత్సమోద్దామయా !
ఆకట్యా ప్రపదీనవల్క వసనోరాజీవరాజద్దృశా
మాత్మ్రపేమమయిప్రతాయనను మాంధన్యామకార్షీద్భవాన్ ॥

తా॥ శ్రీరామా ! సుందరముగా ప్రకాశించుచు దివ్య సౌరభమును వెదజల్లుచు అనేక వర్ణములు గలిగి మెత్తనౌ పూవులతో నిండియున్నట్టియు నేను నీకలంకరించినట్టి

ఈ పుష్పమాలచే నీ శ్యామల కోమల శరీర శోభ మంగళ నీరాజనమీయ బడినట్లున్నది. కటి ప్రదేశమునుండి పాదాగ్రము వరకు నారవస్త్రము ధరించి నీవు తామరపూవు రేకుల వంటి నేత్రములతో నాపై మాతృ ప్రేమను వెలార్చి నన్ను ధన్యురాలను చేసితివి.

17. ఆదాయ ఫలరూపాణి ఫలపాశాని సంత్యజన్ ।
సఫలామ్మే జనిం శ్రీమన్ విధేహి మధుసూదన !

తా॥ మధువను దానవుని వధించిన పరమాత్మా ! బాగుగా లేని పండ్లను విడిచి మేలైన పండ్లను స్వీకరించి నా పుట్టుపును సఫలము చేయగోరుచున్నాను.

18. రామ : జనని తేకరపద్మ సమర్పితం ననుసుధామ ధరీకురుతేతరామ్ ।
మమతు కోసలరాడ్డ హితుః కరార్పిత ఫలం స్మృతిమేతి పునఃపునః॥

తా॥ తల్లీ ! నీ చేతితో నొసగబడిన ఫలము అమృతమును మించిన రుచి గలదియై కౌసల్యాదేవి నా చేతికి ఫలము లందించుటను గుర్తు చేయుచున్నది.

20. జనని ! తవ వాత్సల్యేన స్మృతేః పథమాగతా
దశరథ మహీజానే రన్తః పుర(ప్రథమావధూః ।
నిహితకబలా పాణౌయామే రసోత్తరమీక్ష్యతా
మిద మితి ముహుర్భాషా మమ్మఖేనిహితేక్షణా ॥

తా॥ అమ్మా ! నీకు నాపై గల వాత్సల్యమును చూడగా, దశరథ మహారాజు పెద్ద భార్య నా చేతిలో ఆహారము పెట్టి ఈ ముద్ద చూడు ఎంతో రుచిగా ఉంటుంది అని మాటిమాటికీ పలుకుచు నా ముఖమునందే తన చూపును లగ్నము చేసిన ఘట్టము తలపునకు వచ్చుచున్నది.

21. జనని తవ హృదన్తర్మోదసింధుస్తరంగై
ర్నయనయుగల మార్గాదాగతైస్సానుజమ్మాం ।
స్నపయతి తవ వాత్సల్యామృతావాప్త తృప్తి :
కిమిహఫలమహంతేస్యాంకృతార్థః ప్రదాయ ॥

తా॥ జననీ ! నీ హృదయము లోపలి సంతోష సముద్రము రెండు కనుల మార్గముగా నుట్టిపడు తరంగములతో నన్ను నా తమ్మునిగూడ ముంచెత్తుచున్నది. నీ వాత్సల్యామృతముచే పరిపూర్ణ తృప్తి నొందిన నేను నీకేఫలము నొసగి కృతార్థుడనగుదనో గదా !

22. శబరీ : తాత ! త్వదీయ వచనామృత సేచనేన
లో కోత్తరద్యుతి భవద్వదనేక్షణేన ।
ప్రేమాతిరేక పరిపూర్ణ సమర్చయాచ
ధన్యాస్మి గణ్యతమగుణ్య సుపుణ్యపణ్యా ॥

తా॥ తండ్రీ ! అమృత మొలుకు నీ మాటల చేతను, లోకోత్తరమగు శోభ గల నీ మోము నవలోకించుట చేతను, ప్రేమాతిశయముతో నిన్నర్చించుట చేతను ధన్యురాలను గణనీయ గుణవంతురాలను మహాపుణ్యమును కొనుక్కొన్నదాన నైతిని.

23. వినీలనీరభృద్వరస్ఫురన్మనోహరాకృతి :
పురందరోల్లసద్ధనుర్మహామనోజ్ఞకార్ముక : ।
కృపామృతాస్త దుర్భర ప్రభూత తాపతాపసో
నిరస్త దానవ క్రియ : క్రియాత్ప్రియం రఘూత్తమ : ॥

తా॥ నీలమేఘము వలె ప్రకాశించుచు సుందరాకారుడు, ఇంద్ర ధనుస్సు వలె మహా మనోహరమైన విల్లు దాల్చినవాడు, తన దయామృతముచే తాపసుల యొక్క దుర్భర తాపమును నశింప జేసినవాడు, రాక్షసకృత్యముల తొలగించినవాడు నగు రఘూత్తముడు నాకు ప్రియమును చేకూర్చు గాక !

24. త్వాంలోచనా సేచన కోజ్జ్వలాంగం
తాపత్రయాపహరణీ పటుమాదరేణ ।
నిర్వర్ణ్యమోదభరకంటకి తాంగయష్టి
ర్నీలాంబుదం ధకి దవృష్టి సుఖైకధామ ॥

తా॥ రామా ! ఎంత చూచినను తనివి తీరని శోభతో కూడిన శరీరము గలిగి తాపత్రయమును హరించు నిన్ను చూచి ఆనంద పులకిత శరీరనై, వేసవి యందు మాత్రమే సుఖము నిచ్చు నీలమేఘమును నిందించుచున్నాను (తిరస్కరించుచున్నాను).

25. యాచధుర్నమమకోపి వి ద్యతే
నాస్తికో ఽప్యపఘేనేద వధుర్మే ।
నందథుస్తవ సమాగజన్మా
వేపథుం ద్విగుణమాతను తే మే ॥

తా॥ శ్రీరామా ! నాకే కోరికయు లేదు. శరీరమం దే తాపమునులేదు. నీ రాక వలన కలిగిన యానందము నాకు మరింత శరీర కంపము కలుగజేయుచున్నది.

26. వత్స ! లక్ష్మణ నిజాగ్రజ సేవా
నిత్యవైభవనిధి స్తవమతుల్య : ।
పుత్రహార్దమ విచార్య యా వనం
త్వా ఽన యద్గుణవతీ గణనీయా ॥

తా॥ నాయనా ! లక్ష్మణా ! నీవు నిత్యము అన్నగారి సేవా భాగ్యమునకు నిధివై లోకములో సాటి లేనివాడవైతివి. అట్లే పుత్రప్రేమను కూడ లెక్కచేయక శ్రీరాముని సేవకై

నిన్నడవికి పంపిన యామె (సుమిత్ర) గుణవంతులైన స్త్రీలలో నత్యుత్తమురాలుగా లెక్కింపదగినదైయున్నది.

27. ఇతీరయన్తీ శబరీదృశం స్వాం శ్రీరామచంద్రాస్య సరోజమగ్నాం।
శశాక నాహర్తుమలం, విలిల్యే జ్యోతిర్నిజం జ్యోతిషిరాఘవీయే ॥

తా॥ శబరి యీ విధముగ పలుకుచు శ్రీరామచంద్రుని ముఖపద్మ మందు లీనమైన దృష్టిని మర్పలేక పోయెను. అంతట ఆమెనుండియొక జ్యోతిస్సు శ్రీరాముని తేజస్సులో లీనమయ్యెను.

కృతిసమర్పణమ్

శ్రీరాఘవాభిదమదగ్రజ హార్దవాచా
సంప్రేరితస్యకారచితామతిమాత్రభక్త్యే।
తస్యప్రణీయగళసీమకృతజ్ఞతార్హా
స్తారవళీం తరళదీధితిమస్మినూనమ్ ॥

తా॥ మా యన్నగారైన రాఘవాచార్యులుగారి వాత్సల్య వాక్కుచే ప్రేరేపింపబడి భక్తితో రచించిన యీ తారావళిని వారి కంఠమున కలంకరించి కృతజ్ఞుడనగుచున్నాను.

రొంపిచర్ల శ్రీనివాసాచార్యులు,
సీతానగరం

విఖనస తాంబూలము

ది. 27-11-1996 స్వస్తిశ్రీ ధాత నామ సంవత్సర కార్తీక బహుళ విదియ బుధవారము బెంగుళూరు బసవన్న గుడి, వెరంజి ఆంజనేయ స్వామి వారి ఆలయము నందు శ్రీ రాముల వారి సన్నిధి యందు శ్రీ విఖనసా చార్యుల వారి వుత్సవ మూర్తి ప్రతిష్ట జరిగినది. ఈ శుభ సందర్భమున శ్రీమాన్ అర్చకం లక్ష్మీ నారాయణాచార్యుల వారిచే శ్రీ వైఖానస పత్రికకు రూ. 50/-లు సమర్పించబడినది.

విఖనస తాంబూలము

కాకినాడ వాస్తవ్యులు శ్రీమాన్ ఖండవల్లి వెంకటాచార్యులు గారు, వీరి ధర్మపత్ని శ్రీమతి సత్యవతి దంపతులు, కాశీ, గయ, ప్రయాగ, అయోధ్య మున్నగు పుణ్య క్షేత్రములు దర్శించి, వారి పితరులకు పిండ ప్రదానములు, తర్పణములు నొసగి, క్షేమముగా స్వగృహము చేరి ది. 11-12-96న, వారి స్వగృహములో గంగ పూజ, కాలభైరవ పూజ, కాశీ సమారాధనలు జరిపిన సందర్భముగా శ్రీ వైఖానస పత్రికకు విఖనస తాంబూలం రూ. 25 లు సమర్పించిరి.

అర్చకులు - జీతభత్యాలు

(గత సంచిక తరువాయి)

1993 లో సవరించిన వేతనముల జి. వో. ప్రకారము ఎండోమెంట్సు డిపార్టుమెంటులో ఉద్యోగస్థుల జీతాలు ఎలా నిర్ణయించారో చూడండి.

		గవర్నమెంటులో ఏ జీతంతో వున్నారో దానిని కొనసాగిస్తారు కనిష్ఠ - గరిష్ఠ
1.	కమీషనరు	
2.	అడిషనల్ కమీషనరు	6150 - 9820
3.	జాయింటు కమీషనరు	5390 - 8980
4.	స్థపతి	4400 - 8700
5.	ఎగ్జిక్యూటివ్ యింజనీరు	4400 - 8700
6.	డిప్యూటి కమీషనరు	4400 - 8700
7.	డిప్యూటి స్థపతి	3640 - 7580
8.	ఆగమ శాస్త్ర పండిట్	3640 - 7580
9.	డిప్యూటి ఎగ్జిక్యూటివ్ యింజనీర్	3640 - 7580
10.	అసిస్టెంటు కమీషనర్	3310 - 6840
11.	సూపరింటెండెంటు	2600 - 5580
12.	అసిస్టెంటు స్థపతి	
	డ్రాఫ్ట్స్‌మెన్ గ్రేడ్ - I	2600 - 5580
13.	అసిస్టెంటు యింజనీరు	2600 - 5580
14.	ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గ్రేడ్ I	2600 - 5580
15.	డ్రాఫ్ట్సమెన్ గ్రేడ్ - II	2315 - 4880
16.	యు.డి.సి	
	అప్పర్ డివిజిన్ క్లర్క్	2195 - 4560
17.	ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్ II	2195 - 4560
18.	శిల్పి డ్రాఫ్ట్సమెన్	1975 - 4010
19.	డ్రాఫ్ట్సమెన్ గ్రేడ్ III	1975 - 4010
20.	ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్ III	1745 - 3420

21.	జూనియర్ అసిస్టెంటు	1745	-	3420
22.	యల్.డి.సి. (లోయర్ డివిజన్ క్లర్కు)	1745	-	3420
23.	టైపిస్టు	1745	-	3420
24.	టెలిఫోను ఆపరేటరు	1745	-	3420
25.	బంగారు పనివారు (కంసాలి)	1745	-	3420
26.	ట్రేసరు	1745	-	3420
27.	శిల్పి ట్రేసరు	1745	-	3420
28.	షరాబు	1595	-	3020
29.	డ్రైవరు	1595	-	3020
30.	పంపు డ్రైవరు	1875	-	3750 (ITIప్యాసయితే)
	ఎలక్ట్రిషియన్	1535	-	2840 (యితరులు)
31.	ప్లంబరు, ఫిట్టరు	1875	-	3750 (ITIప్యాసయితే)
		1535	-	2840 (యితరులు)
32.	రికార్డు అసిస్టెంటు	1535	-	2840
33.	జమేదారు	1535	-	2840
34.	రోనియో ఆపరేటరు	1535	-	2840
35.	అటెండరు, మాలి	1375	-	2375

డిపార్టుమెంటులో పని చేయు ఉద్యోగులు రోజుకు ఎనిమిది గంటల కాలమునకు మించి పని చేయరు. వారమునకు ఒక రోజు సెలవు తప్పనిసరిగా యివ్వాలి. గవర్నమెంటు వారిచే నిర్దేశించబడిన పండుగ సెలవులు యివ్వాలి. యివిగాక క్యాజుయల్ లీవులు, ఎర్న్డ్ లీవులు, మెడికల్ లీవులు యివ్వాలి (వాటి వివరాలు తర్వాత వివరించబడును).

పై వుద్యోగాలలో వున్నవారిలో కొందరిది మానసిక శ్రమ, కొందరిది వాచిక శ్రమ, కొందరిది శారీరక శ్రమగా వుంటుంది. కాని అర్చకునికి ఈ మూడు శ్రమలు కలసి వుంటాయి. రోజుకు ఇన్ని గంటలని లేదు. దేవాలయం తలుపులు తీసిన దగ్గరనుంచి రాత్రి ఏకాంత సేవ అయ్యేవరకూ వుండాలి. శనివారాల సెలవు, ఆదివారాల సెలవు, పండుగ సెలవులు తీసుకునే వీలుండదు. కూలివానికే యివన్నీ వున్నాయి. ఒకరు వుండేచోట యిద్దరు అర్చకులు వుంటేనే యితర వుద్యోగులతో పాటు సమతుల్యముగా

డ్యూటీ చేయగలరు. పండుగలకు, వూరేగింపులకు ప్రత్యేకముగాను అధికముగాను అర్చకులు అవుసరమవుతారు.

గవర్నమెంటులో ఒక మంత్రిగారి రాకను జయప్రదము చేయుటకు ఆ స్థలమునకు వేరే చోటనుంచి పోలీసులను, యితర సిబ్బందిని తాత్కాలికముగా స్పెషల్ డ్యూటీ వేస్తారు. అటువంటప్పుడు దేవదేవుడైన ఆ శ్రీమన్నారాయణమూర్తి ఉత్సవ సందర్భములలో ఎంతో జాగ్రత్తగా విధి నిర్వహణ చేయవలసియున్నది. అందులకు అధికముగా అర్చకులను నియమించవలయును. ఉదాహరణకు - వైకుంఠ ఏకాదశి, మహా శివరాత్రి, సంక్రాంతి వగైరా అన్నిచోట్ల ఒకేసారి జరుగుతాయి. ఒకచోటనుంచి వేరొకచోటికి అర్చకులను పంపలేరు. ఆ సందర్భాలలో ఎక్కువ పనికి ఎక్కువ జీతములు యిచ్చుటయో లేక అదనపు అర్చకులను నియమించుటయో చేయవలసియుండును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లలో గల తేడాల వలెనే అర్చకుల జీతములలో, స్కేల్సులో తేడాలు వుండాలి. పెద్ద పెద్ద దేవాలయములలో పర్యవేక్షణకు అసిస్టెంటు కమీషనర్లను, డిప్యూటీ కమీషనర్లను నియమిస్తారు. ఆ దేవాలయాలలో అర్చనను, పూజా విధానమును, సాంప్రదాయములను పర్యవేక్షించి వాటిని శాస్త్రోక్తముగా జరిపించుటకు పర్యవేక్షణాధికారిగా ఎక్కువ స్కేలు ఆఫ్ పే (జీతము) తో ప్రధాన అర్చకులు అవుసరము.

డియర్‌నెస్ అలవెన్సు (కరువుభత్యము) (Dearness Allowance) : కరువు భత్యము తరచుగా పెరుగుతూ వుంటుంది. ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వమువారు పెరుగుతున్న ధరల దృష్ట్యా cost index (ధరల సూచిక)ను ప్రకటిస్తుంటారు. ఈ సూచిక ననుసరించి రాష్ట్ర ప్రభుత్వమువారు అప్పుడప్పుడు కరువు భత్యమును పెంచుతూ వుంటారు. జి.వో. (పి) నెం. 163 Fin & Plg., (FW : PC – I) Dept. తేది 20-5-1996 ప్రకారము 1-1-96నుంచి ఈ దిగువ విధముగా కరువు భత్యము యివ్వబడుచున్నది.

	జీతము 1993 పే స్కేలు ప్రకారము	D.A. కరువుభత్యము
1.	Rs. 6,380/- వరకు	35.75%. జీతముపై అయితే యీ మొత్తము Rs. 2275/- పెరుగదు
2.	Rs. 6,380 – 9,820	30.38%. కనీసము Rs. 2,275/- మరియు గరిష్ఠము Rs. 2,940/-
3.	Rs. 9,820/-కు పైన	27.30%. కనీసము Rs. 2,940/-

ఈ కరువుభత్యమును మూలవేతనముపై యిస్తారు. నూటికి ఇంత శాతము అనిపైన చూపిన ప్రకారము యిస్తారు. యిది అన్ని తరగతులవారికి, అన్ని ప్రాంతములకు అన్వయించును.

అర్చకత్వము - సుప్రీంకోర్టు తీర్పు

డి. శ్రీనివాసదీక్షితులు
తిరుమల

(గత సంచిక తరువాయి)

పేరా 117 : ఆ ప్రకారం ఆగమములు వేద సాంప్రదాయములతో పాటు ఎదిగిన సాంప్రదాయ వాహినులు. పూర్వ ఆగమ గ్రంథములు చాలా పురాతన మైనవి. అవి వేదవిహిత మైనవి అయితే భగవంతుని విగ్రహారాధన రూపములో చెప్పినవి. వేద సాంప్రదాయములో చాల తక్కువ మంది ఈ కర్మలు ఆచరించెడివారు. కాని ఆగమములలో కర్మల ద్వారా వారు కోరిన మూర్తిని గోచరింప జేసుకొనుచున్నారు. కర్మలలో పాల్గొనుటకు స్త్రీలకు, శూద్రులకు వేదములు నిషేధములు పెట్టినది. కాని ఆగమములు అందరికీ దేవతార్చన చేసికొను అవకాశములు కల్పించినది. పరిశుద్ధత, మంచినడవడిక, భక్తి, అంకితమైన భావము ఆగమములో నొక్కి వక్కాణించబడినవి. మహాభారతములో యిట్లు చెప్పబడినది:

నజాతిర్నతు కులం తాత నస్వాధ్యాయో నచ శ్రుతమ్ కారణాని ద్విజత్వస్య వృత్త మేవహి కారణమ్॥

"జాతి వలనగాని కులమువలన గాని వేదాధ్యయనము వలన గాని, వినుటవలన గాని బ్రాహ్మణత్వమునకు కారణము కాదు. అతని పని విశిష్టత వల్లనే కల్గును."

పేరా 118 : వైష్ణవములో పాంచరాత్రము, వైఖానసము అని ఆగమములు రెండు విధములు. వైఖానసము వేద సాంప్రదాయుననుసరించియు, రెండవది తంత్ర పద్ధతి ననుసరించియు యుండును. దేవాలయములలో ఎక్కువ అధికారముల కొరకు, ఎక్కువ జీత భత్యాల కొరకు వైఖానసులు, పాంచరాత్రులు తగాదాలు పడుతూ వుంటారు. మత విషయములలో వైఖానసులు పాంచరాత్రాగమములలోని సమాచారము కొఱకు చూస్తారు. వైష్ణవులు పాంచరాత్రాగమ ప్రామాణ్యమునకు ఎంతయో ఋణపడి యున్నారు. ఆగమములలో రెండు రకముల పూజావిధానము చెప్పబడినది. ఒకటి "స్వార్ధ" అనగా తన కొఱకు యింటిలో చేసుకొనునది. రెండవది "పరార్ధ" అనగా ఇతరుల కొఱకు దేవాలయములలో చేయునది. పూజారిగా అర్హత పొందుటకు దీక్ష పొందవలెను. దీనిపై ఆగమములలో వివరించబడినది. స్వార్ధ పూజ చేయుటకు ఉపదేశము పొందిన ఎవరైననూ పనికి వచ్చుదురనియూ, పరార్ధపూజ ఆలయములలో చేయుటకు వంశ పారంపర్యముగా వచ్చు అర్చకులకే అర్హత కలదనియూ కొన్ని ఆగమములు

చెప్పుచున్నవి. కృష్ణమాచార్య వైఖానస, పాంచరాత్ర విధానములను హేతు బద్ధముగా చెప్పినారు.

పేరా 119 : పై చెప్పబడిన వైఖానస సాహిత్యమును బట్టి ఈ దిగువ చెప్పబడిన ప్రధాన లక్షణములు తెలుస్తాయి.

పేరా 120 : దేవాలయములు రాజులు లేక యజమానులు నిర్మించిరి. విష్ణ్వార్చనకుగాని శివార్చనకు గాని అర్చకులుగా ఆయా శాఖలనుంచి విశ్వాసము, భక్తి, శ్రద్దలుగలవారిని, మంచి శీలము, చిత్తశుద్ధిగలవారిని నియమించిరి. అతను సంపూర్ణ వ్యక్తిగా శాస్త్రములో విజ్ఞానము, క్రియా కలాపములో అనుభవము, చక్కని పఠనము, పద్ధతి ప్రకారము క్రమము తప్పక పూజ చేయుట, అభిజ్ఞానము, తాదాత్మ్యత కలిగి యుండవలయును. అర్చకునిగా పనిచేయు హక్కు యావజ్జీవితాంతము వున్నట్లు కన్పించుచున్నది. అర్చకుల కుటుంబములలో అర్చకత్వము క్రమబద్ధము చేయబడి వారు విశ్వాసముతోను, భక్తితోను, ఆగమాధ్యయనము చేసి, దీక్షవహించి చేయుచున్నారు. వాళ్ళు వంశపారంపర్యగా వచ్చుచూ సద్వర్తనతో యుంటూ, దుర్వర్తన గల వారు తొలగించబడుతూయున్నారు. వంశపారంపర్యగా వచ్చు వారసత్వం ముఖ్యమైన నియమము కాదు. అర్చక కుటుంబములలో మనుష్యులు లభ్యము కానందున, యితరులు కూడ అర్హులు అగుదురు. సాధారణముగా వారసులకు అర్చకత్వ వారసత్వము వారి జీవితాంతము వరకు వారి అభీష్టమును బట్టి యుండును. కొన్ని సందర్భములలో అవే గోత్రమునకు సంబంధించిన వారు, లేనిచో గురువు యొక్క శిష్యులు, యితరుల కూడ పూజారులుగా నియమింపబడుదురు. ఆలయ భూముల నుంచిగాని, భక్తుల కానుకలనుంచి గాని వచ్చు ఆదాయమును పూజారి తనకు, తనకుటుంబమునకు, ఆలయ ఖర్చుల కొఱకు వినియోగించును. దీని ముఖ్యోద్దేశ్యము ఏమంటే అర్చకునికి కుటుంబ బాధలుగాని, యితర కోరికలు గాని లేకుండా చేసి అతని కాలమును అంకిత భావముతో పూర్తిగా స్వామివారికి పూజలు చేయువిధముగా యుంచుటయే, సాధారణముగా, ఆగమశాస్త్రము, సంప్రదాయములలో సముచిత జ్ఞానము కలవారు, అదే మత విశ్వాసము పాటించుచూ, అదే శాఖకు చెందినవారై అదే దేవాలయములోగాని, అదే మాదిరి ఆలయములలోగాని వుందురు.

పేరా 121: రాజ్యాంగములోని ఆర్టికల్స్ 25 మరియు 26 సిద్ధాంత విషయములను రక్షించునవి మాత్రమే కాదు. అవి మత పరమైన చర్యలను కూడ చూచును. గనుక పూజా విధానము వాటి నిర్వహణలు ఏవైతే మతములలో అంతర్భాగముగా వున్నవో వాటికి కూడ పూచీ యిచ్చును. ఉభయ పార్టీల తరపు న్యాయవాదులు

ఏ శేషమ్మాళ్ కేసు తీర్పుపై ఆధారపడినారో ఆ కేసు తీర్పులో భక్తుల విశ్వాసము కాపాడుటకు ఆలయములలో విగ్రహారాధన ప్రాముఖ్యతను గుర్తించి ఈ కోర్టువారు ఆయా ఆలయములలో వివిధ మతకర్మలు చక్కని మంత్రోచ్చారణతో చేయవలయునని చెప్పిరి.

ఈ కోర్టు అర్చకుని ప్రాముఖ్యతను కూడ గుర్తించి అర్చకుడు క్రమ శిక్షణ పాటించుటతో పాటు సాంప్రదాయము, వాడుక, ఆగమ కట్టుబాట్లు, కూడా పాటించవలయునని గుర్తించినది. శ్రీ పి.ఆర్. రావు న్యాయవాది (గవర్నమెంటు తరపున) కూడా ఈ విషయములలో బేధించలేదు.

పేరా 122 : ముఖ్యమైన విభేదము ఆనువంశికముగా అర్చకునికి కలుగు ఉత్తరాధికారము పైననే. యిప్పుడు సమస్య ఏమంటే అర్చకత్వము చేయుటకు వంశపారంపర్యముగా వచ్చుచున్న హక్కును రద్దు పఱుచుట యనునది మతము యొక్క అఖండ భాగమా ? (Integral part of the religion)

(రచయిత అభిప్రాయము - శరీరములో కళ్ళు, ముక్కు, నోరు అనునవి. (integral part of the body) అనగా శరీరము యొక్క సంపూర్ణతకు భాగములు అంటాము. అలాగే మతము యొక్క సంపూర్ణతకు లేక అఖండతకు అర్చకత్వముగాని, అర్చకుడుగాని భాగమా కాదా అనేది అచ్చటచ్చట చర్చించబడినది. ఈ పదము (Integral part of the religion) అనే దాని నిర్ధారణ పైననే కేసు ఆధారపడియున్నదని చెప్పవచ్చును. తీర్పును అనువాదము చేయుట చాల కష్టము. సులభముగా అర్థమగుట కొఱకు (Integral part of the religion) అను దానికి ఎన్నోపదములు పరిశీలించగా "మతములో అంతర్భాగము" అను పదము బాగున్నట్లు తోచినది. యింతకంటె మంచి పదములు వుండవచ్చును. వంశపారంపర్య అర్చకత్వముగాని, అర్చకుడుగాని (Integral part of the religion) అని నిర్ధారణ చేయగల్గినచో భారత రాజ్యాంగము రక్షణ నిచ్చును.)

(సశేషము)

వికసన తాంబూలము

ది. 27-11-1996 స్వస్తిశ్రీ ధాత నామ సంవత్సర కార్తీక బహుళ విదియ బుధవారము బెంగుళూరు బసవన్న గుడి, వెరంజి ఆంజనేయస్వామి వారి ఆలయమునందు శ్రీ రాముల వారి సన్నిధి యందు శ్రీ వికసనాచార్యులవారి వుత్సవమూర్తి ప్రతిష్ట జరిగినది. ఈ శుభ సందర్భమున శ్రీ మాన్ అర్చకం లక్ష్మీ నారాయణాచార్యుల వారిచే శ్రీ వైఖానస పత్రికకు రూ. 50/-లు సమర్పించబడినది.

తుఫాను బాధితులకు సహాయం

ఉభయ గోదావరి జిల్లాలలో ది. 6-11-96న సంభవించిన పెనుతుఫానుకు గురియైన వైఖానస కుటుంబాలను పలుకరించి మనకు తోచిన సహాయం వారికి అందించాలనే సద్భావంతో ది. 16-11-96న కోనసీమలో పర్యటించి 50 కుటుంబాలకు సహాయ మందించిన విషయం మన పాఠకులకు విదితమే కదా.

రెండవ విడతగా, శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ - తిరుమల, శ్రీ వైఖానస మహామండలి - విజయవాడ, శ్రీ వైఖానస మహామండలి - మచిలీపట్నం, శ్రీ వైఖానస యూత్ ఫోరం - విజయవాడ, శ్రీ వైఖానస యూత్ ఫోరం - భాగ్యనగర్ సంస్థల తరపున డాక్టర్ పెద్దింటి సీతారామ భార్గవ, శ్రీ K.V.S.R.N. ఆచార్య, శ్రీ K. అనంతాచార్యులు, శ్రీ P.సత్యనారాయణా చార్యులు, శ్రీ పాణంగపల్లి సీతారామాచార్యులు, శ్రీ పెద్దింటి నరసింహాచార్యులు, డాక్టర్ వి. రామకృష్ణమాచార్యులు, డాక్టర్ దీవి శ్రీనివాస కృష్ణ, శ్రీ అగ్ని హోత్రం చక్రధరాచార్యులు, శ్రీ A. గోపాల్, శ్రీ పెద్దింటి రాంబాబు గార్లు కలిసి, ది. 25-12-96న రాజమండ్రి, పెదపూడి, కోరంగి, భైరవపాలెం, పి. మల్లవరం, ఇంజరం, కాపులపాలెం, ఇంద్రపాలెం, నీలపల్లి, యానాం, కోలంక, కుయ్యేరు, శివల, ఎర్ర పోతవరం, పిల్లంక, మసకపల్లి, కపిలేశ్వరపురం, వెల్ల, నరసాపురపుపేట, ఏడిద, మండపేట, ఇలపర్రు, కొత్తూరు గ్రామాలను సందర్శించి వారికి కలిగిన నష్టాన్ని, కష్టాన్ని విచారించి ముమారు నలుబది కుటుంబాల వారికి ఉడుతాభక్తిగా కొంత ఆర్థిక సహాయాన్ని, వస్త్ర సహాయాన్ని చేసినారు.

ఈ సహాయ కార్యక్రమంలో నడుం కట్టి ముందుకు వచ్చిన వైఖానస సంస్థలను, వారికి విరాళములు యిచ్చి సహకరించిన వైఖానసులను పత్రికా ముఖముగా అభినందించుచూ వారికి మా కృతజ్ఞతలు తెలుపు చున్నాము.

విఖనస తాంబూలం

డాక్టర్ వేదాంతం రామకృష్ణమాచార్యులు, భానువాణీల ముద్దుల మనుమరాలు, శ్రీ తిరుమల మురళీధర్, రాధాసాయి దంపతుల పుత్రిక చి॥ **నవీన శ్రావణి** జన్మదినోత్సవము ది. 6-1-1997న జరిగిన సందర్భంగా చిరంజీవికి శుభాశీస్సులు అందిస్తూ విఖనస తాంబూలంగా రూ. 25లు సమర్పించారు.

భాగవత పద్యగాధావళి

దశావతారములు

(6) శ్రీ పరశురామావతారము

రచన:

శ్రీ కాలనాధభట్ట వీరభద్రశాస్త్రి

శ్రీ పరమశివపద సేవితునకు, భువి
క్షత్రవంశఛేద కామితునకు
కార్తవీర్య శౌర్య గర్వాపహారికి
భార్గవుపదములకు ప్రణతిజేతు 197

xxx

కన్యకుబ్జరాజుగాధి, అతనిపుత్రి
సత్యవతినామ సన్నుతాంగి
ఈడుజోడుకుదురు యింపైన వరునితో
పెండ్లిచేయనెంచె పేర్మితోడ 198

అంతలో బుచీకుడనుమునిరాగ; ఆ
గాధిరాజు ఋషిని గారవించి
పాదపూజసల్పెభక్తితోడను; సత్య
వతినిగాంచి మౌని వలుపుజెందె 199

మనసులోని కోర్కె మునిచెప్పగా విని
గాధిరాజు మిగుల కలతజెందె
అంతిపురములోని అతివ అడవిలోన
మనుట ఎట్లటంచు మధనపడియె 200

తనయనీయనన్న మునిశపించగలడు
అని యుపాయమొకటి తనకు తోచ,
రాజు కోరె మునిని వాజిసహస్రము
నలుపుచెవి వళ్ళుతెలుపు గలవి 201

మౌని దిగులు చెందె; కాని సరియటంచు
దిక్కులన్ని తిరిగి తిరిగి కడకు
పశ్చిమదిశనున్న వరుణుని దరిజేరి
అతడె యిచ్చునంచు అడిగెనిట్లు 202

ఒక్క చెవియె నలుపు ఒడలంత తెల్లగా
వెలయు గుఱ్ఱములొక వేయి నిమ్ము
గాధి రాజు కోరె కన్యశుల్కముగాను
నీకె చెల్లు వీటి నీయ గాను 203

వరుణుడిత్తుననియె వాజిసహస్రంబు
కన్యకుబ్జనగరి కంపెనన్ని
మాటయిచ్చినట్లె మౌనికి తనయకు
పెళ్లిచేసె రాజు వైభవముగ 204

సత్యవతియు మునితొ చనెనాశ్రమమునకు
పతికి సేవచేసె వలుపుజూపె
కలికిసేవ, ప్రేమ కలరిబుచీకుడు
ఆమెకోర్కెతీర్చు నడుగ మనియె 205

తల్లికొక్క సుతుని తనకొక పుత్రుని
కోరెకోమలాంగికూర్మితోడ
రెండు జలకలశము లిచ్చె మునివిడిగ
ఒకటి అత్తకొరకు ఒకటి సతికి 206

భార్య కలశజలము బ్రాహ్మణ తేజము
రాణికలశజలము రాచగుణము
తారుమారుచేసి త్రాగిరి పొరపడి
మౌనిచింతనొంది మార్చినిట్లు 207

రాజ సుతుడు యోగి రాజగుతధ్యము
తమకు కల్గు సుతుడు తపసియగును
పౌత్రుడమితరోష భావకుడై యొప్పు
ధాతరాత దీని దాట తరమె? 208

గాధిరాజసుతుడు గాధేయుడనబడె
విశ్వమిత్రుడంచు పేరుగాంచె
మొదట రాజ్యమేలె పిదప తపముచేసె
సప్తఋుషులలోన స్థానమొందె 209

xxx

సత్యవతి సుతుండు జమదగ్ని నాబడు
తాపసోత్తముండు ధార్మికుండు
అతని భార్య సుందరాంగన రేణుక
వారి కడసుతునిగ హరిజనించె 210

అతడె పరశురాముడవతారపురుషుడు
సకల విద్యలందు సన్నుతుండు
పరమశివుని గూర్చి ఘోరతపముచేసె
పరశువతనికిచ్చె హరుడుమెచ్చి 211

అమరలోకమందు అసురబాధలచేత
వేగలేక సురులు వేడుకొనగ
శివుని యాజ్ఞచేత దివికేగెభార్గవ
రాముడచట దునిమె రక్కసులను 212

xxx

కలహ భోజనుండు కంజాక్షుపౌత్రుడు
నారదముని చనెను హరిని చూడ
హరికరమున వెలయునట్టి సుదర్శన
చక్రముగని అడిగె సందియమున 213

విష్ణునాజ్ఞచేత వెడలిశత్రువు తల
ద్రుంచివత్తువుగద ఎంచి చూడ
శక్తి నీదియేన? శౌరిదా? ఎవరిది?
నాస్తవమును తెలియపర్చుమనియె 214

చక్రరాజమపుడు సంతత గర్వాన
బలమునాదె! ఘనత ఎలమినాదె!
అనగ, హరితలంచె వానిగర్వమణచ
భువిని మానవుడుగ పుట్టుమనియె 215

అతడె కార్తవీర్య అర్జనుడను రాజు
అద్భుతమగుశక్తులందినాడు
వేయి హస్తములతొ వెలసె దత్తాత్రేయ
వరమువలన పుణ్యఫలము వలన 216

వేటకొరకు రాజు అటవికేగి యచట
అలసిపోయె; తాపమధికమయ్యె
జామదగ్ని పర్ణశాలకేగగ, ముని
విందుచేసెవారి కందరకును 217

కామధేనుకృపతొ కమనీయ విందార
గించగల్గిరంచు గాంచెరాజు
దాని పైన మనసుదవిలి తోడ్కొనిపోయె
వలదటన్న మునిని బలిమితోసి 218

అంత పరశురాముడాగ్రహమొందెను
కార్తవీర్యునికడ కరగినాడు
ధేనువిమ్మనగను తానీయనని రాజు
పరశురాముతోడ పోరసాగె 219

అతనివేయికరములవలీల ఖండించె
గండ్రగొడ్డలి తన కరమునమర
రాజు శిరము నరికె రణభూమి నందున
అరిగె గోవుతోడ ఆశ్రమముకు 220

పాతకము నృపతినిపరిమార్చ; కావున
తీర్థయాత్ర సల్పతండ్రి తెల్పె
తండ్రి యానతితలదాల్చి భార్గవుడు తా
తీర్థయాత్ర చేసి తిరిగి వచ్చె 221

xxx

అణుదినంబు రేణుకరగు గంగజలము
తెచ్చుటకును ఒక్క దినముగాంచె
సుందరాంగుడైన గంధర్వరాజును
జలకమాడుచుండ సతులతోడ 222

వారి సరసములను వారిమురిపెములు
తీరుగాంచుచుండ తెలియలేదు
చాలపొద్దు గడువ జంకొంది జలముతో
ఆశ్రమమునకేగె ఆత్రపడుచు 223

జరిగిన విషయంబు జమదగ్ని గ్రహియించె
ఆమెపైన కోపమందె సుతుల
గాంచి తల్లిశిరము ఖండించమనియెను
వెరచినారు వారు ఘోరమనుచు 224

పరశురాముడొకడె పరశువు చేగొని
తల్లితలను నరికె తల్లడిలక
మెచ్చి జనుకుడు వరమిత్తు అడుగుమన
తల్లిప్రాణమడిగె తడుముకొనక 225

జామదగ్ని ఎంతొ సంతోషమందెను
భార్యనుక్షమించి ప్రాణమిచ్చె
తండ్రి తృప్తినొందు ధర్మము పాటించె
పరశురాముడట్లు పాటవమున 226

కార్తవీర్య సుతులు కక్షసాధించగ
పరశురాముడడవి కరిగినపుడు
దండువెడలిరిజమదగ్ని ఆశ్రమముకు
మౌనిశిరము త్రుంచి మరలినారు 227

దారుణంబుగాంచి తల్లి ఆక్రోశించె
రామ! పరశురామ! ధర్మటంచు
ఇరువదొక్కసార్లు ఎలుగెత్తిపిల్చెను
ఘోరమారణంబు జరిగెనంచు 228

పరశురాముడంత పర్ణశాలకు రాగ
తండ్రి మరణవార్త తల్లి తెలిపె
ఆగ్రహంబు జెందె అతిభీకరంబుగ
పరశువును ధరించి పయనమయ్యె 229

కార్తవీర్య సుతుల కాలుని కడకంపె
ధరణియంత తిరిగి యిరువదొక్క
సార్లు రాజవంశ సంతతిని వెతకి
వారిని హతమార్చె దారుణముగ 230



రక్తమేరులయ్యె రాజులు మరణించ
తండ్రి శిరము జేర్చె తనువు నందు
అతని మహిమచేత బ్రతికిన జమదగ్ని
సప్తఋుముల సరస స్థానమొందె 231

భువిని దుష్టులైన భూపతులందరి
దునిమి అవని బరువు తొలగజేసె
తానుగెల్చినట్టి ధరణిని కశ్యప
మునికి భార్గవుండు దానమిచ్చె 232

× × ×

దశరథమహారాజ తనయుడు శ్రీ రామ
చంద్రుడు మిథిలశివధామెత్తి
విరిచి జనకసుతను పెండ్లాడెననివిని
భార్గవుండు రోషభరితుడయ్యె 233

శివధనువును విరిచి సీతను చేపట్టి
నట్టిజెట్టివీవ? అట్టులైన
ఇదియె విష్ణు ధనువు ఎక్కుపెట్టుము దీని
నంచు పరశురాముడతనికిచ్చె 234

విల్లు తీసుకొనెడివేళలో భార్గవ
రాము శక్తి తొలగి రాముజేరె
మదిని రోషమణగ మాహేంద్రగిరిపైన
తపముచేయనెంచి తరలిపోయె 235

× × ×

ద్వాపరయుగమందు ప్రఖ్యాతవిలుకాండ్రు
భీష్మకర్ణుల గురువితడు; మరియు
బ్రహ్మతేజమందు రాజసమొప్పారు
భవ్యచరితుడైన భార్గవుండు 236

(వచ్చేనెల శ్రీ రామావతారం)

రాజపోషకులు

శ్రీమాన్ వింజరపు శ్రీనివాస్, ఏలూరు
శ్రీమన్ డా॥ పెద్దింటి శీతారామ భార్గవ, తల్లీపిల్లల వైద్యశాల, కోరుకొండ
శ్రీమాన్ అగ్నిహోత్రం రంగాచార్యులు, వాణీప్రెస్, విజయవాడ-2
శ్రీమన్ డా॥ దీవి కోదండ రామాచార్యులు, వణుకూరు
శ్రీమాన్ డా॥ వేదాంతం రామకృష్ణమాచార్యులు, వైద్య సేవా సదనం, విజయవాడ-3
శ్రీమాన్ కె.వి.యస్.ఆర్.యన్. ఆచార్యులు, శ్రీ సాయిదుర్గా ఫ్యాషన్ జ్యూయలర్స్, రాజమండ్రి
పోషకులు : శ్రీమాన్ గోవర్ధనం వెంకట నాధాచార్యులు, ద్వారకా తిరుమల
జీవిత సభ్యులు : శ్రీ పెద్దింటి అనంతాచార్యులు గారు, యల్.ఐ.సి. ఏజంటు, యానాం

విఖనో మునీంద్రవాణి

(గత సంచిక తరువాయి)

తృతీయ: ఖండ:

26. బ్రహ్మచారులు నాలుగు విధములు

27. వారు గాయత్రులు, బ్రాహ్మ, ప్రాజాపత్య, నైష్ఠికులు

28. గాయత్ర బ్రహ్మచారి యనగా ఉపనయనము తర్వాత మూడు రోజులు ఉప్పుకారము తినక గాయత్రీ మంత్రమును పఠించి సావిత్రి వ్రతమును పూర్తియగువరకు చేయువాడు.

29. బ్రాహ్మ బ్రాహ్మచారి యనగా సావిత్రి వ్రతము పూర్తి చేసిన పిమ్మట పతితులు కాని గృహస్థుల యిండ్లలో భిక్షాటనము చేయుచూ, వేద వ్రతముల నాచరించుచూ, గురుకులమునందు పండ్రెండు లేక యిరుపది సంవత్సరములుండి అన్ని వేదములను గాని, రెండు వేదములు గాని, ఒక వేదము గాని స్వసూత్రముతో సహా చదివి గృహస్థాశ్రమమును స్వీకరించువాడు.

30. ప్రాజాపత్య బ్రహ్మచారి యనగా స్నానమాచరించి నిత్యకర్మలు చేయుచూ బ్రహ్మచర్య మవలంబించుచూ నారాయణ పరాయణుడై, వేదములు, వేదాంగముల అర్థమును విచారించి భార్యను స్వీకరించువాడు.

31. ప్రాజాపత్య బ్రహ్మచారిగా మూడు సంవత్సరములు దాటి ఉండరాదని ఋషులు చెప్పుచున్నారు.

32. నైష్ఠిక బ్రహ్మచారి యనగా కాషాయ వస్త్రముగాని, ధాతు వస్త్రముగాని, కృష్ణాజినము గాని, నార వస్త్రము గాని ధరించి, జడలను గాని శిఖను గాని ధరించి మేఖలము దండము యజ్ఞోపవీతము కృష్ణాజినము ధరించి బ్రహ్మచారి, శుచియై, ఉప్పుకారములను తినక, అవసాన కాలము వరకు గురుకులము నందుండి, భిక్షాటనముచే భుజించుచూ యుండువాడు.

నము : విద్యార్థి దశలో ఆచరించవలసిన ధర్మములు తెలియుము.

సశేషము

సేకరణ : దివి విఖనసాచార్యులు - తిరుపతి

చందాదారులకు విజ్ఞప్తి

'శ్రీ వైఖానస పత్రిక' నిర్వహణకై మీరందిస్తున్న సహకారానికి ధన్యవాదాలర్పిస్తూ 1997 ఫిభ్రవరి మాసంతో అంతమయే మీ చందాను పునరుద్ధరించవలసినదిగా కోరుచున్నాము. సంవత్సర చందా రూ. 60/- మనియార్డరు ద్వారా గాని బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా గాని వెంటనే చెల్లించి మాకు చేదోడు వాదోడుగా నిలవవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. పత్రిక చిరునామా గల మనియార్డరు ఫారం సంచికతో పంపుతున్నాము.

- సంపాదక వర్గము

BOOK – POST

PRINTED BOOK

TO _____

_____

_____

Edited, Printed & Published by D. Vikhanasacharyulu,
Secretary, Sri Viakhanasa Divya Sidhanta Vivardhini Sabh
Tirumala. Printed at Vani Press, Vijayawada - 520 002.

శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

'భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్"

వ్యవస్థాపకులు : కీ॥శే॥ "బాలకఫానిధి" దీవి శేషాచార్యులు

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధనీ సభ, తిరుమల వారిచే ప్రచురింపబడుచున్నది.

సంపాదకులు : దీవి విభనసాచార్యులు

సంపుటి : 1 ఫిబ్రవరి 1997 సంచిక - 12



మంగళాద్రి స్థిత శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి

సంపాదకులు :

దీవి విఖనసాచార్యులు

ఉప సంపాదకులు :

వేదాంతం రామకృష్ణమాచార్యులు

అగ్నిహోత్రం రంగాచార్యులు

సంపాదకవర్గ సభ్యులు :

A. శ్రీనివాసాచార్యులు

దీవి వెంకట్రామాచార్యులు

A.Y. నరసింహాచార్యులు

P. వెంకట రమణాచార్యులు

చందా వివరములు

మహారాజ పోషకులు	రూ.5000/-
రాజపోషకులు	రూ.2500/-
పోషకులు	రూ. 1116/-
జీవిత చందా	రూ. 500/-
సంవత్సర చందా	రూ. 60/-
విడి పత్రిక	రూ. 5/-

ప్రకటన రేట్లు

లోపలి పేజీలు -

పూర్తి పేజి రూ. 400/- బ్లాక్ ఇంక్

అర పేజి రూ. 250/- ,,

విషయసూచిక

		పేజి
1.	సంపాదకీయం	1
2.	ఆగమ విద్యార్థులకు ప్రశ్నోత్తరములు	3
3.	ఆగమ పరీక్షల G.O.	5
4.	రాఘవాచార్యులుగారి జీవిత విశేషాలు	7
5.	గాయత్రీ మంత్రము	9
6.	ప్రకాశం జిల్లా వైఖానస సమావేశం - వనితా విభావరి	12
7.	అర్చకుల జీతాలపై రివ్యూ పిటిషన్	13
8.	అర్చకుల జీత భత్యాలు	14
9.	దేవాలయ చట్టాలు	17
10.	దేవాలయములు - నృత్తము	21
11.	తోడు - నీడ	24
12.	విఖనస తాంబూలములు	26
13.	శ్రద్ధాంజలి	27
14.	తుఫాను బాధితుల విరాళములు	28
15.	భాగవత పద్యగాథావళి	29

ఈ పత్రికలోని రచయితల అభిప్రాయములు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గాని, సంపాదవర్గము గాని, శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ వారు గాని వాటికి బాధ్యత వహించజాలరు.

ఉత్తర, ప్రత్యుత్తరములు, వ్యాసములు, చందాలు, వగైరా పంపవలసిన చిరునామాలు :

శ్రీ వైఖానస పత్రిక

S.V.D.S.V. సభ కార్యాలయం

రింగురోడ్డు - తిరుమల

చిత్తూరు జిల్లా - 517 504

శ్రీ వైఖానస పత్రిక

వైద్య సేవాసదన్,

రాజ్ యువరాజ్ ఎదురుగా

గాంధీనగర్, విజయవాడ - 520 003



శ్రీ వైఖానస పత్రిక

మాస పత్రిక

"భక్త్యా భగవంతం నారాయణమర్చయేత్"

సంపుటి 1 | ఫిబ్రవరి '97 | సంచిక 12

సంపాదకీయం

ఈ సంచికతో శ్రీ వైఖానస పత్రిక పునర్ముద్రణ ఒక సంవత్సరము నిండుచున్నది. క్రితం సంవత్సరము పత్రిక ముమారు 600 మంది చందాదారులతో ప్రారంభించబడినది. గత సంవత్సర కాలంలో అధికముగా 200 మంది మాత్రమే చందాదారులుగా చేరినారు. యిది అంతగా పురోగమించ లేదనే చెప్పవచ్చును. పత్రికకు ప్రభుత్వము వారి అనుమతి, పోస్టల్ డిపార్టుమెంటు వారి నుంచి తగ్గింపు పోస్టేజికి వుత్తరువులు రాకపోవుటచే ప్రతి పత్రికకు పోస్టేజి ఒక రూపాయి అగుచున్నది. ప్రకటనలు కూడ చాల తక్కువగా వచ్చుచున్నవి. యీ సంవత్సరకాలంలో పత్రిక Rs. 25,000/- నష్టముతో నడుపబడినది. శ్రీ వైఖానస దివ్యసిద్ధాన్త వివర్ధినీ సభ, తిరుమల వారు ఈ పత్రికను నడుపుచున్నందున ఈ నష్టమును సభవారు భరించవలసి వచ్చినది.

ఈ 20వ శతాబ్దములో ఈ పత్రిక మొదటగా ఈగావారిపాళెం, కీ॥శే॥ దీవి శేషాచార్యులు గారు 1918లో ప్రారంభించి కొంతకాలము నడిపినారు. ఆర్థిక పరమైన యిబ్బందులవల్ల పత్రికను నడుపలేక నిలిపినేసినారు. ఆ తర్వాత 1980సం॥లో శ్రీ పెద్దింటి అప్పలాచార్యులు గారు, శ్రీ Ch. B. R. K. ఆచార్యులుగారు అమలాపురం నుంచి ఈ పత్రికను ప్రారంభించి నడిపినారు. కొంతకాలము తర్వాత ఆర్థిక యిబ్బందుల వల్ల కొనసాగించలేకపోయినారు. మూడవ ప్రయత్నముగా ఈ సభవారు ఈ కార్యభారమును వహించినారు. 1996 సం॥ మార్చిలో కీ॥శే॥ శ్రీమాన్ పార్థసారథి భట్టాచార్యులవారి శతజయంతి సందర్భముగా మొదటి సంచికను విడుదల చేసినారు. తదాది పాఠకుల అభిప్రాయములను, వైఖానస సోదరుల సలహాలను తీసుకొనుచూ క్రమ క్రమముగా అభివృద్ధి చేయుచున్నారు. యింకనూ ఎంతో అభివృద్ధి పరచవలసి యున్నది.

లాభ నష్టములను పరిగణించక పత్రికను ఎంతకాలము నిర్వహించగలము ? చందాదారులు ఎక్కువగా యున్నచో నష్టముతో పత్రిక నడిపినను పదిమంది కొరకు చేయుచున్న సేవగా తృప్తి కలుగుతుంది. గనుక చందాదారులుగా పాతవారు తిరిగి రెన్యూ చేయుటయు, కొత్తవారు చేరుటయు అవసరము.

ఈ సంవత్సర కాలములో పాఠకుల వద్ద నుంచి వచ్చిన సలహాలు, విమర్శలు ప్రయోగాత్మకముగా యుండి చక్కని అభిప్రాయములు అందించినవి. వ్యాస రచయితలు

కూడ విభిన్న అంశములపై మంచి వ్యాసములు పంపినారు. ఒక ప్రక్క ప్రోత్సాహము కనుపించు చున్నది. మరొక ప్రక్క చందాదారులు పెరుగుట లేదు. ప్రకటనలు లోపల పేజీలలో అరపేజి చొప్పున నెలకు ఆరు ప్రకటనలు వచ్చినచో ఆర్థిక పరిస్థితికి చేయూత నిస్తుంది. అనగా స్తోమత గల దేవాలయముల ద్వారా గాని, వైఖానసుల వైద్య శాలల ద్వారా గాని, వ్యాపారస్థుల నుండి గాని ప్రకటనలు చేయించవచ్చును. యిది ఆయా ప్రాంతములలో నున్నవారు శ్రద్ధ తీసుకున్న సులభముగా యుండును.

విషయము తెలియుట కొరకు ఈ క్రింది వివరములు యిచ్చు చున్నాము.

A) పత్రికకు చందాదారులు ఏయే ప్రాంతముల వారెంత మందియో చూడుము.

1. కృష్ణాజిల్లా	163 మంది	2. గుంటూరు జిల్లా	143 మంది
3. పశ్చిమ గోదావరి	133	4. తూర్పుగోదావరి	114
5. ప్రకాశం	64	6. విశాఖపట్టణం	19
7. చిత్తూరు	18	8. ఖమ్మం	18
9. నల్గొండ	17	10. హైదరాబాదు	27
11. నెల్లూరు	12	12. వరంగల్	8
13. అదిలాబాద్	1	14. విజయనగరం	1
15. శ్రీకాకుళం	3	16. కరీంనగర్	4
17. అనంతపూర్	2	18. మద్రాసు	6
19. కర్నాటక	10	20. ఢిల్లీ	1
21. మహారాష్ట్ర	1	22. ఉత్తరప్రదేశ్	1
23. మధ్యప్రదేశ్	1	24. రాజస్థాన్	1

B) ఈ సంవత్సరకాలములో పత్రికకు వ్యాసములు పంపి ప్రోత్సహించిన రచయితల వివరము (జిల్లాలవారీగా)

1. చిత్తూరు జిల్లా	5 మంది	2. నెల్లూరు	2
3. ప్రకాశం	5	4. గుంటూరు	9
5. కృష్ణా	17	6. పశ్చిమ గోదావరి	3
7. తూర్పుగోదావరి	8	8. శ్రీకాకుళం	2
9. హైదరాబాదు	1	10. నల్గొండ	3

దీనిని బట్టి రాష్ట్రములోను, దేశ వ్యాప్తముగాను చందాదారులు గలరు. చాల జిల్లాల నుంచి వ్యాసములు పంపుచున్నారు. యింకనూ పెరుగుటకు అవకాశములు కన్పించు చున్నవి. రాబోవు సంవత్సరములో ఎక్కువమంది చందాదారులు చేరియూ, ఎక్కువ మంది చక్కని వ్యాసములు పంపియూ పత్రికను ప్రోత్సహించవలసిందిగా మనవి చేయు చున్నాము.

D. వికనసాచార్యులు

ఆగమవిద్యార్థులకు ప్రశ్నోత్తరములు

పరాంకుశం శ్రీనివాసాచార్యులు - వావిళ్ల

1. భగవత్పాదోదక లక్షణమెట్టిది ?

అర్చక లక్షణము, పూజా లక్షణము లిత్యాదులున్నట్లుగానే భగవత్పాదోదకమైన తీర్థగ్రహణమునకు లక్షణ మున్నది. స్వామి తీర్థ జలాన్ని గ్రహించడానికి ఆర్యులొక ప్రమాణపద్ధతిని చెప్పియున్నారు.

శ్లో॥ "వస్త్రం చతుర్గుణీకృత్య । పాణౌపాణినివేస్యచ ।
తస్మిన్తీర్థం ప్రతిష్టాప్య । త్రిః పిచేద్బిన్దుర్జితమ్ ।"

వస్త్రాన్ని నాల్గు మడతలుగా చేసి, పాణియందుంచి (ఎడమ) దానిపై (కుడి) పాణి నుంచి దాని యందు భగవత్పాదోదకముంచి మూడుసార్లు తీర్థమును స్వీకరించాలి. మిగిలిన జలమును వస్త్రమునకు అద్దుకొనవలయునని భావము. భగవత్పాదోదకము క్రిందపడుట త్రొక్కుట చేయరాదు. పై లక్షణాన్ని ప్రతి ఒక్కరు పాటించుట వల్ల భగవంతుని తీర్థజలము యొక్క మహిమను, పవిత్రతను తెల్సుకొన్నవారుగుదురని గ్రహీతము.

2. తీర్థ మంత్రార్థమును, దాని ప్రాముఖ్యతను తెల్పండి ?

శ్లో॥ సాలగ్రామ శిలావారి పాపహారి విశేషతః
ఆజన్మకృత పాపానాం ప్రాయశ్చిత్తం దినేదినే ।
అకాల మృత్యుహరణం సర్వవ్యాధి నివారణమ్
సమస్త పాపక్షయకరం శ్రీ విష్ణు పాదోదకం పావనం శుభమ్ ॥

విష్ణుదేవతార్చనలో ప్రతినిత్యము ధ్రువమూర్తులకభిషేకము సాధ్యము కాదు. కావున స్నపన మూర్తులనగా సాలగ్రామములకు నిత్యమభిషేకాది, ఉపచారాదులను గావించి తజ్జలమును తీర్థగ్రహణముగా స్వీకరించుటే సంప్రదాయము. అందువలననే "సాలగ్రామశిలావారి పాపహారివిశేషతః" సర్వ పాపాలను పోగొట్టి విశేష పుణ్యాన్ని కల్గించే ఆ తీర్థజలమే సకల దోషపరిహారముగావించును. సాక్షాద్విష్ణురూపులైన సాలగ్రామములతో నింపిన ద్రవ్యములనగా తీర్థమును స్వీకరించుట వల్ల "జన్మ జన్మల పాపములు నశించి, దాని ప్రత్యామ్నాయముగా, ప్రాయశ్చిత్తమునొనరించుటకై దినదినమీ తీర్థ గ్రహణాన్ని సేవించుటే పుణ్యప్రదము. మరియు అకాల మరణము - సర్వ వ్యాధులను నివారించునది. సర్వ పాపములను పోగొట్టునదైన" ఈ విష్ణు పాదోదకము (తీర్థము) సేవించుటవల్ల

సర్వులకు సకల శుభములు కల్గుతాయని పరమార్థము, శాస్త్రసమ్మతమని గ్రహించవలయును.

తీర్థ వినియోగము :

3. తీర్థ వినియోగ క్రమమును తెల్పి, శ్రీపాద తీర్థమహిమను వివరించండి ?

శ్లో॥ అర్చనాన్తే తులసీ తీర్థ మర్చకః ప్రథమంపిబేత్
యతీనాం విష్ణు భక్తానామితరేషాం ప్రదాపయేత్॥

పూజానంతరము తులసీ సంయుక్త తీర్థ గ్రహణమును ప్రథమంగా నర్చకుడు స్వీకరించాలి. అది ప్రథమ కర్తవ్యముగా గ్రహించాలి.

"అన్యధా వినియుక్తా చే త్తత్పూజా నిష్ఫలాభవేత్-"

అట్లుగాక ఇతరులకు వినియోగించిన తర్వాత స్వీకరించిన, చేసిన పూజా ఫలం నిష్ఫలమవుతుందని ప్రమాణము. అర్చకుడు మొదట తీర్థం గ్రహించిన తర్వాత యతీంద్రులకు - విష్ణు భక్తులకు - తర్వాత ఇతరులకు ఈ తీర్థ వినియోగముగావించుట అర్చకుడు గమనించి ఆచరించవలెను.

శ్రీపాద తీర్థమహిమ : శ్రీమన్నారాయణుని పాదతీర్థము - గ్రహించుట వలన పవిత్రత, కల్గుతుంది.

అవిద్యామూలనాశాయ । జన్మ కర్మ నివృత్తయే ।
జ్ఞాన వైరాగ్యం సిధ్యర్థం । విష్ణు పాదోదకం శుభమ్ ॥

అవిద్య - అజ్ఞానము - జన్మలోగావించిన కర్మఫల నివృత్తి - జ్ఞానము - భగవత్సాన్నిధ్యము కల్గుతుందని తీర్థమహిమభివర్ణితమైనది. కావున స్వామి తీర్థమును పవిత్రముగా భావించు భక్తునకు సర్వులకు మోక్షము సిద్ధించునని తెలియునది.

4. తులసీ భక్షణా వశ్యకత ఎట్టి ?

విష్ణు పాదోద్భాసితమైనది, విష్ణుదేవుని కత్యంత ప్రీతిపాత్రమైనది తులసీదళము. అట్టి తులసీభక్షణం అర్చనానంతరం స్వీకరించటం సర్వపుణ్య ఫలప్రదమైనది.

శ్లో॥ తులసీ భక్షణం చైవ చాన్ద్రాయణశతాధికం
తస్మాత్సా పవిశుద్ధ్యర్థం తులసీం భక్షమేద్బుధః ॥

తులసీ భక్షణం వల్ల వందల కొలది చాన్ద్రాయణ వ్రతము లాచరించిన ఫలితము కల్గుతుంది. ఎట్టి పాపకర్మలను సయితము విమోచనము కల్గిస్తుందని, ఆరోగ్య ప్రదము - శుభప్రదమని తులసీ భక్షణాన్ని పండితులు వివరించినారు. కావున ప్రతిభక్తుడు తులసీ భక్షణావశ్యకతను గుర్తించి, తప్పనిసరిగా స్వీకరించాలి. అర్చకులు కూడా దీని ఆవశ్యకతను వివరించి, భక్తులకు స్వీకరించుటను ఆచరింప చేయుట వారి కర్తవ్యమని గ్రహించాలి.

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

ENDOWMENTS - Constitution of Advisory Board of Agama Pandits for conducting Agama (Archaka) Examinations - Orders - Issued.

REVENUE (ENDTS.II) DEPARTMENT

G.O. Ms. No. 970 Dated : 23–11–1996

Read the following :

1. G.O. Ms. No. 727, Revenue (Endts. II) Department dt. 22–4–78.
2. G.O.Ms.No. 377, Revenue (Endt. II) Department dt. 8–4–86.
3. From the Commissioner, Endowments Department, Hyderabad Rc. No. J4/9723/95 dt. 25–4–95.

ORDER :

In the circumstances reported by the Commissioner, Endowments Department, to his letter 3rd read above and in exercise of the powers vested under Rule 3 of the Rules issued in G.O.Ms. No. 727, Revenue (Endt. II) Department dt. 22–4–78, as amended in G.O.Ms.No. 104, Revenue dt. 15–9–78 and G.O.Ms.No. 2038, Revenue dated : 2–12–78, Government hereby constitute Advisory Board of Agama Pandits, for Conducting Archaka Examinations, for a period of three years with the following members who represent the Agama Sastra mentioned amongst the name of each person as detailed below :

Sl.No.	Name of the Pandit with address	Name of the Agama (subject)
1.	2.	3.
1.	Sri Oihala Narahari Sarma, Dharmapuri, Karimnagar Dist.,	Vaidika Agama (Smartha)
2.	Sri Pujyam Subrahmanya Sarma, Aduru (v), Razole (Tq) East Godavari Dist.,	Saiva Agama
3.	Sri Jeedikanti Varadacharyulu, Dhobhi Ghat, Tankbund, Secunderabad.	Pancharatra Agama

1.	2.	3.
4.	Sri Archakam Ramachandra Deekshitulu, H.No. 18, Byragi Patteda, Tirupathi, Chittoor dist.,	Vikhanasa Agama
5.	Sri Girirajachari, Principal Sanskrit College, Mantralayam, Kurnool Dist.,	Tantrasara Agama
6.	Sri M. Sankaraiah, Telugu Pandit Ibrahimpatnam, Ranga Reddy Dist.,	Veerasiava Agama
7.	Sri T. Anantha Swamy, Sri Anjaneya Swamy Devastanam, Kondagattu, Karimnagar Dist.,	Chattada Sri Vyshnava Agama (Satani)
8.	Sri Yanamandra Subramanya Ghana Pathi, Near Sai Baba Temple, A.S. Rao Nagar, Hyderabad.	Gramadevatha Agama
9.	Sri Gouribhotla Raghurama Sastry, Rimmoagodu, Gajwal (m) Medak Dist.,	Sanskrit
10.	Sri Valiveru Venkata Satyanarayana, 4–53, New Nagole Colony, Saroornagar (po) Hyderabad.	Jyothisha
11.	Sri Ramamandiram Chandra Mouli Sastri Jagityal, Karimnagar Dist.,	Dharmasasatram

Sr. Yanamandra Subrahmanya Chanapathi shall be the Chairman of the Advisory Board.

The sitting fee, Dearness Allowance and Travelling allowance payable to the Members shall be according to the rules issued to G.O.Ms.No. 727 Revenue dt. 22–4–1978 as amended from time to time.

(BY ORDER AND IN THE NAMES OF TEH GOVERNOR OF ANDHRA PRADESH)

J. RAMBABU

PRINCIPAL SECRETARY OF GOVERNMENT

(సేకరణ : వైఖానస యూత్‌ఫోరం, ఆంధ్రప్రదేశ్, భాగ్యనగర్ శాఖ.)

శ్రీమాన్ డాక్టర్ గంజాం రాఘవాచార్యుల వారి

జీవిత విశేషాలు

శ్రీమాన్ డాక్టర్ రాఘవాచార్యులు గారి వృత్తి వైద్యమైతే, ప్రవృత్తి సమాజ సేవ. వీరి వృత్తి ప్రవృత్తులు కలిసి మానవసేవ, మాధవసేవ, సమాజ సేవాకుసుమాల సుగంధ పరిమళం. ఒంగోలు పట్టనానికే కాక, ప్రకాశం జిల్లా దాటి, ఆంధ్రదేశమంతటా వ్యాపించింది.

శ్రీమాన్ గంజాం శేషాచార్యులు గారి దంపతులకు ది. 7-8-1907 సంవత్సరంలో శ్రీ చెన్నకేశవస్వామి ఆశీస్సులతో శ్రీ రాఘవాచార్యులు గారు జన్మించిరి. వీరి తండ్రితాతల నుంచి అనువంశీకముగా వైద్యవృత్తి వచ్చుచున్నందున, వీరు కూడా శ్రీ చెన్నకేశవ స్వామి ఆరాధన చేస్తూ తండ్రిగారితో బాటుగా వైద్యవృత్తిలోను, జాతీయోద్యమంలోను పాల్గొనుచూ, ప్రజాసేవ భాగ్యమును అలవరుచుకొనిరి. 1929 నుండి 1936 వరకు (వైద్య విద్యను) M.B.B.S.ను పూర్తి చేసి, వైఖానసులలో మొట్టమొదటి M.B.B.S. వైద్యులుగా ఘనత పొందిరి. 1937 నుంచి ఒంగోలులో ప్రాక్టీసు ప్రారంభించారు. అనతి కాలములోనే "వైద్యోనారాయణో హరిః" అన్న సామెత నిజం చేస్తూ "దేవుడు డాక్టరుగా" పేరు పొందిరి. 1945వ సంవత్సరంలో కీ॥శే॥ పండిత దీవి గోపాలాచార్యులు గారి పేరు మీద పండిత గోపాలాచార్య విద్యార్థి నిధిని, వైఖానస ప్రముఖుల సహకారంతో నెలకొల్పి, ఆనాటి నుంచి 1967 సం॥వరకు వందలాది బీద వైఖానస విద్యార్థుల విద్యాభ్యాసానికి ఉపకార వేతనములు యిచ్చిరి. 1948లో ఒంగోలు మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నుకోబడి ఒంగోలు ప్రజలకు సేవ చేసిరి. 1950 సం॥లో పొన్నూరులో శ్రీ వికనస గ్రంథమండలి స్థాపించి దానికి అధ్యక్షులుగా వుండిరి. 1952 సం॥లో ఒంగోలులో C.S.R. శర్మ కాలేజీని స్థాపించి, తదాదిగా 23 సం॥లు ఆ కాలేజీకి వ్యవస్థాపక కార్యదర్శిగా నుండి తదుపరి పది సంవత్సరములు అధ్యక్షులుగా నుండిరి. 1944 సం॥లో ఒంగోలులో I.M.A. స్థాపించి,

దానికి వ్యవస్థాపక కార్యదర్శిగా నుండి చాలా సంవత్సరములు పనిచేసిరి. వీరు అధ్యక్షులుగా నున్నప్పుడే, 1974 సం॥లో I.M.A. కు స్వంత భవనమును ఏర్పరచిరి.

తిరుమలలో వైఖానసులకు ఆశ్రమము ఏర్పాటు చేయవలెననే తలంపుతో, శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారధి భట్టాచార్యుల వారితో కలసి శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీసభ అను సంస్థను ఏర్పాటు చేసి దానికి ఉపాధ్యక్షులుగా, కార్యదర్శిగా, అధ్యక్షులుగా పనిచేసి 1969 లో తిరుమలలో శ్రీ వైఖానస ఆశ్రమమును ఏర్పరచుటకు కృషి చేసిరి. 1974 సం॥లో తిరుమల దేవస్థాన వైద్యశాలలో గౌరవ వైద్యాధికారిగా కొంతకాలము పదవీ బాధ్యత వహించి అనేక వేలమంది యాత్రీకులకు వైద్యసేవలందిస్తూ అటు శ్రీ శ్రీనివాస మూర్తిని సేవిస్తూ వారి జీవితమును ధన్యము చేసికొనిరి. 1975 సం॥లో ఒంగోలు పట్టణమునకు T.T.D. కళ్యాణమంటప నిర్మాణము కావించుటకు ఎనలేని కృషిని చేసిరి. 1982లో ప్రకాశం జిల్లా ప్రధాన కేంద్రమైన ఒంగోలులో మన రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి కాంస్య విగ్రహప్రతిష్ఠకు నడుము కట్టి విగ్రహ ప్రతిష్ఠాకార్యమును పూర్తి గావించిరి. ఈ విధముగా మానవ సేవ, మాధవసేవ, సమాజసేవా కార్యక్రమములలో వీరి జీవిత కాలాన్ని వినియోగించుతూనే ఆధ్యాత్మిక త్రోవను విడవక, దైవ చింతన, చేస్తూ, భారతదేశమందలి అన్ని క్షేత్రములను దర్శించి పునీతులైరి.

వారు కుటుంబ బాధ్యతలను సంపూర్తి కావించి, ఇహలోక సుఖములను విడచి ఏమారుగా ఏడు సంవత్సరములు మౌనము నాశ్రయించిన ముముక్షువు శ్రీ రాఘవాచార్యులుగారు. ది. 16-1-1997 గురువారం రోజున వారి జీవాత్మ శ్రీ శ్రీనివాసునిలో లీనమైనది. వారు భౌతికముగా మనకు లేకున్నను వారు చూపిన దారిలో వారు వెలిగించిన దీపకాంతిలో వారి అడుగుజాడలలో నడచి వారి ఆత్మకు శాంతి కలిగించుటయే మనకర్తవ్యముగా భావించి, అడుగు ముందుకు వేద్దాము. ఇదే వారికి మన నివాళి.

"తద్విష్ణోః పరమంపదమ్"

గాయత్రి మంత్రము

గాయత్రీ మంత్రముతో బాటు సంధ్యోపాసనలకు సంబంధించిన స్నాన ఆచమన ప్రాణాయామాది క్రియలు చెప్పబడినవి. శరీర బాహ్యావయవముల శుద్ధి చేత నారోగ్యాదులు గలుగుచున్నవి. కాబట్టి మొదట స్నానము చెప్పబడినది.

అద్భిర్గాత్రాణి శుద్ధ్యంతి మనః సత్యేన శుద్ధ్యతి।
విద్యా తపోభ్యాం భూతాత్మా బుద్ధిర్ జ్ఞానేన శుద్ధ్యతి

॥మను అ ౫ శ్లో-౧౦౯॥

నీటిచే శరీర బాహ్యావయవములు, సత్యాచరణముచే మనస్సు, అన్ని విధముల కష్టముల కోర్చి ధర్మమునే యనుష్ఠించుట చేత జీవాత్మ, జ్ఞానము చేత - పృథివి మొదలుకొని పరమేశ్వర పర్యంతము గల పదార్థముల వివేకముచే దృఢ నిశ్చయము-బుద్ధియు పవిత్రములగు చున్నవి. కాబట్టి స్నానము భోజనమునకు పూర్వమవశ్యముగా జేయవలెను.

యోగాంగానుష్ఠానాద శుద్ధిక్షయే జ్ఞానదీప్తిరా వివేకఖ్యాతేఃll

(యోగ సాధన పాదము సూ ౨౮)

మనుష్యుడు ప్రాణాయామము చేయదొడగగానే ప్రతి క్షణము ఉత్తరోత్తర కాలమున- అశుద్ధి నశించుచు జ్ఞానము ప్రకాశింపసాగును. ముక్తిని బొందువఱకునతని జ్ఞానము నిరాటంకముగా వర్ధిల్లుచుండును.

దహ్యంతే ధ్మాయమానానాం ధాతూనాం హి యధా మలా : ।
తథేంద్రియాణాం దహ్యంతే దోషాః ప్రాణస్యనిగ్రహాత్ ॥ మను౬-౭౧ ॥

అగ్నియందు గాల్చుటచే సువర్ణాది ధాతువుల యొక్క మలము నష్టమై పరిశుద్ధమగుచున్నట్లు ప్రాణాయామ మొనరించుటచే మనస్సు మొదలగు ఇంద్రియముల దోషములు క్షీణించి నిర్మలమగుచున్నవి.

ప్రాణాయామము

ప్రాణాయామము నాలుగు విధములు : మొదటిది "బాహ్య విషయము" అనగా వాయువును వెలుపల నధికముగా నాపుట. రెండవది "అభ్యంతరము" అనగా లోపల ఆపజాలినంత ప్రాణవాయువునాపుట. మూడవది "స్తంభవృత్తి" అనగా ఉన్నదున్నట్టు నెక్కడి వాయువు నక్కడ శక్తి కొలది నాపుట. నాల్గవది "బాహ్యాభ్యంతరాక్షేపి" అనగా ప్రాణవాయువు వెలుపలికి రాదొడగినపుడు దాని నాపుటకు దద్విరుద్ధముగా వెలుపల

నుండి వాయువును లోపలికి బీల్చవలయును. వెలుపలి నుండి లోపలికి రాదొడగినపుడు లోపలినుండి వెలుపలికి బ్రాణవాయువును ద్రోసి యూపవలెను. ఇట్లు అన్యోన్య విరుద్ధ క్రియలు చేయుటచే రెంటి యొక్క గతి ఆగి ప్రాణము వశమగుచున్నది. దీనివలన మనస్సును, ఇంద్రియములు స్వాధీనములై బలమును బురుషార్థమును వర్ధిల్లి, బుద్ధి తీవ్రమును సూక్ష్మమునై మిక్కిలి కఠినమును సూక్ష్మమునగు విషయమునుగూడ త్వరలో గ్రహింపగలుగును. దీనివలన శరీరమందు వీర్యము వర్ధిల్లును. స్థిరమైన బలపరాక్రమములు జితేంద్రియత్వము గలిగి సమస్త శాస్త్రముల, స్వల్పకాలములోనే నేర్చి మరువకుండునట్లు చేసికొనగలడు,

గాయత్రీ మంత్రము

ఓం భూర్భువ : స్వ: తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ।
ధియో యో న: ప్రచోదయాత్ ॥యజు. అ. 3౬ । మం 3 ॥

ఈ మంత్రమున మొదట 'ఓమ్' కలదు. దాని కర్థము. నవంబరు 96 సంచిక యందు వ్రాయబడియున్నది.

ఇక్కడ మూడు మహావ్యాహృతుల యర్థము సంక్షేపముగా తెలుపబడును. ('భూరితివైప్రాణ:', 'యః ప్రాణయతి చరాచరం జగత్ సభూ : స్వయం భూరీశ్వరః') సమస్త జగత్తునకు జీవనాధారుడై. ప్రాణమున కంటె, బ్రియుడై స్వయంభువగుటచే బ్రాణ వాచకమగు 'భూ:' పరమేశ్వరుని నామము. ('భువ రిత్యపానః' యః సర్వం దుఃఖ మపానయతి సోపానః) తాను సమస్త దుఃఖ రహితుడై తన సంగతిచే జీవులను సమస్త దుఃఖములనుండి విడివడ జేయును. గనుక పరమేశ్వరునకు 'భువ:' అని పేరు.

('స్వరితి వ్యానః' యో వివిధం జగత్ వ్యానయతి వ్యాప్నోతి న వ్యానః) నానా విధమగు జగత్తు నందంతట వ్యాపించి యున్నింటిని ధరించియున్నాడు కాబట్టి పరమేశ్వరునకు 'స్వ:' అని పేరు.

ఈ మూడు వచనములును తైత్తిరీయ ఆరణ్యకపు ౭ (7)వ ప్రపాఠకములోని అయిదవ అనువాకమునందలివి. (సవితుః : 'యః సునౌత్యుత్పాదయతి సర్వం జగత్. ससవితాతస్య) సర్వజగ దుత్పాదకుడును సమస్తైశ్వర్యము నిచ్చువాడును, (దేవస్య : యో దీవ్యతి దీవ్యతే వాస దేవః) సమస్త సుఖముల నిచ్చువాడును, అందఱిచేత గామింపబడువాడునగు ఆ పరమేశ్వరుని యొక్క (వరేణ్యమ్ : వర్తుమర్హమ్) స్వీకరించుటకు యోగ్యమును, అతి శ్రేష్ఠమును (భర్గ:-శుద్ధస్వరూపమ్) శుద్ధము పవిత్రకరమునగు (తత్) ఆ పరమాత్మని చేసిన బ్రహ్మస్వరూపమును మేము (ధీమహి - ధరేమహి) ధరింతుము గాక. ఎందుకలనగా (యః-జగదీశ్వరః) సవితయు దేవుడునగు ఆ పరమాత్మ

(నః-అస్మాకమ్) మా (ధియః-బుద్ధీః) బుద్ధులను (ప్రచోదాయాత్-ప్రేరయేత్) ప్రేరేపించును గాక। అనగా దుష్టకార్యములనుండి వదలించి సత్కార్యములయందు బ్రవర్తిల్ల జేయును గాత ! (పరమేశ్వరా ! సచ్చిదానంద స్వరూపా ! నిత్యశుద్ధబుద్ధముక్త స్వభావా ! అజ నిరంజన నిర్వికారా ! సర్వాంతర్యామిన్ ! సర్వాధారా ! జగత్పతే ! సకల జగదుత్పాదక! అనాథే ! విశ్వంభర ! సర్వవ్యాపిన్ ! కరుణామృతవారిధే ! సవితుర్దేవస్య తవ యదోం భూర్భువః స్వర్వరేణ్యం భర్గోస్తిత ద్వయం ధీమహిధరేమహిధ్యాయేమవా. కస్మై ప్రయోజనాయేత్యత్రాహ; హే భగవన్ యః సవితా దేవః పరమేశ్వరో భవానస్మాకం ధియః ప్రచోదయాత్. స ఏవాస్మాకం పూజ్య ఉపాసనీయ ఇష్టదేవో భవతు నాతోద్యం భవత్తుల్యం భవతోధికం చ కంచిత్ కదాచిన్మన్యామహే).

సహచరులారా ! మన ఆత్మలకు బుద్ధులకు నంతర్యామియగుటచే మనలను దుష్టాచారములనుండి అధర్మమార్గము నుండి తొలగించి శ్రేష్ఠాచారమునందు, సత్యమార్గమునందు బ్రవర్తింపజేయుటకు సమర్థులలో సమర్థుడును, సచ్చిదానంద స్వరూపుడును, నిత్యశుద్ధ బుద్ధ ముక్త స్వభావుడును, గృపాసాగరుడును చక్కగా న్యాయము చేయు వాడును, జన్మ మరణాది క్లేశరహితుడును, ఆకారరహితుడును, సమస్తము తెలియువాడును, అన్నిటినుత్పన్నముచేసి ధరించు తండ్రియు, అన్నాదులచే విశ్వమును బోషించువాడును, సకలైశ్వర్యయుక్తుడును, జగన్నిర్మాతయు శుద్ధస్వరూపుడును, యోగ్యుడును, శుద్ధ చైతన్య స్వరూపుడునగు ఆ పరమాత్మను మనము ధరింతుము గాక ! అతనితో సమానుడు కాని అతని కంటె నధికుడుగాని లేడు. కాబట్టి అతడే తండ్రి. అతడే రాజు, అతడే న్యాయాధీశుడు. సమస్త సుఖముల నిచ్చువాడు. అట్టి జగదీశుని ధ్యానించి తరించుట కంటె మానవాళికి యోగ్యమైన దేమున్నది.

అపాం సమీపే నియతోనైత్యకం విధిమాస్థితః।
సావిత్రీ మప్యధీయీత గత్వారణ్యం సమాహిత : ॥ ॥ మను ౨-౧౦౪ ॥

ఏకాంత ప్రదేశమందు సావధానులై జలసమీపమున గూర్చుండి నిత్యకర్మ మొనర్చుచు సావిత్రి-గాయత్రీ మంత్రము నుచ్చరించుచు అర్థమును గుర్తెఱుంగుచు దీని ననుసరించి నడువవలయును. ఈ జపము మనసుతో చేయుట యుత్తమము.--

ఖండవల్లి వెంకటాచార్యులు
8-1-7 మల్లయ్య అగ్రహారం
కాకినాడ-4.

ప్రకాశం జిల్లా వైఖానస వనితా విభాగం ఆవిష్కరణ

జనవరి నెల 5వ తేదీ ఒంగోలు సంతపేటలోని డా॥ గంజాం రాఘవాచార్యులు గారి మేడపైన ప్రకాశం జిల్లా వైఖానస వనితా విభాగం ఆవిర్భావం జరిగింది. కన్వీనర్ ఎ.పి. భారతీదేవి జ్యోతి ప్రజ్వలనం చేసి వనితా విభాగం ఏర్పరచుటకు గల ఆవశ్యకత గురించి వివరించిన మీదట గంజాం లక్ష్మి M.A. ఆహూతులైన మహిళను ఉద్దేశించి ఉపన్యసించిరి.

ఈ క్రింది కార్యవర్గమును ఎన్నిక చేసిరి.

1. గౌరవ అధ్యక్షులు : ఎ.పి. భారతీదేవి
2. అధ్యక్షులు : నారాయణం రాధాదేవి M.B.B.S., D.G.O.
3. ఉపాధ్యక్షురాలు : యన్. రంగనాయకమ్మ B.Sc., M.Ed.
4. ఉపాధ్యక్షురాలు : P. రాధిక D.arc
5. కార్యదర్శి : గంజాం లక్ష్మి M.A.
6. సంయుక్త కార్యదర్శి : దీవి రాధామాధవి M.A. M.Phil
7. కోశాధికారిణి : జి. అంజనీదేవి M.B.B.S.

వీరు కాక మరొక 16 మంది సభ్యులను ఎన్నుకొనిరి. ప్రతి సంవత్సరం వైఖానస ఎంప్లాయిస్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వార్షికోత్సవ వేదికపైన విశిష్టరాలైన వైఖానస వనితకు సన్మానం చేయుటకు తీర్మానించిరి.

వందన సమర్పణతో సమావేశం ముగిసింది. వైఖానస ఎంప్లాయిస్ &ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వారిచే

వైఖానస విద్యార్థులకు రజిత పతకముల ప్రదానం

వైఖానస సంఘంకు అనుబంధ సంస్థ అగు ప్రకాశం జిల్లా వైఖానస ఎంప్లాయిస్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వారి చతుర్థ వార్షికోత్సవం వేమూరి లక్ష్మణ కళ్యాణ మండపంలో ది. 19-1-97 ఆదివారం శ్రీమాన్ నారాయణం శ్రీనివాసాచార్యులు అధ్యక్షతన జరిగింది. జిల్లా మారుమూల ప్రాంతముల నుంచి వైఖానస సోదర సోదరీమనులు హాజరైనారు. శ్రీమాన్ N.V. రమణాచార్యులు ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా నల్లూరి రంగనాధాచార్యులు కార్యదర్శి నివేదికలో ఈ సంస్థ సాధించిన ప్రగతిని సమీక్షించారు. సభ నిర్వహించడానికి ముందు ఒంగోలు మున్సిపల్ వైద్యులు డా॥ పరాంకుశం సత్యనారాయణాచార్యులు సంస్థ పతాకావిష్కరణ కావించిరి. దీవి హనుమాచార్యులు జ్యోతి ప్రజ్వలనం గావించిరి. ముఖ్య అతిధిగా విచ్చేసిన యన్. సత్యనారాయణాచార్యులు ఈ విధంగా వక్కానించిరి. ఎవరూ ప్రబోధించని విధంగా దైవాన్ని పొందే విషయాలను వైఖానస సంప్రదాయం బోధిస్తుందని అన్నారు.

గౌరవ అతిధిగా వచ్చిన అగ్నిహోత్ర రంగాచార్యులు, వక్తలుగా వచ్చిన దీవి వెంకట రామాచార్యులు, వాకాని వెంకట సత్యసాయి బాబు, నారాయణం ప్రసాద్, వి.ఆర్.జి. చక్రవర్తి ఉపన్యసించిరి.

వైఖానస ప్రముఖులైన శ్రీమాన్ పరుచూరు రామాచార్యులు, డా॥ పరాశరం నరసింహాచార్యులు, చేజర్ల వెంకట రమణాచార్యులు, యస్. కృష్ణమాచార్యులు, అష్టావధాని నారాయణం బాలసుబ్రహ్మంను శాలువాతో సన్మానించి, సత్కరించిరి.

వైఖానస వనితా విభాగము వారి సాయంత్రం సభకు నారాయణం రాధాదేవి అధ్యక్షత వహించగా, వనితా విభాగపు కార్యదర్శి నివేదికను దీవి రాధామాధవి చదివిన తరువాత మధుర గాయని శ్రీమతి వేదాంతం సునీతను శాలువాతో సన్మానించిరి.

తదనంతరం తిరుమలలోని ఆగమ విద్యార్థులకు ముగ్గురుకు రజిత పతకములను, వివిధ తరగతులు మరియు కోర్సులలో జిల్లాలో ప్రధమముగా వచ్చిన వైఖానస విద్యార్థినీ విద్యార్థులకు కూడా రజిత పతకములను, ఆగమ విద్యార్థులకు పది మందికి ఉన్ని రగ్గులను దాతలు ప్రదానము చేసిరి. సభ ప్రారంభం కాగానే ఇటీవల మరణించిన ఒంగోలు తొలి వైద్యుడు డా॥ గంజాం రాఘవాచార్యులకు, శ్రీమాన్ నారాయణం రంగాచార్యులుకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు. వందన సమర్పణతో సభ ముగిసింది.

వల్లూరి రంగనాధాచార్యులు
ఒంగోలు

అర్చకుల జీతాలపై రివ్యూ పిటిషన్

హైదరాబాద్- జనవరి, 22 : అర్చకులకు జీతాలు చెల్లించాలనే ఉత్తర్వు నుంచి చిన్న చిన్న కమతాలు వుండే ఆలయాల అర్చకులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. అర్చకులు, ట్రస్టీలు వంశపారంపర్య హక్కును రద్దు చేసిన ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థిస్తూ, వారి అధీనంలో వుండే భూములు, భక్తులు చెల్లించే కానుకలు, తీసుకొని, అర్చకులకు జీతాలు చెల్లించాలని, అందుకోసం 70 కోట్ల రూపాయలు డిపాజిట్ చేయాలని ఆదేశించిందని, దేవాదాయ శాఖ మంత్రి శ్రీ సింహాద్రి సత్యనారాయణ బుధవారం నాడు తనను కలిసిన పత్రికా విలేఖరులకు వెల్లడించారు. లక్షకుపైగా ఉండే అర్చకులకు జీతాలు చెల్లించడం సాధ్యమయ్యే వ్యవహారం కానందున చిన్న చిన్న కమతాలు ఉన్న ఆలయాలను ఈ ఉత్తర్వు నుంచి మినహాయించాలని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. ఆలయ భూములను కౌలుదారి చట్టం నుంచి మినహాయించిన ఉత్తర్వుపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై త్వరతగతిన విచారణ పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకొంటున్నామని ఆయన వివరించారు.

(ది 23-1-97 ఆంధ్రప్రభ నుంచి)

అర్చకులు - జీతభత్యాలు

(గత సంచిక తరువాయి)

యింటి అద్దె అలవెన్సు (House Rent Allowance) : సవరించిన జీతములు 1993 పే స్కేలు వచ్చిన తర్వాత యింటి అద్దె అలవెన్సు (House Rent Allowance) కూడ జి.వో. (P) నెం. 19 Fin & Plg (FW – PC II) Dept. తేది 19-1-1994 ప్రకారము 1-1-94 తేదినుండి ఈ క్రింది విధముగా యివ్వబడుచున్నది.

స్థలములు	అలవెన్సులు యివ్వవలసిన శాతము
1. సికింద్రాబాదు, హైదరాబాదు, విశాఖపట్టణము, విజయవాడ, గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, నెల్లూరు, కాకినాడ, తిరుపతి, నిజామాబాదు, కడప మరియు రామగుండములకు.	20%
2. పైన (1)లో చెప్పినవి పోగా మిగతా అన్ని జిల్లా కేంద్రములకు.	12.5%
3. పైన (1) మరియు (2)లలో చెప్పినవి గాక మిగతా అన్నిచోట్లకు.	10%

గవర్నమెంటువారి భవనములలో నివసిస్తున్నవారికి ఈ అలవెన్సు అన్వయించదు. ఉద్యోగి యొక్క మూలవేతనము (Basic pay) మీద పైన సూచించబడిన శాతము ప్రకారము యింటి అద్దె అలవెన్సు యివ్వబడును.

సిటీ కాంపెన్‌సేటరీ అలవెన్సు (City Compensatory Allowance) : జి.వో. (P) No. 226 F & P తేది 29-5-1993 ప్రకారము ఈ దిగువ ప్రకారము కొన్ని నగరములలో నివసించు ఉద్యోగులకు ఈ అలవెన్సు యివ్వబడును.

1993 పే స్కేలు ప్రకారము జీతము తీయువారు	హైదరాబాదు, సికింద్రాబాదు	విశాఖపట్టణము, విజయవాడ
రూ. 1,745/- ల వరకు	రూ. 50	రూ. 30
రూ. 1,745 - 2,749	రూ. 75	రూ. 30
రూ. 2,750 - 3,749	రూ. 120	రూ. 30
రూ. 3,750 ఆ పైన	రూ. 150	రూ. 30

ఈ అలవెన్సుపై చెప్పబడిన నగరములకు దానిచుట్టూ 8. కి.మీ. పరిధిలో నివసించు ఉద్యోగులకు చెల్లించబడును.

అనారోగ్య ప్రాంత, అనుకూల వాతావరణ ప్రాంతముల అలవెన్సు (Unhealthy localities / Bad Climate Allowance)

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతములకు మాత్రమే ఈ అలవెన్సు యిస్తారు. అవి ఏవనగా -

ఎ) రాజ్యాంగము క్రింద భారత రాష్ట్రపతి వారిచే ప్రకటింపబడిన గ్రామములు.

బి) అదిలాబాదు జిల్లాలోని ఈ ఆరు గ్రామములు :

1) కొత్తపేట (కాగజ్‌నగర్) 2) కోసిని 3) చింతగూడ 4) భట్‌పల్లి 5) బుర్దగూడ 6) బోరిగావును

ఈ అలవెన్సును జి. వో. నెం. 228 Fin & Plg (FW–TA) తేది 29-5-1993 ప్రకారం ఈ దిగువ విధముగా 1-4-1993 నుంచి యివ్వబడుచున్నది.

1993 పేస్కేలు ప్రకారం మూల జీతము	అలవెన్సు నెల ఒక్కింటికి
1. Rs. 2075 వరకు	Rs. 75
2. Rs. 2076 – 2750	Rs. 95
3. Rs. 2751– 3420	Rs. 120
4. Rs. 3421 – 4140	Rs. 140
5. Rs. 4141 కు పైన	Rs. 150

యీ అలవెన్సు మొదటగా 28-2-1994 వరకు యివ్వబడి ఆ తర్వాత కాలపరిమితిని పొడిగించబడు చున్నది.

ప్రత్యేకమైన కాంపెన్‌సేటరీ అలవెన్సు (Special Compensatory allowance) : ఇది కూడా ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని పరిమిత ప్రాంతములలో పనిచేయు ఉద్యోగులకు యివ్వబడును. జి.వో. యమ్.యస్. నెం. 297 F & P dt. 28-12-91 మరియు 298 F & P.dt 28-12–91 లలో చెప్పిన నియమనిబంధనలకు లోబడి ప్రభుత్వము వారిచే ప్రకటింపబడిన అరణ్య, పర్వత ప్రాంతములలోని ఉద్యోగులకు యీ అలవెన్సు యివ్వబడును. కొన్ని గ్రామములకు సాధారణ అలవెన్సు, కొన్ని గ్రామములకు ప్రత్యేకించి ఎక్కువ రేట్లతోను రెండు విధములుగా ఈ అలవెన్సు యివ్వబడును. జి.వో. యమ్.యస్. నెం. 228 Fin & Plg (FW – TA) తే 29-5-1993 ప్రకారము 1-4-93 నుంచి ఈ దిగువ పద్ధతిలో యివ్వబడుచున్నది. యీ అలవెన్సు మొదటగా 28-2-1994 వరకు యిచ్చి ఆ తర్వాత ప్రతి సంవత్సరము పొడిగించ బడుచున్నది.

1993 పే స్కేలులోని జీతముననుసరించి ఈ విధముగా యుండును.

పే స్కేలు	సాధారణ రేటు	అధిక రేటు
1. Rs. 2075 వరకు	Rs. 225	Rs. 275
2. Rs. 2076 – 2750	Rs. 295	Rs. 360
3. Rs. 2751 – 3420	Rs. 360	Rs. 435
4. Rs. 3421 – 4140	Rs. 400	Rs. 475
5. Rs. 4141 – 5580	Rs. 460	Rs. 535
6. Rs. 5581 పైన	Rs. 540	Rs. 615

ప్రభుత్వము వారు నిర్ణయించిన ప్రాంతములకు మాత్రమే చెల్లును.

యివిగాక ఒక్కొక్క డిపార్టుమెంటులో ఒక్కొక్క విధముగా కొన్ని ప్రత్యేక అలవెన్సులు గలవు. ఉదాహరణకు - శానిటరీ పనిచేయు వారలకు పరిశుభ్రత కొరకు అలవెన్సు (Health services), కొన్ని పరీక్షలు ప్యాసయినందుకు అలవెన్సు (ట్రైపు, షార్టుహాండ్ వగైరా), కొన్ని బాధ్యతలు అదనముగా స్వీకరించినందులకు అలవెన్సు (హెడ్ మాస్టర్ వగైరా), ఊరికి దూరంగా పొలాలలో పనిచేసినందుకు అలవెన్సు (Farms staff in Agriculture dept.), ఎండోమెంటు డిపార్టుమెంటులో కంసాలి (Gold-smith) కి ప్రత్యేక అలవెన్సు, అడవుల్లో పనిచేసినందుకు అలవెన్సు (Forest dept.) యిలా ఎన్నో వున్నాయి. చాలా డిపార్టుమెంటులలో దుస్తులు (పోలీసు, అటవీశాఖ వగైరా) కూడ యిస్తారు. శానిటరీ వర్కర్సుకు దుస్తులు, ఆడవారికి చీరలు, సబ్బులు, కొబ్బరి నూనె వగైరా యిస్తారు. ఉద్యోగ నిర్వహణకు సైకిలు అలవెన్సు, మోటారు సైకిలు అలవెన్సు, కార్లకు అలవెన్సు యిస్తారు. ఆఫీసు పనికి కావలసిన కాగితాలు, కలాలు, సిరా యిస్తారు. పనిచేసే వాళ్ళకు చాటలు, తట్టలు, చీపురు కట్టలు, యితర పనిముట్లు అన్నీ ప్రభుత్వము వారే యిస్తారు.

అలాగే రాత్రింబవళ్ళు పనిచేసే అర్చకునికి కూడా అవసరమైన అలవెన్సులు యివ్వవలసి వుంటుంది. దేవునికి నైవేద్యము కొరకు "పడి తరము" మాత్రము యిస్తే దానిని వండటానికి పొయ్యి, కట్టెలు లేక బొగ్గులు, గిన్నెలు కూడ యివ్వవలయును కదా. యితర వుద్యోగస్థులకు యిస్తున్న మాదిరి కనీస వేతనాలు, కనీస సౌకర్యాలు అర్చకులకు కూడ యివ్వవలసి వుంటుంది. ప్రతి దేవాలయానికి ఆలయ ప్రాంగణాన్ని ఊడ్చి నీళ్ళు చల్లే వాళ్ళు, కావలాదార్లు, రాత్రి గస్తీ తిరిగేవాళ్ళు, పాత్రలు తోమేవారు వగైరా పనివాళ్ళు అవసరము. ఈ పనులు కూడ అర్చకులు ఎలా చెయ్యగలరు. మిగతా సిబ్బంది వలె అర్చకులు కూడ ఉద్యోగస్థులు లేక జీతగాళ్ళే కదా. అంతేగాక అర్చకుని అర్హతలు, గౌరవ మర్యాదలు, పనిని బట్టి వారి వేతన నిర్ణయం జరుగవలసి యుంటుంది.

D.S. దీక్షితులు

తిరుమల

దేవాలయ చట్టాలు

దేవాలయములను రాజులు కట్టించినారు. రాజులతో పాటు సామంతులు, ధనికులు, ప్రజలు కూడ కట్టించినవి కూడ కలవు. వీటి నిర్వహణకు భూములు, గ్రామములు దానమిచ్చెడి వారు. వాటి పరిపాలనను స్థానాచార్యులకు, మఠాధిపతులకు, ట్రస్టీలకు అప్ప చెప్పిరి. ప్రతి దేవాలయమునకు ధర్మ కర్తలు వుండెడివారు.

మానవులు చంచల చిత్తులు కనుక, నిత్యము వీరి కార్యములను పర్యవేక్షించవలసి యున్నది. కొందరు కార్యములందు నియుక్తులైనప్పుడు వికారమును పొందు అవకాశము కలదు. నీటిలో చరించు చేపలు ఎప్పుడు నీటిని త్రాగునో తెలుసుకొనుట సాధ్యము కానట్లు, అధికారులు కూడ ఎప్పుడు ద్రవ్యమును అపహరింతురో తెలుసుకొనుట సాధ్యము కాదు. అధికారులు అధిక వ్యయము చేయుచూ విలాసవంత జీవితము గడపుచున్నను, వారిలో వారికి బేధభావములు కలిగి బయల్పడునప్పుడు గాని వారి అవినీతి తెలియదు. ప్రజల ఫిర్యాదుల వల్లగాని, గూఢచారుల వల్ల గాని, తనిఖీ శాఖోద్యోగుల వల్ల కాని ఈ అవినీతి విషయము ప్రభువులకు లేక పై అధికారులకు తెలిసినప్పుడు అవినీతి పరులను విచారించి శిక్షించు చుండెడివారు.

ఈ పద్ధతి సక్రమముగా సకాలములో నిర్వహించుటకు రాజశాసనములు చేయబడు చుండెడివి.

ఒకప్పుడు అధికారుల ప్రతిభను చూసి ఓర్వలేకయూ, కొన్ని చోట్ల అంతఃకలహముల వల్లనూ, కొన్ని సందర్భములలో శైవ వైష్ణవ బేధముల వల్లనూ, వడగల తెంగల ఆధిపత్య తగాదాల వల్లనూ ధర్మకర్తలపై పితూరీలు చేయుట, విచారణలు జరిపించుట, చర్యలు తీసుకొనుట కూడ జరుగు చుండెడిది. హిందూ రాజుల కాలములోను, మహమ్మదీయుల పరిపాలనా కాలములోను ఏ విధముగా దేవాలయముల పరిపాలన జరుగుచుండెడిదో చరిత్రకారులు పరిశీలించ వలసి యున్నది.

1639 సం॥లో చంద్రగిరి రాజులవద్ద నుండి ఈస్ట్ ఇండియా కంపెనీకి సంబంధించిన ఆంగ్లేయులు తమ వ్యాపారము కొరకు మద్రాసు ప్రాంతమును పొందిరి. తర్వాత క్రమముగా వారు రాజ్య విస్తరణ గావించి భారత దేశమునంతను పాలించిరి.

తొలుతగా ఆంగ్లేయులు దేవాలయ వ్యవస్థ జోలికి రాలేదు. ట్రిప్లికేన్‌లోని శ్రీ పార్థసారధి దేవాలయములో తెంగల వైష్ణవులకు, వడగల వైష్ణవులకు 1754 సం॥లో తగాదా వచ్చినది. ప్రబంధ పారాయణ కాలములో "శ్రీ శైలేశ దయా పాత్రం" చెప్పవలయునని తెంగల వాళ్ళు, "రామానుజ దయాపాత్రం" చెప్పవలెనని వడగల వాళ్ళు పోట్లాడుకుని ఆంగ్లేయుల వద్దకు వెళ్ళి తీర్పు కోరినారు. Mr. Sanders అనే

బ్రిటిషు అధికారి వారికి రాజీ చేస్తూ తూర్పు వైపు గోపురం వద్ద తెంగల వారు, పశ్చిమ వైపు గోపురం వద్ద వడగల వారు ప్రబంధము చదువు కోవలెనని లేనిచో రెండూ ప్రస్తుతము నిలిపి వేయవలెనని 23-5-1776న తీర్పు చెప్పెను. యిటువంటి చిన్న చిన్న తగాదాలు ఆంగ్లేయులు తీర్పు కొరకు తీసుకు వెళ్ళెడివారు. వీరికి తీర్పు చెప్పుతూ క్రమముగా వారిపైన, ఆలయములపైన, ఆలయ నిధులపైన అధికారము చలాయించెడివారు.

అదే మాదిరి ధర్మ కర్తలపై వచ్చు ఫిర్యాదులను విచారించి 6-6-1799లో బోర్డు ఆఫ్ రివిన్యూ వారు ఒక కమిటీని నియమించి ఆ కమిటీ ద్వారా పరిష్కారమును సూచించిరి. ఆలయములలో మర్యాదలు సరిగా జరుగలేదని కొందరు ఫిర్యాదు చేయగా వాటిని పరిశీలించుట, ఆలయ భూముల తగాదాలు పరిష్కరించమని కోరుట జరుగుచుండెడిది. బలవంతముగా ఆంగ్లేయుల ఆధిపత్యమును కోరి వారిని నెత్తి కెక్కించు కొనిరి. పై పైన మా కే ప్రమేయము వద్దని చెబుతూనే అంతఃకలహములు పెంచుతూ, కొందరిని దువ్వుచూ గౌరవించుచూ ఆలయములపై పెత్తనము చేస్తూ ఆంగ్లేయుల పాలన సాగినది.

మొట్టమొదటగా బెంగాల్ ప్రాంతమునకు Regulation 19 of 1810 చట్టము చేసిరి. ఆనాటి నుంచి ఈనాటి వరకు మత సంస్థలు దేవాలయ నిర్వహణపై వచ్చిన చట్టములు దిగువ యివ్వబడుచున్నవి.

1. 1810. Regulation XIX for Bengal Presidency
2. 1817 Regulation VII for Madras Presidency
   The Madras Endowdments and Escheats regulation
3. 1827 Regulation XVII for Bombay Presidency

ఆ తర్వాత మత విషయములలో జోక్యము పెట్టుకోరాదని అభిప్రాయ పడి బోర్డు ఆఫ్ రివిన్యూ వారి ప్రమేయము తొలగిస్తూ చట్టమును 1863లో చేసిరి.

4. 1863 Religious Endowdments Act XX of 1863
5. 1890 The Charitable Endowdments Act VI of 1890
6. 1908 Sec. 92 and 93 of the code of civil proceedure 1908. On respect of trusts for public charitable and religious purposes. (Act V of 1908)
7. 1920 Charitable and Religious Trusts Act XIV of 1920
8. 1925 Madras Hindu Religious Endowdments Act I of 1925
9. 1927 Madras Religious Endowdments Act II of 1927.

ఈ చట్టమునకు సవరణలు వచ్చినవి. అవి ఏమనగా
(Madras Acts I of 1928; 5 of 1929; 4 of 1930, 11 of 1931, 11 of 1934, 12 of 1935, 20 of 1938, 22 of 1939, 5 of 1944, 10 of 1946 and 5 of 1947)

10. 1933 Tirumala Tirupati Devastanams Act XIX of 1933.

11. 1951 The Madras Hindu Religious and charitable Endowdments Act XIX of 1951.
(Amendments - Madras Act 27 of 1954, 9 of 1956)

12. 1959 The Tamil Nadu Hindu Religious and Charitable Endowdments Act XXII of 1959.
(Amendments are about 24 nos. upto Act 46 of 1991)
1953 సం॥లో ఆంధ్రరాష్ట్ర అవతరణ జరిగెను.

13. 1954 1951 సం॥పు మద్రాసు చట్టమును సవరించి ఆంధ్రరాష్ట్రమునకు వర్తింపు చేయబడెను.
The Andhra Pradesh Adoption of Laws (Amendment) order 1954.
దీనికి amendments Act 4 of 1954, 7 of 1954, 12 of 1954, 13 of 1955, 17 of 1956

14. 1956 1-11-1956 ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగెను.

15. 1966 1951 సం॥పు చట్టమును, తెలంగాణా ప్రాంతపు వాక్ఫ్ 1349 ఫసలీ రిగ్యులేషనునూ Repealచేయబడుచూ నూతన చట్టము చేయబడినది. దానినే Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowdments Act 17 of 1966 అందురు. 26-1-1967 నుంచి ఇది అమలులోనికి వచ్చినది. దీనికి తర్వాత వచ్చిన Amendments Act. 20 of 1976 and Act 14 of 1977

16. 1979 Tirumala Tirupati Devastanams Act 20 of 1979 (18-5-1979 లో అమలులోనికి వచ్చినది. దీనికి Amendment Act 8 of 1980.

17. 1987 Act 17 of 1966 and Act 20 of 1979 లను Repeal చేస్తూ Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowdments Act 30 of 1987 యీ చట్టము 28-5-1987 నుంచి అమలు లోనికి వచ్చినది. దీనికి Amendment Act 20 of 1990 వచ్చినది.
ప్రస్తుతం అమలులో యున్న చట్టమిదే.

1640 సం॥ నుంచి 1790 వరకు ఈస్ట్ ఇండియా కంపెనీ మత సంస్థలలో జోక్యము పెట్టుకోలేదు. 1789వ సం॥లో బోర్డు ఆఫ్ రివిన్యూ ఏర్పరచబడినది. ప్రతి జిల్లాకు వారి ప్రతినిధిగా కలెక్టర్లను నియమించుట జరిగినది. ఈ కలెక్టర్లు ఆ జిల్లాలో రివెన్యూను వసూలు చేయుట, లా అండ్ ఆర్డరు (Law and Order) ను చూసేవారు.

వీరే ఆ జిల్లా మేజిస్ట్రేటుగా వ్యవహరించేవారు. మొదట చిన్న చిన్న మొత్తాలను కొన్ని దేవాలయాలకు విరాళములు యిచ్చేవారు. దీనివలన మహమ్మదీయుల నాటి పరిపాలన కంటె బ్రిటిషు వారి పాలన బాగున్నదని ప్రజలలో ప్రచారము జరగాలని చేసేవారు. (బోర్డు ఆఫ్ రివెన్యూ వారి నిర్ణయము 26-2-1802 చూడుము.) ఆలయ భూముల మీద రావలసిన ఆదాయమును వసూలు చేసి గవర్నమెంటు లెక్కలో వ్రాసుకుని తిరిగి ఆ మొత్తమునంతా ఆ యా దేవాలయములకు యిచ్చేవారు. దీనివలన ప్రజలలో ప్రభుత్వ సహకారము గుర్తింపునకు వచ్చేది. (BOR 7-3-1808) ఆలయ పూజారులలో వచ్చిన తగాదాలకు పరిష్కారముగా ఆలయములో ఒక హుండీ పెట్టి తాళము వేసి ఆ తాళం చెవి రివెన్యూ డిపార్టుమెంటు ఆఫీసులో వుంచెడివారు. నెలకొక్కసారి పూజారుల ఎదురుగా తాళము తీసి ఆ పైకమును లెక్కించి వారికిచ్చి రశీదు పొందెడివారు. (BOR 18-4-1814) నిస్వార్థముగా ఆలయ వ్యవహారములను నడిపించుచున్నార్న భావము పూజారులకు కలిగెడిది. ధర్మకర్తల నియామకము పూర్తిగా అచ్చటి సాంప్రదాయము ననుసరించి పూజారులు, భక్తులు నిర్ణయించిన వారికే యిచ్చేవారు. అయితే ఆ నియామకమును కలెక్టరు గాని, బోర్డు గాని ఆమోదించాల్సి వుండేది. (BOR 8-7-1805) అదే మాదిరి ప్రజాభిప్రాయముపై బోర్డు వారు ధర్మ కర్తను పదవి నుంచి కూడా తొలగించేవారు. (BOR 7-10-1805) దేవాలయ మరమ్మతులకు కూడ ఖర్చులను ఆ దేవాలయ నిధుల నుండి వెచ్చించుటకు కలెక్టరు గారి రికమెండేషన్‌తో బోర్డు వారు ఆమోదించేవారు. (BOR 20-11-1794) ఈ విధంగా సహాయ పడుతున్నారనే భావన కల్పించారు.

ఆ తర్వాత ప్రభుత్వము వారు చేయుచున్న ఈ సహాయమునకు గాను ఖర్చుల క్రింద నామ మాత్రపు డబ్బును ఆ యా దేవాలయ నిధుల నుంచి పట్టుకొను చుండెడివారు. బ్రిటిషువారు మత విషయాలలో జోక్యము పెట్టుకుంటున్నారని గాని, ఆలయ నిధులను తీసుకుంటున్నారని గాని ఎవ్వరికీ అనిపించ కూడదు అనే విధంగా ప్రవర్తించాలని ఆదేశించేవారు. ఆ పరిస్థితులలో చేసినదే Regulation VII of 1817.

1839వ సం॥లో ఈస్ట్ ఇండియా కంపెనీ వారు స్థానిక మత విషయాలలో జోక్యం కల్గించు కోరాదని నిశ్చయించి ఆ విధంగా తటస్థంగా వుంటూ 1863లో ఒక చట్టం చేశారు. BOR ఉత్తరువు 15-6-1841 ప్రకారం ఆ యా మత సంస్థలను స్థానికులకు యివ్వడానికి ఈ విధంగా నిర్ణయించబడినది.

1) గ్రామాలలో వున్న దేవాలయాలను పూజారులకున్నూ,
2) పెద్ద దేవాలయాలను కరణం, పూజారిలతో కలసిన గ్రామ పెద్దల కున్నూ
3) మఠములను మఠాధిపతులకున్నూ.

(సశేషము)

D. రామాచార్యులు
విజయా హాస్పిటల్ - మద్రాసు

దేవాలయములు - నృత్తము

P.V.S.S.R. జగన్నాధాచార్యులు
ద్వారకాతిరుమల

(గత సంచిక తరువాయి)

శ్రీ విమానార్చన కల్పః

Note: ద్వారకాతిరుమల, శ్రీ వేంకటేశ్వర దేవస్థానం వారు 1979 సం॥లో తెలుగు లిపిలో పునర్ముద్రణ కావించిన పుస్తకము ననుసరించి పేజి సంఖ్య వ్రాయబడినది.

పటలము	పేజి నెం.	సమయము	శాస్త్ర వాక్యము
1. ద్వాత్రింశః	205	అహో రాత్ర ప్రయోగః	అన్త హోమం హుత్వా 2 గ్నిం విసృజ్య నృత్త గేయ వాద్యైశ్చ రాత్రిశేషం నయేత్
2. సప్త త్రింశః	230	నవషట్పంచ మూర్తి ప్రతిష్ఠ	ప్రతిష్ఠ సర్వ పరివార దేవానాం తత్త ద్దైవత్యం తత్తద్దోమే సభ్యేవా తథైవా హుత్వా నృత్త గీత వాద్యై రాత్రి శేషం నయేత్
3. ఏకోన చత్వారింశః	242	విమాన ప్రతిష్ఠ	ఆలయో పరిస్థ దేవానా మగ్ని కుండేషు తద్దైవత్యం దశ పర్యాయ తో జుహోతి నృత్త గీత వాద్యై రాత్రి శేషం నయేత్
4. చత్వారింశః	246	దేవ్యోః పృథక్ప్రతిష్ఠ వివాహ ప్రయోగః	ఆచార్యః పరిచారకై స్సహ దేవ మలంకృత్య యానమారోప్య శంఖ భేర్యాది ఘోషయుతం నృత్త గేయ స్తోత్ర ధ్వని సమాయుక్తం యాగశాలాం ప్రవిశ్య
5. ద్విచత్వారింశః	262	బలి విధిః (నిత్యార్చన)	గణికా దేవదాసీర్వా 2 2 హూయ నృత్తమంటపమధ్యే మండల ముప లిప్యా 2 ప్సరసశ్చా వాహ్యా 2 భ్య ర్చ్యతా అప్సరస న్నృత్వా ప్రోక్ష్యమండలే పుష్పందత్వా నృత్తం గేయం చ కారయేత్

6. ద్విచత్వారింశః	262	బల్యుద్ధరణం	భక్తైశ్చ సహితో గచ్ఛేత్తతో వాద్య ఘోష సమాయుక్తం దిక్ష్వష్టాసు నృత్తం గేయం చ కారయేత్
7. do	263	నిత్యోత్సవః	అలంకృతే మంటపే పీఠే దేవం సన్నస్య పాద్యోద్యర్ఘ్యాన్త మభ్యర్చ్య నీరాజనం కృత్వా నృత్తగేయవాద్యై ర్వినోదం కారయిత్వా..... ఏవం నిత్యోత్సవం త్రిసంధ్యం సాయం ప్రాతర్వా కుర్యాత్
8. do	264	అర్చనాం గోపచారాः	ఇతి ద్వాత్రింశ దుపచారాः ఏతే నృత్తగేయ సంయుక్తా ఉత్తమోత్తమ మిత్యాహుः
9. do	265	సంధ్యా ఘటికా విధానం	ఏక ఘటికాయాం నీరాంజన కరణం తతో ఘటికా త్రయే నృత్తగేయాది వినోదకరణం తత శ్చైక ఘటికా యాం మహా హవిర్నవేదనం. మధ్యాహ్న సాయంకాలయోశ్చ ఘటికా చతుష్టయే వినోద కరణ మితి విశేషం ఏత దుత్త మోత్తమ మితి అర్చనానాం ఘటికా విహీనానాం స్నానకాలే నీరాజనకాలే వినోదకరణ కాలేచ యుక్త్యా నంకోచం కారయేత్. ఉత్తమ మధ్యమాది నవ భేదేషు యత్కర్మ విహీనం తద్విలోపయతి
10. పంచ చత్వారింశः	283	నవ విధార్చనం (ఉత్తమోత్తమం)	ద్వాత్రింశ ద్విగ్రహై రర్చనం దేవగణికాభి ర్దేవదాసీభిర్భక్తైశ్చ నృత్త గేయ సంయుక్తం నర్తక గాయక వాంశిక మౌరజి దార్దరి (వి) కాద్యై

			స్సంయుక్తం ప్రాతఃప్రబోధన ఘోష యుక్తం స్నానకాలే హవిర్దానే బలిదానే పటోద్ధరణే బలిభ్రమణే కాలేచ శంఖ భేర్యాది ఘోషణం నాడికా భేరీ తాడనం సప్తప్రాకార సంయుక్తం సర్వ పరిషద్దేవతార్చన ముత్త మోత్తమం.
11.	283	నవ విధార్చనం ఉత్తమ మధ్యమం	..... ద్వికాల హోమం ద్వికాలాన్న బలియుక్తం షట్ప్రాకారస్థ దేవా 2– ర్చనం పూర్వవ న్నృత్తగేయ వాద్యై ర్యుక్త ముత్తమ మధ్యమం
12.	283	నవ విధార్చనం ఉత్త మాధమం	..... ద్వికాల హోమం తథైవా 2– న్న బలియుక్తం పంచప్రాకారస్థ దేవార్చనం పూర్వ న్నృత్త గేయ వాద్యైర్యుక్త ముత్తమాధమం
13.	284	నవ విధార్చనం మధ్య మోత్తమం	ప్రాతర్మ ధ్యాహ్నయో శ్శతం రాత్రౌ త్రిశతం సంధ్యాదీపాన్ దేవదాసీభి: ర్భక్తైశ్చ నృత్త గేయ వాద్యైర్యుతం ప్రాతర్హోమం.....
14.	284	నవ విధార్చనం మధ్యమ మధ్యమం	రాత్రౌ ద్విశతం శ్రద్ధాదీపాన్ చతుష్ప్రాకారస్థ దేవార్చనం నృత్త గేయ వాద్యైర్యుక్తం మధ్యమ మధ్యమం
15.	284	నవ విధార్చనే మధ్యమా 2– ధమం	రాత్రౌ శతం పంచాశత్ శ్రద్ధాదీపాన్ అన్యత్సర్వం పూర్వ వ న్మధ్యమా 2– ధమం
16.	284	నవ విధార్చనే అధమోత్తమం	రాత్రౌ శతం శ్రద్ధా దీపాన్ త్రిప్రాకా రస్థ దేవార్చనం నృత్త గేయ వాద్యైర్యుక్త మధమోత్తమం

(సశేషము)

తోడు - నీడ

- చక్రవర్తుల సుబ్బారావు, విజయవాడ

భవిత నీది, బలం నీది, భరతదేశ కీర్తి నీది, జ్యోతియై, ఖ్యాతియై, ధర్మరక్షధారియై కదలాలి యువతరం ---------- అని ఒక వర్ధమాన కవి ఆలపించినా, "కొంత మంది కుర్రవాళ్లు పుట్టుకతో గుడ్డివాళ్ళు ----------" అని ఒక మహాకవి పాడించినా యువత భవిత బాగుండాలన్న అభిలాష, ఆవేదన వాటిలో కన్పిస్తాయి. యువత అంటే యువతీయువకులు. వీరిని విద్యార్థి యువత, విద్యార్థేతర యువత అని రెండు రకాలుగా చెప్పవచ్చు.

మానవ జీవిత గమనాన్ని పరిశీలిస్తే శైశవం, బాల్యం, యవ్వనం, కౌమారం, వార్ధక్యం అనే అయిదు దశలుగా సాగుతుంది. శైశవం పూర్తిగా తల్లిదండ్రుల, కుటుంబ సభ్యుల ఆలనాపాలనతో గడుస్తుంది. బాల్యదశలో బడి అనే కిటికి ద్వారా ప్రపంచాన్ని చూస్తూ, తల్లిదండ్రుల రక్షణలో గురువుల అజమాయిషితో, బాల్యమిత్రుల చెలిమితో ఎన్నెన్నో విషయాలు నేర్చుకుంటూ యవ్వనదశలోకి అడుగిడే వారందరిని యువత అని పిలువవచ్చు.

యువత ఇంటింటా ఉంటుంది. వీరు లోకాన్ని తమదైన దృష్టితో చూడటం ప్రారంభిస్తారు. స్వతంత్రంగా చూసే వీరికి ఈ లోకమంతా వింతగాను, ఆకర్షణీయంగాను, నవ్వుల పువ్వుల మాయాజాలంగాను కన్పిస్తుంది. స్వతంత్ర్యంగా సాగాలన్న ఉబలాటం, అందరూ తనను గుర్తించాలన్న ఆరాటం రోజురోజుకీ వీరిలో అధికమవుతూ ఉంటాయి. స్నేహానికి చాలా ప్రాముఖ్యత ఇస్తారు. న్యాయం కోసం పోరాటం, నమ్మినవాటికోసం ఎంతటి త్యాగానికైనా వెనుకాడని తెగింపు, ఏ పని చేయడానికైనా చొరవ, శక్తి, యుక్తి, శరీరధారుఢ్యం ఈ దశలోనే వీరికి అలవడతాయి. ఈ దశలో వీరు తీసుకున్న నిర్ణయాలు, ఎన్నుకున్న బాటలే జీవితాంతం వరకు తమ ప్రభావాన్ని చూపిస్తాయి. వీరు మంచి వైపు పయనిస్తే అసాధ్యమైనదేదీ జగత్తులో ఉండదు. దేశాభ్యుదయానికి యువత పట్టుకొమ్మ. సమాజ పురోగమానానికి యువత రథసారధి.

సమాజం విషయం పరికిస్తే, అది ఎప్పుడూ ఒకే తీరున ఉండదు. కాలప్రవాహంలో అనేక మార్పులకు లోనవుతుంది. మనదేశంలో చాతుర్వర్ణ వ్యవస్థ బలంగా వున్న రోజులలో పాలకులకి, ప్రజలకి ఇహలోక జీవయాత్రతో పాటు, పరలోక చింతన, పారమాత్మిక దృష్టి ఉండేవి. తద్వారా విశ్వశ్రేయస్సు, సమాజ శ్రేయస్సు కోసం వేదవిద్యను పోషించి, తగిన కార్యాచరణ చేసే బ్రాహ్మణ వర్గాలకు సంపూర్ణ రక్షణ, ఉన్నతమైన గౌరవం లభించాయి.

నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో పరలోక సౌఖ్యాలు నాశించి, ప్రస్తుత కాలాన్ని "ఆధ్యాత్మికత" కోసం మెప్పించడానికి ప్రజలు ఇష్టపడుటలేదని చెప్పవచ్చు. అభివృద్ధి చెందిన ఆధునిక విజ్ఞాన శాస్త్రము అందిస్తున్న అనేకానేక సౌకర్యాలందుకుని తమ జీవితాలను ఆనంద మయం చేసుకోవాలనే ఆరాటపోరాటాలలో పాలకులు, ప్రజలు నిమగ్నమై పోయారు. దానితో "ఆధ్యాత్మికత" ప్రధానంగా ఉన్న వివిధ వృత్తులలో జీవనం సాగించే బ్రాహ్మణశాఖీయులకు, ముఖ్యంగా వారి యువత భవిష్యత్‌కు భద్రత లేకుండా పోయింది. వారిలో ఒక భాగమైన వైఖానస యువత, భవిత కూడా అగమ్మగోచరమైంది. కుటుంబాలు పెరిగిన కొద్దీ కులవృత్తిలో పోషణ జరగడం కష్టమైంది. కావున వారు కూడా ఈ పోటీ ప్రపంచంలో బ్రతుకుతెరువు కోసం పోరాటం ప్రారంభించారు. వారి ఆర్థిక స్థితి ఆధునిక ఉన్నతవిద్యలార్జించడానికి చాలనప్పటికీ, కొద్దిమంది కష్టపడి వేర్వేరు రంగాలలో జీవనబాట పొందగా, మరి కొందరు ఆ ప్రయత్నంలో ఉన్నారు. అటువంటి వారికి అంటే వైఖానస యువతకు సంఘపరంగా మనోధైర్యాన్ని, స్థైర్యాన్ని, చేయూతని కలిగించాలన్న ఉద్దేశ్యంతో వెలిసింది ఒక సంస్థ - అదే వైఖానస యూత్ ఫోరం, ఆంధ్రప్రదేశ్, విజయవాడ. 1993లో రాష్ట్రస్థాయి సేవాసంస్థగా రిజిస్టర్ కాబడిన ఈ యూత్ ఫోరమ్, వివిధ జిల్లాలలో తన శాఖలను, కార్యకలాపాలను విస్తరింపచేస్తోంది. వాటిలో అతి ముఖ్యమైన కొన్ని అంశాలు పరిశీలిద్దాం.

1. సామూహిక ఉపనయనాలు, ఉపాకర్మలు క్రమం తప్పకుండా ఏడాదికోమారు చేయడం.
2. వార్షికోత్సవ వేడుకలు ఒక్కొక్కమారు ఒక్కోజిల్లలో ఏర్పాటు చేసి, స్థానిక వైఖానస యువతలో స్ఫూర్తిని, పెద్దలకు గుర్తింపుని పెంపొందించడం.
3. రాష్ట్రస్థాయిలో వివిధ విద్యాకోర్సులభ్యసించిన / అభ్యసించుచున్న విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం.
4. శాఖీయులు వ్యక్తిగతంగా గాని, సంఘపరంగా గాని సహాయం ఆశించిన వెంటనే ఆ పనిలో నిమగ్నమై, చిత్తశుద్ధితో తమ శక్త్యానుసారం సేవలందించడం.
5. వైఖానస సంస్కృతీ వైభవానికి, ఆ శాఖీయుల సారస్వత సంపదను అందరికి అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు కొనసాగించడం.
6. వైఖానసులకు ప్రధాన జీవనోపాధియైన అర్చక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం.

ఇలా, వైఖానస యువత కోసం ఉన్నతాశయాలతో పనిచేయుచున్న ఈ సంస్థ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు మచిలీపట్నం - బచ్చుపేట శ్రీ వైఖానస ఆశ్రమమందు ది 23-2-97న అత్యంతవైభవంగా జరుగనున్న శుభసందర్భములో అందరికి శుభాకాంక్షలు. ఈ సంస్థలో సభ్యత్వం వైఖానస యువతకు శ్రీరామరక్ష. దీని తోడూనీడలో వారంతా పురోభివృద్ధిని పొందాలనేదే మా ఆకాంక్ష.

మచిలీపట్నం వైఖానస సోదరుల వితరణ

తూర్పుగోదావరి జిల్లాలో సంభవించిన పెనుతుఫానులో నష్టపోయిన స్వశాఖీయులను మచిలీపట్నం వైఖానస మహామండలి సోదరులు కలిసి వారికి సానుభూతిని వ్యక్తం చేసారు. డిసెంబరు 13వ తేదీ ఉదయం 7గం॥లకు రాజమండ్రిలో బయలుదేరి సెంట్రల్ డెల్టాలోని ఆత్రేయపురం, కొత్తపేట, అమలాపురం, ముమ్మడివరం మొదలైన మండలాలలో గల 40 గ్రామాలలో పర్యటించి, 28 బాధిత కుటుంబాలకు ధన, వస్తు సహకారాన్ని అందజేసారు.

ఈ కార్యక్రమంలో మహామండలి కార్యదర్శి శ్రీ ఎన్.ఎ.యల్.యన్. మూర్తి లెక్చరర్; శ్రీ టి. నరసింహాచార్యులు, అసిస్టెంట్ యింజనీర్; శ్రీ ముత్తేవి చక్రవర్తి పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా వైఖానస మండలి అధ్యక్షులు శ్రీ పెద్దింటి సీతారామ భార్గవ, సెక్రటరీ శ్రీ కె.వి.యస్.ఆర్.యన్. ఆచార్యులు, మొదలగువారు మచిలీపట్నం మహామండలి వారికి సహకారాన్ని అందజేసారు.

విఖనస తాంబూలము

పశ్చిమగోదావరి జిల్లా, నిడమర్రు మండలం, అడవికొలను గ్రామములోని శ్రీ కేశవస్వామి వారి ఆలయంలో ఇటీవల "లక్షదీపోత్సవం" జరిగిన సందర్భములో కార్యక్రమ నిర్వాహకులు శ్రీమాన్ చక్రవర్తుల వెంకటాచార్యులు గారు "శ్రీ వైఖానస పత్రిక"కు విఖనస తాంబూలంగా రూ. 25/-లు అందించినారు.

విఖనస తాంబూలము

ప॥గో॥ జిల్లా తణుకు వాస్తవ్యులు శ్రీమాన్ పెద్దింటి సూర్యనారాయణాచార్యులు, భాస్కరమ్మ దంపతుల మనుమడు, మరియు డా॥ సుదర్శనం ప్రభాకర్, నాగ ఇందిర దంపతుల కుమారుడైన చి॥ చిన్మయ శేష వెంకట కృష్ణసాయి యొక్క బారసాల ది. 1-1-1997న జరిగిన సందర్భములో శ్రీ వైఖానస పత్రికకు విఖనస తాంబూలం రూ. 52లు సమర్పించిరి. చిరంజీవికి మా శుభాశీస్సులు.

శ్రీ విఖనస తాంబూలము

కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం, మేడూరు గ్రామములో వేంచేసి యున్న శ్రీవేణు గోపాల స్వామి వారికి, ది. 3-1-1997న లక్షతులసి అర్చన జరిగిన సందర్భముగా, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ నారాయణం వెంకట శ్రీనివాసమూర్తిగారు శ్రీ వైఖానస పత్రికకు రూ. 60లు విఖనసతాంబూలము సమర్పించిరి.

శ్రీ విఖనస తాంబూలము

తిరుపతి వాస్తవ్యులు శ్రీమాన్ A.S. వెంకట కుమార దీక్షితులు, ల॥సౌ॥ సాహితి దంపతుల సీమంత పుత్రిక చి॥ సత్యసమీర (రాజ్యలక్ష్మి) నామకరణ మహోత్సవము మెదక్‌లో డాక్టర్. పాండురంగాచార్యుల వారి వసతి గృహమునందు ది. 8-11-96న జరిగినది. ఈ సందర్భముగా శ్రీ వైఖానస పత్రికకు విఖనసతాంబూలముగా రూ. 58లు సమర్పించిరి. చిరంజీవికి మా శుభాసీస్సులు.

ప్రకాశంజిల్లాలో వైద్యవృత్తిలో కీర్తి గడించి, ఇటీవల అసువులు బాసిన డా॥ గంజాం రాఘవాచార్యులు గారికి, అందించు

శ్రద్ధాంజలి

ప్రకాశం జిల్లా వైద్యశాస్త్ర పొదరింట్లో
పచ్చని ఓ సన్నజాజి విరిసింది -
చల్లని మమతానురాగాలతో సతతం
చక్కని సమాజ సేవలందించింది !
విరిసిన విజ్ఞాన సంపదతో
వైఖానసాగమాన్ని మధించింది
సహజీవనమే సదాశయంగా
సమాజసేవకు అంకితమయింది !
వైద్య రంగ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ
తిరుగులేని త్యాగ భావం పండించుకుంది!
ఆనువంశ జీవన గమనంతో సతతం
తన వంతు బాధ్యతను స్వీకరించింది
ఎద ఎదలో స్నేహామృతం పంచుతూ
ఎదురులేనిదై ఎంతో ఎత్తుకెదిగిన
మరువలేని కృషి తరంగాల సదనం !
మన రాఘవచార్య స్వామి కథా కథనం !!
విధి బలీయం ! కన్నెర్రజేంది కాలం
ఎదిగిన సన్నజాజి వడలిరాలిపోయింది !
అందుకే అందిస్తున్నా ! శ్రద్ధాంజలి హారతి !
అమరాలి ఆచార్యుల వారికి ఆత్మశాంతి !
మనకిది విషాద సమయం !
మరువలేని అగాధ గాయం !!
వైఖానస సన్నజాజి రాలిన సమయం
చిరుమందహాసం తరిగిన తరుణం
ఎదలలో పొంగిన విషాద గీతం
లేదు మనకిక రాఘవాచార్య సేవాగీతం !
చిన్నపోయాయి వైఖానసుల వదనాలు
వన్నెవాలాయి ఆగమశాస్త్రసదనాలు
అందరి ఎదల మిగిలె శోకస్పందనాలు
అందె ఆచార్య వినయ నందనాలు !
మానవత్వానికి మరో పేరు
మనసు గలిగిన పూలతేరు
రాఘవాచార్యులు వారికలేడు
రమ్యమైన స్మృతులే మిగిలె నేడు !
ఆధునిక వైద్య తరంగాల ఓ నిధి
సమాజ సేవా కార్యక్రమాల సారధి
చక్కని స్వరమధురిమల సన్నిధి
అదే రాఘవచార్య జీవితాంబుధి
తనువు వదలి తరలిన సమయం
మనసు మమత పంచిన నిలయం
మరువలేమాయన సేవా చరణం
మాసిపోదు వారి కీర్తి కిరణం !
వారి ఆశయాలే మనకాదర్శాలు
వెలలేని ఉత్తమ భావ సోపానాలు
అందిస్తున్న అశ్రుపూరిత శ్రద్ధాంజలి హారతి!
అందాలి ! ఆచార్య స్వామికి ఆత్మశాంతి !!
ఆప్తుల అనురాగబంధాలు
స్వర్ణశ్రీవల్ల భస్వామికృపారసాలు
మేళవించిన తేజోవికాసాలు !
అందించుగాత ఆత్మస్థైర్యాలు !!

వైద్యవృత్తిలో, సమాజసేవలో విశిష్ట సేవలందించి ఇటీవలనే అసువులు బాసిన మహోదయులు

డాక్టర్ శ్రీమాన్ గంజాం రాఘవాచార్యులు గారికి శ్రద్ధాంజలి

డా॥ దీవి హనుమాచార్యులు హెూమియోపతి &
దీవి రంగాచార్యులు స్వర్ణ
రాష్ట్రపతి అవార్డుగ్రహీత & ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయిత

తుఫాను బాధితులకు విరాళములు

1. శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ - తిరుమల 5000 - 00
2. శ్రీ S. శ్రీనిధి గారు, బెంగుళూరు 500 - 00
3. కీ॥ శే॥ వాడవల్లి వెంకట భాస్కర గోపాల కృష్ణమాచార్యులు జ్ఞాపకార్థం తండ్రి శ్రీ వాడవల్లి చిన శోభనాద్రాచార్యులు గారు, మోడేకుర్రు 558 - 00
4. శ్రీ హైదరాబాద్
5. శ్రీ హైదరాబాద్ 116 - 00

శ్రీ వైఖానస పత్రిక రాజపోషకులు

1. శ్రీమాన్ వింజరపు శ్రీనివాస్‌గారు, ఏలూరు
2. " డా॥ పెద్దింటి శీతారామభార్గవ- తల్లీ పిల్లల వైద్యశాల, కోరుకొండ
3. " అగ్నిహోత్రం రంగాచార్యులు- వాణీప్రెస్, విజయవాడ-2
4. " డా॥ దీవి కోదండ రామాచార్యులు, వణుకూరు
5. " డా॥ వేదాంతం రామకృష్ణమాచార్యులు- వైద్యసేవాసదనం, విజయవాడ-3
6. " కె.వి.యస్.ఆర్.యన్. ఆచార్యులు- శ్రీ సాయిదుర్గా ఫ్యాషన్ జ్యూయలర్స్, రాజమండ్రి

పోషకులు

1. శ్రీమాన్ గోవర్ధనం వెంకటనాధాచార్యులు, ద్వారకాతిరుమల

జీవిత సభ్యులు

29. శ్రీమాన్ పెద్దింటి వెంకట హనుమద్రాఘవాచార్యులు, అవిడి
30. " ఎ.వి.యన్. నరసింహాచార్యులు, రాజమండ్రి
31. " డా॥ శ్రీనివాసుల శ్రీనివాసమూర్తి, ఫిలడెల్ఫియా- అమెరికా

విఖనస తాంబూలము

భక్తక విశేఖరులు, నిరంతర రామ నామ ధ్యానతత్పరులు తమ్మర గ్రామ వాస్తవ్యులు శ్రీమాన్ నరహరి గోపాలచార్యుల వారి పరమ పదోత్సవ సందర్భమున వారి కుమారుడు శ్రీమాన్ నరసింహాచార్యులు గారు విఖనస తాంబూలముగా రూ. 25/- సమర్పించిరి.

విజయవాడ, గొల్లపూడిలో పరమపదించిన వేదాంతం రంగనాయకమ్మగారి పరమపదోత్సవం (21.1.97) సంధ్భముగా దత్త పుత్రుడు శ్రీ వేదాంతం పురుషోత్తమాచార్యులు (ఆదిలాబాద్ జిల్లా) రూ. 25/- విఖనసతాంబూలముగా సమర్పించిరి.

భాగవత పద్యగాధావళి

దశావతారములు

(7) శ్రీ రామావతారము

రచన:

శ్రీ కాలనాధభట్ట వీరభద్రశాస్త్రి

శ్రీ రఘువర సుదతి సీతామనోహర;
రాతినాతిచేయు రమ్యపాద
వాయుసుతుడు హనుమ వక్షస్థల నివాస
రామచంద్ర నీకు ప్రణతిజేతు 237

×××

జయవిజయులు మొదటి జన్మ నుండి విముక్తి
నొందగ, మలి జన్మయందు రావ
ణునిగ, కుంభకర్ణునునిగ విశ్వవసువు
కుసుతులై జనించి వసుధయందు 238

వారికనుజుడైన హరిభక్తుడగు విభీ
షణుడు శాంతతత్వ గుణయుతుండు
అన్నలిద్దరరయ అసురతత్వయుతులు
హరికి వారు జన్మ వైరులైరి 239

బ్రహ్మగూర్చి తపము రావణుడు సలిపె
ధాతమెచ్చివచ్చె నతనికడకు
నరులు వానరులు మినహ, తదితరులచే
మరణమొందకుండ వరము కోరె 240

ఆరు నెలలు నిద్ర ఆహార మొక రోజు
వలయునంచు కోరె వరము కుంభ
కర్ణుడు మతిమరపుకల్గ మాయవలన
బ్రహ్మ అట్లెయనును వరములిచ్చె 241

ఎది శిరములును, యిరువది కరములరయ
పొందె రావణుండు పుట్టినపుడె
దాన పిలువబడియె దశకంఠుడనుచును
మూడు లోకములలొ ముచ్చటగను 242



సోదరుడుకు బేరుని దొలగజేసెను
లంకపురికి తాను రాజుగాను
పొందెనతని నుండి పుష్పకమను విమా
నమును, తరిమెనతని నలక పురికి 243

మయుడు తనసుతయగు మండోదరిని యిచ్చి
పెండ్లిచేసె మిగుల పేర్మితోడ
ఆమెయందు బడసె అధిక బలాఢ్యులౌ
సుతుల రావణుండు శోభిలంగ 244

సకల శాస్త్రములను చక్కగా నేర్చెను;
గానమందు దిట్ట కళలమేటి
భవునికతడు పరమభక్తుడు మరియును
మాతృమూర్తియన్న మమతమెండు 245

అమరపురినిగెల్చి అష్టదిక్పాలురన్
తన కొలువున యుంచెదస్యులుగను
అతని యాన లేక అగ్ని వెలుగబోదు
గాలివీచ దెపుడు గట్టిగాను 246

రావణుండు పెట్టురాక్షాబాధల
కార్తినొంది సురులు హరిని వేడ
కోసలాధిపతికి కొడుకుగా జన్మించి
వారిగాతునంచు శౌరితెల్పె 247

xxx

అవనిసూర్యవంశ మరసె విఖ్యాతిని
ధర్మపాలనమున ధైర్యమందు
వారయోధ్య నగరవాసులై కోసల
రాజ్యమేలు చుండ్రి రమ్యమలర 248

అట్టి భాను వంశమందు జన్మించెను
ధశరధుడను రాజు ధర్మ విభుడు
అతని పాలనమున వెతలెరుగరెవరు
సాటిరాజులందు మేటి జోడు 249

మువ్వురతని సతులు అవ్వారె కౌసల్య
కైకయును సుమిత్ర కలికి మణులు
ఎన్నొవత్సరములు యిట్టె గడిచెగాని
సంతులేదనియెడి చింత మిగిలె 250

పుత్రులుద్భవించ పుత్రకామేష్టిని
చేయవలయుననె వశిష్ఠమౌని
ఋష్య శృంగమునిని ఋత్విజుగా చేసి
సల్పె యాగమును దశరధవిభుడు 251

పాయసమును స్వర్ణ పాత్రలో చేబూని
యజ్ఞపురుషుడపుడు అగ్ని నుండి
వచ్చి, దశరధునికి పాయసపాత్రను
ఇచ్చి తీర్చెనతని యీప్సితమును 252

మువ్వురు సతులెంతొ ముదమార పాయస
మారగించ దాని మహిమవలన
కలిగె మొదటి సుతుడు కౌసల్య గర్భాన
హరియె రాముడుగను అవతరించె 253

హరి సుదర్శనంబు భరతుడై జన్మించె
కైకకును, సుమిత్ర గర్భమందు
ఆదిశేష శంఖు లాలక్ష్మణ శత్రుఘ్ను
లై జనించి రమిత తేజ మొప్ప 254

ప్రజలు సంతసమున పండుగజేసిరి
దివ్యసుతుల జన్మదినము నాడు
పుష్పవృష్టికురిసె భూమాత పులకించె
హరియె భువిని పుట్ట నరునిగాను 255

వారిబాల్య చేష్టలరయుచు మురిసిరి
రాజు రాణులుమది రంజిలంగ
అన్నదమ్ములరయ అన్యోన్య రాగాన
మెలగుచుండి రెపుడు కలసిమెలసి 256

యుక్తవయసురాగ యుపనయనమవగ
అస్త్రశస్త్ర విద్యలన్ని, నేర్చి
సకల శాస్త్రములను చదివిరి, అందునన్
వారికెవరుసాటిలేరు భువిని 257

×××

కౌశికుడొకనాడు దశరథుని సభకు
రాగ అతని జూచి రాజులేచి
పాదపూజచేసె భక్తితోడ, మునియు
కూర్మినొందితనదు కోర్కె తెలిపె 258

దశరథమహారాజ! తాపసులందురు
యాగమొకటి సల్పుయత్నమందు
దనుజులెపుడు భంగమొనరించుచుండిరి
వారిపీడ తొలగవలయు మాకు 259

ఇందులకు సమర్థుడీ రాముడొక్కడె
అతని నాతో పంపుమడవికిపుడు
అన దశరథుడెంతో ఆరాటమొందెను
సుతుని విడచుటెట్లు? చింతనొందె 260

చింత వలదనుచు వశిష్ఠముని తెలిపె
కౌశికుని మహిమలు దశరథునికి,
అతని వెంట రామునంపు లక్ష్మణునితో
శుభము కల్గు వారికభయ మతడె 261

రాజునాజ్ఞ నొంది రామలక్ష్మణులును
మౌని వెంట జనిరి కాననముకు
బల అతిబల మంత్రములను వారికి కౌశి
కుండు నేర్చె మదిని కూర్మితోడ 262

దారిలోనవారు తాటకినొబడు
రక్కసినిగని అతి రయముగాను
దునిమినారువాడి తూణీరములువేసి
అదియుకూలిపోయి అరచి చచ్చె 263

అటవిదాటిఏటితటిని ఆ నిశివేళ
విశ్రమించిరచట; వేకువందు
స్నానసంధ్యలవగ మునియుసోదరులకు
అస్త్రమంత్రసిద్ధులన్ని నేర్చె 264

తేజమొప్పుచుండ రాజకుమారులు
ఆశ్రమముకుచేరి యాగరక్ష
ణముకు దీక్షతోడ నాల్గుదినములోన
కాచుచుండి రమిత కౌతుకమున 265

మాయ రక్కసులగు మారీచుడు సుబాహు
లు వినువీధినిల్చి రుధిర మాంస
ఖండములతొయాగ మండపము కలుషి
తమును జేయబోవదాని గాంచి 266

రామలక్ష్మణులు శరపరంపరలతో, సు
బాహు గుండె చీల్చ వాడు జచ్చె;
మరల బాణమేయ మారీచునకు గాయ
మయ్యె సోలి అతడు మాయమయ్యె 267

యాగమటులసాగె ఆటంకమే లేక
రామలక్ష్మణ పరిరక్షణమున
ప్రీతితోడ వారినుతియించి దీవించ్రి
మునులు మదిని ఎంతో ముదముజెంది 268

అంతలోన మిథిల యాస్థానమందుండి
వార్తహరుడొకండు వచ్చెనటకు
జనకరాజ తనయ జానకికి స్వయం
వరమటంచు రాజు పంపె లేఖ 269

ఇది శుభంబు; రండు యినకులోత్తములార!
మిథిలరాజపురికి మీరు కూడ;
అనగ వారు పయనమైరి విశ్వామిత్ర
మౌనివెంట ఎంతో వినయమొప్ప 270

xxx

స్నిగ్ధముగ్ధరూపసి, అహల్య గౌతమ
మునివరేణ్య కమిత ముద్దు భార్య
ఆమెపైన మోహమంది ఇంద్రుడెటులో
గవయదలచె కుటిలగతిని సతిని 271

అర్ధరాత్రివేళ అరచె కోడివలెను
తెల్లవారెనంచు దిగ్గున ముని
లేచి నదికి చనగ గాంచి ఇంద్రుడు ఋషి
రూపమొంది వచ్చె పాపివోలె 272

ఇంద్రుడామెకడకు యాప్తిత సిద్ధికై
రాగ, పతిగ తలచె రమణికూడ
తెల్లవారలేదు తిరిగి వచ్చెను ముని
ఇంద్రునిగనెను తన ఇంతిచెంత 273

ఎదుటపతిని, చెంత నింకొక పతిరూపు
చూచి సతి అహల్య చోద్యమందె
రోషయుక్తుడైన ఋషివరేణ్యుడు శాప
మీయ కుష్టురోగ మింద్రుడొందె 274

బేలయైన సతిని శిలగమారుమటంచు
మునిశపించ తన్వీమానసంబు
తల్లడిల్ల, పతియు దయబూని పల్కెను
రాముపదముసోక రమణి వగుము 275

రామలక్ష్మణ మునులడవిలో వచ్చుచో
పడతిశిలను రామపదము తాకె
రాయి మారిపోయె రమణి అహల్యగా
కలికిపాపమట్లు కరగిపోయె 276

xxx

(సశేషం)

ప్రకాశంజిల్లాలో వైద్యవృత్తిలో కీర్తి గడించి, ఇటీవల అనువులు బాసిన డా॥ గంజాం రాఘవాచార్యులు గారికి, అందించు

శ్రద్ధాంజలి

ప్రకాశం జిల్లా వైద్యశాస్త్ర పాదరింట్లో
పచ్చని ఓ సన్నజాజి విరిసింది -
చల్లని మమతానురాగాలతో సతతం
చక్కని సమాజ సేవలందించింది !
విరిసిన విజ్ఞాన సంపదతో
వైఖానసాగమాన్ని మధించింది
సహజీవనమే సదాశయంగా
సమాజసేవకు అంకితమయింది !
వైద్య రంగ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ
తిరుగులేని త్యాగ భావం పండించుకుంది!
ఆనువంశ జీవన గమనంతో సతతం
తన వంతు బాధ్యతను స్వీకరించింది
ఎద ఎదలో స్నేహామృతం పంచుతూ
ఎదురులేనిదై ఎంతో ఎత్తుకెదిగిన
మరువలేని కృషి తరంగాల సదనం !
మన రాఘవచార్య స్వామి కథా కథనం !!
విధి బలీయం ! కన్నెర్రజేంది కాలం
ఎదిగిన సన్నజాజి వడలిరాలిపోయింది !
అందుకే అందిస్తున్నా ! శ్రద్ధాంజలి హారతి !
అమరాలి ఆచార్యుల వారికి ఆత్మశాంతి !
మనకిది విషాద సమయం !
మరువలేని అగాధ గాయం !!
వైఖానస సన్నజాజి రాలిన సమయం
చిరుమందహాసం తరిగిన తరుణం
ఎదలలో పొంగిన విషాద గీతం
లేదు మనకిక రాఘవాచార్య సేవాగీతం !
చిన్నపోయాయి వైఖానసుల వదనాలు
వన్నెవాలాయి ఆగమశాస్త్రసదనాలు
అందరి ఎదల మిగిలె శోకస్పందనాలు
అందె ఆచార్య వినయ నందనాలు !
మానవత్వానికి మరో పేరు
మనసు గలిగిన పూలతేరు
రాఘవాచార్యులు వారికలేడు
రమ్యమైన స్మృతులే మిగిలె నేడు !
ఆధునిక వైద్య తరంగాల ఓ నిధి
సమాజ సేవా కార్యక్రమాల సారధి
చక్కని స్వరమధురిమల సన్నిధి
అదే రాఘవచార్య జీవితాంబుధి
తనువు వదలి తరలిన సమయం
మనసు మమత పంచిన నిలయం
మరువలేమాయన సేవా చరణం
మాసిపోదు వారి కీర్తి కిరణం !
వారి ఆశయాలే మనకాదర్శాలు
వెలలేని ఉత్తమ భావ సోపానాలు
అందిస్తున్న అశ్రుపూరిత శ్రద్ధాంజలి హారతి!
అందాలి ! ఆచార్య స్వామికి ఆత్మశాంతి !!
ఆప్తుల అనురాగబంధాలు
స్వర్ణశ్రీవల్ల భస్వామికృపారసాలు
మేళవించిన తేజోవికాసాలు !
అందించుగాత ఆత్మస్థైర్యాలు !!

వైద్యవృత్తిలో, సమాజసేవలో విశిష్ట సేవలందించి ఇటీవలనే అనువులు బాసిన మహోదయులు

డాక్టర్ శ్రీమాన్ గంజాం రాఘవాచార్యులు గారికి

అక్షర శ్రద్ధాంజలి ఘటిస్తూ వారికి ఆత్మశాంతి కలగాలని నిండుమనసుతో కోరుకుంటున్నాం

డా॥ దీవి హనుమాచార్యులు (హోమియోపతి) &
దీవి రంగాచార్యులు, స్వర్ణ
రాష్ట్రపతి అవార్డుగ్రహీత & ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయిత

గమనిక

జులై 1996 సంచికలో "శ్రీ విఖనసాచార్య వర్థంతి" అను పదము వాడబడినది. కొందరు పాఠకులీ పద ప్రయోగము తప్పనియు, "శ్రీ విఖనసాచార్య జయంతి" అని వాడవలయునని సూచించిరి. మేము వర్థంతి అను పదము వాడినందుకు విచారించు చున్నాము.

ఇట్లు
డి. విఖవపాచార్యులు
సంపాదకుడు

విఖవప తాంబూలము

కృష్ణాజిల్లా, కుమ్మమూరు వాస్తవ్యులు, శ్రీ సత్యప్రచార గ్రంధమాల వ్యవస్థాపకులు, ఆగమ విశారదులునైన శ్రీమాన్ పరాశరం రామకృష్ణమాచార్య పాకయాజిగారి పాకయజ్ఞముల తృతీయ వార్షికోత్సవ సందర్భముగా, శ్రీ వైఖానస పత్రికకు విఖనస తాంబూలము రూ. 25లు సమర్పించిరి. శ్రీ రామకృష్ణమాచార్య పాకయాజిగారికి మా కృతజ్ఞతలు.

ఉచితం

శ్రీ వైఖానస పత్రికకు 1997-98 సంవత్సరమునకు, సంవత్సర చందా రూ॥ 60 లు చొప్పున పదిమంది చందాదారులను చేర్పించిన కార్యకర్తకు ఒక సంవత్సరం పాటు శ్రీ వైఖానస పత్రిక ఉచితంగా పంపబడుతుంది.

- సంపాదకులు.

శ్రీ విఖనోమునీంద్రవాణి

చతుర్థ: ఖండ:

గృహస్థాశ్రమ ధర్మములు చెప్పుచున్నారు.

33. గృహస్థు అయిననూ స్నానము మొదలగు నియమించబడిన ఆచారములు పాటించవలెను. ప్రతిరోజు ఔపాసనము, పాకయజ్ఞములు, వైశ్వ దేవహోమము చేయవలయును. యింటికి వచ్చిన గురువుగారిని, స్నాతకులను ఆహ్వానించి, నమస్కరించి, ఆసనము, పాద్యము, ఆచమనము యివ్వవలయును. మధుపర్కమునిచ్చి యథాశక్తి భోజనము పెట్టవలయును. మధుపర్కమనగా నెయ్యి, పెరుగు, పాలతో కలిపిన తేనెగాని నీరుగాని.

34. భిక్షువులను, బ్రహ్మచారులను, అతిథులను, వేదపండితులగు శ్రోత్రియులను, తండ్రి సోదరులను, గురువులను, ఋత్విక్కులను, మేనమామలను, మామగారిని, అభ్యాగతులను, పిల్లలను, వృద్ధులను, అనాధలను, ఆర్తులను, ప్రయాణపు బడలికలోనున్నవారిని యథాశక్తి పూజించవలయును.

35. అశక్తుడైనను భిక్షాటన చేసినదానిలో ఆహారమును నీటితో సహా యిచ్చి మిగిలినది తాను తినవలయును. దయ, సత్యము, శౌచాచారము కలిగి యుండవలయును. గృహస్థు ఈ విధముగా ప్రతిదినము వారి వారిని తృప్తి పరచవలెను.

ఋషులు	-	అధ్యయనము, తర్పణములచేత
దేవతలు	-	యజ్ఞములు, బలి, హోమములు, జల పుష్పాదుల చేత
పితృదేవతలు	-	శ్రాద్ధములు, పుత్ర సంతానము చేత
భూతములు	-	బలిచేత
మనుష్యులు	-	అన్నాదుల చేత

36. ఋణత్రయములచే విముక్తుడు అయి అప్పులేనివాడగును.

వ్యాఖ్యానము : గృహస్థుగాయున్నవాడు తను తన కుటుంబము మాత్రమే అని భావించకూడదు. అందరికీ ఆహారమును పంచి యివ్వవలెను. మనుస్మృతి 3 అధ్యా 117 శ్లో. చూడుము.

దేవా నృషీన్మను ష్యాంశ్చ పితౄన్ గృహ్యాశ్చదేవతాః
పూజయిత్వా తతః పశ్చాద్గృహస్థ శ్శేషభుగ్భవేత్ ॥

దేవతలను, ఋషులను, మనుష్యులను, పితరులను, గృహదేవతలను అన్నాదులచే పూజించి తర్వాత గృహస్థుడు మిగత యన్నము భుజింపవలయును.

(సశేషము)

స్వశాఖీయులకు విజ్ఞప్తి

- గత పండ్రెండు నెలలుగా పునః ప్రచురితమౌతూ మీ ఆదరాభిమానాలను చూరగొంటున్న మన "శ్రీ వైఖానస పత్రిక"ను స్వయం పరిపుష్టమొనర్చవలసిన బాధ్యత మన అందరిదనే విషయం మీకు సువిదితం. చందాదారుల సంఖ్య గణనీయంగా పెరిగితేనే పత్రిక ఆర్థికంగా నిలదొక్కుకుంటుంది. పత్రిక ఆర్థికంగా బలపడి పదికాలాల పాటు ప్రచురణ అవిచ్ఛినంగా సాగేటట్లు చూడటం స్వశాఖీయుల ప్రథమ కర్తవ్యంగా భావించి యిందుకై మీ వంతు సహకారాన్ని అందించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.
- 1997 ఫిబ్రవరితో ముగిసే చందాదారులు తమ చందాను వెంటనే పునరుద్ధరించి మాతో సహకరించ గోరుచున్నాము.
- పదిమంది సంవత్సర చందాదారులను చేర్పించిన సౌజన్యమూర్తులకు ఒక సంవత్సరకాలం పత్రిక ఉచితముగా పంపబడుతుంది.

- సంపాదవర్గము

వైఖానస యూత్ ఫోరం, ఆంధ్రప్రదేశ్

చతుర్థ వార్షికోత్సవం ది 23-2-1997 ఆదివారం మచిలీపట్నం, బచ్చుపేటలో గల శ్రీ వైఖానస ఆశ్రమ ప్రాంగణంలో యూత్ ఫోరం కృష్ణాజిల్లా శాఖ, మచిలీపట్నం శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహింపబడుతుంది. స్వశాఖీయులంతా ఆహ్వానితులే.

BOOK – POST

PRINTED BOOK

TO _____

_____

_____

Edited, Printed & Published by D. Vikhanasacharyulu,
Secretary, Sri Viakhanasa Divya Sidhanta Vivardhini Sabha,
Tirumala. Printed at Vani Press, Vijayawada - 520 002.